# NEW NOTES

# GROUP-II

## INDIAN POLITY

CLASS NOTES OF

## RC REDDY IAS STUDY CIRCLE

BY

## PRABHAKAR REDDY

**Rs.175**

**Mobile : 09247289302**

# REDDY BOOK STALL

UPSC,GROUP-I,GROUP-II,GROUP-IV,DSC,SI & ALL
MATERIAL XEROX

AVALIABLE BESIDE RC REDDY IAS STUDY CIRCLE, ASHOK NAGAR ,HYD.

* రాజ్యాంగం - నిర్వచనం 01-03

* భారత రాజ్యాంగ చరిత్ర 04-24

* భారత స్వాతంత్ర్యచట్టం - 1947 24-25

* తాత్కాలిక ప్రభుత్వం 25 page

* రాజ్యాంగ పరిషత్ - కమిటీలు 26-34

* భారతరాజ్యాంగరచనకు ఆధారాలు 34-37

* భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలు 37-38

~~* భారత రాజ్యాంగం - భాగాలు 39-40~~

* రాజ్యాంగంలోని షెడ్యూల్స్ 40-44

* రాజ్యాంగ ప్రవేశిక — ముఖ్యాంశాలు 44-51

* రాజ్యాంగ సవరణా పద్ధతులు 51-57

* రాజ్యాంగ మౌలిక స్వరూపం 58-59

* మొదటి భాగము [1-4 నిబంధన] 60-73

  I. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ : 62-66

  II. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు : 66-70

  III. కేంద్రపాలిత ప్రాంతాలు : 70-71

  IV. ప్రాంతీయ మండలాలు : 71-73

* పౌరసత్వం [5-11 నిబంధనలు] 74-78

* ప్రాథమిక హక్కులు [12-35 అధికరణాలు] 78-102

  I. రిట్‌లు, ప్రజాప్రయోజన వ్యాజ్యములు: 93-96

  II. సుప్రీంకోర్టుతీర్పులు - రాజ్యాంగ సవరణలు: 100-102

* ప్రాథమిక విధులు 103-105

* నిర్దేశిక నియమాలు 105-116
* భారత సమాఖ్య - లక్షణాలు 117-134
  I. రాజ్యాంగంలోని ఏకకేంద్ర లక్షణాలు : 120-121
  II. కేంద్ర-రాష్ట్రాల మధ్య శాసన సంబంధాలు : 122-125
  III. " పరిపాలనా సంబంధాలు : 125-126
  IV. " ఆర్థిక సంబంధాలు : 126-128
  V. కేంద్ర-రాష్ట్రాల సంబంధాలపై నియమించిన ప్రత్యేక కమిషన్లు : 130-134
* కేంద్ర ప్రభుత్వం 135-188
  I. రాష్ట్రపతి - అధికారాలు : 135-154
  II. భారత రాష్ట్రపతులు : 155-168
  III. ఉపరాష్ట్రపతి : 168-171
  IV. కేంద్ర మంత్రిమండలి : 172-173
  V. ప్రధానమంత్రి : 174-176
  VI. భారత ప్రధానమంత్రులు : 176-183
  VII. ఉప ప్రధానమంత్రి : 184 page
* పార్లమెంట్ 189-228
  I. రాజ్యసభ : 189-193
  II. లోకసభ : 194-198
  III. లోకసభ స్పీకర్ : 199-206
  IV. శాసన ప్రక్రియ : 207-208
  V. పార్లమెంటరీ పదజాలం : 209-219

VI. భారత పార్లమెంటులు : 220–223

VII. పార్లమెంటరీ కమిటీలు : 224–228

* సుప్రీంకోర్టు 229–240

I. నిర్మాణం : 229–230

II. న్యాయమూర్తుల నియామకం : 230–231

III. న్యాయమూర్తుల తొలగింపు : 231–233

IV. అధికారాలు : 233–240

- అప్పీళ్ల విచారణాధికారాలు : 234–235
- Court of Record : 235 page
- సలహారూపక అధికారాలు : 236 page
- దిగువన్యాయస్థానాలపై అదుపు : 236–237
- న్యాయసమీక్షాధికారాలు : 238–240

# మొదటి అధ్యాయం



## రాజ్యాంగం:

రాజ్యాంగతా వాదానికి మూలపురుషుడు 'అరిస్టాటిల్'. ఇతడు 158 రాజ్యాంగాలను, ప్రభుత్వాలను పరిశీలించిన తదనంతరమే శాస్త్రీయంగా ప్రభుత్వాల వర్గీకరణ గావించారు. అరిస్టాటిల్ తన ప్రసిద్ధ గ్రంథమైన "Politics" లో రాజ్యాంగాల మరియు ప్రభుత్వాల వర్గీకరణ గురించి పేర్కొన్నారు.

ప్లేటో తత్త్వవేత్తల పాలన సమర్థించగా, అరిస్టాటిల్ చట్టబద్ధ పాలనను సమర్థించాడు.

"వ్యక్తి పాలన కంటే చట్టబద్ధమైన పాలన శ్రేష్ఠమైనది" అని పేర్కొన్న వ్యక్తి అరిస్టాటిల్.

* ప్రపంచంలో మొదటి లిఖిత రాజ్యాంగం "అమెరికా రాజ్యాంగం".
  " అతి చిన్న రాజ్యాంగం "అమెరికా"
  " అత్యంత దృఢమైనది "అమెరికా రాజ్యాంగం".

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar
HYDERABAD-500 020.
Cell : 9704138226

* ప్రభుత్వం యొక్క నిర్మాణాన్ని ప్రభుత్వంలోని శాఖల మధ్యగల సంబంధాలను ప్రభుత్వ లక్ష్యాలను ఆశయాలను తెలియజేసే లిఖిత పత్రమే — "రాజ్యాంగము". — హెర్మన్ ఫైనర్.
* "ప్రభుత్వ స్వరూపాన్ని తెలియజేసే లిఖిత అంశమే రాజ్యాంగం" — ప్రొఫెసర్ లీకాక్.
* "ఒక దేశ (రాజ్య) ప్రజల జీవన విధానాన్ని తెలియజేయు మౌలిక అంశం లేదా శాసనం రాజ్యాంగము" — అరిస్టాటిల్.
* ప్రపంచంలో అలిఖిత రాజ్యాంగానికి ఉదాహరణ బ్రిటన్.
* బ్రిటన్ రాజ్యాంగాన్ని పరిణామాత్మకమైన రాజ్యాంగంగా వర్ణిస్తారు.

* విప్లవమూలక రాజ్యాంగాలుగా పేర్కొనబడేవి - అమెరికా, రష్యా, మరియు ఫ్రాన్స్
* భారత రాజ్యాంగాన్ని ఆమోదిత రాజ్యాంగంగా పేర్కొనవచ్చు.
* ప్రసాదిత రాజ్యాంగానికి ఉదాహరణ - డెన్మార్క్.

## Reference Books

(1) భారత ప్రభుత్వం - రాజకీయాలు (తెలుగు అకాడమీ)

M.A. Political Science ($1^{st}$ and $2^{nd}$ Year)

(2) H.D. ద్వారకనాథ్ - Polity (తెలుగు అకాడమీ)

(3) "An Introduction to the Indian constitution"
— D.D. బసు

(4) భారత ప్రభుత్వం - రాజకీయాలు
Publishers: Scientific Services
Editors: మధుసూదన్ రెడ్డి
S.A.V. శర్మ

(5) Kaveri Publications
భారత ప్రభుత్వం - రాజకీయాలు
Editor: K.R. ఆచార్య
Writer: భోగేంద్ర, రవీంద్రశాస్త్రి, విజయరాఘవ

(6) భారత రాజ్యాంగం - పుదాల రామిరెడ్డి
పెండ్యాల సత్యనారాయణ

1726 క ప్రెసిడెన్సీలు ఏర్పాటు చేశారు.

అవి! కలకత్తా, బొంబాయి, మద్రాసు 6

చార్టర్ (ఒప్పందం) చట్టం – 1600

భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపకుడు – రాబర్ట్ క్లైవ్

" " " స్థాపక ఘటన – ప్లాసీయుద్ధం (1957

(సిరాజుద్దౌలా – మీర్ జాఫర్)

1765 లో బెంగాల్, బీహార్, ఒరిస్సాల దివాని హక్కులు పొందారు.

1773 – రెగ్యులేటింగ్ చట్టం (ఈస్టిండియా కంపెనీ వ్యవహారాల క్రమబద్ధీకరణకు)

1st Bengal Governer – Warren Hastings

1st Governer General of Bengal – William Bentinque
(Mumbai, Madras & Bengal)

భారత న్యాయవ్యవస్థ విభాగం – బ్రిటన్‌ను పోలివుంది.

" " పరిశీలు – అమెరికాను "

1772 లో కలెక్టర్ వ్యవస్థ ప్రవేశపెట్టారు.

## భారత రాజ్యాంగ చరిత్ర:

భారతదేశంలో వ్యాపార వ్యవహారాలను నిర్వహించుటకు 1600 సం.లో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ స్థాపించబడినది.

→ ఎలిజబెత్ రాణి ఆమోదంతో చార్టర్ చట్టం ద్వారా ఈస్టిండియా కంపెనీ నెలకొల్పబడినది.

చార్టర్ అనగా 'ఒప్పందం'.

→ 1612 నాటికి సూరత్‌లో ఫ్యాక్టరీ స్థాయిలో మొదటి వర్తక వాణిజ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

→ 1639 నాటికి మద్రాసులోను మరియు మచిలీపట్నంలోను వాణిజ్య కేంద్రములను ఏర్పరచటంతో పాటు మద్రాసులో 'సెయింట్ జార్జికోట' నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

→ 1667 నాటికి మనదేశంలో నాణేలను ముద్రించే అధికారములను బ్రిటిష్ వారు సంపాదించారు.

→ 1687లో మద్రాస్ స్థానిక పరిపాలన కోసం మొదటి మున్సిపల్ సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది.

→ 1726 లో బొంబాయి, మద్రాస్, కలకత్తాలలో ప్రెసిడెన్సీలను ఏర్పాటు చేయటంతో పాటు మేయర్ కోర్టుల్ని స్థాపించారు. ఈ 3 ప్రదేశాలయందు మున్సిపల్ పరిపాలనా సంస్థల్ని ఏర్పాటు చేశారు.

→ 1757లో జరిగిన ప్లాసీయుద్ధం ద్వారా బ్రిటిష్‌వారు భారతదేశ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నారు.

→ భారత దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి పునాదులు వేసినది – ప్లాసీయుద్ధం.

→ భారత దేశంలో బ్రిటిష్ సామ్రాజ్య నిర్మాతగా, ప్లాసీయుద్ధ విజేతగా పేర్కొనబడే వ్యక్తి – రాబర్ట్ క్లైవ్.

→ బక్సార్ యుద్ధం (1764) తదనంతరం 1765 లో బ్రిటిష్‌వారు బెంగాల్, బీహార్, ఒరిస్సాలయందు దివానీ హక్కులను (శిస్తువసూలు అధికారాలు) పొందటం జరిగింది.

→ 1772 లో వారన్ హేస్టింగ్స్ మనదేశంలో కలెక్టర్ వ్యవస్థను మొదటిసారిగా ప్రవేశపెట్టాడు.

CITY XEROX
1-10-2??/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

7

రెగ్యులేటింగ్ చట్టం, 1773 : భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ పాలనా వ్యవహారాలను క్రమబద్ధీకరించటం కోసం ప్రవేశపెట్టబడిన చట్టం.

→ 'లార్డ్ బుర్గోయిన్' నేతృత్వంలోని పార్లమెంటరీ రహస్య కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ చట్టం ప్రవేశపెట్టారు.

→ నాటి బ్రిటిష్ ప్రధానియైన 'లార్డ్ నార్త్' ఈ చట్టానికి రూపకల్పన చేశాడు.

→ బెంగాల్ గవర్నర్‌ను 'గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్' గా మార్చారు.

→ బొంబాయి మరియు మద్రాసుల ప్రెసిడెన్సీలను కూడా బెంగాల్ గవర్నర్ జనరల్ పరిధిలోకి తీసుకొచ్చారు.

→ మొదటి గవర్నర్ జనరల్‌గా చేసిన వ్యక్తి — వారన్ హేస్టింగ్స్.

→ గవర్నర్ జనరల్‌కు సలహాలివ్వటం కోసం 4గురు సభ్యులతో కూడిన కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు.

→ కలకత్తాలోని పోర్ట్ విలియం కోటలో ఈ చట్టాన్ననుసరించి 1774 లో సుప్రీంకోర్టుని ఏర్పాటు చేశారు.

→ మొదటి ప్రధాన న్యాయమూర్తి — సర్ ఎలిజా ఇంపే. తో పాటు మరో ముగ్గురు ఇతర న్యాయమూర్తులు నియమించారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అంతిమం కాదు. అనగా ఈ కోర్టు ఇచ్చిన తీర్పులపై లండన్‌లోని 'ప్రీవీ కౌన్సిల్'కు అప్పీలు చేసుకోవచ్చు.

→ ఈ చట్టం భారతదేశంలో కేంద్రీకృత పాలనా వ్యవస్థను నెలకొల్పినది.

→ ఈ చట్టం భారతదేశంలో బ్రిటిష్‌వారు అనుసరించిన మార్పులను తీసుకురావటంలో విఫలమైందని చెప్పవచ్చు.

→ బ్రిటిష్ ప్రభుత్వం (ఈస్టిండియా కంపెనీ ద్వారా) పరోక్షంగా మనదేశంపై ఆధిపత్యమును చూపుతున్నారు.

→ దీన్ని మొదటి భారత రాజ్యాంగ చట్టంగా పేర్కొంటారు.

→ 1858 తర్వాత చట్టాలన్నీ కౌన్సిల్ చట్టాలుగా పిలువబడుతున్నాయి.

→ 1858 ముందు చట్టాలు చార్టర్ చట్టాలు.

కౌన్సిల్ చట్టాలు (బ్రిటిష్ ప్రభుత్వం), చార్టర్ చట్టాలు (ఈస్టిండియా కంపెనీ)

1st Law Commission - 1833 చార్టర్ చట్టం

Chairman - లార్డ్ మెకాలే

బానిస వ్యవస్థను రద్దు చేసిన చట్టం - 1833 చార్టర్ చట్టం

(భారతీయులకు ఉద్యోగాలు) వ్యతిరేకించినది - లార్డ్ ఎలిన్‌బరో

భారత రాజ్యాంగ చరిత్రను B.C. రావత్ 6 దశలుగా విభజించారు.

| | |
|---|---|
| 1600 - 1773 | మొదటి దశ |
| 1773 - 1858 | రెండవ దశ |
| 1858 - 1909 | మూడవ దశ |
| 1909 - 1935 | నాల్గవ దశ |
| 1935 - 1947 | ఐదవ దశ |
| 1947 - 1950 | ఆరవ దశ |

<u>1781 విస్తరణ చట్టం:</u> బ్రిటిష్ ప్రభుత్వం మొదటిసారిగా మన దేశంలో 'బ్రిటిష్ పాలిత ప్రాంతాలు' అనే అంశాన్ని ఈ చట్టం ద్వారా ప్రస్తావించినది.

→ అధికారికంగా బ్రిటిష్‌వారు మన దేశంలో తమ ప్రాంతాలుగా ప్రకటించుకుంటూ ఆ దేశ పార్లమెంటులో చట్టాన్ని రూపొందించారు.

<u>పిట్ ఇండియా చట్టం, 1784:</u>

* రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరించుటకు కోసం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టినారు.

* నాటి బ్రిటిష్ ప్రధాని 'విలియం పిట్ జూనియర్' పేరుమీద ఈ చట్టమును రూపొందించారు.

* ఈ చట్టం ద్వారా ఈస్టిండియా కంపెనీ వ్యవహారాల నిర్వహణ కోసం (7)
రెండు వ్యవస్థలను ఏర్పాటు చేశారు.

8

(a) <u>Board of Control</u> : భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ యొక్క సాధారణ పరిపాలనా వ్యవహారాలను 6గురు సభ్యులుగల 'Board of Control' పర్యవేక్షిస్తుంది.

(b) <u>Court of Directors</u>: భారత్‌లో కంపెనీ యొక్క వ్యాపార వాణిజ్య విషయాలపై నియంత్రణలను కలిగియుంటుంది.

* ఈ చట్టం ద్వారా మనదేశంలో ద్వంద్వ పాలనా విధానాన్ని ప్రవేశపెట్టారు.

**చార్టర్ చట్టం, 1793:**

→ కంపెనీ యొక్క వ్యాపార వాణిజ్య హక్కులను మరియు పాలనాధికారాలను ప్రతి 20 సం.లకొకసారి పునరుద్ధరించబడుతుందని పేర్కొన్నారు.

* కంపెనీ పాలనా కాలంలో రూపొందించిన చట్టాలను చార్టర్ చట్టాలుగా పేర్కొనవచ్చును.

**చార్టర్ చట్టం, 1813:**

→ ఈ చట్టం కంపెనీ యొక్క హక్కులను మరో 20 సం.ల పాటు పొడిగించినది.

→ భారతదేశంలో కంపెనీ యొక్క గుత్తాధిపత్యాన్ని రద్దు చేస్తూ స్వేచ్ఛా వ్యాపార వాణిజ్యాన్ని ప్రవేశపెట్టారు (చైనాతో వ్యాపారం, తేయాకు వ్యాపారాలు మినహాయింపు).

→ భారతదేశంలో ఉపయోగితావాద విద్యావ్యాప్తి కోసం ప్రభుత్వం ఒక లక్ష రూపాయలను కేటాయించినది.

→ క్రైస్తవ మిషనరీలు మతవ్యాప్తి కోసం చేసుకొనే ప్రచారానికి అనుమతించారు.

→ ప్రయివేటు వ్యక్తులు కూడా భూములు కొనుగోలు చేసుకునే హక్కులు కల్పించారు.

→ స్థానిక స్వపరిపాలనా సంస్థలకు పన్నులు విధించే అవకాశం, అధికారం కల్పించారు.

## చార్టర్ చట్టం, 1833:

→ బెంగాల్ గవర్నర్ జనరల్‌ను 'భారత గవర్నర్ జనరల్'గా మార్చారు.

→ మొదటి భారత గవర్నర్ జనరల్ – విలియం బెంటింక్.

→ మొదటి సారిగా 'లా కమీషన్'ను ఏర్పాటు చేశారు. మొదటి 'లా కమీషన్' ఛైర్మన్ – లార్డ్ మెకాలే.

→ గవర్నర్ జనరల్‌కు శాసనపరమైన సలహాల కోసం ఒక కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. దీంట్లో మెకాలే కూడా ఒక సభ్యుడు.

→ భారత్‌లో మొదటి సారిగా బానిస వ్యవస్థను రద్దు చేశారు. కానీ లార్డ్ ఎలిన్‌బరో వ్యతిరేకత వల్ల దీని అమలు నిలిచిపోయినది.

→ సివిల్ సర్వీస్ పరీక్షలయందు భారతీయులకు ప్రవేశం కల్పించారు. కానీ ~~Bo~~ Court of Directors వ్యతిరేకత వల్ల దీని అమలు నిలిచిపోయినది.

→ భారత్‌లో కంపెనీ యొక్క హక్కులను మరో 20 సం॥లు పొడిగించారు.

~~చార్టర్ చట్టం, 1833~~

మాగ్నా కార్టా ప్రకటన – 1215

జాన్ ఎడ్వర్డ్ – I (బ్రిటీష్ రాజు)

"సమస్యల గురించి ప్రజలు రాజును ప్రశ్నించే హక్కు"

వ్యతిరేకించినది – లార్డ్ మెకాలే

Benevolent

"ప్రాజ్ఞ నిరంకుశత్వం"

(బ్రిటిష్ రాణి చేసిన చట్టం) → 1858

"Good Governance in India" చట్టం – 1858

బ్రిటిష్ రాణి
↓
బ్రిటిష్ కేబినెట్ (మంత్రిమండలి)
↓
భారత రాజ్య కార్యదర్శి (లండన్‌లో)
↓
వైస్రాయ్
↓
రాష్ట్ర గవర్నర్
↓
కలెక్టర్

**చార్టర్ చట్టం, 1853:** ఈస్టిండియా కంపెనీ పాలనా కాలంలో ప్రవేశపెట్టబడిన చివరి చార్టర్ చట్టం.

→ ఈ చట్టం కంపెనీ యొక్క హక్కులను పొడిగించే అంశమును ప్రస్తావించలేదు.

→ గవర్నర్ జనరల్‌కు విస్తృత అధికారాలు కల్పించారు.

→ Legislative Council మరియు Executive Councils ను వేరుచేశారు

→ Executive council, Legislative council కు బాధ్యత వహించటం ద్వారా మనదేశంలో పార్లమెంటరీ ప్రభుత్వ విధానానికి పునాదులు వేశారు.

→ Civils Service పరీక్షలయందు జాతి వివక్షత లేకుండా భారతీయులకు అనుమతిని ఇచ్చారు.

**విక్టోరియా మహారాణి ప్రకటన 1858:**

→ 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటు తదనంతరం భారత ప్రభుత్వ చట్టం - 1858 ని ప్రవేశపెట్టారు.

→ ఈ చట్టం ద్వారా మనదేశంలో కంపెనీ పాలన రద్దు చేయబడింది.

→ భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగమైనది.

→ బ్రిటిష్ మహారాణి సార్వభౌమత్వ పరిధిలో గల మన దేశ పరిపాలనకు అవసరమైన శాసనాలను బ్రిటిష్ పార్లమెంటు రూపొందిస్తుంది.

→ లండన్‌లో 'భారత రాజ్య కార్యదర్శి' అనే పదవిని ఏర్పాటు చేశారు.

→ భారత రాజ్య కార్యదర్శి బ్రిటిష్ కాబినెట్ లో భాగంగా మనదేశ పరిపాలనా వ్యవహారాలకు సంబంధించి బ్రిటిష్ పార్లమెంటుకు బాధ్యత వహిస్తారు.

→ కార్యదర్శికి సలహాలివ్వటం కోసం 15 మంది సభ్యులతో కూడిన కౌన్సిల్ ఏర్పాటుచేశారు

→ మొదటి కార్యదర్శి - చార్లెస్ ఉడ్స్.

→ భారత గవర్నర్ జనరల్ ను 'వైస్రాయ్'గా మార్చారు.

→ మనదేశ మొదటి వైస్రాయ్ - లార్డ్ కానింగ్

→ కంపెనీ పాలనా కాలంలోను, బ్రిటిష్ ప్రభుత్వ పాలనా కాలంలోనూ పనిచేసిన అత్యున్నత ఏకైక అధికారి - లార్డ్ కానింగ్.

→ భారత పాలనావ్యవస్థలో క్రమానుగత శ్రేణిలో కేంద్రీకృత పాలనావ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగింది.

→ ఈ చట్టాన్ని "Good Governance in India" చట్టంగా పేర్కొంటారు.

→ విక్టోరియా రాణి ఈ చట్టాన్ని భారత ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు "మాగ్నాకార్టా" వంటిదిగా అభివర్ణించినది.

→ T.B. మెకాలే ఈ చట్టాన్ని "ప్రాజ్ఞ నిరంకుశత్వాన్ని నెలకొల్పే చట్టం" గా అభివర్ణించాడు.

"పోర్ట్ ఫోలియో వ్యవస్థ – మంత్రులకు వేర్వేరు శాఖలకు బాధ్యతలివ్వడం"

* 1859 లో "Civil Procedure Code (CPC)" చట్టం
* 1860 లో "భారతీయ శిక్షాస్మృతి (IPC)".
* 1861 లో "Criminal Procedure Code (Cr. Pc)".
* Common civil code గల రాష్ట్రం – గోవా.
* 'భారతలో సివిల్ సర్వీసెస్' ను ప్రవేశపెట్టినది – కారన్‌వాలీస్.
* భారతలో ఆంగ్ల విద్యావిధానానికి మాగ్నాకార్టా వంటిది – ఉడ్స్ డిస్పాచ్.
* దేశంలో ఆంగ్ల విధానానికి దశ–దిశలను నిర్దేశించిన వ్యక్తి – లార్డ్ మెకాలే.

## కౌన్సిల్ చట్టం, 1861:

→ 1859 లో లార్డ్ కానింగ్ కాలంలో మనదేశంలో ప్రవేశపెట్టిన పోర్ట్‌ఫోలియో విధానమునకు చట్టబద్ధతను కల్పించారు. 10

→ పోర్ట్‌ఫోలియో- ప్రభుత్వంలోని మంత్రిమండలి సభ్యులకు శాఖలను కేటాయించుటను "పోర్ట్ ఫోలియో విధానం" అంటారు.

→ గవర్నర్ జనరల్‌కు ఆర్డినెన్సులను జారీచేయు అధికారం కల్పించారు.

→ ఆర్డినెన్సు అనగా 'ఉత్తర్వు', దీనికి సాధారణ శాసనాల కున్నంత విలువ ఉండును.

→ ప్రభుత్వం యొక్క ఆదాయ వ్యయాలకు సంబంధించిన సంవత్సర నివేదిక అయిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టే పద్ధతిని ప్రారంభించారు.

→ కేంద్ర Legislative Council లో మొదటిసారిగా భారతీయులకు ప్రాతినిధ్యం కల్పించారు. వారు: (1) పాటియాలా మహారాజు
(2) బెనారస్ మహారాజు
(3) సర్. దినకర్‌రావు

→ బొంబాయి, మద్రాసుల యందు Legislative Council లను ఏర్పాటు చేసారు.

## కౌన్సిల్ చట్టం, 1892:

→ ఈ చట్టం ద్వారా కేంద్ర శాసనసభలో భారతీయుల ప్రాతినిధ్యమును '6' కు పెంచటం జరిగింది. శాసనసభలో సభ్యత్వం పొందినవారు:

(1) సురేంద్రనాథ్ బెనర్జీ
(2) గోపాలకృష్ణ గోఖలే
(3) దాదాభాయి నౌరోజీ
(4) ఫిరోజ్‌షా మెహతా
(5) రాష్ బిహారీ ఘోష్
(6) బిల్‌గ్రామి

→ కేంద్ర శాసనసభలో బడ్జెట్ మినహాయించి మిగిలిన పరిపాలనా అంశాలపై ప్రశ్నించే అవకాశాన్ని కల్పించారు.

→ మనదేశంలో మొదటిసారిగా ప్రతినిధుల ఎంపిక ప్రక్రియను ప్రవేశపెట్టారు

* 1885 లో భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడింది.
* R.C. మజుందార్ భారత జాతీయోద్యమాన్ని 3 దశలుగా వర్గీకరించారు.

  అవి: (i) మితవాద దశ (1885—1905)

  (ii) అతివాద దశ (1905—1920)

  (iii) గాంధీ దశ (1920—1947)

* 1905 లో లార్డ్ కర్జన్ బెంగాల్‌ను విభజించాడు.
* బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా వందేమాతరం ఉద్యమం, స్వదేశీ ఉద్యమం, జరిగినవి.
* 1906 లో ఢాకా నవాబు సలీముల్లా అలీ సోదరుల నేతృత్వంలో 'ముస్లిం లీగ్' ఏర్పడినది.
* 1907 లో భారత జాతీయ కాంగ్రెస్‌లో అతివాదులు, మితవాదుల మధ్య సూరత్ చీలిక ఏర్పడినది.

## 1909, మింటో-మార్లే సంస్కరణలు:

→ 1909 లో ప్రవేశపెట్టిన కౌన్సిల్ చట్టానికి భారత రాజ్య కార్యదర్శి అయిన లార్డ్ మార్లే, గవర్నర్ జనరల్ లార్డ్ మింటోలు కలిసి ఈ సంస్కరణలకు రూపకల్పన చేయుటవల్ల ఈ పేరు వచ్చినది.

→ మనదేశంలో మొదటిసారిగా పరిమిత ప్రాతిపదికపై ఓటింగ్ పద్ధతిని ప్రవేశపెట్టారు.

→ కేంద్ర Legislative Council ను Imperial Legislative Council గా మార్చి వేయటం జరిగింది.

→ Legislative Council సభ్యుల సంఖ్యను 60 కి పెంచటం జరిగింది.

→ గవర్నర్ జనరల్ Executive Council లో భారతీయులకు మొదటిసారిగా ప్రాతినిధ్యం కల్పించారు.

→ కౌన్సిల్ సభ్యునిగా నియమించబడిన మొదటి భారతీయుడు — సత్యేంద్రప్రసాద్ సిన్హా (S.P. సిన్హా)

→ భారతదేశంలో మతప్రాతిపదికన ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలను (రిజర్వేషన్లను) ఏర్పాటు చేశారు.

→ భారత దేశంలో ఈ మతప్రాతిపదిక నియోజక వర్గాల పితామహుడు మింటో

→ శాసన సభలో బడ్జెట్ తో సహా అన్ని అంశాలపై ప్రశ్నించే అవకాశాన్ని తీర్మానాలు ప్రవేశపెట్టే అవకాశాలు కల్పించారు.

* 1911 లో లార్డ్ హార్డింజ్ కాలంలో ఈ క్రింది సంఘటనలు జరిగినవి.

(a) భారతదేశ రాజధానిని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చివేశారు.

(b) బెంగాల్ విభజనను రద్దు చేశారు.

(c) 1911 లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో 'జనగణమన' గీతాన్ని మొదటిసారిగా ఆలపించారు.

* 1913 లో లాలా హరదయాళ్ గదర్ పార్టీని లండన్‌లో ప్రారంభించారు.

* 1916 లో శ్రీమతి అనిబిసెంట్ మరియు బాలగంగాధర్ తిలక్ లు 'హోంరూలు' ఉద్యమాన్ని నిర్వహించారు.

* 1919 లో బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టిన రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా నిరసనను తెలియజేశారు.

* 1919 లో జలియన్‌వాలాబాగ్ లో జరిగిన దురంతానికి ప్రధాన బాధ్యుడు జనరల్ డయ్యర్.

* మొదటి ప్రపంచ యుద్ధంలో భారతీయులు బ్రిటిష్ వారికి సహకరించినందుకు యుద్ధానంతరం 'Domenian Status' తో కూడిన పాక్షిక స్వాతంత్ర్యాన్ని ఇస్తామని పేర్కొన్నప్పటికీ ఆచరణకు నోచుకోలేదు.

## మాంటేగు - చేమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం, 1919:

→ భారతరాజ్య కార్యదర్శియైన శ్రీ మాంటేగు, గవర్నర్ జనరల్ అయిన చెమ్స్‌ఫర్డ్‌లు ఈ చట్టాన్ని రూపొందించారు.

→ భారతదేశంలో బాధ్యతాయుతమైన పరిపాలన ప్రవేశపెట్టడం లక్ష్యంగా పేర్కొన్నారు.

→ కేంద్ర శాసనసభలో మొదటిసారిగా ద్విసభా విధానాన్ని ప్రవేశపెట్టారు.

(a) Council of States;

* 60 మంది సభ్యులుగల ఈ సభ ఎగువసభగా పనిచేస్తుంది.
* పదవీకాలం 5 సం.లు.
* దీనికి ఫ్రెడరిక్ వైట్ అధ్యక్షుడిగా పనిచేశారు.

(b) Legislative Council;

* మొత్తం సభ్యుల సంఖ్య 143(స్పీకర్ కాకుండా).
* పదవీకాలం 3 సం.లు.
* అధ్యక్షుడు విఠల్‌భాయ్ పటేల్
  ఉపాధ్యక్షుడు సచ్చిదానంద సిన్హా.

• పైన పేర్కొన్న సభల పదవీకాలం పూర్తికాకముందే వాటిని రద్దు చేసే అధికారము గవర్నర్ జనరల్‌కు ఉంటుంది.

→ రాష్ట్రాలలోని శాసనసభల సభ్యుల సంఖ్యను పెంచారు.

→ ప్రభుత్వ అధికారాలను సూత్రప్రాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజన చేయటం జరిగింది.

(a) జాతీయ ప్రాముఖ్యమున్న విషయాలు కేంద్రానివి.

Ex: విదేశీ వ్యవహారాలు, రక్షణ, కరెన్సీ, Railways ...

(b) ప్రాంతీయ ప్రాముఖ్యమున్న విషయాలు రాష్ట్ర ప్రభుత్వానివి.

Ex: వ్యవసాయం, నీటిపారుదల, స్థానిక స్వపరిపాలన, రోడ్లు రవాణా ...

→ రాష్ట్రాలలో ద్వంద్వ ప్రభుత్వాలను ప్రవేశపెట్టారు. అనగా ప్రభుత్వపాలనా అంశాలను రెండు భాగాలుగా వర్గీకరించారు.

(a) రిజర్వుడు జాబితా - అధిప్రాముఖ్యం కలిగిన అధికారాలు మరియు ఆదాయం కలిగిన భూమిశిస్తు, శాంతిభద్రతలు, న్యాయం వంటి అంశాలు.

(2) గవర్నర్‌చే నియమింపబడే మంత్రులకు (అధికారులకు) ఈ జాబితాపై అధికారాలు కల్పించారు. వీరు శాసనసభకు ఎలాంటి బాధ్యతలూ వహించరు. 12

(b) Transferred జాబితా: అధికారాలు, ప్రాముఖ్యం లేకుండా కేవలం బాధ్యతలు మాత్రమే కలిగివుండే అంశాలు ఈ జాబితాలో చేర్చారు.

Ex: స్థానిక స్వపరిపాలన, ఆరోగ్యం ....

(1) భారతీయ మంత్రులకు ఈ జాబితాపై అధికారం కల్పించారు. వీరు శాసనసభకు సమిష్టి బాధ్యత వహించాలి.

→ చట్ట సభలయందు సిక్కులకు ప్రత్యేక రిజర్వేషన్‌లు కల్పించారు.

→ 10 సం॥ల తర్వాత ఈ చట్టం అమలు తీరును పర్యవేక్షించుటకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయబడుతుందని పేర్కొన్నారు.

→ ఈ చట్టాన్ని 1921లో అమలు జరిపారు. అమలుద్వారా సంభవించిన ముఖ్యమైన మార్పులు.

(ప్రభుత్వ ఖాతాల సంఘం)

(a) Public Accounts Committee (PAC) ని 1921లో ఏర్పాటుచేశారు.

(b) సాధారణ బడ్జెట్ నుండి రైల్వే బడ్జెట్‌ను వేరుచేశారు.

(c) కేంద్ర బడ్జెట్ నుండి రాష్ట్రాల బడ్జెట్ ను వేరుచేశారు.

(d) ఇండియా కౌన్సిల్ ను రద్దు చేశారు.

(e) భారత రాజ్య కార్యదర్శి ప్రాముఖ్యాన్ని తగ్గిస్తూ లండన్‌లో భారత హై కమీషనర్‌ను నియమించారు.

→ ఉద్యోగుల ఎంపిక కోసం కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటుచేశారు.

* 1920లో గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించారు.

* 1922లో చౌరీ-చౌరా హింసాత్మక సంఘటన కారణంగా ఉద్యమాన్ని విరమించారు.

* 1923 లో పండిట్ మోతీలాల్ నెహ్రూ, చిత్తరంజన్ దాస్‌లు కలిసి స్వరాజ్ పార్టీని స్థాపించారు.

## సైమన్ కమీషన్ :

→ మాంటేగు-చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల అమలు తీరును పర్యవేక్షించుటకు 1927 లో సర్ జాన్ సైమన్ నేతృత్వంలో ఒక కమీషన్‌ను ఏర్పాటు చేశారు.

→ 1928లో సైమన్ కమీషన్ భారత్‌ను సందర్శించినది.

→ ఈ కమీషన్‌లో భారతీయులకు ప్రాతినిధ్యం ఇవ్వకపోవటాన్ని నిరసిస్తూ భారత ప్రజలు "సైమన్ గో బ్యాక్" అనే ఉద్యమాన్ని నిర్వహించారు.

→ 1930లో సైమన్ కమీషన్ లండన్‌లో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

ముఖ్యాంశాలు :

(1) భారత్‌లో సమాఖ్య తరహా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.
(2) 1919 చట్టం ద్వారా ప్రవేశపెట్టిన ద్వంద్వ పాలనను రద్దు చేయాలి.
(3) పరిపాలనలో భారతీయులకు భాగస్వామ్యం కల్పించాలి.
(4) చట్ట సభలయందు భారతీయుల ప్రాతినిధ్యం పెంచాలి.

* 1929లో లాహోర్‌లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ సమావేశం సంపూర్ణ స్వరాజ్య తీర్మానాన్ని ఆమోదించినది.

* 1930లో గాంధీజీ శాసనోల్లంఘనోద్యమం ప్రారంభించారు. దీనినే "ఉప్పు సత్యాగ్రహం", "దండి సత్యాగ్రహం" అని కూడా పిలుస్తారు.

## రౌండ్ టేబుల్ సమావేశాలు :

→ సైమన్ కమీషన్ నివేదికలోని అంశాలను చర్చించుటకు కోసం భారత దేశంలోని అన్ని వర్గాల ప్రజలతో సంప్రదింపులు జరుపుటకోసం బ్రిటీష్‌వారు లండన్‌లో 3 రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు.

→ * మొదటి రౌండ్ టేబుల్ సమావేశం, 1930
* 2వ రౌండ్ టేబుల్ సమావేశం 1931
* 3వ " " , 1932

మహాత్మా గాంధీ 2వ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైనారు. ఈ సందర్భంగా గాంధీజీ, లార్డ్ ఇర్విన్‌ల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దీనినే "ఇర్విన్ ఒప్పందం" గా పిలుస్తారు.

* పై మూడు సమావేశాలకు హాజరైన ప్రముఖులు — Dr. B.R. అంబేద్కర్.

* 1932లో నాటి బ్రిటిష్ ప్రధానిమైన రామ్సే మెక్‌డొనాల్డ్ 13 కమ్యూనల్ అవార్డును ప్రకటించారు.

* 1932 లో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించే అంశాలపై ప్రకటింపబడిన కమ్యూనల్ అవార్డుపై Dr. అంబేద్కర్, గాంధీల మధ్య — కుదిరిన అవగాహనను 'పూనా ఒప్పందం' గా పేర్కొంటారు.

* 1933లో బ్రిటిష్ పార్లమెంటుచే ఏర్పాటు చేయబడిన సెలక్ట్ కమిటీ భారత్‌లో బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టబోయే చట్టానికి సంబంధించిన వివరాలను అధికారికంగా శ్వేతపత్ర రూపంలో ప్రకటించారు.

* లార్డ్ లిన్ లిత్‌గో నేతృత్వంలో ప్రకటించిన శ్వేతపత్రం ఆధారంగా 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

భారత ప్రభుత్వ చట్టం, 1935 :

⇒ బ్రిటిష్ ప్రభుత్వం భారత పరిపాలన కోసం ప్రవేశపెట్టిన చట్టాలన్నిటిలో సమగ్రమైన
→ 800 సం,ల బ్రిటిష్ పార్లమెంట్ చరిత్రలో ఆమోదింపబడిన అతిపెద్ద చట్టం.
→ భారత రాజ్యాంగానికి ప్రధాన మూలాధారంగా ఈ చట్టాన్ని పేర్కొనవచ్చు.
→ ఈ చట్టంలో మొత్తం 321 అధికరణాలు, 10 షెడ్యూళ్లు కలవు.
→ రాజ్యాంగ నిర్మాతలు 70% పైగా అంశాలను అనగా 247 అంశాలను ఈ చట్టం నుండి స్వీకరించారు.
→ భారత రాజ్యాంగానికి 'నకలు'(Xerox Copy) వంటిదిగా పేర్కొంటారు.
→ భారత రాజ్యాంగానికి మాతృక 1935 చట్టం.
→ భారతదేశంలో బాధ్యతాయుతమైన పరిపాలనను ప్రవేశపెట్టడమే ఈ చట్టం యొక్క ముఖ్య లక్ష్యంగా పేర్కొనబడింది.

ముఖ్యాంశాలు:

→ సమాఖ్య ఏర్పాటు – సైమన్ కమీషన్ సూచనలనుసరించి మనదేశంలో బ్రిటిష్ వారు సమాఖ్య తరహా విధానం ప్రవేశపెట్టారు.

* కేంద్రమరియు రాష్ట్రప్రభుత్వాల మధ్య అధికారాల పంపిణీ చేశారు.
  - (a) కేంద్ర జాబితా: దేశరక్షణ, విదేశీ వ్యవహారాలు, కరెన్సీ, రైల్వేలు, పోస్టాఫీసులు వంటి జాతీయ ప్రాముఖ్యం కల్గిన 59 అంశాలు.
  - (b) రాష్ట్ర జాబితా: వ్యవసాయం, నీటిపారుదల, విద్య, స్థానిక స్వపరిపాలన వంటి ప్రాంతీయ ప్రాముఖ్యం కలిగిన 54 అంశాలు.
  - (c) ఉమ్మడి జాబితా: వివాహం, విడాకులు, వారసత్వం వంటి 36 అంశాలను ఈ జాబితాలో చేర్చి వీటిపై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు కల్పించారు.

పై మూడు జాబితాలలో పేర్కొనబడని అంశాలు మరియు క్రొత్తగా వచ్చే అంశాలను అవశిష్టాంశాలుగా పేర్కొంటూ వాటిపై బ్రిటిష్ గవర్నర్ జనరల్ కు అధికారాలు కల్పించారు...

→ కేంద్ర శాసన సభ – కేంద్రంలో ద్విసభా విధానం కొనసాగిస్తూ సభలలోని సభ్యుల సంఖ్యను పెంచటం జరిగింది.

(a) Council of States: మొత్తం సభ్యుల సంఖ్య 260. వీరిలో 1/3 వంతు సభ్యులను మనదేశంలోని స్వదేశీ సంస్థానాల ప్రతినిధులకు కేటాయించటం జరిగింది. ఈ సభ్యులు ప్రజల ద్వారా ఎన్నుకోబడతారు.

(b) Legislative Assembly: మొత్తం సభ్యుల సంఖ్య 375. వీటిలో 1/3 వంతు స్థానాలను స్వదేశీ సంస్థానాలకు కేటాయించారు. దీనిలోని సభ్యులను రాష్ట్రాలలోని Legislative Assembly సభ్యులు ఎన్నుకుంటారు.

* భారతదేశంలోని స్వదేశీ సంస్థానాలు సమాఖ్య వ్యవస్థలో చేరుటకు నిరాకరించుటవల్ల సమాఖ్య విధానం అమలులోకి రాలేదు. (19)

* భారతదేశంలోని మొత్తం 11 బ్రిటీష్ పాలిత ప్రాంతాలలో 6 రాష్ట్రాలయందు ద్విసభా విధానాన్ని ప్రవేశపెట్టారు. 14

→ రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి —

* 1919 చట్టం ద్వారా మనదేశంలోని రాష్ట్రాలలో ప్రవేశపెట్టబడిన ద్వంద్వ ప్రభుత్వ విధానాన్ని 1935 చట్టం ద్వారా రద్దు చేశారు.

* రాష్ట్రాలలో Reserved & Transfered జాబితాలను రద్దు చేసి రాష్ట్ర జాబితాలోని 54 అంశాలపై భారతీయ మంత్రులకు అధికారాలు కల్పించారు.

→ కేంద్రంలో ద్వంద్వ ప్రభుత్వం —

* రాష్ట్రాలలో రద్దు చేసిన ద్వంద్వ ప్రభుత్వ విధానాన్ని 1935 చట్టం ద్వారా కేంద్రంలో ప్రవేశపెట్టారు.

* ప్రాముఖ్యం కలిగిన అధికారాలు, ఆదాయం కలిగిన అంశాలను Reserved జాబితాగా పేర్కొంటూ వాటిపై బ్రిటీష్ గవర్నర్ జనరల్‌కు అధికారాలు కల్పించారు.

* అధికారాలు, ఆదాయం మరియు ప్రాముఖ్యం లేని శాఖలను Transfered జాబితాగా పేర్కొంటూ వాటిపై భారతీయ మంత్రులు అధికారం వహించారు.

→ * భారతదేశంలోని చట్ట సభలయందు బలహీన వర్గాలకు, కార్మికులకు, స్త్రీలకు, యూరోపియన్లకు ప్రత్యేక నియోజక వర్గాల నేర్పాటు చేశారు.

→ ఫెడరల్ కోర్టు ఏర్పాటు —

* మనదేశంలో సమాఖ్య విధానం ప్రవేశపెట్టినందున కేంద్రానికి రాష్ట్రాలకూ; రాష్ట్రాలకూ, రాష్ట్రాలకూ మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించుటకు ఫెడరల్ కోర్టు ఏర్పాటు చేశారు.

→ భారత్ నుండి బర్మా మరియు బీరార్‌ను ఏర్పాటు చేశారు.

* 1937 లో ఈ చట్టం అమలు చేయటం వలన ఆ సమయంలోనే ఏర్పాటు అమలులోకి వచ్చింది.

→ భారతదేశ విత్తపరమైన అంశాలను క్రమబద్ధీకరించుటకు కోసం RBI ను ఏర్పాటు చేశారు.

→ భారత ప్రజలలో కేవలం 28.5% ప్రజలకు మాత్రమే ఓటు హక్కు కల్పించారు.

→ భారత రాజధానిని ఢిల్లీ నుండి న్యూఢిల్లీకి తరలించారు.

→ ఈ చట్టాన్ని మహమ్మదాలీ జిన్నా "అసమంజసమైనది, అనంగీకారమైనది, ఆచరణకు నోచుకోనిది పూర్తిగా చెడ్డది" అని [illegible] విమర్శించారు.

→ నెహ్రూ, "పటిష్టమైన బ్రేకుల వ్యవస్థ కలిగిన ఇంజన్ లేని వాహనం" వంటిదిగా ఈ చట్టాన్ని వర్ణించారు.

→ గాంధీజీ, "మనదేశంలో నూతన బానిసత్వానికి నాంది" వంటిది.

→ Prof. K. T. షా "భారత ప్రజలపై బ్రిటీష్ ప్రభుత్వం బలవంతంగా రుద్దబడిన చట్టం".

→ ఈ చట్టాన్ని 1937 లో అమలు పరిచారు. 1937 లో కేంద్ర మరియు రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు నిర్వహించారు.

→ * 1939 లో రాష్ట్రప్రభుత్వాలు రాజీనామా చేశాయి.

* 2వ ప్రపంచ యుద్ధంలో బ్రిటీష్‌వారు భారతీయులను సంప్రదించకుండానే మనదేశం జర్మనీకి వ్యతిరేకంగా బ్రిటన్ తరఫున పోరాడుతుందని ప్రకటించటాన్ని నిరసిస్తూ ఈ రాజీనామాలు జరిగాయి.

## ఆగస్టు ప్రతిపాదనలు, 1940:

→ లార్డ్ లిన్‌లిత్‌గో ఈ ప్రతిపాదనలు రూపొందించారు.

→ 2వ ప్రపంచ యుద్ధానంతరం భారత దేశానికి అధినివేశ ప్రతిపత్తి (Dominion Status) తో కూడిన పాక్షిక స్వాతంత్ర్యాన్ని ఇస్తామని దానికి బదులుగా భారతీయులు 2వ ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ వారికి సహకరించాలి.

→ ఈ ప్రతిపాదనలను భారతీయులు తీవ్రంగా వ్యతిరేకించారు.

## క్రిప్స్ ప్రతిపాదనలు, 1942:

→ భారత ప్రజల ప్రతిపాదనయైన రాజ్యాంగ పరిషత్ ఏర్పాటును ఈ మొదటి సారిగా అంగీకరించారు.

→ గతంలో బ్రిటిష్ వారు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని పేర్కొంటూ దానికి బదులుగా భారతీయులు బ్రిటిష్ వారికి సహకరించాలి.

→ క్రిప్స్ ప్రతిపాదనల్ని వ్యతిరేకిస్తూ భారత జాతీయ కాంగ్రెస్ చారిత్రాత్మకమైన 'క్విట్ ఇండియా' తీర్మానం ఆమోదించినది.

→ గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంలోనే "Do or Die" అనే నినాదాన్నిచ్చారు.

→ క్రిప్స్ ప్రతిపాదనల్ని గాంధీజీ, "దివాళా తీయబోయే బ్యాంకుకు తర్వాత తేదీని ప్రకటించబడిన చెక్కుగాను మరియు Post dated చెక్కు"గాను వర్ణించారు.

## వేవెల్ ప్రణాళిక, 1945:

→ 1945 నాటి గవర్నర్ జనరల్ అయిన లార్డ్ వేవెల్ ఈ పథకం రూపొందించాడు.

→ దేశ సార్వభౌమత్వం, రక్షణ, విదేశీ వ్యవహారాలు, కరెన్సీవంటి అంశములపై బ్రిటిష్ ప్రభుత్వానికి అధికారాలను కల్పిస్తూ మిగిలిన అంశాలపై భా- భారతీయులకు అధికారాలిస్తామని, దీనికి బదులుగా భారతదేశంలోని అన్ని వర్గాలు ప్రాతినిధ్యం కలిగివుండే విధంగా ఒక యుద్ధ సలహా మండలిని ఏర్పాటు చేయాలని సూచించాడు.

## సిమ్లా సమావేశం, 1945:

→ కాంగ్రెస్ కు, ముస్లింలీగ్ లకు మధ్య సయోధ్య కుదర్చటం కోసం భూలాభాయి దేశాయ్, లియాఖత్ అలీఖాన్ ల మధ్య అవగాహన కుదర్చటం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

→ పాకిస్తాన్ ఏర్పాటును గూర్చి ప్రస్తావన లేదనే కారణంతో — ముస్లింలీగ్, స్వాతంత్ర్యం గురించి నిర్దిష్టాత్మక ప్రతిపాదన లేదనే కారణంతో కాంగ్రెస్ ఈ సమావేశం నుండి నిష్క్రమించారు.

## C.R. ఫార్ములా, 1944:

→ కాంగ్రెస్, ముస్లింలీగ్ ల మధ్య ఐక్యతను సాధించి సమిష్టిగా కృషి ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందనే భావంతో చక్రవర్తుల రాజగోపాలాచారి ఈ ప్రతిపాదనలు చేశాడు.

* దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత పాకిస్తాన్ ఏర్పాటును కోరుతున్న ప్రాంతాలలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని, మెజారిటీ ప్రజలభిప్రాయానుసారంగా నిర్ణయం తీసుకోవచ్చునని C.R. తన ఫార్ములాలో పేర్కొన్నాడు.

* పాకిస్తాన్ ఏర్పాటును ప్రత్యక్షంగా అంగీకరించకపోవటాన్ని నిరసిస్తూ ముస్లింలీగ్, దేశ విభజనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఈ ఫార్ములాను దుమ్మెత్తి పోశాయి.

## క్యాబినెట్ మిషన్, 1946:

→ 2 వ ప్రపంచ యుద్ధానంతరం బ్రిటన్ లో జరిగిన ఎన్నికలలో Labour Party అధికారంలోకి వచ్చింది.

→ లేబర్ పార్టీకి చెందిన క్లెమెంట్ అట్లీ ప్రధాని అయ్యాడు.

→ 1946, మార్చిలో బ్రిటిష్ పార్లమెంటులో ప్రకటన చేస్తూ, భారతదేశ సమస్యల పరిష్కారం చూపటం కోసం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ భారత్ ను సందర్శించనుందని ప్రకటించారు.

→ సర్ స్టాఫర్డ్ క్రిప్స్, పెథిక్ లారెన్స్, A.B. అలెగ్జాండర్ లతో కూడిన

కాబినెట్ మిషన్ భారత్‌ను సందర్శించింది.

ముఖ్య ప్రతిపాదనలు:

* భారతీయులను పాలించుటకు కోసం అవసరమైన రాజ్యాంగాన్ని రూపొందించుటకు భారతీయులచే ఒక రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు. 16
* బ్రిటిష్ పాలిత ప్రాంతాల్లో రాష్ట్ర శాసన సభలచే రాజ్యాంగ పరిషత్ సభ్యులు ఎన్నుకోబడతారు.
* స్వదేశీ సంస్థానాలు రాజ్యాంగ పరిషత్‌కు తమ ప్రతినిధులను పంపుకునే అవకాశం కల్పించబడింది.
* అధికార మార్పిడి జరిగేవరకు దేశంలోని అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం కల్పించబడే ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి.
* ఈ మిషన్ పాక్ ఏర్పాటును తిరస్కరించినది.

లార్డ్ మౌంట్‌బాటన్ పథకం, 1947:

→ వేవెల్ స్థానంలో 1947 మార్చి 22న గవర్నర్ జనరల్‌గా మౌంట్‌బాటన్‌ను నియమించారు

→ ముస్లింలీగ్ ప్రారంభంలో తాత్కాలిక ప్రభుత్వంలో చేరకుండా పాకిస్తాన్ ఏర్పాటు కోసం ప్రత్యక్ష చర్యకు పూనుకున్నది.

→ ముస్లింలీగ్ ప్రత్యక్ష చర్యవలన దేశంలో చెలరేగిన హింసను, రక్తపాతాన్ని దృష్టి యందుంచుకొని మౌంట్‌బాటన్ ఈ పథకాన్ని రూపొందించారు.

→ భారతదేశాన్ని రెండు డొమినియన్లుగా ఏర్పాటు చేయుట జరుగుతుంది.

→ హిందువులు ఎక్కువగా నివసించే ప్రాంతాలవారు భారత్‌లోను, ముస్లింల ప్రాంతాలు పాకిస్తాన్‌గా ఏర్పాటు చేయబడుతుంది.

→ వివాదాస్పద ప్రాంతాలలో రెఫరెండం నిర్వహించి మెజారిటీ ప్రకారం నిర్ణయించబడును.

→ స్వదేశీ సంస్థానాలు తమ ఇష్టానుసారం భారత్‌లోగానీ లేక పాకిస్తాన్‌లోగానీ విలీనం కావచ్చును.

→ పంజాబ్ శాసనసభ పశ్చిమ పంజాబ్‌ను పాకిస్తాన్‌లోను, తూర్పు పంజాబ్‌ను భారత్‌లోను విలీనం చేయాలని తీర్మానించారు.

→ బెంగాల్ శాసనసభ తూర్పుబెంగాల్ పాక్‌లోను, పశ్చిమబెంగాల్‌ను భారత్‌లోను విలీనం చేయాలని తీర్మానించినది.

→ సింధ్ రాష్ట్రం పాకిస్తాన్‌లో విలీనం కావాలని నిర్ణయించినది.

→ అస్సాంలోని 'సిలెట్' జిల్లాలో, వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో ప్రజాభిప్రాయ సేకరణ జరపగా పాక్‌లోనే విలీనం కావాలని అభిప్రాయ పడ్డారు.

→ జునాగఢ్‌లో రెఫరెండం జరపగా, భారత్‌లో విలీనం కావాలని నిర్ణయించారు.

→ మౌంట్‌బాటన్ పథకాన్ననుసరించి భారత విభజన జరిగినది.

→ ఈ పథకాన్ని 'డిక్కీబర్డ్' పథకమని కూడా అంటారు.

భారత స్వాతంత్ర్య చట్టం, 1947 :

→ బ్రిటిష్‌వారు భారత్‌కు 1948, జూన్ 30(నాటి వరకు) న స్వాతంత్ర్యమివ్వాలని మొదట భావించినప్పటికీ భారత్‌లో పరిస్థితుల దృష్ట్యా ముందుగానే స్వాతంత్ర్యమివ్వాలని నిర్ణయించారు.

→ భారత స్వాతంత్ర్య చట్టం బిల్లును 1947, జూలై 4 న బ్రిటిష్ పార్లమెంటులో ప్రవేశపెట్టగా 15 న పార్లమెంటు ఆమోదం పొందినది. 18 న బ్రిటిష్ రాజమకుటం ఆమోదముద్ర లభించినది.

→ భారత్‌ను భారత్ మరియు పాకిస్తాన్ అను రెండు డొమినియన్లుగా ఏర్పాటు చేస్తారు.

→ ఆగస్టు 15, 1947 న రెండు డొమినియన్లకు స్వాతంత్ర్యం ఇవ్వబడుతుంది.

→ భారత్, పాకిస్తాన్లపై ఆగస్టు 15న గతంలో బ్రిటన్‌కు గల సార్వభౌమాధికారం అంతరించిపోతుంది.

→ రెండు దేశాలలో రాజ్యాంగ రచన కోసం ఏర్పాటు చేయబడే రాజ్యాంగ పరిషత్‌లు తాత్కాలిక పార్లమెంటుగా పనిచేస్తాయి.

→ స్వంత రాజ్యాంగాలను రూపొందించేవరకు 1935 చట్టాన్ననుసరించి పరిపాలన ఉంటుంది.

→ బ్రిటిష్ కామన్వెల్త్‌లో సభ్యత్వం పొందుటమనేది ఆ రెండు దేశాల స్వంత నిర్ణయం.

→ రెండు దేశాలను సంప్రదించి వారి కోరిక ప్రకారం బ్రిటిష్ రాజమకుటం – గవర్నర్ జనరళ్లను నియమిస్తుంది.

→ రెండు దేశాల మధ్య సరిహద్దులను నిర్ణయించుటకు 'సిరిల్ రాడ్క్లిఫ్' నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పాటవుతుంది.

→ రెండు డొమినియన్లలో పనిచేసే ఉద్యోగులకు పదవీ(ఉద్యోగ) భద్రత కల్పించబడును.

→ ఈ చట్టాన్ని "యుద్ధం లేకుండా జరిగిన శాంతి ఒప్పందం" గా పేర్కొంటారు.

→ బ్రిటిష్ ప్రధాని క్లిమెంట్ అట్లీ ఈ చట్టాన్ని "బ్రిటిష్ పార్లమెంటు ఆమోదించిన చట్టాలలో ఉదాత్తమైనది మరియు ఉన్నతమైనదిగా అభివర్ణించారు.

* స్వాతంత్ర్య కాలనాటికి

* స్వాతంత్ర్యం నాటికి దేశంలో 562 స్వదేశీ సంస్థానాలుండగా వాటిలో 554 సంస్థానాలు భారత్‌లో విలీనం అయ్యాయి.

* భారత్‌కు గవర్నర్ జనరల్‌ను మౌంట్‌బాటన్‌ను కొనసాగించగా పాకిస్తాన్‌కు మహమ్మదాలీ జిన్నాను గవర్నర్ జనరల్‌గా నియమించారు.

* భారత స్వాతంత్ర్యాన్ని దృష్టియందుంచుకొని నెహ్రూ భారత జాతినుద్దేశించి ఎర్రకోట నుండి చేసిన ప్రసంగాన్ని "The Tryst with destiny" (or) "విధితో ఒప్పందం" అంటారు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## తాత్కాలిక ప్రభుత్వం :

→ భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిన సందర్భంగా నాటి గవర్నర్ జనరల్ మౌంట్‌బాటన్ నెహ్రూ నాయకత్వంలో ఒక తాత్కాలిక ప్రభుత్వంచే ప్రమాణస్వీకారం చేయించారు

| సంఖ్య | పేరు | శాఖ |
|---|---|---|
| 1. | జవహర్‌లాల్ నెహ్రూ | ప్రధానమంత్రి & విదేశీ వ్యవహారాలు |
| 2. | సర్దార్ వల్లభాయి పటేల్ | ఉప ప్రధాని & కేంద్ర హోంశాఖ & సర్వీసులు |
| 3. | డా. బాబు రాజేంద్రప్రసాద్ | వ్యవసాయం, ఆహారశాఖ |
| 4. | మౌలానా అబుల్‌కలాం ఆజాద్ | విద్యాశాఖ |
| 5. | డా. బి.ఆర్. అంబేద్కర్ | న్యాయశాఖ |
| 6. | సర్దార్ బల్దేవ్ సింగ్ | రక్షణ శాఖ |
| 7. | షణ్ముగం శెట్టియార్ | ఆర్థిక శాఖ |
| 8. | జాన్ మత్తై | రైల్వేలు |
| 9. | రఫీక్ అహ్మద్ కిద్వాయ్ | పౌరవిమానయానం |
| 10. | డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ | పరిశ్రమలు |
| 11. | రాజేంద్రకుమారి అమృత్‌కౌర్ | ఆరోగ్యం (మొదటి మహిళామంత్రి) |
| 12. | Ch. బాబా | వాణిజ్యం |
| 13. | N.V. గాడ్గిల్ | గనుల శాఖ |
| 14. | బాబూ జగ్జీవన్‌రాం | కార్మిక వ్యవహారాలు |

## రాజ్యాంగ పరిషత్:

→ భారత రాజ్యాంగాన్ని రూపొందించి ఆమోదించినది రాజ్యాంగ పరిషత్.

→ 'రాజ్యాంగ పరిషత్' అనే భావనను మొదట వ్యక్తీకరించినది – M.N. రాయ్.

→ 'స్వరాజ్' అనే పదాన్ని మొదట ఉపయోగించినది – దాదాభాయ్ నౌరోజీ.

→ భారత స్వాతంత్ర్యాన్ని (స్వరాజ్) అనుసరించి పరిపాలన చేయుటకు మన దేశానికి సొంత రాజ్యాంగం అవసరమని భారత జాతీయ కాంగ్రెస్ 1918 లో తీర్మానించినది.

→ 1921 లో మహాత్మాగాంధీ 'Young India' లో వ్యాసం రాస్తూ "భారత్‌కు స్వాతంత్ర్యం అనేది భిక్ష కాదని, భారత ప్రజలు రాజకీయ భిక్షాటకులు కాదని, ప్రజలు తమను తాము అభివ్యక్తీకరించుకొనుటకు గల స్వేచ్ఛ మాత్రమేనని" పేర్కొన్నారు.

→ 1924 లో పండిట్ మోతీలాల్ నెహ్రూ నేతృత్వంలో జరిగిన Round Table సమావేశం భారత ప్రజలందరి ప్రయోజనాలను సంరక్షించుటకు ప్రజలందరికి ప్రాతినిధ్యం కల్పించబడే ఒక కమిటీని ఏర్పాటు చేసి దాని ద్వారా చట్టరూపకల్పన చేయాలని తీర్మానించారు.

→ 1925 లో శ్రీమతి అనిబిసెంట్ బ్రిటిష్ పార్లమెంట్‌లో "Common wealth of India" బిల్లును ప్రవేశపెడుతూ, Ireland ప్రజల మాదిరిగానే భారత ప్రజలకు శాశ్వత ప్రాతిపదికపై హక్కులు కల్పించాలని సూచించారు.

→ మోతీలాల్ నెహ్రూ 1928 లో రూపొందించిన నివేదికను "భారతీయులచే సొంత రాజ్యాంగం కోసం జరిగిన నిర్మాణాత్మక కృషిగా" ముఖ్యంగా పేర్కొంటారు.

→ నెహ్రూ నివేదికలో భారతీయుల హక్కుల గురించి, అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాల గురించి, ప్రభుత్వ పరిపాలన గురించి పేర్కొనటం జరిగింది.

→ 1936 లో జవహర్‌లాల్ నెహ్రూ 'హెరాల్డ్' పత్రికకు వ్యాసం రాస్తూ భారత ప్రజల సమస్యకు ఒకే ఒక పరిష్కార మార్గం కలదని, అది వారు తమను తాము పాలించుకొనుటకు అవసరమైన చట్టాన్ని రూపొందించుకొనే స్వేచ్ఛ కల్పించాలని అభిప్రాయపడ్డారు.

→ 1938 లో హరిపుర కాంగ్రెస్ సమావేశం నెహ్రూ అభిప్రాయాన్ని ఆత్మసంగా ఆమోదించినది.

→ 1942 లో క్రిప్స్ ప్రతిపాదనల ద్వారా బ్రిటిష్ వారు మొదటిసారిగా రాజ్యాంగ పరిషత్ ఏర్పాటును గుర్తించారు.

→ 1946లో కాబినెట్ మిషన్ యొక్క సూచననుసరించి రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. (27)

→ 1946 జూన్-జూలై లో రాజ్యాంగపరిషత్‌కు ఎన్నికలు జరిగాయి. 18

→ రాజ్యాంగ పరిషత్‌లో ప్రతి 10 లక్షల జనాభాకు ఒక సభ్యుని చొప్పున ప్రాతినిథ్యం కల్పించారు.

→ బ్రిటిష్ పాలిత ప్రాంతాలనుండి ఎన్నుకోబడిన సభ్యుల సంఖ్య 292.

→ స్వదేశీ సంస్థానాల నుండి ప్రాతినిథ్యం వహించేవారు 93 మంది, Chief Commissionarate ప్రాంతాలనుండి ప్రాతినిథ్యం నలుగురు.

→ దేశ విభజనకు ముందు రాజ్యాంగ పరిషత్ మొత్తం సభ్యులు - 389.

→ విభజనకు పూర్వం పరిషత్‌కు ఎన్నికైన కాంగ్రెస్ సభ్యులు - 208 కాగా ముస్లిం లీగ్ సభ్యుల సంఖ్య - 73.

→ దేశ విభజన తర్వాత పరిషత్ సభ్యుల సంఖ్య 299.

→ బ్రిటిష్ పాలిత ప్రాంతాలకు ప్రాతినిథ్యం - 229.
స్వదేశీ సంస్థానాల ప్రాతినిథ్యం - 70.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

→ రాజ్యాంగ పరిషత్‌కు నియామక సభ్యుల సంఖ్య 15.

→ రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికలు నైసర్గిక ప్రాతినిధ్య పద్ధతిపై జరిగాయి.

→ బ్రిటిష్ పాలిత ప్రాంతాలలోని శాసనసభల సభ్యులు పరిషత్ సభ్యులనెన్నుకున్నారు.

→ ముస్లింలకు మరియు సిక్కులకు మత ప్రాతిపదికపై ప్రత్యేక నియోజకవర్గాలేర్పరిచారు.

→ స్వదేశీ సంస్థానాల నుండి ఆయా సంస్థానాధీశులు పరిషత్‌కు సభ్యులను నియమించారు.

## రాజ్యాంగ పరిషత్ నిర్మాణం :

→ భారతదేశం భిన్నత్వానికి నిలయమైనందున రాజ్యాంగ పరిషత్‌లో మన దేశంలోని అన్ని వర్గాలకూ ప్రాతినిథ్యం కల్పించారు.

| సంఖ్య | | |
|---|---|---|
| 1. | భారత జాతీయ కాంగ్రెస్ | నెహ్రూ, పటేల్, రాజేంద్రప్రసాద్, పట్టాభి సీతారామయ్య |
| 2. | ముస్లింలు | మహ్మద్ సయ్యద్ సాదుల్లా, మౌలానా అబుల్ కలాం ఆజాద్ |

3. సిక్కులు — సర్దార్ బల్దేవ్ సింగ్, హుకుం సింగ్

4. ఐరోపియన్లు — ఫ్రాంక్ ఆంటోనీ

5. పారశీకులు — Dr. H.B. మోడీ

6. హిందూమహాసభ — Dr. శ్యాం ప్రసాద్ ముఖర్జీ, M.R. జయకర్

7. అఖిల భారత షెడ్యూల్ కులాల సంఘం — Dr. B.R. అంబేద్కర్

8. అఖిల భారత మహిళా సంఘం — హంసా మెహతా

9. అఖిల భారత జమీందార్ల సంఘం — దర్భంగ మహారాజా

10. అఖిల భారత కార్మిక సంఘాలు — బాబూ జగ్జీవనరాం

11. అల్పసంఖ్యాక వర్గాలు — Dr. H.C. ముఖర్జీ

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704136226

→ రాజ్యాంగ పరిషత్‌కు జరిగిన ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయినప్పటికీ నియమించబడిన వ్యక్తి - డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ.

→ దేశ విభజన కారణంగా బెంగాల్ నుండి ఎన్నికైన అంబేద్కర్ తన సభ్యత్వాన్ని కోల్పోగా వారిని బొంబాయి నుండి ఎంపిక చేయుట జరిగింది.

→ దేశ విభజన కారణంగా రాజ్యాంగ పరిషత్ సభ్యత్వాన్ని కోల్పోయిన ఏకైక కమ్యూనిస్ట్ సభ్యుడు - సోమనాథ్ లహరి.

## పనివిధానము (నిర్మాణము):

→ వేవెల్ సూచనల ననుసరించి రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశాన్ని 1946 డిశంబర్ 9 న పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో నిర్వహించారు.

→ మొదటి సమావేశానికి తాత్కాలిక అధ్యక్షులుగా - సచ్చిదానంద సిన్హా.

→ సచ్చిదానంద సిన్హా ను ప్రతిపాదించిన వారు - J.B. కృపలానీ.

→ ఫ్రాన్సు దేశ సాంప్రదాయాన్ననుసరించి రాజ్యాంగ పరిషత్‌లో సీనియర్ సభ్యులైన సచ్చిదానంద సిన్హా ను అధ్యక్షునిగా చేశారు.

→ రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక ఉపాధ్యక్షులు — ఫ్రాంక్ ఆంటోనీ

→ మొదటి సమావేశానికి హాజరైన సభ్యులు - 211.
→ ముస్లింలీగ్, స్వదేశీ సంస్థానాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరుకాలేదు.
→ రాజ్యాంగ పరిషత్‌కు సలహాదారుడు - బెనగల్ నర్సింగరావు (B.N. Rao).
వీరు రాజ్యాంగ పరిషత్ సభ్యులు కారు.
→ అంతర్జాతీయ న్యాయస్థానానికి ఎంపికైన మొదటి భారతీయుడు B.N. Rao.
భారత రాజ్యాంగ ముసాయిదాను B.N. Rao రూపొందించారు.
→ రాజ్యాంగ పరిషత్‌కు శాశ్వత అధ్యక్షుడు - డా. బాబూ రాజేంద్రప్రసాద్
ఈ పేరును సూచించినది - J.B. కృపలాని
→ రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షులు - Dr. H.C ముఖర్జీ
- V.T. కృష్ణమాచారి
→ రాజ్యాంగ పరిషత్ కార్యదర్శి - H.B. అయ్యంగార్
→ రాజ్యాంగ పరిషత్ నుండి ముఖ్యలేఖకుడు - N.C. ముఖర్జీ

కమిటీలు: రాజ్యాంగ పరిషత్ నుండి ఏర్పడిన ప్రధాన కమిటీలు 13గా పేర్కొన్నప్పటికీ వాస్తవంగా కమిటీల సంఖ్య 22.
(అ) విధాన నిర్ణాయక కమిటీలు - 10
(ఆ) విషయ నిర్ణాయక కమిటీలు - 12
⇒ ఈ పరిషత్ నుండి ఏర్పడిన అతిపెద్ద కమిటీ - సలహాసంఘం.
సలహాసంఘానికి చైర్మన్ - సర్దార్ వల్లభాయ్ పటేల్.
⇒ కమిటీలోని మొత్తం సభ్యుల సంఖ్య (54+1).
⇒ ప్రధానమైన కమిటీ Drafting (ముసాయిదా) కమిటీ.
⇒ ముసాయిదా కమిటీ చైర్మన్ - Dr. B.R. Ambedkar.
⇒ ఈ కమిటీలోని సభ్యులు:

1. డా. అంబేద్కర్ ........ చైర్మన్
2. గోపాలస్వామి అయ్యంగార్ — సభ్యులు
3. అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ — "
4. కె.యం. మున్షీ — "
5. మహ్మద్ సయ్యద్ సాదుల్లా — "

6. B.L. మిత్రల్ (వీరు అనారోగ్యాని గురికావటంతో వీరి స్థానంలో నియమించిన వ్యక్తి - N. మాధవరావు)

7. D.B. ఖైతాన్ (1948లో మరణించటంతో వీరి స్థానంలో T.T. కృష్ణమాచారి నియమించబడ్డారు)

* ముసాయిదా కమిటీలో న్యాయశాస్త్ర విద్యను అభ్యసించని ఏకైక వ్యక్తి T.T. కృష్ణమాచారి.

⟹ ఇతర కమిటీలు: అధ్యక్షులు:

1. సారథ్య సంఘం
2. నియమ నిబంధనల కమిటీ
3. జెండా కమిటీ

} Dr. బాబూ రాజేంద్రప్రసాద్

GITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020
Cell : 9704138226

4. ప్రాథమిక హక్కుల కమిటీ
5. అల్పసంఖ్యాక వర్గాల కమిటీ
6. రాష్ట్రాల అధికారాల కమిటీ
7. రాష్ట్ర రాజ్యాంగ కమిటీ

} సర్దార్ వల్లభాయ్ పటేల్

8. కేంద్ర రాజ్యాంగ కమిటీ
9. యూనియన్ పవర్స్ కమిటీ
10. రాష్ట్రాల సంప్రదింపుల కమిటీ

} జవహర్‌లాల్ నెహ్రూ

11. ప్రాథమిక హక్కుల ఉపకమిటీ — J.B. కృపలానీ

12. అల్పసంఖ్యాక వర్గాల ఉపకమిటీ — Dr. H.C. ముఖర్జీ

13. హౌజ్ కమిటీ — పట్టాభి సీతారామయ్య

14. శాసన సభా వ్యవహారాలు & నియమ నిబంధనల కమిటీ — G.V. మావలాంకర్

15. Credential Committee — గోపాలస్వామి అయ్యంగార్

16. ఈశాన్యరాష్ట్రాల హక్కుల కమిటీ — గోపీనాథ్ బార్డోలాయ్ — 20

17. సుప్రీంకోర్టు సన్నాహక కమిటీ — వరదాచార్య

(వీరు రాజ్యాంగ పరిషత్ సభ్యులు కారు)

** Credential Committee – రాజ్యాంగ పరిషత్‌లోని సభ్యుల వివరాలను సేకరించే కమిటీ.

⇒ రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశం 09-12-1946 న జరిగింది.
రాజ్యాంగ పరిషత్‌నుద్దేశించి ప్రసంగించిన మొదటి వ్యక్తి - Dr. సచ్చిదానంద సిన్హా

⇒ 11-12-1946 న డా. బాబు రాజేంద్రప్రసాద్‌ని పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు

⇒ 13-12-1946 న నెహ్రూ లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశపెట్టారు.

⇒ 22-07-1947 న రాజ్యాంగ పరిషత్‌లో భారత జాతీయ జెండాను ప్రదర్శించి ప్రతిపాదించినవారు డా. హంసా మెహతా.

⇒ రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించుటకు జరిపిన సమావేశాలసంఖ్య '11'

⇒ రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన తేది: 26-11-1949.

⇒ రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత వెంటనే అమలులోకొచ్చిన అంశాలు: పౌరసత్వం, ఎన్నికలు, తాత్కాలిక పార్లమెంటు, స్వదేశీ సంస్థానాధిపతులకు కల్పించిన ప్రత్యేక వసతులు.

⇒ రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగ ముసాయిదాను చర్చించి, ఆమోదించుటకు పట్టిన కాలం 165 రోజులు.

⇒ రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించుటకు తీసుకున్న సమయం: 2 సంవత్సరాల – 11 నెలల – 18 రోజులు.

⇒ రాజ్యాంగ తయారీకి చేసిన ఖర్చు: 64 లక్షలు.

⇒ రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశం: 24-01-1950 (12వ సమావేశం)

⇒ చివరి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు:
(a) "జనగణమన" ను 'జాతీయ గీతంగా' ఆమోదించటం,
(b) "వందేమాతరం" ను 'జాతీయగేయం' గా ఆమోదించటం

(C) బాబూ రాజేంద్రప్రసాద్‌ను రాష్ట్రపతిగా ఎన్నుకోవటం.
(రాజేంద్రప్రసాద్ పేరు సూచించినది: పటేల్ మరియు నెహ్రూ)

⇒ రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ చేసిన తీర్మానంపై సంతకాలు చేసిన సభ్యుల సంఖ్య — 284.

⇒ రాజ్యాంగ ఆమోద పత్రంపై పరిషత్ ఛైర్మన్‌గా రాజేంద్ర ప్రసాద్ తన ఆమోద ముద్రను వేశారు.

⇒ పరిషత్‌నుద్దేశించి చివరిగా ఉపన్యసించినది — డా. బాబూ రాజేంద్రప్రసాద్.

⇒ రాజ్యాంగం అమలులోకి వచ్చిన తేది: 26-01-1950.

(రాజ్యాంగాన్ని పరిషత్ 26-11-1949 నాడే ఆమోదించినప్పటికీ 1950 జనవరి 26 వరకు నిలిపివేయుటకు గల కారణం లాహోర్ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య తీర్మానాన్ననుసరించి 1930 జనవరి 26 నుండి ప్రతి సంవత్సరం ఆ రోజును స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిగా, ప్రతీకగా నిర్వహించినదానికి గుర్తుగా ఆ తేదీని నిర్ణయించుట జరిగింది).

⇒ రాజ్యాంగ పరిషత్ యొక్క పని విధానాన్ని 3 దశలుగా వర్గీకరించవచ్చు.

మొదటి దశ: 9-12-1946 నుండి 15-08-1947 వరకు.
(ఈ దశలో రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగ విధుల్ని మాత్రమే నిర్వహించినది.)

రెండవ దశ: 15-08-1947 నుండి 26-11-1949 వరకు,
(ఈ దశలో రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగ విధులతో పాటు దేశ పాలనకవసరమైన శాసనాలను రూపొందించు విధుల్ని కూడా నిర్వహించింది)

మూడవ దశ: 26-11-1949 నుండి 14-05-1952 వరకు,
(ఈ కాలంలో రాజ్యాంగ పరిషత్ కేవలం శాసన విధుల్ని మాత్రమే నెరవేరుస్తూ దేశ తాత్కాలిక పార్లమెంటుగా వ్యవహరించినది.)

⇒ రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగ విధులను నెరవేర్చేటప్పుడు మాత్రమే రాజేంద్రప్రసాద్ అధ్యక్షులుగా వ్యవహరించేవారు.

⇒ పరిషత్ తాత్కాలిక పార్లమెంటుగా శాసన విధులను నెరవేర్చునపుడు అధ్యక్షులుగా జి.వి. మావలంకర్ వ్యవహరించారు.

⇒ ఉపాధ్యక్షులుగా అనంతశయనం అయ్యంగార్ వ్యవహరించారు.

⇒ రాజ్యాంగ పరిషత్‌నుద్దేశించి చివరిగా మాట్లాడిన బ్రిటిష్ గవర్నర్ జనరల్ మౌంట్‌బాటన్
⇒ మన దేశానికి చివరి గవర్నర్ జనరల్‌గా మౌంట్ బాటన్ స్థానంలో గవర్నర్ జనరల్‌గా నియమించబడిన వ్యక్తి - C. రాజగోపాలాచారి. (33)
⇒ రాజాజీ చివరి, మొదటి భారతీయ గవర్నర్ జనరల్ (26-01-1950 వరకు)
⇒ రాజ్యాంగ ముసాయిదాను బి.ఎన్. రావు రాజ్యాంగ పరిషత్‌కు సమర్పించినప్పుడు 315 అధికరణలు మరియు 13 షెడ్యూళ్లు కలవు.
⇒ 1947 జులైలో చిత్తు ప్రతి (డ్రాఫ్ట్)ను ప్రచురించే సమయానికి అధికరణాలను అలాగే కొనసాగిస్తూ షెడ్యూళ్లను '8' కి తగ్గించారు.
⇒ ముసాయిదాకు ప్రతిపాదించబడిన సవరణల సంఖ్య 7,563.
రాజ్యాంగ పరిషత్ చర్చించి ఆమోదించిన సవరణలు 2,473.
⇒ రాజ్యాంగం అమలులోకి వచ్చేనాటికి 395 అధికరణాలు, 8 షెడ్యూళ్లు మరియు 22 భాగాలతో కూడుకొని ఉన్నది.

- "రాజ్యాంగ రచనకు రాజ్యాంగ పరిషత్ సమన్వయ పద్ధతిని అనుసరించినది" — గ్రాన్ విలే ఆస్టిన్

ఇతర అభిప్రాయాలు :

⇒ "రాజ్యాంగ రచనలో సమన్వయ పద్ధతికంటే సర్దుబాటు పద్ధతికే ప్రాధాన్యత ఎక్కువ ఇచ్చారు" — ఓ.పి. గోయల్
— బి.ఆర్. అంబేద్కర్‌ను రాజ్యాంగ రూపశిల్పి, అభినవ మనువు గా వర్ణించినది — M.V. పైలీ
— "రాజ్యాంగ పరిషత్‌లో నెహ్రూ, పటేల్, రాజేంద్ర ప్రసాద్, అంబేద్కర్, ఆజాద్ వంటి వారు ఒక నియంత్రణా మండలిగా వ్యవహరించారు" — గ్రాన్‌విలే ఆస్టిన్
— రాజ్యాంగ పరిషత్ ఎన్నికల్లో కేవలం 28.5% ప్రజలు మాత్రమే ఓటుహక్కు వినియోగించుకున్నారు.

– "రాజ్యాంగ పరిషత్ భారత ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల వ్యక్తీకరణకు ఒక అద్దంలాగా మారినది" – జయప్రకాష్ నారాయణ్

– "రాజ్యాంగ పరిషత్‌పై ప్రజాభిప్రాయ నీడలు లేవు" – కె. సంతానం

– "భారత రాజ్యాంగ పరిషత్ దేశంలోని కొన్ని వర్గాల ప్రజలకు మాత్రమే ప్రాతినిధ్యం వహించినది. ఒక ప్రధానమైన వర్గం దీనిలో కీలక పాత్ర పోషించినది" – విన్‌స్టన్ చర్చిల్

– "రాజ్యాంగ పరిషత్ కేవలం హిందువులకు మాత్రమే ప్రాతినిధ్యం వహించినది" – లార్డ్ సైమన్

## భారత రాజ్యాంగానికి గల ప్రధాన మూలాధారాలు

| దేశం పేరు | గ్రహించబడిన అంశం |
|---|---|
| 1) భారత ప్రభుత్వ చట్టం, 1935 | సమాఖ్య వ్యవస్థ; కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, అత్యవసర అధికారాలు, UPSC, ఉద్యోగిస్వామ్యం |
| 2) బ్రిటన్ | 1. ఏక పౌరసత్వం<br>2. సమన్యాయ పాలన<br>3. ఏకీకృత న్యాయవ్యవస్థ<br>4. పార్లమెంటు నిర్మాణం<br>5. కాబినెట్ ప్రభుత్వం<br>6. స్పీకర్<br>7. శాసన ప్రక్రియ<br>8. ఎన్నికల యంత్రాంగం<br>~~9. దేశాధిపతి నామమాత్ర అధికారిగా వ్యవహరించుట~~<br>10. ఉద్యోగుల ఎంపిక పద్ధతులు |
| 3) అమెరికా | (a) ప్రాథమిక హక్కులు<br>(b) రాజ్యాంగ ఆధిక్యత<br>(c) న్యాయ సమీక్ష<br>(d) స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయవ్యవస్థ<br>(e) రాజ్యాంగ ప్రవేశిక, పీఠిక |

(f) దేశాధిపతి పేరుమీద దేశపరిపాలన నిర్వహించుట
(g) ఉపరాష్ట్రపతి పదవి, ఎగువ సభకు అధ్యక్షుంగా వ్యవహరించుట
(h) రాష్ట్రపతిని; సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను పదవినుండి తొలగించే పద్ధతి

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

(4) ఐర్లాండ్
* ఆదేశిక సూత్రాలు
* రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి
* రాజ్యసభకు రాష్ట్రపతి 12 మంది సభ్యుల్ని నియమించుట

(5) కెనడా
• సమాఖ్య నిర్మాణం, అవశిష్టాధికారాలు కేంద్రానికి చెందుట బలమైన కేంద్రప్రభుత్వం
• గవర్నర్ల నియామకం

(6) ఆస్ట్రేలియా
⇒ ఉమ్మడి జాబితా
⇒ ఊ వాణిజ్య, వ్యాపార చట్టాలు
⇒ భాష
⇒ ఉభయ సభల సంయుక్త సమావేశం
⇒ ప్రజాప్రయోజనాల వ్యాజ్యాలు

(7) జపాన్
1. చట్టంచే నిర్ధారించబడిన పద్ధతి
2. అత్యవసర పరిస్థితి కాలంలో జీవించే హక్కును రద్దు చేయకుండుట.

(8) జర్మనీ
(i) అత్యవసర పరిస్థితి కాలంలో అనుసరించే పద్ధతులు, ప్రాథమిక హక్కుల్ని సస్పెండ్ చేయుట

(9) దక్షిణాఫ్రికా
(i) రాజ్యాంగ సవరణ పద్ధతులు

(10) రష్యా (USSR)
* సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించుట
* ప్రాథమిక విధులు

(11) ఫ్రాన్సు — 1. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం
2. రిపబ్లిక్ పద్ధతి

(12) నార్వే — * ఎగువ సభ సభ్యులను, దిగువ సభ సభ్యులు ఎన్నుకొనే పద్ధతి

→ భారతదేశ విభజనకు పూర్వం రాజ్యాంగ పరిషత్‌లో కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 68%, కాగా విభజన అనంతరం 80%.

→ భారత రాజ్యాంగానికి ప్రజల ఆమోదం లేదన్న విమర్శకులు :

రాజ్యాంగ పరిషత్ సార్వత్రిక ఓటింగ్ పద్ధతిపై ఏర్పడలేదు. పైగా రాజ్యాంగ పరిషత్ చే రూపొందించిన రాజ్యాంగాన్ని ప్రజల ఆమోదానికి పెట్టబడలేదు.

→ రాజ్యాంగ పరిషత్ సార్వభౌమాధికార సంస్థ కాదనీ, భారత రాజ్యాంగానికి బ్రిటిష్ రాజముకుటం ఆమోదం లేదనీ కేవలం రాజేంద్రప్రసాద్ ఆమోదముద్ర మాత్రమే లభించినదనీ విమర్శించారు.

→ సార్వభౌములైన భారత ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులచే ఏర్పడిన రాజ్యాంగపరిషత్‌చే రాజ్యాంగం రూపొందించబడినందున రాజ్యాంగపరిషత్‌కు, రాజ్యాంగానికి సార్వభౌమాధికారం లేదనే వాదనను పండిట్ నెహ్రూ తిరస్కరించారు.

→ "భారత రాజ్యాంగం న్యాయవాదుల స్వర్గం" — సర్. ఐవర్ జెన్నింగ్స్.

→ "భారత రాజ్యాంగం ఇంద్రుని వాహనమైన ఐరావతం లాంటిది" — H.V. కామత్.

→ "భారతరాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో సుదీర్ఘమైనది, దివ్యమైనది"
— సర్. ఐవర్ జెన్నింగ్స్.

→ "భారతరాజ్యాంగం అందమైన అతుకుల బొంత" — గ్రాన్ విల్ ఆస్టిన్.

→ "ప్రపంచ రాజ్యాంగాలన్నింటిని కొల్లగొట్టి భారత రాజ్యాంగం రూపొందించారు అని పేర్కొనడాన్ని నేను గర్విస్తున్నాను" — Dr. B.R. Ambedkar

→ "భారత రాజ్యాంగం భారతప్రజల బహుళ అవసరాలను, ప్రయోజనాలను తీర్చేది"
— పండిట్ నెహ్రూ

→ "భవిష్యత్‌లో ఏనాడైనా భారతరాజ్యాంగం వైఫల్యం చెందితే దానికి రాజ్యాంగాన్ని నిందించకూడదు. రాజ్యాంగం అమలుపరిచేవారే బాధ్యులు" — అంబేద్కర్

⇒ "భారతదేశంలో భిన్నత్వాన్ని దృష్టిలో ఉంచుకొని బహుళవర్గాల, ప్రత్యేకవర్గాల ప్రయోజనాలన్నిటినీ రాజ్యాంగంలో చేర్చటంవలన ఈ రాజ్యాంగం విశాలంగా రూపొందించబడింది" - సర్ ఐవర్ జెన్నింగ్స్.

23

## భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలు :

1. లిఖిత మరియు సుదీర్ఘ రాజ్యాంగం
2. రాజ్యాంగ ప్రవేశిక
3. లౌకిక రాజ్యాంగం
4. ప్రాథమిక హక్కులు
5. ప్రాథమిక విధులు
6. రాజ్యవిధాన ఆదేశిక సూత్రాలు
7. దృఢ అదృఢ లక్షణాల కలయిక
8. ఏకకేంద్ర సమాఖ్య లక్షణాల కలయిక
9. రాజ్యాంగ ఆధిక్యత
10. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం
11. సార్వత్రిక వయోజన ఓటుహక్కు
12. స్వతంత్ర ప్రతిపత్తిగల న్యాయవ్యవస్థ
13. న్యాయ సమీక్షాధికారం
14. స్వతంత్ర ప్రతిపత్తిగల రాజ్యాంగబద్ధ కమీషన్లు
15. ప్రత్యేక వర్గాలకు ప్రత్యేక అవకాశాలు
16. రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతం
17. ఏకీకృత లేదా సమీకృత న్యాయవ్యవస్థ

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

<u>లిఖిత మరియు సుదీర్ఘ రాజ్యాంగం</u> :- ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం.

⇒ రాజ్యాంగం అమలులోకొచ్చే కాలంనాటికి మన రాజ్యాంగంలో గల అంశాలు :

| | | 1950 | 2010 |
|---|---|---|---|
| 1 | అధికరణాలు | 395 | 445 (2010) |
| 2 | షెడ్యూల్స్ | 8 | 12 |
| 3 | భాగాలు | 22 | 24 |

→ వాస్తవంగా 1950 తర్వాత రాజ్యాంగం నుండి 24 అధికరణాలు తొలగించుట ద్వారా సంఖ్యారీత్యా అధికరణాలు 371 అయినప్పటికి 395 గానే పరిగణిస్తున్నారు.

* రాజ్యాంగంలో సవరణలద్వారా అధికరణాలకు తోడుగా చేర్చబడిన ఉప ప్రకరణాలను కూడా కలుపుకొని ప్రస్తుతం 445 అధికరణాలు కలవు.

→ రాజ్యాంగం అమలులోకొచ్చిన తర్వాత అదనంగా 4 షెడ్యూళ్లను రాజ్యాంగంలో చేర్చటంతో ప్రస్తుతం షెడ్యూళ్ల సంఖ్య 12.

→ మొత్తం భాగాలు సంఖ్య 1950 నాటికి 22 కలవు.

– 1956లో 7వ సవరణద్వారా Part-B రాష్ట్రాలకోసం ఉద్దేశించబడిన 7వ భాగమును రాజ్యాంగం నుండి తొలగించారు.

– 1976లో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రెండు భాగాలను రాజ్యాంగంలో చేర్చారు.

1. IV A భాగం ద్వారా ప్రాథమిక విధులు.
2. 14 A అనే భాగం ద్వారా పరిపాలనా ట్రిబ్యునళ్ల ఏర్పాటు.

– 1992లో పి.వి. నరసింహారావు ప్రభుత్వ కాలంలో 74వ రాజ్యాంగ సవరణ ద్వారా పట్టణ, నగరపాలక సంస్థలకోసం 9A భాగాన్ని చేర్చారు.

* ప్రస్తుత రాజ్యాంగంలో గల భాగాల సంఖ్య 24.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell: 9704138226

# భారత రాజ్యాంగం – భాగాలు

| సంఖ్య | అంశం 24 |
| --- | --- |
| 1 (1-4 అధికరణలు) | – భారత భూభాగం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు |
| 2 (5 నుండి 11) | – పౌరసత్వము |
| 3 (12-35) [12-35] | – ప్రాథమిక హక్కులు |
| 4 [36-51] | – నిర్దేశిక నియమాలు |
| 4A [51-A] | – ప్రాథమిక విధులు |
| 5 [52-151] | – కేంద్ర ప్రభుత్వము |
| 6 [152-237] | – రాష్ట్ర ప్రభుత్వాల నిర్మాణం, పనివిధానము |
| 7 [238 అధికరణం] | – పార్ట్-బి రాష్ట్రాలకు సంబంధించినది + (1956 లో దీనిని తొలగించారు) |
| 8 [239-242] | – కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన అంశాలు |
| 9 [243, 243(A)-243(O)] | – పంచాయతీ రాజ్ వ్యవస్థ, స్థానిక సంస్థలు |
| 9A [243(P-Z), ZA-ZG] | – పట్టణ, నగరపాలక సంస్థలకు సంబంధించిన అంశాలు |
| 10 [244, 244-A] | – ఆదివాసీ ప్రాంతాల పరిపాలనాంశాలు |
| 11 [245-263] | – కేంద్ర రాష్ట్రాల మధ్యగల శాసన పరిపాలనా సంబంధాలు |
| 12 [264-300A] | – ఆస్తి, ఆర్థిక పరమైన అంశాలు, ఒప్పందాలు మరియు దావాలు |
| 13 [301-307] | – వ్యాపార, వాణిజ్యానికి సంబంధించిన చట్టాలు. |
| 14 [308-323] | – యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్లు మరియు రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు |
| 14A [323A, 323B] | – కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ మరియు రాష్ట్రాల పరిపాలనా ట్రిబ్యునళ్ళు |
| 15 [324-329A] | – ఎన్నికల యంత్రాంగం, వ్యవస్థల ఏర్పాటు |
| 16 [330-342] | – ప్రత్యేక వర్గాలకు ప్రత్యేక అవకాశాలు |

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

17 (343-351) — భాషకు సంబంధించిన అంశాలు (జాతీయ, ప్రాంతీయ)

18 (352-360) — అత్యవసర పరిస్థితులకు సంబంధించిన అంశాలు

19 (361-367) — నానావిధ అంశాలు
(రాష్ట్రపతికి గవర్నర్లకు కల్పించబడ్డ ప్రత్యేక వసతులు)

20 (368) — భారత రాజ్యాంగ సవరణకు సంబంధించిన అంశాలు

21 (369-392) — తాత్కాలిక వర్తింపులు

22 (393-395) — తొలగింపులు భారతరాజ్యాంగాన్ని హిందీలోకి తర్జుమా చేయుట మొదలైన అంశాలు.

## Schedules

I ⇒ భారతదేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, వాటిపేర్లు మరియు భూభాగములు
(రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణప్పుడు ఈ షెడ్యూల్లో మార్పులు చేస్తారు)

II ⇒ దేశంలోని ఉన్నతపదవుల్లో అనగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, స్పీకర్, సుప్రీంకోర్ట్ హైకోర్టు న్యాయమూర్తులు, కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్ మొదలైనవారి జీతభత్యాలు
(జీతభత్యాలను భారత పార్లమెంటు నిర్ణయిస్తుంది)

III ⇒ ఉన్నత పదవుల్లోని వారి ప్రమాణ స్వీకారాలు
(పార్లమెంటు, శాసన సభ సభ్యులుగా పోటీచేయువారి ప్రమాణాలను గురించి కూడా పేర్కొంటుంది)

IV ⇒ రాజ్యసభలో వివిధ రాష్ట్రాలకుగల ప్రాతినిధ్యం మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రాతినిధ్యం
(నూతన రాష్ట్రాల ఏర్పాటుకు షెడ్యూల్ను సవరించాలి)

V ⇒ షెడ్యూల్డ్ జాతులు, షెడ్యూల్డ్ తెగల ప్రజల పాలన కోసం, ప్రాంతాల పరిపాలన కోసం చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలు

VI ⇒ అస్సాం, త్రిపుర, మేఘాలయ, మిజోరాం రాష్ట్రాలలో షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు తెగల అభివృద్ధికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసే "Tribal development Councils".
(ప.బె. లోని డార్జిలింగ్ జిల్లా గూర్ఖాలకోసం ఏర్పాటుచేయనున్న ప్రత్యేక అభివృద్ధి మండలిని ఈ షెడ్యూల్ లో చేర్చనున్నారు.)

VII ⇒ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల పంపిణీ జాబితా

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

| | 1950 | 2010 |
|---|---|---|
| 1. కేంద్ర జాబితా | 97 | 99 |
| 2. రాష్ట్ర జాబితా | 66 | 61 |
| 3. ఉమ్మడి జాబితా | 47 | 52 |

VIII ⇒ రాజ్యాంగంచే గుర్తించబడిన భాషలు.

* రాజ్యాంగం అమలునాటికి (1950) గుర్తించిన భాషలు '14'
అవి: అస్సామీ, బెంగాలీ, ఒరియా, తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, పంజాబీ (గురుముఖి), కాశ్మీరీ, ఉర్దూ, హిందీ, సంస్కృతం.

* 1967 – 21 వ సవరణ – సింధీ భాష (15వది)

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

* దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అధికార గుర్తింపు లేనప్పటికీ రాజ్యాంగంచే గుర్తింపబడిన భాష "సింధీ".

* సింధీ భాషను పంజాబ్, హర్యానా, ఢిల్లీ, కాశ్మీరీలు మాట్లాడుతారు.

* 1992 – 71 వ సవరణ – కొంకణి (గోవా), మణిపురి (మణిపూర్), నేపాలీ (ప.బె. డార్జిలింగ్ జిల్లా)

* 2003 – 92 వ సవరణ – డోగ్రీ (J&K), సంతాలీ (జార్ఖండ్), మైథిలీ (బీహార్), బోడో (అస్సాం)
మొదలైనవి ఈ షెడ్యూల్ లో చేర్చారు.
(ప్రస్తుతం రాజ్యాంగం గుర్తించిన భాషల సంఖ్య '22')

IX ⇒ 1951 లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా ఈ షెడ్యూల్ ను చేర్చారు. భూసంస్కరణల చట్టాలను న్యాయసమీక్ష పరిధినుండి మినహాయిస్తూ ఈ షెడ్యూల్ చేర్చారు.

* దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన భూసంస్కరణల చట్టాన్ని దీనిలో చేర్చటం వల్ల ప్రస్తుత అంశాలసంఖ్య '284'.

* 76 వ రాజ్యాంగ సవరణ ద్వారా తమిళనాడులో రిజర్వేషన్ల శాతాన్ని 69% కు పెంచిన అంశాన్ని కూడా దీంట్లో చేర్చారు.

* 2007 లో సుప్రీంకోర్టు తమిళనాడు రిజర్వేషన్లను దీంట్లో చేర్చటాన్ని ప్రస్తావిస్తూ 1973 తర్వాత ఈ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలను న్యాయసమీక్షకు గురిచేస్తానని చెప్పటం గమనార్హం.

## X → పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం

* 1985లో రాజీవ్‌గాంధీ కాలంలో 52 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ షెడ్యూల్‌ను రాజ్యాంగంలో చేర్చారు.
* దేశంలోని రాజకీయ పార్టీలు రాజ్యాంగబద్ధమైనవి కావు అనగా అవి కేవలం చట్టబద్ధంగా ఎన్నికల కమీషన్ గుర్తింపు ద్వారా మాత్రమే ఏర్పడినవి.
* భారత రాజ్యాంగం మొత్తంలో 'రాజకీయ పార్టీ' అనే పదాన్ని ఈ షెడ్యూల్‌లో మాత్రమే చూడవచ్చు.
* ఒక పార్టీ గుర్తుపై గెలుపొందిన ప్రజాప్రతినిధులు పార్టీలు మారటను నిరోధిస్తూ ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారు.
* ఒక పార్టీ తరఫున గెలుపొందిన ప్రజాప్రతినిధులు పార్టీలు మారినప్పుడు తమ ప్రాతినిధ్యమును కోల్పోతారు.

పార్టీ ఫిరాయింపు వర్తించే సందర్భాలు :

- MLA or MP పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినప్పుడు;
- ఇతర పార్టీలలో చేరినప్పుడు;
- పార్టీ ఆదేశను ధిక్కరించి (విప్) నప్పుడు సభ్యత్వం రద్దగును.
- నియామక సభ్యులు 6 నెలల తర్వాత ఏదైనా పార్టీలో చేరినచో తమ ప్రాతినిధ్యం కోల్పోతారు.
- స్వతంత్ర అభ్యర్థులు ఇతర పార్టీల్లో చేరినప్పుడు;
- ఒకపార్టీ నుండి బహిష్కరించబడిన వ్యక్తులు ఇతర పార్టీల్లో చేరినప్పుడు ప్రాతినిధ్యం కోల్పోతారు.

పార్టీ ఫిరాయింపు వర్తించని సందర్భాలు:

- ప్రజాప్రతినిధులను రాజకీయ పార్టీలు బహిష్కరించినపుడు
- ఒక పార్టీకి చెందిన 2/3 వంతుమంది ప్రజాప్రతినిధులు ఇతర పార్టీలో విలీనం అయినపుడు; 26
- ఒక రాజకీయ పార్టీలో చీలిక సంభవించినప్పుడు 2/3 వంతు మంది కానీ అంతకంటే ఎక్కువగానీ ఇతర పార్టీల్లో విలీనం అయినపుడు; మూల సంస్థలో మిగిలిన సభ్యుల సంఖ్య ఎంత ఉన్నప్పటికీ వారికి ఈ చట్టం వర్తించదు.
- నియామక సభ్యులు 6 నెలల్లోగా ఏదైనా పార్టీలో చేరినపుడు

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

* ~~1991~~లో 2003 లో 91 వ రాజ్యాంగ సవరణ ద్వారా గతంలో 1/3 వంతు మంది సభ్యులు చీలిపోయినప్పుడు ఈ చట్టం వర్తించకుండేది. దానిని మారుస్తూ 2/3 వంతు సభ్యులు ఇతర పార్టీల్లో విలీనమైనప్పుడు మాత్రమే ఈ చట్టం వర్తించకుండా సవరణ చేశారు.

XI ⟹ 1992 లో పి.వి. నరసింహారావు కాలంలో 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.

* పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.
* 29 పాలనా అంశాలపై పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాలను బదిలీ చేయటం.

XII ⟹ 1992 లో పి.వి. నరసింహారావు కాలంలో 74వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చారు.

* పట్టణ, నగరపాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.
* ఈ సంస్థలకు 18 అంశాలపై అధికారాల బదిలీ.

** భారత సమాఖ్య వ్యవస్థపై ప్రభావం చూపే అంశాలపై మాత్రమే న్యాయవ్యవస్థ న్యాయసమీక్ష చేస్తుంది.

** భారత రాష్ట్రపతి ప్రతి 10 సం.లకొకసారి V, VI షెడ్యూళ్ళక్షేత్రముల తీరుపై ఒక ప్రత్యేక కమీషన్‌ను ఏర్పరచవచ్చును.

## రాజ్యాంగ ప్రవేశిక

→ 'రాజ్యాంగ ప్రవేశిక' భావనను అమెరికానుండి గ్రహించారు.

→ డిసెంబర్ 13, 1946 న నెహ్రూ రాజ్యాంగ పరిషత్‌లో లక్ష్యాలు ఆశయాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

→ జనవరి 22, 1947 న రాజ్యాంగ పరిషత్ దీనిని ఆమోదించినది.

→ నెహ్రూ లక్ష్యాల ఆశయాల తీర్మానాన్ని "మనం అనగా రాజ్యాంగ పరిషత్ భారత ప్రజలకు చేసిన పవిత్ర ప్రతిజ్ఞ" గా వర్ణించారు.

→ K.M. మున్షీ "భారత జాతి జాతకచక్రం"గా వర్ణించారు.

→ నెహ్రూ తీర్మానం ఆధారంగా రాజ్యాంగ ప్రవేశికను రూపొందించారు.

→ రాజ్యాంగ ప్రవేశిక పై అభిప్రాయాలు:

* "భారతరాజ్యాంగ సారాంశం" – మశేల్కర్
* "ప్రవేశిక భారతరాజ్యాంగానికి ఆత్మ వంటిది" – ఠాకూర్ దాస్ భార్గవ
* "భారత ప్రజలు ఎంతోకాలంగా కన్న కలల సాకారమే రాజ్యాంగ ప్రవేశిక" – అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
* "భారత రాజ్యాంగానికి ప్రధాన మూలాధారం రాజ్యాంగ పీఠిక" – ఎర్నెస్ట్ బార్కర్
* "ప్రవేశికను పీఠిక, ప్రస్తావన, ప్రారంభం, అవతారిక, ప్రియంబుల్ అను పేర్లతో కూడా పిలుస్తారు."

ప్రవేశికలోని అంశాలు:

- సర్వసత్తాక
- సామ్యవాద
- లౌకిక
- ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం
- న్యాయం,
- స్వేచ్ఛ,
- సమానత్వం,
- సౌభ్రాతృత్వం,
- ఏకత మరియు సమగ్రత

27

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

⇒ 1976 లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇందిరాగాంధీ కాలంలో ప్రవేశికను సవరిస్తూ "సామ్యవాద", "లౌకిక" మరియు "సమగ్రత" వంటి అంశాలను చేర్చారు.

సర్వసత్తాక :

⇒ సర్వసత్తాక రాజ్యమనగా సార్వభౌమాధికార రాజ్యము.

⇒ 15 ఆగస్టు, 1947 న భారత్ బ్రిటన్ నుండి స్వాతంత్ర్యం పొందటంతో సార్వభౌమాధికార రాజ్యంగా అవతరించినది.

⇒ భారత దేశం యొక్క అంతరంగిక, బహిర్గత (విదేశాంగ) విషయాలలోను ఇతర దేశాల జోక్యం లేకుండా తనకు తానుగా స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని కలిగి ఉండటాన్ని సార్వభౌమాధికార రాజ్యంగా పేర్కొంటారు.

⇒ పోఖ్రాన్‌లో అణుపరీక్షలు నిర్వహించడంలోను రష్యాతో రాకెట్ టెక్నాలజీ ఒప్పందం విషయంలో భారత్ అమెరికావంటి అగ్రరాజ్యాల హెచ్చరికలను ఖాతరు చేయకుండా తమ సొంత నిర్ణయాలను తీసుకోగలిగింది.

⇒ భారత్ కామన్వెల్త్ కూటమిలో చేరటాన్ని కొందరు మనదేశ సార్వభౌమత్వానికి భంగమని వాదించారు.

⇒ నెహ్రూ భారత్ కామన్వెల్త్‌లో చేరడమనేది తన (దేశం) ఇష్టపూర్వకంగా తీసుకున్న నిర్ణయమని ఏ సందర్భంలోనైనా కామన్వెల్త్ నుండి నిష్క్రమించే

అధికారం ఉన్నందున ఇది దేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం కాదు.

## సామ్యవాదం :

→ మనదేశం ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని అనుసరిస్తుంది. ఇదే నెహ్రూ సామ్యవాదము.

→ సామ్యవాదమనగా సమానత్వమును సాధించుటం లేదా సమసమాజ స్థాపన.

→ కార్ల్ మార్క్స్ సామ్యవాద సిద్ధాంతం కాకుండా బ్రిటన్ దేశానికి చెందిన 'ఫేబియనిజమ్' ఆధారంగా మనదేశ సామ్యవాదమును రూపొందించారు.

→ ప్రజాస్వామ్య బద్ధంగా అనగా శాంతియుత పద్ధతిలో ఒక కేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థ ద్వారా సమాజమార్పు కోసం కృషి చేస్తారు.

→ కనీస అవసరాల ప్రాతిపదికగా తీసుకొని సామాన్య ప్రజలకు వాటినందిస్తూ పేదలకూ, ధనికులకూ మధ్య అసమానతలను తగ్గించుటమే మనదేశ సామ్యవాద ప్రధాన లక్ష్యాలు.

→ D.S. నకారా Vs Union of India ల మధ్య వ్యాజ్యంలో సుప్రీంకోర్టు 'సామ్యవాదం' అనే పదమును రాజ్యాంగంనుండి తొలగించాల్సినవసరం లేదంటూ, కార్ల్ మార్క్స్, మరియు మహాత్మాగాంధీ సిద్ధాంతాల కలయికగా ఏర్పడిన ఈ అంశం మనదేశంలో మనదేశంలోగల అసమానతలను పూర్తిగా రూపుమాపేంతవరకు ఈ పదం రాజ్యాంగంలో కొనసాగుతుందని తీర్పునిచ్చింది.

→ Common clause Vs Union of India ల మధ్య వ్యాజ్యంలో సుప్రీంకోర్టు సంస్కరణల ఫలితంగా ప్రైవేటీకరణ కారణంగా సామ్యవాద పదాన్ని రాజ్యాంగ ప్రవేశిక నుండి తొలగించాల్సినవసరం లేదని; ఎందుకంటే, సంస్కరణల (ఆర్థిక) ఫలితాలు సామాన్య ప్రజలకు అందించేవరకు ఈ పదం రాజ్యాంగ ప్రవేశికలో కొనసాగుతుందని తీర్పునిచ్చింది.

---

## లౌకిక (Secular) :

→ రాజ్యానికధికార మతమంటూ ఉండదు.

→ ప్రభుత్వాలలో, పరిపాలనలో మత ప్రాధాన్యత ఉండదు.

→ రాజ్యం అన్ని మతాలపట్ల సమాన దృక్పథం కలిగి ఉంటుంది.

→ పౌరులకు మతస్వేచ్ఛ కల్పించబడింది.

⇒ బ్రిటిష్ ఎన్‌సైక్లోపీడియా ననుసరించి Secular అనగా 'ప్రాపంచిక దృక్పథం'.

⇒ రాజ్యాంగంలోని ప్రాథమికలక్షణాలు లౌకిక లక్షణాలున్నప్పటికీ 'లౌకిక' అనుపదాన్ని 1950 నాటికి రాజ్యాంగంలో చేర్చలేదు. 28

⇒ 1976 లో 42వ సవరణ ద్వారా ఇందిరాగాంధీ కాలంలో 'లౌకిక' అను పదమును ప్రవేశపెట్టారు.

⇒ 1994 లో S.R. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు "లౌకిక స్వభావం" మన రాజ్యాంగ ప్రాథమిక స్వరూపంలో అంతర్భాగమని తీర్పునిచ్చింది.

ప్రజాస్వామ్యం :

"Modern Democracy" — Lord Brice (గ్రంథరచయిత)

⇒ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా పిలుగొందుచున్నది.

⇒ [D] 'Democracy' అనే పదం గ్రీకు భాషలోని [D] "డెమోస్ (ప్రజలు)", "క్రషియా (పరిపాలన or అధికారం)" అను పదాలనుండి స్వీకరించబడింది.

⇒ "ప్రభుత్వంలో ప్రతిఒక్కరికి భాగస్వామ్యం కల్పించుటయే ప్రజాస్వామ్యం"

— లార్డ్ బ్రైస్

⇒ రాజ్యాంగంలోని 326 అధికరణను అనుసరించి సార్వత్రిక వయోజన ఓటుహక్కును కల్పించుట జరిగింది.

⇒ 1952 నుండి 2009 వరకు మనదేశంలో 15 సార్వత్రిక ఎన్నికలు జరిగినవి. 71.4 కోట్లమంది ఓటర్లతో ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం.

గణతంత్ర రాజ్యం :

⇒ భారత దేశాధినేత "ఎలక్టోరల్ కాలేజి" చే ఎన్నుకోబడుటు ద్వారా పదవి చేపడుతున్నారు. అందువల్ల మనది గణతంత్రరాజ్యం.

⇒ దేశాధిపతి వంశపారంపర్యంగా పదవిలోకి రాకుండా ప్రత్యక్షంగాగాని, పరోక్షంగా గాని ఎన్నుకోబడుటద్వారా పదవిని చేపట్టినట్లైతే "గణతంత్రరాజ్యం"గా పేర్కొంటాం.

⇒ స్టీఫెన్ లీకాక్ — "గణతంత్రమనేది రాచరికానికి వ్యతిరేకమైనది".

⇒ భారత్ రిపబ్లిక్ విధానాన్ని ఫ్రాన్స్ నుండి గ్రహించినది.

## న్యాయం :

→ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రజలందరికీ న్యాయాన్ని అందించుటయే భారత రాజ్యాంగ లక్ష్యం.

* ఈ అంశాన్ని రాజ్యాంగ నిర్మాతలు రష్యా విప్లవం, రష్యా రాజ్యాంగం నుండి స్వీకరించారు.
* రాజకీయ న్యాయాన్నందించుటకోసం ఓటు హక్కు, పోటీచేసే హక్కు, పదవులను చేపట్టుట, విజ్ఞాపన మరియు విమర్శ అను రాజకీయహక్కులను సమాన ప్రాతిపదికపై ప్రజలందరికీ కల్పించారు.

→ సామాజిక న్యాయం సాధించుటకోసం ప్రధానంగా రెండు చర్యలు చేపట్టారు.

* సాంఘిక వివక్షను నిర్మూలించటానికి అంటరానితనాన్ని నిషేధించుటం, కట్టు బానిసత్వం, వెట్టిచాకిరీ, మనుషుల అక్రమ రవాణా, బాలకార్మిక నిషేధం వంటి చట్టాన్ని రూపొందించారు.
* సామాజికంగా వెనకబడిన వర్గాల ఉన్నతి కోసం విద్య, ఉద్యోగాలయందు ప్రత్యేక అవకాశాలు కల్పించారు.

→ ఆర్థిక న్యాయం కోసం ఉత్పత్తిదారుల, వినియోగదారుల సంక్షేమచర్యలు; పేదరికం, నిరుద్యోగంలను నిర్మూలించుటకు పథకాలు ప్రవేశపెట్టారు.

## స్వేచ్ఛ :

→ ఆలోచనలను, విశ్వాసంలను, నమ్మకంలను, ఆరాధనలను ప్రజలందరికీ స్వేచ్ఛాస్వాతంత్ర్యాన్ని కల్పించటం.

* ప్రాథమిక హక్కులద్వారా కల్పించబడిన స్వాతంత్ర్యపు హక్కు మరియు మత స్వాతంత్ర్యపు హక్కులు ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందిస్తాయి.
* భారత్ ప్రజాస్వామ్య దేశమైనందున ప్రజలకు వాక్ మరియు భావప్రకటనా స్వాతంత్ర్యాలను కల్పించారు.
* 1789 లో జరిగిన ఫ్రెంచి విప్లవం సందర్భంగా ఇచ్చిన నినాదాలు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం లను రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరిచారు.

## సమానత్వం :

→ అంతస్తులలోను, అవకాశాల్లోను ప్రజలందరికీ చట్టాలు సమానత్వాన్ని కల్పించాలి.

→ అమెరికాలో అమల్లోవున్న 'సమన్యాయపాలన' అను అంశం ఆధారంగా ఈ విషయాన్ని భారత రాజ్యాంగంలో చేర్చారు.

⇒ చట్టం ఏ వ్యక్తిపట్ల వివక్షతను చూపకుండా సమానత్వాన్ని ఇవ్వాలి.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

సౌభ్రాతృత్వం:

⇒ సౌభ్రాతృత్వం అనగా "సోదరభావం".

ఈ పదాన్ని రాజ్యాంగ ప్రవేశికలో చేర్చాలని సూచించినది – డా. బి.ఆర్. అంబేద్కర్.

⇒ వ్యక్తియొక్క ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే ఈ అంశం భిన్నత్వానికి నిలయమైన మనదేశంలో ఏకత్వాన్ని సాధించుటకు ఆవశ్యకమైన అంశము.

ఏకత మరియు సమగ్రత:

⇒ భారత ప్రజలమధ్య ఐక్యతను పెంపొందించుటకు ఉద్దేశించిన 'ఏకత' అనేపదం "సామాజిక జీవనానికి సామరస్యాన్ని కల్పించుటకు ఉద్దేశించిన అంశము".

⇒ 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చబడిన 'సమగ్రత' అనే పదము భారతదేశ భౌగోళిక సమగ్రతను సూచిస్తున్నది. అనగా భౌగోళికంగా మన దేశం నుండి ఏ ప్రాంతానికి కూడా విడిపోయే అధికారం ఉండదు.

** రాజ్యాంగ ప్రవేశికను 4 కోణాలనుండి పరిశీలించవచ్చున్నది – ప్రొ. J.R. శివాక్

I. భారతప్రజలమైన మేము; → దేశంలో రాజకీయాధికారానికి మూలం ప్రజలు.

II. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం; → దేశంలో ప్రభుత్వ స్వరూప స్వభావాన్ని గురించి తెలియజేస్తుంది.

III. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ఏకత మరియు సమగ్రత; → మనదేశం సాధించవలసిన లక్ష్యాలు, ఆశయాలను తెలియజేస్తున్నది.

IV. రాజ్యాంగం ఆమోదించబడిన తేది: 26-11-1949 → పైన పేర్కొన్న లక్ష్యాల సాధనకు అంకితమైన రాజ్యాన్ని తెలియజేస్తున్నది.

## ప్రవేశిక భారతరాజ్యాంగంలో అంతర్భాగమా? కాదా?

→ రాజ్యాంగ ప్రవేశిక భారత రాజ్యాంగంలో అంతర్భాగం కాదు అన్నది?
— మహావీర్ త్యాగి (రాజ్యాంగ పరిషత్ సభ్యులు)

→ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి.బి. గజేంద్ర గడ్కర్ కూడా ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదన్నారు.

→ 1960 లో బేరుబారి కేసులో సుప్రీంకోర్టు పీఠిక భారతరాజ్యాంగంలో అంతర్భాగం కాదని, అధికారానికి మూలాధారం కాదని తీర్పునిచ్చింది.

→ 1973లో కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు ప్రవేశిక భారత రాజ్యాంగంలో అంతర్భాగమేనని తీర్పునిచ్చింది.

* బేరుబారి కేసులో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేయడమే కాకుండా కేశవానంద భారతి కేసులో మనదేశంలో అధికారానికి మూలం పీఠిక నుండి కూడా గ్రహించవచ్చని తీర్పునిచ్చింది.

→ 1980 లో మినర్వామిల్స్ కేసులో సుప్రీంకోర్టు భారతరాజ్యాంగం ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు న్యాయవ్యవస్థ ప్రవేశికను ఆధారం చేసుకొని తీర్పునివ్వాల్సి ఉంటుందని, ఎందుకనగా ప్రవేశికలో రాజ్యాంగ నిర్మాతల ఆలోచనలు, ఆశయాలు దాగి ఉన్నాయని పేర్కొంది.

→ LIC of India కేసులో కూడా సుప్రీంకోర్టు ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగమేనని తీర్పునిచ్చింది.

→ 1994 లో S.R. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు ప్రవేశిక రా మన రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగమని తీర్పునిచ్చినది.

→ "రాజ్యాంగ ప్రవేశికను అమెరికా స్వాతంత్ర్యం మరియు హక్కుల ప్రకటనతో పోల్చదగినది అయినప్పటికీ దానికంటే ఉన్నతమైనదని, ఎందుకంటే మన రాజ్యాంగ నిర్మాతల లక్ష్యాలు ఆశయాలు ఇందులో ఇమిడి ఉన్నాయి." — జస్టిస్ హిదయతుల్లా.

→ "రాజ్యాంగ ప్రవేశికలో భౌతికంగా విలువైన పదాలను పొందుపరచినప్పటికీ మన రాజ్యాంగ స్ఫూర్తి ప్రవేశికలో దాగి ఉన్నది" — జస్టిస్ S.M. సిక్రీ.

→ "రాజ్యాంగ ప్రవేశిక భారత రాజ్యాంగానికి మణిహారం, కంఠాభరణం, కొలమానం వంటిది" — ఠాకూర్ దాస్ భార్గవ

⇒ ప్రవేశిక రాజ్యాంగానికి దిక్సూచి వంటిది.

⇒ భారత రాజ్యాంగం యొక్క తాత్త్విక మూలాధారంగా ప్రవేశికను పేర్కొనవచ్చు.

**రాజ్యాంగం దృఢ, అదృఢ లక్షణాల కలయిక :** 3D

⇒ రాజ్యాంగాన్ని సవరించుటకు అనుసరించే పద్ధతులనాధారం చేసుకొని దృఢ, అదృఢ రాజ్యాంగాలుగా వర్గీకరిస్తారు.

⇒ రాజ్యాంగాన్ని పార్లమెంటు ప్రత్యేక మెజార్టీతో ప్రత్యేక పద్ధతిలో సవరించుటను లేక సవరించుటలో కష్టతరంగా ఉన్నట్లయితే దానిని 'దృఢ రాజ్యాంగంగా' పేర్కొనవచ్చు. Ex: అమెరికా

⇒ అమెరికాలో రాజ్యాంగం సవరించాలంటే కాంగ్రెస్ 2/3 మెజారిటీతో తీర్మానం ఆమోదించటంతో పాటు ఆ దేశంలోని 3/4 వంతు రాష్ట్రాల ఆమోదం పొందాలి.

⇒ రాజ్యాంగాన్ని సాధారణ శాసనం వలె పార్లమెంటు సాధారణ మెజార్టీతో సవరించగలిగే పద్ధతి ఉన్నట్లయితే దానిని 'అదృఢ రాజ్యాంగం' అంటారు.
Ex: బ్రిటన్‌లో పార్లమెంటు సాధారణ మెజార్టీతో ఆ దేశంలోని ఎలాంటి శాసనాన్నైనా సవరించగలుగుతుంది.

⇒ భారత రాజ్యాంగాన్ని దృఢ, అదృఢ లక్షణాల కలయికగా చెప్పుకోవచ్చు. గోపాలస్వామి అయ్యంగార్ నేతృత్వంలోని కొందరు సభ్యులు రాజ్యాంగ పరిషత్‌లో రాజ్యాంగాన్ని దృఢ రాజ్యాంగంగా రూపొందించాలని ప్రతిపాదించారు.

⇒ నెహ్రూ మన రాజ్యాంగాన్ని అదృఢమైనదిగా రూపొందించాలనే వర్గానికి నేతృత్వం వహించారు.

⇒ భారత రాజ్యాంగంలోని XX వ భాగంలో గల 368 వ అధికరణ భారత రాజ్యాంగాన్ని సవరించే విధానం తెలుపుచున్నది.

⇒ 368 అధికరణననుసరించి భారత పార్లమెంట్ మన రాజ్యాంగాన్ని 3 పద్ధతులద్వారా సవరిస్తుంది.

* <u>మొదటి పద్ధతి</u>: ఈ పద్ధతిని ఏకపక్ష సాధారణ మెజారిటీ పద్ధతిగా చెప్పుకోవచ్చు. ఈ పద్ధతిలో పార్లమెంటు రాజ్యాంగంలోని ఎక్కువ

విషయాలను సాధారణ మెజారిటీతో సవరించగల్గుతుంది.

సవరించబడే అంశాలు;

1) మొదటి భాగంలోగల రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అంశాలు: —

- 3వ అధికరణననుసరించి నూతన రాష్ట్రాల ఏర్పాటు, పేర్లమార్పు మొ.వి.
- 2వ షెడ్యూల్‌లోగల ఉన్నత పదవుల్లోగల జీతభత్యాల్లో మార్పులు చేర్పులు.
- 3వ షెడ్యూల్ ప్రకారం ఉన్నత పదవుల్లోవారి ప్రమాణ స్వీకారాల్లో మార్పులు చేర్పులు.
- 5,6 షెడ్యూల్‌లలోగల షెడ్యూల్డ్ జాతులు, షెడ్యూల్డ్ తెగల పాలనకు సంబంధించిన విషయాలు.
- 2వ భాగంలో పేర్కొన్న పౌరసత్వానికి సంబంధించిన విషయాలు.
- లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలు;
- SC,STలకు రిజర్వేషన్లు కల్పించటంలో Delimitation కమిటీ సూచనననుసరించి పార్లమెంటు చేసే సవరణలు
- 100వ అధికరణ అనుసరించి కోరం విషయంలో మార్పులు చేర్పులు
- 102 అధికరణ; పార్లమెంటు సభ్యుల అర్హతలు, అనర్హతలు నిర్ణయించుట
- 105 అధికరణ ప్రకారం పార్లమెంటు సభ్యుల సభాహక్కులు.
- 106 అధికరణ; MPల జీతభత్యాలు.
- 120 అధికరణ; పార్లమెంటులో వినియోగించే భాష.
- 169 అధికరణ; రాష్ట్రాల్లో విధానపరిషత్‌ల ఏర్పాటు/రద్దుచేయుట
- 16వ భాగంలో ప్రత్యేక వర్గాలకు కల్పించబడిన ప్రత్యేకావకాశాలు.
- 17వ భాగం; భాషకు సంబంధించిన అంశాలు.

* భారత రాజ్యాంగంలో ఎక్కువ అంశాలను ఈ పద్ధతి ద్వారానే సవరిస్తున్నారు. అనగా ఈ పద్ధతి మన రాజ్యాంగంలోని అదృశ్య లక్షణాన్ని సూచిస్తుంది.

XEROX
/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## రెండవ పద్ధతి:

⇒ దీనిని ఏకపక్ష ప్రత్యేక మెజార్టీ పద్ధతిగా పేర్కొంటారు.

⇒ ఈ పద్ధతిలో పార్లమెంటు మన రాజ్యాంగంలోని కొన్ని విషయాలను 2/3 వంతు ప్రత్యేక మెజార్టీతో సవరిస్తుంది. 31

⇒ ఈ పద్ధతి మన రాజ్యాంగ దృఢలక్షణాన్ని తెలియజేస్తుంది.

సవరించబడే అంశాలు:-

— 3వ భాగం; ప్రాథమిక హక్కులు.

— 4వ భాగం; నిర్దేశక నియమాలు.

— 4(A) భాగం; ప్రాథమిక విధులు.

— 15వ భాగం; ఎన్నికల కమిషన్‌ను బహుళసభ్య కమిషన్‌గా మార్చుటం.

— జమ్ము-కాశ్మీర్‌కు సంబంధించిన రాష్ట్రపతి ఉత్తర్వులో మార్పులు చేర్పులు.

* రాజ్యాంగంను సవరించుటకు పై సందర్భంలో మొదటి, మూడవ పద్ధతిలోను పేర్కొనబడని అంశాలు ఈ పద్ధతిద్వారా సవరిస్తారు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## మూడవ పద్ధతి:

⇒ ఇది ద్విపక్ష ప్రత్యేక మెజార్టీ పద్ధతి.

⇒ దీనిలో రాజ్యాంగాన్ని సవరించాలంటే పార్లమెంటు 2/3 వంతు ప్రత్యేక మెజార్టీతో తీర్మానంతోపాటు దేశంలోని 1/2 వంతు రాష్ట్రాల ఆమోదాన్ని కూడా పొందాలి.
ఈ లక్షణం మన రాజ్యాంగంలోని స్పష్టమైన దృఢలక్షణాన్ని తెలియజేస్తుంది.

⇒ ఈ పద్ధతిని మన రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాలలో మార్పులు చేర్పులు చేయునప్పుడు వినియోగిస్తారు.

* ఈ పద్ధతిలో రాజ్యాంగం సవరించేప్పుడు రాష్ట్రాల ఆమోదం పొందే అంశాన్ని మన దేశం అమెరికా నుండి గ్రహించినది.

సవరించబడే అంశాలు:-

— 4 షెడ్యూల్; రాజ్యసభ సభ్యుల సంఖ్యలో మార్పులు చేయుటం.

— 7వ షెడ్యూల్; కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అధికార జాబితాలో మార్పులు చేయుట.

— 11,12వ షెడ్యూల్; స్థానిక స్వపరిపాలనా సంస్థలకు అధికారబదిలీ అంశాలు.

— 54,55 అధికరణాలు; భారత రాష్ట్రపతిని ఎన్నుకునే 'ఎలక్టోరల్ కాలేజి'లో మరియు ఎన్నిక పద్ధతిలో మార్పులు చేయుటం.

— 73 వ అధికరణ; కేంద్ర ప్రభుత్వ అధికార పరిధిలో మార్పులు.

— 162 వ అధికరణ; రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో మార్పులు.

— 11 వ భాగము; కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గల శాసనపరమైన మరియు పరిపాలనా సంబంధాలలో మార్పులు.

— 131 వ అధికరణ ; సుప్రీం కోర్టు ఒరిజినల్ అధికారాల్లో మార్పులు.

→ ఇతర అంశాలు:

* రాజ్యాంగ సవరణ బిల్లులు పార్లమెంటు ఉభయసభలలో దేనిలోనైనా ప్రవేశ పెట్టవచ్చును.
* సవరణ బిల్లుల విషయంలో పార్లమెంటులో ప్రవేశపెట్టటానికంటే ముందు రాష్ట్రపతి అనుమతి అవసరంలేదు.
* సవరణ బిల్లుల విషయంలో రాజ్యసభ, లోక్‌సభల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తినప్పుడు ఆ బిల్లులు వీగిపోతాయి.

  ఉదా: 64 వ రాజ్యాంగ సవరణా బిల్లు 1989లో వీగిపోయినది.
* అభిప్రాయ భేదాలు తలెత్తినప్పుడు ఉభయసభల సంయుక్త సమావేశంకు అవకాశంలేదు.
* సవరణ బిల్లుల విషయంలో పార్లమెంటు ఆమోదం తర్వాత రాష్ట్రపతి తిరస్కరించుటకు అవకాశంలేదు. తప్పనిసరిగా ఆమోదించాలి.
* సవరణ బిల్లులకు రాష్ట్రపతి ఎంతకాలంలోగా తన ఆమోదం తెల్పవలెననేది రాజ్యాంగంలో చెప్పబడలేదు.
* 3 వ పద్ధతిలో రాజ్యాంగాన్ని సవరించేప్పుడు పార్లమెంటు ఆమోదంతోపాటు రాష్ట్రాల ఆమోదం కూడా పొందాలి. రాష్ట్రాల ఆమోదం అనగా రాష్ట్ర శాసనసభల ఆమోదము. రాష్ట్ర శాసనసభలు సాధారణ మెజారిటీతో ఆమోదించాలి.
* రాష్ట్ర శాసనసభలు బిల్లు ఆమోదించిన తర్వాత గవర్నర్ ఆమోదం తప్పనిసరి కాదు.
* రాష్ట్రాలు తమ ఆమోదాన్ని తెలిపే కాలపరిమితి రాజ్యాంగంలో చెప్పలేదు.
* సవరణ బిల్లులను కేవలం పార్లమెంటులోనే ప్రవేశపెట్టాలి. అనగా ముందుగా రాష్ట్రాల విధానసభ (శాసనసభ) లలో ప్రవేశపెట్టే అవకాశం లేదు.
* రాజ్యాంగ సవరణకి అమెరికా మాదిరిగా దేశంలో (ఇండియా) రాష్ట్రాల చొరవకు అవకాశము లేదు.

* పార్లమెంటు ఆమోదించిన బిల్లులు రాష్ట్ర శాసనసభలు ముందు ఆమోదించి తర్వాత తిరస్కరించినా లేక ముందుగా తిరస్కరించి తర్వాత ఆమోదించినా; ఆమోదించిన విషయాన్నే పరిగణనలోకి తీసుకుంటారు. 55

- నేటివరకు భారత రాజ్యాంగంలో 94 సవరణలు జరిగి 95వ సవరణ బిల్లును లోకసభ ఆమోదించారు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
9704138226

## రాజ్యాంగ ఆధిక్యత:

- మన దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా ఏర్పడి రాజ్యాంగం ద్వారానే అధికారాలు పొందుతాయి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ పరిధికి లోబడి తమ అధికారాల్ని నిర్వహించాలి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ పరిధిని అతిక్రమించినప్పుడు సుప్రీంకోర్టు ఆ అంశాన్ని సమీక్షించి తీర్పునిస్తుంది. సుప్రీంకోర్టు కూడా తన అధికారాలను రాజ్యాంగ పరిధికి లోబడే నిర్వహిస్తుంది.
- మన దేశంలో వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు, న్యాయవ్యవస్థలు రాజ్యాంగ పరిధికి లోబడి వ్యవహరించవలసి ఉన్నందున మనదేశంలో రాజ్యాంగాధిక్యత ఉంటుంది.
- భారత రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకున్నప్పటికీ సవరించిన రాజ్యాంగానికైనా పార్లమెంటు కట్టుబడవలసి ఉంటుంది.
- రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు లేదు.
- అమెరికాలో న్యాయవ్యవస్థ ఆధిక్యత ప్రస్తుతం కొనసాగుతుండగా బ్రిటన్‌లో పార్లమెంటు ఆధిక్యత కలదు. కాని మనదేశంలో రాజ్యాంగాధిక్యత మాత్రమే ఉన్నది.

## పార్లమెంటరీ తరహా ప్రభుత్వం:

- భారత్‌లో కేంద్ర, రాష్ట్రాలయందు పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అనుసరిస్తున్నారు.
- పార్లమెంటు (శాసనశాఖ) ద్వారా ఏర్పడిన ప్రభుత్వం (కార్యనిర్వాహకశాఖ) తిరిగి శాసనశాఖకు సమిష్టి బాధ్యత వహించుటను "పార్లమెంటరీ ప్రభుత్వ విధానం" అని గార్నర్ అభిప్రాయపడ్డారు.
- రాజ్యాంగ పరిషత్‌లో Prof. K.T. షా వంటివారు అధ్యక్ష తరహా ప్రభుత్వ విధానాన్ని అనుసరించాలని కోరుకున్నప్పటికీ మెజారిటీ సభ్యులు పార్లమెంటరీ విధానమునే అదే తీర్మానించారు.

⇒ పార్లమెంటరీ విధానానికి పుట్టినిల్లు 'బ్రిటన్'.

⇒ బ్రిటన్ పార్లమెంటును 'పార్లమెంటరీ మాత' గా పేర్కొంటారు.

⇒ బ్రిటిష్‌వారు 1919, 1935 చట్టాల ద్వారా మన దేశంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వవిధానం పార్లమెంటరీ విధానానికి నాంది తీసింది.

⇒ అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం వహించే సమష్టి సూత్రాలపై ఆధారపడి పనిచేసే పార్లమెంటరీ ప్రభుత్వం మనదేశంలోగల భిన్నత్వానికి అనువైనది.

## సార్వత్రిక వయోజన ఓటుహక్కు :

⇒ భారత్ ప్రజాస్వామ్య దేశమైనందున సార్వత్రిక వయోజన ఓటుహక్కు కల్పించారు.

⇒ 325 వ అధికరణం; కుల, మత, వర్గ, వర్ణ, జాతి, ప్రాంత, స్త్రీ పురుష వివక్షతలు మొదలైన తేడాలతో ఏ వ్యక్తికీ ఓటుహక్కు నిరాకరించరాదు.

⇒ 326 వ అధికరణం; సార్వత్రిక వయోజన ఓటుహక్కు కల్పించారు.

⇒ 1988 లో రాజీవ్‌గాంధీ కాలంలో 61 వ సవరణ ద్వారా ఓటుహక్కు వయోపరిమితిని 21 నుండి 18 సం.లకు తగ్గించారు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## స్వతంత్ర ప్రతిపత్తిగల న్యాయవ్యవస్థ:

⇒ భారత్‌లో న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేస్తుంది.

⇒ 50 వ అధికరణం; న్యాయశాఖను కార్యనిర్వాహకశాఖనుండి వేరుచేయుటం.

⇒ న్యాయశాఖ స్వతంత్రప్రతిపత్తి అనే భావనను అమెరికా నుండి గ్రహించుట జరిగింది.

⇒ భారత్‌లో న్యాయవ్యవస్థ రాజ్యాంగాధిక్యతను ప్రాథమిక హక్కులను సమాఖ్య వ్యవస్థను కాపాడవలసి ఉన్నందున స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించారు.

## న్యాయసమీక్షాధికారం :

⇒ 'న్యాయసమీక్ష' అనే భావనను అమెరికా నుండి గ్రహించారు.

⇒ 1803 లో మార్బరీ Vs మాడిసన్ ల వివాదంలో అమెరికన్ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రపంచంలోని అన్ని దేశాలకూ న్యాయసమీక్ష విషయంలో మార్గదర్శకమైంది.

⇒ భారత్‌లో శాసనశాఖ రూపొందించే శాసనాలు ప్రభుత్వం వెనుక పాలనాచర్యలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నది లేనిది పరిశీలించి తీర్పునిచ్చుటకు న్యాయవ్యవస్థకు గల అధికారమే 'న్యాయసమీక్షాధికారం'.

⇒ ఇంట్రావైర్స్: శాసనశాఖ యొక్క శాసనాలు, ప్రభుత్వ పాలనా చర్యలు రాజ్యాంగ పరిధికి లోబడి రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నట్లయితే అవి చెల్లుతాయని అవి రాజ్యాంగ బద్ధమైనవని న్యాయవ్యవస్థ తన తీర్పులో చెప్పుటను "ఇంట్రావైర్స్" అంటారు.

⇒ అల్ట్రావైర్స్: శాసనశాఖ యొక్క శాసనాలు, ప్రభుత్వ పాలనా చర్యలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నప్పుడు న్యాయవ్యవస్థ తీర్పు సారాంశము "అల్ట్రావైర్స్" అంటారు.

** 1951లో శంకరీప్రసాద్ Vs Union of India కేసుతో మొదలుకొని, 2008లో అశోక్ కుమార్ ఠాకూర్ Vs Union of India వ్యాజ్యం వరకు సుప్రీంకోర్టు అనేక కేసులలో తన న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగించింది.

** "న్యాయసమీక్ష" అనే పదం మన రాజ్యాంగంలో ఎక్కడా పొందుపరచనప్పటికీ అనేక భాగాలలో న్యాయసమీక్షా నియమాలు కలవు.

## స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కమీషన్లు:

⇒ ~~36~~ 324 అధికరణ; దేశంలో నిష్పక్షపాతంగా న్యాయబద్ధంగా, స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘాన్ని ఏర్పరిచారు.

⇒ 148వ అధికరణ; కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చులను, ఖాతాలను తనిఖీ చేసి ప్రజల సొమ్మును కాపాడుటకు Controller And Auditor General (CAAG) ను ఏర్పాటు చేశారు.

⇒ 315వ అధికరణ; మనదేశంలో ప్రతిభకు పట్టం కట్టే నాణ్యమైన సేవలను అందించుటకోసం కేంద్ర రాష్ట్ర స్థాయిలలో ఉద్యోగులను ఎంపిక చేయుటకోసం పబ్లిక్ సర్వీస్ కమీషన్లను ఏర్పరిచారు.

⇒ 285వ అధికరణ; కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయాల పంపిణీకి కేంద్ర ఆర్థిక సంఘం (Central finance Commission) ఏర్పరిచారు.

## రాజ్యాంగ మౌలిక స్వరూపం:

→ 1973 లో కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పుద్వారా ఈ సిద్ధాంతంను ప్రతిపాదించారు.

→ భారత రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకున్నప్పటికీ మౌలిక స్వరూపాన్ని సవరించే అధికారం లేదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

→ 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే భావనకు సుప్రీంకోర్టు నిర్వచనం ఇవ్వలేదు.

→ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ S.M. సిక్రీ ప్రవేశికలోని సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్యం, గణతంత్ర వ్యవస్థ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మొ॥వి మౌలిక స్వరూప పరిధిలోకి వస్తాయని తమ తీర్పులో పేర్కొన్నారు.

→ రాజ్‌నారాయణ్ Vs ఇందిరాగాంధీ, మినర్వామిల్ కేసు, LIC of India కేసు మరియు S.R. బొమ్మై కేసులలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులననుసరించి రాజ్యాంగ మౌలిక స్వరూపంలో ఈ క్రింది అంశాలు భాగమని భావించవచ్చు.

- సార్వభౌమాధికారం
- ప్రజాస్వామ్యం
- లౌకిక స్వభావం
- పార్లమెంటులో ప్రభుత్వం
- ప్రాథమిక హక్కులు
- స్వేచ్ఛ
- సమానత్వం
- సంక్షేమ స్వభావం
- సమాఖ్య విధానం
- గణతంత్రరాజ్యం మొ॥వి.

CITY XEROX 1-10-237/A/1, Ashok nagar, HYDERABAD 500 020 Call: 9704 38226

## ఏక పౌరసత్వం:

→ భారత దేశం ఏక పౌరసత్వాన్ని ప్రసాదించినది.

→ పౌరసత్వ భావనను మనదేశం బ్రిటన్ నుండి గ్రహించినది.

→ 2004 లో 16 దేశాలలో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు మనదేశంలో ద్వంద్వ పౌరసత్వాన్ని కల్పించారు.

⇒ ద్వంద్వ పౌరసత్వం గలవారు కేవలం పౌరహక్కులు, ప్రాథమిక హక్కులు మాత్రమే ఇవ్వబడతాయి. అనగా వారికి రాజకీయ హక్కులుండవు.

⇒ రాజకీయ హక్కులు లేనివారిని పూర్తిస్థాయి పౌరులుగా పరిగణించలేము. అందువలన మనది ఏక పౌరసత్వంగానే భావించవచ్చును.

37

## ఏకీకృత న్యాయవ్యవస్థ (సమీకృత న్యాయవ్యవస్థ):

⇒ మనదేశం అనుసరించే న్యాయవ్యవస్థ నిర్మాణం "ఏకీకృత న్యాయవ్యవస్థ".

⇒ న్యాయవ్యవస్థ నిర్మాణాన్ని మనదేశం బ్రిటన్ నుండి గ్రహించినది. ఒకే రాజ్యాంగాన్ని అమలుపరిచే క్రమంలో ఉన్నత న్యాయస్థానాలు దిగువ న్యాయస్థానాలపై అదుపు కలిగి ఉంటాయి. ఉన్నత న్యాయస్థానాలు జారీచేసే ఆదేశాన్ని దిగువ న్యాయస్థానాలు తప్పనిసరిగా అమలుపరచవలసి ఉంటుంది.

⇒ న్యాయమూర్తుల నియామకంలో ఉన్నత న్యాయస్థానాలను సంప్రదించవలసి ఉంటుంది.

⇒ అమెరికాలో మాదిరిగా మనదేశంలో కేంద్ర, రాష్ట్ర రాజ్యాంగాలు వేర్వేరుగా న్యాయవ్యవస్థలు వేర్వేరుగా ఉండుటకు అవకాశం లేదు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## మొదటిభాగం ( 1-4 అధికరణాలు ) :

⇒ భారతదేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వాటి భూభాగాలు మొదలగు అంశాలను తెలియజేస్తుంది.

1 వ అధికరణ — భారత దేశం ఒక రాష్ట్రాల కలయిక (యూనియన్) అని పేర్కొంటుంది.

— దేశం సమాఖ్య విధానం అనుసరిస్తున్నప్పటికీ 'సమాఖ్య' అనే పదాన్ని రాజ్యాంగంలో ఎక్కడా చేర్చలేదు.

— సమాఖ్యకు బదులుగా (కేంద్రప్రభుత్వానికి బదులు) మన రాజ్యాంగంలో 'యూనియన్' అనేపదం ఉపయోగించారు.

— కెనడాను స్ఫూర్తిగా తీసుకొని అంబేద్కర్ యొక్క సూచనను సరించి 'యూనియన్' అనుపదాన్ని రాజ్యాంగంలో చేర్చారు.

*1994లో సుప్రీంకోర్టు S.R. బొమ్మై కేసులో 'సమాఖ్య విధానం' మన రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగమని పేర్కొన్నది.

— * ఈ అధికరణలో పేర్కొనబడిన అంశాలు: దేశంలోని రాష్ట్రాలు మరియు వాటి భూభాగాలు, కేంద్రపాలిత ప్రాంతాలు వాటి భూభాగాలు, ఆర్జిత ప్రాంతాలు.

* 1974 లో, సిక్కిం భారత్‌లో విలీనం కావటం; దాద్రానగర్ హవేలి, గోవా డయ్యూ డామన్ & పాండిచ్చేరిలు విలీనం కావటం ఆర్జిత ప్రాంతాలకు ఉదాహరణలు.

2 వ అధికరణ - భారత్‌కు సంబంధించిన భూభాగాలపై అంతిమ నిర్ణయం తీసుకునే అధికారం పార్లమెంటుది.

- దేశంలో అంతర్గతంగా భూభాగాల విషయంలో మార్పులు చేయడంతో పాటు మనదేశ భూభాగాలను ఇతరులకు బదిలీ చేయుటకు ఇతరుల భూభాగాలను దేశంలో విలీనం చేయుటం వంటి నిర్ణయాలలో పార్లమెంటు అంతిమంగా నిర్ణయిస్తుంది.

ఉదా: 1960 లో బేరూ-బారీ ప్రాంతాన్ని పాక్‌కు బదిలీ చేయగా కూచ్‌బిహార్ దీవులను, 1975లో సిక్కింను దేశంలో విలీనం చేశారు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

**3వ అధికరణ** — భారత్‌లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చేసే అధికారం పార్లమెంటుదే.

- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అనగా;
  - (a) నూతన రాష్ట్రాల ఏర్పాటు,
  - (b) రాష్ట్రాల పేర్ల మార్పు,
  - (c) రాష్ట్రాల సరిహద్దుల్ని మార్చడం,
  - (d) రాష్ట్రాల భూభాగాలను వేరుచేయడం,
  - (e) రాష్ట్రాల భూభాగాల్ని ఇతర రాష్ట్రాల్లో విలీనం చేయుటం.

34

- పునర్వ్యవస్థీకరణ బిల్లుల్ని పార్లమెంటు ఉభయసభలలో దేనిలోనైనా ప్రవేశపెట్టవచ్చు.
- బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టుటకు ముందుగా రాష్ట్రపతి అనుమతి ఉండాలి.
- రాష్ట్రపతి పునర్వ్యవస్థీకరణ గావించబడే రాష్ట్రశాసనసభ యొక్క అభిప్రాయాన్ని కోరవచ్చును.
- రాష్ట్రపతి ఆ రాష్ట్ర అభిప్రాయాన్ని నిర్ణీత గడువులోగా తెలపాలని లేదా గడువును పొడిగించవచ్చు.
- రాష్ట్రం యొక్క అభిప్రాయాన్ని కేంద్రం తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం లేదు.
- కేంద్రం (పార్లమెంట్) తన స్వంత నిర్ణయాన్ని అమలుపరచవచ్చును.
- పునర్వ్యవస్థీకరణ బిల్లుపై పార్లమెంటు చేసిన తీర్మానాన్ని రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదించాలి.
- రాష్ట్రపతి ఎంతకాలంలోగా తన నిర్ణయాన్ని తెలపాలనేది విషయం రాజ్యాంగంలో ఎక్కడా చెప్పబడలేదు.
- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లుల్ని పార్లమెంటు సాధారణ మెజారిటీతో ఆమోదిస్తే సరిపోతుంది.

---

- భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు సంయుక్త సమావేశానికి అవకాశం లేదు

**4వ అధికరణ**
- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు మొదటి షెడ్యూల్‌లో మార్పులు చేయాలి.
- నూతన రాష్ట్రాలు ఏర్పాటైనప్పుడు 4వ షెడ్యూల్‌ను తప్పనిసరిగా సవరించాలి.
- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు రాజ్యాంగమును

సవరించుట తప్పనిసరి కాదు.

- భారత భూభాగాన్ని ఇతరులకు బదిలీ చేసినపుడు రాజ్యాంగాన్ని తప్పనిసరిగా సవరించాలని 1960 లో సుప్రీంకోర్టు బెరూ-బారి కేసులో తీర్పునిచ్చింది.
- బెరూ-బారి కేసులో తీర్పుననుసరించి 9 వ రాజ్యాంగ సవరణ ద్వారా బెరూ-బారి ప్రాంతాన్ని పాక్‌కు బదిలీ చేశారు.
- భారత్‌ను "విభాజిత రాష్ట్రాలుగల అవిభాజ్యమైన యూనియన్" గా పేర్కొనవచ్చు.
- భారత యూనియన్ నుండి విడిపోయే అధికారం ఏ రాష్ట్రానికీ లేదు. ఎందుకంటే మనది సూత్రబద్ధమైన సమాఖ్య కాదు.

## భారతదేశంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ :

→ 1950లో రాజ్యాంగం అమలునాటికి మనదేశంలోని భూభాగాన్ని 4 విభాగాలుగా ఏర్పాటు చేసినారు.

I. PART-A రాష్ట్రాలు : బ్రిటిష్ పాలిత ప్రాంతాలుగా గతంలోగల ఉన్నవాటిని ఈ విభాగంలో చేర్చారు. వీటిసంఖ్య '9'.

II. PART-B రాష్ట్రాలు : ప్రత్యేకమైన శాసనసభలను కలిగివున్న స్వదేశీ సంస్థానాల్ని ఈ భాగంలో చేర్చారు. వీటిసంఖ్య '10'.

III. PART-C రాష్ట్రాలు : స్వదేశీ సంస్థానాలు కొన్ని మరియు గతంలో చీఫ్ కమీషనరేటు ప్రాంతాలుగా ఉన్నవాటిని ఈ విభాగంలో చేర్చారు. వీటిసంఖ్య '9'.

IV. PART-D రాష్ట్రాలు : అండమాన్ నికోబార్ దీవులు ఈ భాగంలో చేర్చారు.

→ భారతదేశంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ భాషాప్రాతిపదికపై రాష్ట్రాల ఏర్పాటు జరగాలని 20 వ శతాబ్దం మొదట నుండి ఒక ప్రధానమైన డిమాండు కలదు.

→ రాబర్ట్ రిస్లే యొక్క నివేదికననుసరించి 1905 లో లార్డ్ కర్జన్ బెంగాల్‌ను రెండుగా విభజించాడు.

→ బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా వచ్చిన ఉద్యమం బెంగాలీ భాష మాట్లాడేవారందరికీ ఒకే రాష్ట్రం ఉండాలని డిమాండ్ చేసినది.

→ 1911లో లార్డ్ హార్డింజ్ బెంగాల్ విభజనను రద్దు చేశాడు.

⟹ ఈ అంశం మనదేశంలో "ఒకే భాష ఒకే రాష్ట్రం" ప్రతిపాదనను దారితీసింది.

⟹ 1913 లో బాపట్లలో జరిగిన ఆంధ్రమహాసభ సమావేశం ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు డిమాండ్ చేసింది.

⟹ 1921 లో మహాత్మాగాంధీ భారతజాతీయ కాంగ్రెస్ కమిటీలను భాషాప్రాతిపదికపై ఏర్పాటు చేయాలని సూచించారు. 35

⟹ 1927లో కాంగ్రెస్ సమావేశం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సమర్థిస్తూ తీర్మానించినది.

⟹ 1928లో నెహ్రూ నివేదిక కూడా భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును సమర్థించింది.

⟹ 1931లో గాంధీజీ లండన్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు సందర్భంగా ప్రత్యేకాంధ్రరాష్ట్ర ఏర్పాటును ఒక డిమాండ్‌గా ప్రస్తావించాలని డా. భోగరాజు పట్టాభి సీతారామయ్య ప్రతిపాదించారు.

⟹ 1942లో ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సర్. విజయ్ క్రిప్స్ మిషన్‌ను కలిసి ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటును డిమాండ్ చేశాడు.

⟹ 1945లో భారత జాతీయ కాంగ్రెస్ Legislative Assembly Elections సందర్భంగా తన ఎన్నికల మేనిఫెస్టోలో భాషా రాష్ట్రాల ఏర్పాటుకు హామీ ఇచ్చింది.

⟹ 1948లో నెహ్రూ విశాఖపట్నం సందర్శించినప్పుడు ప్రత్యేకాంధ్ర ఏర్పాటు తన పరిశీలనలో ఉందని పేర్కొన్నారు.

S.K. థార్ కమీషన్ :* రాజ్యాంగపరిషత్ ఛైర్మన్ రాజేంద్రప్రసాద్ కమిటీని ప్రకటించారు.

⟹ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తియైన S.K. థార్ నేతృత్వంలో ఒక కమిటీనేర్పరచి భాషాప్రయుక్తరాష్ట్రాల ఏర్పాటును పరిశీలించాలని కోరారు.

⟹ S.K. థార్ నేతృత్వంలో పన్నాలాల్, జగత్‌నారాయణ్‌లాల్‌లతో కూడిన కమిటీ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును వ్యతిరేకించినది.

⟹ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అభివృద్ధి, పాలనా సామర్థ్యం మొదలైన అంశాలపై మాత్రమే జరగాలని సూచించినది.

⟹ థార్ కమీషన్ నివేదికపట్ల ఆంధ్రుల తీవ్ర నిరసనలు వ్యక్తమైనవి.

JVP కమిటీ :

⟹ 1948 డిసెంబర్ జైపూర్ కాంగ్రెస్ సమావేశం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణపై నెహ్రూ, పటేల్ మరియు పట్టాభి సీతారామయ్య లతో ఒక కమిటీనేర్పరిచారు.

⟹ కేవలం భాషను ఆధారంగా మాత్రమే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరగాలని పరిపాలన, అభివృద్ధి, జాతీయ సమైక్యత వంటి అంశాల్ని పరిగణించాలని JVP కమిటీ సూచించింది.

→ ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఏర్పాటును ప్రత్యేక దృష్టితో చూడాలి.

ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు :

→ 1952, ఆగస్టు 15 న గొల్లపూడి సీతారామశాస్త్రి ప్రత్యేకాంధ్ర ఏర్పాటుకై ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు.

→ నిరాహార దీక్ష 35 వ రోజున ఆచార్య వినోబాభావే హామీననుసరించి దీక్ష విరమించారు.

→ 1952, అక్టోబర్ 19 నుండి మద్రాసులోని బులుసు సాంబమూర్తి గృహంలో — పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు.

→ దీక్ష 50 వ రోజున మద్రాసును సందర్శించిన నెహ్రూ మద్రాసు వదులుకున్నట్లయితే ప్రత్యేకాంధ్ర ఏర్పాటు కష్టమేమీ కాదని అభిప్రాయపడ్డారు.

→ 1952, డిసెంబర్ 15 న పొట్టి శ్రీరాములు మరణంతో హింస, నిరసనలు పెరిగినవి.

→ డిసెంబర్ 19 న నెహ్రూ ప్రత్యేకాంధ్ర ఏర్పాటును పార్లమెంటులో ప్రకటించారు.

→ కైలాసనాథ్ వాంఛూ నేతృత్వంలో ఏర్పడిన కమిటీ ప్రత్యేకాంధ్ర విధివిధానాలను సూచించినది.

→ S.N. మిశ్రా కమిటీ సూచననుసరించి బళ్లారిని మైసూర్ లో విలీనం చేశారు.

→ 11 జిల్లాలతో కూడిన ప్రత్యేకాంధ్ర ఏర్పాటును 1953, అక్టోబర్ 1 న ప్రకటించారు.

→ 1937 లో జరిగిన "శ్రీబాగ్ ఒప్పందం" ను అనుసరించి రాష్ట్ర ఏర్పాటుపై నిర్ణయించారు.

→ ఆంధ్రా, రాయలసీమ నాయకుల మధ్య జరిగిన ఒప్పందంపై 6 గురు సంతకాలు చేసారు.

→ ఈ ఒప్పందం ప్రకారం; రాయలసీమలో రాజధానిని, ఆంధ్రాలో హైకోర్టును ఏర్పరచాలని నిర్ణయించారు.

→ టంగుటూరి ప్రకాశం గారి సూచన ప్రకారం; కర్నూలులో రాజధానిని, గుంటూరులో హైకోర్టుల ఏర్పాటు జరిగింది.

→ ఆంధ్రరాష్ట్ర మొదటి గవర్నర్ — సి.యం. త్రివేది

→ ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి — టంగుటూరి ప్రకాశం పంతులు

→ మొదటి ఉపముఖ్యమంత్రి — నీలం సంజీవరెడ్డి

→ ఆంధ్రరాష్ట్ర చివరి ముఖ్యమంత్రి — బెజవాడ గోపాల్ రెడ్డి

→ 1954 లో గుంటూరులో ఏర్పాటు చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి — జస్టిస్ కోకా సుబ్బారావు

⇒ 1952 చివర్లో నెహ్రూ ప్రభుత్వం దేశంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణపై ఒక ప్రత్యేక కమీషన్‌ను ఏర్పాటు చేసింది. (65)

ఫజల్ అలీ కమీషన్: 36

⇒ 1952, డిసెంబర్‌లో నెహ్రూ ప్రభుత్వం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు తగిన సూచనల కోసం ఈ కమీషన్‌ను నియమించింది.

⇒ కమీషన్‌లోని సభ్యులు: 1) సర్దార్ K.M. ఫణిక్కర్
2) పండిట్ హృదయనాథ్ కుంజ్రూ

⇒ ఈ కమీషన్‌ను రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమీషన్ అని కూడా అంటారు.

⇒ 1955లో ఈ కమీషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది.

⇒ కమీషన్ ముఖ్య సూచనలు:

* దేశంలోగల ప్రాంతీయ విభాగాలు(రం)ను రెండు విభాగాలుగా పునర్వ్యవస్థీకరించాలి.
  - రాష్ట్రాలు
  - కేంద్రపాలిత ప్రాంతాలు

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

* పార్ట్-A,B,C,D లను రద్దు చేయాలి.
* మొత్తం 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలేర్పరచాలి.
* 'ఒకే భాష, ఒకే రాష్ట్రం' నినాదాన్ని ఈ కమిటీ వ్యతిరేకించింది.
* చరిత్ర, సంస్కృతి, పాలనాపరంగా, జాతీయ సమైక్యతలతోపాటు భాషను కూడా ఒక అంశంగా మాత్రమే పరిగణించాలని కమీషన్ సూచించింది.
* భారత్‌లో ప్రాంతీయ మండలాలు ఏర్పాటు చేయాలి.
* జాతీయ మైనార్టీ భాషల కార్యాలయం ఏర్పాటు చేయాలి.

⇒ 1956లో కేంద్ర ప్రభుత్వం ఈ కమీషన్‌లో కొన్ని సవరణలతో ఆమోదించింది.

⇒ 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టి 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పాటు చేశారు.

⇒ 1956లో 7వ సవరణ ద్వారా 7వ భాగాన్ని రాజ్యాంగం నుండి తొలగిస్తూ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చేయటం జరిగింది.

→ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ద్వారా 1956 నాటికి గల రాష్ట్రాలు:

(1) అస్సాం, (2) బెంగాల్, (3) బీహార్, (4) ఒరిస్సా

(5) ఆంధ్రప్రదేశ్, (6) మద్రాస్, (7) కేరళ, (8) మైసూర్,

(9) బొంబాయి, (10) మధ్యప్రదేశ్ (11) ఉత్తరప్రదేశ్,

(12) రాజస్థాన్, (13) పంజాబ్, (14) జమ్ము & కాశ్మీర్

→ కేంద్రపాలిత ప్రాంతాలు:

(1) ఢిల్లీ; (2) హిమాచల్ ప్రదేశ్; (3) అమినీ, మినికాయ్, లాక్ దీవులు,

(4) అండమాన్ నికోబార్ దీవులు; (5) త్రిపుర; (6) మణిపూర్.

ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు:

→ 1947 లో స్వాతంత్ర్యం సందర్భంగా హైద్రాబాద్ సంస్థానాన్ని నైజాం నవాబు మనదేశంలో విలీనం చేయలేదు.

→ నైజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాకిస్తాన్‌లో విలీనం చేస్తామని లేదా స్వతంత్ర దేశంగా ఏర్పడతామని ప్రకటించాడు.

→ ఆర్య మహాసభ, కాంగ్రెస్‌ల నేతృత్వంలో హైద్రాబాద్‌ను భారతదేశంలో విలీనం చెయ్యాలని కోరుతూ ఒక ఉద్యమం నిర్వహించారు.

→ 1948లో కమ్యూనిస్టుల నేతృత్వంలో 'తెలంగాణ సాయుధ రైతాంగపోరాటం' జరిగింది.

→ ఇండియన్ యూనియన్ సైన్యాలు 'ఆపరేషన్ పోలో' పేరుతో హైద్రాబాద్‌పై సైనిక చర్య జరిపించారు.

→ 1948, సెప్టెంబర్ 17 న హైద్రాబాద్‌కు విముక్తి లభించింది.

~~→ మీర్ ఉస్మాన్ అలీఖాన్ విలీన పత్రంపై సంతకాలు చేశాడు.~~

→ యూనియన్ సైన్యాలు నేతృత్వం వహించిన మేజర్ చౌదరి 1948, డిసెంబర్ వరకు హైద్రాబాద్‌కు పాలకుడిగా వ్యవహరించారు.

→ హైద్రాబాద్ మనదేశంలో విలీనం చెందినప్పటినుండి ఆంధ్రప్రదేశ్ ఏర్పడే వరకు హైద్రాబాద్‌కు రాష్ట్రాన్ని ఉస్మాన్ అలీఖాన్ 'రాజ్‌ప్రముఖ్' గా వ్యవహరించాడు.

⟹ 1949 నుండి 1952 లో మొదటి సాధారణ ఎన్నికలు జరిగేవరకు హైద్రాబాద్‌కు పాలకుడిగా వ్యవహరించినది ప్రముఖ ICS (సివిల్ సర్వీస్) M.K. వెల్లోడి. (67)

⟹ 1952 లో మొదటి సాధారణ ఎన్నికల తదనంతరం ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి— బూర్గుల రామకృష్ణారావు. 37

⟹ 1948 లో అయ్యదేవర కాళేశ్వరరావు నేతృత్వంలో విశాలాంధ్ర సంస్థ స్థాపించారు.

⟹ తెలుగుభాష మాట్లాడేవారందర్నీ కలిపి ఒకే రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనేది విశాలాంధ్ర ప్రధాన నినాదం.

⟹ నాటికి తెలుగు మాట్లాడే ప్రాంతాల్లో ముఖ్యమైన పార్టీలు – కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీల్లోని మెజార్టీ వర్గం ఉమ్మడిరాష్ట్ర ఏర్పాటును సమర్థించారు.

⟹ ఫజల్ అలీ కమీషన్ సమైక్యరాష్ట్ర ఏర్పాటు విషయంలో హైద్రాబాద్ శాసనసభ అభిప్రాయానికి వదిలేశారు.

⟹ 1961 వరకు ప్రత్యేక రాష్ట్రాలుగా కొనసాగి తర్వాత నిర్ణయం తీసుకోవాలని ఫజల్ అలీ సూచించారు.

⟹ 1956 లో ఉమ్మడిరాష్ట్ర ఏర్పాటు విషయమై హైద్రాబాద్ శాసనసభ(లో) తీర్మానంలో 103 సభ్యులు అనుకూలంగానూ, 29 మంది వ్యతిరేకంగానూ మరియు 15 మంది తటస్థంగానూ వ్యవహరించారు.

## పెద్దమనుషుల ఒప్పందం:

⟹ 1956, ఫిబ్రవరి 20 న ఢిల్లీలో తెలంగాణా మరియు ఆంధ్ర ప్రాంతాలకు చెందిన 8 మంది నాయకులతో పెద్దమనుషుల ఒప్పందంలో వారు సంతకాలు చేశారు.

వారు :
1. బూర్గుల రామకృష్ణారావు
2. K.V. రంగారెడ్డి
3. J.V. నరసింగరావు
4. డా. మర్రి చెన్నారెడ్డి
5. బెజవాడ గోపాల్ రెడ్డి
6. అల్లూరి సత్యనారాయణ
7. నీలం సంజీవరెడ్డి
8. సర్దార్ గౌతులచ్చన్న

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

⇒ ముఖ్యాంశాలు:

- ఆంధ్రాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అయినప్పుడు, తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఉపముఖ్యమంత్రి పదవిని; తెలంగాణాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అయినప్పుడు, ఆంధ్రాకు చెందిన వ్యక్తి ఉపముఖ్యమంత్రి పదవిని చేపట్టాలి.
- హైద్రాబాద్ ప్రాంతంలో వచ్చే ఆదాయాన్ని ఈ ప్రాంత అభివృద్ధికే ఖర్చు చేయాలి.
- ప్రత్యేక తెలంగాణా ప్రాంతీయ బోర్డును ఏర్పాటు చేయాలి.
- వృత్తి విద్యాపరమైన కోర్సులలో 20% సీట్లను ఈ ప్రాంతానికి రిజర్వ్ చేయాలి.
- ఉద్యోగాలలో ప్రాంతీయంగా రిజర్వేషన్లు కల్పించాలి.

⇒ "పెద్దమనుషుల ఒప్పందం" అనుసరించి 1956, నవంబర్ 1 న ఆంధ్రప్రదేశ్ అవతరించింది.

* ఆంధ్రప్రదేశ్‌తో (పాటు) అవతరణ దినోత్సవం జరుపుకునే రాష్ట్రాలు:

(1) కర్ణాటక
(2) ఛత్తీస్‌గఢ్
(3) హర్యానా
(4) మధ్యప్రదేశ్
(5) కేరళ

...ROX
Ashoknagar,
1-10 ... HYDERABAD 500 020.
Cell : 9704138226

* ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి — నీలం సంజీవరెడ్డి
* ఆంధ్రప్రదేశ్ మొదటి గవర్నర్ — సి.యం. త్రివేది
* ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి — జస్టిస్. కోకా సుబ్బారావు

* <u>1956 తర్వాత ఏర్పడిన రాష్ట్రాలు:</u>

15వ రాష్ట్రం • 1960 లో బొంబాయి రాష్ట్రాన్ని విభజిస్తూ గుజరాతీ భాష మాట్లాడే వారికోసం ప్రత్యేకంగా సౌరాష్ట్ర కలుపుతూ గుజరాత్‌ను 15వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు.
→ బొంబాయి రాష్ట్రాన్ని విభజించేటప్పుడు మరాఠీ మాట్లాడే ప్రజలు ఎక్కువగా ఉన్న బొంబాయి రాష్ట్రాన్ని కూడా మహారాష్ట్రగా పేరు మార్చారు.

16వ రాష్ట్రం • 1963లో అస్సాం రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరణ చేస్తూ నాగా ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటిస్తూ 'నాగాలాండ్'ను 16వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు.

• 1966లో పంజాబ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరణ చేశారు. మాస్టర్ తారాసింగ్, సంత్ ఫతేసింగ్ ల నేతృత్వంలో పంజాబ్ రాష్ట్రం పంజాబీల(సిక్కుల)కు మాత్రమే చెందాలని హిందీ మాట్లాడేవారిని వేరుచేయాలంటూ ఉద్యమం జరిగింది.

**17వ రాష్ట్రం** • షా కమీషన్ సూచనలననుసరించి 1966లో హిందీ మాట్లాడేవారికోసం హర్యానా పేరుతో 17వ రాష్ట్రమునేర్పరిచినారు. 38

↔ పంజాబ్ హర్యానాలకు ఉమ్మడి రాజధాని చండీగర్ ఉండుటచే దానిని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించారు.

↔ పంజాబ్‌కు చెందిన కొన్ని కొండప్రాంతాలను హిమాచల్‌ప్రదేశ్‌లో చేర్చారు.

**18వ రాష్ట్రం** • 1971 వరకు కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని కల్పిస్తూ 18వ రాష్ట్రంగా ఏర్పాటుచేశారు.

**19వ రాష్ట్రం** • 1972లో అస్సాం రాష్ట్రపునర్వ్యవస్థీకరణలో అరుణాచల్‌ప్రదేశ్‌ని వేరుచేశారు. అదేవిధంగా కొంత భూభాగాన్ని వేరుచేసి మేఘాలయను 19వ రాష్ట్రంగా ఏర్పాటుచేశారు.

**20,21వ రాష్ట్రాలు** • 1972లోనే నాటివరకు కేంద్రపాలిత ప్రాంతాలుగా కొనసాగిన మణిపూర్, త్రిపురలకు రాష్ట్రప్రతిపత్తిని కల్పిస్తూ 20,21వ రాష్ట్రాలుగా ఏర్పాటుచేశారు.

• 1974లో సిక్కిం భారత్‌లో విలీనంకు ముందునాటి వరకు 'చోగ్యాల్' అనే రాజవంశీయుల పాలనలో ఉండేది. ముందు సిక్కింకు సహరాష్ట్ర ప్రతిపత్తిని కల్పించారు.

**22వ రాష్ట్రం** • 1975లో 36వ సవరణద్వారా సిక్కింకు సంపూర్ణ రాష్ట్రప్రతిపత్తిని కల్పిస్తూ 22వ రాష్ట్రంగా ప్రకటించారు.

**23వ రాష్ట్రం** • 1986లో రాజీవ్‌గాంధీ కాలంలో 53వ సవరణద్వారా మిజోరాంకు రాష్ట్ర ప్రతిపత్తిని కల్పిస్తూ 23వ రాష్ట్రంగా ప్రకటించారు.

**24వ రాష్ట్రం** • 1987లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 55వ రాజ్యాంగ సవరణద్వారా అరుణాచల్‌ప్రదేశ్‌కు రాష్ట్రప్రతిపత్తిని కల్పిస్తూ 24వ రాష్ట్రంగా ఏర్పరిచారు.

**25వ రాష్ట్రం** • 1987లో 56వ రాజ్యాంగ సవరణద్వారా గోవాకు 25వ రాష్ట్రప్రతిపత్తిని కల్పించారు. (డయ్యూ డామన్‌లను కేంద్రపాలిత ప్రాంతంగానే కొనసాగిస్తున్నారు)

• భారతదేశంలో నేటివరకు చివరగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినది 2000 సంవత్సరంలో. NDA ప్రభుత్వంలో 3 కొత్త రాష్ట్రాలు:

**26వ రాష్ట్రం** (a) ఛత్తీస్‌గఢ్ (మధ్యప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ ద్వారా నవంబర్ 1న) – 26:

**27వ రాష్ట్రం** (b) ఉత్తరాంచల్ (ఉత్తరప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ ద్వారా నవంబర్ 9న) – 27:

**28వ రాష్ట్రం** (c) జార్ఖండ్ (బీహార్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నవంబర్ 15న) – 28వ

[* సంతాలీలు ఎక్కువగా ఉన్న చోటానాగపూర్ ప్రాంతం – జార్ఖండ్]

## ప్రత్యేక రాష్ట్రం కోసం డిమాండ్ చేస్తున్న ప్రాంతాలు

1. కొడుగు — కర్ణాటక
2. విదర్భ — మహారాష్ట్ర
3. తెలంగాణా — ఆంధ్రప్రదేశ్
4. సౌరాష్ట్ర — గుజరాత్
5. లడక్ — J&K
6. బుందేల్‌ఖండ్, హరిత ప్రదేశ్, వనాంచల్ — ఉత్తరప్రదేశ్
7. గూర్ఖాలాండ్ — పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా
8. బోడోలాండ్ — అస్సాం

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## కేంద్రపాలిత ప్రాంతాలు

⇒ 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణప్పుడు మనదేశంలో కేంద్ర పాలితప్రాంతాల సంఖ్య '6'.

⇒ '6' కేంద్రపాలిత ప్రాంతాలలో మూడింటికి రాష్ట్రప్రతిపత్తిని కల్పించడంతో క్రింది మూడు ప్రాంతాలు నాటినుండి కేంద్రపాలిత ప్రాంతాలుగానే ఉన్నాయి. అవి:

1. ఢిల్లీ
2. అండమాన్ నికోబార్ దీవులు
3. లక్షద్వీప్

⇒ 1954లో దాద్రానగర్ హవేలీ విముక్తి లభించినప్పటికీ 1961లో 10వ రాజ్యాంగసవరణ ద్వారా కేంద్రపాలిత ప్రాంత హోదాను కల్పించారు.

⇒ 1961లో పోర్చుగీసువారినుండి విముక్తి పొందిన గోవా, డయ్యూ-డామన్‌లను 12వ రాజ్యాంగ సవరణ ద్వారా 1962లో కేంద్రపాలిత ప్రాంతంగా గుర్తించారు.

⇒ 1954లోనే ఫ్రెంచివారినుండి పాండిచ్చేరికి విముక్తి లభించినప్పటికీ 1962లో 14వ రాజ్యాంగ సవరణద్వారా కేంద్రపాలిత ప్రాంత హోదాను కల్పించారు.

⇒ 1966లో పంజాబ్‌ను పునర్వ్యవస్థీకరణ ద్వారా హర్యానా, పంజాబ్‌లకు ఉమ్మడి రాజధానియైన చండీఘర్‌కు కేంద్రపాలిత ప్రాంత హోదాను కల్పించారు.

ప్రస్తుతం మనదేశంలోగల కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య '7'.

# రాష్ట్రాలు - కేంద్రపాలిత ప్రాంతాల పేర్ల మార్పు

39

⇒ 1950లో భారతరాజ్యాంగం అమల్లోకొచ్చేటప్పుడు 'United Provins' ను 'ఉత్తర ప్రదేశ్' గా మార్చారు.

⇒ 1960: బొంబాయి రాష్ట్రం — మహారాష్ట్ర

⇒ 1968: మద్రాసు రాష్ట్రం — తమిళనాడు

⇒ 1973: మైసూర్ రాష్ట్రం — కర్ణాటక

⇒ 1973: అమినీ, మినికాయ్, లాకదీవులు — లక్షద్వీప్

⇒ 2006: ఉత్తరాంచల్ రాష్ట్రము — ఉత్తరాఖండ్

⇒ 2006: పాండిచ్చేరి — పుదుచ్చేరి

⇒ 2007: అస్సాం రాష్ట్రము — అసోం

⇒ ఒరిస్సా రాష్ట్రమును 'ఒడిశా' గా మార్చనున్నారు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## ప్రాంతీయ మండలాలు
## (Zonal Council)

⇒ 1956లో ఫజల్ అలీ కమిషన్ సూచనలనుసరించి ప్రాంతీయ మండలాలేర్పడ్డాయి.

⇒ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం-1956 ద్వారా వీటినేర్పాటు చేశారు.

⇒ చట్టబద్ధ సంస్థలైన ప్రాంతీయ మండలాలు సలహా మండళ్లుగా పనిచేస్తాయి.

⇒ 1956 లో ఏర్పడిన మండలాల సంఖ్య '5'.

⇒ 1971 లో ప్రత్యేకంగా ఈశాన్య రాష్ట్రాల మండలిని ఏర్పాటు చేయగా, 1972 నుండి ఇది పనిచేయుచున్నది.

⇒ సిక్కిం భారత్‌లో విలీనమైనప్పుడు తూర్పు మండలంలో చేరగా 1994లో ఈశాన్య రాష్ట్రాల మండలికి బదిలీ అయినది.

⇒ ప్రాంతీయ మండలాల సభ్యులు:

* ఆ మండలికి చెందిన కేంద్ర కేబినెట్ మంత్రి,
* ప్రణాళికా సంఘం నుండి ఒకరు,
* ఆ మండలికి చెందిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరియు కేంద్రపాలిత ప్రాంతాల పాలకులు సభ్యులు.

→ ప్రాంతీయ మండలిల సమావేశం సం॥లో 2 సార్లు నిర్వహించాలి.

→ సమావేశానికి కేంద్ర కేబినెట్ మంత్రి అధ్యక్షత వహించవచ్చు. ప్రస్తుతం ప్రాంతీయ మండలి సమావేశాలకు కేంద్ర హోంమంత్రి అధ్యక్షత వహిస్తున్నారు.

→ ప్రాంతీయ మండలిలోని ముఖ్యమంత్రులు వరుసక్రమంలో ఆ మండలికి ఉపాధ్యక్షులుగా (వైస్-ఛైర్మన్) వ్యవహరిస్తారు.

→ ఈశాన్య రాష్ట్రాల మండలికి అస్సాం గవర్నర్ ఛైర్మన్.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704136226

ముఖ్యవిధులు:

* కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సహకార సంబంధాలను నెలకొల్పుట.
* ప్రాంతీయ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టినప్పుడు రాష్ట్రాల మధ్య సహకారమును పెంపొందించుట.
* వెనుకబడిన జాతులు, తెగల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించుట.
* ఒక మండలి ప్రాంతీయంగా ఎదుర్కొనే సమస్యలు పరిష్కరించుటకు కేంద్రానికి, రాష్ట్రాలకు; రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య సహకారం పెంపొందించుట.
* శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్రవాదాన్నెదుర్కొనటంలో రాష్ట్రాలమధ్య సహకారం పెంపొందించుట.

భారతదేశంలోని ప్రాంతీయ మండలాలు:

1. ఉత్తర మండలము { జమ్ము&కాశ్మీర్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ(UT), ఛండీఘర్(UT)

[* ఉత్తర మండలము యొక్క ప్రధాన కేంద్రం ఢిల్లీలో కలదు]

2. పశ్చిమ మండలము { గుజరాత్, గోవా, మహారాష్ట్ర, డయ్యు-డామన్(UT), దాద్రానగర్ హావేలీ(UT)

[* దీని యొక్క ప్రధాన కేంద్రం ముంబయిలో కలదు]

3. దక్షిణ మండలము { AP, కర్ణాటక, తమిళనాడు, కేరళ, లక్షద్వీప్(UT), పుదుచ్చేరి(UT)

[* దీని యొక్క ప్రధాన కేంద్రము చెన్నైలో కలదు]

[** UT – Union Territory – కేంద్రపాలిత ప్రాంతం]

4. మధ్య మండలము {మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ (73)

[* దీని యొక్క ప్రధాన కేంద్రం అలహాబాద్‌లో కలదు]

5. తూర్పు మండలము {పశ్చిమ బెంగాల్, బీహార్, ఝార్ఖండ్, ఒరిస్సా, అండమాన్ నికోబార్ దీవులు (UT) 4 0

[* దీని యొక్క ప్రధాన కేంద్రం కోల్‌కతాలో కలదు]

6. ఈశాన్య రాష్ట్రాల మండలి {అస్సాం, సిక్కిం, మణిపూర్, త్రిపుర, మేఘాలయ, మిజోరాం, అరుణాచల్‌ప్రదేశ్ మరియు నాగాలాండ్

[* దీని యొక్క ప్రధాన కేంద్రం గౌహతిలో కలదు]

[** UT – Union Territory – కేంద్రపాలిత ప్రాంతం]

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell ; 9704138226

# 2వ భాగం: పౌరసత్వం

## [5-11 అధికరణాలు]

→ పౌరసత్వ భావన మొదటగా గ్రీకు నగర రాజ్యాలలో అవతరించినది.
→ ప్రముఖ రాజనీతి తత్త్వవేత్త 'అరిస్టాటిల్' "పౌరుల సమాజమే రాజ్యం" అని వర్ణించారు.
→ ఆధునిక దేశ రాజ్యాల అవతరణ తర్వాత పౌరసత్వ భావనకు ప్రాధాన్యం పెరిగింది.
→ పౌరసత్వం అనేది ఒక వ్యక్తియొక్క చట్టబద్ధతను లేదా చట్టబద్ధ స్థాయిని తెలియజేస్తుంది.
→ పౌరులు దేశంలో సంపూర్ణమైన స్థాయిని కలిగి ఉండటమేగాక ఆ దేశం ప్రసాదించే అధికారాల హక్కులను పొందుతారు.
→ విదేశీయులకు రాజకీయ హక్కులు వర్తించవు.
→ మన దేశం పౌరసత్వ భావనను బ్రిటన్ నుండి గ్రహించినది.
→ భారతదేశంలో ఏక పౌరసత్వం అమలులో ఉన్నది.
→ పౌరసత్వం అనే అంశం కేంద్ర జాబితాలో కలదు.
→ భారత రాజ్యాంగంలోని 2వ భాగం – పౌరసత్వం.
→ భారతదేశంలో పౌరసత్వంపై చట్టాన్ని రూపొందించే అధికారం పార్లమెంటు కలిగి ఉంటుంది.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138228

**5వ అధికరణ:**
- భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చేనాటికి మనదేశంలో నివసించే వారంతా భారతీయ పౌరులే.
- రాజ్యాంగం అమలు నాటికి ముందు 5 సం॥ల నుండి మనదేశంలో నివసించేవారు,
- భారత సంతతికి చెందినవారికి విదేశాల్లో సంతానం కలిగినప్పటికీ భారత పౌరులుగానే గుర్తిస్తారు.

*[విదేశీ రాయబారులకు, దౌత్యవేత్తలకు ప్రైవేటు పనులపై భారతదేశాన్ని సందర్శించేవారికి ఈ నిబంధన వర్తించదు].

**6వ అధికరణ:**
- దేశ విభజన అనంతరం పాక్‌నుండి వలసవచ్చినవారు జులై 19, 1948 నాటికి సంబంధిత అధికారుల వద్ద తమ పేర్లు నమోదు చేసుకుంటే వారికి కూడా భారత పౌరసత్వం లభిస్తుంది.

*[ఈ పద్ధతిన పౌరసత్వాన్ని పొందేవారు 1935 భారత ప్రభుత్వ చట్టంను అనుసరించి పౌరులుగా నమోదై ఉండవలెను].

**7వ అధికరణ:**
- దేశ విభజన కాలంలో పాక్‌కు వలసవెళ్లి అక్కడ పౌరులుగా నమోదై తర్వాత కాలంలో భారత్‌కు తిరిగి వచ్చి జులై 19, 1948 నాటికి సంబంధిత అధికార్ల వద్ద తమ పేర్లు నమోదు చేసుకున్నవారు.

*[మార్చి 1, 1947 తర్వాత పాక్‌కు వలసవెళ్లి తర్వాత తిరిగి వచ్చినవారిని ఉద్దేశించి ఈ నిబంధనను పొందుపరిచారు].

8వ అధికరణ: • భారత సంతతికి చెందినవారికి అనగా భారత పౌరసత్వాన్ని కలిగివున్నవారికి జనవరి 26, 1950 కంటే ముందుగానీ, తర్వాతగానీ విదేశాల్లో సంతానం కలిగినప్పుడు వారి పేర్లను భారత రాయబార కార్యాలయాల ముందు నమోదు చేసిన సందర్భంలో కూడా వారికి భారత పౌరసత్వం లభిస్తుంది. (75)

9వ అధికరణ: • భారత పౌరులెవరైనను విదేశీ పౌరసత్వాన్ని పొందినట్లయితే సహజంగానే వారు మనదేశ పౌరసత్వాన్ని కోల్పోతారు.

10వ అధికరణ: • భారతీయుల పౌరసత్వం ఎలాంటి నిబంధనలకు అనగా పరిమితులకు లోబడినది కాదు అనగా భారతీయులు ఎప్పటికీ భారతీయులుగానే కొనసాగుతారు.

11వ అధికరణ: • భారతదేశంలో పౌరసత్వానికి సంబంధించిన అంశాలపై భారత పార్లమెంటు చట్టాలను రూపొందిస్తుంది.

• పౌరసత్వ చట్టాలలో మార్పులు చేసే అధికారం కూడా పార్లమెంటుదే.

భారతదేశంలో పౌరసత్వాన్ని పొందే పద్ధతులు:

→ భారత రాజ్యాంగంలో దేశ పౌరసత్వాన్ని పొందే పద్ధతులను గురించి లేదా పౌరసత్వాన్ని కోల్పోయే పద్ధతులను గురించి ఎలాంటి విశ్లేషణాత్మక నిబంధనలు పేర్కొనలేదు.

→ భారత పార్లమెంటు రూపొందించే చట్టాలనుసరించి మన దేశ పౌరసత్వాన్ని పొందే పద్ధతులు, కోల్పోయే పద్ధతులు నిర్ణయించబడతాయి.

→ భారత పౌరసత్వ చట్టాన్ని 1955లో మొదటిసారిగా రూపొందించారు.

→ భారత పౌరసత్వ చట్టం - 1955లో కొన్ని సవరణలను పార్లమెంటు చేసినది.

* 1986లో 1986 లో మొదటిసారిగా
* 1992, 2003, 2004, 2005లో కూడా సవరణలు చేశారు.

→ భారత పౌరసత్వ చట్టాన్ననుసరించి మనదేశంలో 5 పద్ధతులద్వారా పౌరసత్వాన్ని పొందవచ్చు.

(1) జస్ సోలి:- * జన్మించిన స్థలం ఆధారంగా పౌరసత్వాన్ని పొందడం "జస్ సోలి".

* జనవరి 26, 1950 తర్వాత మనదేశంలో జన్మించిన వారందరికీ దేశ పౌరసత్వం లభిస్తుంది.
* విదేశీయులకు, రాయబారులకు, శత్రువులకు, ప్రైవేటు పనులపై మన దేశమును సందర్శించే వారికి ఈ నిబంధన వర్తించదు.

(2) జస్ సాంగ్వినస్:- * రక్త సంబంధం ద్వారా పౌరసత్వం పొందే పద్ధతి "జస్ సాంగ్వినస్".

* భారతీయ తల్లిదండ్రులకు విదేశాల్లో సంతానం కలిగినప్పటికీ వారి తల్లిదండ్రుల ద్వారా మనదేశ పౌరసత్వాన్ని ఈ పద్ధతిద్వారా పొందవచ్చును.

(3) నమోదుద్వారా:- * భారతీయులను వివాహమాడిన విదేశీయులు కూడా మనదేశ పౌరసత్వాన్ని పొందవచ్చును.

* మనదేశీయులను వివాహమాడినవారు ఈ దేశ పౌరసత్వం కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

* ప్రస్తుతం ఈ పద్ధతిద్వారా పౌరసత్వం పొందాలంటే 5 సం॥లు స్థిరనివాసులై ఉంటూ తమ పేర్లను నమోదు చేసుకొని 12 నెలల తర్వాత నిబంధనలను పాటించినదీ లేనిదీ పరిశీలించిన 6 నెలల తర్వాత వారికి పౌరసత్వం లభిస్తుంది.

[1992 లో ఈ చట్టానికి సవరణను అనుసరించి భారతీయ పురుషులను మాత్రమే కాకుండా స్త్రీలను వివాహమాడిన వారికి కూడా ఈ పౌరసత్వం కల్పించవచ్చు].

* ఈ పద్ధతి ద్వారా పౌరసత్వం పొందినవారికి ఉదాహరణ – శ్రీమతి సోనియాగాంధీ

(4) <u>సహజీకృత పౌరసత్వం</u> :- * సహజ సిద్ధంగా లభించిన తమ మాతృదేశ పౌరసత్వాన్ని వదులుకొని మనదేశ పౌరసత్వాన్ని స్వీకరించాలని కోరుకునే విదేశీయులకు కల్పించే పౌరసత్వమే "సహజీకృత పౌరసత్వం".

* గతంలో ఈ పద్ధతిద్వారా పౌరసత్వాన్ని పొందాలంటే కనీసం 5 సం॥లు స్థిర నివాసులై ఉండాలి.

* 1986 చట్ట సవరణననుసరించి కనీసం 10 సం॥ స్థిరనివాసులై ఉండాలి. అంతే విధంగా గుర్తింపు పొందిన భారతీయ భాషలలో ఏదైనా ఒక భాషపై అవగాహన ఉండాలి. ఈ పద్ధతిద్వారా దేశ పౌరసత్వం పొందినవారు — మదర్ థెరిస్సా

(5) <u>భూభాగాల విలీనం ద్వారా</u>:-

* ఏదైనా ఇతర ప్రాంతాలు అనగా భూభాగాలు మనదేశంలో విలీనం చెందినపుడు ఆ ప్రాంతంలో నివసించే ప్రజలకు మనదేశ పౌరసత్వాన్ని కల్పించవచ్చు.

<u>Ex:</u> 1975 లో సిక్కిం భారత్‌లో విలీనమవటం.

## <u>పౌరసత్వం – కోల్పోయే పద్ధతులు</u>:

(1) <u>పరిత్యాగము</u>:- ఏ భారతీయుడైననూ విదేశీ పౌరసత్వాన్ని పొందాలనే కోరికతో తనకు తాను స్వచ్ఛందంగా మనదేశ పౌరసత్వాన్ని వదులుకోవడమే 'పరిత్యాగము'.

(2) <u>అంతమగుట</u>:- ఏ వ్యక్తి అయిననూ విదేశీ పౌరసత్వాన్ని స్వీకరించినపుడు సహజ సిద్ధంగానే మనదేశ పౌరసత్వాన్ని కోల్పోతాడు. ఈ పద్ధతిద్వారా కోల్పోయే విధానమే 'అంతమగుట'.

(3) <u>అంతమొందించుట</u>:- ప్రభుత్వం భారత పౌరసత్వ చట్టాలననుసరించి కొన్ని సందర్భాలలో కొందరి పౌరసత్వాన్ని రద్దుచేస్తుంది.

<u>Ex:</u> దేశద్రోహానికి పాల్పడినప్పుడు, భారత సార్వభౌమత్వాన్ని సవాల్ చేసినప్పుడు ఇతరులు అనగా మనదేశ పౌరసత్వం స్వీకరించినవారు నియమ నిబంధనలను ఉల్లంఘించినపుడు వారి పౌరసత్వాన్ని రద్దుచేయుటమే 'అంతమొందించుట'.

# భారతదేశంలో ద్వంద్వ పౌరసత్వం:

⇒ 1990 దశకంలో P.V. నరసింహారావు గారిచే ప్రవేశపెట్టబడిన ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ~~మనదేశంలో~~ మనదేశంలో ద్వంద్వ పౌరసత్వానికి అవకాశం కల్పించారు.

⇒ 2003, భారత పౌరసత్వ చట్టంలో చేయబడిన మార్పులను అనుసరించి 16 దేశాలలో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు ద్వంద్వ పౌరసత్వాన్ని కల్పించారు.

⇒ ఒక వ్యక్తికి సంబంధించిన 3 తరాలకు చెందినవారిలో తల్లివైపునుండిగాని లేక తండ్రివైపునుండి కానీ అనగా తాత ముత్తాతలతో సహా ఏ వంకనైననూ ఏదైనా ఒక సమయంలో భారతీయ పాస్‌పోర్టును కలిగియున్న వీరల మనదేశ పౌరసత్వాన్ని కల్పిస్తారు.

⇒ ఈ విధంగా పౌరసత్వాన్ని పొందదలచుకున్నవారు గతంలో ఎప్పుడు కూడా పాక్ లేదా బంగ్లా పౌరులై ఉండరాదు.

⇒ ఈ పద్ధతిద్వారా పౌరసత్వాన్ని పొందే వ్యక్తులను 2 రకాలుగా వర్గీకరిస్తారు.

(a) OCI (Overseas Citizens of India) కార్డ్ పొందినవారు:

* ఈ పద్ధతిన పౌరసత్వం పొందగోరేవారు 275 డాలర్లు చెల్లించి OCI కార్డ్‌ను పొందాలి.

* వీరికి మనదేశంలో నివసించుటకు కాలపరిమితి అంటూ ఉండదు. మనదేశంలో శాశ్వతనివాసులై ఉండవచ్చు.

* కార్డ్‌లను పునరుద్ధరించుకోవలసిన అవసరం లేదు.

(b) PIO (Person of Indian Origin) కార్డు పొందినవారు:

* ఈ card పొందగోరే ప్రవాసభారతీయులు పెద్దలు 15,000; పిల్లలు 7,500 రూ.లు చెల్లించాలి.

* వీరు మనదేశంలో నిర్దిష్టకాలం అనగా 15 సం.ల వరకు శాశ్వతనివాసులై ఉండవచ్చు. 6 నెలలకొకసారి కార్డును పునరుద్ధరించాలి.

*** ప్రవాసభారతీయులకు కల్పించే పౌరసత్వం సంపూర్ణమైనది కాదు. అనగా వ్యాపార వాణిజ్యానికి సంబంధించిన ఆస్తికి సంబంధించిన విద్యకు సంబంధించిన, శాశ్వత నివాసానికి సంబంధించిన హక్కులు మాత్రమే కల్పించబడతాయి.

⇒ ప్రవాస భారతీయులకు రాజకీయ హక్కులు కల్పించబడవు. ఈ పద్ధతిద్వారా పౌరసత్వం కల్పించబడే ప్రవాస భారతీయులు ఈ క్రింది దేశాల చెందినవారైఉండాలి.

: అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా, సైప్రస్, ఫ్రాన్స్, గ్రీస్, ఇటలీ, ఇజ్రాయిల్, పోర్చుగల్, స్వీడన్, నెదర్లాండ్స్, ఫిన్లాండ్, ఐర్లాండ్, న్యూజిలాండ్, స్విట్జర్లాండ్ మొదలైనవి.

GEM XEROX
1-10-237/A/1, Ashoknagar,
Hyderabad-500 020

⇒ మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి తిరిగివచ్చిన రోజు జనవరి 9 ను "ప్రవాస భారతీయ దివస్" గా 2004 నుండి అనుసరిస్తున్నారు.

# 3వ భాగం : ప్రాథమిక హక్కులు

## [12 - 35 అధికరణాలు]

⇒ అమెరికా రాజ్యాంగంలోని "Bill of Rights" చే ప్రభావితమై హక్కులను పొందుపరిచారు.

⇒ హక్కు అనగా: అవకాశం, అధికారం మరియు కలిగి ఉండుట.

⇒ ఒక వ్యక్తిలో అంతర్గతంగా నిబిడీకృతమైన శక్తియుక్తులను ఆధారం చేసుకొని ఉన్నత స్థాయిలో జీవించుటకు కల్పించబడిన సామాజిక అవకాశాలే 'హక్కులు' — H.J. లాస్కీ.

⇒ "సమాజం చేత కోరబడి, రాజ్యం చేత గుర్తించబడిన అంశాలే హక్కులు" — గార్నర్.

⇒ ప్రపంచంలో మొదటిసారిగా హక్కులను లిఖితరూపంలో ప్రజలకు జారీచేయబడిన పత్రం "మాగ్నాకార్టా".

⇒ బ్రిటన్‌కు చెందిన జాన్ ఎడ్వర్డ్-1, 1215లో 'మాగ్నాకార్టా' పత్రాన్ని జారీచేసెను.

⇒ రక్తరహిత విప్లవం తర్వాత 1689 లో బ్రిటిష్ పార్లమెంటు చేసిన హక్కుల ప్రకటన ప్రజల రాజకీయ హక్కులను మరియు పౌరహక్కులను గుర్తించినది.

⇒ 1776 లో అమెరికా స్వాతంత్ర్య ప్రకటన సందర్భంగా "స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జన్మించిన మానవులు జీవితాంతం వాటితోనే కొనసాగుతారని థామస్ జఫర్సన్ పేర్కొన్న అంశం హక్కుల చరిత్రలో మైలురాయి.

⇒ 1789 లో ఫ్రెంచి విప్లవం సందర్భంగా ఇవ్వబడిన నినాదాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో హక్కుల రూపంలో పొందుపరిచారు.

⇒ 1917లో రష్యా విప్లవానంతరం రూపొందించబడిన రాజ్యాంగంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయన్ని ప్రజలందరికీ అందించే అంశం మన రాజ్యాంగంతో సహా అనేక రాజ్యాంగాలకు ఆదర్శమైనది.

⇒ 1948, డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి చేసిన మానవ హక్కుల ప్రకటన ప్రపంచ ప్రజల హక్కుల చరిత్రలో మరొక మైలురాయి.

⇒ భారతదేశంలో 1904లో జాతీయ కాంగ్రెస్ సమావేశం ప్రజల హక్కులపై మొదటగా తీర్మానం ఆమోదించింది.

⇒ 1925లో శ్రీమతి అనిబిసెంట్ ప్రవేశపెట్టిన 'Commonwealth of India' బిల్లులో ఇంగ్లాండ్ ప్రజల మాదిరిగానే భారతీయులకు కూడా శాశ్వత ప్రాతిపదికపై హక్కులు కల్పించాలని కోరారు.

⇒ 1945లో 1928 లో నెహ్రూ నివేదికలో భారతీయులు ~~ప్రవేశపెట్టే యాక్ట్‌లన్నింటిలోను~~ కూడా ప్రాథమిక హక్కులను చేర్చాలని, అల్పవర్గాల ప్రజల ప్రయోజనాలను సంరక్షించే విధంగా హక్కులుండాలని చెప్పారు.

⇒ 1945లో సర్ తేజ్‌బహదూర్ సప్రూ నేతృత్వంలోని భారతీయ మేధావుల కమిటీ భవిష్యత్‌లో రూపొందించబోయే భారత రాజ్యాంగానికి ప్రాథమిక హక్కులు ప్రాతిపదికగా ఉండాలని పేర్కొన్నది.

⇒ 1950లో రాజ్యాంగం అమలునాటికి గల ప్రాథమిక హక్కుల సంఖ్య 7.

⇒ ప్రస్తుతం రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల సంఖ్య 6.

⇒ 1978లో జనతా ప్రభుత్వకాలంలో ఆస్తిహక్కును ప్రాథమిక హక్కుల జాబితానుండి 44వ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించారు.

⇒ ప్రస్తుతం ఆస్తిహక్కు 300A అధికరణంలో చట్టబద్ధ హక్కుగా ఉన్నది. 43

⇒ ఆస్తిహక్కును తొలగించటం ద్వారా 31వ అధికరణాన్ను తొలగించారు.

12వ అధికరణం:

⇒ భారత రాజ్యానికి సంబంధించిన నిర్వచనాన్ని తెలియజేస్తుంది.

⇒ కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు మరియు ఇతర అధికార సంస్థలను రాజ్యంలో అంతర్భాగంగా పేర్కొన్నది.

⇒ ఇతర అధికారసంస్థల్ని గూర్చి ఒక స్పష్టమైన నిర్వచనం రాజ్యాంగంలో పేర్కొనలేదు.

⇒ సుప్రీంకోర్టు & హైకోర్టులు వివిధ కేసులను విచారించే సందర్భంలో ఇవ్వబడిన తీర్పులననుసరించి రాజ్యానికి నిర్వచనమిచ్చే ప్రయత్నం చేశారు.

అజయ్ హాసియా Vs ఖలీద్ ముజీబ్:

⇒ జస్టిస్ P.N. భగవతి నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు రాజ్య నిర్వచనానికి ఒక స్పష్టతను చేకూర్చినది.

రాజ్య పరిధిలో గల సంస్థలు:

(a) రాజ్యాంగం ద్వారా ఏర్పాటుచేసిన సంస్థలు;
(b) చట్టం ద్వారా ఏర్పడిన సంస్థలు;
(c) అధికారయుత ఆజ్ఞలు జారీచేయగలిగిన సంస్థలు;
(d) శాసనాలను, చట్టాలను రూపొందించగలిగిన సంస్థలు;
(e) పన్నులు విధించగలిగే సంస్థలు;
(f) ప్రభుత్వాదాయం ద్వారా నడిచే సంస్థలు;
(g) ఒక సంస్థ నిర్వహణలో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వమే భరించే సంస్థలు.

రాజ్యపరిధిలో లేని సంస్థలు:

(a) సహకార చట్టం ద్వారా ఏర్పడిన స్వచ్ఛంద సంస్థలు;
(b) సొసైటీ చట్టం ద్వారా ఏర్పడిన సంస్థలు;
(c) తమ సంస్థల నిర్వహణా వ్యయాన్ని తామే సొంతంగా సమకూర్చుకునే సంస్థలు;
(d) అధికారయుతంగా ఏర్పడకుండా ఆజ్ఞలు జారీచేయు అధికారంలేని సంస్థలు.

* సుప్రీం కోర్టు వివిధ కేసుల్లో ఇచ్చిన తీర్పులననుసరించి క్రిందివాటిని రాజ్యంలో అంతర్భాగంగా చేర్చారు.

(a) LIC ఆఫ్ ఇండియా;
(b) రాజస్థాన్ ఎలక్ట్రిసిటీ బోర్డ్;
(c) Delhi Transport Corporation;
(d) Universities;
(e) జిల్లా ప్రణాళికా బోర్డు;

⇒ వ్యక్తులు తమహక్కులకు భంగం కలిగినప్పుడు లేదా హక్కుల అమలుకోసం న్యాయస్థానాలను సంప్రదించవచ్చును.

⇒ హక్కుల అమలుకోసం ఉన్నత న్యాయస్థానాలు ఆజ్ఞలను జారీచేస్తాయి.

⇒ న్యాయస్థానాలు తమ ఆదేశాలను ప్రభుత్వాలకు మరియు అధికారయుత సంస్థలు మాత్రమే జారీచేయగలవు, ప్రైవేటు వ్యక్తులకు జారీచేయలేవు.

## 13వ అధికరణ:

⇒ భారతరాజ్యాంగం అమల్లోకి వచ్చేనాటికి మనదేశంలో అమల్లో ఉన్న చట్టాలుగానీ లేక చట్టాలలోని భాగాలుగానీ ప్రాథమిక హక్కులకు విరుద్ధమైతే అవి చెల్లవని పేర్కొంటుంది.

* మిథు Vs పంజాబ్ రాష్ట్రం వ్యాజ్యంలో సుప్రీంకోర్టు IPC లోని 303 సెక్షన్ స. చట్టసమానత్వానికి విరుద్ధమైనందున అది చెల్లదని తీర్పునిచ్చినది.

* కేంద్రప్రభుత్వం 303 సెక్షన్‌ను సుప్రీంకోర్టు తీర్పుననుసరించి IPC నుండి తొలగించినది.

⇒ భారతరాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత భారతపార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలు రూపొందించిన చట్టాలు మొత్తంగానీ, అందులోని భాగాలుగానీ ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవు.

* 1950లో ప్రవేశపెట్టబడిన P.D. చట్టం (Prevent of Detention) లోని 4వ సెక్షన్ న్యాయసమీక్షాధికారానికి విరుద్ధంగా ఉన్నందున అది చెల్లదని A.K. గోపాలన్ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

* ఈ అధికరణ మనదేశ న్యాయవ్యవస్థకు న్యాయసమీక్షాధికారం కల్పిస్తున్నది.

* 1951లో శంకరీప్రసాద్ Vs Union of India వ్యాజ్యంలో సుప్రీంకోర్టు సాధారణ చట్టాలవలె రాజ్యాంగ సవరణలను న్యాయసమీక్షకు గురిచేయరాదని తీర్పునిచ్చింది.

* సజ్జన్‌సింగ్ Vs State of Rajasthan వ్యాజ్యంలో కూడా సుప్రీంకోర్టు రాజ్యాంగ సవరణలను న్యాయసమీక్షకు గురిచేసే అధికారంలేదని తీర్పునిచ్చింది.

⇒ * 1967లో గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు లేదంటూ రాజ్యాంగ సవరణలను కూడా న్యాయసమీక్షకు గురిచేస్తానని తీర్పిచ్చింది.

⇒ 1973లో కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధమయిన రాజ్యాంగ సవరణలను చెల్లవని ప్రకటించే అధికారం సుప్రీంకోర్టుకు కలదని తీర్పునిచ్చింది.

## 1. సమానత్వపు హక్కు (14-18 అధికరణాలు):

⇒ ఈ హక్కు ఆధునికమైన హక్కు.

⇒ బ్రిటన్‌లో అమల్లోవున్న సమన్యాయపాలనను ఆధారంగా ఈ హక్కును రూపొందించారు.

⇒ బ్రిటన్‌లో సమన్యాయపాలనను A.V. డైసీ రచించిన "The Law of Constitution" అనే గ్రంథం నుండి గ్రహించారు. 44

⇒ 'సమన్యాయపాలన' అంటే చట్టంముందు అందరూ సమానులే.

Z

**14వ అధికరణ:-**

⇒ కుల, మత, వర్గ, వర్ణ, స్త్రీ పురుష తేడాలు ఆధారంగా చట్టం ఏ వ్యక్తికీ సమానత్వం నిరాకరించరాదు

⇒ 'చట్టం ముందు అందరూ సమానులే' అనే భావన నకారాత్మక ఉద్దేశ్యం కలిగి ఉంటుంది.

⇒ ఈ అంశాన్ని మనదేశం బ్రిటన్‌నుండి గ్రహించినది.

⇒ 'చట్టంచేత సమానరక్షణ' అనేది సకారాత్మక భావనను కలిగిఉంటుంది.

⇒ ఈ అంశాన్ని మనదేశం అమెరికానుండి గ్రహించినది.

⇒ చిరంజీత్‌లాల్ Vs Union of India వ్యాజ్యంలో సుప్రీంకోర్టు సమానులలో మాత్రమే సమానత్వం అమలుపరచటం జరుగుతుందని తీర్పునిచ్చింది.

⇒ రమేష్‌థాపర్ Vs Union of India వ్యాజ్యంలో సుప్రీంకోర్టు సమానులలో మాత్రమే సమానత్వం వర్తిస్తుందనీ, అసమానులను సమానులుగా చేయుటకు దీనిని వినియోగించే అవకాశం లేదని తీర్పిచ్చింది.

**మినహాయింపులు;**

⇒ రాయబారులు, దౌత్యవేత్తలు, విదేశీ ప్రతినిధులకు;

⇒ 361 అధికరణ ప్రకారం, భారత రాష్ట్రపతి & గవర్నర్లకు ప్రత్యేక మినహాయింపులు కలవు.

**15వ అధికరణ:-**

⇒ కుల, మత, వర్గ, వర్ణ, స్త్రీపురుష తేడాలు; జన్మస్థల ఆధారంగా చట్టం ఏ వ్యక్తి పట్లకూడా వివక్షత చూపకూడదు.

⇒ పైన పేర్కొన్న తేడాలు ఆధారంగా పబ్లిక్ స్థలాల్లో ఏ వ్యక్తిపట్లా వివక్షత చూపరాదు.

⇒ 15(3) అధికరణానుసరించి స్త్రీలకు, పసిపిల్లలకు కల్పించే ప్రత్యేక వసతులను వివక్షతగా భావించరాదు

⇒ 15(4) అధికరణ ప్రకారం; SC, STలకు విద్యాసంస్థలయందు కల్పించే ప్రత్యేక అవకాశాలను వివక్షతగా భావించరాదు.

* [1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధతను కల్పిస్తూ ఈ అంశమును చేర్చారు]

⇒ 15(5) అధికరణ; ఉన్నత విద్యాసంస్థలయందు, వృత్తివిద్యాసంస్థలయందు OBC లకు రిజర్వేషన్లు

* [2005లో 93వ రాజ్యాంగ సవరణద్వారా ఈ అంశాన్ని రాజ్యాంగంలో చేర్చారు]



* భారత్‌లో అమలులో ఉన్న వివక్షత "రక్షిత వివక్షత" [Protective Descrimination]

⇒ కొన్ని ప్రత్యేక సందర్భాలలో అనగా ఉద్యోగాలతోను, దీర్ఘకాలిక స్థానికులతోను సతమతమయ్యే వారిపై ప్రభుత్వాలు పరిమితులు విధించవచ్చు.

⇒ Air Hostess, Hospitals, Teaching మొదలైనవాటిలో స్త్రీలకు గల ప్రత్యేక అవకాశాలు.

* [చంపకం దొరైరాజన్ Vs మద్రాస్ రాష్ట్రప్రభుత్వం వ్యాజ్యంలో సుప్రీం కోర్టు రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొనటం వల్ల ఈ మార్పులు చేశారు].

16వ అధికరణం :-

⇒ కుల, మత, వర్గ, వర్ణ, స్త్రీపురుష తేడాలు, జన్మస్థల, అనువంశికత, సంతతి మొదలైన అంశాల ఆధారంగా చట్టం ఏ వ్యక్తికీ సమాన అవకాశాలు నిరాకరించరాదు.

⇒ 16(3) అధికరణం; కేంద్రపాలిత ప్రాంతాలలోను, జమ్ము-కాశ్మీర్‌లోనూ 371వ అధికరణ ప్రకారం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, అస్సాం, మేఘాలయ, మిజోరాం వంటి రాష్ట్రాలలో కల్పించే కొన్ని ప్రత్యేక వసతులను సమానవకాశాలకు విరుద్ధమని భావించరాదు.

⇒ 16(4) అధికరణం; ఉద్యోగాలలో వెనకబడిన వర్గాలకు కల్పించే రిజర్వేషన్లను సమాన-అవకాశాలకు విరుద్ధమని భావించరాదు.

⇒ 16(4A) అధికరణం; ఉద్యోగులకు పదోన్నతులలో కల్పించే రిజర్వేషన్లు కూడా రాజ్యాంగ విరుద్ధం కాదు.

⇒ 77వ సవరణను అనుసరించి పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించారు.

17వ అధికరణం :-

⇒ భారతీయ సమాజంలోని కొన్ని వర్గాల ప్రజలపట్ల అంటరానితనం పేరుతో చూపిస్తున్న వివక్షతను రూపుమాపడానికి ఈ అధికరణను చేర్చారు.

CITY XEROX
237/A/1, Ashoknagar,
H...RABAD-500 020,
Cell : 9704138226

* [అస్పృశ్యతను నిషేధించుటమైనది. దానిని పాటించటం నేరం].
- ఇది ఒక సకారాత్మకమైన హక్కు.
- 1955లో అస్పృశ్యతా నివారణా చట్టం రూపొందించారు.
- 1976లో కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుననుసరించి అస్పృశ్యతా నిషేధ చట్టం పేరును "పౌరహక్కుల చట్టం - 1976" గా మార్చారు.

* ఈ చట్టాన్ని అతిక్రమించినవారికి 2 నెలలు మొదలుకొని 2 సం.ల వరకు ఖైదు విధించవచ్చును.
* ఈ చట్టంచేత శిక్షించబడ్డ వారు ఎన్నికల్లో పోటీకి అనర్హులు.

18వ అధికరణం :-

⇒ భారతదేశంలో అనాదిగా వస్తున్న సాంప్రదాయంగా కొంతమంది వ్యక్తులకు ప్రసాదించే బిరుదులను, కీర్తి చిహ్నాలను నిషేధించారు.

⇒ స్వదేశీ బిరుదులు, విదేశీ బిరుదులను కూడా నిషేధించడమైనది.

⇒ రాజ్ బహదూర్, రావ్ బహదూర్, రాజ్‌గిర్, జంగ్ బహదూర్, దేశపాండే వంటి బిరుదులను నిషేధించుట జరిగింది.

⇒ భారతదేశంలో ఏదైనా ఉద్యోగాలలో పనిచేస్తున్న విదేశీయులకు ఇతరదేశాలిచ్చే బిరుదులను స్వీకరించేముందు రాష్ట్రపతి అనుమతిని కోరాలి.

* విద్యాసంబంధిత 'డాక్టరేట్లు', సైనికసంబంధమైన శౌర్యచక్ర, పరమవీరచక్ర, మహావీరచక్ర వంటి వాటికి మినహాయింపు కలదు.

⇒ 1954లో భారత ప్రభుత్వం భారతరత్న, పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ వంటి పౌరపురస్కారాలను ప్రవేశపెట్టింది.

– మొదటి 'భారతరత్న' అవార్డు గ్రహీత : సి. రాజగోపాలాచారి

⇒ మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పుననుసరించి జనతా ప్రభుత్వం 1977లో పౌరపురస్కారాలను రద్దు చేయడమైంది.

⇒ 1980లో ఇందిరాగాంధీ ప్రభుత్వం భారతరత్న, పద్మ అవార్డులను పునః ప్రారంభించినది.

* బాలాజీ రాఘవన్ Vs Union of India వ్యాజ్యంలో సుప్రీంకోర్టు 1996లో భారతరత్న, 'పద్మ' అవార్డులు పౌరపురస్కారాలేగానీ, బిరుదులు ఏమాత్రం కావనీ తీర్పునిచ్చింది.

* పౌరపురస్కారాల్ని పేరు ముందుగానీ తర్వాతగానీ బిరుదులుగా వినియోగించరాదనీ తీర్పునిచ్చింది.

## 2. స్వాతంత్ర్యపు హక్కు [19-22 అధికరణాలు] :

⇒ ఏ వ్యక్తి అయినను ఎలాంటి వాతావరణంలో నైతే పరిపూర్ణ అభివృద్ధిని సాధించే అవకాశం ఉంటుందో, ఆ వాతావరణమే స్వేచ్ఛ — H. J. లాస్కీ

⇒ ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రతివ్యక్తి తనకు నచ్చినరీతిలో వ్యవహరించుటకు గల అవకాశమే స్వేచ్ఛ – హెర్బర్ట్ స్పెన్సర్.

⇒ స్వాతంత్ర్యపు హక్కును జస్టిస్ సిక్రీ మన రాజ్యాంగానికి 'ఆత్మ' వంటిదిగా వర్ణించారు.

19వ అధికరణ :-

⇒ భారత పౌరులకు సప్త స్వాతంత్ర్యాల్ని ప్రసాదించింది.

⇒ 1978లో 44వ రాజ్యాంగ సవరణద్వారా ఆస్తిని సంపాదించుటం, అనుభవించుటకు, మరియు అన్యాక్రాంతం చేయు అంశాన్ని 19వ అధికరణనుండి తొలగించుట వలన ప్రస్తుతం '6' అంశాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

⇒ – 19(1a); వాక్-స్వాతంత్ర్యం మరియు భావ ప్రకటనా స్వాతంత్ర్యం.

– 19(1b); సభలు, సమావేశాలు నిర్వహించుకొనుట.

– 19(1c); సంఘాలు, సంస్థలు స్థాపించుకొనుట.

– 19(1d); సంచార స్వాతంత్ర్యం.

– 19(1e); స్థిర నివాస స్వాతంత్ర్యం.

– 19(1f); -------- (తొలగించబడినది).

– 19(1g); వృత్తి స్వాతంత్ర్యం.

CITY XEROX
1-10 237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

⇒ 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 19వ అధికరణలో 2వ భాగాన్ని చేరుస్తూ ఈ క్రింద పేర్కొన్న సందర్భాలలో ప్రభుత్వాలు చట్టబద్ధంగా వ్యక్తుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలపై హేతుబద్ధమైన పరిమితులను విధించే అవకాశాన్ని కల్పించారు.

- 19(2a); దేశ సార్వభౌమత్వాన్ని సవాల్ చేయరాదు.
- 19(2b); దేశ సమైక్యత, సమగ్రతలకు భంగం వాటిల్లజేయరాదు.
- 19(2c); శాంతి భద్రతలకు భంగం కల్గించరాదు.
- 19(2d); ఇతర దేశాలతో భారత్‌కుగల స్నేహసంబంధాలకు భంగంకల్గే విధంగా వినియోగించరాదు.
- 19(2e); హింసను ప్రోత్సహించరాదు.
- 19(2f); ఇతరుల పరువు, మర్యాదలకు భంగం కలిగించరాదు.
- 19(2g); కోర్టు ధిక్కరణకు పాల్పడరాదు.

(* అంటే కేసు విచారణలో ఉండగా బయట మాట్లాడరాదు)

[పైన పేర్కొన్న పరిమితులను ప్రభుత్వాలు అమలుచేయుటకు చట్టబద్ధంగా హేతుబద్ధమయిన పరిమితులను విధిస్తారు.]

* ప్రభుత్వాలు విధించే హేతుబద్ధ పరిమితులలోని హేతుబద్ధతను న్యాయస్థానాలు సమీక్షిస్తాయి.

వాక్‌స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వాతంత్ర్యం;

⇒ ఒక వ్యక్తి తనను తాను వ్యక్తీకరించుకొనుటకు ఈ స్వేచ్ఛ అవసరం.
⇒ వాస్తవికతను రాబట్టుటకు అవసరం.
⇒ సామాజిక మార్పుకు ఈ స్వేచ్ఛ అవసరమైనది.
⇒ ఉన్నతమైన జ్ఞానాన్ని పొందుటానికి;

* వ్యక్తులు తమ భావాలను ఇతరులకు తెలియజేయుటకు, ఇతరుల భావాల్ని తాము తెలుసుకొనుటకుగాను ఈ స్వేచ్ఛ అవసరము.

భావవ్యక్తీకరణ సాధనాలు : రేడియో, TV, సినిమా, కరపత్రాలు, సభలు, సమావేశాలు, వేదికలు, వెబ్‌సైట్లు మొదలైనవి.

* భారత రాజ్యాంగం పత్రికా స్వాతంత్ర్యాన్ని ప్రత్యేకంగా గుర్తించలేదు. కాని 19(1a) అధికరణ ద్వారా కల్పించే భావవ్యక్తీకరణ స్వేచ్ఛలోనే పత్రికా స్వాతంత్ర్యాన్ని వినియోగిస్తున్నారు.

* 2002 లో సుప్రీంకోర్టు నవీన్ జిందాల్ కేసులో సాధారణ వ్యక్తులు జాతీయ జెండాను ఎగురవేయటం కూడా భావవ్యక్తీకరణ స్వేచ్ఛగానే తీర్పునిచ్చినది.

⇒ బ్రిజ్ భూషణ్ Vs ఢిల్లీ పోలీస్ కమీషనరేట్ వ్యాజ్యంలో సుప్రీంకోర్టు పత్రికలపై ముందుగానే సెన్సార్‌షిప్ విధించే అవకాశంలేదనీ అనగా పోలీసుల పరిశీలనకు పంపాల్సిన అవసరం లేదనీ తీర్పునిచ్చింది.

⇒ ఖాలిద్ అబ్బాస్ Vs Union of India వ్యాజ్యంలో సుప్రీంకోర్టు సినిమాలపై ముందుగానే సెన్సార్‌షిప్ విధించే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని, కారణం సినిమాలు భావోద్రిక్తతలను రెచ్చగొట్టే అవకాశం ఉంటుందనీ అందువలన సెన్సార్‌షిప్ విధించుట తప్పుకాదని తీర్పునిచ్చింది.

⇒ బెన్నెట్ కోల్‌మన్ Vs Union of India వ్యాజ్యంలో ప్రభుత్వం పత్రికలకు సబ్సిడీలతో అందించే News prints కోత విధించుటమంటే పత్రికా స్వేచ్ఛను హరించివేయడమేనని తీర్పిచ్చింది.

⇒ మహారాష్ట్రలో ప్రదీప్‌దాల్వి రచించిన నాటకం "My Natturam Godse Bolthai", జాతి సమైక్యతకు భంగం కలిగించే అంశం అయినందున దాన్ని ప్రభుత్వం నిషేధించింది.

⇒ 2005లో ప్రవేశపెట్టబడిన సమాచార హక్కు చట్టాన్ని కూడా ప్రాథమిక హక్కులలో చేర్చాలనే వాదన ఉన్నది.

<u>సభలు, సమావేశాలు నిర్వహించుకొనుట - 19(1B):</u>

⇒ వ్యక్తులు తమ భావవ్యక్తీకరణకు ఎలాంటి ఆయుధాలు ధరించకుండా శాంతియుతంగా సభలు, సమావేశాలు నిర్వహించుకోవచ్చును.

⇒ భావవ్యక్తీకరణలో బంద్‌లు, సమ్మెలు, ప్రదర్శనలు, సభలు మరియు సమావేశాల్ని సాధనాలుగా వినియోగిస్తారు.

⇒ సిక్కులు మాత్రం సభలు, సమావేశాల్లో కృపాణాలు ధరించవచ్చు. [కృపాణాలు - కత్తులు]

⇒ శాంతి భద్రతలకు భంగం కలిగే సందర్భంలో జాతీయ సమైక్యతా సమగ్రతలకు భంగం కలిగినప్పుడు హింసను ప్రేరేపించే అవకాశం ఉన్నప్పుడు ప్రభుత్వం పరిమితులు విధించవచ్చును.

⇒ భరత్‌కుమార్ Vs CPI(M) పార్టీ వ్యాజ్యంలో సుప్రీంకోర్టు బంద్‌ల విషయంలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ బంద్‌లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పునిచ్చింది.

⇒ T.K. రంగరాజన్ Vs తమిళనాడు రాష్ట్రప్రభుత్వం వ్యాజ్యంలో సుప్రీంకోర్టు సమ్మెహక్కు ప్రాథమిక హక్కు కాదని, ప్రభుత్వ కార్మికులు సమ్మెను ప్రాథమిక హక్కుగా వినియోగించరాదనీ తీర్పునిచ్చింది.

⇒ ఢిల్లీ లాయర్ల సమ్మెను సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించింది.

⇒ కలకత్తా హైకోర్టు ప్రదర్శనల మూలంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగడమే కాకుండా ఇతరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఆటంకం కలిగిస్తున్నందున చట్టవిరుద్ధంగా ప్రకటించింది.

<u>సంఘాలు, సంస్థలు స్థాపించుకొనుట - 19(1C):</u>

⇒ ప్రతివ్యక్తి సర్వతోముఖాభివృద్ధిని సాధించుటకు; ఉన్నతిని సాధించుటకుగాను; సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో తగిన సహకారం అందించుటకోసం; అవసరమైన సంఘాలు, సంస్థలు స్థాపించుకోవచ్చు.

⇒ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంస్థలపై జాతీయ సమైక్యతకు భంగం కలిగించే సంస్థలపై ప్రభుత్వాలు పరిమితులు విధించవచ్చు.

⇒ మావోయిస్టులపైన, జైషే మహమ్మద్, లష్కర్-ఎ-తోయిబా, ముజాహిదీన్ వంటి సంస్థల్ని ప్రభుత్వాలు నిషేధించాయి.

## సంచార స్వాతంత్ర్యం - 19(1D);

=> దేశంలో ఏ వ్యక్తి అయినా ఏ ప్రాంతాల్లోనైనా సంచరించవచ్చు.

=> శాంతి భద్రతలకు భంగం కలిగే సందర్భాల్లో హింస హెచ్చుల్లో ప్రమాదము ఉన్నప్పుడు లేక ప్రత్యేక ప్రాంతాలు, వర్గాలను రక్షించేందుకు ప్రభుత్వం కొన్ని పరిమితులు విధించవచ్చు.

=> ఉదా: 144 సెక్షన్ విధించటం, కర్ఫ్యూ విధించటం, నిషేధపు ఆజ్ఞలు విధించటం.

=> 1990లో L.K. అద్వానీ రథయాత్రను బీహార్‌లో ప్రభుత్వం (లాలూప్రసాద్ యాదవ్) నిలిపివేయటాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించినది.

=> జమ్మూ-కాశ్మీర్, ఈశాన్యరాష్ట్రాలు, మొదలైన ప్రాంతాల్లో ఈ అంశంపై పరిమితులు విధించవచ్చు.

### స్థిరనివాసము - 19(1E):

=> భారతీయులు మనదేశంలో ఏ ప్రాంతంలోనైనా స్థిరనివాసం ఏర్పరచుకోవచ్చు.

=> J&K, ఈశాన్యరాష్ట్రాలు, కొన్ని ప్రత్యేక ప్రదేశాల్లో స్థిరనివాస స్వాతంత్ర్యంపై ప్రభుత్వం పరిమితులు విధించవచ్చు.

=> ఉదా: 1/70 చట్టం (1970లో తెచ్చిన మొదటి చట్టం), ఏజెన్సీ ప్రాంతాల్లో పరిమితులు విధించవచ్చు.

### వృత్తి స్వాతంత్ర్యం - 19(1G):

=> వ్యక్తులు తమ జీవన వృత్తిని పొందటంకోసం తమకిష్టమైన వృత్తుల్ని స్వీకరించే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు మరియు వర్తక వ్యాపార వాణిజ్యాలను చేసుకోవచ్చు.

=> వ్యక్తి నైతిక స్థాయికి భంగంరాకుండా, సామాజిక విలువలకు భంగం కలగకూడదు.

=> వ్యక్తి నైతికతకు, సామాజిక విలువలకి భంగం కలిగించే వృత్తులను ప్రభుత్వాలు నిషేధించవచ్చు.

=> ఉదా: బోగినీ మరియు దాసీ వ్యవస్థను రద్దు చేసారు.

## 20వ అధికరణ:-

=> అక్రమ నిర్బంధం నుండి వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు రక్షణ కల్పించుటకోసం ఉద్దేశించబడినది.

(a)- నేరం బుజువు కానిదే ఏ వ్యక్తినీ శిక్షించరాదు.

(b)- ఒక వ్యక్తిని విచారించి శిక్షించే కాలంనాటికి అది నేరంగా చట్టంలో పేర్కొనబడి ఉండాలి.

(c)- ఒక నేరానికి ఒక శిక్షను మాత్రమే విధించాలి. 'డబుల్ జియోపార్డీ' అనగా రెండు రకాలైన శిక్షలు విధించరాదు.

(d)- ఏ వ్యక్తినైనా అమల్లో ఉన్న చట్టాలననుసరించి మాత్రమే శిక్షించాలి.
Ex post facto Laws ను వినియోగించరాదు.

(e)- ఒక వ్యక్తిని అతనికి వ్యతిరేకంగా సాక్ష్యమివ్వాలని అతనిని బలవంతంగా శిక్షించరాదు.

## 21వ అధికరణ:- జీవించే హక్కు;

=> చట్టంచే నిర్ధారించబడిన పద్ధతిలో తప్ప మరే విధంగానూ ఒక వ్యక్తి యొక్క స్వేచ్ఛకూ, ప్రాణానికీ హాని తలపెట్టరాదు. [Procedure Established by Law]

=> 'చట్టంచే నిర్ధారించబడిన పద్ధతి' అంశాన్ని జపాన్ నుండి గ్రహించారు.

=> ఈ అంశం బ్రిటన్, ఐర్లాండ్ దేశాల్లో కూడా అమల్లో ఉంది.

⇒ దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితిని విధించినప్పుడు ఈ అధికరణాను రాష్ట్రపతి రద్దు చేయుటకు అవకాశంలేదు.

⇒ ఈ అధికరణ జీవించే హక్కును గుర్తిస్తున్నది.

⇒ జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో జీవించే హక్కును రద్దు చేయకుండే పద్ధతిని మనదేశం జపాన్‌నుండి గ్రహించినది.

* – 2002లో 86వ రాజ్యాంగ సవరణద్వారా ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా 21 A అధికరణాను భారత రాజ్యాంగంలో చేర్చారు.

– [6–14] సంవత్సరాల వయస్సుగల బాలబాలికలందరికి నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను అందించాలని 21 A అధికరణ తెలుపుతున్నది.

⇒ వ్యక్తి స్వేచ్ఛపై పరిమితులు విధిస్తూ 1950లో P.D. చట్టాన్ని ప్రవేశపెట్టారు.

⇒ A.K. గోపాలన్ Vs State of Madras వ్యాజ్యంలో P.D. చట్టంలోని అంశాలను సవాల్ చేయటం జరిగింది.

⇒ A.K. గోపాలన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుద్వారా ఈ క్రింది అంశాలపై కోర్టు తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించింది.

1. వ్యక్తి స్వేచ్ఛపై పరిమితులు విధిస్తున్న P.D. చట్టం రాజ్యాంగ విరుద్ధం కాదు.
2. P.D. చట్టం ద్వారా గోపాలన్ అరెస్టు చట్టవిరుద్ధం కాదు.
3. ఈ కేసులో సహజన్యాయ సూత్రాన్ని అన్వయించకూడదు.
4. 'చట్టంచే నిర్ధారించబడిన పద్ధతి' అంశాన్ని ఈ కేసుకు వర్తింపజేశారు.
5. 14, 19, 21 అధికరణాల మధ్య అవినాభావ సంబంధమేమీ లేదు అనగా వీటిని వేరువేరుగానే పరిశీలించాలి.
6. కోర్టుల ముందు సవాల్ చేయరాదు అనే P.D చట్టంలోని అంశం చెల్లదు.

<u>మేనకాగాంధీ Vs Union of India 1978</u> :

⇒ 1950లో A.K. గోపాలన్ కేసులో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఈ కేసులో సవరించినది.

⇒ ఈ కేసులో S.C అమెరికాలో అమల్లో ఉన్న Due process of Law (శాసనప్రక్రియ పద్ధతి) ని వినియోగించినది.

⇒ కేవలం కార్యనిర్వాహక శాఖ చర్యలను మాత్రమే కాక శాసనప్రక్రియలోని అంశాలను కూడా న్యాయ సమీక్షకు గురిచేసింది.

⇒ ఈ కేసులో సహజన్యాయ సూత్రాలను వర్తింపజేసింది.

⇒ 14, 19, 21 అధికరణాలమధ్య అవినాభావ సంబంధం కలదని తద్వారానే వ్యక్తి స్వేచ్ఛకు సమగ్రత్వం లభిస్తుందని కోర్టు తీర్పిచ్చింది.

⇒ ఈ కేసుద్వారా సు S.C ప్రాథమిక హక్కుల పరిధిని విస్తరింపజేసింది.

⇒ రాజ్యాంగంలో భౌతికంగా పేర్కొనబడిన ప్రాథమిక హక్కులలో అంతర్గతంగా 21 వరకు ప్రాథమిక హక్కులు ఇమిడి ఉన్నాయని పేర్కొన్నది.

<u>Ex:</u> పత్రికా స్వాతంత్ర్యం, సమాచార స్వాతంత్ర్యం, తగినంత జీవనోపాధి పొందడం, ప్రాథమిక విద్య, స్వచ్ఛమైన త్రాగునీరు, వాతావరణ కాలుష్యం నుండి రక్షణ,

నియంతృత్వ చట్టాలనుండి తమనుతాము రక్షించుకోవడం, ప్రశాంత జీవనం గడపటం, బేడీలు వేయకుండుట మొదలైన అంశాలు.

⇒ బచన్ సింగ్ Vs పంజాబ్ రాష్ట్రప్రభుత్వం వ్యాజ్యంలో S.C మరణశిక్ష విధించటం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన క్రిందికి రాదని, చట్టాన్ని సంరక్షించటంలో చట్టబద్ధంగా మాత్రమే ఇది అమలుపరచబడునని తీర్పిచ్చింది.

⇒ కేహార్ సింగ్ Vs Union of India వ్యాజ్యంలో S.C ఉరిశిక్ష రాజ్యాంగ విరుద్ధం కాదని పేర్కొంటూ "Rarest of the rare Cases" గా మాత్రమే వినియోగించాలని తీర్పునిచ్చింది.

⇒ పి. రతీనామ్ Vs State of Maharashtra వ్యాజ్యంలో S.C జీవించే హక్కుతో పాటు స్వేచ్ఛందంగా మరణించాలనే హక్కును కూడా ప్రాథమిక హక్కుగా గుర్తించాలని తీర్పిచ్చింది.

⇒ J. వెంకటేష్ Vs State of AP వ్యాజ్యంలో మరణించే హక్కు ప్రాథమిక హక్కుగా — గుర్తించుటకు అవకాశం లేదని రతీనామ్ కేసులోని తీర్పును సవరించుకొన్నది.

## 22వ అధికరణ — నిర్బంధ నివారక చట్టములు:

⇒ వ్యక్తుల్ని అక్రమ నిర్బంధములనుండి రక్షించుటకు ఈ అధికరణను చేర్చారు.

⇒ చట్టాన్ని అతిక్రమించనిదే ఏ వ్యక్తినీ అరెస్టు చేయరాదు.

⇒ అరెస్టుగావింపబడిన వ్యక్తిని 24 గంటల్లోగా సమీపంలోని కోర్టులో హాజరుపరచాలి.

⇒ వ్యక్తి అరెస్టుకు గల కారణాలు తెలపాలి.

⇒ వ్యక్తి తననుగూర్చి తాను వాదించుకునే అవకాశం కల్పించాలి లేదా న్యాయవాదిని సంప్రదించుకోవచ్చు

* పైన పేర్కొన్న అంశాలు శత్రుదేశాలవారికి మరియు P.D చట్టం క్రింద అరెస్టుగాబడినవారికి వర్తించవు.

⇒ వ్యక్తి యొక్క అరెస్టుని ప్రధానంగా రెండు రకాలు:

1. Punitive Detention — న్యాయస్థానం విచారణ జరిపిన తర్వాత న్యాయస్థానం ఆదేశాన్ననుసరించి వ్యక్తిని నిర్బంధించడం.
2. Preventive Detention — ముందు జాగ్రత్త కోసం లేక నేరం జరుగుతుందేమోనన్న అనుమానంతో ముందుగానే వ్యక్తులను అరెస్టు చేయడం.

*1950 నుండి నేటివరకు మనదేశంలో అనేకరకాల P.D చట్టాలను ప్రవేశపెట్టారు.

Ex: P.D. Act, MISA, ESMA, NASA, TADA, POTA, UAPA, etc.

P.D.A — Preventive Detention Act, 1950
MISA — Maintenance of Internal Security Act, 1971
ESMA —
NASA — National Security Act, 1980
TADA — Terrorism Anti Destructive Act, 1985
POTA — Prevention of Terrorism Act, 2002
UAPA — Unlawful

# 3. పీడనాన్ని నిరోధించే హక్కు [23, 24 అధికరణాలు] :

⇒ మధ్యయుగాల్లో ప్రపంచవ్యాప్తంగాను, భారతదేశంలోనూ ఉత్పన్నమైన సాంఘిక దురాచారాలైన వెట్టిచాకిరీ, కట్టుబానిసత్వం, పడుపువృత్తి, మనుషుల అక్రమరవాణా వంటి అంశాలు ఒక వ్యక్తిని మరొక వ్యక్తి, ఒక వర్గాన్ని మరో వర్గం అవకాశం కల్పిస్తున్నందున వీటిని అన్నింటినీ నిషేధించాలని భావించి రాజ్యాంగ నిర్మాతలు ఈ హక్కును పొందుపరిచారు. 48

**23వ అధికరణ:-**

⇒ ఏ వ్యక్తినైనా నిర్బంధపూర్వకంగా పనిచేయించటాన్ని నిషేధించడమైంది.

⇒ ఎలాంటి ప్రతిఫలం లేకుండా పనిచేయించటం కూడా పీడనం క్రిందకే వస్తుంది. అందువల్ల దానిని కూడా నిషేధించారు.

⇒ మనుషుల అమ్మకాలు, కొనుగోలు వంటి అక్రమరవాణాను కూడా నిషేధించారు.

* సైన్యంలో పనిచేసేవారికి పైన పేర్కొన్న నిబంధన ఒక మినహాయింపు.

**24వ అధికరణ:-**

⇒ 14 సం॥ లలోపు బాలబాలికలు నిర్బంధ స్థలాలైన గనులు, పేలుడు పదార్థాల తయారీ వంటి చోట్ల పనిచేయించుటను నిషేధించడమైనది.

* పైన పేర్కొన్న 2 అధికరణాలు కూడా ప్రాథమిక హక్కుల్లోని సకారాత్మకమైన హక్కులను తెలుపుచున్నవి.

⇒ ఈ హక్కుల అమలుకోసం ప్రభుత్వాలు క్రింద పేర్కొన్న చట్టాలు రూపొందించాయి.

1. బాలల హక్కుల చట్టం, 1938
2. ఫ్యాక్టరీల చట్టం, 1948
3. Shipping Act, 1955
4. మనుషుల అక్రమ రవాణా నిషేధ చట్టం, 1956
5. వెట్టిచాకిరీ నిర్మూలనా చట్టం, 1976
6. కనీస వేతనముల చట్టం, 1976
7. సమాన పనికి సమాన వేతన చట్టం, 1976
8. బాలకార్మిక నిషేధ చట్టం, 1986
9. గృహహింస నిరోధ చట్టం, 2006

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

⇒ PUCL Vs Union of India వ్యాజ్యంలో సుప్రీంకోర్టు ఏసియాడ్ లో పనిచేసే కార్మికులకు కూడా కనీస వేతన చట్టాలు వర్తింపచేయాలని తీర్పునిచ్చింది.

⇒ సంజిత్ రే Vs రాజస్థాన్ ప్రభుత్వం వ్యాజ్యంలో S.C పని ఆహార పథకం క్రింద పనిచేసే కార్మికులకు కూడా కనీస వేతనచట్టాలు వర్తింపజేయాలని తీర్పునిచ్చింది.

⇒ షీలా Vs Maharashtra వ్యాజ్యంలో S.C జైళ్లలో పనిచేసే ఖైదీలకు కూడా కనీస వేతనాల చట్టం వర్తింపజేయాలని తీర్పిచ్చింది.

⇒ M.C. మెహతా Vs State of Tamilnadu వ్యాజ్యంలో S.C బాల కార్మికులను పని చేయించే పరిశ్రమల యజమానులపై వేసే జరిమానాల మొత్తాన్ని కార్మికుల సంక్షేమానికి వినియోగించుటకుగాను ఒక ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని తీర్పిచ్చింది.

⇒ 2000 సం॥లో Expert Committee of Children Rights అనే కమిటీ జస్టిస్. వి.ఆర్. కృష్ణయ్యర్ నేతృత్వంలో బాలకార్మికుల హక్కుల సంరక్షణకై అనేక సూచనలు చేసింది.

⇒ 2004లో M.S. గురుపాదస్వామి నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ బాలకార్మికుల హక్కుల సంరక్షణకై సూచనలు చేసింది.

⇒ 2006లో ఢిల్లీ హైకోర్టు పాఠశాలల యందు విద్యార్థులను భౌతికంగా దండించటం కూడా పీడనం క్రిందకే వస్తుందని తీర్పిచ్చింది.

## 4. మతస్వాతంత్ర్యపు హక్కు [25-28 అధికరణాలు] :

⇒

⇒ ప్రభుత్వం అన్ని మతాలపట్ల సమాన దృక్పథాన్ని కలిగి వుంటుంది.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

25వ అధికరణ :-

⇒ ప్రతివ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు, ఆచరించవచ్చును. తన అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరించి అభివృద్ధి పరచుకోవచ్చును.

⇒ నైతిక విషయాలను, ఆరోగ్యపరమైన విషయాలను, సంఘర్షణాత్మక సందర్భాలను దృష్టియందుంచుకొని ప్రభుత్వాలు జోక్యం చేసుకోవచ్చును.

⇒ సమాజంలోని నిమ్న వర్గాలకు చెందిన ప్రజలు ప్రార్థనా స్థలాల్లో ప్రవేశించుటకు ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాలు రూపొందించవచ్చు.

⇒ భారతదేశంలో హిందువులనగా సిక్కులు, జైనులు, బౌద్ధులను కూడా హిందువులుగానే పరిగణిస్తారు.

⇒ సిక్కులు తమ మతాచారాన్ననుసరించి ఆయుధాలను ధరించే [కృపాణం] స్వేచ్ఛపై ప్రభుత్వం చట్టాలను రూపొందించవచ్చును.

⇒ మతాభివృద్ధికి అవసరమైన ప్రచారాన్ని చేసుకునే సందర్భంలో శాంతి భద్రతల దృష్ట్యా పరిమితులు విధించే అధికారం ప్రభుత్వాలు కలిగి ఉంటాయి.

* 1977లో స్టానిలస్ Vs మధ్యప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం వ్యాజ్యంలో S.C మధ్యప్రదేశ్ ప్రభుత్వం మత మార్పిడుల్ని నిషేధిస్తూ చేయబడిన చట్టం ప్రాథమిక హక్కులకు విరుద్ధం కాదని తీర్పిచ్చింది.
* మత ప్రచారమనగా మత మార్పిడుల కోసం చేసే ప్రచారం కాదనీ, దానిని స్వేచ్ఛగా పరిగణించరాదనీ తీర్పిచ్చింది.

⇒ 1992లో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ప్రార్థనా మందిరాలపై నుండి లౌడ్‌స్పీకర్ల ద్వారా ప్రచారం చేసే పద్ధతిని నిషేధించగా, దీన్ని కలకత్తా హైకోర్టు సమర్థించింది.

⇒ 1994 గుజరాత్ హైకోర్టు, రోడ్ల వెడల్పు సందర్భంగా రోడ్లకు అడ్డంగా ఉన్న ప్రార్థనామందిరాన్ని ప్రభుత్వం కూల్చివేయటాన్ని సమర్థించింది. 49

⇒ 1997లో S.C గుజరాత్ హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సాధారణ ప్రార్థనా మందిరాలను కూల్చివేసినప్పటికి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతలను కలిగిన కట్టడాలను కూల్చివేయరాదని తీర్పునిచ్చింది.

⇒ ఇస్మాయిల్ ఫారూకీ Vs Union of India వ్యాజ్యంలో కూడా S.C 1993లో తీర్పిస్తూ రామజన్మ భూమి, బాబ్రీ మసీదుకు సంబంధించిన వివాదాస్పద స్థలాన్ని కేంద్రప్రభుత్వం ఆక్రమించుకోవటాన్ని సమర్థించినది.

⇒ భారత నాస్తిక సమాజం Vs State of AP వ్యాజ్యంలో AP హైకోర్టు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా అనుసరించే పద్ధతులు లౌకికవాదానికి వ్యతిరేకం కాదని తీర్పునిచ్చింది.

⇒ 2006లో S.C తమిళనాడు రాష్ట్రప్రభుత్వం లౌడ్‌స్పీకర్ల ద్వారా మతప్రచారాన్ని నిషేధించిన అంశాన్ని సమర్థిస్తూ నిషేధించటం ప్రాథమిక హక్కులకు విరుద్ధం కాదని తీర్పునిచ్చింది.

## 26వ అధికరణ:

⇒ మతాభివృద్ధికి అవసరమైన ధర్మాదాయ సంస్థల్ని స్థాపించి, నిర్వహించుకోవచ్చును.

⇒ ధర్మాదాయ సంస్థలు సమకూర్చుకునే నిధులపై ఎలాంటి పన్నులుండవు.

⇒ ధర్మాదాయ సంస్థలు చేసే ఖర్చులపై కూడా ఎలాంటి ఆడిటింగ్ ఉండదు.

⇒ ధర్మాదాయ సంస్థలలో ఏవైనా అవకతవకలు జరిగినపుడు తలెత్తే ఘర్షణలను నివారించుటకుగాను ప్రజాప్రయోజనాన్ని ఆశించి ప్రభుత్వాలు జోక్యం చేసుకుంటాయి.

ఉదా: షిర్డీ సంస్థానాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటం, ఆంధ్రలో మాన్యం భూముల సక్రమ నిర్వహణ కోసం చట్టం చేయడం.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020
Cell : 9704138226

## 27వ అధికరణ:

⇒ మతపరంగా ఏ వ్యక్తినుండీ పన్నులు వసూలు చేయరాదు.

⇒ ఒక మతం అభివృద్ధికోసం ఫలా మతపరమైన పన్నుం వేయరాదు.

⇒ ఔరంగజేబుకాలంలో 'జిజియా' పన్ను వంటి వాటిని వసూలు చేసే అవకాశం లేదు.

⇒ ప్రభుత్వం ఏవైనా మతకార్యకలాపాలు మరియు ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక సేవలను అనగా రవాణా, విద్యుత్ వంటివాటిని అందించిన ఎడల తగిన ప్రతిఫలం వసూలు చేయవచ్చు.

## 28వ అధికరణ:

⇒ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలయందు మతప్రబోధం చేయరాదు.

⇒ ప్రభుత్వ సహాయం పొందే సంస్థల్లో బలవంత ప్రచారం చేయరాదు.

⇒ ప్రైవేటు సంస్థల్లో మతప్రచారం చేయవచ్చు.

⇒ ప్రభుత్వ సహాయం పొందినప్పటికీ ప్రత్యేక ఉద్దేశంతో ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక సంస్థలు: వేదపాఠశాలలు, [illegible] వాటిలో ప్రచారం చేయవచ్చు.

# 5. విద్యావిషయక సాంస్కృతిక హక్కు [29,30 అధికరణాలు]:

⇒ భారత్‌లోని భిన్నమైన పరిస్థితుల్ని అనగా భాషలు, వంశాలు, సంస్కృతుల్ని దృష్టియందుంచుకొని ఈ హక్కును రాజ్యాంగంలో చేర్చారు.

**29వ అధికరణ:-**

⇒ భారత్‌లోని ఏ ప్రాంతంలో నివసించేవారైనా తమ భాషను, లిపిని & సంస్కృతిని సంరక్షించుకొని అభివృద్ధి పరచుకోవచ్చు.

⇒ ప్రభుత్వ విద్యాసంస్థలయందు కుల, మత, వర్గ, వర్ణ, స్త్రీపురుష భేదాలు భాష, సంస్కృతుల ఆధారంగా ఏ వ్యక్తి ప్రవేశాన్నికూడా నిరాకరించరాదు.

**30వ అధికరణ:-**

⇒ దేశంలోని ఏ ప్రాంతం వారైనా తమ భాషలను, లిపిని మరియు సంస్కృతిని సంరక్షించుకొనుటకు అవసరమైన విద్యాసంస్థల్ని స్థాపించుకొని నిర్వహించుకోవచ్చు.

⇒ విద్యాసంస్థలకు అనుమతి ఇవ్వడంలోనూ లేక ప్రభుత్వ సహాయ నిధుల్ని అందించడంలోనూ ప్రభుత్వం ఎలాంటి వివక్షతను పాటించరాదు.

⇒ ఈ అధికరణ మనదేశంలో మైనార్టీ విద్యాసంస్థల స్థాపనకు అవకాశం కల్పిస్తుంది.

⇒ భారత రాజ్యాంగంలో మైనార్టీలను గూర్చి ఎలాంటి నిర్వచనం ఇవ్వలేదు.

⇒ చట్టబద్ధంగా మనదేశంలో మతపరమైన, భాషాపరమైన మైనార్టీలను గుర్తించారు.

⇒ మతపరమైన మైనార్టీలను గుర్తించేటప్పుడు దేశం మొత్తాన్ని ఒక యూనిట్‌గా పరిగణించగా, భాషాపరమైన మైనార్టీలకు రాష్ట్రాన్ని యూనిట్‌గా పరిగణిస్తారు.

⇒ All Saints School Vs State of AP కేసులో S.C మైనార్టీ విద్యాసంస్థల విషయాల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోరాదని తీర్పునిచ్చింది.

⇒ ఫ్రాంక్ ఆంటోని Vs Delhi Education Dept. కేసులో S.C మైనార్టీ విద్యాసంస్థల్లో పనిచేసే సిబ్బందికి చెల్లించే జీతభత్యాల విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించనియెడల జోక్యం చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని తీర్పునిచ్చింది.

⇒ సెయింట్ జేవియర్ కాలేజి Vs గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు మైనార్టీ సంస్థలు బోధన, బోధనేతర సిబ్బంది ఎంపిక సందర్భంలో వారికి స్వేచ్ఛ ఉంటుందని, ప్రభుత్వాలు అనవసరంగా జోక్యం చేసుకోరాదని తీర్పిచ్చింది.

* 2003 లో T.M.A. పాయ్ Vs State of Karnataka కేసులో S.C మైనార్టీ విద్యాసంస్థల విషయంలో చారిత్రాత్మక తీర్పునిస్తూ, ప్రభుత్వం మైనార్టీ సంస్థల విషయంలో జోక్యం చేసుకునే సందర్భాలను, చేయకూడని సందర్భాలను తెలియజేసింది.

(a) జోక్యం చేసుకోకూడని సందర్భాలు:

- నిర్వహణ,
- సిబ్బంది ఎంపిక,

- కాలక్షేప పత్రికల విషయంలో,
- అభివృద్ధి,
- ప్రత్యేక ప్రవేశ పరీక్ష నిర్వహణలో,

50

(b) జోక్యం చేసుకునే సందర్భాలు:
- విద్యా ప్రమాణాలను సంరక్షించే సందర్భంలో & పెరుగుపరచడం,
- ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించినప్పుడు,
- నిర్వహణలో అక్రమాలున్నప్పుడు,
- ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలననుసరించి వసతులు కల్పించనప్పుడు,
- సంస్థ అక్రమాలకు పాల్పడినప్పుడు.

## 6. రాజ్యాంగ పరిహారపు హక్కు [32వ అధికరణ]:

⇒ ప్రాథమిక హక్కులకు ఈ హక్కు పూచీకత్తు వంటిది.

⇒ ప్రాథమిక హక్కుల సంరక్షణా బాధ్యతను రాజ్యాంగం సుప్రీంకోర్టు, హైకోర్టులకు కల్పించినది.

⇒ ప్రభుత్వాల నియంతృత్వ విధానాలనుండి, అధికార దుర్వినియోగం నుండి ప్రజల ప్రాథమిక హక్కుల రక్షణకు భారత రాజ్యాంగంలో ఈ హక్కును పొందుపరిచారు.

⇒ "ఈ హక్కు భారత రాజ్యాంగానికి ఆత్మ వంటిది మరియు హృదయం వంటిది"

— డా. బి.ఆర్ అంబేద్కర్

⇒ 32(1) ను అనుసరించి పౌరులెవరైనా తమ హక్కులకు భంగం కలిగినప్పుడు ప్రాథమిక హక్కుల అమలుకోసం ఉన్నత స్థానాలైన S.C & H.C లను సంప్రదించవచ్చు.

⇒ 32(2): ప్రాథమిక హక్కుల సంరక్షణకు, అమలుకోసం ఉన్నత న్యాయస్థానాలు రిట్లు (ఆజ్ఞలు) జారీ చేస్తాయి.

⇒ 32(3): రిట్లు జారీచేసే అధికారంపై పరిమితులు విధించే అధికారం పార్లమెంటుకుంది.

⇒ 32(4): చట్టబద్ధంగా తప్ప మరేవిధంగాను రిట్లు జారీచేయు అధికారంపై పరిమితులుండదు.

⇒ రిట్లు జారీచేయు అధికారం S.C&H.C లకు మాత్రమే ఉంది.

⇒ రిట్లు జారీచేయు పద్ధతిని బ్రిటన్ నుండి గ్రహించారు.

⇒ సుప్రీంకోర్టు 32వ అధికరణ ప్రకారం, 226 అధికరణ ప్రకారం 5 రకాల రిట్లను జారీచేయవచ్చు.

(1) హెబియస్ కార్పస్:
- బందీ ప్రత్యక్ష, శరీరాన్ని కలిగియుండుట అని పేర్కొనబడే రిట్ ఇది.
- ఒక వ్యక్తి యొక్క అరెస్టు చట్టబద్ధమా! కాదా! అనేది నిర్ణయించుటకు ఉన్నత న్యాయస్థానాలు ఈ రిట్ ను జారీచేస్తాయి.

– దీని ప్రకారం, అరెస్టు గావించబడిన వ్యక్తిని 24 గం.లోగా సమీప కోర్టులో హాజరు పరచాలి.

– అరెస్టుకు గల కారణం తెలపాలి.

– అరెస్టయిన వ్యక్తికి తనవాదనవినిపించుకొనే అవకాశం కల్పించాలి.

– ప్రభుత్వ అధికారులకు ఈ రిట్ జారీచేస్తారు.

– భారత రాష్ట్రపతికి, గవర్నర్లకు, ప్రైవేటు వ్యక్తులకు, విదేశీయులకు ఈ రిట్ జారీచేయరాదు.

(2) మాండమస్:

– పరమాదేశం లేదా (We Command) "మేం ఆదేశిస్తున్నాం"

– ఒక ప్రభుత్వ అధికారికిగానీ, లేక అధికార సంస్థకుగానీ, "మీ విధ్యుక్త ధర్మాన్ని సక్రమంగా నెరవేర్చండి" అని ఆదేశించి జారీచేసే రిట్.

– ఒక ప్రభుత్వ అధికారి లేక అధికార సంస్థ తమ విధిని సక్రమంగా నెరవేర్చుటకు దీన్ని జారీచేస్తారు.

– రాష్ట్రపతికీ, గవర్నర్లకూ, ప్రైవేటు వ్యక్తుల, విదేశీయులకి దీనిని జారీచేయరాదు.

(3) ప్రొహిబిషన్:

– దిగువ న్యాయస్థానం లేదా ట్రిబ్యునల్‌లోని కేసుల విచారణను తక్షణం నిలిపివేయాలని ఆదేశిస్తూ ఉన్నతన్యాయస్థానాలు జారీచేస్తాయి.

– ఉన్నత న్యాయస్థానాలు దీన్ని జారీచేయుటకు గల కారణం, దిగువ న్యాయస్థానాలకు ఆ కేసును విచారించే అధికారం లేకపోవటం లేదా సాంకేతిక కారణాలు.

(4) సెర్షియరీ :

– సాధారణంగా ఈ రిట్‌ను ప్రొహిబిషన్‌తో కలిపి జారీచేస్తారు.

– దిగువ కోర్టులనూ లేక ట్రిబ్యునల్లనూ కేసుల విచారణను తక్షణం నిలిపివేసి ఆ కేసును తమకు లేదా మరో కోర్టుకు బదిలీ చేయాలని ఈ రిట్ జారీచేస్తారు.

– ఉదా: దేశంలో సంచలనం సృష్టించిన గుజరాత్‌లోని బెస్ట్ బేకరీ కేసును జహీరాషేక్ యొక్క కోరిక ప్రకారం ముంబయికి బదిలీ చేశారు.

(5). క్వోవారెంటో:

- "At what Authority" లేక "అధికార పృచ్ఛ". 51
- రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా అధికారాలు లేనప్పటికీ అధికారాలను నిర్వహించే వ్యక్తిని ఏ అధికారంతో? అని ప్రశ్నిస్తూ జారీచేయు రిట్.

## ఇంజక్షన్:

⇒ ఆస్తికి సంబంధించిన సివిల్ కేసులలో న్యాయస్థానాలు జారీచేయు రిట్ ఇది.

⇒ దీనిని యథాతథస్థితిని కాపాడుట కోసం జారీచేస్తారు. అనగా ఆస్తి వివాదాలలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా యథాస్థితిని కాపాడుట.

GP XEROX
8/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138228

## ప్రజాప్రయోజన వ్యాజ్యములు

⇒ ప్రాథమిక హక్కుల పరిరక్షణకు న్యాయవ్యవస్థ చేపట్టే చర్యలలో ఇటీవల అత్యంత ప్రాచుర్యం పొందిన అంశం ప్రజా "ప్రజాప్రయోజన వ్యాజ్యాలు".

⇒ PIL's – Public Interest Litigation cases మొదటగా అమెరికాలో ఆవిర్భవించినవి.

⇒ భారతదేశంలో జస్టిస్ పి.ఎన్. భగవతి కాలంలో (1980 దశకం) ప్రాచుర్యం పొందినవి.

⇒ PILs కు ప్రాచుర్యం కల్పించుటలో భగవతికి సహకరించిన ఇతర న్యాయమూర్తి – జస్టిస్ V.R. కృష్ణయ్యర్.

⇒ జస్టిస్ భగవతి మనదేశంలో పిల్స్ విషయంలో ఆస్ట్రేలియాచే ప్రభావితమైనామని చెప్పుకున్నారు.

⇒ PILs యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజాప్రయోజనాలు మరియు సమిష్టి ప్రయోజనాలు ఇమిడి ఉన్న ప్రాథమిక హక్కుల సంరక్షణ.

⇒ వీటిగురించి రాజ్యాంగంలో ఎలాంటి ప్రస్తావన లేదు.

⇒ ప్రాథమిక హక్కుల సంరక్షణా బాధ్యతలను స్వీకరించిన న్యాయస్థానాలు హక్కులను సంరక్షించుటకు ఆచరణలో ఆయుధంగా వినియోగించే అంశం – PILs.

⇒ PILs ను జారీచేయుట ద్వారా దేశంలో న్యాయవ్యవస్థ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నది.

⇒ PILs తో పాటు ఇటీవలి కాలంలో న్యాయస్థానాలు SILs – Socially Interest Litigation cases (సామాజిక ప్రయోజన వ్యాజ్యాలు) ను కూడా జారీ చేస్తున్నాయి.

⇒ ఉదా: ఢిల్లీలోని నగరవీధుల్లో ఫుట్‌పాత్‌లపై నివసించేవారికి నివాసం కల్పించాలని దానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని S.C ఇటీవల SILs ను జారీచేసింది.

⇒ PIL or SILs ను వ్యక్తిగత ప్రయోజనాలకోసం జారీచేయరు. సమిష్టి ప్రయోజనాల కోసం మాత్రమే జారీచేస్తారు.

⇒ PILs జారీకోసం కేవలం బాధితులు మాత్రమే ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదు. ఇతరులు కూడా కోర్టులను సంప్రదించవచ్చు.

⇒ PILs & SILs ను జారీచేయునప్పుడు కేవలం ఫిర్యాదునను సరించి మాత్రమే కాకుండా న్యాయస్థానాలు స్వతహాగా 'సుమోటో' కేసులుగా విచారించవచ్చు.

⇒ పౌర నాగరిక మంచ్ యొక్క పిటీషన్‌ను అనుసరించి S.C కేంద్ర ప్రభుత్వానికి జారీ చేసిన PIL ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ వ్యక్తిగత వివరాల్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అఫిడవిట్ రూపంలో సమర్పించేట్టుగా చేసినది.

⇒ D.K. బసు యొక్క పిటిషన్‌ను అనుసరించి, మనదేశంలో పోలీస్ సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగింది.

⇒ PIL ను జారీచేసే విషయంలో వ్యక్తిగత ప్రయోజనాలు మరియు ప్రచారం కోసం ప్రయత్నించినా, కోర్టు సమయం వృథా కావటం వల్ల వారిపై కఠిన చర్యలు తీసుకునే అధికారం న్యాయవ్యవస్థకుంది.

<u>ఉ:</u> జాతీయగీతం నుండి 'సింధ్' ను తొలగించాలని సంజీవ్ భట్నాగర్ PIL కోసం వేసిన పిటిషన్‌పై తీర్పునిస్తూ అతనికి S.C 10,000/- జరిమానా విధించినది.

[ప్రాథమిక హక్కుల స్వాభావిక]

<u>33వ అధికరణ:</u>

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

⇒ కేంద్ర బలగాలలో పనిచేయువారికి;
⇒ రహస్య గూఢచార సంస్థల్లో పనిచేయువారికి;
⇒ రక్షణకు సంబంధించి కమ్యూనికేషన్ రంగంలో పనిచేయువారికి;
⇒ శాంతి భద్రతల పరిరక్షణలో ఉన్నవారికి; రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఏ మేరకు వర్తిస్తాయనేది భారత పార్లమెంటు నిర్ణయిస్తుంది.

<u>34వ అధికరణ:</u>

⇒ సైనిక శాసనం [Martial Law] అమల్లో వున్న ప్రాంతాలలో ప్రాథమిక హక్కులు ఏమేరకు వర్తిస్తాయనేది భారత పార్లమెంటు నిర్ణయిస్తుంది.

⇒ ఈ ప్రాంతాల్లో అన్నిరకాల ప్రాథమిక హక్కులు వర్తించవు. కారణం ఆయా ప్రాంతాలలో హక్కులపై పరిమితులు విధించే అవకాశం ఉంది.

## 35వ అధికరణం:

⇒ 33వ అధికరణం ద్వారా పేర్కొన్న వర్గాలకు, 34వ అధికరణం ద్వారా పేర్కొన్న ప్రాంతాల్లోని ప్రజలకు 16(3) అధికరణాననుసరించి J&K, మరియు కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లోని ప్రజలకు 371 అధికరణం ద్వారా పేర్కొనబడిన AP, మహారాష్ట్ర, గుజరాత్, అస్సాం, నాగాలాండ్, మిజోరాం రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల ప్రజలకు వారి హక్కుల కోసం పార్లమెంటు ప్రత్యేక చట్టాలను రూపొందించవచ్చును.

# ప్రాథమిక హక్కుల స్వాభావిక లక్షణాలు

⇒ ప్రాథమిక హక్కుల స్వాభావిక లక్షణాలను భిన్నమైన అంశాలతో క్రింది లక్షణాలు తెలియజేస్తున్నాయి.

1. సార్వత్రికమైనవి కావు: రాజ్యాంగంలోని హక్కులు దేశప్రజలందరికీ ఒకే రకంగా వర్తించవు.

(a) విదేశీయులకు 15,16,19,29,30 అధికరణాలు వర్తించవు.

(b) రక్షణకు సంబంధించిన సాయుధ బలగాలకు 19 అధికరణలోని కొన్ని అంశాలు వర్తించవు.

2. నిరపేక్షమైనవి కావు (Absolute): అపరిమితమైనవి కావు, తిరుగులేనివి కావు. ప్రాథమిక హక్కులపై ప్రభుత్వాలు చట్టబద్ధంగా పరిమితులు విధించవచ్చును.

3. హేతుబద్ధతను న్యాయవ్యవస్థలు నిర్ణయిస్తాయి: హక్కులపై ప్రభుత్వాలు చట్టబద్ధంగా హేతుబద్ధ పరిమితులు విధించవచ్చు. ప్రభుత్వాలు విధించిన పరిమితులలోని హేతు-బద్ధతను న్యాయవ్యవస్థ సమీక్షిస్తుంది.

4. న్యాయసంరక్షణను కలిగి ఉన్నాయి: ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు లేదా ప్రాథమిక హక్కుల అమలుకోసం ఏ వ్యక్తైనా న్యాయస్థానాన్ని సంప్రదించవచ్చు. హక్కుల రక్షణ లేదా అమలుకోసం న్యాయస్థానాలు అనేక ఆజ్ఞ (రిట్)లను జారీ చేయవచ్చును.

5. రద్దుకు అవకాశం లేనివి, కాని సస్పెండ్ చేయవచ్చు: జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో భారత రాష్ట్రపతి 20, 21 అధికరణాలను మినహాయించి మిగిలిన హక్కుల అమలును తాత్కాలికంగా సస్పెండ్ చేయవచ్చు. అనగా ఇవి రద్దు చేయుటకు అవకాశం లేదు.

6. ప్రత్యేక పద్ధతిలో సవరించవచ్చు: ప్రాథమిక హక్కుల్ని సాధారణ చట్టాలవలె కాకుండా పార్లమెంటు ప్రత్యేక పద్ధతిలో అనగా $\frac{2}{3}$ వంతు ప్రత్యేక మెజారిటీతో సవరించవచ్చు. Ex: ఆస్తిహక్కును తొలగించుట, ప్రాథమిక విద్యను చేర్చడం,

7. హక్కులు ప్రధానంగా నకారాత్మకమైనవి; * ప్రాథమిక హక్కుల అమలు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పనులు చేయకూడదో తెలియజేసే అంశాలే అధికంగా ఉన్నాయి అనగా నకారాత్మక భావంతో వ్యవహరిస్తాయి.

* 17, 23, 24 అధికరణలు మాత్రం సకారాత్మక భావాన్ని కలిగివుంటాయి.

8. సాంప్రదాయమైనవి & ఆధునికమైనవి; * స్వాతంత్ర్యపు హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు వంటి సాంప్రదాయ హక్కులతో పాటు; సమానత్వపు, పీడనాన్ని నిరోధించే హక్కు వంటి ఆధునిక హక్కులూ కలవు.

* ప్రాథమిక హక్కులలో కొన్ని ప్రత్యేక వర్గాలకు, మహిళలకు, బాలబాలికలకు మరియు మైనారిటీలకు ఉద్దేశించబడినవి.

9. ప్రాథమిక హక్కుల సంరక్షణా బాధ్యత న్యాయవ్యవస్థపై కలదు.

## ప్రాథమిక హక్కులపై విమర్శనాత్మక పరిశీలన:

⇒ ప్రాథమిక హక్కులు సమగ్రంగా లేవు అనే విమర్శ కలదు.

⇒ 2002 లో రాజ్యాంగ పునః సమీక్ష కమిషన్ సమర్పించిన నివేదికలో పత్రికా స్వాతంత్ర్యం, సమాచార హక్కు, విద్యాహక్కు, జీవనోపాధి హక్కు, నిర్బంధ చట్టాలనుండి తమను తాము సంరక్షించుకునే హక్కులను రాజ్యాంగంలో చేర్చి ప్రాథమిక హక్కుల్ని — విస్తరించాలని తద్వారా సమగ్రత్వం లభిస్తుందని పేర్కొన్నది.

⇒ ప్రాథమిక హక్కులు రాజకీయ స్వేచ్ఛను, రాజకీయ ప్రజాస్వామ్యాన్ని పెంపొందించుటకు మాత్రమే ఉద్దేశించబడినవి. అనగా ఆర్థిక హక్కులను పొందుపరచకపోవడం ఒక లోపంగా భావిస్తున్నారు.

⇒ ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు కేవలం అత్యవసర పరిస్థితి కాలంలో మాత్రమే ప్రాథమిక హక్కులపై పరిమితులు విధించగా మనదేశంలో సాధారణ పరిస్థితుల్లో కూడా హక్కులపై పరిమితులు విధిస్తున్నారు.

⇒ అత్యవసర కాలంలో రాజ్యాంగ పరిరక్షణా హక్కును కూడా సస్పెండ్ చేయడం హక్కులకు రక్షణలేని పరిస్థితిని సూచిస్తున్నది.

⇒ ప్రాథమిక హక్కుల్లో సహజ న్యాయసూత్రాలు ఇమిడిలేవు, సహజన్యాయ సూత్రాలను అన్వయించాలని S.C మేనకాగాంధీ కేసులో తీర్పునిచ్చింది.

⇒ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు సాధారణ పౌరులకు అందుబాటులో లేవనే విమర్శ ఉన్నది.

⇒ నార్మన్ డి పామర్, "భారతరాజ్యాంగం ఒకచేత్తో హక్కులను ప్రసాదించి మరొక చేత్తో వెనుకకు తీసుకున్నది".

## ప్రాథమిక హక్కులు – నివారక నిర్బంధ చట్టాలు :

⇒ భారత రాజ్యాంగం అమలునాటినుండి నేటివరకు అనేక నివారక నిర్బంధ చట్టాలను ప్రవేశపెట్టారు.

⇒ P.D. చట్టాలు ప్రధానంగా నేరాన్ని నివారించుటకు ముందు జాగ్రత్తగా నిర్బంధించుటకు ఉద్దేశింపబడినటువంటి చట్టాలు.

⇒ P.D. చట్టాలక్రింద అరెస్టయిన వ్యక్తుల నిర్బంధాన్ని రాష్ట్రస్థాయిలో ఏర్పడే Advisory Board సలహానుసరించి మాత్రమే పొడిగిస్తారు.

⇒ హైకోర్టు స్థాయి కలిగిన ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన Advisory Board యొక్క సలహా తప్పనిసరిగా స్వీకరించాలి.

⇒ ఒక వ్యక్తి యొక్క నిర్బంధం 2 నెలల కాలంకంటే మించినప్పుడు Advisory Board సలహా తప్పనిసరి; పాటించాలి.

1. Preventive Detention Act (PDA), 1950 :-
   * 1969 లో దీన్ని రద్దు చేశారు.
2. Maintenance of Internal Security Act (MISA), 1971 – ఇందిరాగాంధీ
   * 1978 లో జనతా ప్రభుత్వం దీనిని రద్దు చేసినది.
3. COFEPOSA – Conservation of Foreign Exchange Prevention of Smuggling Act, 1974. ఇది నేటికి కూడా కొన్ని మార్పులతో అమలులో ఉన్నది.
4. ESMA [Essential Services Maintenance Act], 1978 నేటికీ అమల్లో ఉన్నది.
5. NASA [National Security Act,], 1980 – ఇందిరాగాంధీ కాలంలో.
   * నేటికీ కొన్ని మార్పులతో అమల్లో ఉంది.

   ఉదా: 2008 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా వరుణ్‌గాంధీ ఈ చట్టం ద్వారా అరెస్టయ్యాడు.
6. TADA [Terrorist Anti Disruptive Act], 1985 – రాజీవ్‌గాంధీ.
   * 1990 లో నిలిపివేశారు.
   * S.C సూచననుసరించి ఈ చట్టం నిలిపివేశారు.
7. POTA [Prevention of Terrorism Act], 2002 – వాజ్‌పేయి
   * 2004 లో మన్మోహన్ ప్రభుత్వం రద్దు చేసింది.
8. UAPA [Unlawful Activities Prevention Act], 2004 – POTA కు బదులు మన్మోహన్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

* భారతదేశంలో నిరంతరం పెరుగుతున్న ఉగ్రవాద చర్యల్ని, వ్యవస్థీకృత నేరాల్ని నిరోధించుటకు రాష్ట్ర ప్రభుత్వాలు COCA చట్టాలను ప్రవేశపెడుతున్నాయి.

COCA – Control of Organised Criminal Activities

* ఇటీవల గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన GUCOCA చట్టాన్ని ఆ రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి పరిశీలనకు పంపగా, కేంద్ర మంత్రిమండలి సలహాననుసరించి శ్రీమతి ప్రతిభాపాటిల్ ఆ చట్టాన్ని 'వీటో' చేసినది. [వీటో – తిరస్కరించడం]

* "ప్రజలు ఎంతో అవమానకరంగా భావించే అంశాలు P.D చట్టాలలో ఉన్నందున భారత ప్రజలను ఆ భగవంతుడే రక్షించాలి" – H.V. కామత్

* "ప్రాథమిక హక్కులపై పరిమితుల్ని విధించే అంశాలు రాజ్యాంగంలో ఉన్నంత కాలం మన ప్రజాస్వామ్య ముఖంపై మాయని మచ్చగానే మిగులుతాయి." – టెక్ చంద్ బక్షి

* "ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అణచివేసి నియంతృత్వాన్ని స్థాపించే అనేక అంశాలు P.D. చట్టాల్లో కలవు" – M.V. పైలీ

## ప్రాథమిక హక్కులపై సుప్రీం కోర్టు వ్యాఖ్యలు – సవరణలు (రాజ్యాంగ సవరణలు) :

⇒ 1950లో S.C చంపకం దొరైరాజన్ కేసులో రిజర్వేషన్లు ప్రాథమిక హక్కులకు విరుద్ధమని మద్రాస్ ప్రభుత్వం SC, STలకు కల్పించిన రిజర్వేషన్లు చెల్లవని తీర్పునిచ్చింది.

⇒ భూసంస్కరణ చట్టాలు ఆస్తిహక్కుకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొంటూ బీహార్, పశ్చిమబెంగాల్ హైకోర్టులు తీర్పునిచ్చాయి.

* పై కేసులలో S.C తీర్పుల దృష్ట్యా 1951లో 1వ రాజ్యాంగ సవరణను చేశారు.

(a) మొదటి సవరణ ద్వారా రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధతను కల్పిస్తూ 15(4) అధికరణను రాజ్యాంగంలో చేర్చారు.

(b) భూసంస్కరణల చట్టాలకు న్యాయసమీక్ష నుండి మినహాయిస్తూ 9వ షెడ్యూల్‌ను రాజ్యాంగంలో చేర్చారు.

⇒ శంకరీప్రసాద్ Vs Union of India కేసులో మొదటి సవరణను సవాల్ చేశారు.

⇒ సాధారణ చట్టాలవలె రాజ్యాంగ సవరణలను కూడా సమీక్షించుటకు అవకాశంలేదని పేర్కొంటూ మొదటి రాజ్యాంగ సవరణ రాజ్యాంగబద్ధమేనని శంకరీప్రసాద్ కేసులో S.C. తీర్పునిచ్చింది.

4వ రాజ్యాంగ సవరణ:

⇒* బేలా బెనర్జీ కేసులో S.C ప్రైవేటు ఆస్తులను ప్రభుత్వం జాతీయం చేసినప్పుడు చెల్లించే నష్టపరిహారం న్యాయబద్ధంగా ఉండాలని ఇచ్చిన తీర్పుననుసరించి 54
ఈ సవరణ చేశారు.

⇒ ప్రైవేటు ఆస్తులను ప్రభుత్వం ఆక్రమించినప్పుడు నష్టపరిహారం ఎంత చెల్లించాలనేది పార్లమెంటు చట్టంద్వారా నిర్ణయిస్తుంది. ఆ చట్టాలకు న్యాయసమీక్ష నుండి రక్షణ కల్పిస్తూ ఈ సవరణ చేశారు.

⇒ 17వ రాజ్యాంగ సవరణద్వారా ఆస్తుల జాతీయం విషయంలో నష్టపరిహార చెల్లింపుల్లో తలెత్తే సమస్యలను పార్లమెంటు చట్టబద్ధంగానే పరిష్కరిస్తుందని, న్యాయస్థానాల జోక్యం నుండి రక్షణ కల్పించబడుతుందని ఈ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చారు.

* సజ్జన్‌సింగ్ Vs State of Rajasthan వ్యాజ్యంలో S.C మెజారిటీ, నాలుగవ మరియు 17వ రాజ్యాంగ సవరణలను సమర్థిస్తూ శంకరీప్రసాద్ కేసులో ఇచ్చిన తీర్పునే పునరుద్ఘాటించినది.

⇒ 1967లో గోలక్‌నాథ్ Vs State of Punjab వ్యాజ్యంలో S.C సంచలనాత్మక తీర్పునిస్తూ ప్రాథమిక హక్కుల్ని సవరించే అధికారం పార్లమెంటుకు లేదని తీర్పు నిచ్చినది.

* సాధారణ చట్టాలను మాత్రమేగాక రాజ్యాంగ సవరణలను కూడా న్యాయసమీక్షకు గురిచేస్తానని S.C పేర్కొన్నది.

* ప్రాథమిక హక్కుల్ని సవరించాలంటే మరొక రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుచేయాలని సూచించింది

⇒ 1969లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 14 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేస్తూ చేసిన చట్టాలను S.C కొట్టివేసింది.

⇒ 1970లో S.C ఇందిరాగాంధీ ప్రభుత్వం చేసిన రాజభరణాల రద్దు చట్టాన్ని కూడా కొట్టివేయటం జరిగింది.

* పైన పేర్కొన్న మూడు కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పుల్ని అధిగమించటానికి 1971లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 24, 25, 26 రాజ్యాంగ సవరణలను తీసుకొచ్చింది.

24వ రాజ్యాంగ సవరణ:

– ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు ఉంటుంది.

25వ రాజ్యాంగ సవరణ: ఆస్తుల జాతీయం విషయంలో ప్రభుత్వాలు చట్టబద్ధంగా చెల్లించే నష్టపరిహారం ఏ న్యాయస్థానాల్లోనూ సవాల్ చేయరాదు.

26వ సవరణ: రాజభరణాల రద్దు అంశాన్ని రాజ్యాంగ బద్ధతను కల్పించారు.

⇒ 1973లో కేశవానంద భారతి Vs కేరళ ప్రభుత్వం వ్యాజ్యంలో 24,25,26 రాజ్యాంగ సవరణలను సవాల్ చేయటం జరిగింది.

* ఈ కేసును ప్రాథమిక హక్కుల కేసుగా పేర్కొంటారు.
* ఈ కేసులో S.C 24వ రాజ్యాంగ సవరణను, 26వ సవరణను సమర్థించినది.
* ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకుంది. కానీ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సవరించే అధికారం లేదని తీర్పిచ్చింది. కానీ మౌలిక స్వరూపాన్ని నిర్వచించలేదు.

*ఆస్తుల జాతీయంలో ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారాన్ని ఏ న్యాయస్థానంలో కూడా సవాల్ చేయరాదనే అంశం చెల్లదని తీర్పునిచ్చింది.

⇒ 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం న్యాయవ్యవస్థపై పార్లమెంటు ఆధిక్యతను నెలకొల్పటానికి రాజ్యాంగంలో అనేక సవరణలను చేపట్టినది.

⇒ 368 అధికరణలో 4వ సెక్షన్‌ను చేరుస్తూ ఆదేశిక సూత్రాల అమలుకోసం రాజ్యాంగంలో చేయబడే సవరణలను ఏ న్యాయస్థానంలోనూ సవాల్ చేయరాదని పేర్కొన్నది.

⇒ 1980లో S.C మినర్వామిల్స్ కేసులో తీర్పునిస్తూ 368 అధికరణలో చేర్చిన 4వ సెక్షన్ రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధమైనందున అది చెల్లదని కొట్టివేసింది.

⇒ మినర్వామిల్స్ కేసులో S.C, "ప్రాథమిక హక్కులు కూడా రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగమ" నని కూడా పేర్కొన్నది.

⇒ 1978లో 44వ సవరణ ద్వారా ఆస్తిహక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుండి తొలగించారు.

⇒ 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుల్లో చేర్చారు.

⇒ మోహినీ జైన్ Vs కర్ణాటక ప్రభుత్వం వ్యాజ్యంలో S.C ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించాలని తీర్పునిచ్చింది.

⇒ ఉన్నికృష్ణన్ Vs ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యాజ్యంలో S.C ప్రాథమిక విద్య మాత్రమే ప్రాథమిక హక్కుగా గుర్తించుటకు అవకాశం ఉన్నదని, ఉన్నత విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించుటకు అవకాశం లేదని తీర్పిచ్చింది.

# నాల్గవ భాగము-A

## ప్రాథమిక విధులు

### [51A అధికరణ]

55

⇒ రాజ్యాంగం అమలునాటికి విధులను రాజ్యాంగంలో చేర్చలేదు.

⇒ 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా విధులను రాజ్యాంగంలో చేర్చారు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

⇒ 'విధి' అనగా 'బాధ్యత', 'కర్తవ్యం'.

⇒ ఇతర వ్యక్తుల పట్ల, సమాజం పట్ల, దేశం పట్ల, పౌరులు నెరవేర్చాల్సిన బాధ్యతలనే విధులుగా భావించవచ్చు.

⇒ "హక్కులు, విధులు ఒకే నాణేనికి గల ఇరుపార్శ్వాలు" — H. J. లాస్కీ

⇒ ప్రతి పౌరుడు హక్కులను అనుభవించుటకు గల అర్హత విధులను సక్రమంగా నెరవేర్చడమేనని గాంధీజీ అభిప్రాయపడ్డారు.

⇒ సర్దార్ స్వరణ్‌సింగ్ కమిటీ సూచనలను అనుసరించి విధుల్ని రాజ్యాంగంలో చేర్చారు.

⇒ పూర్వపు సోవియట్ యూనియన్(రష్యా) నుండి విధులను గ్రహించారు.

⇒ H. R. గోఖలే (కేంద్ర న్యాయశాఖా మంత్రి) 1976 లో బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు.
"రాజ్యాంగ నిర్మాతలు విస్మరించిన రాజ్యాంగ కర్తవ్యాన్ని నెరవేర్చాలనే ఉద్దేశంతో ప్రాథమిక విధుల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడుతున్నాం" — H.R గోఖలే.

⇒ 1976 లో విధులను రాజ్యాంగంలో పొందుపరిచినపుడు 10 మాత్రమే ఉండగా ప్రస్తుతం 11 విధులు కలవు.

⇒ 2002లో 86 వ రాజ్యాంగ సవరణ ద్వారా, 6-14 సం.ల బాలబాలికలందరికీ ప్రాథమిక విద్యను అందించుటకు కృషి చేయటం తల్లిదండ్రుల విధిగా పేర్కొన్నారు.

| విధులు : |
|---|
| • భారత |

⇒ స్వరణ్‌సింగ్ కమిటీ చేసిన సూచనలలో విధుల్లో చేర్చని అంశాలు:
- సకాలంలో పన్నులు చెల్లించుట,
- విధులను పాటించని వారిపై చర్యలు గైకొనుట,
- విధులను పాటించని వారిపై తీసుకున్న చర్యలను న్యాయస్థానాల్లో సవాల్ చేయుటకుండుట.

⇒ 2002 లో రాజ్యాంగ పునః సమీక్ష కమీషన్ సకాలంలో పన్నులు చెల్లించుట, ప్రాథమిక విధుల పాటింపుకోసం చట్టాలు చేయడం రాజ్యాంగంలో చేర్చాలని సూచించింది.

⇒ 2003 లో S.C మాజీ ప్రధానమంత్రి మరియు NHRC మొదటి ఛైర్మన్‌గా పనిచేసిన రంగనాథ్ మిశ్రా విధుల్ని పాటించుటకోసం కేంద్రప్రభుత్వం చట్టాలు రూపొందించాలని ఆదేశిస్తూ S.C పిల్‌ను జారీ చేయాలని వేసిన పిటిషన్‌ను కోర్టు అనుమతించినది.

* ప్రతి సంవత్సరం జనవరి 3 వ తేదీ ప్రాథమిక విధుల దినోత్సవం.

స్వాభావిక లక్షణాలు:

⇒ విధుల అమలుకు ప్రత్యేక యంత్రాంగం లేదు.
⇒ విధులను పాటించనివారిని శిక్షించుటకు అవకాశం లేదు.
⇒ ప్రాథమిక విధులకు న్యాయసంరక్షణ లేదు.
⇒ విధుల అమలుకు వ్యక్తులు న్యాయస్థానాలను సంప్రదించరాదు.
⇒ విధులను పాటించేట్లు న్యాయస్థానాలు ఆదేశాలు జారీచేయరాదు.
⇒ విధులు సలహాపూర్వకమైనవి మాత్రమే.

* D.K. బారువా "విధులను వ్యక్తి నైతిక జీవనానికి మార్గదర్శకాలుగా తోడ్పడే సూత్రాలు" అన్నారు.

* జస్టిస్ K.P. ముఖర్జీ, "ప్రాథమిక విధులు కేవలం అలంకార పూర్వకమైనవి".

* D.D. బసు, "ప్రాథమిక విధుల పాటింపు అనేది వ్యక్తుల చిత్తశుద్ధి పైనే ఆధారపడి ఉంటుంది. ఆదేశక సూత్రాల అమలు ప్రభుత్వాల చిత్తశుద్ధి వంటిదే వ్యక్తుల విధులపై ప్రజల చిత్తశుద్ధి ఉంటుంది".

* వర్మ కమిటీ సూచనలు:

– 1999 లో కేంద్ర మానవ వనరుల శాఖ విధుల పాటింపుపై తగిన సూచనలు చేయుటం కోసం జస్టిస్ J.S. వర్మ కమిటీని నియమించినది.

- విధుల్ని ప్రతివారును స్వచ్ఛందంగా పాటించాలంటే ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్య వరకు విధులపై ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చాలి.
- విధుల్ని పాటించుటకు ప్రత్యేక చట్టాలు అవసరం లేదు. క్రింది చట్టాలను సక్రమంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. అవి:
  - (a) జాతీయ గౌరవ చిహ్నాల గుర్తింపు చట్టం, 1951
  - (b) ప్రజాప్రాతినిధ్య చట్టాలు, 1950 & 1951
  - (c) అస్పృశ్యతా నివారణ చట్టం, 1955
  - (d) పౌరహక్కుల చట్టం, 1976
  - (e) జాతీయ చిహ్నాల గౌరవం, భంగాన్ని నిరోధించుటం, 1971
  - (f) వన్యమృగ ప్రాణుల సంరక్షణ చట్టం, 1972
  - (g) అటవీ సంరక్షణ చట్టం, 1980

(h) బాలకార్మిక నిషేధ చట్టం, 1986

** 2002 లో AIIMS [All India Institute of Medecal Science] విద్యార్థి సంఘం Vs AIIMS యాజమాన్యం క్యాజ్లో S.C ప్రాథమిక విధుల 56 ప్రాతిపదికపై తీర్పునిస్తూ వాటిని విస్మరించుటకు అవకాశం లేదని సమగ్ర సామాజిక జీవనానికి అవసరమైన అంశాలుగా తీర్పునిచ్చింది.

CITY XEROX
1-10 237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704136226

# నాల్గవ భాగము

## నిర్దేశిక నియమాలు [36-51 అధికరణలు]

⇒ DPSP – Directive Principles of State Policy (ఆదేశిక సూత్రాలు).

⇒ ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ రాజ్యాంగం నుండి గ్రహించారు.

⇒ అయితే ఐర్లాండ్ వీటిని స్పెయిన్ నుండి తీసుకున్నది.

ఆదేశిక సూత్రాలను పొందుపరిచిన మొదటి రాజ్యాంగం – స్పెయిన్

⇒ రాజ్యాంగ ప్రవేశికలోని సంక్షేమ భావన అన్వయింపు భావమే ఆదేశిక సూత్రాలు.

⇒ ఆధునిక రాజ్యాలు శ్రేయోరాజ్యాలు మరియు సంక్షేమ రాజ్యాలు.

⇒ భారత రాజ్యాంగంలో సంక్షేమ స్వభావాన్ని తెలియజేసే ఆదేశిక సూత్రాలు శ్రేయోరాజ్య స్థాపనలో నిమగ్నమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కరదీపికలుగా పనిచేస్తాయని M.C. సెతల్వాడ్ అభిప్రాయపడ్డారు.

⇒ కె.సి. వేర్ – "రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాల మేనిఫెస్టో"

⇒ డా॥ బి.ఆర్. అంబేద్కర్ – 'మనదేశంలో ఆర్థిక ప్రజాస్వామ్యం స్థాపించుటకు ఉద్దేశించిన సూత్రాలు

⇒ గ్రాన్‌విల్లే ఆస్టిన్ – "దేశంలో సామాజిక మార్పుకు సాంఘిక విప్లవాన్ని సాధించుటకు ఉద్దేశించిన సూత్రాలు"

⇒ అంబేద్కర్ ఈ నియమాల్ని భారత ప్రభుత్వ చట్టం, 1935 లో "Instrument of Instructions" తో పోల్చారు.

⇒ B.N. రావు సమర్పించిన ముసాయిదాలో "న్యాయసంరక్షణ లేని హక్కులుగా వర్ణించబడినవే ప్రస్తుతం మన రాజ్యాంగంలోని నిర్దేశిక నియమాలు".

⇒ ప్రొ. M.P. శర్మ నిర్దేశక నియమాలను 3 రకాలుగా వర్గీకరించారు.

1. సామ్యవాద/శ్రేయోవాద నియమాలు;
2. గాంధేయ నియమాలు;
3. ఉదార మేధాపరమైన విషయాలు;

36వ అధికరణం:

⇒ ఈ అధికరణం కూడా 12వ అధికరణంలోని అంశాన్నే తెలియజేస్తుంది.

⇒ రాజ్యాంగంలో గల నిర్దేశక నియమాలు అమలులో భాగస్వాములయ్యే కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలతో పాటు ఇతర అధికార సంస్థలన్నీ రాజ్యాంగంలో అంతర్భాగము అని పేర్కొంటున్నది.

37వ అధికరణం:

⇒ నిర్దేశక నియమాలకు న్యాయసంరక్షణ లేదు.

⇒ ఆదేశిక సూత్రాల అమలుకోసం వ్యక్తులెవరైననూ ఉన్నత న్యాయస్థానాలను సంప్రదించవలదు.

⇒ నిర్దేశిక నియమాల అమలుకోసం ఉన్నత స్థానాలుకూడా ప్రభుత్వాలకు ఆదేశాలు జారీచేయజాలవు.

సామ్యవాద/శ్రేయోవాద నియమాలు:

38వ అధికరణం:-

⇒ భారత ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ రంగాల్లో న్యాయాన్ని అందించే వ్యవస్థ ఏర్పాటుకోసం కృషి చేయాలి.

39వ అధికరణం — దేశ సంపదను, సహజ వనరులను దేశప్రజలందరి సమిష్టి ప్రయోజనంకోసం వినియోగించుటకు కృషి చేయాలి.

— సంపద కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చర్యలు చేపట్టాలి.

41వ అధికరణం — ప్రభుత్వాలు తమ ఆర్థిక స్తోమతననుసరించి వనరులను దృష్టియందుంచుకుని ప్రజలకు తగిన జీవనోపాధిని కల్పించాలి లేదా జీవనభృతిని అందించాలి.

42వ అధికరణం — మాతా, శిశు సంక్షేమం కోసం కృషి చేయాలి. స్త్రీల ఆరోగ్య సంరక్షణకై తగిన చర్యలు చేపట్టాలి.

43వ అధికరణం — వ్యక్తి ప్రాతిపదికపై మరియు సహకార ప్రాతిపదికపై చిన్నతరహా కుటీర పరిశ్రమలను నెలకొల్పాలి. స్థానికుల సంక్షేమానికై న్యాయమైన పనిగంటల్ని ఏర్పాటు చేయడంతో పాటు తగిన విధంగా వేతన ఏర్పాట్లు చేయాలి.

* ఆధునిక నవభారత నిర్మాతయైన నెహ్రూ యొక్క ఆలోచనలు, అభిప్రాయాల ప్రభావంచే రూపొందించబడినవే సామ్యవాద/శ్రేయోవాద నియమాలు.

గాంధేయ నియమాలు:

⇒ గాంధీజీ తన జీవితకాలంలో బోధించిన అనేక సూత్రాలను మరియు సిద్ధాంతాలను ఆధారం చేసుకొని శ్రీమన్నారాయణ్ అగర్వాల్ రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశపెట్టిన "Gandhi Plan" లోని కొన్ని సూత్రాలే గాంధేయ నియమాలు.

40వ అధికరణ — భారత్‌లో స్థానిక స్వపరిపాలనా సంస్థలను ఏర్పాటు చేయడంలో భాగంగా పంచాయతీరాజ్ వ్యవస్థలను ఏర్పాటుచేయడం.

46వ అధికరణ — సామాజికంగా, విద్యాపరంగాను, ఆర్థికంగాను వెనకబడిన వర్గాల యొక్క అభ్యున్నతికోసం ప్రభుత్వాలు కల్పించే అవకాశాలలో ప్రత్యేకావకాశాల్ని (Reservations) కల్పించుట.

47వ అధికరణ — ప్రజల యొక్క ఆయురారోగ్యాలకు భంగం కలిగించే మత్తుపదార్థాలను మరియు మద్యపానాన్ని నిషేధించుట.

48వ అధికరణ — శాస్త్రీయ ప్రాతిపదికపై వ్యవసాయ అభివృద్ధిలో కృషితోపాటు, పశు సంపదను సంరక్షించుటకు గోవధ నిషేధించాలి.

49వ అధికరణ — భారత ప్రజల ప్రాచీన సంస్కృతికి, వారసత్వానికి చిహ్నమైన పురాతన కట్టడాలను, శిల్పసంపదను సంరక్షించుట.

ఉదార మేధాపరమైన విషయాలు:

⇒ ప్రపంచంలోనూ, భారత్‌లోనూ మారుతున్న సామాజిక పరిస్థితుల నేపథ్యంలో మనదేశంలో ప్రవేశపెట్టవలసిన సంస్కరణల్ని గూర్చి పేర్కొనేవి ఉదార మేధాపరమైన విషయాలు.

44వ అధికరణ — భారత్‌లో నివసించే ప్రజలందరికీ ఒకేవిధంగా వర్తించే Common Civil Code (ఉమ్మడి పౌర నియమావళి) ని ఏర్పాటు చేయాలి.

45వ అధికరణ — ప్రాథమిక విద్యను అందించుటకు ప్రభుత్వాలు కృషిచేయడంతోపాటు 6 సం.ల వయస్సువరకు బాలబాలికల సమగ్ర అభివృద్ధికోసం కృషి చేయడంతోపాటు వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించాలి.

50వ అధికరణ — న్యాయవ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించుటలో భాగంగా న్యాయవ్యవస్థను కార్యనిర్వాహకశాఖ పరిధినుండి వేరుచేయాలి.

51వ అధికరణ — ఇతర దేశాలతో స్నేహ, సహాయ సహకార సంబంధాలను మనదేశం నెలకొల్పడంతోపాటు ప్రపంచ శాంతి పరిరక్షణకు కృషిచేయాలి. మరియు ఇరుగుపొరుగు సంబంధాల్ని నెలకొల్పాలి.

* 4వ భాగంలో లేకుండా ఇతర అధికరణాలలో పొందుపరిచిన ఆదేశక సూత్రాలు:

350(A) అధికరణ — మాతృభాషలో విద్యా బోధనకు కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలను జారీ చేయవచ్చును.

351వ అధికరణ — హిందీని జాతీయ భాషగా అభివృద్ధి పరచుటకు కేంద్రం, రాష్ట్రాలకు ఆదేశాలను జారీ చేస్తుంది.

335వ అధికరణ — ప్రభుత్వం కల్పించే అవకాశాలలో ఏ వర్గానికైననూ సరైన ప్రాతినిధ్యం లభించలేదని భావించినప్పుడు ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టవచ్చు. అయితే సాధారణ పాలనా సామర్థ్యం దెబ్బతినకుండా చర్యలుండాలి.

339 వ అధికరణ – షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం జారీచేసే ఆదేశాలను రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి.

* 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చబడిన అంశాలు?

⇒ 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ సవరణ ద్వారా 4 నూతన ఆదేశిక సూత్రాల్ని చేర్చారు.

- పర్యావరణ పరిరక్షణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలి.
- ప్రజలకు ఉచిత న్యాయ సేవా సహాయాన్ని అందించాలి.
- పరిశ్రమల నిర్వహణా యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యాన్ని కల్పించాలి.
- బాల్యంలోనూ, యవ్వనంలోనూ, వృద్ధాప్యంలోనూ అంగవైకల్యంగలవారు ఎలాంటి పీడనకు గురికాకుండా వారికి తగిన సంరక్షణ చర్యల్ని చేపట్టాలి.

* 44వ సవరణ:

⇒ 1978లో జనతా ప్రభుత్వం ఈ సవరణ ద్వారా, "భారతదేశంలో పేదలకు, ధనికులకు మధ్య ఆర్థికంగా మరియు సామాజికంగా పెరుగుతున్న అసమానతలను రూపుమాపడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి" అనే అంశాన్ని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో చేర్చారు.

* 86వ సవరణ - 2002 (NDA Govt.)

6 సం.ల లోపు బాలబాలికలందరికీ పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి కృషిచేయాలి.

## ఆదేశిక సూత్రాల అమలు:

⇒ దేశసంపదను ప్రజలందరి సమిష్టి ప్రయోజనం కోసం వినియోగించుటానికై మనదేశం ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తున్నది.

⇒ సంపద కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం కాకుండా ఏకస్వామ్య నిరోధక చట్టాలు (MRTP) రూపొందించినారు.

⇒ ధనికులపై ఆదాయపన్నులు విధించటం ద్వారా అసమానతలు పెరగకుండా చర్యలు చేపట్టారు.

⇒ భూసంస్కరణల చట్టాలు, 1969లో బ్యాంకుల జాతీయం, 1970లో రాజభరణాల రద్దు వంటి సంస్కరణలను ప్రవేశపెట్టారు.

⇒ 1976లో సమాన పనికి సమాన వేతన చట్టం మరియు కనీస వేతనాల చట్టాల్ని ప్రవేశపెట్టారు.

⇒ శిశు సమగ్ర అభివృద్ధి కోసం ICDS - Integrated Child Development Scheme ప్రారంభించారు.

⇒ ప్రజలకు ఉచిత న్యాయ సహాయ సేవలను అందించుటం కోసం 1987లో లీగల్ సర్వీసెస్ ఎయిడ్ అథారిటీని స్థాపించారు.

⇒ పంచాయతీరాజ్ సంస్థలను 1959లో నెహ్రూకాలంలో ద్వారా స్థానిక స్వపరిపాలనా సంస్థలేర్పడ్డాయి.

⇒ 1992లో 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీరాజ్ సంస్థలకు పట్టణ & నగరపాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.

⇒ జీవనోపాధిని కల్పించుటం కోసం పనికి ఆహార పథకం ప్రవేశపెట్టడంతో పాటు 2006లో NREGP పథకం ప్రవేశపెట్టారు.

* ప. బెంగాల్ & హర్యానాలు జీవనభృతిని నిరుద్యోగులకు కల్పించే పథకం ప్రవేశపెట్టారు.

⇒ చిన్నతరహా కుటీర పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర ఖాదీబోర్డు, సిల్కుబోర్డు, కాయిర్ బోర్డు, National Textiles Corporation మొ.వి ప్రారంభించారు.

⇒ సంపూర్ణ అక్షరాస్యతను స్థాపించుటకు 1987 లో operation Black Board పథకాన్ని, 2002 లో సర్వశిక్షా అభియాన్ లను ప్రవేశపెట్టారు.

⇒ భారతదేశంలో మత్తు పదార్థాలను నిషేధించినప్పటికీ మద్యపాన నిషేధ విషయంలో రాష్ట్రాలమధ్య తేడాలు కలవు.

* మనదేశంలో మద్యపానం నిషేధించిన మొదటి రాష్ట్రం – గుజరాత్
* ఆంధ్రరాష్ట్రంలో 1954లో మొదటిసారిగా, AP లో 1994లోను మద్యపానం నిషేధించారు. 1994 లోని నిషేధమును 1996 లో తిరిగి ప్రవేశపెట్టారు.

⇒ మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 15(4) అధికరణను రాజ్యాంగంలో చేర్చి SC, ST లకు విద్యాసంస్థలయందు రిజర్వేషన్లు కల్పించారు.

⇒ 16(4) అధికరణ ద్వారా ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్లు అమలుచేస్తున్నారు.

⇒ 1954 లో గోవధను నిషేధిస్తూ బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాన్ని హామీద్ ఖురేషీ Vs బీహార్ ప్రభుత్వం వ్యాజ్యంలో సుప్రీంకోర్టు సమర్థించినది.

⇒ కార్యనిర్వాహక శాఖ పరిధినుండి న్యాయశాఖను వేరుచేస్తూ న్యాయవ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించుటకోసం 1973 లో CRPC చట్టాలలో మార్పులు చేశారు.

CRPC – Criminal Procedure Code

⇒ 44 వ అధికరణ – Common Civil Code ను నేటివరకూ భారత్‌లో ప్రవేశపెట్టలేకపోయారు

⇒ సరళాముద్గల్ మరియు ఇతరులు Vs Union of India వ్యాజ్యంలో సుప్రీంకోర్టు 1992 లో Common Civil code ను ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి సూచించింది.

⇒ S.C నేటివరకు Common Civil code ను ఏర్పాటుచేయాలని 5 సార్లు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

⇒ మనదేశంలో Common Civil code ను కలిగివున్న ఏకైక రాష్ట్రం గోవా.

⇒ షాబానో కేసులో S.C 1985లో ముస్లిం మహిళలకు కూడా విడాకుల సందర్భంగా మనోవర్తిని చెల్లించాలని పేర్కొన్నది.

⇒ 1986లో రాజీవగాంధీ ప్రభుత్వం ముస్లిం మహిళల వివాహం విడాకులు మరియు హక్కుల చట్టమును ప్రవేశపెట్టింది.

⇒ భారతదేశం యొక్క విదేశాంగ విధానాన్ని తెలియజేసే సూత్రాలు 51 అధికరణలో కలవు. వీటిననుసరించి మనదేశం పంచశీల ఒప్పంద సూత్రాలకు కట్టుబడి అలీన విధానాన్ని అనుసరిస్తున్నది.

## స్వాభావిక లక్షణాలు:

⇒ శ్రేయోరాజ్య భావనను, సంక్షేమ స్వభావాన్ని తెలియజేస్తున్నాయి.
⇒ సమాజ సమిష్టి ప్రయోజనం కోసం ఉద్దేశించబడినవి.
⇒ ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించుటకోసం ఉద్దేశించబడినవి.
⇒ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శకాలుగా ఉపయోగపడతాయి.
⇒ నిర్దేశక నియమాల అమలు బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన ఆధారపడి ఉంటుంది.
⇒ ఈ నియమాలకు న్యాయసంరక్షణ లేదు.
⇒ సంక్షేమ రాజ్య స్థాపనలో నిమగ్నమైన మనదేశంలో న్యాయస్థానాలకు కూడా ఇవి మార్గదర్శకాలుగా తోడ్పడతాయి.
⇒ ఇవి ప్రభుత్వాల పనితీరుకు కొలమానాలుగా పనిచేస్తాయి.
⇒ ఈ సూత్రాలకు న్యాయసంరక్షణ లేనప్పటికీ ప్రజల సమ్మతి, సామాజిక మద్దతు కలదని, ప్రభుత్వాలు వీటిని విస్మరించుటకు అవకాశం లేదని అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ పేర్కొన్నారు.
⇒ "నిర్దేశక నియమాలలో అనేక విప్లవ విలువలను కలిగివుండి ప్రభుత్వాల పనితీరుకు నైతికతను చేకూరుస్తున్నవి" — K.M. మున్షీ
⇒ "ఆదేశిక సూత్రాలు తాత్కాలిక ప్రయోజనాన్ని ఆశించి కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాన్ని ఆశించి దూరదృష్టితో మన రాజ్యాంగంలో పొందుపరిచారు. మన రాజ్యాంగ నిర్మాతల వివేకం, విజ్ఞత ఈ సూత్రాలలో ఇమిడి ఉన్నది" — H.J. కానియా (S.C 1st chief)

## విమర్శనాత్మక పరిశీలన:

⇒ "నిర్దేశిక నియమాలకు న్యాయసంరక్షణ కల్పించనంతకాలం అవి అంతగా పట్టించుకోబడినవి కావు"
— కె. సంతానం (రాజ్యాంగ పరిషత్ సభ్యులు)
⇒ "నిర్దేశక నియమాలు షోకేసులో అమర్చిన అందమైన వస్తువులు లాంటివి. వీటి వలన ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదు. వీటికి న్యాయసంరక్షణ కల్పించినప్పుడే వీటికి ప్రాధాన్యత కలుగుతుంది" — సర్. ఐవర్ జెన్నింగ్స్
⇒ "రాజ్యాంగంలో పొందుపర్చిన నిర్దేశిక నియమాలు అస్పష్టంగాను, అసంబద్ధంగాను ఆచరణకు నోచుకోకుండా ఉన్నాయి. వీటి అమలు కోసం ప్రజలు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తున్నది" — M.R. శ్రీనివాసన్.
⇒ "బ్యాంకులు తమవద్ద నుండే డబ్బు సౌకర్యాన్ననుసరించి చెల్లించే చెక్కుల వంటివి నిర్దేశక నియమాలు" — Prof. K.T. Shah
⇒ "నిర్దేశక నియమాలు అమలు అనేది ప్రభుత్వాల చిత్తశుద్ధిపైనా ఆధారపడి ఉంటుంది"
— D.D. బసు
⇒ "నిర్దేశిక నియమాలు నూతనసంవత్సరం మొదటిరోజు రాత్రి చేసుకున్న తీర్మానాల వంటివి"
— నసీరుద్దీన్

# ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాల మధ్యగల సంబంధం:

53

⇒ 21 వ అధికరణ ద్వారా వ్యక్తి స్వేచ్ఛను పొందే సందర్భంలో ఏ వ్యక్తి అయినా నిర్బంధంలో ఉన్నట్లయితే ఆ వ్యక్తి యొక్క ఆర్థిక పరిస్థితి సామాజికంగా వెనుకబడిన సందర్భంలో ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న 39(A) అధికరణ ద్వారా కల్పించబడే ఉచిత న్యాయసేవా సహాయాన్ని పొందుట ద్వారా వ్యక్తి స్వేచ్ఛను కాపాడుకోవచ్చు.

⇒ 46 అధికరణను అనుసరించి; సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు కల్పించబడే రిజర్వేషన్లకు ప్రాథమిక హక్కుల్లోని 15(4), 15(5) & 16(4) అధికరణాల ద్వారా మద్దతు కల్పించారు.

⇒ 39 అధికరణననుసరించి సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా సమాజ విశాల ప్రయోజనం కోసం ఉపయోగించే సందర్భంలో ఆ అనగా ఆస్తుల జాతీయంలో 31(A), 31(B), 31(C) అధికరణాల ద్వారా ప్రత్యేక రక్షణలను కల్పించారు.

⇒ 14 అధికరణననుసరించి చట్ట సమానత్వం కోసం 38 అధికరణలో పేర్కొన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్నందించే వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంది.

⇒ 45 అధికరణ ప్రకారం ప్రాథమిక విద్యను అందరికీ అందించే అంశాన్ని ప్రాథమిక హక్కుల్లో 86 వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చబడిన 21(A) అధికరణ సమర్థిస్తున్నది.

| ప్రాథమిక హక్కులు | ఆదేశిక సూత్రాలు |
|---|---|
| 1. అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించబడినవి. | 1. ఐర్లాండ్ నుండి గ్రహించబడినవి. |
| 2. 3 వ భాగంలో 12-35 అధికరణాలు. | 2. 4వ భాగంలో 36-51 వరకు అధికరణాలు. |
| 3. వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఉద్దేశించినవి అనగా వ్యక్తి ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. | 3. సమాజ సమిష్టి ప్రయోజనాలకు ఉద్దేశించబడినవి. |
| 4. వ్యక్తి స్వేచ్ఛ, రాజకీయ ప్రజాస్వామ్యమును పెంపొందించుటకు) | 4. ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించుటకు; |
| 5. ప్రధానంగా నకారాత్మక స్వభావం కల్గివుంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయకూడని పనుల గురించి తెలియచేస్తాయి. | 5. ఇవి ప్రధానంగా సకారాత్మకమైనవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిన పనులను తెలియజేస్తాయి. |
| 6. వీటి సంరక్షణ ఉన్నత న్యాయస్థానాలది. | 6. వీటి అమలు బాధ్యత ప్రభుత్వాలపై ఆధారపడి ఉంటుంది. |
| 7. న్యాయ సంరక్షణ కలిగివున్నవి. | 7. న్యాయ సంరక్షణ లేదు. |
| 8. వీటి అమలుకోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు చేయాల్సినవసరం లేదు. | 8. ప్రభుత్వాలు తప్పనిసరిగా చట్టాలు చేయాలి. |
| 9. జాతీయ అత్యవసర కాలంలో సస్పెండ్ చేయవచ్చు. | 9. ఇవి ఎల్లప్పుడూ సుప్తచేతనావస్థలో ఉంటాయి. |
| 10. రాజ్యాంగ లక్ష్యాలను సాధించుటకు ఇవి సాధనాలుగా తోడ్పడతాయి. | 10. రాజ్యాంగ లక్ష్యాలను ఇవి తెలియజేస్తాయి. |

| | |
|---|---|
| 11. సర్వకాలాలయందు, సర్వవ్యవస్థలయందు అందుబాటులో ఉంటాయి. | 11. ప్రభుత్వాల ఆర్థిక స్తోమతననుసరించి మాత్రమే అందుబాటులో ఉంటాయి. |

## ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలతో సంబంధాలపై రాజ్యాంగ సవరణలు – సుప్రీంకోర్టు తీర్పులు :

- ఆదేశిక సూత్రాల్ని అమలుపరచుటలో భాగంగా మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో SC, STలకు కల్పించిన రిజర్వేషన్ల చట్టాన్ని చంపకం దొరైరాజన్ కేసులో S.C కొట్టివేసింది.
- కామేశ్వర్‌సింగ్ Vs State of Bihar వ్యాజ్యంలో భూసంస్కరణల చట్టాలు, జమీందార్ల రద్దు చట్టంలోని ఆస్తిహక్కుకు వ్యతిరేకమైన అంశాలను S.C కొట్టివేసింది.
- మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాల అమలుకోసం రూపొందించబడిన చట్టాలకు రక్షణ కల్పించారు.
- శంకరీప్రసాద్ Vs Union of India కేసులోనూ, సజ్జన్‌సింగ్ Vs రాజస్థాన్ ప్రభుత్వం కేసులోనూ S.C ఆదేశిక సూత్రాల అమలుకోసం పార్లమెంటుచే చేయబడిన 1,4 రాజ్యాంగ సవరణలను సమర్థించినది.
- 1967లో గోలక్‌నాథ్ కేసులో S.C ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యమిస్తూ ఆదేశిక సూత్రాల అమలు కోసం ప్రాథమిక హక్కుల్ని సవరించే పార్లమెంటుకు లేదని తీర్పునిచ్చింది.
- 1969 లో బ్యాంకుల జాతీయాన్ని, 1970లో రాజభరణాల రద్దు వంటి విషయంలోనూ S.C ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం నిర్దేశిక నియమాల అమలుకోసం రూపొందించిన చట్టాలు చెల్లవని తీర్పిచ్చింది.
- 1971 లో 24వ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాల అమలుకోసం రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు ఉంటుంది.
- 25వ సవరణ: నిర్దేశిక నియమాల అమలు సందర్భంగా ప్రభుత్వం ఏమైనా ఆస్తులను జాతీయం చేసినప్పుడు చెల్లించే నష్టపరిహారం పార్లమెంటు చట్టం ద్వారా నిర్ణయిస్తుంది. ఈ క్రమంలో పార్లమెంటు రూపొందించే చట్టాలను న్యాయస్థానాల్లో సవాల్ చేయరాదు.
- 26వ సవరణ: రాజభరణాల రద్దుకు రాజ్యాంగబద్ధతను కల్పించుట జరిగింది.
- 1973లో కేశవానంద భారతి కేసులో S.C 24వ సవరణను సమర్థించినది. అంతే ఈ కేసులో S.C తీర్పు నిర్దేశిక నియమాల ప్రాధాన్యతను తెలియజేస్తుంది.
- 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ సవరణ ద్వారా నిర్దేశిక నియమాలకు ప్రాధాన్యత కల్పించినది.
- 42 సవరణద్వారా 368 లో అధికరణలో 4వ సెక్షన్ చేర్చారు. దీని ప్రకారం, నిర్దేశిక నియమాల అమలుకోసం రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా పార్లమెంటు సవరించవచ్చు. పార్లమెంటు చేసిన రాజ్యాంగ సవరణలను ఏ న్యాయస్థానంలోనూ ప్రశ్నించరాదు.
- 1980, మినర్వామిల్స్ కేసులో S.C ప్రాథమిక హక్కులకూ ఆదేశిక సూత్రాలకూ మధ్య సమన్వయం కుదిర్చే ప్రయత్నం చేసింది.
- ప్రాథమిక హక్కులు నిర్దేశిక నియమాలు పరస్పరం విరుద్ధమైనవి కావు భారతప్రజాస్వామ్యం అనే బండికి రెండు రథచక్రాలు వంటివి. ఈ రెండింటిమధ్య సమన్వయం కుదర్చాల్సిన బాధ్యత రాజ్యాంగ సంస్థలన్నిటిపైనా ఉన్నదని S.C పేర్కొన్నది.

➢ A.N.రే, A.N. గ్రోవర్ మొదలైన న్యాయమూర్తులు – నిర్దేశిక నియమాలు భారత రాజ్యాంగ లక్ష్యాలను తెలియజేయగా; ప్రాథమిక హక్కులు ఆ లక్ష్యాలను సాధించే మార్గాలు మరియు సాధనాలు వంటివని అభివర్ణించారు. 60

➢ 39వ అధికరణలోని నిర్దేశిక నియమాల అమలుకు మాత్రమే న్యాయసంరక్షణ ఉంటుంది. మిగతా విషయాలకు ఈ సూత్రాన్ని వర్తింపచేయమని S.C పేర్కొన్నది.

➢ మోహినీ జైన్ Vs కర్ణాటక ప్రభుత్వం, ఉన్నికృష్ణన్ Vs AP ప్రభుత్వం వ్యాజ్యాలలో S.C ప్రాథమిక విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై కలదని పేర్కొనటం ద్వారా ఆదేశిక సూత్రాలను సమర్థించినది.

➢ ఇందిరా సహానీ Vs Union of India మరియు 93వ రాజ్యాంగ సవరణ విషయములో అశోక్ కుమార్ Vs Union of India వ్యాజ్యాలలో S.C ఓబీసీలకు కల్పించిన రిజర్వేషన్లను కూడా సమర్థించినది.

➢ "నిర్దేశిక నియమాల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలుపరిచినట్లయితే అనతికాలంలోనే భారతదేశం భూతల స్వర్గం అవుతుంది" – M.C. చాగ్లా

➢ "నిర్దేశిక నియమాలు నిర్లక్ష్యం చేయడానికి అవకాశం లేదు. అవి ప్రభుత్వాల దృఢసంకల్పాన్ని, చిత్తశుద్ధిని తెలియజేస్తాయని. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన విధానరూపకల్పనలో ప్రాధాన్యతను కలిగివుంటాయి" – Dr. B.R. అంబేద్కర్

## 2008, Group-2 Questions [I UNIT]

1. పీఠిక భారత రాజ్యాంగంలో భాగమని ఏ తీర్పు గుర్తించింది?
   1. కేశవానంద భారతి, 2. గోలక్‌నాథ్, 3. S.R. బొమ్మై, 4. మినర్వా మిల్స్
2. పీఠికలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే భావాలను ___ విప్లవం నుండి గ్రహించారు?
   1. రష్యా, 2. ఫ్రెంచి, 3. అమెరికా, 4. జర్మనీ
3. సమాజవాదము మరియు లౌకికవాదము అనే రెండు పదాలను రాజ్యాంగానికి ___ సవరణ వలన చేర్చారు?
   1. 44 2. 40 3. 38 4. 42
4. 'అంటరానితనము రద్దు చేయబడినది' అని భారత రాజ్యాంగంలోని ఏ అధికరణ తెలుపుతుంది?
   1. 18వ అధికరణ 2. 14వ అధికరణ 3. 17వ అధికరణ 4. 3వ అధికరణ
5. క్రిందివానిలో గ్రాన్‌విల్లే ఆస్టిన్ రచించినది!
   1. Introduction to the Study of Law of the Constitution
   2. The Indian Constitution – Corner stone of a nation
   3. Some characteristics of the Indian constitution
   4. Modern Constitutions
6. భారత రాజ్యాంగంలోని ఏ భాగంలో ప్రాథమిక హక్కులను చెప్పినారు?
   1. III 2. II
   3. IV 4. I

7. 'భారత భూభాగంలో ఏ వ్యక్తికీ చట్టసమానత్వంగాని రక్షణము నిరాకరించరాదు' అని భారత రాజ్యాంగంలో ఏ నిబంధన తెలుపుతుంది?

1. 21 2. 18 3. 14 4. 22

8. ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా 86 వ సవరణ ద్వారా ఏ సంవత్సరం రాజ్యాంగంలో చేర్చారు?

1. 2000 2. 1998 3. 2004 4. 2002

9. 'కో వారెంటో' అంటే ఏమిటి?

1. బంధీ ప్రత్యక్ష 2. అధికార పృచ్ఛ 3. పరమాదేశ 4. ఉత్ప్రేషణ

10. పార్లమెంటు అంతర్గత భద్రతా సంరక్షణ చట్టం (MISA) చేసినప్పుడు భారత ప్రధానమంత్రి ఎవరు?

1. ఇందిరాగాంధీ 2. రాజీవ్‌గాంధీ 3. వి.పి. సింగ్ 4. పి.వి. నరసింహారావు

11. ఆస్తిహక్కు —— భారత రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించబడింది?

1. 42 2. 40 3. 43 4. 44

12. "Introduction to the Constitution of India" గ్రంథ రచయిత ఎవరు?

1. M.V. పైలీ 2. H.J. లాస్కీ 3. D.D. బసు 4. B.B. తాయల్

13. 'ఆదేశ సూత్రాలు —— విస్తృత ఉద్దేశాల పరిపాలనకు సహాయపడే దానిమీద దృష్టి సారిస్తాయి" అని ఎవరు తెలిపారు?

1. అంబేద్కర్ 2. పణిక్కర్ 3. ఆస్టిన్ 4. B.N. రావ్

14. పర్యావరణ రక్షణ మరియు అభివృద్ధి మరియు అటవీ, వన్యమృగ రక్షణలను ప్రా. విధుల్లో చేర్చిన సంవత్సరం?

1. 1978 2. 1976 3. 1983 4. 2004

15. ఏ సంఘం ప్రాథమిక విధులకై ప్రత్యేక అధ్యాయం రాజ్యాంగంలో ఉండాలనే సలహా ఒసంగినది?

1. సర్కారియా 2. రాజమన్నార్ 3. A.R.C 4. స్వర్ణసింగ్

16. పింగళి వెంకయ్య త్రివర్ణ పతాక నమూనాను తయారు చేసారు. అతని స్వస్థలము?

1. విజయవాడ 2. శ్రీకాకుళం 3. మచిలీపట్నం 4. తిరుపతి

17. రష్యా విప్లవం (1917) భారత రాజ్యాంగంలోని పీఠికకు —— భావాలను ఒసంగినది?

1. సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయము
2. స్వేచ్ఛ, సమానత్వము మరియు సౌభ్రాతృత్వము
3. భావ వ్యక్తీకరణ మరియు ప్రకటనా స్వేచ్ఛ
4. హోదా మరియు అవకాశ సమానత్వము

18. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను ప్రస్తుతం —— గ్రూపులుగా విభజించవచ్చు?

1. 7, 2. 8, 3. 6, 4. 5

19. విద్య భారత రాజ్యాంగంలో —— జాబితాలో కలదు?

1. కేంద్ర 2. ఉమ్మడి
3. రాష్ట్ర 4. స్థానిక

20. ఉగ్రవాద & అంతరాయ చర్యల(నివారణ) చట్టము (సాధారణంగా టాడా అని పిలువబడే) ను తీసుకొచ్చిన సంవత్సరము?

1. 1971 2. 1974 3. 1980 4. 1985 61

21. లౌకికవాదము రాజ్యాంగంలో ఒక మౌలిక లక్షణము. దీనిని తొమ్మిది మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు ఏ కేసులో నిర్ణయించింది?

1. S.R. బొమ్మై Vs Union of India
2. కూపర్ Vs Union of India
3. రోలీ Vs Union of India
4. ప్రదీప్ జైన్ Vs Union of India

22. ఈ క్రిందివాటిలో ఒకటి రాష్ట్రము కాదు:

1. మిజోరాం 2. అరుణాచల్ ప్రదేశ్ 3. పాండిచ్చేరి 4. గోవా

2

**CITY XEROX**
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD 500 020.
Cell : 9704138226

# రెండవ అధ్యాయం

63

## I. భారత సమాఖ్య విశిష్ట లక్షణాలు:

⇒ ఒక దేశ పరిపాలనాధికారాన్ని కేంద్రీకరణ & పంపిణీననుసరించి ఏకకేంద్ర, సమాఖ్య ప్రభుత్వాలుగా వర్గీకరించవచ్చు.

⇒ "ఒక దేశ పరిపాలనకు సంబంధించిన శాసనాధికారాలను ఒకే ఒక కేంద్రీయ శాసనవ్యవస్థ పాదుకగా వినియోగిస్తుంటే ఆ ప్రభుత్వాన్ని ఏకకేంద్ర ప్రభుత్వంగా చెప్పవచ్చు" — A.V. డైసీ.

⇒ ఫ్రాన్స్, బ్రిటన్, ఇజ్రాయిల్, చైనా, జపాన్ వంటి దేశాల్లో ఏకకేంద్ర విధానం అనుసరిస్తున్నారు.

⇒ 'దేశపరిపాలనాధికారాలు రాజ్యాంగం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పంపిణీ చేయబడి వాటి వాటి పరిధిలో స్వతంత్రంగా వ్యవహరించే అధికారాన్ని కలిగివుండటాన్ని — "సమాఖ్య ప్రభుత్వం" గా చెప్పవచ్చు' — A.V. డైసీ

⇒ "రాష్ట్రాల హక్కులను మరియు జాతీయ సమైక్యతను సమన్వయపరిచే రాజకీయ సాధనమే సమాఖ్య" — A.V. డైసీ.

⇒ అమెరికా, రష్యా, స్విట్జర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా, నైజీరియా, అర్జెంటీనా, భారత్ వంటి దేశాలు సమాఖ్య లక్షణాలను కలిగివున్నాయి.

⇒ భారతదేశం ఏకకేంద్ర మరియు సమాఖ్య లక్షణాల్ని కలిగివున్నందున ఈ రెండింటి కలయికగా భారత్‌ను చెప్పుకోవచ్చును.

భారత రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాలు:-

⇒ "భారతదేశం బలమైన కేంద్రీకృత ధోరణిగల బలహీనమైన సమాఖ్యయే గానీ, శుద్ధ సమాఖ్య ప్రభుత్వం కాదు" — సర్. ఐవర్ జెన్నింగ్స్

⇒ "భారతదేశం సాధారణ పరిస్థితుల్లో సమాఖ్యగాను, అత్యవసర పరిస్థితుల్లో ఏకకేంద్ర ప్రభుత్వంగా వ్యవహరిస్తుంది" — డా. బి.ఆర్. అంబేద్కర్

⇒ "భారతదేశం ఒక అర్ధసమాఖ్య" — కె.సి. వేర్

⇒ భారత రాజ్యాంగాన్ని (దేశాన్ని) సహకార సమాఖ్యగా వర్ణించినది — గ్రాన్‌విల్ ఆస్టిన్ & డి.ఎన్. బెనర్జీ

⇒ భారత రాజ్యాంగంలో అనేక బేరమాడే లక్షణాలున్నందున, దీనిని బేరమాడే సమాఖ్యగా (Bargaining federation) వర్ణించినది — మోరిస్ జోన్స్

⇒ భారతదేశం సూత్రబద్ధమైన సమాఖ్య కాదు అనగా ఒప్పందం ద్వారా ఏర్పడిన సమాఖ్య కాదు. అందువల్ల దేశంలోని రాష్ట్రాలకు యూనియన్ నుండి విడిపోయే అధికారం లేదు.

— డా. బి.ఆర్. అంబేద్కర్

➢ "భారత రాజ్యాంగం బలమైన ఏకకేంద్ర లక్షణాలను కలిగివుండి, బలహీనమైన సమాఖ్య లక్షణాలను కలిగివున్నదేగాని, బలమైన సమాఖ్య లక్షణాలు, బలహీనమైన ఏకకేంద్ర లక్షణాల్ని కలిగివున్నది కాదు" — కె.సి. వేర్

➢ "భారత్ సిద్ధాంతపరంగా సమాఖ్య ప్రభుత్వ విధానం అనుసరించాలని అనుకున్నప్పటికీ ఆచరణలో మాత్రం ఏకకేంద్ర లక్షణాలను అనుసరిస్తున్నది" — కె. సంతానం

➢ "భారతదేశం వాస్తవికమైన సమాఖ్య విధానాన్ని అనుసరిస్తున్నది" — అలెగ్జాండ్రోవిచ్

➢ భారతదేశ పాలనావిధానాలపై అనేక పరిశోధనలు చేసిన పాల్ ఆపిల్ బీ, [Book] "Public Administration in India" గ్రంథంలో భారతదేశమును వాస్తవికమైన సమాఖ్యగా వర్ణిస్తూ "రాజ్యాంగ నిర్మాతల వివేకంతో ఈ సమాఖ్య ఏర్పాటు జరిగింది" అని అన్నారు.

అధికారాల పంపిణీ :-

➢ భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల పంపిణీకి సంబంధించిన జాబితాలు కలవు.

(a) కేంద్ర జాబితాలో జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యమున్న 97 అంశాలు చేర్చగా ప్రస్తుతం 99 అంశాలున్నాయి.

(b) ప్రాంతీయ ప్రాముఖ్యమున్న 66 అంశాలను రాష్ట్ర జాబితాలో చేర్చగా ప్రస్తుతం 61 అంశాలు మాత్రమే ఉన్నాయి.

(c) ప్రాంతీయ ప్రాముఖ్యాన్ని కల్గివుండి జాతీయ శ్రేయస్సు అవసరమున్న 47 అంశాల్ని ఉమ్మడి జాబితాలో చేర్చగా ప్రస్తుతం 52 అంశాలున్నాయి.

* మూడు జాబితాలలో లేని అంశాలను అవశిష్టాధికారాలుగా పేర్కొంటూ వాటిపై కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు కల్పించారు.

* సమాఖ్య ప్రభుత్వ ముఖ్యలక్షణమైన అధికారాల పంపిణీ భారత రాజ్యాంగంలో పొందుపరిచారు.

లిఖిత రాజ్యాంగం :-

➢ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజ్యాంగం ద్వారా అధికార విభజన జరిగినందున మన రాజ్యాంగం లిఖితపూర్వకమైనది.

➢ కేంద్ర ప్రభుత్వ అధికార పరిధిని 73వ అధికరణలోను, రాష్ట్ర ప్రభుత్వాల అధికార పరిధిని 162వ అధికరణలోను నిర్ణయించారు.

దృఢ రాజ్యాంగం :-

➢ మారుతున్న దేశకాలమాన పరిస్థితులకనుగుణంగా పరిపాలనలో మార్పులు చేపట్టాలంటే రాజ్యాంగాన్ని కూడా సవరించాలి.

➢ మన రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాలను సవరించేటప్పుడు అమెరికా వలెనే కేంద్ర పార్లమెంటు యొక్క ప్రత్యేక తీర్మానంతో పాటు రాష్ట్రాల ఆమోదాన్ని కూడా

పొందాల్సి ఉన్నందున ఈ విషయంలో మన రాజ్యాంగం దృఢలక్షణాన్ని కలిగివుంది.

స్వతంత్ర ప్రతిపత్తిగల న్యాయవ్యవస్థ :-

=> కేంద్రానికీ, రాష్ట్రాలకూ; రాష్ట్రాలకూ, రాష్ట్రాలకూ మధ్య వివాదాలు తలెత్తినప్పుడు 131వ అధికరణ ననుసరించి సుప్రీంకోర్టు పరిష్కరిస్తుంది. 64

=> భారత సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో కాకుండా స్వతంత్రంగా తీర్పులనిస్తుంది.

రాజ్యాంగాధిక్యత :-

=> భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా ఏర్పడి; రాజ్యాంగం ద్వారానే అధికారాలను పొంది; రాజ్యాంగ పరిధికి లోబడి వ్యవహరిస్తాయి.

=> కేంద్రానికీ, రాష్ట్రాలకూ; రాష్ట్రాల మధ్య సమస్యల్ని సుప్రీంకోర్టు రాజ్యాంగాన్ని అనుసరించే పరిష్కరిస్తుంది.

=> మనదేశంలో వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు & న్యాయవ్యవస్థ మొత్తంగా రాజ్యాంగ పరిధికి లోబడే వ్యవహరించాలి.

రెండు స్థాయిలలో ప్రభుత్వాలు :-

=> జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యమున్న విషయాలపై విధానాలను రూపొందించటం పాలనను నిర్వహించుటకు కేంద్ర ప్రభుత్వం, ప్రాంతీయ ప్రాముఖ్యమున్న విషయాలపై విధానాన్ని రూపొందించి పాలించుటకు రాష్ట్ర ప్రభుత్వాలు అనగా ఏకకాలంలో రెండు స్థాయిల్లో ప్రభుత్వాలేర్పడి పనిచేస్తాయి.

రాజ్యాంగ సవరణలలో రాష్ట్రాల పాత్ర :-

=> భారత రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాలను సవరించేటప్పుడు పార్లమెంటు $\frac{2}{3}$ వంతు ప్రత్యేక మెజార్టీతో పాటు దేశంలోని $\frac{1}{2}$ వంతు రాష్ట్రాల ఆమోదం కూడా పొందాలి.

* రాజ్యాంగ సవరణలకు ఈ పద్ధతిని అమెరికా నుండి స్వీకరించారు.

పార్లమెంటులో రాష్ట్రాల ప్రాతినిధ్యం :-

=> భారత్ పార్లమెంటులోని రాజ్యసభ (ఎగువసభ) రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

=> పార్లమెంటు రూపొందించే శాసనాల విషయంలోనూ మరియు రాజ్యాంగ సవరణల విషయంలోను రాజ్యసభ రాష్ట్రాల హక్కులను సంరక్షించుటకు కృషి చేస్తుంది.

వాస్తవిక సమాఖ్య [అమెరికా] అనుసరించే సమాఖ్య లక్షణాలు [భారత రాజ్యాంగంలో లేని అంశాలు] :

1. ద్వంద్వ పౌరసత్వం → [అమెరికాలో దేశ, రాష్ట్ర పౌరసత్వాలు వేర్వేరుగా ఉంటాయి].
2. రెండు రాజ్యాంగాలు → [అమెరికాలో ఫెడరల్ మరియు రాష్ట్రాల రాజ్యాంగాలు కలవు].
3. కేంద్ర, రాష్ట్రాలకు వేర్వేరు న్యాయవ్యవస్థలు → [ఫెడరల్ రాజ్యాంగం – సుప్రీంకోర్టు, రాష్ట్ర రాజ్యాంగాలు – రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాలు].

## భారతరాజ్యాంగంలోని ఏకకేంద్ర లక్షణాలు :—

(1) [illegible] :

⇒ G.N. జోషి అను రాజ్యాంగ విశ్లేషకుడు భారత రాజ్యాంగం ఏమాత్రం సమాఖ్యయుత- మైనది కాదని మన రాజ్యాంగంలో ఎక్కువగా ఏకకేంద్ర లక్షణాలే ఉన్నాయన్నాడు.

⇒ జస్టిస్ K.P. ముఖర్జీ భారత రాజ్యాంగాన్ని సమాఖ్యగా వర్ణించుటకు అవకాశం లేదన్నారు. ఎందుకంటే కేంద్రప్రభుత్వ ఆధిక్యత సమాఖ్యను బలహీనపరచిందన్నారు.

(2) ఏక పౌరసత్వం

(3) ఏకీకృత న్యాయవ్యవస్థ

(4) ఒకే రాజ్యాంగం

(5) బలమైన కేంద్ర ప్రభుత్వం : వాస్తవ సమాఖ్యలో బలమైన రాష్ట్రాలు, బలహీనమైన కేంద్ర ప్రభుత్వాలు ఉంటాయి.

(6) కేంద్రప్రభుత్వ ఆధిక్యత : 365 అధికరణ - కేంద్రం జారీచేయు పరిపాలనాదేశాలను రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి. లేనిచో రాష్ట్ర ప్రభుత్వాలపై చర్యలు తీసుకొనే అధికారం కేంద్రానికి ఉన్నది.

249 వ అధికరణ— రాజ్యసభ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించినచో రాష్ట్ర జాబితాలో పేర్కొన్న అంశంపై కూడా శాసనం చేయు అధికారం కేంద్రానికి కలదు.

(7) అత్యవసర అధికారాలు :

18వ భాగంలోని అత్యవసర అధికారాలు ఏకకేంద్ర లక్షణాలను తెలియజేస్తున్నాయి.

352 వ అధికరణ — జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో, 356 అధికరణ ద్వారా రాష్ట్రపతి పాలన విధించినప్పుడు, 360 అధికరణ - ఆర్థిక అత్యవసర కాలంలోను : కేంద్ర ప్రభుత్వం కేంద్ర, రాష్ట్రాల పరిపాలనను శాసించగలదు.

(8) గవర్నర్ వ్యవస్థ :

- రాజ్యాంగం ద్వారా రాష్ట్రానికి అధిపతి - గవర్నర్
- రాష్ట్ర పరిపాలన గవర్నర్ పేరుమీదనే జరుగుతుంది.
- గవర్నర్ల నియామకం, బదిలీలు, తొలగింపులలో అధికారం కేంద్రానిదే.

(9) రాజ్యాంగ సవరణలలో కేంద్ర ఆధిక్యత :

- రాజ్యాంగంలోని ఎక్కువ అంశాలను పార్లమెంటు సాధారణ మెజార్టీ లేదా 2/3 వంతు మెజార్టీతో సవరిస్తుంది.
- సమాఖ్య లక్షణాలను తెలియజేసే కొన్ని సవరణలకు మాత్రమే రాష్ట్రాల ఆమోదం పొందాలి.

(10) రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ :

- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అధికారం పార్లమెంటుదే.
- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంగా ఆయా రాష్ట్రాల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్రమే తన స్వంత నిర్ణయాలు తీసుకోవచ్చు.

(11) రాజ్యసభలో అసమాన ప్రాతినిధ్యం;

- అమెరికా ఎగువసభ అయిన సెనేట్‌లో అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కలదు.
- మన రాజ్యసభలో పెద్దరాష్ట్రమైన UP కి 31 స్థానాలుండగా, అస్సాం మినహా మిగిలిన '7' ఈశాన్య రాష్ట్రాలకు మరియు గోవాకు ఒక్కొక్క స్థానమే కేటాయించారు.

(12) రాజ్యాంగబద్ధ సంస్థలు;

(a) అఖిల భారత సర్వీసుల ఉద్యోగులు — IAS, IPS, IFS ల ఉద్యోగులను ఎంపికచేసే UPSC ఛైర్మన్ & ఇతర సభ్యులను కేంద్రప్రభుత్వమే నియమిస్తుంది.

(b) కేంద్ర Controller & Auditor General [CAG] — కేంద్రప్రభుత్వ ఖర్చులు, ఖాతాలను తనిఖీచేసే CAG రాష్ట్రప్రభుత్వ ఖర్చు ఖాతాల్ని తనిఖీ చేస్తారు.
148వ అధికరణ: CAG ను రాష్ట్రపతి అనగా కేంద్రమే నియమిస్తుంది.

(c) కేంద్ర ఆర్థిక సంఘం — కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య ఆదాయాన్ని పంపిణీ చేసే Finance Commission ను కేంద్రప్రభుత్వం [రాష్ట్రపతి] నియమిస్తుంది.

(d) కేంద్ర ఎన్నికల సంఘం — పార్లమెంటు ఎన్నికలతో పాటు, రాష్ట్రాల శాసనసభలకు కూడా సాధారణ ఎన్నికలు నిర్వహించే CEC ను కూడా కేంద్రమే నియమిస్తుంది.

(e) అంతర రాష్ట్ర మండలి — కేంద్రానికి, రాష్ట్రాలకూ; రాష్ట్రాలకూ, రాష్ట్రాలకూ మధ్య తలెత్తే వివాదాలను సామరస్యంగా పరిష్కరించుటకు ఏర్పాటు చేయబడే 'అంతర రాష్ట్ర కౌన్సిల్' ను కూడా కేంద్రమే ఏర్పాటు చేస్తుంది.

(13) రాజ్యాంగేతర సంస్థలు;

(a) ప్రణాళికా సంఘం — మనదేశంలో సామాజిక, ఆర్థికాభివృద్ధికి అవసరమైన జాతీయ ప్రణాళికలతో పాటు, రాష్ట్రాల ప్రణాళికలను కూడా జాతీయ ప్రణాళికా సంఘం రూపొందిస్తుంది. దీనికి ఛైర్మన్ ప్రధానమంత్రి. రాష్ట్రాలకు ప్రాతినిధ్యం ఉండదు.

(b) జాతీయ అభివృద్ధి మండలి (NDC) — ప్రణాళికా సంఘం రూపొందించిన ప్రణాళికా ముసాయిదాను NDC ఆమోదిస్తుంది. NDC కి కూడా ప్రధానమంత్రి అధ్యక్షుడు. దీనిలో రాష్ట్రాల ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ ఇది కేవలం ప్రణాళికా సంఘానికి సలహామండలి గా మాత్రమే పనిచేస్తుంది.

** 1994లో సుప్రీంకోర్టు S.R. బొమ్మై కేసులో తీర్పునిస్తూ, మనదేశం అనుసరించే సమాఖ్య విధానం భారతరాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగం, అందువల్ల అందుకు విరుద్ధమైన చర్యలు కేంద్రం చేపట్టకూడదని చెప్తూ, 'సమాఖ్య' అనే పదాన్ని మన రాజ్యాంగానికి అనుసంధానం చేసినది.

## శాసన సంబంధాలు :

=> 7వ షెడ్యూల్ ననుసరించి కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ జాబితా గూర్చి పేర్కొన్నారు.

(a) కేంద్రజాబితా – రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు ఈ జాబితాలోని అంశాలు – 97.
కాని ప్రస్తుత అంశాలు – 99.

* 1956 లో 7వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రజాప్రయోజనాల దృష్ట్యా వస్తువుల ఉత్పత్తి మరియు పంపిణీ అనే అంశాన్ని ఈ జాబితానుండి తొలగించారు.
* కేంద్రజాబితాలోని 92వ అధికరణలో అంతర రాష్ట్ర వ్యాపార వాణిజ్యంపై పన్నులు కేంద్ర ప్రభుత్వం విధించటం ద్వారా 92(A) అధికరణను, Consignment Tax కోసం 92(B), సేవలపై పన్నులకోసం 92(C) అధికరణల్ని రాజ్యాంగంలో చేర్చారు.
* ఈ జాబితాలోని ముఖ్యమైన అంశాలు:
  - దేశ రక్షణ, విదేశీ వ్యాపారాలు, కరెన్సీ;
  - బ్యాంకింగ్, విమానయానం;
  - నౌకాయానం;
  - పోస్టాఫీసులు, టెలిఫోన్లు;
  - పౌరసత్వం;
  - సుప్రీంకోర్టు, హైకోర్టు;
  - వ్యవసాయేతర ఎస్టేట్ భూములు మొ.వి.
* ఈ జాబితాలోని అంశాలపై చట్టాలు చేసే సంపూర్ణాధికారం పార్లమెంటుకు ఉంటుంది.

(b) రాష్ట్రజాబితా – ప్రాంతీయ ప్రాముఖ్యంగల 66 అంశాలు కలవు.

* 1976 లో ఇందిరాగాంధీ ప్రభుత్వకాలంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 5 అంశాలు ఈ జాబితానుండి తొలగించటం వలన ప్రస్తుత అంశాలు – 61.
* ముఖ్యాంశాలు:
  - వ్యవసాయం, నీటిపారుదల, భూమి;
  - రోడ్లు, రవాణా;
  - శాంతి భద్రతలు;
  - స్థానిక స్వపరిపాలన;
  - జైళ్లు;
  - వినోదం;
  - రాష్ట్ర ఎక్సైజ్ మొ.వి.
* ఈ జాబితాలోగల అంశాలపై శాసనాలను రూపొందించే అధికారము రాష్ట్రప్రభుత్వాలు కలిగివుంటాయి.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138228

* కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఈ జాబితాలో పేర్కొన్న అంశాలపై శాసనాలను రూపొందించే అధికారం కేంద్రప్రభుత్వానికి కూడా ఉంటుందని 249, 250 మరియు 252 అధికరణలు తెలియజేస్తున్నాయి. 66

(C) <u>ఉమ్మడి జాబితా</u>:- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉమ్మడిగా అధికారాన్ని కల్పించే జాబితా ఇది. రాజ్యాంగ అమలు కాలానికి 47 అంశాలుండగా ప్రస్తుతం 52 అంశాలుకలవు.

→ 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా 5 అంశాలను ఈ జాబితాలో చేర్చారు.

→ 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చబడిన అంశాలు:

- విద్య;
- అడవులు;
- తూనికలు, కొలతలు;
- న్యాయ వ్యవహారాలు;
- జనాభా నియంత్రణ;

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD 500 020.
Cell : 9704138226

→ ఇతర అంశాలు: ట్రస్టీలు, వివాహము, విడాకులు, వారసత్వము, పత్రికలు, కార్మిక వ్యవహారాలు, సామాజిక ఆర్థిక ప్రణాళికలు, సామాజిక ఆర్థిక సంక్షేమం, సివిల్ ప్రొసీజర్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ మొదలైన అంశాలు కలవు.

→ ఈ జాబితాలోని అంశాలపై రూపొందించే అధికారం రెండు స్థాయిల్లోని ప్రభుత్వాలకు కలదు.

* 'ఉమ్మడి జాబితా' అనే భావనను మనదేశం ఆస్ట్రేలియా నుండి గ్రహించినది.

* M.V. పైలీ ఉమ్మడి జాబితా "సంధ్యా సమయ జాబితా"గా [Twilight zone]గా వర్ణించాడు.

(d) <u>అవశిష్టాధికారాలు</u> – పైన పేర్కొన్న మూడు జాబితాల్లోనూ లేని అంశాలు మరియు నూతనంగా వచ్చే అంశాలే "అవశిష్ట అంశాలు".

→ అవశిష్ట అంశాలపై శాసనాలు రూపొందించే అధికారం కేంద్రప్రభుత్వానికి కలదు.

→ అవశిష్ట అంశాలపై కేంద్రానికి అధికారం కల్పించే విషయాన్ని కెనడా నుండి గ్రహించారు.

* వాస్తవ సమాఖ్యను అనుసరించి అమెరికాలో ఈ జాబితాపై అధికారాలు రాష్ట్రాలకు ఉంటాయి.

* పైన పేర్కొన్న జాబితాలలో ఏవైనా మార్పులు అనగా సవరణలు చేయాలన్న పార్లమెంటు 2/3 వంతు మెజార్టీతో తీర్మానాన్ని ఆమోదించటమే గాక దేశంలోని 1/2 వంతు రాష్ట్రాల ఆమోదం కూడా పొందాలి.

* భారత రాజ్యాంగంలోని 11 వ భాగం కేంద్ర, రాష్ట్రాల మధ్యగల శాసన సంబంధాలు తెలియజేస్తున్నా

245వ అధికరణ:-

> కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శాసనాల అధికార పరిధిని తెలియజేస్తున్నది.

246వ అధికరణ:-

> రాష్ట్రప్రభుత్వం యొక్క శాసన పరిధి రాష్ట్ర భూభాగానికి మాత్రమే వర్తిస్తుంది. కాగా
° కేంద్ర ప్రభుత్వం రూపొందించే చట్టాల పరిధి మనదేశ భూభాగానికి మాత్రమే కాకుండా భారత భూభాగేతర ప్రాంతాలకూ వర్తిస్తుంది.

ఉదా: వాడియా V/s బొంబాయి రాష్ట్రం వ్యాజ్యంలో భారత ప్రభుత్వం రూపొందించే ఆదాయ పన్ను చట్టాలు భారతదేశంలో శాఖలను కలిగివున్న విదేశాలలోని సంస్థలకు కూడా వర్తిస్తాయని S.C తీర్పునిచ్చింది.

248వ అధికరణ:- > అవశిష్టాంశాలపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకుంటుంది.

ఉదా: అంతరిక్ష పరిశోధన, Gift Tax & Wealth Tax and etc.

* ఒక అంశం అవశిష్టాధికార పరిధిలోకి వచ్చేది లేనిదీ సుప్రీంకోర్టు నిర్ణయిస్తుంది.

249వ అధికరణ:- > రాష్ట్ర జాబితాలో పేర్కొన్న ఏదైనా ఒక అంశం జాతీయ ప్రాముఖ్యతను కలిగివున్నదని పేర్కొంటూ రాజ్యసభ 2/3 వంతు ప్రత్యేక మెజార్టీతో ఒక తీర్మానాన్ని ఆమోదించినట్లయితే ఆ అంశంపై శాసనం చేయు అధికారము రాష్ట్రం నుండి కేంద్రానికి బదిలీ అవుతుంది.

> రాజ్యసభ తీర్మానాన్ననుసరించి పార్లమెంటు రూపొందించిన చట్టం ఒక సంవత్సర కాలం వరకూ అమల్లో వుంటుంది.

> ఒక సంవత్సర కాలం తర్వాత కూడా పొడగించాలంటే మరో తీర్మానాన్ని ఆమోదించాలి. ఆ విధంగా ఎంతకాలమైనా పొడిగించవచ్చు.

250వ అధికరణ:- > జాతీయ అత్యవసర పరిస్థితి విధించిన కాలంలో కేంద్రప్రభుత్వం రాష్ట్ర జాబితాలోని అంశాలపై కూడా శాసనాలు రూపొందించవచ్చు.

251వ అధికరణ:- > రాష్ట్రప్రభుత్వాలు కేంద్రం యొక్క శాసనాలకు విరుద్ధంగా అనగా 249, 250 అధికరణాల ప్రకారం కేంద్రం చేసిన శాసనాలకు భిన్నమైన శాసనాలను రాష్ట్రాలు చేయరాదు.

252వ అధికరణ:- > రెండు అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు రాష్ట్ర జాబితాలో పేర్కొన్న ఏదైనా ప్రత్యేక అంశంపై కేంద్రాన్ని శాసనాలు చేయాలని కోరవచ్చును.

> రాష్ట్రాల కోరికననుసరించి రాష్ట్ర జాబితాలోని అంశాలపై కేంద్రం శాసనాలు చేస్తుంది.

ఉదా: పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టాలు, వన్యమృగ ప్రాణుల సంరక్షణా చట్టం (1972).

253వ అధికరణ:- ≫ భారత ప్రభుత్వం విదేశాలతో కుదుర్చుకున్న ఒప్పందాలను మన దేశంలో అమలుపరిచే సందర్భంలో భారత పార్లమెంటు చేసిన చట్టాలను రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి. 6)

254వ అధికరణ:- ≫ ఉమ్మడి జాబితాలోని ఏదైనా అంశంపై కేంద్రం & రాష్ట్రాలు పరస్పర విరుద్ధమైన శాసనాలు చేసినట్లయితే కేంద్రం యొక్క శాసనమే చెల్లుతుంది.

[పరిపాలనా స]

201వ అధికరణ:- ≫ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకై కేంద్రానికి పంపవచ్చును.

≫ రాష్ట్రపతి ఆమోదంతో మాత్రమే ఆ బిల్లు శాసనంగా రూపొందగలదు.

31(A) అధికరణ:- ≫ రాష్ట్రాలలో ఆస్తుల జాతీయం చేయు బిల్లులను రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెట్టాలంటే రాష్ట్రపతి ముందస్తు అనుమతి తప్పనిసరి.

356వ అధికరణ:- ≫ రాష్ట్రపతి పాలన విధించిన రాష్ట్రాలలో పరిపాలనకు అవసరమైన శాసనాలను పార్లమెంటు రూపొందిస్తుంది.

## పరిపాలనా సంబంధాలు:

≫ కేంద్ర, రాష్ట్రాలు తమ అధికార పరిధికి కట్టుబడి తమ కార్యనిర్వాహణాధికారాలను నిర్వహించినప్పటికీ కొన్ని సందర్భాలలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకార సంబంధాలు కూడా ఉండవచ్చు.

256వ అధికరణ:- ≫ రాష్ట్రాలు తమ పరిపాలనను పార్లమెంటు చట్టాలకు మరియు కేంద్ర ప్రభుత్వ పరిపాలనకు విరుద్ధంగా నిర్వహించరాదు.

257వ అధికరణ:- ≫ జాతీయ ఆస్తుల సంరక్షణ విషయమై కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి.

258వ అధికరణ:- ≫ రైల్వేలు, టెలిఫోన్ ఎక్స్ఛేంజీల నిర్మాణం వంటి అంశాలలో కేంద్రం యొక్క ఆదేశాలను రాష్ట్రాలు పాటించాలి. వాటి నిర్మాణ ఖర్చులను మాత్రం కేంద్రమే భరిస్తుంది.

259వ అధికరణ:- ≫ రాష్ట్రాలలో శాంతి భద్రతల పరిరక్షణ సందర్భంగా కేంద్ర సాయుధ బలగాలను రాష్ట్రాలలో మోహరించవచ్చు.

262వ అధికరణ:- ≫ అంతర్ రాష్ట్ర నదీ జలాల పంపకం కోసం మరియు వివాదాల పరిష్కారం కోసం కమీషన్ల ఏర్పాటుచేసే అధికారం కేంద్రానికుంది.

263వ అధికరణ:- ≫ కేంద్ర,రాష్ట్రాలకు/ రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య సమన్వయం కుదుర్చటానికై 'అంతర రాష్ట్ర కౌన్సిల్' ను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

339వ అధికరణ:- ≫ రాష్ట్రాలలో SC, STల సంక్షేమానికై కేంద్రప్రభుత్వ ఆదేశాలను రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి.

355వ అధికరణ:- ≫ రాష్ట్రాల సంరక్షణా బాధ్యత కూడా కేంద్రానిదే.

ఉదా: పశ్చిమబెంగాల్‌లో నందిగ్రామ్, సింగూర్ హింసాత్మక ఘటనల దృష్ట్యా మమతా బెనర్జీ ఈ అధికరణ ద్వారా కేంద్ర జోక్యం అవసరమని డిమాండ్ చేశారు.

356వ అధికరణ:- ≫ ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినపుడు రాష్ట్ర పాలన మొత్తాన్ని కేంద్రమే నిర్వహిస్తుంది.

365వ అధికరణ:- ≫ కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు జారీ చేసే పరిపాలనాదేశాలను రాష్ట్రాలు పాటించని ఎడల ఆ రాష్ట్ర ప్రభుత్వాలపై చర్య తీసుకోవచ్చు.

ఉదా: కేరళలోని E.M.S. నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని రద్దు చేయటం.

155వ అధికరణ:- ≫ రాష్ట్రాల పరిపాలనలో కీలక పాత్ర పోషించే గవర్నర్లను — కేంద్రమే నియమిస్తుంది.

312వ అధికరణ:- ≫ మన దేశంలో నూతన అఖిల భారత సర్వీసులను కేంద్ర ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది.

315వ అధికరణ:- ≫ ఉమ్మడి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కేంద్రమే ఏర్పాటు చేస్తుంది.

## కేంద్ర-రాష్ట్రాల మధ్యగల ఆర్థిక సంబంధాలు:

≫ రాజ్యాంగంలోని 13వ భాగంలో కేంద్ర,రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలను పొందుపరిచారు.

≫ కేంద్రప్రభుత్వం కేంద్రజాబితాలోని 15 అంశాలపై పన్నులు విధించి ఆదాయం సమకూరుస్తుంది.

Ex: Corporate Tax, విదేశీ ఎగుమతి, దిగుమతుల సుంకాలు, కేంద్ర ఎక్సైజ్, ఆస్తిపన్నుపై వేసే సెస్, వ్యవసాయేతర భూములపై వేసే ఎస్టేట్ డ్యూటీలు మొ.వి.

* కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రధాన ఆదాయవనరు — Corporate Tax.

≫ రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర జాబితాలోని 20 అంశాలపై పన్నులు విధించి ఆదాయం సమకూరుస్తాయి.

Ex: భూమిశిస్తు, నీటితీరువా పన్ను (Water cess), రోడ్డు రవాణా, రాష్ట్ర ఎక్సైజ్, వినోదం, అమ్మకపు పన్ను మొ.వి.

* రాష్ట్రప్రభుత్వాల ప్రధానమైన ఆదాయవనరు — అమ్మకపు పన్ను

> Gift Tax, సంపదపై పన్ను వంటి అవశిష్ట అంశాలద్వారా వచ్చే ఆదాయం కేంద్రానిదే.

* 265వ అధికరణ: మనదేశంలో చట్టబద్ధంగా మాత్రమే పన్నులు విధించి వసూలు చేయాలి.

- 266వ అధికరణ – కేంద్ర సంఘటిత నిధి. కేంద్రప్రభుత్వానికి వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయ మొత్తాన్ని దీనిలో జమ చేస్తారు.
  - → కేంద్రప్రభుత్వం వివిధ అంశాలకోసం చేసే ఖర్చులన్నీ ఈ నిధినుండే చెల్లిస్తారు.
  - → ఈ నిధిపై పార్లమెంటుకు అధికారం కలిగివుంటుంది.
- 266(1) అధికరణ – రాష్ట్ర సంఘటిత నిధి.
  - → రాష్ట్రప్రభుత్వాలు మొత్తం ఆదాయాన్ని ఈ నిధిలో జమచేస్తారు.
  - → రాష్ట్ర ప్రభుత్వం చేసే ఖర్చులన్నీ ఈ నిధినుండే చెల్లిస్తారు.
  - → ఈ నిధిపై రాష్ట్రాల శాసనసభలదే అధికారం.
- 267 అధికరణ – కేంద్ర ఆగంతుక నిధి [అత్యవసర నిధి/ఆపత్కాల నిధి మరియు Contingency Fund]
  - → అత్యవసరాలను ఎదుర్కొనుటకు ఈ నిధి ఏర్పాటుచేస్తారు. అనగా జాతీయ విపత్తులు సంభవించినప్పుడు దీనిని ఉపయోగిస్తారు.
  - → ఈ నిధిపై భారత రాష్ట్రపతికి అధికారం ఉంటుంది.
- 267(1) అధికరణ – రాష్ట్ర ఆగంతుక నిధి.
  - → రాష్ట్రంలో తలెత్తే అత్యవసరాలను ఎదుర్కొనుటకు దీనిని వినియోగిస్తారు.
  - → ఈ నిధిపై రాష్ట్ర గవర్నర్‌కు అధికారం ఉంటుంది.

268 అధికరణ >> కొన్ని పన్నులను కేంద్రప్రభుత్వమే విధిస్తుంది కానీ రాష్ట్రాలు వసూలు చేసి వినియోగించుకుంటాయి. Ex: స్టాంపు డ్యూటీలు, అలంకరణ వస్తువులు, మందులు, పాలసీ మార్పిడులు.

269 అధికరణ >> కొన్ని పన్నులను కేంద్రమే విధించి వసూలు చేస్తుంది. కానీ వాటిని రాష్ట్రాలకు కేటాయిస్తుంది. Ex: Terminal Taxes, విమానయానం, నౌకాయానం, రైల్వేలు.

270 అధికరణ >> కేంద్రప్రభుత్వమే పన్నులు విధించి వసూలు చేసినప్పటికీ కేంద్ర, రాష్ట్రాల మధ్య పంపకం జరుగుతుంది. Ex: ఆదాయపు పన్ను.

273 అధికరణ >> అస్సాం, బెంగాల్, ఒరిస్సా, బీహార్ వంటి జౌళి వస్తువులను ఎగుమతిచేసే రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక సహాయక నిధులను మంజూరు చేస్తుంది.

275 అధికరణ >> కేంద్రప్రభుత్వం రాష్ట్రాల ద్రవ్యలోటును పూడ్చుకొనుటకు రాష్ట్రాల అభివృద్ధికి సంబంధించి సహాయక నిధులను మంజూరు చేస్తుంది.

280 అధికరణ >> కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయాన్ని పంపిణీ చేసే కేంద్ర ఆర్థిక సంఘాన్ని రాష్ట్రపతి (కేంద్రప్రభుత్వం) నియమిస్తారు.

285 అధికరణ >> రాష్ట్రాలలో కేంద్రప్రభుత్వ ఆస్తులపై పన్నులు విధించే అంశాలకు మినహాయింపు.

287 అధికరణ >> రైల్వేలకోసం వినియోగించే విద్యుత్‌పై కూడా పన్ను మినహాయింపు కలదు.

292 అధికరణ >> రాష్ట్రప్రభుత్వాలు విదేశాలనుండి రుణాల కోసం తమ సంఘటిత నిధిని గ్యారంటీతో పాటు 293 అధికరణ – కేంద్ర సంఘటిత నిధిని కూడా

కౌంటర్ గ్యారంటీగా ఇవ్వాలి.

302 అధికరణ >> మనదేశంలో స్వేచ్ఛా వాణిజ్య చట్టాలను పార్లమెంటు మాత్రమే రూపొందిస్తుంది.

304 అధికరణ >> అంతర్ రాష్ట్ర వ్యాపార వాణిజ్య చట్టాలను కేంద్రమే రూపొందిస్తుంది.

307 అధికరణ >> మనదేశంలో జాతీయ వ్యాపార వాణిజ్య మండలిని కేంద్రమే ఏర్పాటు చేయాలి.

- రాష్ట్రాలు RBI నుండి ఓవర్ డ్రాఫ్ట్‌ను పొందాలంటే కేంద్రం అనుమతి తప్పనిసరి.
- కేంద్రం ద్రవ్యలోటును పూడ్చుకొనుటకు ద్రవ్యముద్రణాధికారం కలదు. కానీ రాష్ట్రాలకు ఈ అవకాశం లేదు.

360 అధికరణ >> మనదేశంలో ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించినపుడు కేంద్రం జారీచేసే అన్ని రకాల ఆర్థికాదేశాలను రాష్ట్రం తప్పనిసరిగా పాటించాలి.

- 2000 సం.లో 80వ రాజ్యాంగ సవరణ — కేంద్రప్రభుత్వ ఆదాయ వనరులలో 71% ను కేంద్రానికి కేటాయించగా 21 శాతంను రాష్ట్రాలకు కేటాయిస్తున్నారు.

* ఈ సవరణ 10వ ఆర్థిక సంఘం సూచనలను అనుసరించి రూపొందించింది.

## కేంద్ర, రాష్ట్రాల మధ్యగల వివాదాలు — కారణాలు:

>> 1967 వరకు కేంద్రం, రాష్ట్రాలలో ఒకే రాజకీయపార్టీ Congress అధికారంలో ఉండేది.

>> 1967లోని 4వ సాధారణ ఎన్నికలలో 8 రాష్ట్రాలయందు కాంగ్రెసేతర ప్రతిపక్షాలు ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయి.

>> కేంద్రంలో కాంగ్రెస్, రాష్ట్రాలలో ప్రతిపక్షాలు అధికారంలో ఉండటం వలన రాష్ట్రాలు ఎక్కువ అధికారాలు కావాలనే డిమాండ్ చేయడంతో కేంద్ర, రాష్ట్రాలమధ్య విభేదాలు తలెత్తినవి.

>> అధికారాల కేంద్రీకరణ:-

- వాస్తవ సమాఖ్యననుసరించి దేశాలలో రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కేటాయించి కేంద్రానికి పరిమిత అధికారాలు మాత్రమే కేటాయించగా మనదేశంలో కేంద్రానికి ఎక్కువగా మరియు రాష్ట్రానికి తక్కువ అధికారాలు అనగా అధికార కేంద్రీకరణ వలన రాష్ట్రాలు తగిన అధికారాలను రాష్ట్రాలకు కేటాయించుటకు అధికారాల పునఃపంపిణీ జరపాలని కోరడంతో సమస్యలు ప్రారంభమైనాయి.

>> రాజకీయ కారణాలు:-

- కేంద్రంలో ఒకపార్టీ లేదా కూటమి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాల్లో ఇతర పార్టీలు అధికారంలో ఉండటం రాజకీయపరమైన విభేదాలు కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై కూడా ప్రభావాన్ని చూపినవి.

>> ఆర్థిక కారణాలు:-

- కేంద్రం యొక్క ఆదాయ వనరులు ఎక్కువగా ఉండడం రాష్ట్రాలు నెరవేర్చాల్సిన బాధ్యతలు, విధులు అధికంగా ఉన్నవి.
- రాష్ట్రాలు తమ పాలనా విధుల నిర్వహణలో తరచుగా ఆ కేంద్రంపై ఆధారపడ-వలసి ఉండడంవలన 'సంతానం' వంటి రాజ్యాంగ విశ్లేషకులు రాష్ట్రాల పరిస్థితి

ఉదాత్తమైన మున్సిపాల్టీల స్థితికి పడిపోయిందని విమర్శించారు.



> **గవర్నర్ వ్యవస్థ:-** భారతలోని రాష్ట్రాలయందు రాజ్యాంగాధిపతులుగా గవర్నర్లు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రాల పాలన మొత్తం గవర్నర్ పేరుమీద నిర్వహించబడుతున్నది.

- గవర్నర్లు రాష్ట్రపతిచే నియమించబడి రాష్ట్రపతిచేతనే తొలగింపబడతారు. కేంద్రమే వారిని బదిలీ చేస్తుంది. అందువల్ల గవర్నర్లు రాష్ట్రపతికి బాధ్యత వహిస్తారు.
- రాష్ట్రాల పాలనలో కీలకపాత్ర పోషించే గవర్నర్లు రాష్ట్రంలో ఎవరికీ బాధ్యత వహించాల్సిన అవసరంలేదు. కానీ గవర్నర్ద్వారా కేంద్రప్రభుత్వం రాష్ట్రాలపై ఆధిపత్యం ప్రదర్శిస్తాయి.
- కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన లేదా కేంద్రంలో అధికారంలోవున్న పార్టీకి చెందిన వ్యక్తుల్ని ప్రతిపక్షం అధికారంలోవున్న రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమిస్తారు.

> **356 అధికరణ దుర్వినియోగం:-**

- రాష్ట్రాల్లో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైనప్పుడు కేంద్రం ఈ అధికరణ అనుసరించి ఆ రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను విధిస్తుంది.
- కేంద్రంలో అధికారంలోగల పార్టీలు ఇతర పార్టీలు అధికారంలోగల రాష్ట్రప్రభుత్వాలను తరచుగా రద్దుచేస్తూ అధికార దుర్వినియోగం చేస్తారు.
- 2002లో రాజ్యాంగ పునః సమీక్ష కమిషన్ నివేదికలో మనదేశంలో 100 సార్లకు పైగా ఈ అధికరణను దుర్వినియోగపరిచారని పేర్కొన్నది.

> **రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి:-**

- భారతలో వాస్తవిక సమాఖ్యను అమలుచేయాలంటే రాష్ట్రాలకు కల్పించిన అధికారాల్లో కేంద్రం జోక్యం చేసుకోకుండా వాటికి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలని రాష్ట్రాలు కోరుతున్నవి.
- 2000లో J&K శాసనసభ ఆ రాష్ట్రానికి సంపూర్ణ ప్రతిపత్తిని కల్పించాలని అనగా ప్రత్యేక ప్రతిపత్తికి పరిమితం కాకుండా పూర్తి స్వయం ప్రతిపత్తిని కల్పించాలని తీర్మానించింది.

> **ప్రాంతీయ పార్టీలు:-**

- భిన్నత్వంగల మనదేశంలో జాతీయ రాజకీయాలను కూడా ప్రాంతీయ పార్టీలు శాసిస్తున్నాయి
- ప్రాంతీయ పార్టీలు ప్రాంతీయ ప్రయోజనాలకోసం జాతిప్రయోజనాలను పణంగా పెడుతూ సంకుచితంగా ఆలోచిస్తున్నాయి.

> **కేంద్రం తరచుగా జోక్యం చేసుకోవడం:-**

- కేంద్రంలో అధికారంగల ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాల పాలనా విషయాలలో తరచుగా జోక్యం చేసుకోవడం రాష్ట్రాల హక్కులు, అధికారాలకు భంగం కలిగిస్తున్నాయి.

# పరిపాలనా సంస్కరణల కమీషన్ [ARC] – 1967 :

» కేంద్ర, రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాల్ని పరిష్కరించుటకు తగిన సూచనలు చేయాలని కోరుతూ 1967 లో M.C. సీతల్‌వాడ్ నేతృత్వంలో పరిపాలన సంస్కరణల కమీషన్ Study Team ను ఏర్పాటు చేసారు.

» ఇందిరాగాంధీచే నియమించబడిన 'సీతల్‌వాడ్ కమిటీ' 1969 లో తన నివేదిక సమర్పించింది.

» ముఖ్యాంశాలు:

1» రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కల్పించుటకు రాజ్యాంగం సవరించాల్సిన అవసరం లేదు.

2» కేంద్ర ప్రభుత్వం తరచుగా రాష్ట్ర ప్రభుత్వ విషయాల్లో జోక్యం చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

3» గవర్నర్లుగా నియమించబడే వ్యక్తుల పేర్లను సూచించుటకు కోసం ప్రధానమంత్రి అధ్యక్షతన ఒక ప్రత్యేకమైన స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయాలి.

4» వివాదాస్పదం కాని వ్యక్తులను మాత్రమే గవర్నర్లుగా నియమించాలి.

5» 263 అధికరణ – అంతర్‌రాష్ట్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి. ఒక్కొక్క జోనల్ కౌన్సిల్ నుండి ఒక సభ్యుని ఈ కౌన్సిల్ నందు ప్రాతినిధ్యం కల్పించాలి.

6» కేంద్ర రాష్ట్రాల మధ్యన ఆదాయ పంపిణీ కేంద్ర ఆర్థిక సంఘ సూచనలననుసరించి మాత్రమే జరగాలి.

7» 275 అధికరణ – కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకందించే సహాయక నిధులను కేవలం ఉత్పాదకతతో కూడిన పరిశ్రమల స్థాపనకోసం మాత్రమే వినియోగించాలి.

8» 356 అధికరణను దుర్వినియోగం కాకుండా చూడాలి.

9» ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో మెజార్టీని కోల్పోయినప్పుడు ఆ విషయం శాసనసభలో మాత్రమే నిరూపితం కావాలి.

## రాజమన్నార్ కమిటీ సూచనలు :

» సీతల్‌వాడ్ కమిటీ సూచనల పట్ల అసంతృప్తితో తమిళనాడులోని DMK ప్రభుత్వం (మద్రాస్) 1970 లో మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ P.V. రాజమన్నార్ నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని నియమించినది.

» రాజమన్నార్ కమిటీ కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కొన్ని సూచనలు చేసినది.

- రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలను కల్పించుటకోసం ఉమ్మడి జాబితాలోని అంశాలను వెంటనే పునఃపంపిణీ చేయాలి. ఇందుకుగాను రాజ్యాంగాన్ని సవరించాలి.
- రాష్ట్రాలకు ఎక్కువ ఆర్థిక వనరులను సమకూర్చుటకుగాను పన్నులు విధించే అధికారాల విషయంలో రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యతను కల్పించాలి.
- Corporate Tax & విదేశీ ఎగుమతులు, దిగుమతులపై విధించే సుంకాల్లో కూడా రాష్ట్రాలకు వాటా కల్పించాలి.
- గవర్నర్లను నియమించేటప్పుడు ఆ రాష్ట్ర ప్రభుత్వాలను తప్పనిసరిగా సంప్రదించాలి.
- 356, 357, 257 అధికరణాలను రాజ్యాంగం నుండి తొలగించాలి.
- కేంద్రానికీ రాష్ట్రాలకూ; రాష్ట్రాలకూ, రాష్ట్రాలకూ మధ్యగల వివాదాల్ని S.C మాత్రమే పరిష్కరించాలి.
- రాజ్యసభలో అన్ని రాష్ట్రాలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించాలి.
- రాజ్యసభకు రాష్ట్రపతి నియమించే 12 మంది సభ్యుల నియామక పద్ధతిని రద్దు చేయాలి.
- కేంద్ర ప్రభుత్వంలో అన్ని రాష్ట్రాలకూ తప్పనిసరిగా ప్రాతినిధ్యం కల్పించాలి.
- రాజ్యాంగాన్ని సవరించేటప్పుడు పార్లమెంటు 2/3 వంతు మెజార్టీతోనే సవరించాలి. అంతే కాకుండా రాజ్యాంగ సవరణలలో రాష్ట్రాల పాత్రను పెంచాలి.
- IAS, IPS, IFS వంటి అఖిలభారత సర్వీసుల్ని వెంటనే రద్దు చేయాలి.
- ప్రధాని అధ్యక్షులుగా ఉండి అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా అంతర్ రాష్ట్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి.
- ఒక రాష్ట్రంలో ప్రభుత్వాన్నేర్పరచేటప్పుడు, ప్రభుత్వాన్ని అధికారం నుండి తొలగించేటప్పుడు శాసనసభ అభిప్రాయానుసారం మాత్రమే నిర్ణయించాలి.

## సర్కారియా కమీషన్:

- 1983 లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలతోసహా వివిధ ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కల్పించాలని డిమాండ్ చేయడంతో ఇందిరాగాంధీ ప్రభుత్వం జస్టిస్ రంజిత్ సింగ్ సర్కారియా నేతృత్వంలో ఒక కమీషన్‌ను ఏర్పాటు చేసినది.
- కమీషన్‌లోని సభ్యులు: డి. శివరాం, శ్రీనివాసన్
- 1987 చివర్లో సర్కారియా కమీషన్ 247 అంశాలపై అనేక సిఫారసులను చేస్తూ శ్రీ. రాజీవ్‌గాంధీ ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించినది.
- 1988 జనవరిలో ఈ నివేదికను ప్రచురించారు.

» మొత్తం 247 సిఫారసుల్లో నేటివరకు 179 అంశాలను అమలు చేయటం జరిగింది.

<u>ముఖ్యాంశాలు:</u>

- « గవర్నర్లను నియమించేటప్పుడు కేంద్రం తప్పనిసరిగా ఆయా రాష్ట్రప్రభుత్వాల్ని సంప్రదించాలి.
- « గవర్నర్ల పేర్లను సూచించుటకు ప్రధాని అధ్యక్షతన ఒక స్క్రీనింగ్ కమిటీ ఏర్పరచాలి.
- « ఏదైనా రంగంలో ప్రఖ్యాతిగాంచిన వ్యక్తులను, వివాదాస్పదం కాని వ్యక్తులను మాత్రమే గవర్నర్లుగా నియమించాలి.
- « క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొనేవారిని గవర్నర్‌గా నియమించరాదు.
- « కేంద్రంలో అధికారంలోవున్న పార్టీకి చెందిన వ్యక్తులను ఇతర పార్టీలు అధికారంలోవున్న రాష్ట్రాల్లో గవర్నర్లుగా నియమించరాదు.
- « గవర్నర్లగా ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేయాలి.
- « 'జాతీయాభివృద్ధి మండలి' పేరును 'జాతీయార్థిక అభివృద్ధి మండలి' గా మార్చి, దానికి రాజ్యాంగ బద్ధతను కల్పించాలి.
- « ప్రధాని అధ్యక్షతన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగావుండే అంతర రాష్ట్ర కౌన్సిల్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి.
- « IAS, IPS వంటి అఖిలభారత సర్వీసుల్ని విస్తరించాలి. అనగా Indian Education Service, Indian Engineering service, Indian Health & Medicine service ను ఏర్పాటు చేయాలి.
- « భారత్‌లో త్రిభాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాల్లో తప్పనిసరిగా అమలయ్యేట్లు చూడాలి.
- « రాష్ట్రాలకు అధిక ఆర్థిక వనరులను సమకూర్చుటకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలి. Corporate Tax, ఆదాయపు పన్నుపై విధించే సెస్‌లోనూ రాష్ట్రాలకు వాటా కల్పించాలి.
- « శాంతిభద్రతలు క్షీణించినప్పుడు ఆయా రాష్ట్రాలు కోరనప్పటికీ కేంద్రసాయుధ బలాల్ని పంపవచ్చు.
- « గనుల విషయంలో రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.
- « ప్రసార భారతికి స్వతంత్రతను, స్వయం ప్రతిపత్తిని కల్పించాలి.
- « ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో భాగంగా స్థానిక స్వపరిపాలనా సంస్థలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి.
- « 356 అధికరణాన్ని అరుదైన పరిస్థితుల్లో చివరి మార్గంగానే వినియోగించాలి.
- « గవర్నర్ నివేదిక లేనిదే రాష్ట్రపతి పాలన విధించరాదు.
- « రాష్ట్రపతి 356 అధికరణ అనుసరించి చేసిన ప్రకటనను పార్లమెంటు ఆమోదించేంతవరకు రాష్ట్ర శాసనసభ రద్దుచేయరాదు.

## రాజ్యాంగ పునః సమీక్ష కమిషన్ [2000] :

» NDA ప్రభుత్వం గఠించిన 50 సం.ల రాజ్యాంగ పనితీరు సమీక్షకు జస్టిస్ M.N. వెంకటాచలయ్య నేతృత్వంలో 11 మంది సభ్యుల కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్, దేశంలోని కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో రావల్సిన మార్పులనూ సూచించినది.

« భారత్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వష్టంగానూ, సమిష్టిగానూ సహకార సమాఖ్య విధానాన్ని నెలకొల్పుటకు కృషి చేయాలి.

« విశిష్ట వ్యక్తుల్ని, వివాదాస్పదం కానివారిని మాత్రమే గవర్నర్లుగా నియమించాలి.

« కేంద్రప్రభుత్వం గవర్నర్లను నియమించేటప్పుడు ఆ రాష్ట్రప్రభుత్వాన్ని తప్పనిసరిగా సంప్రదించేట్లు రాజ్యాంగ సవరణ చేయాలి.

« గవర్నర్లను సూచించుటకు ప్రధాని అధ్యక్షతన స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయాలి.

« గవర్నర్లు రాష్ట్ర శాసనసభ ఆమోదించి పంపిన బిల్లులపై 6 నెలల్లోగా తన నిర్ణయం తీసుకొనేట్లు రాజ్యాంగ సవరణ చేయాలి.

« అంతరాష్ట్ర నదీ జలాలపై ముగ్గురు S.C న్యాయమూర్తులతో కూడిన ట్రిబ్యునల్ నిర్ణయాలు తీసుకోవాలి. 2 నెలల్లోగా ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులను అమలయ్యేట్లు చూడాలి. పాటించని రాష్ట్రాలపై చర్యలు కేంద్రం తీసుకునేట్లుండాలి.

« గవర్నర్ నివేదిక లేనిదే రాష్ట్రపతి పాలన విధించరాదు.

« రాష్ట్రపతి యొక్క రాష్ట్రపతి పాలనా ప్రకటనను పార్లమెంటు ఆమోదం పొందిన తరువాతనే ఆ రాష్ట్ర శాసనసభను రద్దు చేయాలి.

### మదన్ మోహన్ పూంఛీ కమిషన్ :

» 2004 లో UPA ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై అధ్యయనం చేయుటకు ఒక ప్రత్యేక కమిషన ఏర్పాటు చేస్తామని పేర్కొన్నది.

» 2005 లోని UPA తీర్మానాన్ని అనుసరించి 2007లో జస్టిస్ మదన్ మోహన్ పూంఛీ నేతృత్వంలో 5 గురు సభ్యులతో కమిషన్ ఏర్పాటు చేశారు.

» ఈ కమిషన్ కాలపరిమితి 2 yrs అయినప్పటికీ కేంద్రం పొడిగించే అధికారం కల్పించింది.

» సర్కారియా కమిషన్ సూచనలను అమలుతీరును అధ్యయనం చేయటంతో పాటు 1991 నుండి భారత్‌లో ప్రవేశపెట్టబడిన ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య తీసుకురావల్సిన మార్పులను ఈ కమిషన్ సూచించనున్నది.

## ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం:

- 1973లో పంజాబ్‌కి చెందిన అకాలీదళ్ పార్టీ ఈ తీర్మానం ఆమోదించినది.
- పంజాబ్‌కి సంబంధించిన కొన్ని సమస్యలపై, సిక్కు మతానికి సంబంధించిన కొన్ని అంశాలపై కొన్ని తీర్మానాలు చేస్తూ భారత సమాఖ్యపై మరియు కేంద్ర,రాష్ట్ర సంబంధాలపై కూడా కొన్ని తీర్మానాలు ఆమోదించారు.
- భారత్‌లో అమెరికా తరహా సమాఖ్యను ఏర్పాటు చేయాలి.
- జాతీయ అంతర్జాతీయ ప్రాముఖ్యమున్న కొన్ని విషయాలను కేంద్రానికి కేటాయించి, మిగిలిన అధికారాన్ని మొత్తం రాష్ట్రాలకు కేటాయించాలి.
- రాజ్యాంగంలో పేర్కొన్న అధికారాల పంపిణీని పునర్విభజన చేస్తూ రాష్ట్రాలకు అధిక అధికారాన్ని కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేయాలి.
- ఛండీగఢ్‌ను పూర్తిగా పంజాబ్‌కే కేటాయించాలి.

## పశ్చిమ బెంగాల్ వామపక్ష ప్రభుత్వ తీర్మానం:

- 1977లో మొదటిసారిగా బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిన వామపక్ష ప్రభుత్వం జ్యోతిబసు నేతృత్వంలో కేంద్ర,రాష్ట్ర సంబంధాలపై ఒక తీర్మానాన్ని ఆమోదించినది.
- భారత్‌లో వాస్తవిక సమాఖ్యను ఏర్పాటు చేయాలంటే బలమైన రాష్ట్రాలనేర్పాటు చేయాలి. అందుకుగాను రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలను కల్పించాలి.
- ఎలాంటి ఉపయోగంలేని గవర్నర్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలి.
- 356, 355 & 365 అధికరణలను రాజ్యాంగం నుండి తొలగించాలి.
- సంక్షేమరాజ్య స్థాపనలో రాష్ట్రాల బాధ్యతలు ఎక్కువగా ఉన్నందున రాష్ట్రాలకు ఎక్కువ ఆర్థిక వనరులను సమకూర్చాలి.

# కేంద్ర ప్రభుత్వం

72

» భారత్ 'పార్లమెంటరీ తరహా' విధానాన్ని అనుసరిస్తోంది.
» ఈ పద్ధతిని బ్రిటన్ నుండి గ్రహించారు.
» పార్లమెంటరీ ప్రభుత్వంలో ఇద్దరు అధిపతులుంటారు.

(a) దేశాధిపతి: నామమాత్రపు అధికారి.
Ex: బ్రిటిష్ రాణి, భారత రాష్ట్రపతి.

(b) ప్రభుత్వాధిపతి: వాస్తవ అధికారి. దేశపాలనా వ్యవహారాలన్నీ నిర్వహించుటలో కీలకపాత్ర పోషిస్తారు.

» రాజ్యాంగంలోని V వ భాగం కేంద్రప్రభుత్వం గురించి పేర్కొంటున్నది.

## రాష్ట్రపతి:

» భారత రాష్ట్రపతి దేశ ప్రథమ పౌరుడు.
» భారత రాజ్యాంగాధిపతి.
» భారతదేశ సర్వ సైన్యాధిపతి.

52వ అధికరణ » భారత్‌కు రాష్ట్రపతి ఉండేవారు దేశాధిపతిగా వ్యవహరిస్తారు.

53వ అధికరణ » భారతదేశ పరిపాలన మొత్తం రాష్ట్రపతి పేరుమీద నిర్వహించబడును

* రాష్ట్రపతి దేశ పరిపాలనను స్వయంగా గానీ, ఇతర అధికారుల సహాకారంతోగానీ నిర్వహించవచ్చు.
* దేశపాలన రాష్ట్రపతి పేరుమీద నిర్వహించే పద్ధతి అమెరికా నుండి గ్రహించారు.
* భారత రాష్ట్రపతి సర్వసైన్యాధిపతిగా వ్యవహరిస్తారు.

54వ అధికరణ » భారతదేశం గణతంత్ర రాజ్యమైనందున రాష్ట్రపతి "ఎలక్టోరల్ కాలేజి" చే ఎన్నుకోబడుతారు.

* ఎలక్టోరల్ కాలేజిలో సభ్యులు:

(a) రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు — 233
(b) లోక్‌సభకు ఎన్నికైన సభ్యులు — 543
(c) రాష్ట్రాల్లోని విధానసభకు ఎన్నికైన సభ్యులు & ఢిల్లీ, పాండిచ్చేరి విధాన సభలకు ఎన్నికైన సభ్యులు — 4120

4896

» 1992లో 70వ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి శాసనసభల సభ్యులు కూడా రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటువేసే అవకాశం కల్పించారు.

» రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటువేయు అవకాశం లేనివారు:

(a) రాజ్యసభకు రాష్ట్రపతిచే నియమించబడే సభ్యులు.

(b) లోక్‌సభకు " " ".

(c) విధానసభలకు గవర్నర్లచే " ".

(d) 6 రాష్ట్రాల్లోని విధానపరిషత్‌ల సభ్యులు.

» 'ఎలక్టోరల్ కాలేజి'లో మార్పులు, చేర్పులు చేయాలంటే రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటు చేయగలుగుతుంది.

## 55వ అధికరణ: రాష్ట్రపతిని ఎన్నుకునే పద్ధతి

» భారత రాష్ట్రపతిని 'ఎలక్టోరల్ కాలేజి' సభ్యులు 'నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి'న ఎన్నుకుంటారు.

» రాష్ట్రపతి ఎన్నిక పద్ధతిని మనదేశం ఐర్లాండ్ నుండి గ్రహించినది.

» నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలోని ముఖ్యాంశాలు:

(a) ప్రాధాన్యతననుసరించి సభ్యులు ఓటును వేస్తారు.

(b) సభ్యుల ఓట్లకు విలువ కట్టబడుతుంది.

(c) గెలుపొందే అభ్యర్థి 'కోటా' ఓట్లను (50% కంటే ఎక్కువ ఓట్లు) పొందాల్సి ఉంటుంది.

ఓటు విలువ లెక్కింపు పద్ధతి:—

• రాష్ట్రపతి ఎన్నికల్లో MLAలు, MPల ఓట్లకు ఈ క్రింది విధంగా విలువ కట్టబడుతుంది.

<i> MLA ఓటు విలువ $= \dfrac{\text{రాష్ట్ర జనాభా}}{\text{ఎన్నికైన MLAల సంఖ్య}} \times \dfrac{1}{1000}$

• ఎక్కువ MLA ఓటు విలువ కలిగి ఉన్న రాష్ట్రాలు;

* UP - 208
* తమిళనాడు - 176
* మహారాష్ట్ర - 175

• తక్కువ MLA ఓటు విలువ కలిగి ఉన్న రాష్ట్రాలు;

* సిక్కిం - 7
* అరుణాచలప్రదేశ్ - 8
* నాగాలాండ్ - 9

• AP - MLA ఓటు విలువ = 148

* 1971 జనాభా లెక్కల ఆధారంగా MLAల ఓట్ల విలువ నిర్ణయించబడుతుంది. కారణం రాష్ట్ర శాసనసభలలోని నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ, MLAల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగానే నిర్ణయించారు.

<ii> MP ఓటు విలువ = అన్ని రాష్ట్రాల మొత్తం MLAల ఓట్ల విలువ / ఎన్నికయిన MPల సంఖ్య

* 2007 లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో MP ఓటు విలువ '700' గా నిర్ణయమైనది.
* భారతదేశంలోని 28 రాష్ట్రాల& ఢిల్లీ, పాండిచ్చేరి శాసనసభల సభ్యుల మొత్తం ఓట్ల విలువ రాజ్యసభ, లోకసభలకు ఎన్నికైన MPల ఓట్ల విలువకు దాదాపుగా సమానంగా ఉంటుంది.
* దేశంలోని మొత్తం MLAల ఓట్ల విలువ, MPల మొత్తం ఓట్ల విలువకు సమానంగా ఉండడం మనదేశ 'సమాఖ్య విధానం' ను తెలియజేస్తుంది.

<iii> కోటా = మొత్తం పోలై చెల్లిన ఓట్లు / ఎన్నుకోవాల్సిన సభ్యుల సంఖ్య+1 + 1

* 50% కి మించి ఓట్లను అనగా కోటా ఓట్లను ఏ అభ్యర్థి పొందని సందర్భంలో పోటీలోవున్న చివరి అభ్యర్థియొక్క రెండవ ప్రాధాన్యతా ఓట్లను పోటీలో వున్న ఇతర అభ్యర్థులకు బదిలీ చేస్తారు.
* 1969 లోని రాష్ట్రపతి ఎన్నికల్లో రెండవ ప్రాధాన్యతా ఓట్ల ద్వారా గెలిచినవ్యక్తి — V.V. గిరి
C.D. దేశ్‌ముఖ్ 2వ ప్రాధాన్యతా ఓట్లను బదిలీ చేయుటద్వారా V.V. గిరి గెలుపొందారు.
* అతి తక్కువ మెజార్టీతోనూ, 2వ లెక్కింపు ద్వారా రాష్ట్రపతిగా ఎన్నికైన వ్యక్తి — V.V. గిరి
** భారత రాష్ట్రపతి ఎన్నికను ప్రత్యక్ష పద్ధతిన జరపాలని రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించినవారు — ప్రొ. K.T. షా
** ప్రస్తుతం రాష్ట్రపతిని ఎన్నుకునేటందుకు వినియోగించే పద్ధతి ప్రత్యక్ష ఎన్నికతో సమానమని సమర్థించినవారు — అంబేద్కర్ & నెహ్రూ.

## 56వ అధికరణ: పదవీకాలం

>> రాష్ట్రపతి రాజీనామా చేయని ఎడల, మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించని సందర్భంలో సుప్రీంకోర్టు రాష్ట్రపతి ఎన్నికను కొట్టివేయకున్నచో పదవీకాలం ముగియకముందే అకాలమృతి చెందని ఎడల రాష్ట్రపతి పదవీకాలం 5 సంవత్సరాలు.
* భారత రాష్ట్రపతి రాజీనామా చేసినట్లయితే తన రాజీనామా పత్రాన్ని ఉపరాష్ట్రపతికి ఇవ్వాలి. 1969 లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవీ బాధ్యతల నిర్వహణా చట్టంలో చేయబడిన సవరణలను అనుసరించి రాష్ట్రపతి రాజీనామా చేసినప్పుడు ఒకవేళ ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉన్నట్లయితే ఆ రాజీనామాను S.C ప్రధాన న్యాయమూర్తికి అందించాలి

* రాష్ట్రపతి రాజీనామా చేసినపుడు ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉన్నపుడు ఉపరాష్ట్రపతిని ఉద్దేశిస్తూ రాజీనామా పత్రాన్ని రూపొందించాలి. దాని యొక్క ప్రతులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి మరియు ప్రధానమంత్రికి పంపాల్సి ఉంటుంది.

## 57వ అధికరణ:

» రాష్ట్రపతి పదవికి ఒక వ్యక్తి ఎన్నిసార్లైనా పోటీ చేయవచ్చు.

* భారత మొదటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ మాత్రమే రెండుసార్లు పదవిని నిర్వహించారు, 3వ సారి పోటీ చేయకుండా ఒక సాంప్రదాయాన్ని నెలకొల్పారు.

## 58వ అధికరణ: అర్హతలు

» భారత పౌరుడై ఉండాలి.

CITY XEROX
1-10 2?/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

» 35 సం.ల వయస్సు కలిగివుండాలి.

» పార్లమెంటుకు ఎన్నికయ్యే అర్హత ఉండాలి.

» కేంద్ర, రాష్ట్రాల్లో ఆదాయాన్నిచ్చే ఉద్యోగాలు చేయరాదు.

* ఉపరాష్ట్రపతి, గవర్నర్లు, కేంద్ర రాష్ట్ర మంత్రులు, MPలు, MLAలు ఆదాయాన్నిచ్చే ఉద్యోగాలు చేసేవారుగా పరిగణించబడరు.

* భారత రాష్ట్రపతి ఎన్నిక భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చట్టం — 1952 ను అనుసరించి జరుగుతున్నది.

* ఇతర అర్హతలను నిర్ణయించే అధికారం పార్లమెంటుకు కలదు.

⊛ రాష్ట్రపతిగా పోటీ చేసే అభ్యర్థిని కనీసం 50 మంది 'ఎలక్టోరల్ కాలేజ్' సభ్యులు ప్రతిపాదించి మరో 50 మంది బలపరచాలి.

⊛ రాష్ట్రపతిగా పోటీ చేయు అభ్యర్థి 15,000/- డిపాజిట్ చెల్లించాలి.

* రాష్ట్రపతిగా పోటీ చేసిన వ్యక్తులు తమ డిపాజిట్ పొందాలంటే కనీసం 1/6 వంతు ఓట్లను పొందాలి.

## 59వ అధికరణ: జీతభత్యాలు

» రాష్ట్రపతి వేతనాన్ని పార్లమెంటు నిర్ణయిస్తుంది.

» కేంద్ర సంఘటిత నిధి నుండి వేతనం చెల్లించబడుతుంది.

» IT పరిధిలోకి రాదు.

» రాష్ట్రపతి జీతభత్యాలపై పార్లమెంటులో కూడా ఓటింగ్ ను పెట్టరాదు.

» ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించినపుడు x జీతంలో కోత విధించరాదు.

» ప్రస్తుతం భారత రాష్ట్రపతి నెలసరి వేతనం :- 1,50,000/-

» భారత రాష్ట్రపతి నివాస భవనం పేరు "రాష్ట్రపతి భవన్". ఇక్కడే ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మొఘల్ గార్డెన్స్ కలదు.

» రాష్ట్రపతి భవనానికి రూపకల్పన చేసినది — ఎడ్వర్డ్ లటియన్స్

» రాష్ట్రపతికి హైదరాబాద్‌లోని బొలారంలో శీతాకాల విడిది, సిమ్లాయందు వేసవివిడిది కలదు

## 60వ అధికరణ: ప్రమాణ స్వీకారం

» S.C. ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో రాష్ట్రపతి ప్రమాణం చేస్తారు. ప్రధాన న్యాయమూర్తి లేనట్లయితే సీనియర్ న్యాయమూర్తి ప్రమాణం చేయిస్తారు.

* ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతి పదవి బాధ్యతలు నిర్వహించే సందర్భంలో కూడా S.C ప్రధానన్యాయమూర్తి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయాలి.

## 61వ అధికరణ: మహాభియోగ తీర్మానం

» రాష్ట్రపతిని దేశద్రోహం, రాజ్యాంగ ధిక్కరణ కారణాలపై మహాభియోగ తీర్మానం ద్వారా పదవినుండి తొలగించవచ్చు. ఈ తీర్మానాన్ని పార్లమెంటు ఆమోదించాలి.

» రాష్ట్రపతిని పదవినుండి తొలగించే పద్ధతిని అమెరికానుండి గ్రహించారు.

» ఈ తీర్మానాన్ని రాజ్యసభలోగానీ, లోకసభలోగానీ ప్రవేశపెట్టవచ్చును.

» ఈ తీర్మానాన్ని ఏ సభలో ప్రవేశపెట్టాలన్నా ఆ సభలోని $\frac{1}{4}$ వంతు మంది సభ్యుల సంతకాలతో కూడిన నోటీసును 14 రోజుల ముందు ఆ సభాధిపతికి అందించాలి.

» తీర్మానం ప్రవేశపెట్టబడిన సభ 2/3 మెజార్టీతో ఆమోదించినప్పుడు ఆ తీర్మానాన్ని రెండవ సభకు పంపిస్తారు.

» రెండవ సభ మహాభియోగ తీర్మానాన్ని సభ మొత్తంగాగానీ, సభచే నియమించబడిన కమిటీగానీ విచారిస్తుంది.

» విచారణ సందర్భంగా రాష్ట్రపతి స్వయంగా గానీ లేక వారి ప్రతినిధి ద్వారా గాని తన వాదనను వినిపించుకోవచ్చు.

» రెండవ సభకూడా 2/3 వంతు మెజార్టీతో ఆ తీర్మానం ఆమోదించిన-చో రాష్ట్రపతి ఆ నాటినుండి పదవిని కోల్పోతారు.

* 2/3 వంతు మెజార్టీ అనగా సభకు మెజార్టీ సభ్యులు హాజరై ఓటువేసినవారిలో 2/3 వంతు మెజార్టీగా పరిగణించాలి. ఖాళీలను పరిగణించరు.

* రాష్ట్రపతిచే నియమించబడ్డ సభ్యులుకూడా మహాభియోగ తీర్మానం ఓటింగ్‌లో పాల్గొనవచ్చు.

* తీర్మానం ప్రవేశపెట్టబడిన సభ తిరస్కరించిన-చో ఆ తీర్మానాన్ని రెండవ సభలో ప్రవేశపెట్టుటకు అవకాశం లేదు.

* ఒకసభ ఆమోదించి మరోసభ తిరస్కరించినపుడు తీర్మానం వీగిపోతుంది.
* భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనపుడు సంయుక్త సమావేశానికి అవకాశం లేదు.
* భారతదేశంలో నేటి వరకూ ఏ రాష్ట్రపతిపైనా ఈ తీర్మానం ఆమోదింపబడలేదు.
* 1971 లో వి.వి. గిరిపై మొదట ఈ తీర్మానం ప్రవేశపెట్టి తర్వాత విరమించుకున్నారు.

## 62వ అధికరణ:

>> భారత రాష్ట్రపతి పదవి ఏ కారణం చేత ఖాళీ అయినా, 6 నెలల్లోగా ఎన్నిక జరపాలి.

* భారత రాష్ట్రపతి పదవీకాలం ముగియటానికి 15 రోజులు ముందు నుండే నూతన రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియను ప్రారంభిస్తారు.

## ఎన్నిక – వివాదాలు:

>> 71 వ అధికరణ: రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల ఎన్నిక వివాదాల్ని సుప్రీంకోర్టు పరిష్కరిస్తుంది.

>> డా. వి. యన్. ఖరే Vs Union of India వ్యాజ్యంలో S.C 1957, 1974 లో రెండు ముఖ్యమైన తీర్పునిచ్చింది.

>> రాష్ట్రపతి ఎన్నికల వివాదంపై S.C లో పిటిషన్ వేయాలంటే పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థిగానీ లేక 'ఎలక్టోరల్ కాలేజ్' సభ్యుడైనా గానీ ఉండాలి.

>> ఎన్నికలు ముగిసిన 30 రోజుల్లోగా పిటిషన్ దాఖలు చేయాలి.

>> రాష్ట్రపతి ఎన్నిక వివాదంపై S.C లో దాఖలు చేసే పిటిషన్ పై కనీసం 20 మంది 'ఎలక్టోరల్ కాలేజ్' సభ్యులు సంతకాలు చేయాలి.

>> 'ఎలక్టోరల్ కాలేజ్' లో ఏవైనా ఖాళీలున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించవచ్చునని S.C డా. ఖరే పిటిషన్ పై తీర్పునిచ్చింది.

* తన ఎన్నికపై తలెత్తిన వివాదంపై S.C కు స్వయంగా హాజరై తన వాదనను వినిపించుకున్న రాష్ట్రపతి — వి.వి. గిరి

~~=> రాష్ట్రపతి ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది.~~

=> రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఒకసారి లోక్‌సభ సెక్రటరీ జనరల్, మరోసారి రాజ్యసభ సెక్రటరీ జనరల్ వ్యవహరిస్తారు.

=> 2007 లో రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా లోక్‌సభ సెక్రటరీ జనరల్ P.D.T. ఆచారి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు.

## భారత రాష్ట్రపతి అధికారాలు:

రాష్ట్రపతి అధికారాలను 2 రకాలుగా వర్గీకరించవచ్చు. 75

I. సాధారణ అధికారాలు

II. అత్యవసర అధికారాలు

### I. సాధారణ అధికారాలు :-

కార్యనిర్వహణాధికారాలు:

» 53 వ అధికరణ – దేశ పరిపాలన మొత్తం రాష్ట్రపతి పేరుమీద నిర్వహించబడును.

* రాష్ట్రపతి మనదేశ పరిపాలనను స్వయంగాగానీ, ఇతర అధికారుల సహాయంతోగానీ నిర్వహించవచ్చును.

» 74(1) అధికరణ – దేశ పరిపాలనా నిర్వహణలో రాష్ట్రపతికి సలహాలను, సహాయాన్ని అందించుటకు ప్రధానమంత్రి అధ్యక్షతన కేంద్ర మంత్రిమండలి ఉంటుంది.

» 75(1) అధికరణ – ప్రధానమంత్రిని, వారి సలహామేరకు ఇతర మంత్రుల్ని నియమిస్తారు.

» 76 వ అధికరణ – కేంద్ర ప్రభుత్వ ప్రధాన న్యాయసలహాదారుడైన అటార్నీ జనరల్ను రాష్ట్రపతి నియమిస్తారు.

» 124 వ అధికరణ – సుప్రీంకోర్టు ప్రధాన, ఇతర న్యాయమూర్తులను నియమిస్తారు.

» 217 వ అధికరణ – హైకోర్టుల ప్రధాన, ఇతర న్యాయమూర్తులనూ;

» 155 వ అధికరణ – రాష్ట్రాలలో గవర్నర్లనూ;

» 239 వ అధికరణ – కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు(పాలకులను);

» 315 వ అధికరణ – అఖిల భారత సర్వీసుల ఉద్యోగుల్ని ఎంపిక చేసే UPSC మరియు ఉమ్మడి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు చేయడం;

» 324 వ అధికరణ – కేంద్ర ఎన్నికల సంఘంలోని ప్రధాన & ఇతర అధికారులనూ;

» 148 వ అధికరణ – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చులనూ, ఖాతాలనూ తనిఖీ చేసే Comptroller & Auditor Generals నూ;

» 280 వ అధికరణ – కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆదాయాన్ని పంపిణీ చేసే ఫైనాన్స్ కమీషన్ నూ;

» 262 వ అధికరణ – కేంద్ర జలవనరుల సంఘాన్ని;

» 263 వ అధికరణ – అంతర్ రాష్ట్ర కౌన్సిల్ ఏర్పాటు;

» 338 వ అధికరణ – జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ ఏర్పాటు.

» 338(A) అధికరణ — జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ ఏర్పాటు;

» 340వ అధికరణ — దేశంలోని వెనుకబడిన తరగతుల (OBCల) స్థితిగతులను అధ్యయనం చేయుటకు వెనుకబడిన తరగతుల కమీషన్ ఏర్పాటు; మొదలయినవి కార్య నిర్వహణాధికారాలు.

శాసనాధికారాలు;

భారత రాష్ట్రపతి పార్లమెంటు సభ్యులు కాకపోయినప్పటికీ పార్లమెంటులో భాగంగానే పరిగణిస్తారు.

» 79వ అధికరణ — పార్లమెంటు అనగా రాజ్యసభ,
లోక్‌సభ మరియు
రాష్ట్రపతి.

» 111వ అధికరణ — రాష్ట్రపతి యొక్క ఆమోదంతోనే పార్లమెంటు రూపొందించిన బిల్లులు చట్టాలుగా మారుతాయి.

» 85వ అధికరణ — పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసే అధికారముగా వాయిదా వేసే అధికారం & లోక్‌సభను రద్దుచేసే అధికారం రాష్ట్రపతికి కలవు.

» 80వ అధికరణ — రాష్ట్రపతి రాజ్యసభకు 12మంది సభ్యులను నియమిస్తారు.

» 331వ అధికరణ — లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో-ఇండియన్లను నియమిస్తారు.

» 108వ అధికరణ — ఉభయసభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడం.

» 86,87 అధికరణలు — రాష్ట్రపతి ~~సభ~~ ఉభయసభలకు విడివిడిగానూ, ప్రత్యేకంగానూ సందేశాలను పంపవచ్చును.

» లోక్‌సభ కొత్తగా ఏర్పడిన సందర్భంలో తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రోటెం స్పీకర్‌ను రాష్ట్రపతి నియమిస్తారు.

» 103వ అధికరణ — పార్లమెంటు సభ్యులను అనర్హులుగా ప్రకటించే అధికారం కలదు.

» 123వ అధికరణ — పార్లమెంటు సమావేశంలో లేనప్పుడు రాష్ట్రపతి ఆర్డినెన్సులను జారీ చేస్తారు. ఈ ఆర్డినెన్సులకు సాధారణ చట్టాలకున్నంత విలువ ఉంటుంది.

వీటో అధికారాలు;

» 'వీటో' అనగా తిరస్కరించుట, నిరోధించుట లేక నిలుపుదల చేయుట.

» కేంద్ర మంత్రి మండలి, పార్లమెంటు ఆమోదించి పంపిన బిల్లుల విషయంలో రాష్ట్రపతి '3' రకాలైన వీటో అధికారాలను కలిగివుంటారు.

1. Absolute వీటో:

* కేంద్ర మంత్రిమండలి లేదా పార్లమెంటు ఆమోదించి పంపిన బిల్లులకు రాష్ట్రపతి తన ఆమోదం తెలపకుండా కారణంతోగానీ, కారణం లేకుండాగానీ

తిరస్కరించుటను "Obsolute వీటో" అంటారు.

* రాష్ట్రపతి యొక్క వీటోను పార్లమెంటు లేదా మంత్రిమండలి రద్దు చేయవచ్చు. అనగా అదే బిల్లును సవరణలతోగాని, మార్పులు లేకుండాగానీ రెండవసారి ఆమోదించి రాష్ట్రపతికి పంపినప్పుడు తప్పనిసరిగా బిల్లును ఆమోదించాలి.

* రాష్ట్రాల శాసన సభలు ఆమోదించి పంపిన బిల్లులను గవర్నర్లు రాష్ట్రపతి పరిశీలనకై పంపినచో రాష్ట్రపతి తిరస్కరించవచ్చు. బిల్లును రెండవసారి ఆమోదించి రాష్ట్రపతికి పంపినప్పుడు కూడా వారు దానిని తప్పనిసరిగా ఆమోదించాల్సిన అవసరం లేదు.

2. Suspensive వీటో:

* పార్లమెంటు లేదా కేంద్రమంత్రిమండలి యొక్క బిల్లులకు రాష్ట్రపతి తన ఆమోదం తెల్పకుండా అనేక సవరణలు, సలహాలు, సూచనలనూ చేస్తూ పునః పరిశీలనకై తిరిగి వెనుకకు పంపడమే "సస్పెన్సివ్ వీటో".

* పార్లమెంటు ఒకసారి ఆ బిల్లుని ఆమోదించుటం ద్వారా రాష్ట్రపతి యొక్క వీటో అధికారాన్ని రద్దు చేయవచ్చును.

* అబ్దుల్ కలాంగారు 2006 లో లాభదాయక పదవులు (లాభదాయక పదవులు) బిల్లు విషయంలో తన సస్పెన్సివ్ వీటోను వినియోగించారు.

3. పాకెట్ వీటో:

* "పార్లమెంటు లేదా కేంద్రమంత్రిమండలి యొక్క బిల్లుల విషయంలో రాష్ట్రపతి తన ఆమోదాన్ని తెల్పకుండా లేక తిరస్కరించకుండా అనగా ఎలాంటి నిర్ణయం తెల్పకుండా బిల్లులను తన దగ్గర అట్టిపెట్టుకోవడం".

Ex: 1986 లో భారత రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ పోస్టల్ బిల్లు విషయంలో తన పాకెట్ వీటోను వినియోగించారు.

క్వాలిఫైడ్ వీటో:

* భారత రాష్ట్రపతికి ఈ అధికారం లేదు.

* అమెరికా అధ్యక్షునికి ఈ వీటో అధికారం కలదు. అనగా అమెరికా అధ్యక్షుడు వీటో చేసిన అంశాన్ని నిర్ణీత గడువు (10 రో.) లోగా 2/3 వంతు ప్రత్యేక మెజార్టీతో మాత్రమే రద్దు చేయాల్సి వుంది.

రాష్ట్రపతి వీటో చేయలేని అంశాలు:

(a) రాజ్యాంగ సవరణ బిల్లులు; (d) ఆస్తుల జాతీయం బిల్లులు;

(b) ఆర్థిక బిల్లులు;

(c) రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లులు;

* పార్లమెంటు లేదా కేంద్రమంత్రిమండలి ఆమోదించి పంపిన బిల్లులకు రాష్ట్రపతి ఎంతకాలంలోగా తన ఆమోదాన్ని తెలపాలనే విషయం రాజ్యాంగంలో ప్రస్తావించబడలేదు.

ఆర్థిక అధికారాలు:

» 112వ అధికరణ — బడ్జెటను రాష్ట్రపతి అనుమతితోనే లోకసభలో ప్రవేశపెట్టాలి.

» 110వ అధికరణ — ఎలాంటి ఆర్థిక బిల్లులనైనా రాష్ట్రపతి అనుమతితోనే పార్లమెంటులో ప్రవేశపెట్టాలి.

» 267వ అధికరణ — కేంద్ర ఆగంతుక నిధి రాష్ట్రపతి అధీనంలోనే ఉంటుంది.

» 151వ అధికరణ — CAG కేంద్రప్రభుత్వ ఖర్చులు, ఖాతాలకు సంబంధించిన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది. రాష్ట్రపతి దాన్ని పార్లమెంటు ముందుంచుతారు.

» విదేశీ ఋణాలను సేకరించేటప్పుడు రాష్ట్రపతి అనుమతి తప్పనిసరి.

» 31(A) అధికరణ — ఆస్తుల జాతీయీకరణకు సంబంధించిన బిల్లులను రాష్ట్రపతి అనుమతితోనే పార్లమెంటులోనూ & శాసనసభల్లోనూ ప్రవేశపెట్టాలి.

న్యాయపరమైన అధికారాలు:

» S.C & H.C ల యొక్క న్యాయమూర్తులను నియమించడం, హైకోర్టు న్యాయమూర్తులను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయడం వంటి పాలనాధికారాలతో పాటు భారత రాష్ట్రపతి కొన్ని న్యాయాధికారాలనూ కలిగివున్నారు.

» 72వ అధికరణ — రాష్ట్రపతి 5 రకాల న్యాయాధికారాలు నిర్వహిస్తున్నారు.

» ఉన్నత న్యాయస్థానాలు విధించిన శిక్షల విషయంలో 5 రకాలైన నిర్ణయాలు తీసుకోవచ్చు.

పార్డన్ — "ఉన్నత న్యాయస్థానాలు విధించిన శిక్షలను రద్దుచేసి క్షమాభిక్ష ప్రసాదించడం."

కమ్యుటేషన్ — "న్యాయస్థానాలు విధించిన ఒక రకమైన శిక్షను మరొక రకమైన శిక్షగా మార్పుచేయడమే కమ్యుటేషన్".

ఉదా: రాజీవ్‌గాంధీ హత్యకేసులో నిందితురాలు నళినికి వేసిన ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు.

రెమిషన్ — "శిక్ష రకంలో మార్పులేకుండా శిక్షాకాలంలో మార్పుచేసి తగ్గించడం."

రెస్పైట్ — "శిక్షాకాలంలో మార్పులేకుండా శిక్షా రకంలో మార్పుచేయడం".

ఉదా: తీవ్ర అస్వస్థతకు గురైన సందర్భం, మతిస్థిమితం కోల్పోవడం, గర్భిణీల విషయంలో అనగా ప్రత్యేక కారణాలతో కఠిన శిక్షలను సాధారణ శిక్షగా మార్పుచేయడం.

రిప్రైవ్ [రిప్రీ ] — "శిక్షయొక్క అమలును వాయిదా వేయడం"

రాష్ట్రపతి లేదా గవర్నర్లముందు క్షమాభిక్ష పిటిషన్ పెండింగ్‌లోవున్న సందర్భంలో శిక్ష అమలును తాత్కాలికంగా వాయిదా వేస్తారు.

ఉదా:- పార్లమెంటు దాడి కేసులో అఫ్జల్ గురుకి విధించబడిన ఉరిశిక్షను వాయిదా వేయడం జరిగింది.

* పైన పేర్కొన్న న్యాయాధికారాలను రాష్ట్రపతి కేంద్రమంత్రి మండలి యొక్క సలహా మేరకు నిర్వహిస్తారు.
* ఉరిశిక్ష విషయంలో క్షమాభిక్ష పెట్టే అధికారం రాష్ట్రపతికి మాత్రమే కలదు.
* సైనిక న్యాయస్థానాలు విధించే శిక్షలలో నిర్ణయాలు చేసే అధికారం రాష్ట్రపతికే కలదు.
* రాష్ట్రపతి, గవర్నర్ల యొక్క క్షమాభిక్ష నిర్ణయాలపై న్యాయవ్యవస్థ పునఃసమీక్షించవచ్చునని AP కి చెందిన గౌరు వెంకటరెడ్డి కేసులో అర్జిత్ పసాయత్ [కేసులో] నేతృత్వంలోని సుప్రీంకోర్టు బెంచ్ 2006 లో తీర్పునిచ్చింది.
  - ఈ కేసులో S.C "క్షమాభిక్ష అధికారాలను కుల, మత, రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయరాదు. క్షమాభిక్ష ప్రసాదించేటప్పుడు బాధితుల కుటుంబాల యొక్క మనోభావాలను కూడా పరిగణించాలి" అని పేర్కొన్నది.

## దౌత్యపరమైన అధికారాలు:

» మనదేశ అభివృద్ధిలో ఇతర దేశాల సహాయం ఆర్జించుటకోసం విదేశాలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పడానికి విదేశాలలో నియమింపబడే దౌత్యవేత్తలను, రాయబారులను రాష్ట్రపతి నియమిస్తారు.

» విదేశీ రాయబారులను మనదేశంలోకి అనుమతించేది రాష్ట్రపతి మాత్రమే. మనదేశ ప్రయోజనాలకు భంగం కలిగించే విదేశీ రాయబారులను మరియు దౌత్యవేత్తలను మనదేశంనుండి బహిష్కరించే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది.

రాయబారులు [హైకమీషనర్] - కామన్‌వెల్త్ దేశాలలో భారత ప్రతినిధి
దౌత్యవేత్తలు [Diplomats] - ఇతర దేశాలలో భారత ప్రతినిధి

## సైనిక అధికారాలు:

» భారత రాష్ట్రపతి సర్వసైన్యాధ్యక్షులుగా వ్యవహరిస్తారు.
» రాష్ట్రపతి త్రివిధ దళాధిపతులను నియమిస్తారు.
» విదేశాలతో యుద్ధాన్ని ప్రకటించునది, విరమించునది రాష్ట్రపతి మాత్రమే.
» విదేశాలతో శాంతి ఒప్పందం కు రాష్ట్రపతి పేరుమీదనే జరుగుతుంది.

## ఇతర అధికారాలు:

>> 361 వ అధికరణ – భారత రాష్ట్రపతికి ప్రత్యేక మినహాయింపులు మరియు ప్రత్యేక ప్రతిపత్తులు కల్పించబడతాయి.

>> రాష్ట్రపతి పదవిలో ఉండగా వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులూ నమోదు చేయరాదు.

>> రాష్ట్రపతి పదవిలో ఉండగా అరెస్టు చేయరాదు.

>> రాష్ట్రపతిపై సివిల్ కేసులు నమోదు చేయాలంటే 2 నెలల ముందు నోటీసివ్వాలి.

>> రాష్ట్రపతి పదవిలో ఉండగా తీసుకొనబడిన నిర్ణయాలపై ఏ న్యాయస్థానంలోనూ అనగా వారి అధికార పరిధిని ప్రశ్నించరాదు.

>> రాష్ట్రపతి ఈ క్రింది అధికారులను నియమిస్తారు.

- జాతీయ మానవ హక్కుల సంఘం ఛైర్మన్, సభ్యులు;
- సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్స్‌ను;
- సమాచార హక్కు చట్టానికి చెందిన కమీషనర్స్;
- పరిపాలనా ట్రిబ్యునళ్ల ఛైర్మన్ & ఇతర సభ్యులను;
- PTI [Press Trust of India] ఛైర్మన్‌ను;
- ప్రసార భారతి ఛైర్మన్;
- TRAI ఛైర్మన్;
- Railway Board, Staff Selection Commission ఛైర్మన్లు.
- రాష్ట్రాల ఎన్నికల కమీషనర్లు, రాష్ట్ర ప్ర. పబ్లిక్ సర్వీస్ కమీషన్స్ ఛైర్మన్, సభ్యులు;
- రాష్ట్రాల లోకాయుక్తలను తొలగించడం.

>> NHRC నివేదికను, CAG నివేదికలను రాష్ట్రపతికి సమర్పిస్తాయి.

>> ~~UPSC, SC ST కమీషన్లు, ఆర్థిక సంఘాలు తమ నివేదికలు రాష్ట్రపతికి సమర్పిస్తాయి.~~

>> పై నివేదికలన్నింటినీ పార్లమెంటు ముందు ఉంచే బాధ్యత రాష్ట్రపతిదే.

# రాష్ట్రపతి అత్యవసర అధికారాలు

[18వ భాగం: 352-360 అధికరణాలు] 78

» భారత రాజ్యాంగం అత్యవసర అధికారాలను భారతప్రభుత్వ చట్టం-1935 నుండి గ్రహించినది.

» అత్యవసర పరిస్థితి విధించినపుడు పాటించే పద్ధతుల్ని జర్మనీనుండి గ్రహించారు.

» అత్యవసర పరిస్థితి కాలంలో రాష్ట్రపతి ప్రా.హ.లను సస్పెండ్ చేయు పద్ధతిని జర్మనీనుండి, జీవించే హక్కును రద్దు చేయకుండే పద్ధతిని జపాన్ నుండి గ్రహించారు.

» భారత రాష్ట్రపతి '3' రకాల అత్యవసర అధికారాలను కలిగివున్నారు.

## (a) జాతీయ అత్యవసర పరిస్థితి:

» 352వ అధికరణ - రాష్ట్రపతి అత్యవసర పరిస్థితి ప్రకటన చేస్తారు.

» విదేశీ దురాక్రమణ జరిగినపుడు, యుద్ధ పరిస్థితులు నెలకొన్నపుడు, అదేవిధంగా అంతరంగిక అల్లకల్లోల పరిస్థితుల దృష్ట్యా జాతీయ అత్యవసర పరిస్థితి విధిస్తారు.

» 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా జనతాప్రభుత్వం 'అల్లకల్లోల పరిస్థితులు' అనే పదానికి బదులుగా 'సాయుధ తిరుగుబాటు' అనే పదాన్ని చేర్చినది.

» పై కారణాలను గురించి రాష్ట్రపతికి కేంద్ర మంత్రిమండలి ఒక లిఖితపూర్వక సలహాను ఇస్తూ జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించాలని కోరవచ్చును.

» 44వ సవరణ ద్వారా "కేబినెట" అనే పదాన్ని 352 అధికరణలో మొదటిసారిగా చేర్చారు.

» "లిఖితపూర్వక సలహా" అనే పదాన్ని ఈ సవరణద్వారానే చేర్చారు.

» రాష్ట్రపతి చేసిన ప్రకటనను ఉభయసభలు 1 నెలలోగా ఆమోదించాలి.

* గతంలో పార్లమెంటు 2 నెలల్లోగా ఆమోదాన్ని తెలపాల్సివుండగా, 44వ సవరణ ద్వారా ఆ కాలాన్ని ఒక నెలకు కుదించారు.

» ఉభయసభలు వేర్వేరుగా 2/3 వంతు ప్రత్యేక మెజార్టీతో ఆమోదించాలి.

* 2/3 వంతు ప్రత్యేక మెజార్టీ అనే అంశాన్ని కూడా 44వ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చారు.

» రాష్ట్రపతి అత్యవసర పరిస్థితి ప్రకటించిన కాలంలో ఒకవేళ లోక్‌సభ రద్దయి ఉన్నట్లయితే దానిని రాజ్యసభ తప్పనిసరిగా ఆమోదించాలి. నూతన లోక్‌సభ ఏర్పడినతర్వాత ఆ సభ మొదటి సమావేశ తేదీనుండి 30 రోజుల్లోగా ఆమోదించాలి.

» రాష్ట్రపతి ప్రకటనను ఆమోదించే విషయంలో ఉభయసభల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు అత్యవసర పరిస్థితి రద్దవుతుంది.

» ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనపుడు ఉభయ సభల సంయుక్త సమావేశానికి అవకాశం లేదు.

**అత్యవసర పరిస్థితి రద్దయ్యే పద్ధతి:—**

» జాతీయ అత్యవసర పరిస్థితి కాలపరిమితి 6 నెలలు.

» 6 నెలలు ముందే రాష్ట్రపతి రద్దు చేయవచ్చును.

» పార్లమెంటు మరొక తీర్మానాన్ని ఆమోదించటం ద్వారా మరో 6 నెలలు పొడిగించవచ్చు.

» అత్యవసర పరిస్థితికి గరిష్ట కాలపరిమితి లేదు. పార్లమెంటు తీర్మానంతో ఎంతకాలమైనా పొడిగించవచ్చు.

» రాష్ట్రపతి ఒక ప్రకటన ద్వారా ఎప్పుడైనా రద్దుచేయవచ్చును.

» పార్లమెంటు ఒక సాధారణ తీర్మానం ద్వారా ఎప్పుడైనా రద్దుచేయవచ్చును.

» 44వ సవరణను అనుసరించి లోకసభలోని 1/10 వంతు సభ్యుల సంతకాలతో అత్యవసర పరిస్థితి రద్దుకోరుతూ ఒక నోటీసును లోక్‌సభ స్పీకరకు లేదా రాష్ట్రపతికి అందజేయవచ్చును.

» 14 రోజుల ముందు ఇచ్చే ఈ నోటీసును అనుసరించి లోకసభ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి సాధారణ మెజార్టీతో ఈ తీర్మాన ఆమోదంతోనైనా రద్దుచేయవచ్చును.

**అత్యవసర పరిస్థితి కాలంలో సంభవించే మార్పులు:—**

» రాష్ట్ర జాబితాతో సహా అన్ని జాబితాల్లోని అంశాలపై కేంద్రమే శాసనాలు చేస్తుంది.

» 358 వ అధికరణ — 19 వ అధికరణ వెంటనే సస్పెండ్ అవుతుంది.

» 359 వ అధికరణ — రాష్ట్రపతి 20, 21 లను మినహాయించి మిగిలిన ప్రాథమిక హక్కులన్నింటినీ తాత్కాలికంగా సస్పెండ్ చేయవచ్చు.

» హక్కుల అమలు విషయంలో రిట్లను జారీచేసే S.C, H.C అధికారాలపై చట్టబద్ధ పరిమితులు విధించవచ్చు.

» లోకసభ పదవీకాలాన్ని, రాష్ట్రాల శాసనసభల పదవీకాలాన్ని అదనంగా ఒక సంవత్సరంపాటు పొడిగించవచ్చును.

» జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో రూపొందించిన చట్టాలు అత్యవసర కాలం ముగిసిన తర్వాత 6 నెలలవరకూ అమలులో ఉంటాయి. ఒకవేళ పార్లమెంటు వాటిని మధ్యలోనే రద్దుచేయవచ్చు. లేకుంటే 6 నెలల తర్వాత అవే రద్దయిపోతాయి.

అత్యవసర పరిస్థితులు విధించిన సందర్భాలు:

I. 1962లో చైనాతో యుద్ధం సందర్భంగా నెహ్రూ ప్రభుత్వ కాలంలో; 7?
ఈ పరిస్థితి 1967 వరకూ కొనసాగింది.

* 1965లో పాకిస్తాన్‌తో యుద్ధం సందర్భంగా మనదేశంలో ప్రత్యేకంగా అత్యవసర పరిస్థితి విధించలేదు.

II. 1971లో బంగ్లాదేశ్ ఆవతరణ సందర్భంలో పాకిస్తానతో యుద్ధం; ఇందిరాగాంధీ ప్రభుత్వం మనదేశంలో రెండవ సారి అత్యవసర పరిస్థితి విధించగా, ఇది 1977 వరకూ కొనసాగింది.

III. 1975లో ఇందిరాగాంధీ ప్రభుత్వం అంతరంగిక భద్రత పేరుతో అత్యవసర పరిస్థితిని విధించినది. * 1975 నుండి 1977 వరకు మన దేశంలో రెండు కారణాలచే జాతీయ అత్యవసర పరిస్థితులు అమల్లో వుండటం గమనార్హం.

(b) రాజ్యాంగ అత్యవసర పరిస్థితి:

356 వ అధికరణ:—

» ఒక రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైనప్పుడు ఈ పరిస్థితిని విధిస్తారు.

» రాజ్యాంగ అత్యవసర పరిస్థితిని 'రాష్ట్రపతి పాలన' లేదా 'కేంద్రపాలన' అని కూడా అంటారు

» రాజ్యాంగ యంత్రాంగ వైఫల్యమనగా:

(i) శాంతి భద్రతలు క్షీణించటం,
(ii) రాష్ట్రప్రభుత్వాలు తరచుగా పడిపోవడం,
(iii) ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడకపోవడం,
(iv) ప్రభుత్వమే ఏర్పడకపోవడం,
(v) ప్రభుత్వం పనిచేయకపోవటం,

---

(vi) 365 వ అధికరణ — కేంద్రం యొక్క ఆదేశాల్ని రాష్ట్రాలు పాటించక పోవడం.

» గవర్నర్ పంపే నివేదికను అనుసరించి రాష్ట్రపతి కేంద్ర మంత్రి మండలిని సంప్రదించి ఈ అత్యవసర పరిస్థితిని విధించవచ్చు.

» కేంద్ర మంత్రి మండలి సలహానుసరించి కూడా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవచ్చును.

» కేంద్ర మంత్రి మండలి సలహాను రాష్ట్రపతి పునః పరిశీలనకై వెనుకకు పంపవచ్చును.

Ex: 1997 లో U.P లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వం రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించాలని UDF ప్రభుత్వం యొక్క సిఫారసును K.R. నారాయణన్ వెనక్కి పంపినారు. UDF — United Democratic Front (మూడో కూటమి).

» రాష్ట్రపతి పాలన విధిస్తూ రాష్ట్రపతి ప్రకటనను ఉభయసభలు (పార్లమెంటు) సాధారణ మెజార్టీతో ఆమోదించాలి.

» రాజ్యసభ, లోక్‌సభల్లో ఏ ఒక్క సభ రాష్ట్రపతి ప్రకటనను ఆమోదించకపోయినా రాష్ట్రపతి పాలనా ప్రకటన రద్దవుతుంది.

Ex: బీహార్‌లో విధించబడ్డ రాష్ట్రపతి పాలనను లోక్‌సభ ఆమోదించి, రాజ్యసభ తిరస్కరించుట వలన 2000 సం.లో రద్దుగావించబడిన రబ్రీదేవి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి పునః ప్రతిష్టించవలసి వచ్చింది.

» ఉభయసభల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయినప్పుడు సంయుక్త సమావేశానికి అవకాశం లేదు.

కాలపరిమితి :-

» ఒక రాష్ట్రంలో విధించబడ్డ రాష్ట్రపతి పాలన యొక్క కాలపరిమితి 6 నెలలు.

» పార్లమెంటు మరో తీర్మానం ఆమోదించుట ద్వారా ఇంకొక 6 నెలలు పొడిగించవచ్చు.

» రాష్ట్రపతి పాలనకు గరిష్ట కాల పరిమితి 3 సం.లు.

» 44వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చబడిన నిబంధనను అనుసరించి ఒక సంవత్సరం తర్వాత రాష్ట్రపతి పాలన పొడిగించాలంటే ఈ క్రింది అంశాలు(సందర్భాల్లో సాధ్యం).

(a) దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు;

(b) ఎన్నికల సంఘం ఆ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించలేమని ధృవీకరించినప్పుడు;

(c) 3 సం.ల తర్వాత కూడా రాష్ట్రపతిపాలన పొడిగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి.

Ex: 59, 64 రాజ్యాంగ సవరణల ద్వారా పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన 5 సం.వరకు పెంచారు.

» రాష్ట్రపతి ఒక సాధారణ ప్రకటన ద్వారా అత్యవసర పరిస్థితిని రద్దు చేయవచ్చు.

» పార్లమెంటు సాధారణ తీర్మానం ద్వారా కూడా రద్దు చేయవచ్చు.

అత్యవసర కాలంలో సంభవించే మార్పులు :-

» రాష్ట్ర ప్రభుత్వం రద్దవుతుంది.

» రాష్ట్ర శాసనసభను రద్దు చేయవచ్చు లేదా తాత్కాలిక రద్దు చేయవచ్చును.
తాత్కాలిక రద్దు — సుప్త చేతనావస్థ

» హైకోర్టు అధికారాల్లో ఏ మార్పులూ ఉండవు.

» ఆ రాష్ట్ర పరిపాలనకు అవసరమైన శాసనాలను పార్లమెంటు రూపొందిస్తుంది.

» రాష్ట్ర బడ్జెట్టును పార్లమెంటే ఆమోదిస్తుంది.

» గవర్నర్ తనకు సహాయకులుగా నియమించబడే అధికారుల సహాయంతో రాష్ట్రపతిపాలన సాగిస్తారు.

» ఈ అత్యవసర పరిస్థితి కాలంలో రూపొందించిన చట్టాలు అత్యవసర పరిస్థితి ముగిసిన తర్వాత 6 నెలల వరకు అమలులో ఉంటాయి లేదా పార్లమెంటు మధ్యలోనే రద్దు చేయవచ్చును. 80

<u>అత్యవసర పరిస్థితి విధించిన సందర్భాలు:-</u>

» మనదేశంలో మొదటిసారిగా 1950 లో PEPSU లోను, 1952లో పంజాబ్‌లోను;

» ఎక్కువకాలం పంజాబ్‌లోను;

» రాష్ట్రపతి పాలన పొడిగించుటకు పంజాబ్ విషయంలో మొదటగా రాజ్యాంగసవరణ జరిగింది

» ఎక్కువసార్లు విధించిన రాష్ట్రాలు: కేరళ (9), ఉత్తర ప్రదేశ్ (9)

» తక్కువసార్లు విధించిన రాష్ట్రాలు: మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ (1సారి)

» 1954 లో మొదటిసారిగా ఆంధ్రరాష్ట్రంలోను, 1973 లో APలోనూ విధించారు

» నేటివరకు విధించని రాష్ట్రాలు: ఛత్తీస్‌గఢ్ & ఉత్తరాఖండ్.

» నేటివరకు మనదేశంలో 121 సార్లు రాష్ట్రపతి పాలన విధించారు.

» 2002లో రాజ్యాంగ పునః సమీక్ష కమీషన్ 356 అధికరణను మనదేశంలో 100 సార్లకు పైగా దుర్వినియోగం చేశారని పేర్కొన్నది.

» 2000 లో NDA ప్రభుత్వ హయాంలో అంతర రాష్ట్ర కౌన్సిల్ నుండి జార్జిఫెర్నాండెజ్ నేతృత్వంలో ఒక సబ్-కమిటీ ఏర్పడి ఈ అధికరణ దుర్వినియోగమవకుండా కొన్ని సూచనలు చేసింది.

1994 లో S.R. బొమ్మై Vs భారత ప్రభుత్వం వ్యాజ్యంలో S.C ఈ అధికరణ వినియోగంపై కొన్ని ముఖ్య సూచనలు తన తీర్పుద్వారా ప్రకటించింది.

(a) 356 అధికరణ వినియోగాన్ని న్యాయవ్యవస్థ పునః సమీక్షిస్తుంది.
(b) గవర్నర్ నివేదిక లేనిదే ఈ అధికరణను వినియోగించరాదు.
(c) రాష్ట్రపతి ప్రకటనను పార్లమెంటు ఆమోదం తర్వాతే రాష్ట్రశాసనసభ రద్దు చేయాలి.
(d) భారత సమాఖ్యకు భంగం కల్గించే విధంగా ఈ అధికరణ వినియోగించరాదు.

» <u>2002లో రాజ్యాంగ పునః సమీక్ష కమీషన్</u> <u>S.R. బొమ్మై కేసులోని</u> S.C తీర్పును సమర్థిస్తూ ఈ అధికరణను చివరి అస్త్రంగా మాత్రమే వినియోగించాలని, దీని దుర్వినియోగం చేయకుండా రాజ్యాంగ సవరణ జరగాలని సూచించింది.

» అతి తక్కువ కాలం (7రోజులు) రాష్ట్రపతి పాలన విధించిన రాష్ట్రం & ఒకే నెలలో రెండుసార్లు రాష్ట్రపతి పాలన విధించిన రాష్ట్రం: కర్ణాటక

## (C) ఆర్థిక అత్యవసర పరిస్థితి [360వ అధికరణ]:

» దేశ ఆర్థిక భద్రతకు భంగం వాటిల్లినప్పుడు రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితి విధిస్తారు.

» కేంద్ర మంత్రి మండలి సలహానుసారంగా రాష్ట్రపతి ప్రకటన చేస్తారు.

» రాష్ట్రపతి ప్రకటనను పార్లమెంటు (ఉభయసభలు) ఆమోదించాలి. 2 నెలల కాలంలోగా సాధారణ మెజార్టీతో పార్లమెంటు ఆమోదించాలి.

» ఉభయసభల భిన్నాభిప్రాయాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితి రద్దవుతుంది. అనగా ఉభయసభల సహా సంయుక్త సమావేశానికి అవకాశం లేదు.

» భారతదేశంలో నేటివరకూ ఈ అత్యవసర పరిస్థితిని విధించలేదు.

» ఆర్థిక అత్యవసర పరిస్థితి కాలపరిమితి 6 నెలలు. పార్లమెంటు తీర్మానం ద్వారా మరో 6 నెలలు పొడిగించవచ్చు. దీనికి గరిష్ఠ కాలపరిమితి లేదు.

» రాష్ట్రపతి ఒక సాధారణ ప్రకటన ద్వారా దీన్ని రద్దు చేయవచ్చును లేదా పార్లమెంటు సాధారణ తీర్మానం ద్వారా దీనిని రద్దు చేయవచ్చును.

సంభవించు మార్పులు:-

» రాష్ట్రపతి మినహా S.C, H.C న్యాయమూర్తులతో సహా దేశంలోని అన్నిరకాల ప్రభుత్వ పదవుల్లో ఉన్నవారి జీతభత్యాల్లో కోత విధించవచ్చును.

» కేంద్రం కోరినచో రాష్ట్రాలు తమ బడ్జెట్ కాపీలను కేంద్రానికి పంపాలి.

» పొదుపు చర్యలతో సహా కేంద్రం యొక్క ఆర్థికాదేశాలు రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి.

» 275వ అధికరణ — కేంద్రం రాష్ట్రాలకందించే సహాయక చర్యల్ని నిలిపివేస్తుంది.

» ఈ కాలంలో రూపొందించు చట్టాలు అత్యవసర పరిస్థితి అనంతరం 6 నెలల వరకూ అమల్లో ఉంటాయి.

## అత్యవసర అధికారాలపై విమర్శ:

» "అత్యవసర అధికారాలు మనదేశంలో అధికారయుత మరియు నియంతృత్వ రాజ్య స్థాపనకు తోడ్పడేవిగా ఉన్నాయి" — K.T. షా

» "అత్యవసర పరిస్థితులనుపయోగించి నెలకొల్పే శాంతి స్మశానపు ప్రశాంతిని తలపిస్తుంది"
— H.V. కామత్

» "356వ అధికరణ రాష్ట్రప్రభుత్వాల రద్దు వంటి అంశాలు మన సమాఖ్య వ్యవస్థకు చేటు తెచ్చే వి వంటివి" — పండిట్ హృదయనాథ్ కుంజ్రూ

» "అత్యవసర అధికారాలు రాజ్యాంగం ప్రకారమే రాష్ట్రపతిని నియంతగా మార్చే ప్రమాదమున్నది" — అలెన్ గ్లేడ్ హిల్

» "అత్యవసర అధికారాలు మనరాజ్యాంగంపై జరిపే దోపిడీవంటివి"

— K.M. నంబియార్

» "భారత రాజ్యాంగాన్ని ప్రమాదపుటంచులనుండి కాపాడే మృతసంజీవిని మరియు రక్షక కవాటాల వంటివే అత్యవసర అధికారాలు"

— అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

» "భారత రాజ్యాంగం క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొనేటపుడు తనను తాను సంరక్షించుకొనుటకు వినియోగించే ఉపాయాలు.. అత్యవసర అధికారాలు"

— డా॥ బి.ఆర్. అంబేద్కర్

» "356 అధికరణను మృతాక్షరం వంటిది"

— అంబేద్కర్

» "356 అధికరణ రాష్ట్రప్రభుత్వాల పాలిట చావు ఉత్తర్వు వంటిది."

"వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకన్నా దేశ సార్వభౌమత్వం గొప్పది"

— డా॥ బి.ఆర్. అంబేద్కర్

## రాష్ట్రపతి విచక్షణాధికారాలు:

» లోకసభ ఎన్నికల్లో ఏ పార్టీ సంపూర్ణ మెజార్టీ పొందనపుడు ప్రధానమంత్రి నియామకం రాష్ట్రపతి విచక్షణపైనే ఆధారపడివుంటుంది.

» కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం తన అధికారాన్ని కోల్పోయినపుడు ఒక నూతన ప్రభుత్వాన్ని నియమించే సందర్భంలో;

» కేంద్రంలో అధికారంలోవున్న ప్రభుత్వం అధికారం కోల్పోయినపుడు ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి అవకాశాన్ని కల్పించడం లేక లోకసభను రద్దుచేసి ఎన్నికలకు పిలుపివ్వడం రాష్ట్రపతి విచక్షణపైనే ఆధారపడి వుంటుంది.

» కేంద్ర మంత్రిమండలి లేక పార్లమెంట్ ఆమోదించి పంపిన బిల్లుల విషయంలో రాష్ట్రపతి పాకెట్ వీటోను వినియోగించడం;

» రాష్ట్ర శాసన సభలు ఆమోదించి పంపిన బిల్లుల్ని ఒకవేళ గవర్నర్, రాష్ట్రపతి పరిశీలనకై పంపినపుడు కూడా రాష్ట్రపతి విచక్షణాధికారాన్ని వినియోగిస్తారు.

## రాష్ట్రపతి పదవిపై ప్రముఖుల అభిప్రాయాలు:

* "రాష్ట్రపతి పదవిని బ్రిటీష్ రాజమకుటంతో పోల్చవచ్చు. ఎందుకంటే వారు దేశాన్ని ఏలిక మాత్రమే, పాలకులు కాలేరు" — అంబేద్కర్
* "భారత్ పార్లమెంటరీ విధానం అనుసరిస్తున్నందున ప్రధాని నేతృత్వంలోని మంత్రిమండలి సలహాల మేరకు మాత్రమే వ్యవహరించే రాజ్యాంగాధిపతి" — డా. బాబూ రాజేంద్ర ప్రసాద్
* "రాష్ట్రపతి పదవి దేశ సమైక్యతకు ప్రతీక. మనదేశ ప్రగతిలో రాష్ట్రపతి ముఖ్య పాత్రను పోషిస్తారు" — సర్వేపల్లి రాధాకృష్ణన్
* "రాష్ట్రపతి కేంద్ర మంత్రిమండలికి మిత్రునిగాను, మార్గదర్శిగాను మరియు తాత్వికునిగా వ్యవహరిస్తారు" — డా. అంబేద్కర్
* "భారత రాజ్యాంగం కేంద్ర మంత్రి మండలికి పాలనా పరమైన అధికారాలను అప్పగించింది. రాష్ట్రపతి వాస్తవంగా ముఖ్య అధికారాల్ని నిర్వహించనప్పటికీ మన రాజ్యాంగం వారికి ప్రత్యేక గౌరవం, ప్రాముఖ్యాన్ని కల్పించినది" — జవహర్‌లాల్ నెహ్రూ
* "రాష్ట్రపతికి మన రాజ్యాంగం కల్పించిన విలక్షణాధికారాలను వినియోగించడం పైనే వారి స్థానం, ప్రాముఖ్యత ఆధారపడి ఉంటుంది." — M.V. పైలీ
* "42, 44 సవరణల తర్వాత రాష్ట్రపతి స్థానం మరింత నామమాత్రంగా మిగిలినది" — M.P. జైన్

☞ 1974లో షంషేర్‌సింగ్ Vs భారతప్రభుత్వం వ్యాజ్యంలో జస్టిస్ V.R. కృష్ణయ్యర్ నేతృత్వంలోని S.C బెంచ్ కేంద్రమంత్రిమండలి ఇచ్చే సలహాలు, సూచనల మేరకు మాత్రమే రాష్ట్రపతి వ్యవహరించాల్సి ఉంటుందని తీర్పునిచ్చింది.

# భారత రాష్ట్రపతులు

## 1. డా॥ బాబూ రాజేంద్ర ప్రసాద్ [1950-62]:

» ఎక్కువకాలం, రెండుసార్లు రాష్ట్రపతిగా చేశారు.

» ఉపరాష్ట్రపతి పదవి చేపట్టకుండానే రాష్ట్రపతి అయిన మొదటి వ్యక్తి.

» హిందూ కోడ్ బిల్లు విషయంపై కేంద్ర మంత్రిమండలితో విభేదించి పునఃపరిశీలనకై బిల్లును వెనక్కి పంపారు.

» హిందీని జాతీయ భాషగా రూపొందించుటకు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు.

» కేంద్ర మంత్రి మండలి సలహాతో నిమిత్తం లేకుండా రాష్ట్రపతి స్వతంత్రంగా వ్యవహరించాలని ప్రతిపాదించారు.

» "India Divided" గ్రంథ రచయిత.

## 2. డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ [1962-67]:

» తాత్విక రాష్ట్రపతిగా పేరుపొందారు.

» ఉపరాష్ట్రపతిగా పనిచేసి రాష్ట్రపతి అయిన మొదటి వ్యక్తి.

» రాయబారిగా పనిచేసి రాష్ట్రపతి అయిన మొదటి వ్యక్తి.

» 1962లో చైనాతో యుద్ధ సందర్భంగా V.K. కృష్ణమీనన్ యొక్క మితిమీరిన వ్యాఖ్యల దృష్ట్యా వారిని కేంద్రమంత్రిమండలి నుండి తొలగించేట్లుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు.

» "Hindu View of Life" and "An Idealist View of life" గ్రంథాల రచయిత.

» దక్షిణ భారతం నుండి ఎన్నికైన మొదటి రాష్ట్రపతి.

## 3. డా॥ జాకీర్ హుస్సేన్ [1967-69]:

» ఉపరాష్ట్రపతిగా చేసి రాష్ట్రపతి అయిన రెండవ వ్యక్తి.

» తొలి ముస్లిం రాష్ట్రపతి.

» అతి తక్కువ కాలం రాష్ట్రపతిగా చేసిన వ్యక్తి. పదవిలో ఉండగా మరణించిన మొదటి రాష్ట్రపతి.

## 4. వి.వి.గిరి [1969-74]:

» అతి తక్కువ మెజార్టీతో ఎన్నికయ్యారు.

» రెండవ లెక్కింపు అనగా 2వ ప్రాధాన్యతా ఓట్ల ద్వారా ఎన్నికైన ఏకైక రాష్ట్రపతి.

» రాజకీయ పార్టీల ప్రతిపాదన లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికయ్యారు.

» వివాదాస్పద కార్మిక బిల్లును వెనుకకు పంపారు.

» కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పెరుగుతున్న అవినీతిపై బహిరంగంగా వ్యాఖ్యానించారు.

» తన ఎన్నిక వివాదంపై S.C కు హాజరై తన వాదన వినిపించారు.

» ఉపరాష్ట్రపతిగా చేసి రాష్ట్రపతి అయిన 3వ వ్యక్తి

## 5. ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ [1974-77]:

» 2వ ముస్లిం రాష్ట్రపతి.

» పదవిలో ఉండగా మరణించిన 2వ వ్యక్తి.

» 1975లో అంతరంగిక అత్యవసర పరిస్థితి విధించేటప్పుడు కేవలం ఇందిరాగాంధీ సలహా మేరకు మాత్రమే నిర్ణయం తీసుకున్నారనే విమర్శలున్నాయి.

» ఉపరాష్ట్రపతి కాకుండానే రాష్ట్రపతి అయిన 2వ వ్యక్తి.

## 6. నీలం సంజీవరెడ్డి [1977-82]:

» ఏకగ్రీవంగా ఎన్నికైన ఏకైక రాష్ట్రపతి.

» లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసి రాష్ట్రపతి అయిన ఏకైక వ్యక్తి.

» ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రపతి అయిన మొదటి వ్యక్తి.

» అతి చిన్న వయస్సు (62yrs) లో రాష్ట్రపతి అయిన వ్యక్తి.

» 1980 లో జనతా రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసేటప్పుడు ఎలాంటి రాజ్యాంగ పద్ధతులు పాటించలేదనే విమర్శలున్నాయి.

» 1979లో చరణ్‌సింగ్ ప్రభుత్వ పతనం తర్వాత జగ్జీవన్‌రాంకు అవకాశమివ్వకుండా లోక్‌సభను రద్దు చేశారనే విమర్శకూడా ఉన్నది.

» ఉపరాష్ట్రపతి కాకుండా రాష్ట్రపతి అయిన 3వ వ్యక్తి.

## 7. జ్ఞానీ జైల్‌సింగ్ [1982-87]:

» తొలి సిక్కు రాష్ట్రపతి.

» ఉపరాష్ట్రపతి కాకుండానే రాష్ట్రపతి అయిన 4వ వ్యక్తి.

» వివాదాస్పద "Bluestar operation" (స్వర్ణదేవాలయంపై సైనిక చర్య) జరిగింది.

» ఇందిరాగాంధీ హత్యానంతరం ఎలాంటి పార్లమెంటరీ సాంప్రదాయాల్ని పాటించకుండానే రాజీవ్‌గాంధీని ప్రధానిగా నియమించారనే విమర్శ ఉన్నది.

» వివాదాస్పద పోస్టల్ బిల్లుపై 'పాకెట్ వీటో' అధికారం వినియోగించారు. 83

» బోఫోర్స్ వివాదంపై కేంద్ర ప్రభుత్వం నుండి వివరణ కోరారు.

CITY XEROX
1-10 237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## 8. R. వెంకట్రామన్ [1987-92]:

» "My Presidential years" గ్రంథ రచయిత.

» 1989 లో లోకసభ ఎన్నికల్లో ఏ పార్టీకి సంపూర్ణ మెజార్టీ రాని సందర్భంగా ఏకైక పెద్ద పార్టీ నాయకుణ్ని ప్రధానిగా ఆహ్వానించే సాంప్రదాయం నెలకొల్పారు.

» మనదేశంలో ఫ్రంట్ ప్రభుత్వాల ప్రమాణ స్వీకారానికి శ్రీకారం చుట్టారు.

» పార్లమెంటు సభ్యుల జీతాల పెంపు బిల్లును పునః పరిశీలనకై పంపించారు.

» 1991 లో రాజీవ్‌గాంధీ మరణానంతరం [ప్రభుత్వ ఏర్పాటు] జాతీయ ప్రభుత్వ ఏర్పాటును ప్రతిపాదించారు.

» ఉపరాష్ట్రపతి → రాష్ట్రపతి [4వ వ్యక్తి]

HYDERABAD-500 020.
Cell : 9704138226

## 9. డా. శంకర్ దయాళ్ శర్మ [1992-97]:

» ఉపరాష్ట్రపతి → రాష్ట్రపతి (5వ వ్యక్తి).

» "రాజనీతిజ్ఞ రాష్ట్రపతి"గా పేరొందారు.

» గవర్నర్ (ఆంధ్రప్రదేశ్) → ఉపరాష్ట్రపతి → రాష్ట్రపతి.

» వివాదాస్పద దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల బిల్లును వెనక్కి పంపారు.

» ~~ఎన్నికల ప్రచార సమయాన్ని~~ 21 నుండి 14 రోజులకు కుదిస్తూ కేంద్రప్రభుత్వం నిర్ణయాన్ని పునః పరిశీలనకై వెనక్కి పంపారు.

» బాబ్రీ మసీదు విధ్వంసం వీరి కాలంలోనే జరిగింది.

» ఏ పార్టీకి సంపూర్ణ మెజార్టీరాని సందర్భంలో ఏకైక పెద్ద పార్టీ నాయకుడైన వాజ్‌పేయిని 1996 లో ప్రధానిగా నియమించారు.

10. <u>K.R. నారాయణన్ [1997-2002]</u> :

» తొలి దళిత రాష్ట్రపతి.

» ఉపరాష్ట్రపతి → రాష్ట్రపతి (6వ వ్యక్తి).

» రాష్ట్రపతి పదవిలో ఉండి సాధారణ పౌరునివలె ఓటుహక్కు (పార్లమెంటు ఎన్నికల్లో) ను వినియోగించుకున్న మొదటి రాష్ట్రపతి.

» రాయబారిగా పనిచేసి రాష్ట్రపతిగా ఎన్నికైన 8వ వ్యక్తి.

» రాజ్యాంగ పునః సమీక్ష కమీషన్ నియామకంపై అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తంచేశారు.

» కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేటపుడు దానికి మద్దతు తెలిపేవారు తమ మద్దతు లేఖల్ని రాష్ట్రపతికి ముందుగా ఇవ్వాలనే సాంప్రదాయం నెలకొల్పారు.

» అమెరికా ప్రభుత్వంచే "Best Statesman" (పరిపాలనాదక్షుడు) అవార్డు పొందారు.

» U.P లో కళ్యాణ్‌సింగ్ ప్రభుత్వాన్ని రద్దుచేయాలనే కేంద్రం సిఫారసును పునఃపరిశీలనకు పంపారు.

» అత్యధిక మెజార్టీతో ఎన్నికైన రాష్ట్రపతి.

» రబ్రీదేవి ప్రభుత్వంను రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించాలనే NDA ప్రభుత్వం సిఫారసును వెనక్కి పంపారు.

» గుజరాత్‌లోను, దేశంలోని అనేక ప్రాంతాల్లో మైనార్టీలపై జరుగుతున్న దాడులపై కేంద్రం యొక్క వివరణను కోరారు.

11. <u>A.P.J. అబ్దుల్ కలాం [2002-07]</u> :

» రాజకీయ నేపథ్యం లేకుండా రాష్ట్రపతి అయ్యారు.

» "శాస్త్రజ్ఞ రాష్ట్రపతి"గా పేర్గాంచారు.

» 2002 లో "ప్రజాప్రాతినిధ్య చట్టం"లో పార్లమెంటు యొక్క సవరణలపై కేంద్ర ప్రభుత్వ వివరణ కోరారు.

» 2006 లో జోడు పదవుల (లాభదాయక) విషయంపై బిల్లును పునఃపరిశీలనకు పంపారు.

» పదవిలో ఉండి ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

» ఉపరాష్ట్రపతి కాకుండానే రాష్ట్రపతి అయిన 5వ వ్యక్తి.

» "Wings of Fire" గ్రంథ రచయిత.

» "భారత క్షిపణిశాస్త్ర పితామహుడు".

12. శ్రీమతి ప్రతిభాపాటిల్ [2007 – ప్రస్తుతం] :

» తొలి మహిళా రాష్ట్రపతి[మహారాష్ట్ర].

» రాజ్యసభ Dy. చైర్మన్ → రాష్ట్రపతి అయిన ఏకైక వ్యక్తి.

» రాష్ట్రపతి కాకముందు రాజస్థాన్ గవర్నర్‌గా పనిచేశారు.

» భైరాన్‌సింగ్ షెకావత్‌పై రాష్ట్రపతిగా గెలుపొందారు.

» ఎన్నికల కమీషనర్ నవీన్‌చావ్లాను తొలగించాలని నాటి ప్రధానాధికారి ఎన్.గోపాలస్వామి సిఫారసును కేంద్రప్రభుత్వ సలహాననుసరించి తిరస్కరించారు.

» గుజరాత్ కోకా-చట్టాన్ని కేంద్రం సిఫారసులననుసరించి ఇటీవలే తిరస్కరించారు.

» కేవలం ముఖ్యమంత్రి & ఉపరాష్ట్రపతిగా మాత్రమే పనిచేయలేదు.

» భారతదేశ 13వ రాష్ట్రపతి మరియు 12వ వ్యక్తి.

* రాష్ట్రపతిగా పోటీచేసిన మొట్టమొదటి మహిళ – కెప్టెన్ లక్ష్మిసెహగల్

* ఉపరాష్ట్రపతి → రాష్ట్రపతి :

1. సర్వేపల్లి రాధాకృష్ణన్
2. జాకీర్ హుస్సేన్
3. వి.వి. గిరి
4. R. వెంకట్రామన్
5. శంకరదయాల్ శర్మ
6. కె.ఆర్. నారాయణన్

XEROX, Ashoknagar, HYDERABAD-500 020. Cell : 9704138226

* ఉపరాష్ట్రపతి కాకుండా → రాష్ట్రపతి :

1. బాబూ రాజేంద్రప్రసాద్
2. ఫకృద్దీన్ అలీ అహ్మద్
3. నీలం సంజీవరెడ్డి
4. జ్ఞాని జైల్‌సింగ్
5. అబ్దుల్ కలాం
6. ప్రతిభాపాటిల్

* ఉపరాష్ట్రపతి అయినా రాష్ట్రపతి కానివారు :

1. G.S. పతక్
2. బి.డి. జెట్టి
3. మహమ్మద్ హిదయతుల్లా
4. కృష్ణకాంత్
5. భైరాన్‌సింగ్ షెకావత్

* తాత్కాలిక రాష్ట్రపతులు :

1. వి.వి. గిరి
2. మహ్మద్ హిదయతుల్లా
[రెండుసార్లు తాత్కాలిక రాష్ట్రపతిగా చేసారు]
3. బి.డి. జెట్టీ

* అత్యధిక రాష్ట్రపతుల్ని అందించిన రాష్ట్రం — తమిళనాడు
* అత్యధిక ఉప ప్రధానులను అందించిన రాష్ట్రం — ఉత్తర ప్రదేశ్

## ఉపరాష్ట్రపతి :

» 63వ అధికరణ ఉపరాష్ట్రపతి గురించి పేర్కొంటున్నది.
» ఉపరాష్ట్రపతి పదవిని ఏర్పాటుచేయరాలని రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించినది.
— H.V. కామత్
» ఉపరాష్ట్రపతి పదవిని మనదేశం అమెరికానుండి గ్రహించినది.
» 66వ అధికరణ ఉపరాష్ట్రపతిని 'ఎలక్టోరల్ కాలేజ్' నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిన ఎన్నుకుంటుందని పేర్కొంటున్నది.
» రాజ్యసభ, లోకసభలకు చెందిన సభ్యులు 'ఎలక్టోరల్ కాలేజ్' లో ఉంటారు.
» రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చట్టం —1952 ను అనుసరించి ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగును.
» ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో సవరణలు చేసే అధికారం పార్లమెంటుకుంటుంది.
» కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికలు నిర్వహిస్తుంది.
» 1962 వరకు ఉపరాష్ట్రపతి ఎన్నికలు ఉభయసభల సంయుక్త సమావేశం ద్వారా బహిరంగ ఓటింగ్ విధానంలో జరిగేది.
» 1962 నుండి ఈ ఎన్నిక రహస్య ఓటింగ్ విధానం ద్వారా జరుగుచున్నది.

అర్హతలు :

1. భారత పౌరుడై ఉండాలి.
2. 35 సం.ల వయసు కలవారై ఉండాలి.
3. పార్లమెంటుకు ఎన్నికయ్యే అర్హతను కలిగివుండాలి.
4. కేంద్ర, రాష్ట్రాల్లో ఆదాయాన్నిచ్చే ఉద్యోగం చేసేవారై ఉండరాదు.

» 1997 లో ఎన్నికల చట్టంలో చేసిన సవరణలను అనుసరించి ఈ క్రింది అర్హతల్ని కలిగివుండాలి.

1. 15,000/- డిపాజిట్‌ను చెల్లించగలగాలి.

2. 20 మంది నియోజకులు (ఎలక్టోరల్ కాలేజ సభ్యులు) ప్రతిపాదించగా, మరో 20 మంది బలపరచాలి.

* పోలై చెల్లిన ఓట్లలో 1/6 వంతు ఓట్లను పొందినవారికి మాత్రమే తిరిగి డిపాజిట్ సొమ్ము చెల్లించబడుతుంది.

» రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన వివాదాలను 71 వ అధికరణను అనుసరించి S.C విచారణ చేస్తుంది.

» 1957 లో, 1974 లోనూ S.C 'ఎలక్టోరల్ కాలేజ్' లో ఏవైనా స్థానాలు ఖాళీగా ఉన్నప్పటికీ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు నిర్వహించవచ్చని తీర్పిచ్చింది.

» ఉపరాష్ట్రపతి పదవీకాలం 5 సం.లు. కానీ 68 వ అధికరణ ద్వారా తిరిగి ఉపరాష్ట్రపతి ఎన్నిక జరిగేంతవరకు వారు పదవిలో కొనసాగవచ్చును.

* ఉపరాష్ట్రపతి పదవి ఏ కారణంచేత ఖాళీ అయినప్పటికీ ఎంత కాలంలోగా ఎన్నిక జరపాలనేది రాజ్యాంగం స్పష్టం చేయలేదు.

» 69 వ అధికరణ - ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.

* ఉపరాష్ట్రపతి రాజీనామాను రాష్ట్రపతికి సమర్పిస్తారు.

* 1969 లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవీబాధ్యతల నిర్వహణా చట్టంలో చేయబడిన సవరణల ద్వారా ఒకవేళ రాష్ట్రపతి పదవి ఖాళీగా ఉన్నట్లయితే S.C ప్రధాన న్యాయమూర్తికి ఆ రాజీనామాను అందించాలి. [రాజీనామా పత్రం రాష్ట్రపతినుద్దేశించి మాత్రమే రాయాలి]

జీతభత్యాలు :

» ఉపరాష్ట్రపతి జీతభత్యాలగురించి రాజ్యాంగంలో ప్రస్తావించలేదు.

» 97 వ అధికరణ — ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్‌గా మాత్రమే వేతనాన్ని పొందుతారు.

» వీరి జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది.

» జీతభత్యాలు IT పరిధిలోకి రావు. వీటిపై పార్లమెంటులో ఓటింగ్‌కు అవకాశంలేదు.

» ప్రస్తుతం ఉపరాష్ట్రపతి వేతనం :- 1,25,000 రూ.లు.

**తొలగించుట:** [67బి వ అధికరణ]

> అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలపై ఉపరాష్ట్రపతిని తొలగించవచ్చును.

> ఉభయ సభలు సాధారణ మెజార్టీతో తొలగించవచ్చును.

> ఉపరాష్ట్రపతిని తొలగించే తీర్మానం మొదట రాజ్యసభలోనే ప్రవేశపెట్టాలి.

> కనీసం 50 మంది సభ్యుల సంతకాలతో కూడిన తీర్మాన నోటీసును 14 రోజులముందు సభాధిపతికి అందించాలి.

> తొలగింపు తీర్మాన నోటీసుపై చర్చ జరుగుతున్నప్పుడు ఉపరాష్ట్రపతి సభకు అధ్యక్షత వహించరాదు కానీ సభకు హాజరుకావచ్చును.

> అవిశ్వాస తీర్మానంపై ఓటువేసే అధికారం ఉపరాష్ట్రపతికి ఉండదు.

> రాజ్యసభలో బలాబలాలు సమానమైనప్పటికీ ఉపరాష్ట్రపతి ఓటు వేయరాదు.

**అధికారాలు, విధులు:**

* 64 వ అధికరణ — ఉపరాష్ట్రపతి రాజ్యసభకు చైర్మన్ (అధ్యక్షుడు)గా వ్యవహరిస్తారు.
  [ఈ పద్ధతిని అమెరికానుండి గ్రహించారు]
* 65 వ అధికరణ — రాష్ట్రపతి పదవి ఏ కారణంచేత ఖాళీ అయినా ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు.
  => ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతి పదవీ బాధ్యతలు నిర్వహించేటప్పుడు రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహించరాదు.
  => తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించినప్పుడు రాష్ట్రపతి పొందే జీతభత్యాలనే ఉపరాష్ట్రపతి కూడా పొందుతారు.
* S.C ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో తాత్కాలిక రాష్ట్రపతి ప్రమాణస్వీకారం చేస్తారు.
* ఉపరాష్ట్రపతి మన దేశంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు తాను ఛాన్సలర్‌గా వ్యవహరిస్తూ, వైస్-ఛాన్సలర్‌లను నియమిస్తారు.
* ~~భారతరత్న, 'పద్మ' అవార్డులు వంటి అత్యున్నత అవార్డుల కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తారు.~~
  => 70 వ అధికరణ — ఉపరాష్ట్రపతి ఇతర కారణాలచేత కూడా రాష్ట్రపతి పదవీ బాధ్యతలు నిర్వహించవచ్చును.
  [ఉదా: 1962లో బాబూ రాజేంద్రప్రసాద్ తీవ్ర అనారోగ్యంతో జర్మనీ ఆసుపత్రిలోవుండగా సర్వేపల్లివారు రాష్ట్రపతిగా వ్యవహరించారు]

## ఉపరాష్ట్రపతులు:

1. డా, సర్వేపల్లి రాధాకృష్ణన్ [1952-62]
2. జాకీర్ హుస్సేన్ [1962-67]
3. వి.వి. గిరి [1967-69]
4. జి.యస్. పతక్ [1969-74]
5. బి.డి. జెట్టి [1974-79]
6. మహ్మద్ హిదయతుల్లా [1979-84]
7. ఆర్. వెంకట్రామన్ [1984-87]
8. శంకర్ దయాళ్ శర్మ [1987-92]
9. కె. ఆర్. నారాయణన్ [1992-97]
10. కె. కృష్ణకాంత్ [1997-2002]
11. భైరాన్ సింగ్ షెకావత్ [2002-07]
12. హామీద్ అన్సారీ [2007-ప్రస్తుతం]

GITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

* ఎక్కువకాలం, రెండుసార్లు ఉపరాష్ట్రపతిగా పనిచేసినవారు – డా, సర్వేపల్లి రాధాకృష్ణన్
* అతితక్కువ కాలం ఉపరాష్ట్రపతిగా పనిచేసినవారు – వి.వి. గిరి
* తొలి దళిత ఉపరాష్ట్రపతి – కె. ఆర్. నారాయణన్
* పదవిలో ఉండగా మరణించిన వ్యక్తి – కె. కృష్ణకాంత్
* పదవిలో ఉండి రాష్ట్రపతిగా పోటీచేసి ఓడిపోయిన వ్యక్తి – భైరాన్ సింగ్ షెకావత్
* ప్రస్తుత ఉపరాష్ట్రపతి పదవీరీత్యా 13వ, వ్యక్తిరీత్యా 12వ వ్యక్తి.
* హామీద్ అన్సారీ, డా, నజ్మా హెప్తుల్లా పై గెలుపొందారు.
* గత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మూడోఫ్రంట్ (UNPA) అభ్యర్థిగా రషీద్ మసూద్ పోటీచేశారు.
* భారత ఉపరాష్ట్రపతి పదవిని వేల్స్ యువరాజుతో పోల్చినది – డా, బి.ఆర్. అంబేద్కర్
* "ఉపరాష్ట్రపతి తన మేధాసంపత్తి మరియు వ్యక్తిగతమైన నైతిక విలువలతో, హుందాతనంతో వ్యవహరించుట వలన రాష్ట్రపతి, ప్రధాన మంత్రులు అనేక విషయాల్లో ఉపరాష్ట్రపతిని సంప్రదించేట్లుగా చేయుచున్నారు." – నార్మన్ డి. పామర్

# కేంద్ర మంత్రిమండలి

[74, 75, 77, 78 అధికరణలు]

» దేశ పరిపాలనా నిర్వహణలో ప్రధానమంత్రి అధ్యక్షతన కేంద్ర మంత్రిమండలి వాస్తవ కార్యనిర్వహణాధికారాలను నిర్వహిస్తుంది.

» 'పార్లమెంటరీ తరహా' విధానాన్ని మనదేశం అనుసరించుట వలన ప్రధానమంత్రి అధ్యక్షతన ఉండే కేబినెట్ దేశ పరిపాలనలో కీలకమైనదిగాను, వాస్తవమైనదిగాను పనిచేస్తుంది.

» <u>53వ అధికరణ</u> — దేశ పరిపాలన రాష్ట్రపతి స్వయంగాగానీ లేక ఇతర అధికారుల సహకారంతోగానీ నిర్వహించవచ్చు.

» <u>74(1) అధికరణ</u> — దేశ పరిపాలనా నిర్వహణలో రాష్ట్రపతికి సలహాలు, సహాయాన్నిచ్చుటకు ప్రధానమంత్రి నేతృత్వంలో కేంద్రమంత్రిమండలి పనిచేస్తుంది.

* 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ సవరణ ద్వారా కేంద్రమంత్రిమండలి ఇచ్చిన సలహాలను రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాలనే అంశాన్ని ~~[illegible]~~ భారత రాజ్యాంగంలో చేర్చినది.

* 1978లో జనతాప్రభుత్వం 44వ సవరణ ద్వారా 42వ సవరణలో మార్పు చేస్తూ, కేంద్రమంత్రిమండలి సలహాను రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం లేదని పునః పరిశీలనకు వెనక్కి పంపవచ్చుననీ; ఒకవేళ మంత్రిమండలి తీర్మానాన్ని 2వ సారి పంపితే రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదించాలనే అంశాన్ని చేర్చారు.

» <u>74(2) అధికరణ</u> — కేంద్రమంత్రిమండలి పరిపాలనా విషయాలలో రాష్ట్రపతికిచ్చే సలహాలను న్యాయస్థానాలలో ప్రశ్నించరాదు.

---

* మంత్రిమండలి సలహాలు స.హ. చట్టం పరిధిలోకి రావు.

» <u>75(1) అధికరణ</u> — ప్రధానమంత్రినీ, వారి సలహామేరకు ఇతరమంత్రుల్ని రాష్ట్రపతి నియమిస్తారు.

* లోక్‌సభలో ఏ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించని సందర్భాలలో రాష్ట్రపతి తన విచక్షణతో ప్రధానమంత్రిని నియమిస్తారు.

» <u>75(2) అధికరణ</u> — కేంద్ర మంత్రి మండలి రాష్ట్రపతి విశ్వాసమున్నంతవరకే పదవిలో కొనసాగుతారు.

* మంత్రిమండలిని రాష్ట్రపతి తొలగించవచ్చును.
* కేంద్రమంత్రులు వ్యక్తిగతంగా రాష్ట్రపతికి బాధ్యత వహించాలి.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

» 75(3) అధికరణ — కేంద్ర మంత్రి మండలి లోక్‌సభకు సమిష్టి బాధ్యత వహిస్తుంది.

* లోకసభలో విశ్వాసం (మెజార్టీ) కాపాడుకున్నంత వరకే కేంద్ర మంత్రిమండలి అధికారంలో ఉంటుంది. 8)

» 75(4) అధికరణ — కేంద్ర మంత్రిమండలి రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తుంది.

» 75(5) అధికరణ — కేంద్ర మంత్రులుగా పనిచేసేవారు పార్లమెంటు సభ్యులై ఉండాలి.

MPలు కానివారిని మంత్రులుగా నియమించినచో 6 నెలల్లోగా పార్లమెంటుకు ఎన్నికైనా కావాలి లేదా నియమింపబడాలి.

* కష్కార్ Vs తమిళనాడు ప్రభుత్వం వ్యాజ్యంలో S.C పార్లమెంటు సభ్యులుగా ఎన్నిక అవుటకు అర్హతలేనివారిని కేంద్రంలోను, MLAలు పోటీ చేయుటకు అర్హత లేనివారిని రాష్ట్రాల్లోనూ మంత్రులుగా నియమించరాదని తీర్పునిచ్చింది.

» 75(6) అధికరణ — కేంద్ర మంత్రి మండలి జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది.

» 77(1) అధికరణ — భారత పరిపాలన మొత్తం రాష్ట్రపతి ద్వారానే నిర్వహించాలి.

» 77(2) అధికరణ — రాష్ట్రపతి ద్వారా పరిపాలన నిర్వహించే అంశాన్ని ఏ న్యాయస్థానం ముందూ ప్రశ్నించరాదు.

* ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించే సందర్భంలోను లేక S.C ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక రాష్ట్రపతి పదవీబాధ్యతలు నిర్వహించే సందర్భంలోనూ వారి యొక్క హోదాను ప్రశ్నించరాదు.

* వివిధ శాఖల్ని నిర్వహించే మంత్రులు తమతమ విభాగాల్లో జీవోలను విడుదల చేయునపుడు కూడా రాష్ట్రపతి పేరుమీదనే విడుదల చేయాలి.

» 77(3) అధికరణ — కేంద్ర మంత్రిమండలి సభ్యులకు రాష్ట్రపతి ప్రధాని సలహాను అనుసరించి శాఖలను కేటాయిస్తారు.

» 78(1) అధికరణ — కేంద్ర మంత్రి మండలి నిర్ణయాలను ప్రధానమంత్రి రాష్ట్రపతికి తెలియజేస్తారు.

» 78(2) అధికరణ — రాష్ట్రపతి కేంద్ర మంత్రి మండలి నిర్ణయాలను స్వయంగా తెలుసుకొనకోరవచ్చును.

* బోఫోర్స్ ఆయుధాల కొనుగోలు విషయమై రాష్ట్రపతి జైల్‌సింగ్ 1986 లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వాన్ని వివరణ కోరగా ప్రభుత్వం సమాచారాన్ని వ్వకపోవడంతో రాజ్యాంగ పరమైన వివాదం తలెత్తినది.

» 78(3) అధికరణ — మంత్రి వర్గ సభ్యుల ప్రకటనలు వారి వ్యక్తిగతమైనవా? లేక సమిష్టి నిర్ణయమా? అన అంశంపై రాష్ట్రపతి వివరణ కోరవచ్చును.

# ప్రధానమంత్రి

» పార్లమెంటరీ ప్రభుత్వంలో ప్రధానమంత్రి వాస్తవాధికారి.

» దేశ పరిపాలన మొత్తం రాష్ట్రపతి పేరుమీద నిర్వహించ బడినప్పటికీ ప్రధాన మంత్రి అధ్యక్షతన ఉండే మంత్రిమండలి సలహామేర మాత్రమే రాష్ట్రపతి వ్యవహరిస్తారు.

» రామ్ జవాయా కపూర్ Vs పంజాబ్ ప్రభుత్వం వ్యాజ్యంలో 1955లో సుప్రీంకోర్టు రాష్ట్రపతి కేంద్రమంత్రిమండలి సలహామేర మాత్రమే వ్యవహరించాల్సి ఉంటుందని తీర్పిచ్చింది.

» శంషేర్‌సింగ్ Vs భారత ప్రభుత్వం వ్యాజ్యంలో S.C కేంద్ర మంత్రిమండలి సలహాలు సూచనలు మేరకే రాష్ట్రపతి వ్యవహరించాల్సివుంటుందని తీర్పునిచ్చింది.

» డా,, బి.ఆర్. అంబేద్కర్ — "మనదేశ ప్రధాని పదవిని అమెరికా అధ్యక్ష పదవితో పోల్చవచ్చు".

» ప్రధాని పదవి దేశపరిపాలనా నిర్వహణలో కీలక పాత్ర పోషించుటవలన అంబేద్కర్, "పార్లమెంటరీ ప్రభుత్వమనే భవనానికి ప్రధానమంత్రి మూలస్తంభం వంటివారు" ని వర్ణించారు.

**మంత్రిమండలి అధిపతి:**

» ప్రధాని మంత్రిమండలి నాయకులుగా వ్యవహరిస్తారు.

» P.M సలహాప్రకారం R.P మంత్రుల్ని నియమిస్తారు.

» P.M సలహాప్రకారం, R.P మంత్రులకు శాఖల్ని కేటాయిస్తారు మరియు మంత్రులను తొలగించగలరు.

» మంత్రిమండలి సమావేశాలకు అధ్యక్షుడు.

» సమావేశాల్లో చర్చించే ఎజెండాను రూపొందిస్తారు.

» P.M రాజీనామా చేస్తే మంత్రిమండలి మొత్తం రద్దవుతుంది.

* P.M తన రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికివ్వాలి. కానీ పార్లమెంటు సభ్యత్వానికి మాత్రం రాజీనామా లేఖ మాత్రం ఏ సభ సభ్యుడైతే ఆ సభాధిపతికివ్వాలి.

**లోకసభ నాయకుడు:**

» లోకసభలో మెజార్టీ సాధించిన పార్టీ లేదా కూటమి నాయకులను R.P ప్రధానమంత్రిగా నియమిస్తారు.

» కేంద్ర మంత్రి మండలి లోకసభకు సమిష్టి బాధ్యత వహిస్తుంది అనగా మంత్రిమండలి నాయకునిగా వ్యవహరించే ప్రధాని సభకూ నాయకత్వం వహిస్తారు.

» ప్రధానమంత్రి సలహాననుసరించి రాష్ట్రపతి లోకసభను రద్దు చేస్తారు.

» P.M రాజ్యసభ సభ్యుడైతే లోకసభలో తన ప్రతినిధి. వేరొకరిని నాయకులుగా నియమించుకోవచ్చును.

Ex: ప్రస్తుత (14వ) లోకసభ నాయకులు — ప్రణబ్ కుమార్ ముఖర్జీ.

## రాష్ట్రపతికీ, మంత్రిమండలికీ మధ్య సంధానకర్త:

» కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలను రాష్ట్రపతికి తెలియజేయడం ద్వారా, రాష్ట్రపతి అభిప్రాయాలను మంత్రిమండలికి తెలియజేయడం ద్వారా వీరిద్దరి మధ్య P.M సంధానకర్తగా వ్యవహరిస్తారు.

## దేశనాయకుడు:

» విదేశాలతో వ్యవహరించినప్పుడు ప్రధాని మనదేశ నాయకులుగా వ్యవహరిస్తారు.

* 1983 లో ఢిల్లీలో జరిగిన 7వ అలీన శిఖరాగ్ర సమావేశానికి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.
* ఇందిరమ్మ మరణానంతరం రాజీవ్‌గాంధీ అలీనదేశాల కూటమికి నేతృత్వం వహించారు
* ఇటీవల మన్మోహన్ సింగ్ అమెరికాతో అణు ఒప్పందం(123ఒప్పందం) కుదుర్చుకోవడాన్ని కూడా పరిశీలించవచ్చు.

## దేశ పరిపాలనా సమన్వయకర్త:

» దేశపాలనను సమన్వయపరచటంలో ప్రధాని ఈ క్రింది పదవులను నిర్వహించుటం ద్వారా కీలకపాత్ర పోషిస్తారు.

(a) ప్రణాళికా సంఘం అధ్యక్షులు;
(b) జాతీయాభివృద్ధి మండలి అధ్యక్షులు;
(c) జాతీయ సమైక్యతామండలి అధ్యక్షులు;
(d) జాతీయ భద్రతామండలి అధ్యక్షులు;
(e) అంతర్ రాష్ట్ర కౌన్సిల్ ఛైర్మన్;
(f) అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి అధ్యక్షులు;
(g) జాతీయ జనాభా నియంత్రణ మండలి అధ్యక్షులు;

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

» దేశం ఎదుర్కొనే వివిధ సమస్యలపై అనేక కమిటీలను నియమించుటలో కీలక పాత్ర పోషిస్తారు.

» NHRC, CVS (విజిలెన్స్), పరిపాలనా ట్రిబ్యునళ్ల ఛైర్మన్లు, సమాచార హక్కు చట్టం కమీషనర్ల పేర్లను సూచించే సెలెక్టింగ్ కమిటీలకు నేతృత్వం వహిస్తారు.

» ప్రధానిని సమానుల్లో ప్రథముడు అని వర్ణించినది — లార్డ్ మార్లే

» "కేబినెట్ ప్రభుత్వం అనే భవనానికి ప్రధాని పునాదిరాయి వంటివారు"
— లార్డ్ మన్రో

» "ప్రధానమంత్రి చుక్కల్లో చంద్రుడు" – విలియం వెర్నార్ కోర్ట్స

» "పార్లమెంటరీ ప్రభుత్వమనే పడవను నడిపే కెప్టెన్ ప్రధానమంత్రి"

— రామ్‌సే మ్యూర్

» "అనేక గ్రహాలను తన చుట్టూ తిప్పుకునే నక్షత్రం వంటి వారు ప్రధాని"

— సర్. ఐవర్ జెన్నింగ్స్

» "పార్లమెంటరీ ప్రభుత్వంలో అనేకాంశాలను తన చుట్టూ కల్గివుండే అక్షాంశం వంటివారు"

— H.J. లాస్కి

» "ప్రధానిని సమానులలో ప్రథముడు అనడం వాస్తవం కాదు. ప్రధాని తప్ప మిగిలిన వారంతా సమానులే. వారిపై ఆధిపత్యం వహించేది ప్రధాని"

— J.R. మురద్దల్

» "ప్రధానికి కల్పించిన అధికారాల్ని, ప్రాముఖ్యతను పరిశీలించినట్లయితే వారు నియంతగా మారే ప్రమాదమున్నది" — ప్రొ. K.T. షా

## భారత ప్రధానమంత్రులు

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

1. జవహర్‌లాల్ నెహ్రూ [1947–64] :

» భారతదేశ తొలి ప్రధాని.

» అత్యధిక కాలం (16 సం.ల 286 రోజులు) ప్రధానిగా చేశారు.

» భారత విదేశాంగ విధాన రూపకర్త.

» చైనాకు చెందిన చౌ-ఎన్-లైతో కలిసి పంచశీల ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

» ప్రజాస్వామ్య సామ్యవాదానికి రూపకర్త.

» ఆధునిక నవభారత నిర్మాతగా పిలవబడ్డారు.

» 1959లో పంచాయితీరాజ్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు.

» 1962లో చైనాతో యుద్ధ కారణంగా మనదేశంలో మొదటిసారి జాతీయ అత్యవసర పరిస్థితిని విధింపజేశారు.

» లౌకికవాద సిద్ధాంతాన్ని ఆచరణాత్మకంగా నిరూపించారు.

» "Discovery of India", "Glimpses of World History" గ్రంథాల రచయిత

» మిశ్రమ ఆర్థిక వ్యవస్థ రూపకర్త. పదవిలో ఉండగా మరణించిన మొదటి ప్రధాని.

» 4 సార్లు ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు.

» అలీనోద్యమ వ్యవస్థాపకుల్లో ఒకరు.

2. లాల్ బహదూర్ శాస్త్రి [1964-66] :

» కేంద్రంలో ఎలాంటి పోర్ట్‌ఫోలియో లేకుండానే కేంద్రమంత్రిగా కొనసాగిన మొదటి వ్యక్తి.
» "జై జవాన్, జై కిసాన్" నినాదాన్నిచ్చారు.
» పాకిస్తాన్ (అయూబ్ ఖాన్) తో కలిసి "తాష్కెంట్ ఒప్పందం"పై సంతకాలు చేశారు. 89
» విదేశాల్లో మరణించిన ఏకైక ప్రధాని.
» పదవిలో ఉండగా మరణించిన 2వ ప్రధాని.
» కర్ణాటకలో జరిగిన రైలు ప్రమాదానికి నైతిక బాధ్యతగా మంత్రి పదవికి (నెహ్రూ ప్రభుత్వం) రాజీనామా చేశారు.
» కేంద్రమంత్రిగా పనిచేసి ప్రధాని అయిన మొదటి వ్యక్తి.

(నెహ్రూ మరణం తర్వాత 1964 లోను, లాల్ బహదూర్ శాస్త్రి మరణం తర్వాత 1966 లోనూ (రెండుసార్లు) తాత్కాలిక ప్రధానిగా పనిచేసిన ఏకైక వ్యక్తి – గుల్జారీలాల్ నందా.)

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

3. ఇందిరాగాంధీ [1966-77 and 1980-84]

» తొలి మహిళా ప్రధాని.
» రాజ్యసభ సభ్యురాలిగా ప్రధాని అయిన మొదటి వ్యక్తి.
» సాధారణ ఎన్నికల ద్వారా అత్యధిక కాలం (15 సం.ల 303 రోజులు) ప్రధానిగా పనిచేశారు.
» 4 సార్లు ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు.
» పదవిలో ఉండగా హత్యగావించబడ్డ ఏకైక ప్రధాని మరియు పదవిలో ఉండగా మరణించిన 3వ వ్యక్తి.
» ప్రధానిగా ఉండి సాధారణ ఎన్నికల్లో పోటీచేసి ఓడిన వ్యక్తి.
» "గరీబీ హఠావో" నినాదాన్నిచ్చారు.
» 20 సూత్రాల పథకం ప్రవేశపెట్టారు.
» బ్యాంకుల జాతీయం చేయుట, రాజభరణాల రద్దు ముఖ్యాంశాలు.
» "అన్యాయ్ హఠావో" నినాదాన్నిచ్చారు.
» ఎక్కువసార్లు జాతీయ అత్యవసర పరిస్థితిని విధించారు,
» ఎక్కువ రాజ్యాంగ సవరణలు జరిగినవి.
» ముఖ్యమంత్రులు, గవర్నర్ల మార్పిడి అధికంగా వీరికాలంలోనే జరిగింది.
» 356 వ అధికరణ అధికంగా (ఎక్కువసార్లు) వినియోగించబడింది.
» 1971 లో రష్యాతో 20 సం.ల శాంతి ఒప్పందం జరిగింది.

» 1972లో పాకిస్తాన్ (జుల్ఫీకర్ అలీ భుట్టో) తో "సిమ్లా ఒప్పందం" పై సంతకాలు చేశారు.

» 1974లో మనదేశంలో మొదటి అణుపరీక్షలు పోఖ్రాన్ వద్ద జరిగాయి.

» అలహాబాద్ హైకోర్టు 1975లో ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని తీర్పుచ్చింది.

» "స్వర్ణదేవాలయంపై సైనికచర్య" వీరికాలంలోనే జరిగింది.

» 1982లో 9వ ఆసియా క్రీడలు జరిగాయి.

» 1975లో విధించబడ్డ అంతరంగిక అత్యవసర పరిస్థితి, అవకతవకలపై ప్రత్యేక కోర్టు [illegible] విచారణను ఎదుర్కొన్నారు.

» అరెస్టు చేయబడి 3 రోజులు నిర్బంధించబడ్డ ఏకైక వ్యక్తి.

» కేంద్రమంత్రి → ప్రధానమంత్రి (2వ వ్యక్తి). 1969 కాంగ్రెస్ చీలిక అనంతరం మొదటి మైనార్టీ ప్రభుత్వాన్ని నడిపిన వ్యక్తి.

3. మొరార్జీదేశాయ్ [1977-79]:

» తొలి కాంగ్రెసేతర ప్రధాని.

» దేశంలో తొలి సంకీర్ణ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు.

» పార్లమెంటులో అత్యధిక సార్లు (9 సార్లు) బడ్జెట్ ప్రవేశపెట్టారు.

» నిరంతర ప్రణాళికను ప్రవేశపెట్టారు.

» పంచాయితీరాజ్ వ్యవస్థను, స్థానిక సంస్థల్ని పునర్నిర్మించుటకు 'అశోక్ మెహతా కమిటీ' నియమించారు.

» 2వ వెనకబడిన తరగతుల కమీషన్ (మండల్ కమీషన్) నియమించారు.

» వాస్తవిక అలీన విధానాన్ని అనుసరించాలని తీర్మానించారు.

» ముఖ్యమంత్రి → ప్రధానమంత్రి అయిన మొదటివ్యక్తి.

» రూపాయి విలువను తగ్గించుటను నిరసిస్తూ ఇందిరాగాంధీ ప్రభుత్వం నుండి రాజీనామా చేశారు.

» ఇద్దరు ఉపప్రధానులను నియమించిన ఏకైక ప్రధాని.

» కేంద్ర మంత్రి → ప్రధానమంత్రి (3వ వ్యక్తి).

* పదవికి రాజీనామా చేసిన మొదటి ప్రధానమంత్రి.

## 4. చరణ్ సింగ్ [1979-80]:

» పార్లమెంటులో విశ్వాసతీర్మానం ప్రతిపాదించిన మొదటి వ్యక్తి.
» పార్లమెంటులో అడుగుపెట్టకుండానే రాజీనామా చేశారు.
» రైతుబాంధవుడిగా పేర్గాంచారు. 90
» "సంయుక్త విధాయక దళ్" (SVD) సంస్థను నడిపారు.
» ముఖ్యమంత్రి → ప్రధానమంత్రి (2వ వ్యక్తి).
» కేంద్రమంత్రి → ప్రధానమంత్రి (4వ వ్యక్తి).

## 5. రాజీవ్‌గాంధీ [1984-89]:

» అతి చిన్న వయస్సు (42 Yrs) లో ప్రధాని అయ్యారు.
» లోక్‌సభలో అత్యధిక స్థానాలు (401) గెలుపొందిన ప్రధాని.
» నూతన విద్యావిధానం ప్రవేశపెట్టారు.
» "బేకారీ హఠావో" నినాదాన్నిచ్చారు.
» పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం తీసుకొచ్చారు.
» ఓటింగ్ వయోపరిమితిని 21 నుండి 18 సం॥లకు తగ్గించారు.
» భారత్‌లో Information Technology కి ఆద్యుడు.
» ఆఫ్రికా ఫండ్ ను ఏర్పాటు చేశారు.
» "అస్సాం ఒప్పందం" ఈయన కాలంలో జరిగింది.
» శ్రీలంకకు IPKF-Indian Peace Keeping Force (శాంతి సైనిక దళాలు) పంపినారు.
» ~~అత్యధిక సార్లు (13 సార్లు) కేంద్ర మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించారు.~~
» "గూర్ఖాలాండ్ ఒప్పందం" & "పంజాబ్ ఒప్పందాలు" జరిగినవి.
» బోఫోర్స్, ఫెయిర్ ఫాక్స్ కుంభకోణాలు వెలుగుచూసినవి.
» పంచాయితీరాజ్, స్థానిక స్వపరిపాలనా సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించుటకు L.N. సింఘ్వీ కమిటీని నియమించారు.

* ప్రపంచంలో మొట్టమొదటి విద్యార్థుల ప్రభుత్వంగా పేర్గాంచినది — అస్సాం ప్రభుత్వ 60 మంది పెళ్ళికానివారు MLA లు

6. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ [1989-90] :

» ముఖ్యమంత్రి → ప్రధానమంత్రి (3 వ వ్యక్తి).
» కేంద్రమంత్రి → ప్రధానమంత్రి (5 వ వ్యక్తి).
» అవినీతికి వ్యతిరేకంగా "జనమోర్చా" సంస్థను స్థాపించారు.
» మండల్ కమిషన్ సిఫారసుల అమలుకు శ్రీకారం చుట్టారు.
» 1990 అంతర్‌రాష్ట్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు.
» ఎన్నికల సంస్కరణల కోసం దినేష్ గోస్వామి కమిటీ ఏర్పాటుచేశారు.
» "రామజన్మభూమి - అయోధ్య" వివాదంలో BJP మద్ధతు ఉపసంహరణతో అధికారం కోల్పోయారు.
» "విశ్వాస తీర్మానం" ద్వారా అధికారం కోల్పోయిన మొదటి ప్రధాని.
» నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు.
» జాతీయ SC, STల కమిషన్ ఏర్పాటు జరిగింది.
» బోఫోర్స్, ఫెయిర్‌ఫాక్స్ కుంభకోణాలకు వ్యతిరేకంగా రాజీవ్‌గాంధీ ప్రభుత్వంకు రాజీనామాచేశారు.

7. చంద్రశేఖర్ [1990-91] :

» కేంద్రంలో ఎలాంటి పదవులు అధిష్టించకుండా ప్రధాని అయ్యారు.
» భారత రాజకీయాల్లో "యంగ్ టర్క్" గా పేరు పొందారు.
» "భోండ్సీ బాబా" గా పేరుపొందిన వ్యక్తి.
» భారత్‌లో రాజకీయ పాదయాత్రలకు ఆద్యుడు.
»

8. పి.వి. నరసింహారావు [1991-96] :

» తొలి తెలుగు, తొలి దక్షిణాది ప్రధాని.
» పార్లమెంటులో ఏ సభలోనూ సభ్యత్వం లేకుండానే ప్రధాని అయ్యారు (1 వ వ్యక్తి).
(* తర్వాత నంద్యాల నుండి లోకసభకు ఎన్నిక.)
» మైనార్టీ ప్రభుత్వాన్ని పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగించారు.
» భారత్‌లో ఆర్థిక సంస్కరణలు వరవడులను ప్రవేశపెట్టారు.
» "Look East Policy" ని ప్రవేశపెట్టారు. [పశ్చిమదేశాల్తో (అభివృద్ధి చెందిన దేశాలు) తూర్పు దేశాల్లో అభివృద్ధికి సహకరించుమనడం]

» "దేశ్ బచావో, దేశ్ బనావో" అనే నినాదాన్నిచ్చారు.
» వీరు బహుభాషా కోవిదులు (14 భాషలు).
» అత్యధికంగా (8సార్లు) అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్నారు. 91
» కేంద్రమంత్రి ⟶ ప్రధానమంత్రి (6వ వ్యక్తి).
» ముఖ్యమంత్రి ⟶ ప్రధానమంత్రి (4వ వ్యక్తి).
» 'బాబ్రీమసీదు విధ్వంసం' వీరికాలంలో జరిగింది.
» లఖూభాయి పాఠక్ చీటింగ్ కేసులో 3 సం.లు జైలుశిక్ష (విధింపు) ఎదుర్కొన్నారు.
(స్పెషల్ కోర్టు విధించగా ఢిల్లీ హైకోర్టు కొట్టేసింది)
» "The Insider" గ్రంథ రచయిత.

9. అటల్ బిహారీ వాజ్‌పేయి [1996 లో 13రోజులు & 1998 లో 13 నెలలు & 1999-04]:
» కేంద్రంలో అత్యధికంగా 24 పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్నేర్పాటుచేశారు.
» 1999-2004 వరకు NDA కూటమికి నేతృత్వం వహించారు.
» అవిశ్వాస తీర్మానం ద్వారా ఒక ఓటు తేడాతో అధికారం కోల్పోయారు.
» విశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించి, ఓటింగ్ జరగకుండానే రాజీనామా చేశారు.
» పోఖ్రాన్ లో 2వ సారి అణుపరీక్షలు 1998 లో నిర్వహించబడ్డాయి.
» కార్గిల్ యుద్ధాన్ని సమర్థంగా ఎదుర్కొన్నారు.
» అమెరికాతో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకొనుటకు ప్రయత్నించారు.
» పాక్‌తో స్నేహసంబంధాలు నెలకొల్పుటకు "లాహోర్ బస్సుదౌత్యం" ప్రారంభించారు.
» "జై జవాన్ జై కిసాన్ జై విజ్ఞాన్" నినాదాన్నిచ్చారు.
» 2001లో పార్లమెంటుపై ఉగ్రవాదుల దాడి జరిగింది.
» ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీనుద్దేశించి హిందీలో ప్రసంగించిన మొదటి వ్యక్తి.

## 10. దేవెగౌడ [1996-97]:

» 2వ దక్షిణాది ప్రధాని (కర్ణాటక రాష్ట్రం).

» పార్లమెంటులో ఏ సభలోనూ సభ్యులు కాకుండానే ప్రధాని అయిన 2వ వ్యక్తి.

» ముఖ్యమంత్రి → ప్రధానమంత్రి (5వ వ్యక్తి).

» 13 పార్టీలతో కూడిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు.

» 3వ కూటమి ద్వారా కేంద్రంలో అధికారం నిర్వహించారు.

» కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం నిర్వహించారు.

» విశ్వాస తీర్మానంలో ఓడిపోవడం ద్వారా అధికారం కోల్పోయిన 2వ ప్రధాని.

» రాజ్యసభ సభ్యుడిగా ప్రధాని అయిన 2వ వ్యక్తి.

## 11. ఐ.కె. గుజ్రాల్ [1997-98]:

» దేవెగౌడ ప్రభుత్వ పతనానంతరం యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు.

» రాజ్యసభ సభ్యుడిగా ప్రధాని అయిన 3వ వ్యక్తి.

» కేంద్రమంత్రి → ప్రధానమంత్రి (7వ వ్యక్తి).

» "గుజ్రాల్ డాక్ట్రిన్" పేరుతో మనదేశ విదేశాంగ విధానానికి నూతనరూపం కల్పించారు.

» కాంగ్రెస్ మద్దతు ఉపసంహరణతో పదవికి రాజీనామా చేశారు.

## 12. డా॥ మన్మోహన్ సింగ్ [2004-ప్రస్తుతం]:

» రాజ్యసభ సభ్యుడిగా ప్రధాని అయిన 4వ వ్యక్తి.
*(అస్సాం నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు).

» నెహ్రూ తర్వాత ప్రధాని పూర్తి పదవీకాలం నిర్వహించి వరుసగా 2వ సారి అధికారం చేపట్టిన ఏకైక వ్యక్తి.

» 14 పార్టీలతో కూడిన UPA కూటమికి మొదటిసారి, 13 పార్టీలతో కూడిన UPA కూటమికి 2వ సారి నేతృత్వం వహించారు.

» కేంద్రమంత్రి → ప్రధానమంత్రి (8వ వ్యక్తి).

» P.V. నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా తొలి ఆర్థిక సంస్కరణలను, ప్రధానమంత్రిగా 2వ ఆర్థిక సంస్కరణల్ని ప్రవేశపెట్టారు.

» మైనార్టీల సంక్షేమానికి '15 సూత్రాల పథకం'.

» తొలి పదవీకాలంలో 2 సార్లు విశ్వాస పరీక్ష ఎదుర్కొన్నారు.

» అమెరికాతో "123 అణు ఒప్పందం" జరిగింది.

» గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టారు.

» కేంద్ర, రాష్ట్ర సంబంధాల పరిశీలను మదన్ మోహన్ పూంఛీ కమీషన్ ఏర్పాటు. 92

» శివరాజ్‌పాటిల్ నేతృత్వంలో అంతర్‌రాష్ట్ర మండలి నుండి ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై తగిన సూచనలను కోరడం జరిగింది.

# ఉపప్రధానమంత్రి

» భారత రాజ్యాంగంలో ఉపప్రధాని పదవిని గూర్చి ప్రస్తావించలేదు.

» ప్రభుత్వంలో లేక ఒక రాజకీయ పార్టీలో సమానస్థాయిగల నాయకులున్న సందర్భంలో పరిస్థితులు & అవసరాలననుసరించి ఈ పదవినేర్పాటు చేస్తారు.

| | | | |
|---|---|---|---|
| 1. | సర్దార్ వల్లభాయ్ పటేల్ | 1947-50 | జవహర్‌లాల్ నెహ్రూ |
| 2. | మొరార్జీదేశాయ్ | 1967-69 | ఇందిరాగాంధీ |
| 3. | (a) బాబూ జగ్జీవన్‌రాం<br>(b) చరణ్‌సింగ్ | 1977-79 | మొరార్జీదేశాయ్ |
| 4. | వై.బి. చవాన్ | 1979-80 | చరణ్‌సింగ్ |
| 5. | దేవీలాల్ | 1989-90 | వి.పి. సింగ్ |
| 6. | దేవీలాల్ | 1990-91 | చంద్రశేఖర్ |
| 7. | ఎల్.కె. అద్వానీ | 2002-04 | వాజ్‌పేయి |

» 1989లో దేవీలాల్ ఉపప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయడం రాజ్యాంగ విరుద్ధమని S.C లో సవాలు చేయగా, S.C భారత రాజ్యాంగంలో మంత్రుల రకాలను మరియు స్థాయిలను గూర్చి ఎలాంటి ప్రస్తావనా చేయబడనందున ఉపప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయడం రాజ్యాంగ విరుద్ధం కాదని తీర్పునిచ్చింది.

# కేంద్ర మంత్రి మండలి

» భారత్ పార్లమెంటరీ తరహా విధానం అనుసరిస్తున్నందున ప్రధాని అధ్యక్షతన ఉండే మంత్రి మండలి వాస్తవిక అధికారిగా వ్యవహరిస్తుంది. 93

» "పార్లమెంటరీ ప్రభుత్వమనే పడవకు క్యాబినెట్ చుక్కాని వంటిది" — రామ్సేమ్యూర్

» భారత రాజ్యాంగంలో కేంద్ర మంత్రి మండలిలోని మంత్రుల యొక్క హోదాలను, రకాలను మరియు స్థాయిలను గురించి ఎలాంటి ప్రస్తావనా లేదు.

» 1949 లో గోపాలస్వామి అయ్యంగార్ నేతృత్వంలో ఏర్పాటు చేయబడిన కమిటీ బ్రిటన్‌లో అమల్లోవున్న మంత్రివర్గ రకాలను దృష్టిలోవుంచుకుని ఈ విధంగా వర్గీకరించినది.

(a) క్యాబినెట్ మంత్రులు

(b) సహాయ మంత్రులు (State ministers)

(c) డిప్యూటీ మంత్రులు

» భారత రాజ్యాంగంలో మంత్రివర్గ సభ్యుల సంఖ్యపై కూడా ఏ ప్రస్తావనా లేదు.

» 1966 లోని మొదటి పరిపాలనా సంస్కరణల కమీషన్ కేంద్ర మంత్రి మండలి సభ్యుల సంఖ్య పార్లమెంటు సభ్యుల సంఖ్యలో 10% మించకుండా ఉండాలి. రాష్ట్ర మంత్రి మండలి సభ్యుల సంఖ్య కూడా శాసనసభ సభ్యుల సంఖ్యలో 10% కి మించరాదని సూచించినది.

» 2003 లో 91 వ సవరణ ద్వారా కేంద్రంలోను, రాష్ట్రాల్లోను మంత్రి మండలి సభ్యుల సంఖ్యను లోక్‌సభ సభ్యుల సంఖ్యలో 15% మించకుండా, రాష్ట్రాల్లో నైతే విధానసభ సభ్యుల సంఖ్యలో 15% మించరాదని నిర్ణయించారు.

* 91వ సవరణ లోని 1(B) సెక్షన్ ప్రకారం, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం ద్వారా అనర్హుడిగా ప్రకటించబడిన వ్యక్తిని ఆ ప్రభుత్వ పదవీకాలం ముగిసేవరకూ మంత్రి పదవిలోకి తీసుకోరాదు.

## క్యాబినెట్ మంత్రులు:

» ప్రభుత్వంలో కీలక శాఖలు నిర్వహించే మంత్రులు కేంద్ర క్యాబినెట్ హోదా కల్గివుంటారు.

» వారానికొకసారి క్యాబినెట్ సమావేశమవుతుంది.

» 'క్యాబినెట్' అనే పదాన్ని 1978 లో 44 వ సవరణ ద్వారా 352 వ అధికరణలో చేర్చారు.

» క్యాబినెట్ మంత్రులు వారివారి శాఖల విషయాల్లో అంతిమ నిర్ణయాధిపతులు.

» క్యాబినెట్ నుండి ఏర్పడే రాజకీయ వ్యవహారాల కమిటీ (PAC) సూపర్ క్యాబినెట్‌గా వ్యవహరిస్తుంది.

» క్యాబినెట్ మంత్రులు MPలుగా పొందే 68,000/- వేతనంతోపాటు అదనంగా

10,000/- జీతభత్యం పొందుతారు.

## రాష్ట్ర మంత్రులు (State ministers) :

» వీరిలో 2 రకాల సహాయ మంత్రులుంటారు.

(a) స్వయం ప్రతిపత్తి కలిగినవారు – క్యాబినెట్ స్థాయి కలిగిన మంత్రులు లేని శాఖలకు స్వయం ప్రతిపత్తి కలిగిన సహాయ మంత్రుల్ని నియమిస్తారు.

(b) స్వయం ప్రతిపత్తి లేనివారు – ఈ స్థాయి కలిగిన మంత్రులు పూర్తిగా క్యాబినెట్ మంత్రులకు సహాయకులుగా పనిచేస్తారు.

» ఈ రకమైన మంత్రులు క్యాబినెట్ సమావేశాలకు హాజరుకారు. అనగా వారి శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చకు ప్రధాని ఆహ్వానం మేరకు మాత్రమే హాజరవుతారు.

» సాధారణ పార్లమెంటు సభ్యుల వేతనంతో పాటు అదనంగా 7000/- జీతభత్యం పొందుతారు.

## డిప్యూటీ మంత్రులు :

» వీరు పూర్తిగా క్యాబినెట్, రాష్ట్ర మంత్రులకు సహాయకులుగా పనిచేస్తారు.

» వీరు కేవలం ఏదైనా ప్రత్యేక సందర్భంలో మొత్తం మంత్రివర్గ సమావేశానికి మాత్రమే హాజరవుతారు.

» సాధారణ MPల జీతభత్యాలతో పాటు 5000/- అదనంగా పొందుతారు.

## కేంద్ర మంత్రి మండలి ముఖ్య విధులు :

» దేశ పరిపాలనకు అవసరమైన శాసనాలకు రూపకల్పన చేస్తుంది.

» లోకసభకు సమిష్టి బాధ్యత వహిస్తుంది.

» రాష్ట్రపతి పార్లమెంటునుద్దేశించి చేసే ప్రసంగ పాఠాన్ని రూపొందిస్తుంది.

» బడ్జెట్‌తో సహా దేశ ఆర్థిక విధానాలకు రూపకల్పన చేస్తుంది.

» ప్రపంచంలో వచ్చే మార్పులననుసరించి ప్రభుత్వ విధానాల్లో మార్పులు చేస్తుంది.

» భారత విదేశాంగ విధానానికి రూపకల్పన చేస్తుంది.

» 356 వ అధికరణ – రాష్ట్రపతి పాలన విధించబడిన రాష్ట్రాల పాలనా వ్యవహారాల్ని పర్యవేక్షిస్తుంది.

» విదేశాల దాడులనుండి మరియు యుద్ధాలనుండి రక్షించే రక్షణ బాధ్యతల్ని నెరవేరుస్తుంది.

» శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్రాలకు సహకారాన్నందిస్తుంది.

» దేశ పరిపాలనా నిర్వహణలో రాష్ట్రపతికి సలహాలు, సహాయాన్నందిస్తుంది.

» రాష్ట్రపతి తన స్వయాధికారాలను కేంద్ర మంత్రి మండలి సలహామేరకు మాత్రమే నిర్వహిస్తారు.

» రాష్ట్రపతి అత్యవసరాధికారాలన్నింటినీ మంత్రిమండలి సలహామేరకు మాత్రమే నిర్వహిస్తారు.

» రాష్ట్రపతి రాజ్యాంగబద్ధంగా నియమించబడే పదవుల పేర్లన్నిటినీ మంత్రిమండలి సిఫార్సు చేస్తుంది.

» నియోజిత శాసన బాధ్యతలను నిర్వహిస్తుంది.

94

## సమిష్టి బాధ్యతా సూత్రంలో ఇమిడివున్న అంశాలు:

⇒ ఏ శాఖకు సంబంధించిన మంత్రైనా లోకసభలో ప్రవేశపెట్టిన బిల్లు వీగిపోయినప్పుడు మంత్రిమండలి రాజీనామా చేయాలి.

⇒ ప్రధాని లోకసభలో ప్రవేశపెట్టే విశ్వాస తీర్మానం ఓడిపోయినప్పుడు మంత్రిమండలి మొత్తం రాజీనామా చేయాలి.

⇒ రాష్ట్రపతి పార్లమెంటునుద్దేశించి చేసే ప్రసంగపాఠానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం లోకసభలో వీగిపోయినప్పుడు ప్రభుత్వం రాజీనామా చేయాలి.

⇒ ప్రతిపక్షాలు ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానం లోకసభలో నెగ్గితే ప్రభుత్వం రాజీనామా చేయాలి.

⇒ ప్రైవేటు బిల్లులు (అనధికార బిల్లులు) లోకసభలో నెగ్గితే ప్రభుత్వం రాజీనామా చేయాలి.

⇒ ప్రతిపక్షాలు బడ్జెట్ కేటాయింపులపై లోకసభలో కోత తీర్మానాలు ప్రవేశపెట్టి నెగ్గినప్పుడు ప్రభుత్వం రాజీనామా చేయాలి.

⇒ ప్రధాని పదవి ఏకారణం చేత ఖాళీ అయినా మంత్రిమండలి మొత్తం రద్దవుతుంది.

⇒ అధికారంలోవున్న మంత్రిమండలి లోకసభ ఎన్నికల్లో తిరిగి విజయం సాధించినప్పటికీ వారు తమ రాజీనామాను సమర్పించి తిరిగి ప్రమాణ స్వీకారం చేయాల్సివుంటుంది.

*[భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిబాధ్యతా సూత్రంపై ఆధారపడి పనిచేస్తున్నవి.]

సమిష్టి బాధ్యతా సూత్రాన్ని ధిక్కరించడం లేదా ఉల్లంఘించడం వలన కేంద్రమంత్రిమండలి నుండి వైదొలగిన మంత్రులు లేక తొలగించబడిన మంత్రులు:

1. హిందూకోడ్ బిల్లు విషయమై నెహ్రూతో విభేదించి కేంద్రమంత్రిమండలికి రాజీనామా చేసిన వ్యక్తి. — Dr. B.R. అంబేద్కర్.
2. ప్రణాళికా సంఘానికి కల్పించిన ప్రాధాన్యత లేక దాని నిర్మాణ విషయంలో నెహ్రూతో విభేదించి రాజీనామా చేసిన వ్యక్తి — V.V. గిరి
3. తన ఆర్థిక విధానాలు నచ్చలేదనే కారణంతో రాజీనామా చేసిన వ్యక్తి. — జాన్ మత్తై
4. బొంబాయి రాష్ట్రాన్ని విభజించుటను వ్యతిరేకంగా రాజీనామా చేసిన వ్యక్తి — సి.డి. దేశ్‌ముఖ్

5. చైనాతో యుద్ధ సందర్భంగా పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు చేయడం వలన కేంద్ర మంత్రి మండలి నుండి తొలగించబడిన వ్యక్తి — V.K. కృష్ణమీనన్

6. పాకిస్తాన్‌తో లాల్ బహదూర్ శాస్త్రి చేసుకున్న తాష్కెంట్ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామా చేసినవారు — మహావీర్ త్యాగి

7. త్రిభాషా సూత్రం విషయంలో తలెత్తిన విభేదాలననుసరించి కేంద్ర మంత్రి మండలికి రాజీనామా చేసినవారు — M.C. చాగ్లా

8. రూపాయి విలువను తగ్గించుటను నిరసిస్తూ రాజీనామా చేసినవారు — మొరార్జీ దేశాయ్

9. జనతా ప్రభుత్వ కాలంలో ద్వంద్వ సభ్యత్వ విషయమై రాజీనామా చేసినవారు — చరణ్‌సింగ్

10. ముస్లిం మహిళల వివాహం, విడాకులు మరియు హక్కుల చట్టం విషయంలో రాజీనామా (రాజీవ్‌తో విభేదించి) చేసినవారు — ఆరిఫ్ మహ్మద్‌ఖాన్

11. బోఫోర్స్, ఫెయిర్ ఫ్యాక్స్ కుంభకోణాల విషయమై రాజీవ్‌గాంధీ ప్రభుత్వానికి రాజీనామా చేసినవారు — V.P. సింగ్

12. బాబ్రీ మసీదు విధ్వంసం తర్వాత 4 రాష్ట్రాల్లోని ఎన్నికల ఫలితాలకు P.V. నరసింహారావును విమర్శించుటవల్ల తొలగించబడిన మంత్రి — కుమార మంగళం

13. గోధ్రా అల్లర్ల విషయమై వాజ్‌పేయి ప్రభుత్వానికి రాజీనామా చేసినది. — రామ్‌విలాస్ పాశ్వాన్

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# పార్లమెంటు

⇒ భారతదేశ అత్యున్నత శాసనశాఖ పార్లమెంట్
⇒ రాష్ట్రపతి పార్లమెంటు సభ్యులు కానప్పటికీ పార్లమెంటులో భాగంగానే పరిగణిస్తారు.
⇒ 79 వ అధికరణ – రాజ్యసభ, లోకసభ మరియు రాష్ట్రపతి కలిసి పార్లమెంటుగా వ్యవహరిస్తారు.
⇒ 1919 చట్టంద్వారా భారత్‌లో ద్విసభా విధానాన్ని ప్రవేశపెట్టారు.
⇒ 1954లో లోక్‌సభ మొదటి స్పీకరైన జి.వి. మవలాంకర్ ఎగువసభను 'రాజ్యసభ'గాను, దిగువసభను 'లోకసభ'గాను మొదటగా వర్ణించారు.
⇒ 1952లో భారత పార్లమెంటు ఏర్పడినది.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## రాజ్యసభ :

⇒ 80 వ అధికరణ – రాజ్యసభను గురించి తెలియజేస్తున్నది.
⇒ రాజ్యసభను రాష్ట్రాల సభగాను, రాష్ట్రాల పరిషత్‌గాను, రాష్ట్రాల మండలిగాను, ఎగువసభ అని, పెద్దలసభ అని వర్ణిస్తారు.
⇒ రాజ్యసభ సభ్యుల సంఖ్యను పార్లమెంటు నిర్ణయిస్తుంది.
⇒ 1951, ప్రజాప్రాతినిధ్య చట్టాన్నను సరించి గరిష్ట సంఖ్య 250 గా నిర్ణయించారు.
⇒ ప్రస్తుతం రాజ్యసభ సభ్యుల సంఖ్య 245.
⇒ రాష్ట్రాల నుండి ఎన్నికైన సభ్యుల సంఖ్య 229.
⇒ ఢిల్లీ నుండి ముగ్గురు, పాండిచ్చేరి నుండి ఒకరు ఆయా శాసనసభలచే ఎన్నుకోబడతారు.
⇒ రాష్ట్రపతి కళలు, సాహిత్యం, సైన్స్ మరియు సామాజిక సేవా రంగాలలో ప్రతిభావంతులైన 12 మంది సభ్యుల్ని నియమిస్తారు.
⇒ రాజ్యసభ సభ్యుల సంఖ్యను గూర్చి 4 వ షెడ్యూల్ తెలియజేస్తున్నది.
⇒ ప్రారంభంలో జనాభాననుసరించి, వైశాల్యంను దృష్టిలో పెట్టుకొని వివిధ రాష్ట్రాల నుండి ఎన్నుకోబడే సభ్యుల సంఖ్యను నిర్ణయించారు.
⇒ 83 వ అధికరణ – లోకసభ యొక్క పదవీకాలం గురించి పేర్కొన్నప్పటికి రాజ్యసభ పదవీకాలంపై ఎలాంటి ప్రస్తావనా లేదు.

⇛ 1951 ప్రజాప్రాతినిధ్య చట్టాన్ననుసరించి రాజ్యసభ సభ్యుల పదవీకాలం 6 సం.లుగా నిర్ణయించారు.

» రాజ్యసభ సభ్యులు మొత్తం ఒకేసారి ఎన్నికవ్వరు. అదేవిధంగా ఒకేసారి పదవీ విరమణ చేయరు.

» సభలోని మొత్తం సభ్యుల సంఖ్యలో 1/3 వంతు సభ్యులు పదవీ విరమణ చేయగా అంతేస్థాయిలో అనగా 1/3 వంతు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు.

* రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలు జరుగుతున్నందున, దీనిని రద్దు చేయుటకు అవకాశం లేనందున ఈ సభను 'నిరంతర సభ' మరియు 'శాశ్వత సభ' అని వర్ణించవచ్చు.

» రాజ్యసభ సభ్యులను రాష్ట్రాల శాసనసభల సభ్యులు నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిపై ఎన్నుకుంటారు.

» అమెరికాలో మాదిరిగానే మనదేశంలోని రాజ్యసభలో రాష్ట్రాల ప్రాతినిధ్యం వహించినప్పటికీ అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించబడలేదు.

* రాజ్యసభలో అత్యధిక స్థానాలు కలిగివున్న రాష్ట్రాలు:

| | |
|---|---|
| ఉత్తర ప్రదేశ్ | — 31 |
| మహారాష్ట్ర | — 19 |
| ఆంధ్ర ప్రదేశ్ | — 18 |
| తమిళనాడు | — 18 |
| పశ్చిమ. బెంగాల్ | — 16 |
| బీహార్ | — 16 |

* అతితక్కువ స్థానాలు రాష్ట్రాలు:

- అస్సాం (7) మినహా మిగిలిన 7 ఈశాన్య రాష్ట్రాలు, గోవా నుండి ఒక్కొక్కటి చొప్పున రాజ్యసభలో రాష్ట్రాలకు ప్రాతినిధ్యమున్నది.

» రాజ్యసభ స్థానాలకు ఎలాంటి రిజర్వేషన్లు వర్తించవు.

» రాజ్యసభ సభ్యులు 99వ అధికరణ ప్రకారం, రాష్ట్రపతి సమక్షంలోగానీ, వారిచే నియమించబడ్డ అధికారి సమక్షంలోగాని ప్రమాణస్వీకారం చేస్తారు.

» రాజ్యసభ సమావేశాలకు 89వ అధికరణను అనుసరించి ఉపరాష్ట్రపతి Ex officio chairman (అధ్యక్షుడు) గా వ్యవహరిస్తారు. సభలో

సభ్యులు కానప్పటికీ ఉపరాష్ట్రపతి రాజ్యసభకు అధ్యక్షత వహిస్తారు.

» ఛైర్మన్ సభకు హాజరుకాని సందర్భంలో అధ్యక్షత వహించుటకు రాజ్యసభ సభ్యులు Dy. ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. 96

» ఛైర్మన్, Dy. ఛైర్మన్‌లిద్దరూ సభకు హాజరుకాని సందర్భంలో అధ్యక్షునిగా ఛైర్మన్ ప్యానెల్ ఛైర్మన్‌ల(6గురు)ను ప్రకటిస్తారు.

* పై వారెవరూ హాజరుకాని సందర్భంలో సభచే ఎన్నుకోబడే వ్యక్తి అధ్యక్షత వహిస్తారు.

» రాజ్యసభ సమావేశాలు నిర్వహించుటకు కావల్సిన కనీస సభ్యుల సంఖ్య అనగా 'కోరం' మొత్తం సభ్యుల సంఖ్యలో $\frac{1}{10}$ వంతు.

» <u>100 వ అధికరణ</u>- 'కోరం'ను గురించి తెలియజేస్తుంది.

» రాజ్యసభలో ప్రతిపక్ష నాయకులుగా గుర్తింపు పొందాలంటే ఒక రాజకీయ పార్టీ సాధించాల్సిన సభ్యుల సంఖ్య 1/10 వంతు.

» రాజ్యసభలో మొదటి గుర్తింపు పొందిన ప్రతిపక్ష నాయకులు:
— కమలాపతి త్రిపాఠీ (1977): కాంగ్రెస్

» రాజ్యసభకు మొదటి ఛైర్మన్‌గా పనిచేసినవారు:
— సర్వేపల్లి రాధాకృష్ణన్

» రాజ్యసభ మొదటి Dy. ఛైర్మన్: వి. యస్. కృష్ణమూర్తి

» రాజ్యసభ ప్రస్తుత ఛైర్మన : హామీద్ అన్సారి (జమ్ము & కాశ్మీర్)

» " " Dy. ఛైర్మన్ : రహమాన్ ఖాన్ (కర్నాటక)

» రాజ్యసభ ప్రస్తుత నాయకులు : డా॥ మన్మోహన్ సింగ్

» " " ప్రతిపక్షనేత : అరుణ్ జైట్లీ

» రాజ్యసభ Dy. ఛైర్మన్ పదవీకాలం రాజ్యాంగబద్ధంగా నిర్ధారించనప్పటికీ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగినంతకాలం అనగా 6 పదవీకాలం ముగిసే వరకూ (6 సం॥ వరకు) పదవిలో కొనసాగవచ్చును.

» రాజ్యసభ ఛైర్మన్, Dy. ఛైర్మన్‌లను పదవినుండి తొలగించేటప్పుడు తొలగింపు తీర్మాన నోటీస్‌ను 14 రోజులముందు సభాధిపతికి అందించాలి.

» చైర్మన్ లేదా డి. చైర్మన్‌లు ఎవరిపై అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు వారు సభకు అధ్యక్షత వహించరాదు.

» ఉపరాష్ట్రపతి అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్నప్పుడు సభకు హాజరుకావచ్చు కానీ ఓటింగ్‌లో పాల్గొనరాదు.

» డి. చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు వారు సభకు హాజరుకావచ్చు. సాధారణ సభ్యునిగా ఓటింగ్‌లో పాల్గొనవచ్చు. ఈ తీర్మానంలో సభలో బలాబలాలు సమానమైనప్పుడు ఉపరాష్ట్రపతి తన 'కాస్టింగ్ ఓటు'ను వినియోగించవచ్చును.

* 100 వ అధికరణ – ఉపరాష్ట్రపతి తనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంలో తప్ప మిగతా బిల్లులన్నింటి విషయంలోనూ ఒకవేళ బలాబలాలు సమానమైనప్పుడు వారు తన 'కాస్టింగ్ ఓటు'ను వినియోగించుకోవచ్చు.

* 2003లో ప్రజాప్రాతినిధ్య చట్టంలో చేయబడిన సవరణను అనుసరించి రాజ్యసభకు పోటీచేయు అభ్యర్థులు ఆ రాష్ట్ర నివాసస్థల సర్టిఫికేట్‌ను సమర్పించాల్సినవసరం లేదు.

## రాజ్యసభ ప్రత్యేక అధికారాలు:

» 249 వ అధికరణ – రాజ్యసభ రాష్ట్ర జాబితాలోని అంశాలలో ఏదైనా ఒక అంశం జాతీయ ప్రాముఖ్యతను కలిగివున్నదని ప్రత్యేక తీర్మానాన్ని (2/3 వంతు మెజారిటీ) ఆమోదించినట్లయితే ఆ అంశముపై శాసనాన్ని రూపొందించే అధికారం రాష్ట్రం నుండి కేంద్రానికి బదిలీ అవుతుంది.

*ఉదా: 1965లో ఆహారధాన్యాల విషయంలో రాజ్యసభ తీర్మానాన్ని అనుసరించి కేంద్రం శాసనాన్ని రూపొందించింది.

» రాజ్యసభ తీర్మానం ద్వారా కేంద్రం రూపొందించిన శాసనం 1 సం. వరకు అమల్లో ఉంటుంది. ఒకవేళ రాజ్యసభ మరొక తీర్మానాన్ని ఆమోదించినట్లయితే మరొక సం. చొప్పున ఎంతకాలమైనా పొడిగించవచ్చు.

» 312 వ అధికరణ – భారత్‌లో నూతన అఖిలభారత సర్వీసుల ఏర్పాటు చేయాలంటే రాజ్యసభ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించాలి.

* ఉదా:- సర్కారియా కమీషన్ సూచనల ద్వారా IES మరియు IHMS లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదన కలదు. IES- Indian Engineering Service
IHMS- Indian Health & Medical Service

» దేశంలో ఎలాంటి అత్యవసర పరిస్థితిని విధించినా, ఒకవేళ ఆ సమయంలో లోకసభ రద్దయి ఉన్నట్లయితే రాజ్యసభ రాష్ట్రపతి ప్రకటనను తప్పనిసరిగా ఆమోదించాలి.

» ఉపరాష్ట్రపతిని పదవినుండి తొలగించు తీర్మానమును మొదటగా రాజ్యసభలో మాత్రమే ప్రవేశ పెట్టాలి.

» రాజ్యసభ సభ్యుల్ని ఎన్నుకునే సందర్భంలో వినియోగించే నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో కూడా క్రింది అంశాలుంటాయి.

(a) ప్రాధాన్యతను అనుసరించి ఓటువేయడం
(b) బహుళ సభ్య నియోజక వర్గం
(c) కోటా పద్ధతి
(d) ఓటు బదలాయింపు పద్ధతి

* ఒక రాష్ట్రంనుండి ఎన్నుకోవాల్సిన సభ్యుల సంఖ్యచే ఆ రాష్ట్ర MLAల సంఖ్యను భాగించగా వచ్చు విలువను 'కోటా'గా భావిస్తారు.

Ex: APలో ఎన్నుకోవాల్సిన సభ్యుల సంఖ్య '6' కాగా కోటా విలువ '49' కారణం మొత్తం MLAలు 294 మంది.

# లోక్ సభ

» ~~80ని~~ 81 వ అధికరణ లోక్‌సభ నిర్మాణం గూర్చి తెలియజేస్తున్నది.

» 83 వ అధికరణ — లోక్‌సభ పదవీకాలం 5 సం.లు

*(పదవీకాలం ముగియకముందే రాష్ట్రపతి దీన్ని రద్దుచేయవచ్చు)

* జాతీయ అత్యవసర కాలంలో ఈ సభ పదవీకాలం 1 సం. పొడిగించొచ్చు.

* అత్యవసర కాలం ముగిసిన 6 నెలల్లోగా ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలి.

» లోక్‌సభ సభ్యుల సంఖ్య:

మొదటి లోక్‌సభ (1952) - 489+2

ప్రస్తుత " - 543+2

» ప్రస్తుత సంఖ్య 1973లోని 31 వ సవరణ ద్వారా నిర్ధారించబడింది.

» 1971 జనాభా లెక్కల ఆధారంగా ప్రస్తుత సంఖ్య నిర్ణయించబడినది.

* 82వ అధికరణ - దేశంలో పదిసంవత్సరాలకొకసారి జరిగే జనాభా లెక్కల సేకరణ తర్వాత ప్రభుత్వం ఒక De-Limitation కమిటీ నేర్పాటుచేస్తుంది. ఈ కమిటీ సూచనలను అనుసరించి పార్లమెంట్ నియోజక వర్గాల సంఖ్యను నిర్ధారిస్తుంది.

» 1976లోని 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా 2001 వరకు పార్లమెంటు మరియు శాసనసభల స్థానాల సంఖ్య విషయంలో మార్పు చేయరాదని నిర్ణయించారు.

» 2001 లో 84 వ సవరణ ద్వారా MP, MLA ల సంఖ్యలో 2026 ~~తర్వాత~~ వరకు ఎలాంటి మార్పు చేయరాదు.

* 2026 తర్వాత 2031 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే సంఖ్యలో సవరణ చేయాలి.

» ఇటీవల జస్టిస్ కుల్దీప్ సింగ్ నేతృత్వంలోని De-Limitation కమిటీ సూచనలను అనుసరించి పార్లమెంట్, శాసనసభల నియోజకవర్గాల్ని పునర్వ్యవస్థీకరించారు.

» 87 వ రాజ్యాంగ సవరణ (2003) — 2001 జనాభా లెక్కల ఆధారంగా నియోజక వర్గాలు పునర్వ్యవస్థీకరించారు.

» నియోజక వర్గాలను భౌగోళికంగాను, రిజర్వేషన్ల పరంగాను పునర్వ్యవస్థీకరించారు కానీ సంఖ్య విషయంలో ఎలాంటి మార్పు లేదు.

» నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణను "**గెర్రీ మాండరింగ్**" అంటారు.

* నేటి వరకు భారత్‌లో 4 డీలిమిటేషన్ కమిటీలు ఏర్పడి పనిచేశాయి.

» 31 వ సవరణ – లోక్‌సభ గరిష్ఠ సభ్యుల సంఖ్యగా 550+2 ను నిర్ణయించారు.

– రాష్ట్రాలనుండి 530 మందిని ఎన్నుకుంటారు.

– కేంద్రపాలిత ప్రాంతాల నుండి 20 మందిని ఎన్నుకోవాల్సి ఉండగా, ప్రస్తుతం 13 మందిని మాత్రమే ఎన్నుకుంటున్నారు.

* [ఢిల్లీ–7, మిగిలిన 6 ప్రాంతాల నుండి 6గురు]

» నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ తదనంతరం ప్రస్తుతం దేశంలో వైశాల్యం రీత్యా

అతిపెద్ద నియోజక వర్గాలు: 1. లడక [జమ్ము & కాశ్మీర్]

2. బార్మెర్ [రాజస్థాన్]

అతిచిన్న నియోజక వర్గాలు: దక్షిణ ముంబయి, వాయువ్య ముంబయి

» ఓటర్ల రీత్యా అతిపెద్ద నియోజక వర్గాలు: 1. ఉన్నావో [ఉత్తర ప్రదేశ్]

2. మల్కాజ్‌గిరి [ఆంధ్రప్రదేశ్]

అతిచిన్న నియోజక వర్గాలు: లక్షద్వీప్ మరియు

డయ్యు డామన్

భారతదేశంలో ఎక్కువ సంఖ్యలో నియోజక వర్గాలను కలిగివున్న రాష్ట్రాలు:

1. ఉత్తర ప్రదేశ్ – 80
2. మహారాష్ట్ర – 48
3. ఆంధ్ర ప్రదేశ్ – 42
4. ప. బెంగాల్ – 42
5. తమిళనాడు – 39
6. బీహార్ – 36
7. మధ్యప్రదేశ్ – 29
8. కర్నాటక – 28

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

అతితక్కువ నియోజకవర్గాలు (ల సంఖ్యలో)

సిక్కిం, మిజోరాం మరియు నాగాలాండ్‌లు: ఒకొక్క స్థానం

త్రిపుర, మణిపూర్, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్

మరియు గోవాలు: రెండేసి స్థానాలు

» ఇటీవల నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ కారణంగా లోక్‌సభలో SC, STలకు (రి) సీట్ల సంఖ్య పెరిగినది. [రిజర్వేషన్లు]

- SCలకు గతంలో 79 స్థానాలు, ప్రస్తుతం 84.
- STలకు " 41 స్థానాలు, " 47

» లోక్‌సభ సభ్యులు 99వ అధికరణ ప్రకారం రాష్ట్రపతి సమక్షంలో లేక వారిచే నియమించబడ్డ అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.

» లోక్‌సభ సమావేశాలు నిర్వహించుటకు కావలసిన 'కోరం' సభ్యులు : $\frac{1}{10}$ వంతు

» భారత పార్లమెంటుకు 'కోరం' సంఖ్యను నిర్ణయించే అధికారం ఉన్నది [100వ అధికరణ].

» లోక్‌సభలో ప్రతిపక్ష నాయకునిగా గుర్తింపు పొందాలంటే పార్టీ సాధించాల్సిన కనీస సభ్యుల సంఖ్య 1/10 వంతు.

» లోక్‌సభలో గుర్తింపు పొందిన మొట్టమొదటి ప్రతిపక్ష నేత:
— వై.బి. చవాన్ [కాంగ్రెస్] : 6వ లోక్‌సభ [1977]

» గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతకు కేంద్ర క్యాబినెట్ హోదాను కల్పించారు.

» 14వ లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు : ఎల్.కె. అద్వానీ

» 15వ " " " నాయకురాలు : సుష్మా స్వరాజ్

» 14వ " & 15వ లోక్‌సభలోను సభానాయకులు: ప్రణబ్‌కుమార్ ముఖర్జీ

పార్లమెంటుకు పోటీచేయుటకు కనీస అర్హతలు:

* భారత పౌరులై ఉండాలి.
* కేంద్ర, రాష్ట్రాల్లో ఆదాయాన్నిచ్చే ఉద్యోగం చేసేవారై ఉండరాదు.
* లోక్‌సభకు పోటీ చేయాలంటే 25 సం.లు, రాజ్యసభకైతే 30 సం.ల వయస్సు కలిగివుండాలి.
* సాధారణ అభ్యర్థులైతే 10,000/- [25,000/-] లను; SC, STలైతే 5,000/- [12,500/-] డిపాజిట్ చెల్లించాలి.
* 2 లేదా అంతకంటే ఎక్కువ సం.లు జైలుశిక్ష విధించబడ్డ వారై ఉండరాదు.
* 25% ప్రభుత్వ పెట్టుబడుల్ని కలిగివున్న కంపెనీలో డైరెక్టర్‌గా పనిచేసేవారై ఉండరాదు.
* 1989 SC, ST అట్రాసిటీ చట్టంచే శిక్షించబడ్డ వారై ఉండరాదు.
* 1976 పౌరహక్కుల చట్టంచే శిక్షించబడ్డవారై ఉండరాదు.
* ఎన్నికల వ్యయాన్ని గూర్చి ఆడిట్ నివేదికను కమీషన్‌కు సమర్పించకుండా నిషేధించబడ్డ వారై ఉండరాదు.
* ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల ఎన్నికల కమీషన్ చేత

నిషేధించబడ్డవారై ఉండరాదు.

* 2002లో సవరించబడ్డ ప్రజాప్రాతినిధ్య చట్టాన్ననుసరించి తమ వ్యక్తిగత వివరాలతో కూడిన అఫిడవిట్‌ను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. 99
* 3వ షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా రిటర్నింగ్ అధికారి ముందు ప్రమాణం చేయాలి.
  - ప్రజాప్రాతినిధ్య చట్టము సవరించుట ద్వారా పార్లమెంట్‌కు పోటీచేసే అభ్యర్థుల అర్హతలను నిర్ణయించుట & మార్పులు చేసే అధికారం పార్లమెంట్‌కు కలదు.

జీతభత్యాలు:

» 106వ అధికరణ — పార్లమెంటు సభ్యుల జీతభత్యాలను పార్లమెంటే నిర్ణయిస్తుంది.

» ఇవి IT పరిధిలోనికి రావు మరియు వీటిపై పార్లమెంట్‌లో ఓటింగ్ పెట్టరాదు.

» MPల ప్రస్తుత నెలసరి వేతనం — 16,000/-

» ఇతర అలవెన్సులతో కలిపినపుడు నెలసరి 68,500/- లను పొందుతారు.

» పదవీ విరమణ అనంతరం పొందు నెలసరి పింఛన్ — 6,000/-

» 2006లో భారత పార్లమెంటు 1954 MP జీతభత్యాల చట్టంలోని సవరణను అనుసరించి ఒక్కరోజు MPగా పనిచేసిన వారికైనా పింఛన్ వర్తిస్తుంది.

MPలను అనర్హులుగా ప్రకటించే సందర్భాలు:

» ఒక వ్యక్తి ఏకకాలంలో రెండు సభల్లో సభ్యుడిగా వ్యవహరించరాదు — 101వ అధికరణ.

» రెండు సభల్లో సభ్యుడిగా ఎన్నికైనవారు 10 రోజుల్లోగా తాను ఏ సభా సభ్యత్వాన్ని కలిగివుండేదీ ఆ సభాధిపతికి తెలియచేయాలి. లేనిచో తాను ముందుగా కలిగివున్న సభ్యత్వాన్ని కలిగివుంటూ, తదనంతరం ఎన్నికైన సభ్యత్వాన్ని కోల్పోతారు.

» ఒక వ్యక్తి ఒక సభకు ఏకకాలంలో 2 నియోజకవర్గాల నుండి ఎన్నికైనట్లయితే 10 రోజుల్లోగా తాను కలిగివుండే సభ్యత్వాన్ని (నియోజకవర్గం) గూర్చి తెలపాలి. లేనిచో సభాధిపతి తన విచక్షణతో నిర్ణయించవచ్చు.

» పార్లమెంటు సభ్యులుగా వుండి ఏదైనా రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనచో 14 రోజుల్లోగా తాను ఏ సభ్యత్వాన్ని కోరుతున్నది తెలియచేయాలి. కానిచో శాసనసభ సభ్యత్వం కోల్పోతారు.

» MPగా ఉన్న వ్యక్తులు రాష్ట్రాల్లో ఏదైనా పదవిని చేపట్టినచో నెల రోజులవరకు వారికి సమయాన్నిచ్చి తదనంతరం MP సభ్యత్వం రద్దుచేస్తారు.

» 102 అధికరణ — ఏ MP అయినా సభాధిపతి అనుమతి లేకుండా వరుసగా 60 రోజుల సమావేశాలకు హాజరుకాని ఎడల అతని సభ్యత్వం రద్దగును.

ఉ: డా॥ సుబ్రమణ్యస్వామి (జనతాపార్టీ) ఈ విధంగా సభ్యత్వం కోల్పోయారు.

» పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ననుసరించి ఒక పార్టీ తరపున గెలుపొందిన వారు పార్టీ మారినా లేదా ఆ పార్టీ విప్‌ను ధిక్కరించినా సభాధిపతి వారి సభ్యత్వాన్ని రద్దుచేస్తారు.

» 1993లో S.C లోకసభ స్పీకర్ నిర్ణయాన్ని S.C న్యాయసమీక్షకు గురిచేయవచ్చని తీర్పునిచ్చింది.

» ప్రశ్నలకు ముడుపుల కేసులో 11 మంది MPలను అనర్హులుగా ప్రకటిస్తూ పార్లమెంటు తీర్మానాన్ని సుప్రీంకోర్టు సమర్థించినది.

» <u>103 అధికరణ</u> – జోడు పదవుల విషయంలో (లాభదాయక పదవులు) శ్రీమతి జయాబచ్చన్ సభ్యత్వం (రాజ్యసభ) ను రాష్ట్రపతి ఎన్నికల కమిషన్ సూచనల్ని అనుసరించి రద్దుచేశారు.

» <u>105 అధికరణ</u> – పార్లమెంటు సభ్యుల సభా హక్కులు గూర్చి తెలియజేస్తున్నది.

» పార్లమెంటు సమావేశాల ప్రారంభానికి 40 రోజుల ముందు, ముగిసిన 40 రోజుల లోపున సభాధిపతి అనుమతి లేనిదే సభ్యుల్ని అరెస్టు చేయరాదు. ఈ నిబంధన P.D చట్టం క్రింద మరియు క్రిమినల్ కేసుల్లో అరెస్టయిన వారికి వర్తించదు.

» పార్లమెంటును కించపరుస్తూ పత్రికల్లో వార్త రాసిన '<u>బ్లిట్జ్</u>' పత్రికాధిపతి అయిన కరంజియాను మరియు K.K. తివారిని రాజ్యసభకు పిలిపించి క్షమాపణ చెప్పించారు.

» <u>120 వ అధికరణ</u> – పార్లమెంటులో సభావ్యవహారాలు ఇంగ్లీష్ లేదా హిందీలోనే నిర్వహించబడతాయి.

* సభాధిపతి అనుమతితో మాతృభాషలోనూ ప్రసంగించవచ్చును.

» <u>122 వ అధికరణ</u> – పార్లమెంటులో సభావ్యవహారాల్ని గురించి ఏ న్యాయస్థానం ముందూ ప్రశ్నించరాదు.

# లోక్‌సభ స్పీకర్

» లోక్‌సభ సమావేశాలకు అధ్యక్షత వహించి, నిర్వహించేది – లోక్‌సభ స్పీకర్. 100

» స్పీకర్‌గా సభ్యులలో ఒకరిని లోక్‌సభ ఎన్నుకుంటుంది.

» 'స్పీకర్ పదవిని' బ్రిటన్ నుండి స్వీకరించింది.

» స్పీకర్‌లు ప్రధానంగా 4 రకాలుగా ఉంటారు.

(a) ప్రొటెం స్పీకర్:

- లోక్‌సభకు ఎన్నికల అనంతరం కొత్త లోక్‌సభ నూతన సమావేశాలకు అధ్యక్షత వహించుటకు ప్రొటెం స్పీకర్ నియమించబడతారు.
- లోక్‌సభలో సీనియర్ సభ్యుడిని రాష్ట్రపతి ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తారు.
- ఈ సాంప్రదాయాన్ని ఫ్రాన్స్ నుండి గ్రహించారు.
- ప్రొటెం స్పీకర్ నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయిస్తారు.
- సభకు నూతన స్పీకర్‌ను ఎన్నుకునే వరకు వీరే సభాధ్యక్షులు.
- మొదటి లోక్‌సభ ప్రొటెం స్పీకర్ – జి.వి. మావలాంకర్
- 15వ లోక్‌సభ ప్రొటెం స్పీకర్ – మాణిక్‌రావ్ గవిట్

(b) డిప్యూటీ స్పీకర్:

- లోక్‌సభ స్పీకర్ సమావేశాలకు హాజరు కానప్పుడు డిప్యూటీ స్పీకర్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. లోక్‌సభ ఎన్నుకుంటుంది.
- 1967 నుండి ఈ పదవిని ప్రతిపక్షాలకు కేటాయించే ఆనవాయితీ ఉన్నది.
- మొదటి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ – అనంతశయనం అయ్యంగార్
- 15వ లోక్‌సభ " – కరియ ముండా [BJP – జార్ఖండ్]

(c) ప్యానెల్ స్పీకర్:

- స్పీకర్, Dy. స్పీకర్‌లు సమావేశాలకు హాజరు కానప్పుడు అధ్యక్షుడిగా ఉండేందుకు తాత్కాలిక స్పీకర్‌లను ప్యానెల్ స్పీకర్లు అంటారు.
- ప్యానెల్ స్పీకర్ల జాబితా (6గురు)ను స్పీకర్ ప్రకటిస్తారు.

* స్పీకర్, Dy. స్పీకర్, ప్యానెల్ స్పీకర్లు సమావేశాలకు అధ్యక్షత వహించలేని సందర్భంలో సభ్యులచే ఎన్నుకోబడ్డ వ్యక్తి అధ్యక్షత వహిస్తారు.

(d) స్పీకర్:

- లోకసభ సమావేశాలకు అధ్యక్షత వహించి, నిర్వహించే స్పీకర్ పదవి పార్లమెంటరీ వ్యవహారాల నిర్వహణలో అత్యంత కీలకం.
- బ్రిటన్‌లో స్పీకర్‌గా ఎన్నికైన వ్యక్తి తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయటం సర్వసాధారణం.
- భారత్‌లో ఈ పద్ధతిననుసరించి స్పీకర్‌గా ఎన్నిక కాగానే తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఏకైక వ్యక్తి — నీలం సంజీవరెడ్డి
- లోక్‌సభ రద్దయినప్పటికీ స్పీకర్ పదవి రద్దుకాదు. నూతన లోకసభ ఏర్పాటై మొదటి సమావేశం నిర్వహించేవరకు పదవిలో కొనసాగుతారు.
- మొదటి లోకసభ స్పీకర్ — జి.వి. మావలాంకర్
- అత్యధిక కాలం చేసిన స్పీకర్ — బలరాం జక్కర్ [1980-89]
- పోటీద్వారా ఎన్నికై తక్కువకాలం స్పీకర్‌గా చేసిన వ్యక్తి — బలిరాం భగత్ [1976-77]
- ప్రస్తుత లోక్‌సభ స్పీకర్ — శ్రీమతి మీరాకుమార్
  - ⇒ మొదటి మహిళా స్పీకర్.
  - ⇒ లోకసభకు "ససరాం" (బీహార్) నుండి ఎన్నికయ్యారు.

» స్పీకర్ యొక్క వేతనాన్ని పార్లమెంటు నిర్ణయిస్తుంది.
ప్రస్తుతం స్పీకర్ వేతనం: 1,25,000/-

» IT పరిధిలోకి రాదు. సంఘటిత (కేంద్ర) నిధి నుండి చెల్లిస్తారు. పార్లమెంటులో ఓటింగ్‌కు పెట్టరాదు.

» స్పీకర్ & Dy. స్పీకర్‌లు లోకసభ సభ్యులుగా 'ప్రోటెం స్పీకర్' సమక్షంలో ప్రమాణం చేస్తారు.

» స్పీకర్ & Dy. స్పీకర్‌లకు ప్రత్యేక ప్రమాణస్వీకారం ఉండదు.

» స్పీకర్ తన రాజీనామాను Dy. స్పీకర్‌కు, Dy. స్పీకర్ స్పీకర్‌కు రాజీనామాను అందిస్తారు.

» స్పీకర్ & Dy. స్పీకర్‌లపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు.

» అవిశ్వాస తీర్మాన నోటీస్‌ను 14 రోజుల ముందు సభాధిపతికి అందించాలి. కనీసం 50 మంది సభ్యులు నోటీస్‌పై సంతకాలు చేయాలి.

» అవిశ్వాస తీర్మానం ఎవరిమీద ప్రవేశపెడుతున్నారో వారు సభకు అధ్యక్షత వహించరాదు.

» స్పీకర్ & Dy. స్పీకర్‌లు తమపై ప్రవేశపెట్టబడే అవిశ్వాస తీర్మానంపై మొదటి దఫాలోనే అనగా సాధారణ సభ్యులుగా ఓటు వేయవచ్చును.

» Dy. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు ఒకవేళ బలాబలాలు సమానమైనచో

అధ్యక్ష స్థానంలో ఉన్న స్పీకర్ తన కాస్టింగ్ ఓటును వినియోగిస్తారు.

» ప్రత్యేకంగా స్పీకర్ విషయంలో బలాబలాలు సమానమైతే Dy. స్పీకర్ తన కాస్టింగ్ ఓటును వినియోగించుకోవచ్చు.

101

## స్పీకర్ అధికారాలు – విధులు :

» లోక్‌సభ సమావేశాలకు అధ్యక్షత వహించి నిర్వహిస్తారు.

» లోక్‌సభలో ఏ బిల్లు ప్రవేశపెట్టాలన్నా స్పీకర్ అనుమతి తప్పనిసరి.

» స్పీకర్ అనుమతి లేనిదే పాలక & ప్రతిపక్షాలకు చెందిన ఏ సభ్యులూ ప్రసంగించరాదు.

» సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నప్పుడు ప్రశాంత వాతావరణం నెలకొల్పుటకు స్పీకర్ తన రూలింగ్‌ను ప్రకటిస్తారు. సభ్యులు తప్పనిసరిగా పాటించాలి.

» క్రమశిక్షణ ఉల్లంఘించి, సభామర్యాదలకు భంగం కల్గించే సభ్యులను సభనుండి సస్పెండ్ చేయొచ్చు.

» లోక్‌సభలో రాజకీయ పక్షాలకు గుర్తింపునిస్తారు.

» సభా రికార్డులలో చోటు కల్పించే అంశం లేక తొలగించే అంశం Speaker నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

» లోక్‌సభ సమావేశాలను (Adjourn) తాత్కాలిక వాయిదా వేయుట;

» లోక్‌సభ సమావేశాలను సైనడై [అర్థాంతర వాయిదా వేయుడం];

» ఒక బిల్లు ఆర్థికమైనదో, కానిదో స్పీకరే నిర్ణయిస్తారు,

» ఉభయ సభల సంయుక్త సమావేశాని అధ్యక్షులు.

» లోక్‌సభలో బలాబలాలు సమానమైనప్పుడు స్పీకర్ తన "కాస్టింగ్ ఓటు" వినియోగించుకోవచ్చు.

» రాష్ట్రపతి యొక్క రాజీనామాను అధికారికంగా ప్రకటించేది స్పీకర్.

» "పార్లమెంటు సభ్యుల హక్కుల సంరక్షకుడు"గా వర్ణించబడేది స్పీకర్.

» పార్లమెంటుకూ, రాష్ట్రపతికి మధ్య సంధానకర్త.

» లోక్‌సభ రద్దు గావించబడినప్పటికీ స్పీకర్ పదవి రద్దుకాదు.

» పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ననుసరించి విప్‌ను ధిక్కరించిన MPల సభ్యత్వాన్ని పార్టీలు మారిన MPల సభ్యత్వాన్ని స్పీకర్ రద్దు చేయవచ్చు.

» దేశంలో జరిగే స్పీకర్ల సదస్సుకు అధ్యక్షత వహిస్తారు.

» ప్రపంచంలో జరిగే పార్లమెంటరీ ఫోరం సదస్సుకు స్పీకర్ మనదేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు లేక తన ప్రతినిధినైనా పంపవచ్చు.

» పార్లమెంటు నుండి ఏర్పడిన 24 Standing కమిటీలలో 16 కమిటీల చైర్మన్లను స్పీకర్ నియమిస్తారు.

» సభావ్యవహారాల కమిటీ (BAC), నియమ నిబంధనల కమిటీ మరియు సాధారణ అవసరాల కమిటీ మొ॥ గువాటికి స్పీకర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

» పార్లమెంటు నుండి ఏర్పడే సంయుక్త పార్లమెంటరీ కమిటీల చైర్మన్లను నియమిస్తారు.

## లోక్‌సభ ప్రత్యేక అధికారాలు :

» రాజ్యసభతో పోల్చినపుడు లోక్‌సభ ప్రత్యేకాధికారాల్ని, ప్రాధాన్యతనూ కలిగి ఉన్నది.

» ఈ క్రింది అంశాలను పరిశీలించినచో లోక్‌సభ ప్రాధాన్యత గమనించవచ్చు.

### I. కేంద్ర ప్రభుత్వం విషయంలో :

» కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే లోక్‌సభలో మెజార్టీ సాధించినవారికే అవకాశం ఉంది.

» కేంద్ర మంత్రి మండలి లోక్‌సభకు సమిష్టి బాధ్యత వహిస్తుంది.

» కేంద్ర మంత్రి మండలిపై అదుపును కలిగి ఉంటుంది.

» కేంద్ర మంత్రి మండలిని లోక్‌సభ అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించవచ్చు.

» ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన అధికార బిల్లులు వీగిపోయినపుడు, ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన ప్రైవేటు బిల్లులు నెగ్గినపుడూ ప్రభుత్వం రాజీనామా చేయాలి.

* పై విషయాలన్నింటిలో లోక్‌సభ మాత్రమే ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. రాజ్యసభ మెజార్టీతో ఎలాంటి సంబంధమూ ఉండదు.

* కేంద్ర ప్రభుత్వ భవిష్యత్తును నిర్ణయించేది లోక్‌సభ.

### II. ఆర్థిక బిల్లుల విషయంలో :

» ఒక బిల్లు ఆర్థికమైనదో, కానిదో లోక్‌సభ స్పీకర్ నిర్ణయిస్తారు.

» ఆర్థిక బిల్లులను రాష్ట్రపతి అనుమతితో మొదట లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టాలి.

» లోక్‌సభ ఆమోదించి పంపిన ఆర్థిక బిల్లుపై రాజ్యసభ 14 రోజుల్లోగా నిర్ణయం తెలపాలి. లేనిచో ఆమోదించినట్లుగానే పరిగణిస్తారు.

» లోక్‌సభ పంపిన ఆర్థిక బిల్లులను రాజ్యసభ తిరస్కరించినా, సవరణలు చేసినా ఆ బిల్లులు తిరిగి లోక్‌సభ పరిశీలనకు వెళ్తాయి. సవరణలతోగాని సవరణలు లేకుండాగాని ఆర్థిక బిల్లుల్ని లోక్‌సభ 2వసారి ఆమోదించినట్లయితే రాజ్యసభతో నిమిత్తం లేకుండానే రాష్ట్రపతి ఆమోదానికి పంపవచ్చు.

» ఈ ఆర్థిక బిల్లులపై వీటో అధికారాలు రాష్ట్రపతికి లేవు.

* ఆర్థిక బిల్లుల విషయంలో లోక్‌సభ తిరుగులేని ఆధిక్యతను కలిగివుంటుంది.

## III. సాధారణ బిల్లుల విషయంలో:

102

» సాధారణ బిల్లులను ఏ సభలోనైనా ప్రవేశ పెట్టవచ్చు.

» లోక్‌సభ ఆమోదించి పంపిన సాధారణ బిల్లుని రాజ్యసభ తిరస్కరించినా, సవరణలు చేసి సూచించినా 6 నెలల్లోగా ఎలాంటి నిర్ణయం తెలపకపోయినా ఉభయసభల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తినట్లుగా భావిస్తారు.

» సాధారణ బిల్లులపై ఉభయసభల మధ్య భిన్నాభిప్రాయాలు వచ్చినపుడు, రాష్ట్రపతి 108వ అధికరణ ద్వారా సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తారు.

» సంయుక్త సమావేశంలో జరిపే ఓటింగ్ ననుసరించి బిల్లు భవిష్యత్తును నిర్ణయిస్తారు.

» లోక్‌సభ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల లోక్‌సభ అభిప్రాయమే నెగ్గుతుంది.

» ఉభయ సభల సంయుక్త సమావేశంలో జరిపే ఓటింగ్‌లో బిల్లు నెగ్గినా, ఓడినా ప్రభుత్వం రాజీనామా చేయాల్సినవసరం లేదు.

* భారతదేశంలో నేటివరకు జరిగిన సంయుక్త సమావేశాలు:

=> 1961లో వరకట్న నిషేధ బిల్లును లోక్‌సభ ఆమోదించి రాజ్యసభ తిరస్కరించటం వల్లన;

=> 1978లో బ్యాంకింగ్ సర్వీసుల నియంత్రణ చట్టాన్ని లోక్‌సభ ఆమోదించి రాజ్యసభ తిరస్కరించటం వల్ల

=> 2002లో POTA చట్టాన్ని లోక్‌సభ ఆమోదించి రాజ్యసభ తిరస్కరించింది.

పై మూడు సందర్భాల్లోనూ లోక్‌సభ అభిప్రాయమే నెగ్గింది.

* పై 3 సందర్భాల్లో బిల్లులకు అనుకూలంగా ఓటేసిన ప్రముఖులు: అటల్ బిహారీ వాజ్‌పేయి

## IV. భారతదేశంలో జాతీయ అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలంటే లోక్‌సభకు 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఒక ప్రత్యేకమైన అధికారాన్ని కల్పించారు.

* అత్యవసర పరిస్థితి రద్దు కోరుతూ లోక్‌సభలోని 1/10 వంతు సభ్యులు ఒక తీర్మాన నోటీసును 14 రోజులు ముందు లోక్‌సభ స్పీకరకు లేదా రాష్ట్రపతికి సమర్పించవచ్చును.

* 14 రోజుల తర్వాత లోక్‌సభ ఈ అంశాన్ని చర్చించి (ఈ అంశాన్ని) సాధారణ మెజార్టీతో తీర్మానం ఆమోదిస్తే అత్యవసర పరిస్థితి రద్దు చేస్తారు.

## రాజ్యసభ, లోకసభల మధ్య సమాన అధికారాలు:

* **రాజ్యాంగ సవరణ:-**

» భారత రాజ్యాంగాన్ని సవరించే సందర్భంలో ఉభయసభలకూ సమాన అధికారాలు ఉంటాయి. అనగా రెండు సభల ఆమోదంతోనే రాజ్యాంగాన్ని సవరించాలి.

» ఉభయసభల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైతే ఆ బిల్లు వీగిపోతుంది. అనగా సంయుక్త సమావేశానికి అవకాశం లేదు.

Ex: పంచాయితీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించుటకు ప్రవేశించిన 64వ సవరణ బిల్లు రాజీవ్‌గాంధీ ప్రభుత్వ కాలం (1989) లో వీగిపోయింది.

* **అత్యవసర అధికారాలు:-**

» 352, 356, 360 అధికరణాల ద్వారా రాష్ట్రపతి విధించే అత్యవసర పరిస్థితులను ఉభయ సభలూ ఆమోదించాలి లేనిచో అత్యవసర పరిస్థితి రద్దవుతుంది.

Ex: బీహార్‌లో 1999 లో విధించబడిన అత్యవసర పరిస్థితిని లోక్‌సభ మాత్రమే ఆమోదించి రాజ్యసభ తిరస్కరించినది.

* **న్యాయాధికారాలు:-**

» రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, S.C, H.C ల న్యాయమూర్తులు, CAG, CEC మొదలైనవారిపై వచ్చే ఆరోపణలను విచారించి వారిని పదవినుండి తొలగించునప్పుడు ఉభయ సభలకూ సమానాధికారాలుంటాయి.

* **ఎన్నిక అధికారాలు:-**

» రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేటప్పుడు సమాన అధికారాలుంటాయి.

* **సాధారణ అధికారాలు:-**

» లోకసభలో పాలక, ప్రతిపక్షాల బలాబలాల మధ్య కొద్దిపాటి తేడా మాత్రమే ఉన్న సందర్భంలో రాజ్యసభ నిర్ణయాత్మక పాత్రను పోషిస్తుంది. అనగా రాజ్యసభ లోని బలాబలాలే కీలక పాత్ర పోషిస్తాయి.

* **సభాహక్కులు, జీతభత్యాలు:-** MPల హక్కుల విషయంలోను, జీతభత్యాల విషయంలోను ఉభయ సభల సభ్యులకూ సమానంగా అవకాశాలు ఉంటాయి.

* కేంద్రమంత్రి మండలి విషయంలో; కేంద్రమంత్రి మండలిలో పదవులను నిర్వహించే సందర్భంలో ఉభయసభల సభ్యులకు సమానావకాశాలుంటాయి. 103

=> రాజ్యాంగంలోని 88వ అధికరణ ప్రకారం, కేంద్రమంత్రి మండలి సభ్యులు లోకసభ లేదా రాజ్యసభకు చెందినవారైనప్పటికీ రెండింటి సమావేశాల్లో నూ పాల్గొనవచ్చును. చర్చల్లో భాగస్వాములవ్వచ్చును. కాని ఓటు వేసేటప్పుడు మాత్రం ఏ సభలోని సభ్యులు ఆ సభలోనే ఓటు వేయాలి.

## పార్లమెంటు అధికారాలు :

» కేంద్ర జాబితా, ఉమ్మడి జాబితా, అవశిష్ట అంశాలపై శాసనాలు రూపొందించుటకు;

» దేశ పరిపాలనకు అవసరమైన శాసనాలు రూపొందించుటకు;

» పాత శాసనాల్లోని లోపాలను సవరించి నూతన అంశాలను పొందుపరుస్తుంది.

» క్రింది సందర్భాల్లో రాష్ట్ర జాబితాలోని అంశాలపైనా శాసనాలు రూపొందిస్తుంది.

(a) 249 అధికరణ – రాజ్యసభ తీర్మానించినప్పుడు;

(b) 250 అధికరణ – జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు;

(c) 252 అధికరణ – రాష్ట్రాల కోరికపై;

(d) 356 అధికరణ – రాష్ట్రపతి పాలన విధించినప్పుడు;

» కేంద్ర ప్రభుత్వాన్ని అదుపులో ఉంచుతుంది.

» ప్రశ్నలు, అనుబంధ ప్రశ్నలు, అవిశ్వాస తీర్మానం, కోత తీర్మానం మొదలైన వాటిద్వారా ప్రభుత్వం పై అదుపును కలిగివుంటుంది.

» ఐ.రా.స, విదేశీ వ్యవహారాలు కేంద్రజాబితాలో ఉన్నందున వాటికి సంబంధించిన అంశాలపైనా పార్లమెంటు చర్చలు చేస్తుంది.

» 265 అధికరణ — పార్లమెంటు చట్టం ద్వారానే దేశంలో పన్నులు విధించాలి.

» బడ్జెట్ & ఆర్థిక విధానాలను ఆమోదించేది కూడా పార్లమెంటే.

» రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, S.C, H.C ల న్యాయమూర్తులు, CAG, CEC మొదలైన వారిపై వచ్చే ఆరోపణలను విచారించే "Semi Judiciary" వ్యవస్థగా పనిచేస్తుంది.

» 368 అధికరణ — భారత రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకున్నది.

» రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ Dy. ఛైర్మన్, లోక్‌సభ Speaker & Dy. Speaker లను పార్లమెంటు ఎన్నుకుంటుంది.

» రాష్ట్రపతి, S.C, H.C న్యాయమూర్తులు, లోకసభ స్పీకర, రాజ్యసభ చైర్మన్, గవర్నర్లు, పార్లమెంటు సభ్యుల జీతభత్యాలను నిర్ణయిస్తుంది.

» De-limitation కమిటీ సూచనలను అనుసరించి, లోకసభ & రాష్ట్రాల శాసన సభల నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ, సభ్యుల రిజర్వేషన్లు నిర్ణయిస్తుంది.

» [1950-51] 1950, 1951 ప్రజాప్రాతినిధ్య చట్టాల్లో సవరణలు చేస్తుంది.

» కేంద్ర బీసీ సంఘం, మానవ హక్కుల సంఘం, మైనార్టీ సంఘం, మహిళా కమిషన్, CVC వంటి సంస్థలను ఏర్పాటు చేస్తుంది.

» ఒక పార్లమెంటు సమావేశానికి, మరొక పార్లమెంటు సమావేశానికి మధ్య కాలవ్యవధి 6 నెలలు మించరాదు.

» లోకసభ సభ్యులు తమ రాజీనామాను స్పీకరకు, రాజ్యసభ సభ్యులు తమ రాజీనామాను చైర్మన్‌కూ అందించాలి.

» అమెరికాతో పోల్చినపుడు మనదేశంలోని రాజ్యసభ అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించుటలేదు.

బిల్లులు వీగిపోయే & వీగిపోని సందర్భాలు:

* ఏదైనా బిల్లును లోకసభలో ప్రవేశపెట్టి చర్చిస్తున్నపుడు లోకసభ రద్దయితే ఆ బిల్లుకూడా రద్దవుతుంది.
* బిల్లును లోకసభ ఆమోదించి రాజ్యసభకు పంపినపుడు ఆ బిల్లు రాజ్యసభ పరిశీలనలో ఉండగా లోకసభ రద్దయితే బిల్లుకూడా రద్దవుతుంది.
* బిల్లును రాజ్యసభ ఆమోదించి లోకసభ పరిశీలనలో ఉండగా లోకసభ రద్దయితే బిల్లుకూడా రద్దవుతుంది.
* బిల్లును ఉభయ సభలు ఆమోదించి రాష్ట్రపతి పరిశీలనలో ఉండగా లోకసభ రద్దయితే బిల్లు రద్దుకాదు.
* బిల్లువిషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనపుడు [లోకసభ రద్దయితే] సంయుక్త సమావేశానికి పిలుపునిచ్చినపుడు లోకసభ రద్దయినా బిల్లు రద్దుకాదు.
* బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టి దాని పరిశీలనలో ఉండగా లోకసభ రద్దయినప్పటికీ బిల్లు రద్దుకాదు.

# శాసన ప్రక్రియ:

* పార్లమెంటులో ప్రవేశపెట్టే బిల్లులు శాసనంగా రూపొందటానికి 7 దశలను అధిగమించవలసి ఉంటుంది. 104
* మనదేశం శాసన ప్రక్రియను బ్రిటన్ నుండి గ్రహించినది.
* బిల్లును ప్రవేశపెట్టే శాఖామంత్రి మొదటగా బిల్లు యొక్క ప్రతిని న్యాయమంత్రిత్వ శాఖా పరిశీలనకు పంపిస్తారు.
* న్యాయమంత్రిత్వ శాఖ నుండి సలహాలు, సూచనలను సేకరించిన తరువాత కేంద్ర క్యాబినెట్ ఆమోదాన్ని పొందుతారు.
* బిల్లును ప్రవేశపెట్టబోయే సభాధిపతికి 10 రోజుల ముందుగా నోటీసునిచ్చి వారి అనుమతిని కోరుతారు.
* సభాధిపతి నిర్ణయించిన తేదీన బిల్లును ఆ శాఖామంత్రి సభలో ప్రవేశపెడతారు.

1. ప్రవేశదశ:-

» సభాధిపతి అనుమతితో బిల్లుయొక్క శీర్షికాప్రకటనో చేస్తూ బిల్లును ప్రవేశపెట్టుటకు సభ అనుమతి కోరతారు.

» ఈ దశలో ఒకవేళ ఓటింగ్‌ను నిర్వహించినట్లయితే మెజార్టీ సభ్యులు బిల్లును వ్యతిరేకించి ప్రవేశానికి తిరస్కరించినా బిల్లు మాత్రమే వీగిపోతుంది.

* ప్రభుత్వ రాజీనామా అవసరం లేదు.

2. మొదటి పఠనం:-

» శాఖామంత్రి బిల్లు యొక్క ముఖ్యోద్దేశాలు, లక్ష్యాలు, శాసనంవల్ల చేకూరే ప్రయోజనాల గురించి వివరిస్తారు.

3. ద్వితీయ పఠనం:-

» బిల్లుకు సంబంధించిన ముఖ్య లక్షణాలను, ప్రధానాంశాలను క్లుప్తంగా వివరిస్తారు.

» బిల్లును సభ మొత్తంగా చర్చించాలా లేక కమిటీకి అప్పగించాలా? అనే అంశంపై చర్చ జరుగుతుంది.

4.

4. కమిటీదశ:-

» ఆధునిక కాలంలో పార్లమెంటు చేసే చట్టాల రూపకల్పనలో కమిటీలదే కీలకపాత్ర.

» ఆయా రంగాలకు చెందిన నిపుణుల సలహాలను, రాజ్యాంగ న్యాయ నిపుణుల సలహాలను, ప్రజాభిప్రాయాన్ని ఈ కమిటీ సేకరిస్తుంది.

5. నివేదిక దశ:-

» వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాల ఆధారంగా బిల్లులో చేసే సవరణలు, అవసరమైన సూచనలను, మేధావుల సలహాలను చేర్చి ఒక నివేదికను రూపొందించి ఆ నివేదికను సభ ముందుంచడాన్ని 'నివేదిక దశ' అంటారు.

6. తృతీయ పఠనం:-

» పార్లమెంటరీ కమిటీ సమర్పించిన బిల్లుకు తుదిరూపం ఇవ్వడానికి బిల్లులోని అంశాలపై చర్చిస్తూ ఒక్కొక్క క్లాజుపైగానీ, మొత్తం బిల్లుపైగానీ సభ్యుల అభిప్రాయాన్ని కోరుతూ ఓటింగ్‌కు పెట్టవచ్చును.

* తృతీయ పఠనంలో ఒకవేళ లోకసభలో జరిగే ఓటింగ్‌లో బిల్లు వీగిపోయినట్లయితే ప్రభుత్వం రాజీనామా చేయాల్సి ఉంటుంది.

7. రాష్ట్రపతి ఆమోదం:-

» పై దశలు రెండవ సభలోనూ [ప్రక్రియ మొత్తం] పూర్తయిన తర్వాత రాష్ట్రపతి ఆమోదానికి పంపడం జరుగుతుంది. వారి ఆమోదంతో బిల్లు శాసనంగా రూపొందుతుంది.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# పార్లమెంటరీ పారిభాషిక పదాలు:

105

## ప్రశ్నోత్తరాల సమయం:-

» పార్లమెంటు లేదా శాసనసభ సమావేశాలు జరిగేటప్పుడు మొదటి గంటను 'ప్రశ్నోత్తరాల సమయం'గా పాటిస్తారు.

» 10 రోజుల ముందుగా సభాధిపతికి నోటీసివ్వాలి.

» ప్రశ్నలు ప్రధానంగా 2 రకాలు.

1. నక్షత్రమార్కుగల ప్రశ్నలు
2. నక్షత్రమార్కులేని ప్రశ్నలు

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

» నక్షత్రమార్కు ప్రశ్నలు:

– ఈ ప్రశ్నలకు మంత్రులు మౌఖికంగా సమాధానమివ్వాలి.
– అనుబంధ ప్రశ్నలకు అవకాశముంటుంది.

» నక్షత్ర మార్కులేని ప్రశ్నలు:

– ఈ ప్రశ్నలకు మంత్రులు రాతపూర్వకంగా సమాధానమిస్తారు.
– అనుబంధ ప్రశ్నలకు అవకాశముండదు.

* ప్రశ్నలు 'నక్షత్రమార్కుగలిగినవి', 'నక్షత్రమార్కులేనివి' సభాధిపతి నిర్ణయిస్తారు.

## జీరో అవర్:-

» ప్రశ్నోత్తరాల సమయం తర్వాత, ఎజెండా కార్యక్రమాల ముందు సమయమే 'జీరోఅవర్'.

» భారత పార్లమెంటు సృష్టించిన ముఖ్య సాంప్రదాయంగా దీన్ని పేర్కొనవచ్చు.

» 1962లో ప్రవేశపెట్టినప్పటికీ 1964 నుండి 'జీరోఅవర్' ముఖ్య సాంప్రదాయంగా కొనసాగుతున్నది.

» 'జీరో అవర్'కు నిర్దిష్ట సమయముండదు.

» ముందస్తు నోటీసు లేకుండా ప్రశ్నలు అడగవచ్చు.

» సాధారణంగా మధ్యాహ్నం 12 నుండి 1 గం. వరకు దీన్ని పాటిస్తారని పేర్కొన్నప్పటికీ ఇటీవలి పార్లమెంటరీ సమావేశాలు ముందుగా ప్రారంభమవుతున్నాయి. అందువలన సభాధిపతి విచక్షణననుసరించి దీన్ని పాటిస్తారు. ఒక్కోరోజు దీనిని సభాధిపతి రద్దు చేయు అవకాశముంది.

సావధాన తీర్మానం :-

» ప్రజాప్రాముఖ్యం కలిగిన అంశంపై చర్చించాలనే ఉద్దేశంతో సభయొక్క దృష్టిని ఆకర్షించుటకు ఈ తీర్మానం ప్రవేశపెడతారు.

» దీనిని అనుమతించడం సభాధిపతి విచక్షణపైనే ఆధారపడి ఉంటుంది.

* జీరోఅవర్ తర్వాత, ఎజెండా కంటే ముందు సావధాన తీర్మానానికి అవకాశమిస్తారు.

ఎజెండా :-

» సభలో చర్చించుటకు ముందుగానే నిర్ణయించబడే కార్యక్రమాల పట్టిక "ఎజెండా".

వాయిదా తీర్మానం :-

» ప్రజాప్రాముఖ్యం కలిగిన తక్షణ అత్యవసరాలు కలిగిన అంశంపై చర్చించుటకు ఎజెండాలోని కార్యక్రమాలను వాయిదా వేయాలని కోరుతూ ప్రవేశపెట్టే తీర్మానమే "వాయిదా తీర్మానం".

» వాయిదా తీర్మాన నోటీసుపై కనీసం 50 మంది సభ్యులు సంతకాలు చేయాలి.

» దీనిని అనుమతించడం సభాధిపతి విచక్షణపైనే ఆధారపడి ఉంటుంది.

పాయింట్ ఆఫ్ ఆర్డర్ :-

» సభలోని కార్యక్రమాలు సభా నియమ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగే సందర్భంలో సభలో చర్చ ప్రక్కతోవ పట్టినప్పుడు సభ్యులు "Point of Order" ను లేవనెత్తవచ్చును. కనీసం ఇద్దరు సభ్యులు దీనిని సమర్థించాలి.

» దీనిని అనుమతించడం సభాధిపతి విచక్షణపై ఆధారపడి ఉంటుంది.

అర్థగంట చర్చ :-

» పార్లమెంటు సమావేశాల ముగింపు దశలో అనగా ఆరోజు సమావేశాన్ని ముగించుటకు చివరి అరగంటను "అర్థగంట చర్చ"కు కేటాయిస్తారు.

» ప్రశ్నోత్తరాల సమయంలో తగిన ప్రాధాన్యత లభించని అంశాలపై చర్చించుటకు దీని ఉపయోగిస్తారు.

» సోమ, బుధ, శుక్ర వారాల్లో మాత్రమే అనుమతించబడే అర్థగంట చర్చలో చర్చించే అంశంపై 3 రోజుల ముందుగా నోటీసివ్వాలి.

## అడ్జోర్న్ :- [తాత్కాలిక వాయిదా]

» పార్లమెంటు లేదా శాసనసభ సమావేశాలను తాత్కాలికంగా వాయిదా వేయడమే "అడ్జోర్న్". 106

» సభాధిపతులు తాత్కాలిక వాయిదా వేస్తారు.

» సభాధిపతి సభను వాయిదా వేయునప్పుడు తిరిగి సమావేశాలు ఏ తేదీ, ఏ సమయంలో జరుగుతాయనేది ముందుగానే తెలుపుతూ సభను వాయిదా వేస్తారు.

## సైనిడై [అర్థాంతర వాయిదా] :-

» జరుగుతున్న సమావేశాలను తరువాత తేదీని, లేక సమయాన్ని ప్రకటించకుండా అర్థాంతరంగా వాయిదా వేయుటను "సైనిడై" అంటారు.

» లోక్‌సభ లేదా విధానసభ స్పీకర్లు "సైనిడై" చేస్తారు.

## ప్రోరోగ్ [దీర్ఘకాలిక వాయిదా] :-

» పార్లమెంటు లేదా శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత రాష్ట్రపతి పార్లమెంటును, గవర్నర్ శాసనసభను దీర్ఘకాలికంగా వాయిదా వేయుటను "Prorogue" అంటారు.

## ఫిలిబస్టరింగ్ :-

» ఈ పద్ధతి ప్రధానంగా అమెరికాలో వినియోగిస్తారు.

» శాసనసభ సమావేశాల ముగింపుదశలో ఏదైనా బిల్లును ఆమోదించకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో సభాసమయాన్ని వృథా చేస్తూ ఉద్దేశపూర్వకంగా చేసే దీర్ఘకాలిక ఉపన్యాసము'ను "ఫిలిబస్టరింగ్" అంటారు.

## గిలెటిన్ :-

» పార్లమెంటు లేక శాసనసభ సమావేశాల ముగింపు దశలో వివిధ బిల్లులపై సమగ్రమైన చర్చ జరుపుటకు తగిన సమయం లేని సందర్భంలో ఎలాంటి చర్చ లేకుండానే బిల్లులను ఆమోదించుటను "గిలెటిన్" అంటారు

## క్లోజర్ మోషన్ :- [సమాపక తీర్మానం]

» పార్లమెంటులో ఏదైనా అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో చర్చను అర్థాంతరంగా నిలిపివేసి బిల్లుపై [illegible] సభ్యుల అభిప్రాయాన్ని కోరుతూ ఓటింగ్ కు పెట్టడాన్ని "క్లోజర్ మోషన్" అంటారు.

## అభిశంసన తీర్మానం:-

» ప్రభుత్వంలోని ఒక మంత్రిపైగానీ, కొందరు మంత్రులపైగానీ లేక మొత్తం ప్రభుత్వంపై గాని ఈ తీర్మానం ప్రవేశపెడుతారు.

» సభావాక్కుల్ని ఉల్లంఘించినపుడు, సభకు తప్పుడు సమాచారం అందించినపుడు, ఆయామంత్రుల శాఖల్లో అవకతవకలు జరిగినప్పుడు ఈ తీర్మానం ప్రతిపక్షాలు ప్రవేశపెడతాయి.

» ఈ తీర్మానం పెట్టుటకు తప్పనిసరిగా కారణం చూపాలి.

» ఈ తీర్మానం నెగ్గినపుడు ప్రభుత్వంగానీ, మంత్రులుగానీ తప్పనిసరిగా రాజీనామా చేయాల్సినవసరం లేదు. అది వారి నైతికతపైనే ఆధారపడి ఉంటుంది.

## అవిశ్వాస తీర్మానం:-

» ఒక ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టే తీర్మానం.

» ఒకమంత్రిపైగానీ, కొందరిపైగానీ దీన్ని ప్రవేశపెట్టరాదు. మొత్తం ప్రభుత్వంపై ఈ తీర్మానం ప్రవేశపెట్టాలి.

» ప్రత్యేక కారణాలు చూపాల్సినవసరంలేదు.

» ఇది లోకసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. కనీసం 50మంది సభ్యులు తీర్మాన నోటీస్‌పై సంతకాలు చేయాలి.

» తీర్మానం నెగ్గితే ప్రభుత్వం తప్పనిసరిగా రాజీనామా చేయాలి.

» రెండు అవిశ్వాస తీర్మానాల మధ్య కనీస కాలవ్యవధి: 6 నెలలు

» దీని గురించి రాజ్యాంగంలో ఏ ప్రస్తావనా లేదు. పార్లమెంటరీ సాంప్రదాయం మాత్రమే.

» మొదటి అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్న ప్రధాని: నెహ్రూ [1961]

» ఎక్కువ అవిశ్వాస తీర్మానాలు ఎదుర్కొన్నది: పి.వి. నరసింహారావు [3సార్లు]

» ఈ తీర్మానం ద్వారా అధికారం కోల్పోయిన ప్రధాని: అటల్ బిహారీ వాజ్‌పేయి

## విశ్వాస తీర్మానం:-

» 75(3) అధికరణ - విశ్వాస తీర్మానం.

» లోకసభలో విశ్వాసాన్ని [మెజారిటీని] కాపాడుకున్నంతవరకే ప్రభుత్వం అధికారంలో ఉంటుంది.

» లోకసభలో ఏ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించని సందర్భంలో రాష్ట్రపతిచే నియమించబడే ప్రధాని & మంత్రిమండలి నిర్ణీత గడువులోగా విశ్వాస పరీక్షలో నెగ్గాల్సి ఉంటుంది.

» ఈ తీర్మానం వీగిపోతే ప్రభుత్వం రాజీనామా చేయాలి. [తీర్మాన]

» ఈ తీర్మానాన్ని మొదటగా ప్రవేశపెట్టిన ప్రధాని: చరణ్‌సింగ్

» ఈ తీర్మానం వీడిపోయి అధికారం కోల్పోయిన మొదటి ప్రధాని: వి.పి.సింగ్

## హంగ్ పార్లమెంటు :

» పార్లమెంటుకు జరిగిన సాధారణ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ సంపూర్ణమైన మెజార్టీని సాధించనప్పుడు ఏర్పడే పరిస్థితిని "హంగ్ పార్లమెంటు" (లేదా) త్రిశంకు సభ" అంటారు. 10

* ఒకవేళ శాసనసభ ఎన్నికల్లో ఈ పరిస్థితి వచ్చినప్పుడు దాన్ని "హంగ్ అసెంబ్లీ" అంటారు.

» భారత్‌లో నేటివరకు ఏర్పడిన హంగ్ పార్లమెంటులు:

1. 1989
2. 1991
3. 1996
4. 1998
5. 1999
6. 2004
7. 2009

## హార్స్ ట్రేడింగ్ :

» పార్లమెంటు లేదా శాసనసభ ఎన్నికల్లో ఏ పార్టీ పూర్తి మెజార్టీ సాధించనప్పుడు ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీని సాధించుటకు సభ్యుల కొనుగోలు కోసం జరిపే బేరసారాలను "హార్స్ ట్రేడింగ్" అంటారు.

## విప్ :

» ఒక రాజకీయ పార్టీ పార్లమెంటు లేదా శాసనసభలోను తమ సభ్యులు ఎలా వ్యవహరించాలో తెలియజేస్తూ జారీచేసే ఆజ్ఞనే "విప్" అంటారు.

» 1985లోని పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం యొక్క అన్వయింపు అంశమే 'విప్'.

» 'విప్'ను ధిక్కరించినచో వారి సభ్యత్వాన్ని సభాధిపతులు రద్దుచేయవచ్చును.

» 'విప్' ధిక్కరించిన సభ్యులపై 15 రోజుల్లోగా సభాధిపతికి ఫిర్యాదు చేయాలి.

» లోకసభ స్పీకర్, రాజ్యసభ Dy. ఛైర్మన్ సభకు అధ్యక్షత వహించినప్పుడు లోకసభ Dy స్పీకర, రాష్ట్రాల శాసనసభల అధిపతులను 'విప్' నుండి మినహాయించారు.

## ఆర్డినెన్స్ :

» కేంద్రంలో పార్లమెంటు సమావేశంలో లేనప్పుడు రాష్ట్రపతి, రాష్ట్రాల శాసనసభలు సమావేశంలో లేనప్పుడు గవర్నర్లు (213 అధికరణ) ఆర్డినెన్సులను జారీచేస్తారు.

» ఆర్డినెన్సులకు సాధారణ శాసనాలకున్నంత విలువ ఉంటుంది.

» పార్లమెంటు లేదా శాసనసభ తిరిగి సమావేశమైన 6 వారాల్లోగా ఆమోదించాలి. లేకుంటే రద్దవుతాయి.

» రెండు సమావేశాల మధ్య కాలవ్యవధి 6 నెలలు మించరాదు.

» ఆర్డినెన్స్ యొక్క గరిష్ఠ కాలపరిమితి : 7 $\frac{1}{2}$ నెలలు గా చెప్పవచ్చు.

## లేమ్‌డక్ సెషన్ :

» పార్లమెంటుకు లేదా శాసనసభకు ఎన్నికలు జరిగిన తర్వాత నూతన సమావేశాలు ప్రారంభం కావటానికి ముందు పాత సభ జరిపే చివరి సమావేశం "లేమ్‌డక్ సెషన్".

## పబ్లిక్ బిల్లు (అధికార బిల్లు) :

» అధికార పక్షానికి చెందిన సభ్యులు లేదా మంత్రులు ప్రవేశపెట్టే తీర్మానం "పబ్లిక్ బిల్లు".

» కేంద్రంలో లోకసభలో, రాష్ట్రంలో విధానసభలో ఈ బిల్లు నెగ్గినట్లయితే ప్రభుత్వాలకు ఎలాంటి సమస్యలుండవు. ఓడిపోతే ప్రభుత్వం రాజీనామా చేయాలి.

## ప్రయివేటు బిల్లులు (అనధికార బిల్లులు) :

» ప్రయివేటు సభ్యులు [ప్రతిపక్షాల సభ్యులు] ఈ బిల్లులు ప్రవేశపెడతారు.

» ఈ బిల్లులు లోకసభలో నెగ్గినట్లయితే ప్రభుత్వం రాజీనామా చేయాలి.

## సాధారణ బిల్లులు :

» ఉభయసభలలో దేనిలోనైనా ప్రవేశపెట్టవచ్చు.

»

| సాధారణ బిల్లులు | ఆర్థిక బిల్లులు |
|---|---|
| * ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు. | * లోకసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. |
| * ప్రవేశపెట్టుటకు రాష్ట్రపతి అనుమతి అవసరంలేదు. | * రాష్ట్రపతి అనుమతి తప్పనిసరి. |
| * స్పీకర్ ధృవీకరణ పత్రం అవసరం లేదు. | * స్పీకర్ ధృవీకరణ పత్రం తప్పనిసరి. |
| * నిర్దిష్ట కాలవ్యవధి: 6 నెలలు [ఒకసభ ఆమోదం తర్వాత రెండోసభ కూడా ఆమోదించడానికి] | * రాజ్యసభ 14 రోజులకు మించి తనవద్ద బిల్లుల్ని ఉంచుకోరాదు. |
| * రాష్ట్రపతి ఈ బిల్లుల్ని వీటో చేయవచ్చు. | * రాష్ట్రపతికి వీటిపై వీటో అధికారాల్లేవు. |
| * ఉభయసభల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైతే రాష్ట్రపతి సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు. | * సంయుక్త సమావేశానికి అవకాశం లేదు. |
| * ఉభయ సభలకూ సమానాధికారాలుంటాయి. | * లోకసభ తిరుగులేని ఆధిక్యత కల్గి ఉంటుంది. |

## రెఫరెండం [ప్రజాభిప్రాయ సేకరణ] :

» ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఇది ఒకటి.

» ప్రజా ప్రాముఖ్యం కలిగిన అంశంపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొన కోరడమే "రెఫరెండం".

» ప్రపంచంలో నెపోలియన్ మొదటిసారిగా 'రెఫరెండం' జరపగా, ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో దీన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారు.

ప్లెబిసైట్ [ప్రజానిర్ణయ సేకరణ] :

» ప్రభుత్వ చట్టాలగాని, రాజ్యాంగంలోగాని సవరణలు చేసే సందర్భంలో ప్రజల నిర్ణయాన్ని తెలుసుకొన కోరడమే "ప్లెబిసైట". 108

ఇన్షియేటివ్ [ప్రజాభిప్రాయ నివేదన] :

» ఏదైనా ప్రత్యేక అంశం లేదా చట్టాలపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలని కోరుతూ ప్రజలు ప్రభుత్వానికి నివేదించుటను "ఇన్షియేటివ్" అంటారు.

రీకాల్ [పునరాయనం] :

» అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అసమర్థులుగా లేక తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించని సందర్భంలో వారి పదవీకాలం ముగియటానికి ముందే పదవి నుండి తొలగించుటానికి వారిని వెనుకకు పిలవడం జరుగుతుంది. వారి స్థానములో నూతన ప్రతినిధుల్ని ఎన్నుకుంటారు.

1. Spoil System :-

» నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ప్రభుత్వంలోని ముఖ్యమైన పదవుల్లో తమకనుకూలమైన అధికారులను నియమించుకొనుటకు గత ప్రభుత్వంలో నియమించబడ్డ అధికారులను ఆ పదవుల నుండి తొలగించడాన్ని "Spoil System" అంటారు. దీనిని "విజేతృ భాగ నిర్ణయ పద్ధతి" అంటారు.

2. వైవావాసి :-

» ప్రభుత్వోద్యోగుల ఎంపిక సందర్భంగా అభ్యర్థుల వ్యక్తిత్వాన్ని అంచనా వేయుటకు నిర్వహించే ఇంటర్వ్యూ పద్ధతి "వైవావాసి".

3. సంకీర్ణ ప్రభుత్వం :-

» రెండు, అంతకంటే ఎక్కువ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని "సంకీర్ణ ప్రభుత్వం" అంటారు.

» కేంద్రంలో మొదటి సంకీర్ణ ప్రభుత్వం మొరార్జీ దేశాయ్ నేతృత్వంలో 1977లో ఏర్పడింది.

» మనదేశంలో సంకీర్ణ ప్రభుత్వాలకు శ్రీకారం చుట్టిన రాష్ట్రం : కేరళ

» [కాంగ్రెస్ పార్టీ] మన్మోహన్ సింగ్ నేతృత్వంలో 2004 లో కేంద్రంలో మొదట సారిగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది.

4. జాతీయ ప్రభుత్వం:

» 1991 లోకసభ ఎన్నికల సందర్భంగా రాజీవగాంధీ హత్యానంతరం దేశంలోని పరిస్థితుల దృష్ట్యా నాటి రాష్ట్రపతి R. వెంకట్రామన్ ఈ ప్రతిపాదన చేశారు.

» దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు కలిసి తమ రాజకీయ విభేదాల్ని ప్రక్కన పెట్టి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా అన్ని పార్టీలతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని R. వెంకట్రామన్ ప్రతిపాదన.

5. గ్యాలప్ పోల్:

» అమెరికాకు చెందిన Dr. గ్యాలప్ ఈ పద్ధతి ప్రవేశపెట్టారు.

» సాధారణ ఎన్నికలకంటే ముందు జరిపే ఎన్నికల సర్వే గ్యాలప్ పోల్.

» ఎన్నికల్లో ఏ అంశాలు ప్రాధాన్యత వహిస్తున్నాయో పరిశీలించి ఆయా అంశాలపట్ల ప్రజల మనోభావాల్ని ఇంటర్వ్యూ పద్ధతిలో తెలుసుకొని ఎన్నికల ఫలితాలను ముందుగానే అంచనా వేయడమే "గ్యాలప్ పోల్".

6. స్నాప్ పోల్:

» నిర్ణీత గడువుకంటే ముందే శాసనసభ లేదా పార్లమెంటును రద్దుచేసి ప్రజాతీర్పును కోరుతూ మళ్ళీ జరిపే ముందస్తు ఎన్నికలనే "స్నాప్ పోల్".

7. జెర్రీ మాండరింగ్ — పార్లమెంటు లేదా శాసనసభల నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ (భౌగోళికంగా)

8. ఎగ్జిట్ పోల్: సాధారణ ఎన్నికలు జరిగే సమయంలో ఓటువేసిన ఓటర్ల అభిప్రాయాలను, ఎన్నికల పోకడలను ఆధారంగా ఎన్నికల ఫలితాల ముందస్తు అంచనా.

9. ఆర్థిక బిల్లులు:

» 117 వ అధికరణ — ఆర్థిక బిల్లుల్ని గూర్చి తెలియజేస్తుంది.

» ఆర్థికబిల్లులు 2 రకాలు.

(i) మొదటి రకం ఆర్థికబిల్లులు [ఇవి ద్రవ్యంతో సంబంధం కలిగివుంటాయి]

(ii) 2వ రకమైన ఆర్థిక బిల్లులకు ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా ద్రవ్యంతో సంబంధముంటుంది.

» 2వ రకం ఆర్థిక బిల్లుల్ని ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు.

Ex: పన్నుల చట్టాలలో సవరణలను ప్రతిపాదించే బిల్లులన్నీ 2వ రకం ఆర్థిక బిల్లులే.

» 2వ రకం రాష్ట్రపతి అనుమతి తప్పనిసరి.

10. ద్రవ్య బిల్లులు [110వ అధికరణ] :

» పన్నుల ద్వారా, అప్పుల ద్వారా అమ్మకాల ద్వారా మరియు ఇతర మార్గాలలో ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చుటకు ఉద్దేశించిన బిల్లులన్నీ ద్రవ్య బిల్లులే. అనగా వివిధ రకాలుగా సమకూరే ఆదాయం కేంద్ర సంఘటిత నిధికి చేరుతుంది.

» ప్రభుత్వం జీతభత్యాల కోసం, అప్పులు అప్పుల వడ్డీల చెల్లింపుల కోసం, అభివృద్ధి కోసం మరియు సాధారణ పరిపాలన కోసం నిర్వహించే ఖర్చులన్నింటినీ కేంద్ర సంఘటిత నిధిపై మోపుతారు.

» ప్రత్యక్షంగా ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే అంశాలు, ప్రభుత్వం ఖర్చు చేసే అంశాలన్నీ అనగా వాటికోసం ఉద్దేశించిన బిల్లులన్నీ ద్రవ్య బిల్లులే. వీటిని లోకసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి.

11. Vote On Account (116 వ అధికరణ) :

» ఈ బడ్జెట్‌ను "అనామత్ లేదా తాత్కాలిక బడ్జెట్" అని అంటారు.

» ఎన్నికల సమయంలో లేక దేశం అత్యవసర పరిస్థితుల్ని ఎదుర్కొనేటప్పుడు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.

» ప్రభుత్వం చేసే సాధారణ ఖర్చుల కోసం సమగ్ర చర్చ లేకుండానే తాత్కాలిక ఖర్చుల కోసం పార్లమెంటుచే ఆమోదం పొందే అనామతు బడ్జెట్‌నే "Vote On Account Budget" అంటారు.

* దీని కాలవ్యవధి : 60 రోజులు
* దీని తరువాత కాలంలో పూర్తి బడ్జెట్‌లో విలీనం చేస్తారు.

12. Vote On Credit :

» ప్రభుత్వాలు ఏవైనా అనుకోని ఖర్చులను ఎదుర్కొనుటకు పార్లమెంటు ఆమోదించి అనుమతించే ముందస్తుగా అందించే బ్లాంక్ చెక్ వంటిది "Vote On Credit" అన్నా Reserve Bank నుండి ప్రభుత్వాలు ద్రవ్యాన్ని పొందుటకు పార్లమెంటు ఇచ్చే ముందస్తు అనుమతి.

13. Appropriation Bill : పార్లమెంటు వివిధ శాఖలకు Budget కేటాయించిన తర్వాత ఆ కేటాయింపుల మొత్తాన్ని కేంద్ర సంఘటిత నుండి సంగ్రహించుటకు ఆమోదించే బిల్లునే "Appropriation Bill" అంటారు. ఈ బిల్లును ఓటింగ్‌కు పెట్టరాదు. దీనిలో కోత విధించరాదు.

14. <u>కోత తీర్మానం</u> :

» అధికార పక్షములు తమ విధానాలు, ప్రాధాన్యతలనుసరించి బడ్జెట్ కేటాయింపులుంటాయి.

» ప్రభుత్వ కేటాయింపుల్లో కోత విధించాలని కోరుతూ, ప్రభుత్వ ప్రాధాన్యతలను తప్పు పడుతూ ప్రతిపక్షాలు "కోత తీర్మానం" ప్రతిపాదిస్తాయి.

* లోక్‌సభలో కోతతీర్మానాలు నెగ్గితే ప్రభుత్వం రాజీనామా చేయాలి.

(a) విధానపరమైన కోత తీర్మానం:- ఒక శాఖకు కేటాయించిన కేటాయింపు మొత్తాన్ని ఒక్క రూపాయిగా మార్చాలని [1 రూపాయికి తగ్గించాలని] కోరుతూ ప్రతిపాదించే తీర్మానమే "విధానపరమైన కోత తీర్మానం".

(b) పొదుపు కోత తీర్మానం:- ప్రభుత్వ కేటాయింపుల్లో ఎంతైనా కొంత మొత్తాన్ని తగ్గించాలని కోరుతూ పెట్టే తీర్మానమే "పొదుపు కోత తీర్మానం".

(c) టోకెన్ కోత తీర్మానం:- "ప్రభుత్వ కేటాయింపుల్లో 100/- వరకూ కోత విధించాలని కోరుతూ ప్రవేశపెట్టే తీర్మానం."

15. లాబీయింగ్ :

» పార్లమెంటు లేదా శాసనసభలో ఏదైనా ప్రత్యేక అంశంపై చర్చ జరిగేటప్పుడు ప్రభుత్వ విధానం తమకనుకూలంగా ఉండటం కోసం సభా లాబీల్లో [కారిడార్‌లలో] శాసన సభ సభ్యులపై ప్రభావం చూపుతూ తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నమే "లాబీయింగ్".

16. మేనిఫెస్టో: ఒక పార్టీ లేదా ప్రభుత్వం ఎన్నికలలో చేసే వాగ్దానాలను ఎన్నికల అనంతరం చేపట్టబోయే కార్యక్రమాలన్నిటిని ప్రణాళిక రూపంలో ముందుగా ప్రకటించడమే "మేనిఫెస్టో".

17. ప్రభావ వర్గాలు: ప్రభుత్వ విధానాలను తమకనుకూలంగా మలచుకొనుటకు, తమ ప్రయోజనాలు సాధించుకొనుటకు ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చే కార్మిక వర్గాలు, ఉద్యోగ సంఘాలు, పారిశ్రామిక వర్గాలు మొదలగువాటిని — "ప్రభావ వర్గాలు" [Pressure Groups] అంటారు.

సెఫాలజీ: ఎన్నికలు, ఓటర్ల ప్రవర్తన, ఎన్నికల ఫలితాలు, ఎన్నికల ఫలితాల పోకడలు, ఎన్నికలపై ప్రభావం చూపే అంశాలు మొదలైన వాటిని శాస్త్రీయంగా అధ్యయనం చేయు శాస్త్రము "సెఫాలజీ". 110

ఫ్లోర్ క్రాసింగ్: ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు అధికార పక్షపార్టీలోకి పి మారడాన్ని "ఫ్లోర్ క్రాసింగ్" అంటారు.

కార్పెట్ క్రాసింగ్: అధికార పార్టీకి చెందిన సభ్యులు ప్రతిపక్ష పార్టీలోకి మారడము.

క్రాసింగ్: ఒక ప్రతిపక్ష పార్టీనుండి మరో ప్రతిపక్షపార్టీలోకి మారడము.

కార్పెట్ బెగ్గర్: ఒక స్థానికేతర అభ్యర్థి స్థానిక అభ్యర్థిపై ఎన్నికల్లో పోటీచేసి ఎన్నికకాగోరడము "కార్పెట్ బెగ్గర్".

అన్ అటాచ్డ్: పార్లమెంటు లేదా శాసనసభలలో రాజకీయ పార్టీలు ఏ సభ్యుడినైనా తమపార్టీనుండి బహిష్కరించినపుడు ఆ సభ్యులను సభాధిపతులు "అన్ అటాచ్డ్" సభ్యులుగా ప్రకటించి వారికి స్థానాలను కేటాయిస్తారు.

# భారత పార్లమెంటులు

## మొదటి పార్లమెంటు [లోకసభ : 1952-57] :-

» అత్యధికంగా అనగా 100 రోజుల పాటు సుదీర్ఘమైన ఎన్నికల నిర్వహణ ద్వారా ఏర్పడింది.

» మహిళా సభ్యులు : 22

» ప్రధాన ప్రతిపక్ష నాయకులు : పుచ్చలపల్లి సుందరయ్య

» దీనిలో మొత్తం సభ్యుల సంఖ్య : 489

## రెండవ పార్లమెంటు [1957-62] :-

» కాంగ్రెస్ పార్టీ 2వ సారి తిరుగులేని మెజార్టీతో ఎన్నికైంది.

» గుర్తింపు పొందిన ప్రతిపక్షాన్ని అందించలేక పోయింది.

» పార్లమెంటరీ పార్టీ నాయకులు : నెహ్రూ

## 3వ లోకసభ [1962-67] :-

» కాంగ్రెస్ పార్టీది తిరుగులేని మెజార్టీ.

» గుర్తింపు పొందిన ప్రతిపక్షం లేదు.

» పార్లమెంటరీ పార్టీ నాయకులు : నెహ్రూ

» 1964లో నెహ్రూ మరణంతో లాల్ బహదూర్ శాస్త్రి పార్లమెంటరీ నాయకులయ్యారు.

» 1966లో శాస్త్రిగారి మరణంతో ఇందిరాగాంధీ పార్లమెంటరీ నాయకురాలయ్యారు.

## 4వ లోక్‌సభ [1967-71] :-

» కాంగ్రెస్ పార్టీ అతితక్కువ మెజార్టీతో అధికారంలోకి వచ్చింది.

» 1969 లో కాంగ్రెస్ పార్టీలో చీలిక ఏర్పడింది.

» చీలిక అనంతరం ఇందిరాగాంధీ మైనార్టీ ప్రభుత్వం కొనసాగించింది.
2 సార్లు అవిశ్వాస తీర్మానాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నది.
[CPI & చిన్న పార్టీల మద్దతు ఉన్నది]

## 5వ లోకసభ [1971-77] :-

» దేశంలో మొదటి మధ్యంతర ఎన్నికలు (1971) ద్వారా ఏర్పడింది.

» ఎక్కువకాలం (5 సం., 10 నెలలు) కొనసాగింది.

» 1974లో ఇందిరాగాంధీ ఎన్నికను అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది.

» అత్యధికంగా రాజ్యాంగ సవరణలు [19] ఆమోదించినది. [24 నుండి 42 వరకు]

6వ లోకసభ [1977-80] :- *అతితక్కువ మహిళా MPలు (19 మంది) ఎన్నికయ్యారు.

» మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది.

» మొదటి సంకీర్ణ ప్రభుత్వానికి అవకాశం కల్పించిన సభ.

» దేశ రాజకీయ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ మొదటిసారిగా ప్రతిపక్ష పాత్ర పోషించింది.

» మొదటి గుర్తింపు పొందిన ప్రతిపక్షాన్ని అందించినది.

* జనతాపార్టీ [5 పార్టీలతో కూడిన పార్టీ] అకాలీదళ్ & అన్నాడీయంకే ల సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

7వ లోకసభ [1980-84] :-

» 2వ మధ్యంతర ఎన్నికల ద్వారా ఏర్పడింది.

» సుస్థిర ప్రభుత్వం పేరుతో ఇందిరాగాంధీ తిరిగి అధికారం చేపట్టింది.

» చరణ్‌సింగ్ ప్రధాన ప్రతిపక్ష నాయకులు.

8వ లోకసభ [1984-89] :-

» ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల ద్వారా ఏర్పడిన సభ.

» కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా (401) లోకసభ స్థానాల్ని గెలుపొందింది.

» మొదటిసారిగా ఒక ప్రాంతీయ పార్టీ ఈ లోకసభలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించింది.

» తెలుగుదేశానికి చెందిన పర్వతనేని ఉపేంద్ర ప్రధాన ప్రతిపక్ష నాయకులు.

» బోఫోర్స్, ఫెయిర్ ఫ్యాక్స్ కుంభకోణాలకు నిరసనగా 101 మంది MPలు రాజీనామా చేశారు.

9వ లోకసభ [1989-91] :-

» దేశంలో మొదటిసారి ఏర్పడిన హంగ్ పార్లమెంట్.

» సంకీర్ణ ప్రభుత్వాలకు & ఫ్రంట్ ప్రభుత్వాలకు పునాదులు వేసింది.

» వి.పి. సింగ్ నేతృత్వంలో నేషనల్ ఫ్రంట్ అధికారం చేపట్టింది.

» కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పరచిన చంద్రశేఖర్ రాజీనామాతో మధ్యంతర ఎన్నికలు జరిగాయి.

» రాజీవగాంధీ ప్రధాన ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

10వ లోకసభ [1991-96] :- *3వ మధ్యంతర ఎన్నికలద్వారా ఏర్పడింది.

» ఈ లోకసభ ఎన్నికల సందర్భంగా రాజీవ్‌గాంధీ హత్యగావించబడ్డారు.
» పి.వి. నరసింహారావు పూర్తి పదవీకాలాన్ని మైనార్టీ ప్రభుత్వంతో నిర్వహించారు.
» అత్యధికంగా [8 సార్లు] అవిశ్వాస తీర్మానాలు ఎదుర్కొన్న లోకసభ.
» అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధాన ప్రతిపక్ష నేత.

11వ లోకసభ [1996-98] :-

» BJP ఏకైక పెద్దపార్టీగా అవతరించడంతో వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం కేవలం 13 రోజులు మాత్రమే అధికారంలో కొనసాగింది.
» యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ పేరుతో మూడవ ఫ్రంట్ మొదట దేవెగౌడ నేతృత్వంలో తర్వాత ఐ.కె. గుజ్రాల్ నేతృత్వంలో ప్రభుత్వాలనేర్పాటు చేశారు.
» వాజ్‌పేయి ప్రధాన ప్రతిపక్షనేత.
» కాంగ్రెస్ UDF ప్రభుత్వానికి మద్దతిచ్చింది.

12వ లోకసభ [1998-99] :-

» అతి తక్కువ కాలం [13 నెలలు] కొనసాగింది.
» సోనియాగాంధీ ప్రధాన ప్రతిపక్షనేత.
» 4వ మధ్యంతర ఎన్నికల ద్వారా ఏర్పడిన సభ.
» అవిశ్వాస తీర్మానంలో ఒక్క ఓటు తేడాతో వాజ్‌పేయి అధికారం కోల్పోయారు.

13వ లోకసభ [1999-2004] :-

» 5వ మధ్యంతర ఎన్నికల ద్వారా ఏర్పడింది.
» వాజ్‌పేయి నేతృత్వంలో 24 పార్టీల మద్దతుతో NDA ప్రభుత్వం ఏర్పడింది.
» సోనియాగాంధీ ప్రధాన ప్రతిపక్షనేత.
» 2001 లో పార్లమెంటుపై ఉగ్రవాదులదాడి జరిగింది.

14వ లోకసభ [2004-09] :-

» కాంగ్రెస్ నేతృత్వంలో మొదటిసారిగా UPA పేరుతో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది.
» L.K. అద్వానీ ప్రధానప్రతిపక్ష నేత.
» ప్రణబ్‌కుమార్ ముఖర్జీ సభానాయకులు.
» దేశంలోనే EVM లద్వారా ను ఈ ఎన్నికలకు ఉపయోగించారు.

## 15వ లోక్‌సభ [౨౦౦౯- ] :-

» అధికంగా 5౯ మంది మహిళలు ఎన్నికయ్యారు.
» మహిళా స్పీకర్ మొదటిసారిగా ఎన్నికయ్యారు. 112
» మహిళా ప్రతిపక్ష నాయకురాల్ని కలిగివున్న లోక్‌సభ.
» నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ అనంతరం జరిపిన ఎన్నికల ద్వారా ఏర్పడింది.
» సభానాయకులు: ప్రణబ్‌కుమార్ ముఖర్జీ
» ప్రతిపక్ష నాయకురాలు: సుష్మాస్వరాజ్

# పార్లమెంటరీ కమిటీలు

» ఆధునిక కాలంలో శాసనాల రూపకల్పనలో ఈ కమిటీల పాత్ర కీలకమైనది.

» శాసనాల సంఖ్య పెరగడం, వాటిని గూర్చి సమగ్రంగా పరిశీలించే సమయం లేకపోవడం, శాసనాల్లో సాంకేతికత పెరగడం వల్ల కమిటీల ప్రాధాన్యత విస్తరించినది.

» ఉడ్రోవిల్సన్ అభిప్రాయం ప్రకారం, "ఆధునిక కాలంలో శాసన కమిటీలు మినీ శాసనవ్యవస్థలుగా అవతరించినవి".

» "శాసనాల సామర్థ్యం & విలువలు పార్లమెంటరీ కమిటీల పనితీరుపైనే ఆధారపడి ఉంటాయి" — మారిస్ జోన్స్

» పార్లమెంటరీ కమిటీలకు పుట్టినిల్లు 'బ్రిటన్'.

» "ఆధునిక కాలంలో శాసనవ్యవస్థకు పార్లమెంటరీ కమిటీలు కళ్ళు, చెవులు, చేతులుగాను; కొన్ని సార్లు మెదడుగా కూడా పనిచేస్తున్నాయి".
— థామస్ రీడ్

» "ఆడంబరాలు, పటాటోపాల మధ్య జరిగే పార్లమెంటరీ సమావేశాల కంటే పార్లమెంటరీ కమిటీలకు ప్రాధాన్యతనిస్తే శాసనాల సామర్థ్యం, విలువలు పెరుగుతాయి"
— హిరేన్ ముఖర్జీ

» భారతదేశంలో 1921 లో ఏర్పడిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (PAC) అతి పురాతన కమిటీగా వర్ణించబడుచున్నది.

## కమిటీల ముఖ్య లక్షణాలు:

- కమిటీలలోని సభ్యుల పదవీకాలం 1 సంవత్సరం.
- మంత్రులు కమిటీల్లో సభ్యులుగా ఉండరాదు.
- సంయుక్త పార్లమెంటరీ కమిటీల్లోని సభ్యుల సంఖ్య లోకసభ మరియు రాజ్యసభల ద్వారా నుండి 2:1 పద్ధతిలో నియమిస్తారు.
- సంయుక్త పార్లమెంటరీ కమిటీల ఛైర్మన్లను లోకసభ స్పీకర్ నియమిస్తారు.
- స్పీకర్, Dy. స్పీకర్లు ఏ కమిటీలో సభ్యులైనప్పటికీ వారే ఆయా కమిటీలకు ఛైర్మన్లు.
- కమిటీ సమావేశాలు నిర్వహించుటకు కావల్సిన కనీస సభ్యుల సంఖ్య అనగా కోరం 1/3 వంతు.

- ఈ కమిటీలు కేవలం సలహాపూర్వకమైనవి.
- మెజార్టీ సభ్యుల నిర్ణయమే కమిటీ నిర్ణయం. ఒకవేళ కమిటీలోని సభ్యుల బలాబలాలు సమానమైతే ఛైర్మన్ తన కాస్టింగ్ ఓటును వినియోగిస్తారు.
- స్పీకర్ అనుమతితో ఈ కమిటీలు దేశంలో ఏ ప్రాంతంలోనైనా సమావేశమవ్వవచ్చు.
- ఈ కమిటీలు 2 రకాలు.

(a) స్టాండింగ్ కమిటీలు [శాశ్వత కమిటీలు] :-

* కమిటీలోని సభ్యుల పదవీకాలం 1 సంవత్సరం.
* ఇవి శాశ్వతంగా పనిచేస్తాయి.

(b) అడహాక్ కమిటీలు [తాత్కాలిక] :-

* ఏదయినా ప్రత్యేక అంశం కోసం ఈ కమిటీలు ఏర్పాటు చేస్తారు.
* కమిటీ తన విధిని నెరవేర్చిన తదనంతరం రద్దవుతుంది.
* కమిటీతో పాటు సభ్యుల సభ్యత్వం కూడా రద్దవుతుంది.

» 1989లో పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీ సూచనలను అనుసరించి 1993 లో 17 శాఖాపరమైన స్టాండింగ్ కమిటీలను ఏర్పరిచారు. 2004లో వీటిని 24 కి పెంచారు.

» మొత్తం 24 కమిటీలలో 16 కమిటీల ఛైర్మన్లను లోక్‌సభ స్పీకర్ నియమిస్తారు. మిగిలినవాటిని రాజ్యసభ ఛైర్మన్ నియమిస్తారు.

## Public Accounts Committee [PAC] :- [1921]

» మనదేశంలోని అతి పురాతన పార్లమెంటరీ కమిటీ.

» మొత్తం సభ్యుల సంఖ్య 22.

- లోక్‌సభ ప్రాతినిధ్యం - 15
- రాజ్యసభ ప్రాతినిధ్యం - 7

» సభ్యులు నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిపై ఉభయసభలనుండి ఎన్నుకోబడతారు.

» కమిటీ ఛైర్మన్‌ను లోక్‌సభ స్పీకర్ నియమిస్తారు.

» కమిటీ తన నివేదికను స్పీకరకు సమర్పిస్తుంది.

» 1967 నుండి కమిటీ ఛైర్మన్‌గా ప్రతిపక్షాలకు చెందిన వ్యక్తులను నియమించడం ఒక సాంప్రదాయం.

» CAG నివేదిక ఈ కమిటీకి "మిత్రునిగాను, మార్గదర్శిగాను మరియు తాత్వికునిగాను పనిచేస్తున్నది."

» ఈ CAG నివేదికను పరిశీలించిన తర్వాత ఏమైనా అవకతవకలుంటే బాధ్యులపై చర్యలకు PAC సిఫారసు చేస్తుంది.

» PAC నివేదికననుసరించి ప్రభుత్వ చర్యలు ఉంటాయి.

* దీని ఒక ముఖ్యమైన ఆర్థిక కమిటీగా పేర్కొంటారు.

## అంచనాల సంఘం [నిరంతర మితవ్యయ కమిటీ] :- [1950]

» 1950 లో ఈ కమిటీ ఏర్పడింది.

» జాన్ మత్తై సూచనల ద్వారా ఈ కమిటీ ఏర్పడింది.

» కమిటీలోని మొత్తం సభ్యుల సంఖ్య – 30.

» సభ్యులందరూ లోకసభనుండి నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిన ఎన్నుకోబడతారు.

» లోకసభ Dy. స్పీకర్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

» ప్రభుత్వం వివిధ శాఖలకు చేసిన కేటాయింపుల్లో పొదుపును పాటించే పద్ధతులను గురించి ఈ కమిటీ సూచనలు చేస్తుంది.

» అంచనాల సంఘం ప్రభుత్వ కేటాయింపుల్లోని లోపాల్ని ఎత్తిచూపుతూ అవసరమైన సలహాలనిస్తుంది.

» పార్లమెంటు నుండి ఏర్పడే ఒక ముఖ్యమైన ఆర్థిక కమిటీ.

## ప్రభుత్వరంగ సంస్థల కమిటీ :-

» పార్లమెంటులో లంకా సుందరం అనే సభ్యుడు ప్రభుత్వ రంగ సంస్థలపై అడిగిన ప్రశ్నను అనుసరించి నెహ్రూ ప్రభుత్వం కృష్ణమీనన్ కమిటీ ఏర్పాటుచేసింది.

» కృష్ణమీనన్ కమిటీ సూచనలను అనుసరించి 1964లో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఏర్పడింది.

» భారతలోని ప్రభుత్వరంగ సంస్థలైన BHEL, BALCO, IOC మరియు కార్పొరేషన్లు LIC వంటివి స్వేచ్ఛ సమర్థవంతంగా పనిచేయుటకు అవసరమైన సూచనలు చేయుటకు, వాటి పనితీరును పర్యవేక్షించుటకు ఏర్పాటు చేశారు.

» 1964లో కమిటీ సభ్యుల సంఖ్య – 15.

» 1974లో ఈ సంఖ్యను 22 కు పెంచారు.

(a) లోకసభ – 15

(b) రాజ్యసభ – 7

* ముఖ్యమైన ఆర్థిక కమిటీగా పిలువబడే ఈ కమిటీ సభ్యులు ఉభయసభల నుండి

నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిన ఎన్నుకోబడతారు.

» కమిటీ చైర్మన్‌ను లోక్‌సభ స్పీకర్ **నియమిస్తారు.**

» తన నివేదికను లోక్‌సభ స్పీకర్‌కు సమర్పిస్తుంది. 114

## సభావ్యవహారాల కమిటీ :-

» లోక్‌సభ & రాజ్యసభ లలో వేర్వేరుగా ఈ కమిటీ ఏర్పడుతాయి.

» లోక్‌సభ సభావ్యవహారాల కమిటీలో మొత్తం సభ్యుల సంఖ్య-15.

» లోక్‌సభ స్పీకర్ దీనికి అధ్యక్షుడు.

» ఈ కమిటీలో అన్నిపార్టీలకు చెందిన సభానాయకుల్ని సభ్యులుగా ఎంపిక చేస్తారు.

» సభావ్యవహారాలను నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుటకు అవసరమైన సలహాలు & సూచనలను, అందుకు అవసరమైన చర్యల్ని చేపడుతుంది.

» రాజ్యసభలో ఏర్పాటుచేసే సభావ్యవహారాల కమిటీ సభ్యులు 13 మంది. రాజ్యసభ చైర్మన్ దీనికి అధ్యక్షులు.

## ప్రైవేటు అర్జీల బిల్లుల కమిటీ :-

» సభ్యుల సంఖ్య – 15.

» లోక్‌సభ Dy. స్పీకర్ అధ్యక్షుడు.

» పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే ప్రైవేటు బిల్లులకు సంబంధించిన అంశాల్ని పరిశీలించి తగిన సిఫార్సులు చేయటం ఈ కమిటీ ప్రధాన విధి.

## SC, STల కమిటీ :- [1968]

» మొత్తం సభ్యుల సంఖ్య – 30.

- లోకసభ – 20
- రాజ్యసభ – 10

» దీనికి చైర్మన్‌ను లోక్‌సభ స్పీకర్ నియమిస్తారు.

» ఈ కమిటీ నివేదికను లోక్‌సభ స్పీకర్‌కు సమర్పిస్తుంది.

» SC, STలకు రాజ్యాంగం ద్వారా చట్టబద్ధంగా ప్రభుత్వాలు కల్పించిన అవకాశాల అమలుతీరును పర్యవేక్షించి తన నివేదికను రూపొందిస్తుంది.

## మహిళా సాధికారిత కమిటీ [1998] :-

» మొత్తం సభ్యుల సంఖ్య - 30
  • లోకసభ - 20
  • రాజ్యసభ - 10

» కమిటీ ఛైర్మన్‌ను లోకసభ స్పీకర్ నియమిస్తారు.

» నివేదికను లోకసభ స్పీకరకు సమర్పిస్తుంది.

» రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా స్త్రీలకు కల్పించబడ్డ ప్రత్యేకావకాశాల అమలుతీరును పర్యవేక్షించి మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందటానికి అవసరమైన సలహాలు, సూచనలు చేస్తుంది.

## జీతభత్యాల కమిటీ :-

» సభ్యుల సంఖ్య - 15
  • లోకసభ - 10
  • రాజ్యసభ - 5

» ఈ కమిటీ సమావేశాలకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి Ex-officio సభ్యులుగా హాజరవుతారు.

» పార్లమెంటు సభ్యుల జీతభత్యాలపై ఈ కమిటీ సూచనలు చేస్తుంది.

## సాధారణ అవసరాల కమిటీ :-

» సభ్యుల సంఖ్య - 15

» స్పీకర అధ్యక్షులుగా ఉంటారు.

» పార్లమెంటు సభ్యులకు సమావేశాల సందర్భంగా కల్పించాల్సిన వసతులను గురించి ఈ కమిటీ సూచనలు చేస్తుంది.

## లైబ్రరీ కమిటీ :-

» కమిటీలలో అతి చిన్నది.

» మొత్తం సభ్యుల సంఖ్య - 6

» ఉభయ సభలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించే కమిటీ.

» పార్లమెంట్ లైబ్రరీ, వసతులకు సంబంధించిన అంశాలపై సూచనలు చేస్తుంది.

* ప్రస్తుతం భారత పార్లమెంటు నుండి ఏర్పడి పనిచేసే కమిటీలు 45 వరకూ కలవు.
* 2004 లో పార్లమెంటరీ కమిటీల ఏర్పాటు చట్టం సవరణను సరించి ఒక కమిటీలో గరిష్ట సభ్యుల సంఖ్య 31 కి మించరాదని నిర్ణయించారు.

# సుప్రీంకోర్టు



» భారత అత్యున్నత న్యాయ స్థానం.
» 124 వ అధికరణ – సుప్రీంకోర్టు నిర్మాణం.
» S.C నిర్మాణం, అది పనిచేయు విధానం అంశాలు అమెరికా నుండి గ్రహించారు.
» రెగ్యులేటింగ్ చట్టాన్ననుసరించి 1774 లో కలకత్తాలో మనదేశంలో మొదటిసారిగా S.C ను ఏర్పాటు చేశారు.
» 1935, భారత ప్రభుత్వ చట్టం ద్వారా S.C ను ఫెడరల్ కోర్టుగా మార్చారు.
» రాజ్యాంగం అమలులోకొచ్చాక ఫెడరల్ కోర్టును తిరిగి S.C గా మార్చినారు.
» S.C మనదేశంలో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన అత్యున్నత న్యాయస్థానంగా పనిచేయుటకు గల కారణాలు:

(a) భారత్ సమాఖ్య విధానం అనుసరించడం;
(b) ప్రాథమిక హక్కుల సంరక్షకులుగా వ్యవహరించడం;
(c) రాజ్యాంగాధిక్యతను కాపాడుటం;
(d) భారత రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించడం;
(e) రాజ్యాంగానికి అర్థ వివరణ ఇవ్వడం;

## నిర్మాణం:

» S.C న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు.
» న్యాయమూర్తుల సంఖ్యను పార్లమెంటు నిర్ణయిస్తుంది.
» న్యాయమూర్తుల సంఖ్యలో మార్పులు చేయడం ద్వారా ప్రస్తుతం ఆ సంఖ్య 25+1 కు చేరినది.

1950 ⇒ 7+1
1956 ⇒ 10+1
1960 ⇒ 13+1
1978 ⇒ 18+1
1985 ⇒ 25+1

* S.C న్యాయమూర్తులను 30+1 కు పెంచే బిల్లు ప్రస్తుతం పార్లమెంటులో పెండింగ్‌లో ఉన్నది.

న్యాయమూర్తుల నియామకం :—

» రాష్ట్రపతి S.C న్యాయమూర్తుల్ని నియమించేటప్పుడు క్రింద పేర్కొన్న అర్హతలను పరిగణిస్తారు.

* భారత పౌరుడై ఉండాలి.
* హైకోర్టు స్థాయిలో కనీసం 5 సం॥లు న్యాయమూర్తిగా పనిచేసిన వారై ఉండాలి.
* హైకోర్టు స్థాయికి తగ్గకుండా కనీసం 10 సంవత్సరాలు న్యాయవాదిగా చేసి ఉండాలి.
* రాష్ట్రపతి దృష్టిలో మంచి న్యాయ కోవిదుడై ఉండాలి.

» న్యాయమూర్తుల నియామకం సందర్భంగా కనీస వయస్సు నిర్ణయించబడలేదు.

» న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరాలు.

» భారత పార్లమెంటుకు పదవీ విరమణ వయస్సులో మార్పుచేసే అధికారముంది.

» లా కమీషన్ & రాజ్యాంగ పునః సమీక్ష కమీషన్‌లు పదవీ విరమణ వయస్సును 67 సం॥లకు పెంచాలని సూచించినవి.

» న్యాయమూర్తులను నియమించేటప్పుడు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని "కొల్లీజియమ్" ను తప్పనిసరిగా సంప్రదించాలని 1993 లో & 1999 లో S.C తీర్పునిచ్చింది.

* కేంద్ర మంత్రి మండలి సలహాలు & సూచనల్ని అనుసరించి న్యాయమూర్తుల నియామకం జరుగుతుంది.

ప్రధాన న్యాయమూర్తి :—

» S.C న్యాయమూర్తులలో సీనియర్‌ను ప్రధాన న్యాయమూర్తిగా నియమించడం ఒక సాంప్రదాయం.

» 1973 లో ~~[S. M. షెలట్, A]~~ J.M. షెలట్, A.N. గ్రోవర్, K.S. హెగ్డేల తర్వాత 4వ స్థానంలో ఉన్న A.N.రేను ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు.

» 1977లో సీనియర్‌గా ఉన్న H.R. ఖన్నాను కాకుండా జూనియర్ అయిన M.H. బేగ్‌ను ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు.

» పై సందర్భాలలో మినహా మొత్తం 37 మంది ప్రధాన న్యాయమూర్తులలో 35 మందిని సీనియారిటీ ప్రకారమే నియమించారు.

» సుప్రీంకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి – H.J. కానియా

» అతి తక్కువ కాలం చేసిన ప్రధాన న్యాయమూర్తి – K.N. సింగ్

» ఎక్కువ కాలం చేసిన CJI – జస్టిస్ వై.వి. చంద్రచూడ్

» S.C లో మొదటి మహిళా న్యాయమూర్తి – ఫాతిమా బీబీ

» ప్రస్తుత CJI – కె.జి. బాలకృష్ణన్ పూర్తి పదవీకాలం పదవిలో కొనసాగినచో చంద్రచూడ్ తర్వాత అత్యధిక కాలం పనిచేసిన 2వ వ్యక్తి అవుతారు.

» మొదటి దళిత CJI – కె.జి. బాలకృష్ణన్

* S.C న్యాయమూర్తులు రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.

* S.C న్యాయమూర్తులు తమ రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికివ్వాలి.

తొలగింపు విధానం:-

» అసమర్థత, దుష్ప్రవర్తన అనే కారణాలపై న్యాయమూర్తులను రాష్ట్రపతి పదవినుండి తొలగించవచ్చు.

» రాష్ట్రపతిని తొలగించిన పద్ధతిలోనే అనగా పార్లమెంటు 2/3 వంతు మెజారిటీ తీర్మాన ఆమోదంతో పదవి నుండి తొలగించబడతారు.

» న్యాయమూర్తులను పదవినుండి తొలగించే తీర్మాన నోటీసుపై కనీసం 50 మంది MPలు సంతకాలు చేయాలి.

» 14 రోజుల ముందు నోటీసివ్వాలి.

» తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సభ ఒక విచారణ కమిటీ ఏర్పాటు చేస్తుంది.

సభ్యులు:-

1. S.C ప్రధాన న్యాయమూర్తి.
2. S.C లో సీనియర్ న్యాయమూర్తి.
3. రాష్ట్రపతిచే నియమించబడే న్యాయ కోవిదులు.

» కమిటీ విచారణ అనంతరం ఇచ్చే రిపోర్టుపై ఆ సభ 2/3 వంతు మెజారిటీతో ఆ తీర్మానాన్ని ఆమోదించాలి.

» ఒక సభ ఆమోదించిన తీర్మానాన్ని 2వ సభ కూడా 2/3 వంతు మెజార్టీతో ఆమోదించినచో రాష్ట్రపతి వారిని తొలగిస్తారు.

* భారత్‌లో నేటివరకూ ఏ న్యాయమూర్తి పైనా ఈ తీర్మానం ఆమోదించబడలేదు.

* 1990లో తమిళనాడుకు చెందిన S.C న్యాయమూర్తి అయిన జస్టిస్ వి.రామస్వామిపై ఈ తీర్మానం ప్రవేశపెట్టారు.

* 1991లో తగిన మెజార్టీ లేకపోవడం వల్ల ఈ తీర్మానం వీగిపోయింది. కానీ తర్వాత రామస్వామి తన పదవికి రాజీనామా చేశారు.

» న్యాయమూర్తులను తొలగించే ఈ పద్ధతిని అమెరికా నుండి గ్రహించినారు.

<u>జీతభత్యాలు:</u>—

» S.C న్యాయమూర్తుల జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది.

» జీతాలను కేంద్ర సంఘటిత నిధినుండి చెల్లిస్తారు. ఈ జీతాలు IT పరిధిలోకి రావు. వీటిపై పార్లమెంటులో ఓటింగ్‌కు పెట్టరాదు.

» ఆర్థిక అత్యవసర పరిస్థితి కాలంలో తప్ప మరే సందర్భంలోనూ వీరి జీతభత్యాలలో కోత విధించరాదు.

» CJI ప్రస్తుత నెలసరి వేతనం: 1,00,000/-
సాధారణ న్యాయమూర్తుల వేతనం: 90,000/-

* <u>125వ అధికరణ</u> – S.C న్యాయమూర్తుల జీతభత్యాలను గురించి తెలియజేస్తున్నది.

* <u>126వ అధికరణ</u> – S.C లో అడహాక్ (తాత్కాలిక) ప్రధాన న్యాయమూర్తిని రాష్ట్రపతి నియమించవచ్చును.

* <u>127వ అధికరణ</u> – అడహాక్ (తాత్కాలిక) ఇతర న్యాయమూర్తుల్ని నియమించుకోవచ్చు.

* S.C ప్రధాన న్యాయమూర్తి రాష్ట్రపతిని సంప్రదించి అడహాక్ న్యాయమూర్తులను నియమిస్తారు.

* అడహాక్ న్యాయమూర్తుల పదవీకాలం: <u>2సం.లు</u>.

* సాధారణ న్యాయమూర్తులకు కల్పించే సౌకర్యాలు అడహాక్ న్యాయమూర్తులకూ కల్పిస్తారు.

* <u>128వ అధికరణ</u> – S.C లో పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులను ఎవరైనా ప్రత్యేక కేసుల విచారణ నిమిత్తం S.C కు హాజరుకావాలని CJI కోరవచ్చును.

* రాష్ట్రపతిని సంప్రదించిన తరువాత మాత్రమే CJI ఈ ప్రతిపాదన చేస్తారు.

ప్రధాన కేంద్రం :- (17

» 130 అధికరణ - S.C యొక్క ప్రధాన కేంద్రం ఢిల్లీలో ఉంటుంది.

» రాష్ట్రపతిని సంప్రదించి CJI కోర్టు యొక్క కార్యక్రమాలను దేశంలోని ఏ ప్రాంతంలోనైనా నిర్వహించవచ్చు.

* కేంద్ర క్యాబినెట్ S.C బెంచ్‌లను ముంబయ్, చెన్నై మరియు కోలకతాలలో ఏర్పాటు చేయాలని చేసిన ప్రతిపాదనను 2000 సం॥లో 25 మంది న్యాయమూర్తులతో కూడిన S.C ధర్మాసనం తిరస్కరించింది.

* లా కమీషన్ ఇటీవల తన నివేదికలో ఢిల్లీ, ముంబయ్, చెన్నై/హైదరాబాద్ మరియు కోలకత్తాల యందు ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేయాలని సూచించింది.

## సుప్రీంకోర్టు అధికారాలు :

ఒరిజినల్ అధికారాలు:- [130వ అధికరణ]

» కేవలం S.C మాత్రమే విచారించుటకు మాత్రమే అవకాశం ఉన్న అంశాలు ఈ ఇందులో ఉన్నాయి.
» కేంద్ర, రాష్ట్రాలకు మధ్య తలెత్తే వివాదాలు విచారిస్తుంది.
» రాష్ట్రాలకి, రాష్ట్రాలకి మధ్య వివాదాలు.
» కేంద్రం ఒకవైపు, కొన్ని రాష్ట్రాలు ఒకవైపు ఉండటం వల్ల ఆ వాటి మధ్య ఏర్పడే విభేదాలు.
» రాజ్యాంగ బద్ధతను నిర్ణయించే అంశాలు.
* పై అంశాలు ప్రధానంగా సమాఖ్య విధానానికి సంబంధించిన అంశాలు. ఈ విషయాలపై తలెత్తే వివాదాలను స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయవ్యవస్థ అయిన S.C విచారిస్తుంది.
* 1957లో ప. బెంగాల్ Vs భారత ప్రభుత్వం వ్యాజ్యంలో S.C మొదటిసారిగా ఈ అధికారాన్ని వినియోగించింది.
» గనుల జాతీయం చేసిన అంశంపై కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని ప. బెంగాల్ సవాల్ చేయడంలో జరిగింది.

S.C విచారించుటకు అవకాశంలేని అంశాలు:

- అంతర్రాష్ట్ర నదీజలాల వివాదంపై ట్రిబ్యునల్స్ ఇచ్చిన అవార్డులు (తీర్పులు)
- 220వ అధికరణ: ఆర్థిక సంఘం సిఫారసులను.
- భారత్, విదేశాలతో కుదుర్చుకున్న రక్షణ ఒప్పందాలు.
- 275వ అధికరణ: కేంద్రం రాష్ట్రాలకిచ్చే సహాయక నిధుల సంబంధించిన అంశాలు.
- అంతర్రాష్ట్ర వ్యాపార వాణిజ్యాలకి సంబంధించిన చట్టాలు.

» భారత్ విదేశాలతో కుదుర్చుకున్న రక్షణ ఒప్పందాలు.
» 275 అధికరణ — కేంద్రం రాష్ట్రాలకిచ్చే సహాయ నిధులకు సంబంధించిన అంశాలు.
» అంతర్ రాష్ట్ర వ్యాపార వాణిజ్యానికి సంబంధించిన చట్టాలు.

## అప్పీళ్ల విచారణాధికారాలు :—

» హైకోర్టులు వివిధ కేసులలో ఇచ్చిన తీర్పుల పట్ల అసంతృప్తి చెందినవారు లేక న్యాయం జరగలేదని భావించినవారు S.C లో అప్పీలు చేసుకోవచ్చును.
» అప్పీళ్లు ప్రధానంగా 4 రకాలు.

(a) రాజ్యాంగబద్ధమైన అప్పీళ్లు :
— 132వ అధికరణ: రాజ్యాంగబద్ధ అప్పీళ్లను గూర్చి పేర్కొంటున్నది.
— రాష్ట్రప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు రాజ్యాంగబద్ధతను ప్రశ్నించే విధంగా ఉన్నప్పుడు వాటిని S.C లో అప్పీలు చేయవచ్చును.
Ex: SC ల వర్గీకరణ అంశం & ముస్లిం రిజర్వేషన్ల చట్టం

(b) సివిల్ అప్పీళ్లు [133 అధికరణ]:
— ఆస్తికి సంబంధించిన వివాదాలపై చేసే అప్పీళ్లు.
— 133వ అధికరణ; S.C సివిల్ అప్పీళ్ల పరిధిని తెలియజేస్తుంది.
— ఆస్తివివాదం కనీసం 1,00,000/- కంటే ఎక్కువ విలువ కలిగివుండాలి.
— ఆస్తి వివాదంలో రాజ్యాంగ బద్ధత ఇమిడి ఉండాలి.
Ex: భూసంస్కరణల చట్టాలు & బ్యాంకుల జాతీయం

(c) క్రిమినల్ అప్పీళ్లు [134 అధికరణ]:
— నేరానికి సంబంధిన అప్పీళ్లు.
— H.C లు వివిధ క్రిమినల్ కేసుల్లో ఇచ్చిన తీర్పులపై S.C లో అప్పీలు చేసుకొనుటకు అవకాశం కల్పిస్తుంది.

* క్రింది సందర్భాలలో ఎలాంటి అనుమతి లేకుండానే S.C లో అప్పీలు చేసుకోవచ్చు.
• జిల్లా సెషన్స్‌కోర్టు ఏదైనా కేసులో నిందితుడిని నిర్దోషిగా తీర్పునిచ్చిన తర్వాత అదే కేసును హైకోర్టు విచారించి ఆ నిందితుడికి ఉరిశిక్ష/యావజ్జీవశిక్ష విధించినప్పుడు;
• జిల్లా సెషన్స్‌కోర్టులో విచారణ జరుపుతున్న కేసును H.C తనకు బదిలీ చేయించుకొని ఆ కేసులో ఉరిశిక్ష/యావజ్జీవ శిక్ష విధించినప్పుడు;

* 1970లో సవరించబడ్డ చట్టాన్ననుసరించి 10 సం.లు అంతకంటే ఎక్కువ శిక్ష విధించినప్పుడు కూడా ఉన్నతన్యాయస్థానంలో నేరుగా అప్పీలు చేసుకోవచ్చు.

(d) ప్రత్యేకమైన అప్పీళ్లు [Special Leave Petitions]: 118

- 136 వ అధికరణ: S.C యొక్క ప్రత్యేక అప్పీళ్ల విచారణా పరిధిని తెలియజేస్తున్నది.
- H.Cలు 134(A) అధికరణ ప్రకారం ఇచ్చిన తీర్పులపై S.C లో అప్పీలుకు అనుమతి పత్రాన్ని జారీ చేస్తుంది.
- S.C లో అప్పీలు చేసుకొనుటకు H.C లో అవకాశం కల్పించని & మరియు అనుమతినివ్వని కేసుల్లో ప్రత్యేక అప్పీళ్లను ప్రయత్నిస్తారు.
- S.C లో ఉండే స్క్రీనింగ్ కమిటీ పరిశీలించి SLP కి అనుమతినిస్తుంది.

Ex: A.Pలో జనార్ధనరెడ్డి ప్రభుత్వం ప్రైవేటు మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతినిస్తూ జారీ చేసిన జీవో.

## Court of Record:-

» 129 వ అధికరణ - S.C యొక్క Court of Record అధికార పరిధిని తెలియజేస్తుంది.

» S.C వివిధ కేసుల్లో ఇచ్చిన తీర్పులను Record రూపంలో భద్రపరచడమే "Court of Record". వీటినే 'అనుపూర్వికాలు' అని కూడా అంటారు.

» అనుపూర్వికాలు సాధారణ చట్టాలుగానే చలామణీ అవుతాయి.

» వీటిని ధిక్కరించినవారిపై కోర్టు ధిక్కరణ నేరంకింద చర్య తీసుకోవచ్చును.

Ex: మహ్మద్ సలీం ఇస్మాయిల్ Vs భారత ప్రభుత్వం వ్యాజ్యంలో అయోధ్యలోని వివాదాస్పద స్థల పరిరక్షణలో UP ముఖ్యమంత్రి కళ్యాణ్‌సింగ్ National Integration Council కి మరియు S.C కి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడంలో విఫలమైనందున కోర్టు ఒక రోజు జైలుశిక్ష, 2,000/- జరిమాన విధించింది.

» Court of Record దిగువ న్యాయస్థానాలన్నింటికీ మార్గదర్శకంగా పనిచేస్తుంది.

## రిట్లను జారీ చేయడం:-

» S.C ప్రాథమిక హక్కుల సంరక్షకులుగా వ్యవహరిస్తుంది.

» 32 వ అధికరణ - S.C ప్రాథమిక హక్కుల అమలుకోసం & సంరక్షణ కోసం హెబియస్ కార్పస్, మాండమస్, సెర్షియోరరి, ప్రొహిబిషన్, కోవారెంటో వంటి రిట్లు జారీచేస్తుంది.

» S.C రిట్ల జారీపై పార్లమెంటు చట్టబద్ధంగా పరిమితులు విధించవచ్చు.

» పార్లమెంటు విధించిన పరిమితుల్లోని న్యాయబద్ధతను S.C సమీక్షించవచ్చు.

## సలహారూపక అధికారాలు [143 వ అధికరణ] :-

» రాష్ట్రపతి చట్టాలకు, పరిపాలనకు సంబంధించి రాజ్యాంగబద్ధత ఇమిడివున్న అంశాలపై S.C యొక్క న్యాయసలహాలను కోరవచ్చును.

» S.C ఇచ్చిన సలహాలను రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాల్సినవసరం లేదు.

» రాష్ట్రపతి కోరిన అంశాలపై కోర్టు కూడా తప్పనిసరిగా తన అభిప్రాయాన్ని తెలపాల్సినవసరం లేదు.

ఉ: అయోధ్య విషయంలోను, జమ్మూకాశ్మీర్ పౌరసత్వ చట్టు విషయంలోను కోర్టు నిరాకరించినది.

» రాష్ట్రపతి అదే అంశంపై 2వ సారి న్యాయసలహాను కోరినచో రాజ్యాంగ పరమైన అంశాలపై తప్పనిసరిగా సలహాలనివ్వాలి.

» S.C తన సలహాను బహిరంగ కోర్టులో తీర్పుద్వారానే తెలియజేయాలి.

» రాజ్యాంగబద్ధ అంశాలైతే కనీసం 5 జడ్జీలకు తగ్గకుండాను, సాధారణ విషయాలైతే ముగ్గురు న్యాయమూర్తులకు తగ్గకుండా ఉండే ధర్మాసనాలతో న్యాయసలహానివ్వాలి.

» 1953 లో ఢిల్లీ పరిపాలక చట్టాల అంశంపై మొదటగా రాష్ట్రపతి S.C న్యాయసలహాను కోరగా కోరినారు.

» నేటివరకు 13 సార్లు ఇలాంటి న్యాయసలహాను కోరినారు.

* ఇటీవల పంజాబ్ ప్రభుత్వం రద్దు చేసిన నీటి ఒప్పందాల విషయంపై రాష్ట్రపతి కోరిన న్యాయసలహా ప్రస్తుతం S.C ముందు పెండింగ్‌లో కలదు.

## దిగువ న్యాయస్థానాలపై అదుపు [141 వ అధికరణ] :-

» S.C మనదేశంలో అన్ని న్యాయస్థానాలపైనా అదుపును కలిగివుంటుంది.

» 141 అధికరణను అనుసరించి S.C తీర్పులు దేశంలోని అన్ని న్యాయస్థానాలకూ శిరోధార్యం.

» 142 వ అధికరణ — దిగువ న్యాయస్థానాలకు జారీచేసే ఆదేశాలను అవి తప్పనిసరిగా పాటించాలి.

» H.C న్యాయమూర్తుల నియామకంలోను, బదిలీల విషయంలోను రాష్ట్రపతి CJI నేతృత్వంలోని 'కొలీజియం' ను తప్పనిసరిగా సంప్రదించాలి.

» న్యాయ నిర్వహణకు దిగువ న్యాయస్థానాలు అనుసరించాల్సిన పద్ధతులను గురించి S.C జారీచేసే మార్గదర్శక సూత్రాలను తప్పనిసరిగా పాటించాలి.

ఇతర అధికారాలు :-

» 137 వ అధికరణ – S.C తానిచ్చిన తీర్పులను తానే పునఃసమీక్ష చేసుకొని ఆ తీర్పుల్ని రద్దు చేస్తూ నూతన తీర్పులను ఇవ్వవచ్చు. 118

Ex: గోలక్‌నాథ్ కేసులోని తీర్పును కేశవానందభారతి కేసులో అధిగమించినది.

» 147 వ అధికరణ – భారత రాజ్యాంగానికి అర్థవివరణ ఇచ్చి రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం S.C కి కలదు.

» 146 వ అధికరణ – S.C లో పనిచేసే సిబ్బందిని సుప్రీంకోర్టే నియమిస్తుంది.

» 71వ అధికరణ – రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల వివాదాల్ని విచారిస్తుంది.

» UPSC; రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు; CVC; పరిపాలనా ట్రిబ్యునళ్లు; స.హ.చట్టం కమీషనర్; NHRC చైర్మన్ & సభ్యులు మొదలైన వారిపై వచ్చే ఆరోపణలను రాష్ట్రపతి కోరికపై S.C కమిటీ విచారించి తన సలహాలను రాష్ట్రపతికి అందిస్తుంది.

» S.C ప్రధాన న్యాయమూర్తి ఢిల్లీ యూనివర్సిటీ ఛాన్సలర్‌గా వ్యవహరిస్తారు.

» దేశంలో ఏర్పాటు చేసే విచారణ కమిషన్లకు చైర్మన్‌గా వ్యవహరించవచ్చు.

* S.C లో పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు తదనంతర కాలంలో దేశంలోని ఏ న్యాయస్థానం లోనూ న్యాయవాద వృత్తిని చేపట్టరాదు.

న్యాయవ్యవస్థ యొక్క స్వతంత్ర ప్రతిపత్తిని తెలియజేయు అంశాలు:-

— కార్యనిర్వాహక శాఖనుండి న్యాయశాఖను వేరుచేయడం;

— న్యాయసమీక్షాధికారం కల్పించడం;

— జీతభత్యాల విషయంలో కల్పించే గ్యారంటీ;

— పదవీకాలానికి కల్పించబడ్డ భద్రత;

— తొలగింపు విషయంలో అనుసరించే ప్రత్యేక పద్ధతులు;

— న్యాయమూర్తుల నియామకానికి సంబంధించిన అంశాలు;

— రాజ్యాంగ సంరక్షణా బాధ్యతలను నిరవేర్చడం;

## న్యాయ సమీక్షాధికారాలు :-

- 'న్యాయసమీక్ష' భావనను అమెరికానుండి గ్రహించాము.
- 1803లో అమెరికన్ సుప్రీంకోర్టు మార్బరీ Vs మాడిసన్ వ్యాజ్యంలో ఇచ్చిన తీర్పు 'న్యాయసమీక్ష' అనే భావనకు పునాదులు వేసింది.
- 'న్యాయసమీక్షాధికారం' అనే పదం మన రాజ్యాంగంలో ఎక్కడా ప్రస్తావించనప్పటికీ న్యాయసమీక్ష లక్షణాలు మనరాజ్యాంగంలో కలవు.
- 1980లో మినర్వామిల్స్ కేసులో S.C తీర్పు న్యాయసమీక్షా అధికారం భారత రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగమని పేర్కొన్నది.
- 1951లో S.C మొదటిసారిగా శంకరీప్రసాద్ Vs భారతప్రభుత్వం వ్యాజ్యంలో న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగించింది.
- సజ్జన్‌సింగ్ Vs రాజస్థాన్ ప్రభుత్వం, గోలక్‌నాథ్ కేసు, బ్యాంకుల జాతీయం కేసు, కేశవానంద భారతి కేసు లన్నింటిలో S.C తన న్యాయసమీక్షాధికారాన్ని వినియోగించింది.
- 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉన్నత న్యాయస్థానాల న్యాయ సమీక్షాధికారంపై అనేక పరిమితులు విధించినది.
- జనతాప్రభుత్వం 1977లో 43వ రాజ్యాంగ సవరణ ద్వారా, 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉన్నత న్యాయస్థానాల న్యాయాధికారాలను పునరుద్ధరించినది.
- 1980 దశకంలో జస్టిస్. పి.ఎన్. భగవతి, జస్టిస్ వి.ఆర్. కృష్ణయ్యర్‌లు ప్రజాప్రయోజనాల వ్యాజ్యాలకు ప్రాముఖ్యం కల్పించటం ద్వారా న్యాయశాఖ క్రియాశీలక పాత్రను పోషించుటకు కృషి చేశారు.
- ఇటీవలి కాలంలో మనదేశ న్యాయవ్యవస్థ సంతరించుకొన్న ముఖ్యమైన అధికారం న్యాయశాఖ 'సక్రియాత్మక పాత్ర'ను పోషించడం.

* శాసనశాఖ రూపొందించే శాసనాలు, ప్రభుత్వం యొక్క పరిపాలనా చర్యలు, రాజ్యాంగ బద్ధంగా ఉన్నవో, లేనివో సమీక్షించి అవి రాజ్యాంగ విరుద్ధమైతే అవి చెల్లనేరవు అని తీర్పునివ్వడానికి న్యాయశాఖకుండే ముఖ్యమైన అధికారమే "న్యాయ సమీక్ష అధికారం".

* శంకరీప్రసాద్ కేసులోను, సజ్జన్ సింగ్ కేసులోను S.C కేవలం సాధారణ శాసనాలను మాత్రమే న్యాయసమీక్షకు గురిచేయొచ్చని తీర్పునిచ్చింది.

» 1967లో గోలక్‌నాథ్ కేసు, 1973 కేశవానంద భారతి కేసుల్లో S.C రాజ్యాంగ సవరణలను కూడా న్యాయసమీక్షకు గురిచేస్తానని పేర్కొన్నది. 12°

» అశోక్ కుమార్ ఠాకూర్ Vs భారతప్రభుత్వం వ్యాజ్యంలో S.C 9వ షెడ్యూల్‌లోని అంశాలనూ న్యాయసమీక్షకు గురిచేయగలనని పేర్కొనడం గమనార్హం.

<u>న్యాయసమీక్షకు అవకాశం కల్పించే అంశాలు</u>:—

» 13వ అధికరణ – ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉండే శాసనాలు చెల్లవని ప్రకటించవచ్చును.

» 32వ అధికరణ – హక్కులకు విరుద్ధమైన కార్యనిర్వాహకశాఖ చర్యల్ని చట్ట విరుద్ధమని పేర్కొనవచ్చును.

» 7వ షెడ్యూల్‌లోని జాబితాల విషయంలో తలెత్తే వివాదాలను సమీక్షించవచ్చును.

» 73వ అధికరణ – కేంద్రప్రభుత్వ అధికార పరిధి విషయంలో తలెత్తే వివాదాలు.

» 162వ అధికరణ – రాష్ట్రప్రభుత్వ అధికార పరిధి విషయంలో తలెత్తే వివాదాలు.

» 131వ అధికరణ – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య; రాష్ట్రాలకూ, రాష్ట్రాలకూ మధ్య తలెత్తే వివాదాలు.

» 132వ అధికరణ – S.C రాజ్యాంగబద్ధమైన అప్పీళ్ళను విచారించడం.

» 137వ అధికరణ – తానిచ్చిన తీర్పుల్ని తానే (S.C) పునః సమీక్షించుకోవడం.

» 147వ అధికరణ – రాజ్యాంగానికి అర్థవివరణ ఇవ్వడం.

» 246వ అధికరణ – పార్లమెంటు & శాసనసభల శాసనాధికార పరిధిని నిర్ణయించడం.

» 248వ అధికరణ – అవశిష్టాధికారాలను నిర్ణయించే విషయం.

» 254వ అధికరణ – ఉమ్మడి జాబితాపై కేంద్రానికి, రాష్ట్రాలకూ మధ్య తలెత్తే వివాదాలు.

» 257 & 258 అధికరణలు – కేంద్రం రాష్ట్రాలకు పరిపాలనాపరమైన బాధ్యతలను అప్పగించడం.

## న్యాయ సమీక్షకు అవకాశంలేని అంశాలు:—

⇒ 53 వ అధికరణ — దేశపాలనాధికారాలు మొత్తం రాష్ట్రపతి ద్వారా నిర్వహించడం.
⇒ 74(1) అధికరణ — కేంద్ర మంత్రిమండలి రాష్ట్రపతికి అందించే సలహాలు, సహాయం.
⇒ 77(1) అధికరణ — రాష్ట్రపతి పేరుమీద, రాష్ట్రపతి ద్వారా మొత్తం పాలన నిర్వహించే అంశం.
⇒ 105 అధికరణ — పార్లమెంటు సభ్యులకు కల్పించబడే ప్రత్యేక వసతులు, సదుపాయాలు.
⇒ 122 అధికరణ — పార్లమెంటు యొక్క సభా వ్యవహారాలు, నియమ నిబంధనలు.
⇒ 82 అధికరణ — డీలిమిటేషన కమిటీ సూచనలను అనుసరించి లోకసభ, శాసనసభ నియోజకవర్గాలను పునర్వ్యవస్థీకరించడం.
⇒ 154 అధికరణ — రాష్ట్రాల పరిపాలన మొత్తం గవర్నర్ల పేరుమీద నిర్వహించడం.
⇒ 163(1) అధికరణ — రాష్ట్రమంత్రి మండలి గవర్నర్‌కు అందించే సలహాలు, సహాయం.
⇒ 361 అధికరణ — రాష్ట్రపతి & గవర్నర్లకు కల్పించబడే ప్రత్యేక వసతులు, మినహాయింపులు.
⇒ 5,6 షెడ్యూళ్ళ ద్వారా షెడ్యూల్ జాతులు, STలకు కల్పించే ప్రత్యేక వసతులు.
⇒ 1,2,3,4 షెడ్యూళ్ళలోని అంశాలు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

CITY XEROX
1-10 237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

12

1. రాష్ట్రప్రభుత్వం 01-14

I. గవర్నర్ : 1-8

II. ముఖ్యమంత్రి : 9-13

III. మంత్రిమండలి : 13-14

2. రాష్ట్ర శాసనసభ 15-25

I. విధాన సభ : 15-18

II. విధాన పరిషత్ : 18-25

3. హైకోర్టు 26-33

I. అధికారాలు : 30-32

II. భారత్‌లో హైకోర్టులు : 33 page

4. జమ్మూకశ్మీరకు ప్రత్యేక ప్రతిపత్తి 34-35

~~5.~~ కేంద్ర మంత్రిమండలి

5. కేంద్రపాలిత ప్రాంతాలు 36-37

6. రాజ్యాంగ-రాజ్యాంగేతర సంస్థలు 38-55

I. అటార్నీ జనరల్ : 38 page

II. అడ్వకేట్ జనరల్ : 39 page

III. కంట్రోలర్ & ఆడిటర్ జనరల్ : 39-40

IV. కేంద్ర ఆర్థిక సంఘం : 41-42

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

V. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు : 42-44

VI. ఎన్నికల సంఘం : 45-48

VII. భారత్‌లో ఎన్నికల సంస్కరణలు : 49-51

VIII. రాజకీయ పార్టీలు : 51-53

IX. అంతర్ రాష్ట్ర కౌన్సిల్ : 53 page

X. పరిపాలనా ట్రిబ్యునళ్ళు : 54-55

7. రాజ్యాంగేతర, చట్టబద్ధేతర సంస్థలు 56-58

I. ప్రణాళికా సంఘం : 56-57

II. జాతీయాభివృద్ధి మండలి : 57-58

III. జాతీయ సమైక్యతా మండలి : 58 page

IV. జాతీయ భద్రతా మండలి : 58 page

8. సమాజ వికాస ప్రయోగం 59-61

I. సామాజిక అభివృద్ధి పథకం : 59 page

II. సేవాగ్రామ్ : 60 page

III. బల్వంతరాయ్ మెహతా కమిటీ : 60-61

9. భారత్‌లో స్థానిక సంస్థల అభివృద్ధి 61-

I. అశోక్ మెహతా కమిటీ : 63-64

II. L.M. సింఘ్వీ కమిటీ : 65-65

III. తుంగన్ కమిటీ : 66 page

10. 73 వ రాజ్యాంగ సవరణ - అమలు 67-82 123

I. గ్రామపంచాయితీ : 73-74

II. గ్రామసభ : 74-75

III. సర్పంచ్ : 76 page

IV. మండల పరిషత్ : 77-79

V. జిల్లా పరిషత్ : 79-80

VI. స్థాయీ సంఘాలు : 80-81

VII. జిల్లా ప్రణాళికా బోర్డ్ : 81-82

11. 74 వ రాజ్యాంగ సవరణ 83-92

I. భారత్‌లో పట్టణ, నగరపాలక సంస్థలు : 84-85

II. APలో పట్టణ, నగరపాలక సంస్థలు : 90-91

III. మున్సిపాలిటీల రకాలు : 92 page

12. భారతదేశం - సంక్షేమ యంత్రాంగం 93-

I. రాజ్యాంగ ప్రవేశిక : 93-94

II. షెడ్యూల్స్, ప్రాథమిక హక్కులు : 94-95

III. ఆదేశిక సూత్రాలు : 95-96

IV. ప్రత్యేక వర్గాలకు ప్రత్యేక అవకాశములు : 96-97

V. ఇతర అంశములు : 98 page

13. జాతీయ SC కమిషన్ 99-100

14. జాతీయ ST కమిషన్ 101-102

15. SC, ST అకృత్యాల నిరోధక చట్టం 103-104

16. జాతీయ వెనుకబడ్డ తరగతుల కమిషన్ 104-107

17. జాతీయ మహిళా కమిషన్ 108-109

18. జాతీయ మైనార్టీ కమిషన్ 110-111

19. జాతీయ మానవ హక్కుల సంఘం 112-114

20. రాష్ట్ర మానవ హక్కుల సంఘం 115-116

21. ఏకసభ, ద్విసభా విధానం 117-125

 I. ప్రపంచ శాసనసభలు : 119-120

 II. శాసనవ్యవస్థ క్షీణత - కారణాలు : 123-125

22. జవాబుదారీతనం 126-132

23. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ 132-133

24. లోకాయుక్త, లోకపాల్ 134-136

25. నేషనల్ జ్యుడీషియల్ కౌన్సిల్ 137-138

26. సమాచార హక్కు చట్టం 139-142

27. వినియోగదారుల హక్కుల చట్టం 142 page

# VI వ భాగం: రాష్ట్ర ప్రభుత్వం

[152-237 అధికరణాలు] 

» రాజ్యాంగంలోని 6వ భాగం రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణం, పని విధానం, విధులను తెలియజేస్తుంది.

» మనదేశంలో రాష్ట్రాల్లోనూ పార్లమెంటరీ విధానం అనుసరిస్తున్నారు.

» రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి బాధ్యతా సూత్రం పై ఆధారపడి పనిచేస్తాయి.

» 152 అధికరణ — రాష్ట్రాలను గురించి తెలియజేస్తున్నది.

* ఈ అధికరణలో J&K ను చేర్చలేదు.

## గవర్నర్:

» రాష్ట్ర రాజ్యాంగాధిపతి.

» రాష్ట్ర ప్రథమ పౌరుడు.

» కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వారధిగా వ్యవహరిస్తారు.

» రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి.

» 153 అధికరణ — ప్రతీ రాష్ట్రానికి ఒక గవర్నర్ ఉంటారు. వారు రాష్ట్రాధిపతిగా వ్యవహరిస్తారు.

* 1956 లో చేసిన 7వ సవరణను అనుసరించి గవర్నర్ ఏకకాలంలో ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలకు గవర్నర్‌గా వ్యవహరించవచ్చు.

* 239 అధికరణలో చెప్పిన అంశాన్ననుసరించి గవర్నర్లు కేంద్రపాలిత ప్రాంతాల బాధ్యతలను కూడా అదనంగా నిర్వర్తించవచ్చును.

» 154 అధికరణ — రాష్ట్ర పరిపాలన మొత్తం గవర్నర్ పేరుమీద నిర్వహించబడును.

» గవర్నర్ రాష్ట్రపాలనను స్వయంగాగానీ, వారిచే నియమించబడ్డ అధికారుల ద్వారాగానీ కొనసాగించవచ్చు.

## నియామకం:—

» 155 అధికరణ — గవర్నర్లను రాష్ట్రపతి నియమిస్తారు.

» 157 & 158 అధికరణాలు — గవర్నర్లుగా నియమించబడే వ్యక్తులకు ఈ క్రింది అర్హతలుండాలి.

- భారత పౌరులై ఉండాలి.
- 35 సం.ల వయస్సు కలవారై ఉండాలి.
- కేంద్ర, రాష్ట్రాల్లో లాభదాయకమైన ఉద్యోగం చేస్తుండరాదు.

● MP లే MLA లుగా కొనసాగరాదు.

సాంప్రదాయాలు:

— ఏ వ్యక్తినీ వారి సొంత రాష్ట్రానికి గవర్నర్లుగా నియమించకుండుట.

* ఈ విషయంలో కొన్ని మినహాయింపులు కలవు. ప. బెంగాల్‌కు చెందిన డా. H.C. ముఖర్జీని అదే రాష్ట్రానికి; పంజాబ్‌కు చెందిన కల్నర్ షేర్సింగ్ మరియు ఉజ్జ్వల సింగ్‌లను అదే రాష్ట్రానికి గవర్నర్లుగా నియమించారు.

— గవర్నర్‌ను నియమించేటప్పుడు ఆ రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించడం.

* ఒడిషాకు 'కానుంగో' ను గవర్నర్‌గా నియమించినప్పుడు ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని; UPకు B. గోపాలరెడ్డిని గవర్నర్లుగా నియమించినప్పుడు ఆ రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించలేదు.

» రాజమన్నార్ & సర్కారియా కమీషన్లు గవర్నర్ నియామకం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రభుత్వాలను తప్పనిసరిగా సంప్రదించాలని సూచించినవి.

» రాజ్యాంగ పునః సమీక్ష కమీషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించేట్లుగా రాజ్యాంగ సవరణ చేయాలని సూచించింది.

పదవీకాలం:-

» గవర్నర్ రాష్ట్రపతి విశ్వాసమున్నంతవరకూ పదవిలో కొనసాగవచ్చును.

» రాజ్యాంగం ప్రకారం గవర్నర్ పదవీకాలం 5 సం.లు.

» రాష్ట్రపతి గవర్నర్లను మధ్యలోనే తొలగించవచ్చు. దీనినే 'రీకాల్' అంటారు.

Ex: తమిళనాడుకు చెందిన గవర్నర్ ఫాతిమాబీబిని ~~అధ్యక్ష~~ K.R. నారాయణన్ 'రీకాల్' చేయడం జరిగింది.

» గవర్నర్లు తమ రాజీనామాను రాష్ట్రపతికిస్తారు.

» రాష్ట్రపతి గవర్నర్లను బదిలీ చేయవచ్చు.

» రాష్ట్రపతి గవర్నర్ పదవీకాలం పొడిగించవచ్చు.

» గవర్నర్లను రాష్ట్ర శాసనసభలు అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించలేవు.

» గవర్నర్ రాష్ట్రపతికి బాధ్యత వహిస్తారు.

## ప్రమాణా స్వీకారం:-

» గవర్నర్లు రాష్ట్ర హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తారు. 126

» గవర్నర్ల జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది.

» రాష్ట్ర సంఘటిత నిధి నుండి చెల్లించబడే ఈ జీతభత్యాలు IT పరిధిలోకి రావు.
వాటిపై ఓటింగ్‌కు అవకాశం లేదు.

» రెండు అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు గవర్నర్‌గా ఉన్నప్పుడు వారి
జీతభత్యాలను రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

» 2008లో సవరించబడ్డ వేతనాలను అనుసరించి గవర్నర్
నెలసరి వేతనం: 1,10,000/-.

## అధికారాలు:-

» గవర్నర్ అధికారాలు 2 రకాలు

(a) సాధారణ అధికారాలు - సాధారణ పరిస్థితుల్లో రాష్ట్ర మంత్రి మండలి సలహాలు, సూచనలను అనుసరించి గవర్నర్ ఈ అధికారాలు నిర్వహిస్తారు.

(b) విచక్షణాధికారాలు - గవర్నర్ తన విచక్షణతో నిర్వహించే అధికారాలు 'విచక్షణాధికారాలు' అంటారు.

## కార్యనిర్వాహణాధికారాలు:

» 154 అధికరణ - రాష్ట్ర పరిపాలన మొత్తం గవర్నర్ పేరుమీద నిర్వహించాలి. వారు స్వయంగాగానీ, ఇతర అధికారుల సహాయంతోగానీ నిర్వహించవచ్చు.

» 163(1) అధికరణ - రాష్ట్రపరిపాలనలో గవర్నర్‌కు సలహాలిచ్చుటకు CM అధ్యక్షతన ఒక మంత్రిమండలి ఉంటుంది.

» 164(1) అధికరణ - ముఖ్యమంత్రిని, వారి సలహాపై ఇతర మంత్రుల్ని నియమిస్తారు.

» 165 అధికరణ - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన న్యాయసలహాదారు అడ్వొకేట్ జనరల్‌ను నియమిస్తారు.

» 317 అధికరణ - రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్, సభ్యుల్ని నియమిస్తారు.

» 243(K) అధికరణ - రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌ను నియమిస్తారు.

» 243(I) అధికరణ - రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు.

» 233 అధికరణ -జిల్లా సెషన్స్‌కోర్టు జడ్జీలను;
» రాష్ట్రంలో 'లోకాయుక్త' వంటి పదవులకు -ఛైర్మన్‌ను నియమిస్తారు.
» రాష్ట్ర మానవ హక్కుల సంఘం -ఛైర్మన్& సభ్యులను నియమిస్తారు.
» రాష్ట్రంలోని ప్రాంతీయ విశ్వవిద్యాలయాలకు గవర్నర్ -ఛాన్సలర్‌గా వ్యవహరిస్తూ వైస్-ఛాన్సలర్‌లను నియమిస్తారు.
» ఏవైనా ప్రత్యేక కమీషన్లు ఏర్పాటు-చేసినప్పుడు వాటి ఛైర్మన్లను నియమించవచ్చు.

శాసనాధికారాలు :

» 168 అధికరణ- గవర్నర్ రాష్ట్ర శాసనశాఖలో భాగంగా పరిగణించబడతారు.
» శాసనసభ అనగా,- విధానపరిషత్, విధానసభ మరియు గవర్నర్.
» 200 అధికరణ - గవర్నర్ ఆమోదం లేనిదే శాసనసభ ఆమోదించిన బిల్లులు శాసనాలుగా రూపొందలేవు.
» 171 అధికరణ - గవర్నర్ రాష్ట్ర విధానపరిషత్‌కు కళలు, సాహిత్యం, సైన్సు, సామాజిక సేవ & సహకార రంగంలో ప్రతిభావంతులైనవారిని 1/6 వంతు సభ్యుల్ని నియమిస్తారు.
» 333 అధికరణ - విధాన సభలకు గవర్నర్లు ఒక ఆంగ్లో-ఇండియన్‌ను నియమిస్తారు. [కర్ణాటక& ప.బెంగాల్ గవర్నర్లు ఇద్దరుచొప్పున నియమిస్తారు]
» 174 అధికరణ - శాసనసభను సమావేశ పరచడం, దీర్ఘకాలిక వాయిదావేయడం & విధానసభను రద్దుచేయడం వంటివి గవర్నర్ అధికారాలుకలవు.
» 175, 176 అధికరణలు- గవర్నర్ శాసనసభకు తన సాధారణ, ప్రత్యేక సందేశాలను పంపవచ్చును.
» 213 అధికరణ - శాసనసభ సమావేశంలో లేనప్పుడు గవర్నర్ ఆర్డినెన్సులను జారీ-చేస్తారు.
» 31(A) అధికరణ - ఆస్తుల జాతీయం వంటి బిల్లుల్ని విధానసభలో గవర్నర్ అనుమతితోనే ప్రవేశపెట్టాలి.

## ఆర్థిక అధికారాలు:

» 243(I) అధికరణ – రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు. (12)

» 202 అధికరణ – గవర్నర్ అనుమతి లేనిదే బడ్జెట్‌తో సహా ఎలాంటి ఆర్థిక బిల్లులు శాసనసభలో ప్రవేశపెట్టరాదు.

» 267(1) అధికరణ – రాష్ట్ర ఆగుంతుక నిధి గవర్నర్ ఆధీనంలో ఉంటుంది.

» రాష్ట్రప్రభుత్వ ఖర్చులను, ఖాతాలను తనిఖీ చేసిన తర్వాత CAG తన నివేదికను గవర్నర్‌కి సమర్పించగా వారు దానిని శాసనసభ ముందుంచుతారు.

» రాష్ట్ర ప్రభుత్వం ఏవైనా ఋణాలను స్వీకరించేటప్పుడు గవర్నర్ అనుమతి తప్పనిసరి.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138228

## న్యాయాధికారాలు:

» 161 అధికరణ – గవర్నర్ క్షమాభిక్షను ప్రసాదించే న్యాయాధికారమును కలిగివున్నారు.

» రాష్ట్రంలోని న్యాయస్థానాలు విధించిన శిక్షలపై గవర్నర్ న్యాయపరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం కలిగివుంటారు.

» గవర్నర్ 5 రకాల క్షమాభిక్ష అధికారాల్ని కలిగివుంటారు.

- పార్డన్
- కమ్యుటేషన్
- రెమిషన్
- రెస్పైట్
- రిప్రైవ్

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138228

→ ఉరిశిక్ష విషయంలో క్షమాభిక్ష పెట్టే అధికారం గవర్నర్‌కి లేదు.

– సైనిక న్యాయస్థానాలు విధించిన శిక్షల విషయంలో క్షమాభిక్ష పెట్టే అవకాశం లేదు.

– కేంద్ర ప్రభుత్వ శాసనాలు, పరిపాలనా అంశాలను ఉల్లంఘించినప్పుడు విధించే శిక్షల విషయంలో గవర్నర్ న్యాయాధికారాల్ని వినియోగించలేరు.

* రాష్ట్ర మంత్రిమండలి సలహానుసరించి గవర్నర్ తన న్యాయాధికారాలను నిర్వహిస్తారు.

» గవర్నర్ న్యాయాధికారాలను సమీక్షించే అధికారం న్యాయవ్యవస్థకుంటుంది.

» రాష్ట్ర H.C న్యాయమూర్తులను నియమించేటప్పుడు రాష్ట్రపతి గవర్నరను సంప్రదిస్తారు.

» H.C న్యాయమూర్తులు గవర్నర సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తారు.

<u>ఇతర అంశాలు:</u>

» <u>160 అధికరణ</u>— గవర్నరుకున్న ప్రత్యేక అత్యవసర విధుల్ని నిర్వర్తించే అధికారముంది.

» గవర్నర ప్రతి 15 రోజులకొకసారి రాష్ట్ర పాలనకు సంబంధించిన విషయాలపై రాష్ట్రపతికి ఒక నివేదికను పంపుతారు.

» రాష్ట్రంలో రెడ్‌క్రాస్ సొసైటీకి అధ్యక్షులుగా వ్యవహరించవచ్చు.

» <u>361 అధికరణ</u> – గవర్నర్లకు కొన్ని ప్రత్యేక మినహాయింపులుంటాయి.

» గవర్నర్ పదవిలో ఉండగా ఎలాంటి క్రిమినల్ కేసులు పెట్టరాదు.

» గవర్నర్లను అరెస్టు చేయరాదు.

» ఏవైనా సివిల్ కేసులు నమోదు చేయాలన్నా కనీసం 2 నెలలముందు నోటీసివ్వాలి.

<u>గవర్నర్ విచక్షణాధికారాలు:</u>

» గవర్నర్ అసాధారణ పరిస్థితుల్లో తన విచక్షణను అనుసరించి ఈ అధికారాలను నిర్వహిస్తారు.

* <u>ముఖ్యమంత్రి నియామకం:-</u>

» రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఏ పార్టీ పూర్తి మెజార్టీ సాధించనప్పుడు గవర్నర తన విచక్షణా అధికారంతో ముఖ్యమంత్రిని నియమిస్తారు.

<u>Ex:</u> గతంలో జార్ఖండ్ శాసనసభ ఎన్నికల్లో ఏ పార్టీ మెజార్టీ సాధించనందున గవర్నర్ సయ్యద్ సిబ్తేరజి, శిబుసోరెన్‌ను ముఖ్యమంత్రిగా నియమించారు.

* <u>మంత్రిమండలి రద్దు:-</u>

» శాసనసభలో మెజార్టీ కోల్పోయిన ప్రభుత్వాన్ని గవర్నర్ రద్దు చేయవచ్చు. ఇది పూర్తిగా గవర్నర్ విచక్షణపై ఆధారపడి ఉంటుంది.

» గవర్నర్ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని శాసనసభలో మెజార్టీ నిరూపించుకోవాలని ఆదేశించవచ్చు.

<u>Ex:</u> 1994లో గవర్నర్ కృష్ణకాంత్, NTR ప్రభుత్వాన్ని మెజార్టీ నిరూపించుకోవాలని ఆదేశించారు.

» గవర్నర్ శాసనసభ సమావేశం ఏర్పాటు చేయకుండానే ప్రభుత్వాన్ని రద్దు చేయవచ్చు.

<u>Ex:</u> 1984లో గవర్నర్ రాంలాల్(AP) NTR ప్రభుత్వాన్ని రద్దు చేసి నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియమించారు.

* శాసనసభ రద్దు :-

» అధికారంలో ఉన్న రాష్ట్రప్రభుత్వాలు తరచుగా పడిపోయే సందర్భాల్లో గవర్నర్ ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు లేనప్పుడు శాసనసభ కాలపరిమితి ముగియకుండానే గవర్నర్ శాసనసభను రద్దు చేయవచ్చు. 128

» శాసనసభను రద్దు చేయాలనే ముఖ్యమంత్రి సలహాను గవర్నర్ తిరస్కరించవచ్చు.

Ex: 1994లో NTR సలహాను గవర్నర్ కృష్ణకాంత్ తిరస్కరించారు.

* 356 అధికరణను అనుసరించి పంపే నివేదిక :-

» ఒక రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం వైఫల్యం చెందిందని, అందువల్ల రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ గవర్నర్ రాష్ట్రపతికి పంపే నివేదిక వారి విచక్షణపైనే ఆధారపడి ఉంటుంది.

* రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లుల విషయంలో :-

» శాసనసభ ఆమోదించిన ఆమోదించిన బిల్లులపై గవర్నర్ ఏ నిర్ణయమైనా తీసుకోవచ్చు అనగా ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు లేదా పునః పరిశీలనకై వెనక్కి పంపవచ్చు.

» 201 అధికరణ - శాసనసభ యొక్క బిల్లుల్ని గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకై కేంద్రానికి పంపవచ్చును.

* విచారణా సంఘాలకు అనుమతి :-

» రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా రాష్ట్ర ప్రభుత్వంపై వచ్చే అవినీతి ఆరోపణల్ని విచారించుటకు ప్రత్యేక కమిషన్లను ఏర్పాటుకు గవర్నర్ అనుమతి ఇవ్వవచ్చు.

Ex: APలో జలగం వెంగళరావు ప్రభుత్వంపైన, కర్ణాటకలో దేవరాజ్ అర్స్ పార్టీ ప్రభుత్వంపైన, TN లో జయలలిత ప్రభుత్వంపైన, పంజాబ్‌లో ప్రకాశ్‌సింగ్ బాదల్ ప్రభుత్వం పైన విచారణా సంఘాలను ఏర్పాటు చేశారు.

గవర్నర్ వ్యవస్థపై గల అభిప్రాయాలు :

» "గవర్నర్ వ్యవస్థను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకోవాలి" — B.N. Rao

» "ఎలాంటి ప్రాముఖ్యంలేని గవర్నర్లను ఎన్నుకోవాల్సిన అవసరంలేదు. నియామక పద్ధతి ఉత్తమమైనది" — అంబేద్కర్

» "గవర్నర్లను ఎన్నుకునే పద్ధతి ప్రవేశపెట్టినచో రాష్ట్రంలో ముఖ్యమంత్రి అతని మంత్రిమండలి & గవర్నర్ వ్యవస్థ అనే రెండు అధికార కేంద్రాలేర్పడి సంక్షోభానికి దారితీసే ప్రమాదమున్నది" — H.V. కామత్

» గవర్నర్ల రాజ్‌భవన్‌లు సందర్శకులకు మధ్యాహ్న భోజనాలు, రాత్రి భోజనాలు ఏర్పాటు చేసే వసతి గృహాలతో పోల్చినది — భోగరాజు పట్టాభి సీతారామయ్య

» గవర్నర్లను నియమించే పద్ధతిని కెనడా నుండి స్వీకరించినారు.

» 1967 తర్వాత గవర్నర్ వ్యవస్థ వివాదాస్పదంగా మారింది.

» గవర్నర్ వ్యవస్థ వివాదాస్పదం కావడానికి గల కారణాలను అధ్యయనం చేసి తగిన సూచనలు చేయుటకు 1974లో నియమించబడ్డ కమిటీ:
— భగవాన్ సహాయ్ కమిటీ

» ఏటా జరిగే గవర్నర్ల సదస్సుకు రాష్ట్రపతి అధ్యక్షత వహిస్తారు.

» గవర్నర్లను నియమించేటప్పుడు వారి పేర్లను సూచించుటకు ప్రధాని అధ్యక్షులుగా ఉండి, లోకసభ స్పీకర్, ప్రతిపక్ష నేత, రాజ్యసభ Dy. ఛైర్మన్, ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉండే ఒక ప్రత్యేక కమిటీ నేర్పాటు చేయాలి.
— రాజ్యాంగ పునః సమీక్ష కమీషన్

» గవర్నర్లకు ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేయరాదు
— సర్కారియా కమిటీ

» దేశంలో అత్యధిక కాలం గవర్నర్‌గా పనిచేసినవారు — డా. బి.సి. అలెగ్జాండర్.

» మొదటి మహిళా గవర్నర్ — శ్రీమతి సరోజినీ నాయుడు

» AP మొదటి గవర్నర్ — సి.ఎమ్. త్రివేది

» APకి మొదటి మహిళా గవర్నర్ — శ్రీమతి శారదా ముఖర్జీ

2వ వ్యక్తి — కుముద్‌బెన్ జోషి

» ప్రస్తుత AP గవర్నర్ — E.L. నరసింహన్

CITY XEROX
1-10 237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# రాష్ట్ర మంత్రిమండలి - ముఖ్యమంత్రి

» రాష్ట్రాలలో పార్లమెంటరీ ప్రభుత్వ విధానం అనుసరిస్తున్నందున CM అధ్యక్షునిగా ఉండే మంత్రిమండలి కీలక పాత్ర పోషిస్తుంది.

» 154 అధికరణ - రాష్ట్ర పాలన మొత్తం గవర్నర్ పేరుమీద నిర్వహించాలని పేర్కొన్నప్పటికీ 163(1) అధికరణ ప్రకారం, CM అధ్యక్షతన మంత్రిమండలి సలహాల మేరకు గవర్నర్ రాష్ట్ర పరిపాలన నిర్వహిస్తారు.

» CM నేతృత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ గవర్నర్‌కిచ్చే సలహాలను ఏ న్యాయస్థానంలోనూ ప్రశ్నించరాదు.

» 164(1) అధికరణ - ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారు. వారి సలహాపై ఇతర మంత్రుల్ని నియమిస్తారు. రాష్ట్ర మంత్రిమండలి గవర్నర్ విశ్వాసమున్నంతవరకు పదవిలో కొనసాగుతారు.

» 164(2) అధికరణ - రాష్ట్ర మంత్రిమండలి విధానసభకు సమిష్టి బాధ్యత వహిస్తుంది.

» విధానసభలో విశ్వాసం అనగా మెజార్టీని కలిగి ఉన్నంతవరకే మంత్రిమండలి అధికారంలో కొనసాగుతుంది.

» 164(3) అధికరణ - రాష్ట్ర మంత్రిమండలి గవర్నర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తుంది.

» 164(4) అధికరణ - రాష్ట్ర శాసనసభలో సభ్యులుగా ఉన్నవారు మంత్రులే మంత్రి పదవుల్లో కొనసాగుతారు. శాసనసభ సభ్యులు కాకుండా మంత్రి పదవులు చేపట్టినవారు 6 నెలల్లోగా శాసనసభకు ఎన్నిక కావాలి లేదా నియామకం పొందాలి.

* భానుప్రకాశ్‌సింగ్ Vs పంజాబ్ ప్రభుత్వం కేసులో శాసనసభ సభ్యుడిగా పోటీచేయుటకు అర్హతలు లేనివారిని మంత్రులుగా నియమించరాదని S.C. తీర్పునిచ్చింది.

* MLA లేదా MLC లు కానివారిని మంత్రులుగా నియమించినపుడు 6 నెలల్లోగా వారు శాసనసభకు ఎన్నికకానిచో తిరిగి అదేవ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ

మంత్రులుగా నియమించరాదని కోర్టు తీర్పునిచ్చింది.

» 164(5) అధికరణ — రాష్ట్ర మంత్రి మండలి జీతభత్యాలను శాసనసభ నిర్ణయిస్తుంది.

» 166(1) అధికరణ — రాష్ట్రపరిపాలన గవర్నర్ పేరుమీదనే నిర్వహించాలి.

» 166(2) అధికరణ — గవర్నర్ పేరుమీద పరిపాలన నిర్వహించుటను ఏ న్యాయస్థానంలోనూ సవాల్ చేయరాదు.

» 166(3) అధికరణ — రాష్ట్ర మంత్రిమండలి సభ్యులకు గవర్నర్ శాఖలను కేటాయిస్తారు.

» 167(1) అధికరణ — రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన మంత్రివర్గ నిర్ణయాలను ముఖ్యమంత్రి గవర్నర్‌కు తెలపాలి.

» 167(2) అధికరణ — గవర్నర్ పరిపాలన గూర్చి స్వయంగా సమాచారం తెలపాలని ముఖ్యమంత్రిని కోరవచ్చును.

» 167(3) అధికరణ — మంత్రివర్గ సభ్యులు చేసే ప్రకటనలు (నిర్ణయాలు) వారి స్వంత అభిప్రాయాలా? లేక సమిష్టి నిర్ణయాలా? అనే అంశాన్ని గవర్నర్ వివరణ కోరవచ్చును.

## ముఖ్యమంత్రి :

» రాష్ట్ర ప్రభుత్వ అధిపతి.

» రాష్ట్ర పరిపాలనాధిపతి, రాష్ట్రనాయకులు.

» రాష్ట్ర మంత్రి మండలి యొక్క అధిపతి.

a) ముఖ్యమంత్రి సలహా మేరకు ఇతర మంత్రుల్ని నియమిస్తారు.

b) ముఖ్యమంత్రి సలహా మేరకు గవర్నర్ మంత్రులకు శాఖలు కేటాయిస్తారు.

c) ,, ,, గవర్నర్ మంత్రుల్ని పదవినుండి తొలగిస్తారు.

d) మంత్రిమండలి సమావేశాలకు CM అధ్యక్షత వహిస్తారు.

e) మంత్రిమండలి సమావేశాల్లో చర్చించే ఎజెండా రూపొందిస్తారు.

f) CM రాజీనామా చేసినా లేక ఏ కారణంచేత పదవి ఖాళీ అయినా మంత్రి మండలి మొత్తం రద్దవుతుంది.

g) CM రాష్ట్రపరిపాలనా సమన్వయకర్త. $13^{0}$

h) రాష్ట్ర విధాన సభ నాయకులు.

i) ఒకవేళ CM విధాన పరిషత్ సభ్యులైతే విధానసభలో నాయకులుగా తన ప్రతినిధిని నియమించుకోవచ్చు.

Ex: AP ముఖ్యమంత్రి **రోశయ్య** MLC కావడంతో విధానసభలో ఫ్లోర్‌లీడర్‌గా **శ్రీమతి జె. గీతారెడ్డి**ని నియమించారు.

j) రాష్ట్రమంత్రిమండలికి గవర్నర్‌కూ మధ్య సంధానకర్త.

k) ముఖ్యమంత్రి సలహామేరకు మాత్రమే గవర్నర్ విధానసభను రద్దుచేస్తారు.

l) ఈ క్రింది సంస్థల్లో CM సభ్యులుగా ఉంటారు.

1. జాతీయాభివృద్ధి మండలి
2. అంతర్‌రాష్ట్ర కౌన్సిల్
3. జాతీయ సమైక్యతా మండలి
4. జోనల్ కౌన్సిళ్ళు

» రాష్ట్రాలకు ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటుచేస్తే దానికి CM అధ్యక్షత వహిస్తారు.

» దేశంలోని ముఖ్యమంత్రుల సమావేశాలకు ప్రధాని అధ్యక్షులుగా ఉంటారు.

» రాష్ట్ర మానవ హక్కుల సంఘం వంటి సంస్థలకు చైర్మన్లను నియమించునపుడు ఆ CM అధ్యక్షతన గల కమిటీ సలహామేరకు గవర్నర్ నిర్ణయం తీసుకుంటారు.

» భారత్‌లో అత్యధికకాలం ముఖ్యమంత్రిగా చేసినది: <u>జ్యోతిబసు</u> [23 సం॥లు]

» " అతితక్కువకాలం " " : <u>జగదంబికాపాల్</u> [UP- 2 రోజులు]

» మొదటి మహిళా ముఖ్యమంత్రి : <u>సుచేతా కృపలానీ</u> [UP]

» తొలి దళిత ముఖ్యమంత్రి : <u>దామోదరం సంజీవయ్య</u> [AP]

» తొలి దళిత మహిళా ముఖ్యమంత్రి : మాయావతి [UP]

» అతిచిన్న వయసులో ముఖ్యమంత్రి అయినవ్యక్తి: మధుకోడా [జార్ఖండ్]

» రెండు రాష్ట్రాలకు CM లుగా పనిచేసినవారు:

1. టంగుటూరి ప్రకాశం పంతులు [మద్రాసు & ఆంధ్రరాష్ట్రం]

2. N.D. తివారి → [UP & ఉత్తరాంచల్]

» ఒకరాష్ట్రానికి ఏకకాలంలో ఇద్దరు CM లు పనిచేసిన సందర్భం:

ఉత్తర ప్రదేశ్ - [కళ్యాణ్ సింగ్ & జగదంబికా పాల్]

» ముఖ్యమంత్రి పదవిలో ఉండి ఉప ఎన్నికల్లో శాసనసభకు పోటీచేసి ఓడి పోయినవారు:

1. త్రిభువన్ నారాయణ్ సింగ్ [UP]

2. శిబుశోరెన్ [జార్ఖండ్]

» రాష్ట్ర శాసనసభలో CM hour ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి:

దిగ్విజయ్ సింగ్ [మధ్య ప్రదేశ్]

» ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి : టంగుటూరి ప్రకాశం పంతులు

చివరి " : బెజవాడ గోపాలరెడ్డి

» ఆంధ్ర ప్రదేశ్ మొదటి " : నీలం సంజీవరెడ్డి

» హైదరాబాద్ రాష్ట్ర ఏకైక " : బూర్గుల రామకృష్ణారావు

» AP లో ఎక్కువకాలం చేసిన " : N. చంద్రబాబునాయుడు [9 సం॥లు]

» AP లో అతితక్కువకాలం " : నాదెండ్ల భాస్కరరావు

» అతిచిన్నవయస్సులో AP లో " : దామోదరం సంజీవయ్య [32 సం॥లు]

» శాసన పరిషత్ నుండి CM లుగా చేసినవారు:

1. భవనం వెంకటరాం

2. కొణిజేటి రోశయ్య

~~» ఒకే కుటుంబం నుండి 3 ఇ~~

» ఒకే కుటుంబంలోని 3 తరాలకు చెందినవారు CM లుగా పనిచేసిన రాష్ట్రం: <u>జమ్ముకాశ్మీర్</u>

1. షేక్ అబ్దుల్లా
2. ఫరూక్ అబ్దుల్లా
3. ఒమర్ అబ్దుల్లా

» ఒక రాష్ట్రానికి తండ్రీ కొడుకులు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులుగా పనిచేస్తున్న రాష్ట్రాలు:

1. పంజాబ్ → ప్రకాశ్ సింగ్ బాదల్ [CM] → సుఖ్‌బీర్ సింగ్ [Dy. CM]

2. తమిళనాడు → కరుణానిధి [CM] → స్టాలిన్ [Dy. CM]

» ఆంధ్రప్రదేశ్‌లో మొదటి ఉపముఖ్యమంత్రి: <u>కొండా వెంకట రంగారెడ్డి</u>

<u>రాష్ట్ర మంత్రి మండలి</u>:

» రాష్ట్ర మంత్రి మండలి సభ్యుల సంఖ్య శాసనసభ సభ్యుల సంఖ్యలో 10% మించరాదని మొదటి పరిపాలనా సంస్కరణల కమీషన్ సూచించింది.

» <u>91 వ రాజ్యాంగ సవరణ - 2003</u>: రాష్ట్ర మంత్రిమండలి సభ్యుల సంఖ్య విధానసభ సభ్యుల సంఖ్యలో 15% మించరాదు.

» భారతదేశంలో అత్యధిక సంఖ్యలో రాష్ట్ర మంత్రి మండలిని ఏర్పాటుచేసిన CM: <u>కళ్యాణ్ సింగ్</u> - UP [108 మంత్రులు]

» APలో అత్యధికంగా [61 మంది] మంత్రులతో మంత్రిమండలి ఏర్పాటుచేసినది: <u>టంగుటూరి అంజయ్య</u>

» <u>94 వ రాజ్యాంగ సవరణ</u>: జార్ఖండ్, మ. ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్రాల మంత్రి వర్గాల్లో గిరిజన సంక్షేమ మంత్రిత్వశాఖను తప్పనిసరిగా ఏర్పాటుచేయాలి.

131

» గతంలో తప్పనిసరిగా గిరిజన మంత్రిత్వ శాఖనేర్పాటు చేసే ఈ జాబితాలో ఉన్న <u>బీహార్</u>ను ఈ జాబితా నుండి తొలగించారు.

<u>మంత్రి మండలి</u> <u>ముఖ్య విధులు</u>:

» రాష్ట్ర పరిపాలనకు అవసరమైన శాసనాలకు రూపకల్పన చేయడం;
» రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక విధానాలు రూపొందించుట;
» రాష్ట్రంలో శాంతి భద్రతల్ని పరిరక్షించడం;
» రాష్ట్ర విధానసభకు సమిష్టి బాధ్యత వహించుట;
» గవర్నర్ శాసనసభ నుద్దేశించి ప్రసంగించే ఉపన్యాసం పాఠం రూపొందించుట;
» గవర్నర్ కేంద్రానికి పంపే నివేదికను రూపొందించుట;
» గవర్నర్ నియమించే రాజ్యాంగబద్ధమైన అధికారుల పేర్లు సూచించడం;
» గవర్నర్ న్యాయాధికారాల నిర్వహణలో సలహాలివ్వడం;
» రాష్ట్ర పరిపాలనలో గవర్నర్‌కు సలహాలు, సహాయాన్నందించుటం.

| రాష్ట్ర | శాసన | సభ |
|---|---|---|

<u>రాష్ట్ర మంత్రివర్గం:- ముఖ్య విధులు</u>

» రాష్ట్ర CM లేదా మంత్రిమండలికి చెందిన సభ్యులు విధానసభలో ప్రవేశపెట్టే ఏ తీర్మానమైనా వీగిపోయినచో మంత్రిమండలి మొత్తం రాజీనామా చేయాలి.
» రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర మంత్రి మండలికి తాత్వికుడిగా, మార్గదర్శిగా & స్నేహితునిగా గవర్నర్ వ్యవహరిస్తారు.
» గవర్నర్ రాష్ట్ర మంత్రి మండలికి సలహాలిస్తూ, ప్రోత్సహిస్తూ, హెచ్చరిస్తూ ప్రభుత్వాన్నీ మరియు ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తారు.

## రాష్ట్ర శాసనసభ

» 168 అధికరణ – రాష్ట్ర శాసనసభను గూర్చి తెలియజేస్తున్నది.

* గవర్నర్, విధానసభ & విధాన పరిషత్‌లను కలిపి శాసనసభగా పేర్కొంటారు. 132

» రాష్ట్రంలో ఉన్నతమైన శాసనశాఖగా వ్యవహరిస్తుంది.

» 169 అధికరణ – ఒక రాష్ట్రంలో విధాన పరిషత్‌ను ఏర్పాటుచేసే విధానం మరియు రద్దు విధానాలను గూర్చి తెలియజేస్తున్నది.

» రాష్ట్ర విధానసభ 2/3 వంతు ప్రత్యేక మెజార్టీతో తీర్మానాన్ని ఆమోదించి విధాన పరిషత్‌ను ఏర్పాటు చేయరాలని కోరినా, రద్దు చేయాలని కోరినా పార్లమెంటు శాసన. సాధారణ మెజార్టీతో ఏర్పాటు (లేదా) రద్దు చేయవచ్చును. అంటే, విధానసభ తీర్మానాన్ని అనుసరించి పార్లమెంటు నిర్ణయం తీసుకుంటుంది.

» రాజ్యాంగం అమల్లోకి వచ్చేనాటికి దేశంలోని 6 రాష్ట్రాల్లో విధాన పరిషత్‌లు కలవు.

అవి: అస్సాం, బెంగాల్, బీహార, బొంబాయి, మద్రాసు, ఉత్తర ప్రదేశ్.

* అస్సాం, బెంగాల్, మద్రాసులు తమ విధాన పరిషత్‌లు రద్దు చేసుకున్నాయి.

» ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, జమ్ము కాశ్మీర్ లు నూతనంగా పరిషత్‌లను ఏర్పాటుచేయుచున్నవి.

## విధానసభ :

» 170 అధికరణ – రాష్ట్ర విధానసభలను గూర్చి తెలియజేస్తున్నది.

» ప్రస్తుతం దేశంలో మొత్తం [28+ఢిల్లీ, పాండిచ్చేరి] 30 విధానసభలు కలవు.

» 1950, ప్రజాప్రాతినిధ్య చట్టం – విధానసభ గరిష్ట సభ్యులసంఖ్య: 500.

కనిష్ట సభ్యులసంఖ్య : 60.

» 172 అధికరణ – దేశంలో ప్రతీ 10 సం.లకు ఒకసారి నిర్వహించే జనాభా లెక్కల ఆధారంగా డీ లిమిటేషన్ కమిటీ సూచనల ప్రకారం, శాసనసభ నియోజకవర్గాల సంఖ్య & పునర్విభజన చేయబడుతుంది.

» శాసనసభ నియోజక వర్గాలనూ పార్లమెంటు పునర్విభజిస్తుంది & సంఖ్యను కూడా నిర్ణయిస్తుంది.

» ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లోని విధానసభల సభ్యుల సంఖ్య 1971 జనాభా లెక్కల ఆధారంగా నిర్ణయించబడినవి.

» 1973లో 31 వ రాజ్యాంగ సవరణ – ఈ సంఖ్యలను నిర్ణయించారు.

» 1976 : 42 వ రాజ్యాంగ సవరణ — 2001 వరకూ MLA ల సంఖ్యలో ఏ మార్పూ చేయరాదు.

» 2002 : 84 వ రాజ్యాంగ సవరణ – MLA ల సభ్య సంఖ్య 2026 వరకూ మార్చరాదు.

» 87 వ రాజ్యాంగ సవరణ – 2001 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ తర్వాత మొదటగా కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించారు.

» అత్యధిక MLA ల సంఖ్యగల రాష్ట్రాలు:

ఉత్తర ప్రదేశ్ – 403
ఆంధ్రప్రదేశ్ – 294
ప. బెంగాల్ – 294
మహారాష్ట్ర – 288

» అతి తక్కువ MLA ల సంఖ్య గల రాష్ట్రాలు:

సిక్కిం – 32
గోవా – 40
మిజోరాం – 40

* ఢిల్లీ శాసనసభలో 70 స్థానాలు, పాండిచ్చేరి శాసనసభలో 30 స్థానాలు.

» AP విధానసభకు నేటివరకూ 13 సార్లు ఎన్నికలు జరిగాయి.

» AP విధానసభకు ఒకే ఒకసారి మధ్యంతర ఎన్నికలు [1985లో] జరిగాయి.

» ప్రస్తుతం AP విధానసభలో SC లకు కేటాయించిన స్థానాల సంఖ్య : 48
ST లకు " " : 19

» రాష్ట్ర శాసనసభలకు పోటీచేయు అభ్యర్థులకు వర్తించే అర్హతలు:
పార్లమెంటుకు పోటీచేయు అభ్యర్థులకూ అర్హతలు ఒకేవిధంగా వర్తిస్తాయి.

» రాష్ట్ర శాసనసభకు పోటీ చేయాలంటే ఆ రాష్ట్రంలో ఓటరుగా నమోదై ఉండాలి.

» శాసనసభకు పోటీచేయు సాధారణ అభ్యర్థులు 10,000/- డిపాజిట్‌ను; 133
SC, ST అభ్యర్థులు 5,000/- డిపాజిట్‌లను చెల్లించాలి.

» పోలయి చెల్లిన ఓట్లలో 1/6 వంతు ఓట్లను పొందినవారే డిపాజిట్‌ను తిరిగి పొందగలరు.

» లోకసభకు పోటీచేయు అభ్యర్థుల ఎన్నికల వ్యయం: 25,00,000/- కాగా
MLA గా " " " : 15,00,000/-

» 333 అధికరణ – విధానసభలకు గవర్నర్ ఒక ఆంగ్లో-ఇండియన్‌ను నియమించవచ్చు.

» ప్రస్తుత AP విధానసభలో నామినేటెడ్ సభ్యురాలు: క్రిస్టియానా లాజరస్

» 187 అధికరణ – శాసనసభ సభ్యుల హక్కులను గుర్చి శాసనసభ నిర్ణయిస్తుంది.

» 188 అధికరణ – శాసనసభ సభ్యులు గవర్నర్ సమక్షంలోగానీ వారిచే నియమించబడ్డ అధికారి సమక్షంలోగానీ ప్రమాణస్వీకారం చేస్తారు.

» 189 అధికరణ – శాసనసభ సమావేశాల నిర్వహణకు సంబంధించిన 'కోరం'ను గురించి పేర్కొంటున్నది. అదేవిధంగా శాసనసభలో ఏదైనా అంశంపై బలాబలాలు సమానమైనప్పుడు సభాధిపతులు తమ నిర్ణాయకపు ఓటును వినియోగిస్తారు.

» విధానసభ నూతన సమావేశాలకు గవర్నర్‌చే నియమించబడే 'ప్రొటెం స్పీకర్' అధ్యక్షత వహిస్తారు.

» MLA లు ప్రొటెం స్పీకర్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తారు.

» MLA లచే ఎన్నుకోబడే స్పీకర్ హాజరుకాని ఎడల Dy. స్పీకర్ సమావేశాధ్యక్షులు.

» భారత్‌లో అత్యధికకాలం విధానసభ స్పీకర్‌గా పనిచేస్తున్న వారు:
అబ్దుల్ హాషీమ్ అలీమ్ [ప. బెంగాల్ – 1985 నుండి ప్రస్తుతం]

» విధానసభకు మనదేశంలో మొదటి మహిళా స్పీకర్:
శ్రీమతి షానోదేవి (హర్యానా)

» భారత చరిత్రలో స్పీకర్‌గా కాస్టింగ్ వినియోగించుకున్న ఏకైక వ్యక్తి:
A.C. జోస్ [కేరళ – 7 సార్లు]

» AP మొదటి విధానసభ స్పీకర్: అయ్యదేవర కాళేశ్వరరావు

» ఆంధ్రరాష్ట్ర శాసనసభ మొదటి స్పీకర్: N. వెంకట్రామయ్య

» " " చివరి స్పీకర్: లక్ష్మీనరసింహం దొర

» హైదరాబాద్ రాష్ట్ర ఏకైక స్పీకర్: కాశీనాథ్ వైద్య

» AP విధానసభకు మహిళా స్పీకర్‌గా పనిచేసిన ఏకైక వ్యక్తి: శ్రీమతి ప్రతిభా భారతి

» AP " ప్రస్తుత స్పీకర్: నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి (పీలేరు – చిత్తూరు)

» " " Dy. స్పీకర్: నాదెండ్ల మనోహర్ (తెనాలి – గుంటూరు)

## విధానపరిషత్:

» 171 అధికరణ – విధాన పరిషత్‌లను గూర్చి తెలియజేస్తున్నది.

» 169 అధికరణ – ఒక రాష్ట్రంలో విధాన పరిషత్‌ను ఏర్పాటు చేయాలన్నా, రద్దు చేయాలన్నా విధానసభ 2/3 వంతు మెజార్టీతో తీర్మానం ఆమోదించి పంపిన తర్వాత పార్లమెంటు సాధారణ మెజార్టీతో రాష్ట్ర అభీష్టాన్ని అనుసరించి నిర్ణయిస్తుంది.

» విధాన పరిషత్ సభ్యులు 5 పద్ధతుల ద్వారా ఎన్నికవుతున్నారు.

» విధాన పరిషత్‌ను బహుళ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే సంస్థ.

» పరిషత్ సభ్యుల సంఖ్యను పార్లమెంటు నిర్ణయిస్తుంది.

» 1950 ప్రజాప్రాతినిధ్య చట్టం – విధాన పరిషత్ సభ్యుల సంఖ్య కనిష్ఠంగా 40, గరిష్ఠంగా విధానసభ సభ్యుల సంఖ్యలో 1/3 వంతుకి మించరాదు.

» వివిధ విధానపరిషత్ సభ్యుల సంఖ్యలు:

| | |
|---|---|
| UP | — 108 |
| AP | — 90 |
| మహారాష్ట్ర | — 78 |
| బీహార్ | — 75 |
| కర్ణాటక | — 63 |
| J&K | — 36 |

174

» విధానపరిషత్ సభ్యుల్ని ఎంపిక చేసే పద్ధతి:

(i) మొత్తం సభ్యులలో 1/3 వంతు మందిని రాష్ట్ర విధానసభ సభ్యులు నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిపై ఎన్నుకుంటారు.

* మన రాష్ట్రంలో MLA లచే ఎన్నుకోబడే MLC ల సంఖ్య — 31
* ఎగువసభ సభ్యుల్ని, దిగువసభ సభ్యుల్ని ఎన్నుకునే పద్ధతి నార్వే నుండి గ్రహించాము.

(ii) మొత్తం సభ్యులలో 1/3 వంతు మందిని స్థానిక స్వపరిపాలనా సంస్థల ప్రతినిధులు నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిన ఎన్నుకుంటారు.

* APలో పద్ధతిద్వారా ఎన్నికయ్యే సభ్యులు — 31
* APలో గ్రామపంచాయితీ సర్పంచులకు MLC ఎన్నికల్లో ఓటుహక్కులేదు.
* [MLC ఎన్నికల] ఏ విషయంలో చట్టసవరణ చేసే అధికారం పార్లమెంటుకుంటుంది.

(iii) మొత్తం సభ్యులలో 1/6 వంతు మందిని రాష్ట్రగవర్నర్ నియమిస్తారు.

* A కళలు, సాహిత్యం, సైన్స్, సామాజిక సేవ, సహకార రంగాలలో ప్రఖ్యాతి గాంచిన వారిని పరిషత్‌లో నియమిస్తారు.
* AP లో 12 మందిని గవర్నర్ నియమిస్తారు.

(iv) మొత్తం సభ్యుల సంఖ్యలో 1/12 వంతుని రాష్ట్రంలోని ఉపాధ్యాయులు నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నుకుంటారు.

* AP లో ఈ విధంగా ఎన్నికయ్యేవారు — 8 మంది
* AP లో SGT లకు ఓటుహక్కులేదు. [హైస్కూల్‌స్థాయి SGTలకూ ఓటుహక్కు ఉన్నది].

(v) ఈ 1/12 వంతు మందిని రాష్ట్రంలోని పట్టభద్రులు ఎన్నుకుంటారు.

* AP లో ఈ పద్ధతిన ఎన్నికయ్యేవారు — 8 మంది.
* డిగ్రీ పూర్తి చేసిన 3 సం. తర్వాత మాత్రమే ఓటుహక్కు కల్పిస్తారు.

* పైన పేర్కొన్న పద్ధతుల్లో సవరణలు చేసే అధికారం పార్లమెంటుకున్నది.

* పరిషత్‌కు పోటీ చేయాలంటే 30సం. వయస్సుండాలి.

* <u>పదవీకాలం</u> & <u>సమావేశాలు</u>:

- <u>173 అధికరణ</u>: విధానసభ కాలపరిమితి 5 సం.లు. సభను మధ్యలోనే రద్దు చేయవచ్చు. జాతీయ అత్యవసర కాలంలో పదవీకాలం మరో సం. అదనంగా పొడిగించవచ్చు.
- విధానపరిషత్ కాలపరిమితిపై ఎలాంటి ప్రస్తావనా లేదు.
- 1950, ప్రజాప్రాతినిధ్య చట్టం: పరిషత్ సభ్యుల పదవీకాలం 6 సం.లు.
- విధాన పరిషత్ మొత్తం స్థానాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించరు. సభ్యులు కూడా మొత్తం ఒకేసారి పదవీ విరమణ చేయరు.
- ప్రతి 2 సం.లకు పరిషత్‌లోని 1/3 వంతు మంది సభ్యులు పదవీ విరమణ చేయగా అంతే సంఖ్యలో ఎన్నికలు నిర్వహిస్తారు.
- విధాన పరిషత్‌ను నిరంతర సభగాను, శాశ్వతసభగాను పేర్కొనవచ్చు.
- విధాన పరిషత్‌ను తాత్కాలిక రద్దు చేయలేరు కానీ శాశ్వతంగా రద్దు చేయవచ్చు.
- విధానసభను తాత్కాలిక రద్దు చేయవచ్చు కానీ శాశ్వత రద్దు చేయలేరు.
- <u>174 అధికరణ</u>: రాష్ట్ర శాసనసభ సమావేశాలను ఏర్పాటుచేసే అధికారం, దీర్ఘకాలిక వాయిదా వేయు అధికారం, విధానసభను రద్దుచేసే అధికారం గవర్నర్‌కు కలదు.
- విధానపరిషత్ సమావేశాలకు పరిషత్ సభ్యులచే ఎన్నుకోబడే వ్యక్తి ఛైర్మన్(అధ్యక్షుడు) గా వుంటారు. వారు సభలో సభ్యులై ఉండాలి.
- ఛైర్మన్ సభకు హాజరు కానప్పుడు సభలోని సభ్యుల్లో ఒకరిని Dy. ఛైర్మన్‌గా ఎన్నుకోబడే వ్యక్తి అధ్యక్షత వహిస్తారు.

XEROX
237/A/1, Ashoknag
HYDERABAD-500 020.
Cell : 9704138226

* AP విధాన పరిషత్ మొదటి ఛైర్మన్ – మాడపాటి హనుమంతరావు
* పరిషత్‌ను రద్దుచేయు కాలం (1985)లో ఛైర్మన్ – సయ్యద్ ముఖసిర్ షా
* పరిషత్ యొక్క ప్రస్తుత ఛైర్మన్ – చక్రపాణి
  Dy. ఛైర్మన్ – మహ్మద్ జానీ
* APలో విధానపరిషత్‌కు & విధానసభలకు సభాధిపతిగా పనిచేసిన ఏకైక వ్యక్తి:
  <u>పిడతల రంగారెడ్డి</u>

* విధాన పరిషత్‌కు పోటీచేయు అభ్యర్థులు కూడా 15,000/- &7,500/- గాన డిపాజిట్ చేయాలి.

≫ విధానసభ స్పీకర్, Dy. స్పీకర్‌లపై అవిశ్వాస తీర్మానం సమయంలో వారు అధ్యక్షత వహించరాదు. కేవలం సభ్యులుగా ఓటు మాత్రమే వేస్తారు, సమావేశానికి హాజరుకావచ్చు.

≫ విధాన పరిషత్ చైర్మన్, Dy. చైర్మన్‌ల విషయంలో ఇదే వర్తిస్తుంది. 135

## AP విధానపరిషత్:

≫ 1958లో మొదటిసారిగా పరిషత్‌ను AP లో బాబూరాజేంద్రప్రసాద్ ప్రారంభించారు.

≫ 1985 లో విధానపరిషత్‌ను NTR ప్రభుత్వకాలంలో రద్దుచేశారు.

≫ 2005 లో AP విధానసభ ఆమోదించిన తీర్మానాన్ననుసరించి 2006 లో పార్లమెంటు తిరిగి ఏర్పాటుకు తీర్మానం చేసింది.

≫ 2007 లో విధానపరిషత్‌ను తిరిగి పునరుద్ధరించారు.

≫ 2007 లో విధాన పరిషత్ [AP] పునరుద్ధరించుటకు తీర్మానం ప్రవేశపెట్టినవారు, 1985లో రద్దుకోసం పార్లమెంటులో తీర్మానం ప్రవేశపెట్టినది ఒక్కరే కావడం గమనార్హం.

— H.R. భరద్వాజ్ [కేంద్ర న్యాయశాఖా మంత్రి]

## జీతభత్యాలు:

≫ MLA, MLC ల నెలసరి వేతనం: 5,000/-. కాగా ఇతర అలవెన్సులతో కలిపి 45,000/- గా పొందుతారు.

## శాసనసభ ముఖ్య అధికారాలు:

≫ రాష్ట్ర పరిపాలనకు అవసరమైన శాసనాలు రూపొందించుట;

≫ రాష్ట్ర జాబితాలోనూ, ఉమ్మడి జాబితాలోనూ ఉన్న అంశాలపై శాసనాలు చేస్తుంది.

≫ రాష్ట్ర ప్రభుత్వంపై అదుపును కలిగివుంటుంది.

≫ రాష్ట్ర మంత్రిమండలి, ~~MA~~ MLL శాసనసభ్యుల జీతభత్యాలను నిర్ణయిస్తుంది.

≫ స్థానిక సంస్థలకు సంబంధించిన చట్టాలను రూపొందిస్తుంది.

≫ బడ్జెట్‌తో సహా అన్ని రకాల ఆర్థిక విధానాలను ఆమోదిస్తుంది.

≫ 265 అధికరణ — రాష్ట్ర శాసనసభ చట్టం చేయనిదే రాష్ట్రంలో పన్నులు విధించరాదు.

≫ రాష్ట్రపతి, రాజ్యసభ సభ్యుల ఎన్నికల్లో పాల్గొంటుంది.

» రాజ్యాంగ సవరణాప్రక్రియ 3వ పద్ధతిలో పాల్గొంటుంది.

» రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించిన చట్టాలకు సవరణలు చేస్తుంది.

» రాష్ట్రస్థాయిలో వెనుకబడిన వర్గాలకు కల్పించే ప్రత్యేక రిజర్వేషన్లపై చట్టాలను రూపొందిస్తుంది.

» రాష్ట్రంలో ఉన్నత ప్రజాభిప్రాయ వేదికగా పనిచేస్తుంది.

* | పార్లమెంటుతో పోల్చినప్పుడు రాష్ట్ర శాసనసభ ఎలాంటి న్యాయాధికారాలూ కలిగి ఉండదు. |

## విధానసభ, విధానపరిషత్ – అధికారాల మధ్య వ్యత్యాసాలు

» రాష్ట్రాల్లో ఏర్పాటుచేసే విధానసభ, విధాన పరిషత్‌ల మధ్య అధికారాల విషయంలో పరిషత్‌కు ఎలాంటి ప్రాధాన్యత లేదు.

» రాష్ట్రాలలో విధాన పరిషత్‌ను ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకించినవారు:

— H.V. కామత్

» దేశంలో మొత్తం 29 రాష్ట్రాలలో కేవలం 6 రాష్ట్రాల్లో మాత్రమే పరిషత్‌లు కలవు.

1. రాష్ట్రప్రభుత్వం విషయంలో:

<a> విధానసభలో సాధించే మెజారిటీననుసరించి రాష్ట్రంలో ప్రభుత్వమేర్పడును.

<b> రాష్ట్ర ప్రభుత్వం విధానసభకు మాత్రమే సమిష్టి బాధ్యత వహిస్తుంది.

<c> విధానసభ అవిశ్వాస తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని అధికారం నుండి దింపేయవచ్చు.

<d> ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులు విధానసభలో వీగిపోయినా, ప్రతిపక్షాలు ప్రవేశపెట్టే బిల్లులు నెగ్గినా ప్రభుత్వం రాజీనామా చేయాలి.

<e> విధానసభ కోత తీర్మానాల వంటి అంశాలద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని అదుపులో ఉంచగలుగుతుంది.

(f) రాష్ట్ర ప్రభుత్వ భవిష్యత్‌ను విధానసభ మాత్రమే నిర్ణయించగలదు. ఈ విషయంలో పరిషత్‌కు ఏ ప్రాధాన్యతా ఉండదు.

(2) సాధారణ బిల్లుల విషయంలో:

» సాధారణ బిల్లుల్ని ఏ సభలోనైనా ప్రవేశ పెట్టవచ్చు.

» విధానసభ ఆమోదించి పంపిన సాధారణ బిల్లులపై పరిషత్ 3 నెలల్లోగా తన నిర్ణయాన్ని తెలపాలి. 136

» విధానసభ నిర్ణయాన్ని పరిషత్ అంగీకరించినచో గవర్నర్ ఆమోదానికి పంపుతారు.

» విధానసభ పంపిన బిల్లులపై పరిషత్ 3 నెలల్లోగా తమ నిర్ణయాన్ని తెలపకపోయినా లేక తిరస్కరించినా లేక సవరణలు సూచించినా సభ తిరస్కరించినట్లుగానే భావించాలి.

» పరిషత్ తిరస్కరించిన బిల్లులు తిరిగి విధానసభకు చేరుతాయి.

» విధానసభ సవరణలతోగానీ లేక యథాతథంగా గానీ రెండవసారి ఆమోదించి పరిషత్‌కు పంపగా ఆ బిల్లులపై పరిషత్ నెలరోజుల్లోగా నిర్ణయం తెలపాలి.

» నెలరోజుల్లోగా నిర్ణయాన్ని తెలపకపోయినా లేక తిరస్కరించినా — ఆమోదించినట్లుగానే భావించి గవర్నర్ ఆమోదానికి పంపుతారు.

» భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు రాష్ట్రాల్లో ఉభయసభల సంయుక్త సమావేశానికి అవకాశంలేదు.

» సాధారణ బిల్లుల్ని విధానపరిషత్ 4 నెలల వరకు నిలిపివేయగలుగుతుంది.

(3) ఆర్థిక బిల్లుల విషయంలో:

» ఒక బిల్లు ఆర్థికమైనదీ, కానిదీ విధానసభ స్పీకర్ నిర్ణయిస్తారు.

» గవర్నర్ అనుమతితో ఆర్థిక బిల్లులు మొదటగా విధానసభలోనే ప్రవేశపెట్టాలి.

» విధానసభ ఆమోదించి పంపిన ఆర్థిక బిల్లులపై పరిషత్ 14 రోజుల్లోగా తన నిర్ణయం తెలపాలి లేనిచో ఆమోదించినట్లుగానే పరిగణించబడును.

» ఆర్థిక బిల్లుల్ని పరిషత్ తిరస్కరించినా లేక సవరణలు సూచించినా విధానసభ 2వసారి ఆమోదించినచో పరిషత్‌కు పంపకుండానే గవర్నర్ ఆమోదానికి పంపవచ్చును.

» ఆర్థిక బిల్లుల్ని వీటో చేయు అధికారం గవర్నర్‌కూ లేదు.

» ఆర్థిక బిల్లులపై విధానసభ తిరుగులేని ఆధిక్యతను కలిగి ఉంటుంది.

(4) రాజ్యాంగ సవరణల విషయంలో:

» భారత రాజ్యాంగ సవరణా ప్రక్రియలో అనుసరించే 3వ పద్ధతిలో రాష్ట్రాల ఆమోదం అనగా రాష్ట్ర శాసనసభల ఆమోదం. రాష్ట్ర శాసనసభల ఆమోదం అనగా విధానసభల ఆమోదంగానే పరిగణిస్తారు.

» విధాన పరిషత్‌లకు సవరణా ప్రక్రియలో పాల్గొనే అవకాశం లేదు.

(5) ఎన్నికలలో:

» రాష్ట్రపతి నెన్నుకునే 'ఎలక్టోరల్ కాలేజి' లో MLA లు మాత్రమే సభ్యులు. MLC లకు ఓటు హక్కు లేదు.

» రాజ్యసభ సభ్యులను MLA లు మాత్రమే ఎన్నుకుంటారు.

» విధాన పరిషత్ సభ్యుల్ని ఎన్నుకునే అధికారం MLA లకు కలదు.

* MP లను ఎన్నుకోగలిగే [రాజ్యసభ & లోకసభ] అవకాశం MLA లకు మాత్రమే కలదు.

(6) విధానపరిషత్ భవిష్యత్‌పై నిర్ణయం:

» ఒక రాష్ట్రంలో విధానపరిషత్‌ను ఏర్పాటు చేయాలన్నా, రద్దు చేయాలన్నా విధాన సభ తీర్మానం ముఖ్యమైనది.

» ఈ తీర్మానాన్ననుసరించి పార్లమెంటు తీర్మానం చేస్తుంది.

» విధానపరిషత్ భవిష్యత్‌ను నిర్ణయించగలిగేది విధానసభ.

* రాష్ట్రంలో మంత్రి పదవులు చేపట్టినప్పుడు MLA, MLC లకు సమానమైన అవకాశం ఉంటుంది.

* మంత్రి పదవులు చేపట్టిన MLA లు, MLC లు ఉభయ సభల్లోనూ సమావేశాలలో పాల్గొన వచ్చు, చర్చల్లో భాగస్వాములు కావచ్చు, బిల్లులు ప్రవేశపెట్టవచ్చు. కానీ 177 అధికరణ- వారు ఏ సభకు చెందిన సభ్యులైతే ఆ సభలోనే ఓటు హక్కు వినియోగించుకోవాలి.

» జీత భత్యాల విషయంలో, MLA, MLC లుగా పోటీచేసే విషయంలో ఉభయ సభల సభ్యులకు సమానావకాశాలుంటాయి.

≫ రాష్ట్రపతి యొక్క 'Absolute వీటో' ను రద్దు చేయు అధికారం రాష్ట్ర శాసనసభలకు ఉండదు.

≫ శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ <u>201 అధికరణ</u> ప్రకారం (13) రాష్ట్రపతి ఆమోదానికై కేంద్రానికి పంపవచ్చును. రాష్ట్రపతి తిరస్కరించి వెనక్కి పంపినప్పుడు అవే బిల్లుల్ని శాసనసభ 2వ సారి ఆమోదించి రాష్ట్రపతికి పంపినప్పటికీ వారు తప్పనిసరిగా ఆమోదించాల్సినవసరం లేదు.

≫ <u>31(A) అధికరణ</u> – రాష్ట్రంలో ఆస్తుల జాతీయానికి సంబంధించిన ఏ బిల్లులనైనా రాష్ట్రపతి అనుమతితో మాత్రమే శాసనసభలో ప్రవేశపెట్టాలి.

≫ అంతర్రాష్ట్ర వ్యాపార వాణిజ్యంపై ప్రభావాన్ని చూపే పన్నుల చట్టాలను రాష్ట్ర శాసనసభలు ఆమోదించినచో రాష్ట్రపతి ఆమోదాన్ని తప్పనిసరిగా పొందాలి.

# హైకోర్టు

» రాష్ట్రాల్లో H.C లు ఉన్నత న్యాయస్థానాలు.

» హైకోర్టు అనే అంశం కేంద్ర జాబితాలో ఉన్నది.

» 214 అధికరణ – హైకోర్టుల గురించి తెలియజేస్తున్నది.

» 1861, కౌన్సిల్ చట్టాన్ననుసరించి 1862 లో మొదట కలకత్తాలోను, తర్వాత మద్రాస్, బొంబాయి H.C లను ఏర్పాటు చేశారు.

» 1866 లో అలహాబాద్ హైకోర్టు ఏర్పాటు చేశారు.

» ఒక రాష్ట్రంలో H.C లను ఏర్పాటు చేసే అధికారం పార్లమెంటుకే ఉన్నది.

» 230 అధికరణ – ఒక రాష్ట్రం ఏ హైకోర్టు పరిధిలోకి వచ్చేది పార్లమెంటు చట్టం ద్వారా నిర్ణయిస్తుంది.

» 231 అధికరణ – రెండు అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు ఒకే H.C ఏర్పాటు చేయొచ్చు.

» 241 అధికరణ – కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక H.C లను ఏర్పాటు చేయవచ్చు.

* 1966 లో ఢిల్లీలో ప్రత్యేక H.C ను ఏర్పాటు చేశారు.

ప్రత్యేక H.C కల్గివున్న ఏకైక కే.పా. ప్రాంతం ఢిల్లీ.

» 1954 లో ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు గుంటూరులోను,
1956 లో AP-H.C ను హైదరాబాద్‌లోను ఏర్పాటు చేశారు.

నిర్మాణం:

» ఒక రాష్ట్ర H.C లో C.J తో పాటు కొందరు ఇతర న్యాయమూర్తులుంటారు? [216 వ అధికరణ]

» న్యాయమూర్తుల సంఖ్యను పార్లమెంటే నిర్ణయిస్తుంది.

» భారత్‌లో అత్యధికంగా H.C న్యాయమూర్తుల్ని కలిగివున్న రాష్ట్రం: UP హైకోర్టు [57] (56+1)

» అతితక్కువ న్యాయమూర్తులుగల హైకోర్టు: సిక్కిం [3+1]

» హైకోర్టుల న్యాయమూర్తుల సంఖ్య నిర్ణయించేటపుడు ఆ రాష్ట్ర జనాభా, వైశాల్యం, కేసుల సంఖ్య ఆధారం.

>> AP-H.C ను ఏర్పాటు చేసినప్పుడు గల న్యాయమూర్తుల సంఖ్య : [11+1]

ప్రస్తుత సంఖ్య : [36+1]

>> AP-H.C కు అనుమతించబడ్డ గరిష్ఠ సంఖ్య : 47

ప్రస్తుతం పనిచేస్తున్నవారు : 31+1+2 → అదనపు న్యాయమూర్తులు

న్యాయమూర్తుల నియామకం:

>> భారత రాష్ట్రపతి H.C న్యాయమూర్తుల్ని నియమిస్తారు.

>> రాష్ట్రపతి న్యాయమూర్తుల నియామకం సందర్భంగా వీరిని సంప్రదిస్తారు.

(a) S.C ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని 'కొలీజియం'

(b) ఆ రాష్ట్ర గవర్నర్

(c) రాష్ట్ర H.C ప్రధాన న్యాయమూర్తి

* 1993లో 1st Judges కేసులోను, 1998 2nd Judges కేసులోను S.C CJI నేతృత్వంలోని కొలీజియాన్ని తప్పనిసరిగా సంప్రదించాలని తీర్పిచ్చింది.

* CJI & S.C లోని ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులు కొలీజియంగా ఉంటారు.

* 1998 2nd Judges కేసులో S.C కొలీజియాన్ని విస్తరించాలని అనగా CJI తోపాటు 4గురు ఇతర న్యాయమూర్తులుండాలని సూచించింది.

అర్హతలు:

- భారత పౌరులై ఉండాలి.
- న్యాయాధికారిగా [సెషన్ కోర్టు జడ్జి లేక ట్రిబ్యునల్‌లో పనిచేసిన అనుభవం] పనిచేసిన అనుభవం ఉండాలి. [లేదా]
- కనీసం 10 సం॥లకు తగ్గకుండా H.C స్థాయిలో న్యాయవాదిగా పనిచేసియుండాలి.
- రాష్ట్రపతి ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం యొక్క సలహాలు, సూచనలను తప్పనిసరిగా స్వీకరిస్తారు.
- న్యాయమూర్తుల నియామక సందర్భంగా కనిష్ఠ వయస్సు గూర్చి ఎలాంటి ప్రస్తావనా లేదు.

- న్యాయమూర్తుల పదవీ విరమణకు గరిష్ఠ వయస్సు 62 సం॥లు.
- వయస్సు విషయంలో మార్పులు చేసే అధికారం పార్లమెంటుకు కలదు.
- లా కమీషన్ పదవీ విరమణ వయస్సును 64 సం॥లకు పెంచాలని సూచించింది.

* H.C న్యాయమూర్తులు తమ రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికివ్వాలి.

≫ 218 అధికరణ - తొలగింపు

- H.C న్యాయమూర్తులను తొలగించుటలో S.C న్యాయమూర్తులకు వర్తించే అంశాలే ఉంటాయి.
- అసమర్థత, దుష్ప్రవర్తన వంటి కారణాలపై H.C న్యాయమూర్తుల్ని తొలగించొచ్చు.
- పార్లమెంటులోని ఉభయ సభలు వేర్వేరుగా 2/3 వంతు ప్రత్యేక మెజార్టీతో తీర్మానాన్ని ఆమోదిస్తే రాష్ట్రపతి తొలగిస్తారు.
- ఈ తీర్మానాన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టాలంటే 50 మంది సభ్యులు ఆ నోటీసుపై సంతకాలు చేయాలి. లోకసభలో అయితే 100 మంది సంతకాలు చేయాలి.
- ప్రస్తుతం కలకత్తా హైకోర్టుకు చెందిన సౌమిత్రసేన్ పైన, సిక్కిం హైకోర్టు CJ గా నియమించబడ్డ పి.డి. దినకరన్ పైన రాజ్యసభలో తొలగింపు తీర్మానాలు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రమాణ స్వీకారం:

≫ 219 అధికరణ - H.C ప్రధాన, ఇతర న్యాయమూర్తులు గవర్నర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.

అడహాక్ న్యాయమూర్తులు:

≫ 223 అధికరణ - రాష్ట్రపతి ఏ H.C కైనా లోనైనా CJ పదవి ఖాళీగా ఉన్న సందర్భంలో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిని నియమిస్తారు.

* 1985 నుండి ఏ న్యాయ. CJ ను కూడా వారి స్వంత రాష్ట్ర హైకోర్టులో CJ గా నియమించరాదని నిర్ణయించారు.

≫ 224 అధికరణ - తాత్కాలిక (అడహాక్), సాధారణ న్యాయమూర్తులనూ నియమించుకోవచ్చు.

≫ రాష్ట్రపతి ఆ రాష్ట్ర హైకోర్టు CJ ను సంప్రదించి వీరిని నియమిస్తారు. వీరి పదవీకాలం 2 సం,లు. సాధారణ న్యాయమూర్తులకు లభించే సౌకర్యాలన్నీ వీరికి ఉంటాయి. 139

* ప్రస్తుతం మనదేశంలో అడహాక్ న్యాయమూర్తులను నియమించబడేవారిని తదనంతర కాలంలో శాశ్వత న్యాయమూర్తుల్ని నియమించడం ఒక సాంప్రదాయం.

≫ 224(A) అధికరణ - H.C లో రిటైరైన న్యాయమూర్తులను ఏదైనా ప్రత్యేక కేసుల విచారణ సందర్భంగా కోర్టుకు హాజరుకావాలని కోరవచ్చును.

≫ H.C - CJ ను సంప్రదించి రాష్ట్రపతి నిర్ణయం తీసుకుంటారు.

జీతభత్యాలు:

≫ 221 అధికరణ - H.C న్యాయమూర్తుల జీతభత్యాలను పార్లమెంట్ నిర్ణయిస్తుంది. ఈ జీతభత్యాలు IT పరిధిలోకి రావు. వీటిపై పార్లమెంట్‌లో ఓటింగ్‌కు పెట్టరాదు.

≫ H.C న్యాయమూర్తులు పదవిలో ఉన్నపుడు ఆ రాష్ట్ర సంఘటిత నిధినుండి జీతభత్యాలు పొందగా, పదవీ విరమణ తర్వాత కేంద్ర సంఘటిత నిధినుండి పెన్షన్ పొందుతారు.

≫ ఆర్థిక అత్యవసర కాలంలో తప్ప ఏ సందర్భంలోనూ వారి జీతభత్యాల్ని కోతవిధించరాదు.

≫ ప్రస్తుతం H.C - CJ వేతనం: 90,000/-

ఇతర న్యాయమూర్తుల వేతనం: 80,000/-

బదిలీలు:

≫ 222 అధికరణ - H.C న్యాయమూర్తులను, CJ లను ఒక H.C నుండి మరొక H.C కు రాష్ట్రపతి బదిలీ చేస్తారు.

≫ H.C న్యాయమూర్తుల బదిలీ సందర్భంగా రాష్ట్రపతి క్రిందివారిని సంప్రదిస్తారు.

- CJI నేతృత్వంలోని కొలీజియం ను;
- బదిలీ గావించబడే రాష్ట్ర హైకోర్టు CJ ను;
- నియామకం పొందే రాష్ట్ర H.C - CJ ను;

➢ న్యాయమూర్తుల్ని బదిలీ చేసేటప్పుడు సొంత రాష్ట్రంలో పనిచేయకుండా ఇతర రాష్ట్రాల్లో పనిచేసేవారికి ప్రత్యేక అలవెన్సులివ్వాలని 1970లో జీతభత్యాలు-అలవెన్సుల చట్టంలో మార్పులు చేశారు.

➢ కొలీజియం యొక్క సలహాకు భిన్నంగా న్యాయమూర్తుల బదిలీ జరిగినప్పుడు ఆ న్యాయమూర్తులు S.C ను సంప్రదించవచ్చును.

➢ 220 అధికరణ- H.C న్యాయమూర్తులు పదవీ విరమణ చేసిన తర్వాత వారు పనిచేసిన H.C ల యందు న్యాయవాద వృత్తిని చేపట్టరాదు.

ఇతర H.C లలోగాని, S.C లోగాని న్యాయవాద వృత్తిని చేపట్టవచ్చును.

* తాత్కాలిక న్యాయమూర్తులకు ఈ నిబంధన వర్తించదు.

## హైకోర్టు అధికారాలు:

➢ రాజ్యాంగ నిర్మాతలు S.C యొక్క అధికారాలకు కల్పించిన ప్రాధాన్యతను H.C లకు కల్పించలేదు.

➢ విశ్లేషణాత్మక వివరణ కూడా పేర్కొనబడలేదు.

➢ 225 అధికరణ — H.C అధికారాల పరిధిని తెలియజేస్తున్నది.

(a) వివాహం, విడాకులు, వారసత్వం అంశాల్లో ఒరిజినల్ అధికారాల పరిధి కలదు.

(b) MLA, MLC లు & MP ఎన్నికల వివాదాలను హైకోర్టు విచారిస్తుంది.

(c) ఆస్తి, ఆర్థిక వ్యవహారాల్లో వివాదాలను విచారిస్తుంది.

(d) ప్రా: హక్కుల సంరక్షణ, రిట్లల్లో ఒరిజినల్ అధికారాల్ని కలిగివుంటుంది.

(e) రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాలనుండి వచ్చే అన్నిరకాల అప్పీళ్లను విచారిస్తుంది.

## Court of Record [అనుశ్రుతిక కోర్టు]:

➢ 215 అధికరణ - H.C యొక్క Court of Record అధికారాన్ని తెల్పుతుంది.

➢ H.C వివిధ కేసుల్లో ఇచ్చిన తీర్పులను మరియు వివాదాలలో తాను నమోదు చేసిన సాక్ష్యాలను రికార్డు రూపంలో భద్రపరచడమే Court of Record

» Court of Record సాధారణ శాసనం వంటిది. దీనిని ధిక్కరించినచో కోర్టు ధిక్కరణ నేరంగా పరిగణించబడుతుంది.

» రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాలన్నీ H.C తీర్పులను గౌరవించి అమలుచేస్తాయి.

140

రిట్‌ల అధికార పరిధి:

» 226 అధికరణ – H.C రిట్‌లను జారీచేస్తుంది.

» H.C రిట్‌ల అధికార పరిధి, S.C రిట్‌ల అధికార పరిధికంటే విస్తృతమైనది.

» S.C కేవలం ప్రా. హక్కుల సంరక్షణ & అమలుకోసం మాత్రమే రిట్‌లను జారీచేస్తుంది.

» H.Cలు ప్రా. హక్కుల సంరక్షణతో పాటు రాష్ట్ర ప్రభుత్వ శాసనాల, జీవోల, నోటిఫికేషన్లు, By Laws ల యొక్క అమలుకోసం కూడా రిట్‌లను జారీచేస్తుంది.
↳ ఇతర నిబంధనలు

» దిగువ న్యాయస్థానాలపై అధికృత:

» 227 అధికరణ – H.C దిగువన్యాయస్థానాలపై అదుపు కలిగివుంటుంది.

» న్యాయవాద వృత్తి, కేసుల సత్వర విచారణ, న్యాయస్థానాల పనివిధానానికి సంబంధించిన మార్గదర్శక సూత్రాలు H.C జారీచేస్తుంది. వాటిని క్రింది కోర్టులు తప్పనిసరిగా పాటించాలి.

» H.C నుండి ప్రతి జిల్లాకు ఒక Portfolio జడ్జిను H.C ఏర్పాటుచేస్తుంది. వారు దిగువ న్యాయస్థానాల పనివిధానంపై నియంత్రణ కలిగివుంటారు.

» దిగువ న్యాయస్థానాల నియామకంలోను, బదిలీలలోను, పదోన్నతుల విషయంలోను H.Cల నిర్ణయాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి.

» 228 అధికరణ – దిగువ న్యాయస్థానాల్లో విచారణ జరుగుతున్న కేసులను తనకు బదిలీచేయించుకునే అధికారం H.Cకు ఉన్నది.

» 233 అధికరణ – జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తులను రాష్ట్ర గవర్నర్ H.C ~~న్యాయమూ~~ ను తప్పనిసరిగా సంప్రదించి నియమిస్తారు.

సిబ్బంది నియామకం:

» 229 అధికరణ – రాష్ట్ర H.Cలలో పనిచేసే సాధారణ సిబ్బంది నియామకంలోను, వారి సర్వీసు నియమ నిబంధనలు, క్రమశిక్షణ చర్యల విషయంలోను H.Cలు సంపూర్ణ అధికారం కలిగివుంటాయి.

* H.C లోని ఉద్యోగుల సర్వీసులపై వచ్చే వివాదాలు పరిపాలనా ట్రిబ్యునల్ పరిధిలోకి రావు. H.C మాత్రమే విచారించి తీర్పులనిస్తుంది.

## న్యాయసమీక్షాధికారం:

> రాష్ట్ర ప్రభుత్వం & రాష్ట్ర శాసనసభల శాసనాలు, పరిపాలనా చర్యలు రాజ్యాంగ బద్ధంగా ఉన్నది, లేనిది సమీక్షించి, రాజ్యాంగ విరుద్ధమైతే అవి చెల్లవు అని తీర్పునిచ్చే న్యాయసమీక్షాధికారం H.Cలకు ఉన్నది.

* భారత్‌లో H.C న్యాయమూర్తిగా పనిచేసిన మొదటి మహిళ – శ్రీమతి అన్నాచాండీ [కేరళ]
* మొదటి మహిళా CJ – శ్రీమతి లీలాసేథ్ [HP]
* A.P.H.C మొదటి CJ – కోకా సుబ్బారావు
* A.P.H.C ప్రస్తుత CJ – నిస్సార్ అహ్మద్ కక్రు [J&K]
* A.P.H.C.లో మొదటి మహిళా CJ – జస్టిస్ అమరేశ్వరి
* A.P.H.C లో ఇతర మహిళా న్యాయమూర్తులు – S.V. మారుతి
  మీనాకుమారి
  రోహిణి
* దేశంలో మొదటిసారిగా మహిళా ధర్మాసనం ఏర్పాటు చేసినది – A.P హైకోర్టు
  [మీనాకుమారి మరియు రోహిణిలతో మహిళా ధర్మాసనం]

* రాష్ట్రరాజధానిని వదిలి వేరేచోట శాసనసభ సమావేశ నిర్వహించిన ఏకైక రాష్ట్రం : కర్ణాటక [బెల్గాం]

| క్ర.సం. | H.C పేరు | ప్రధానకేంద్రం | పరిధి | బెంచ్ |
|---|---|---|---|---|
| 1. | J&K హైకోర్టు | → శ్రీనగర్ | → J&K | — |
| 2. | హిమాచల్ ప్రదేశ్ | → సిమ్లా | → HP | — |
| 3. | ఛండీఘర్ | → ఛండీఘర్ | → హర్యానా, పంజాబ్, ఛండీఘర్ (కే.పా.ప్రా) | — |
| 4. | రాజస్థాన్ | → జోధ్‌పూర్ | → రాజస్థాన్ | → జైపూర్ |
| 5. | గుజరాత్ | → అహ్మదాబాద్ | → గుజరాత్ | — |
| 6. | ముంబయి | → ముంబయి | → మహారాష్ట్ర, గోవా, డయ్యూడామన్, దాద్రా నగర హవేలీ | → పనాజీ, ఔరంగాబాద్, నాగ్‌పూర్ |
| 7. | కర్ణాటక | → బెంగుళూర్ | → కర్ణాటక | — |
| 8. | కేరళ | → ఎర్నాకుళం | → కేరళ, లక్షద్వీప్ | — |
| 9. | మద్రాస్ | → మద్రాస్ | → తమిళనాడు, పాండిచ్చేరి | — |
| 10. | ఆంధ్రప్రదేశ్ | → HYD | → ఆంధ్రప్రదేశ్ | — |
| 11. | ఒరిస్సా | → కటక్ | → ఒరిస్సా | — |
| 12. | ఛత్తీస్‌గఢ్ | → బిలాస్‌పూర్ | → ఛత్తీస్‌గఢ్ | — |
| 13. | అలహాబాద్ | → అలహాబాద్ | → ఉత్తరప్రదేశ్ | → లక్నో |
| 14. | మధ్యప్రదేశ్ | → జబల్‌పూర్ | → మధ్యప్రదేశ్ | → గ్వాలియర్, ఇండోర్ |
| 15. | ఉత్తరాఖండ్ | → డెహ్రాడూన్ | → ఉత్తరాఖండ్ | — |
| 16. | ఢిల్లీ | → ఢిల్లీ | → ఢిల్లీ | — |
| 17. | జార్ఖండ్ | → రాంచీ | → జార్ఖండ్ | — |
| 18. | పాట్నా | → పాట్నా | → బీహార్ | — |
| 19. | కలకత్తా | → కోల్‌కతా | → ప. బెంగాల్, అ. నీ. దీవులు | → పోర్ట్ బ్లెయిర్ |
| 20. | సిక్కిం | → గాంగ్‌టక్ | → సిక్కిం | — |
| 21. | గౌహతి | → గౌహతి | → అస్సాం, మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్ | → కోహిమా, అగర్తల, ఐజ్వాల్, షిల్లాంగ్, ఇంఫాల్ లలో సర్క్యూట్ |

141

* అరుణాచల్‌ప్రదేశ్‌లో బెంచ్ లేదు.

(ప్రత్యేక)

# జమ్మూ & కాశ్మీరకు స్వతంత్ర ప్రతిపత్తి

[370 వ అధికరణ]

- 152 అధికరణాల్లో ఇతర రాష్ట్రాలతోపాటు J&K పేరును ప్రస్తావించలేదు.
- రాజా హరిసింగ్ [J&K సంస్థానాధీశుడు] 1947 అక్టోబర్ 26న కాశ్మీర విలీన పత్రంపై సంతకాలు చేశారు.
- 370 అధికరణ – కాశ్మీర ప్రత్యేక రాజ్యాంగాన్ని ఏర్పాటుచేసుకోవచ్చు.
- 1951 లో J&K రాజ్యాంగ పరిషత్ సార్వత్రిక వయోజన ఓటుహక్కు ప్రాతిపదికగా ఎన్నుకోవడం ద్వారా ఏర్పడింది.
- 1957 జనవరి 26 J&K రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.
- J&K రాజ్యాంగంలో 138 అధికరణలు, 8 భాగాలు కలవు.
- J&K రాజ్యాంగాన్ని ఆ రాష్ట్ర శాసనసభ 2/3 వంతు ప్రత్యేక మెజార్టీతో సవరిస్తుంది. ఈ అధికారం పార్లమెంటుకు లేదు.
- భారత రాష్ట్రపతికి 123 అధికరణ ప్రకారం, ఆ రాష్ట్రానికి వర్తించే ఆర్డినెన్సులను జారీ జారీచేసే అధికారమున్నది.
- ఆ రాష్ట్ర శాసనసభ ప్రత్యేక తీర్మానాన్ననుసరించి, 370 అధికరణ ప్రకారం, ఆ రాజ్యాంగాన్ని రద్దుచేయు అధికారం రాష్ట్రపతికి కలదు.
- J&K భూభాగంలో లేక సరిహద్దుల్లో ఎలాంటి మార్పులు చెయ్యాలన్నా భారత పార్లమెంటు ఆ రాష్ట్ర శాసనసభ ఆమోదంతో మాత్రమే చేయగలదు.
- J&K విషయంలో అవశిష్ట అధికారాలు ఆ రాష్ట్ర శాసనసభకు చెందుతాయి.
- రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఆ రాష్ట్రానికి వర్తిస్తాయి.
- ఆస్తిహక్కు నేటికీ J&Kలో ప్రాథమిక హక్కుగానే కొనసాగుతున్నది.
- రాజ్యవిధాన ఆదేశిక సూత్రాలు & ప్రాథమిక విధులు J&Kలో వర్తించవు.
- దేశ పౌరసత్వంతో పాటు, రాష్ట్ర పౌరసత్వమూ అమల్లో ఉండటం వల్ల J&K లో ద్వంద్వ పౌరసత్వం కలదు.
- ప్రత్యేక రాజ్యాంగం ఉన్న ఏకైక రాష్ట్రం: J&K
- 352 అధికరణ – జాతీయ అత్యవసర పరిస్థితి కూడా ఆ రాష్ట్ర శాసనసభ ఆమోదంతోనే ఆ రాష్ట్రంలో అమలవుతుంది.
- 1986 నుండి రాష్ట్రపతి ఆర్డినెన్సులననుసరించి, 356 అధికరణ ద్వారా విధించే రాష్ట్రపతి పాలన ఆ రాష్ట్రంలో వర్తిస్తుంది.

> J&K రాజ్యాంగంలోని 92 సెక్షన్ను అనుసరించి ఆ రాష్ట్రంలో గవర్నర్ పాలన కూడా విధించవచ్చు.

> 360 అధికరణ – ఆర్థిక అత్యవసర పరిస్థితి ఆ రాష్ట్రానికి వర్తించదు. 142

> 1964 వరకు ఆ రాష్ట్ర గవర్నర్ను సదర్ ఏరియా సదర్-ఎ-రియాసత్ అనే పేరుతో పిలిచేవారు.

> ఆ రాష్ట్ర గవర్నర్ను నియమించేటప్పుడు రాష్ట్రపతి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని తప్పనిసరిగా సంప్రదించాలి.

> భారత్లోని P.D -చట్టాలు J&K కు వర్తించవు.

> J&K శాసనసభ ప్రత్యేకమైన P.D -చట్టాలను రూపొందించుకోవచ్చు.

> S.C జారీచేసే PILs & SLP లు ఆ రాష్ట్రానికి వర్తిస్తాయి.

> S.C అధికారాలు, CAG and CEC ల అధికారాలు J&K కు వర్తిస్తాయి.

> 5,6 షెడ్యూళ్ల ద్వారా షెడ్యూల్డ్ జాతులకు, S.T లకు కల్పించబడ్డ ప్రత్యేక అవకాశాలు J&K కు వర్తించవు.

> 1979 లో J&K రాష్ట్రం భారత్ లో మొదటగా పొద్దిషరాయిపు నిరోధక చట్టాన్ని ఆమోదించింది

> J&K గవర్నర్ ఆ రాష్ట్ర శాసనసభకు ఇద్దరు మహిళలను నియమించవచ్చు.

> J&K విధానసభ సభ్యుల సంఖ్య – 100 కాగా ప్రస్తుతం సభ్యుల సంఖ్య – 76

> విధానపరిషత్ సభ్యుల సంఖ్య – 36

> 2000 సం॥లో J&K శాసనసభ స్వయం ప్రతిపత్తికై ప్రత్యేక తీర్మానం ఆమోదించింది.

# కేంద్రపాలిత ప్రాంతాలు

[8వ భాగం: 239-241 అధికరణాలు]

≫ రాజ్యాంగంలోని 8వ భాగంలో వీటి గురించి పేర్కొన్నారు.

≫ 1956 లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంగా 6 కేంద్ర పాలిత ప్రాంతాలనేర్పాటుచేశారు.

≫ ప్రస్తుతం 7 కేంద్ర పాలిత ప్రాంతాలున్నాయి.

≫ 1874కు పూర్వం దేశంలో కొన్ని షెడ్యూల్డ్ జిల్లాలు కలవు. 1874లో వాటిని
చీఫ్ కమిషనర్ కింద ప్రాంతాలుగా ఏర్పాటు చేశారు.

≫ 1950లో రాజ్యాంగం అమల్లోకొచ్చేనాటికి PART-C, PART-D విభాగాలలో
ఈ ప్రాంతాల్ని చేర్చారు.

≫ ఫజల్ అలీ కమీషన్ సూచనల ప్రకారం, 1956 లో కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చారు.

≫ 239 అధికరణ – కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలనకు రాష్ట్రపతి పాలకులను తన
ప్రతినిధులుగా నియమిస్తారు.

≫ ఈ ప్రాంతాల పరిపాలన మొత్తం కేంద్రం హోంశాఖ నియంత్రణలో ఉంటుంది

≫ 14వ రాజ్యాంగ సవరణ – 239(A) అధికరణ ద్వారా పాండిచ్చేరికి ప్రత్యేక
శాసనసభను ఏర్పాటు చేశారు. సభ్యుల సంఖ్య '30'.

≫ 1991లో 70వ రాజ్యాంగ సవరణ – ఢిల్లీకి ప్రత్యేక శాసనసభను ఏర్పరచుటకు
239 (AA) అధికరణను రాజ్యాంగంలో చేర్చారు.
శాసనసభ్యుల సంఖ్య - 70.

* కేంద్ర పాలిత ప్రాంతాలు భారత సమాఖ్య విధానంలో అంతర్భాగంకాదు. అనగా
అధికారాల విభజనలో రాష్ట్రాలతో సమానంగా రాజ్యాంగం నుండి అధికారాల్ని పొందుడంలేదు.

* ఢిల్లీ & పాండిచ్చేరి శాసనసభలకు భూమి, శాంతిభద్రతలు & పోలీసుల వ్యవహారాలపై
శాసనాలు చేసే అధికారం లేదు.

≫ 239(AB) అధికరణ – ఢిల్లీ పరిపాలనకు సంబంధించిన అంశాలపై అంతిమ నిర్ణయం
తీసుకునే అధికారం పార్లమెంటుకు కలదు.

≫ 240 అధికరణ – కేంద్రపాలిత ప్రాంతాల పాలనకు రాష్ట్రపతి ప్రత్యేక ఆర్డినెన్సుల్ని జారీచేయవచ్చు.

≫ 241 అధికరణ – కేంద్ర పాలిత ప్రాంతాలలో పార్లమెంటు ప్రత్యేక H.Cలనేర్పాటుచేయవచ్చు.

≫ ప్రత్యేక హైకోర్టును కల్గివున్న ఏకైక కే.పా. ప్రాంతం ఢిల్లీలో 1966లో H.Cను ఏర్పాటుచేశారు.

≫ 70వ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీకి "జాతీయ రాజధాని ప్రాంత ప్రతిపత్తి"
కల్పించారు.

≫ 230 అధికరణ – కే.పా. ప్రాంతాలు ఏ H.C పరిధిలోకి వచ్చేదీ పార్లమెంటు నిర్ణయిస్తుంది

| సంఖ్య | పేరు | ఏర్పాటు సం. | పాలకుడు |
|---|---|---|---|
| 1. | ఢిల్లీ | 1956 | లెఫ్టినెంట్ గవర్నర్ 143 |
| ~~2.~~ | పారదు | — | — |
| 2. | అండమాన్ నికోబార్ దీవులు | 1956 | లెఫ్టినెంట్ గవర్నర్ |
| 3. | లక్షద్వీప్ | 1956 | చీఫ్ అడ్మినిస్ట్రేటర్ |
| 4. | దాద్రానగర్ హవేలీ | 1961 | చీఫ్ అడ్మినిస్ట్రేటర్ |
| 5. | డయ్యూ డామన్ | 1962 | చీఫ్ అడ్మినిస్ట్రేటర్ |
| 6. | పాండిచ్చేరి | 1962 | లెఫ్టినెంట్ గవర్నర్ |
| 7. | చండీగర్ | 1966 | చీఫ్ కమీషనర్. |

# రాజ్యాంగ - రాజ్యాంగేతర సంస్థలు

## I. రాజ్యాంగ సంస్థలు

### 1. అటార్నీ జనరల్ [76 వ అధికరణ] :

≫ భారతదేశంలో ఉన్నత న్యాయాధికారి అటార్నీ జనరల్.

≫ కేంద్రప్రభుత్వ తొ ప్రధాన న్యాయసలహాదారుడు

≫ రాష్ట్రపతి ATG ను నియమిస్తారు.

≫ S.C లో సాధారణ న్యాయమూర్తిగా నియమించబడుటకు అర్హతలున్న వ్యక్తులే అటార్నీ జనరల్ గా నియమించబడతారు.

≫ రాష్ట్రపతి విశ్వాసమున్నంతవరకు ATG పదవిలో ఉంటారు.

≫ సాధారణంగా ATG పదవీకాలం 6/65 సం.లు.

≫ రాష్ట్రపతి ఎప్పుడైనా పదవి నుండి తొలగించవచ్చు.

≫ వీరి జీతభత్యాలను రాష్ట్రపతి నిర్ణయిస్తారని పేర్కొన్నప్పటికీ సాధారణంగా S.C సాధారణ న్యాయమూర్తి పొందే వేతనం 90,000/- గా పొందుతారు.

≫ రాష్ట్రపతి ATG ద్వారా S.C యొక్క న్యాయసలహాలను పొందుతారు.

≫ భారత్ లో ఏ న్యాయస్థానంలోనైనా ప్రభుత్వం తరపున వాదించే అవకాశం ఉన్నది.

≫ 88 అధికరణ - ATG పార్లమెంటు సమావేశాల్లోను, చర్చల్లోను పాల్గొనవచ్చు. కానీ, ఏ సభలోనూ ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం లేదు.

≫ భారత మొదటి అటార్నీ జనరల్ - M.C. సీతల్వాడ్

≫ ప్రస్తుతం భారత అటార్నీ జనరల్ - గులాం వాహనవతి

* ATG కు సహాయపడుటకు సొలిసిటర్ జనరల్ & అదనపు సొలిసిటర్ జనరల్స్ ను కూడా నియమించుకోవచ్చు.

## 2. Advocate General [165 వ అధికరణ] :

≫ రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వానికి ఉన్నత న్యాయ సలహాదారు.

≫ రాష్ట్ర ప్రభుత్వ సలహామేరకు గవర్నర్ AG ను నియమిస్తారు. 144

≫ H.C లో న్యాయమూర్తిగా నియమించబడుటకు కావల్సిన అర్హతలున్న వ్యక్తిని AG గా నియమిస్తారు.

≫ గవర్నర్ విశ్వాసమున్నంతవరకూ పదవిలో కొనసాగుతారు.

≫ రాష్ట్ర ప్రభుత్వ సలహామేరకు ఎప్పుడైనా తొలగించవచ్చు.

≫ H.C సాధారణ న్యాయమూర్తి పొందే వేతనాన్ని వీరికి చెల్లిస్తారు. దీనిని గవర్నర్ నిర్ణయిస్తారు.

≫ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రంలో ఏ న్యాయస్థానంముందైనా తన వాదన వినిపించవచ్చు.

≫ 177 అధికరణ – AG రాష్ట్ర శాసనసభ సమావేశాలకు హాజరుకావచ్చు & చర్చల్లో పాల్గొనవచ్చు కానీ ఓటింగ్‌లో పాల్గొనరాదు.

* AP మొదటి AG – నరసరాజు

* ప్రస్తుత AG – D.V. సీతారామమూర్తి

## 3. Comptroller & Auditor General [CAG] :

≫ CAG-[148 వ అధికరణ]

≫ 1976 లో Accounts విభాగాన్ని CAG పరిధినుండి వేరుచేసి ప్రత్యేక విభాగం ఏర్పాటుచేశారు.

≫ Accounts విభాగంలో కనీసం 10 సం॥ల అనుభవంగల వ్యక్తుల్ని CAG గా నియమిస్తారు.

≫ రాష్ట్రపతి CAG ను నియమిస్తారు.

≫ రాష్ట్రపతి చేయించే నియామకం పొంది వారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.

≫ CAG పదవీకాలం 6 లేదా 65 సం॥లు.

≫ CAG ను అసమర్థత & దుష్ప్రవర్తన కారణాలపై రాష్ట్రపతి తొలగిస్తారు.

≫ S.C & H.C న్యాయమూర్తులను తొలగించిన పద్ధతిలోనే అనగా పార్లమెంటులోని ఉభయసభలు 2/3 వంతు ప్రత్యేక మెజార్టీతో తీర్మానాన్ని ఆమోదించుటం ద్వారా రాష్ట్రపతి తొలగించవచ్చు.

≫ క్రింది సందర్భాలలో రాష్ట్రపతి ఎలాంటి తీర్మానం లేకుండానే తొలగించవచ్చు.

— దివాళా తీసినప్పుడు,

— మతిస్థిమితం కోల్పోయినప్పుడు,

— ఆదాయాన్నిచ్చే ఇతర పనుల్ని చేపట్టినప్పుడు,

— న్యాయస్థానం దోషిగా నిర్ధారించినప్పుడు.

≫ CAG వేతనాన్ని రాష్ట్రపతి నిర్ణయిస్తారని ఉన్నప్పటికీ S.C సాధారణ న్యాయమూర్తికి ఇచ్చే వేతనాన్ని CAG కు చెల్లిస్తారు.

» 2వ షెడ్యూల్ లో గల ఉన్నత పదవుల్లోని వారియొక్క వేతనాలలో CAG వేతనం కూడా ఇమిడి ఉంటుంది.

» కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చులు, ఖాతాలను తనిఖీచేసి CAG తన నివేదికను రూపొందిస్తారు.

» 151(1) అధికరణ – కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఖర్చులు, ఖాతాల ఆడిట్ నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తారు.

* రాష్ట్రపతి దానిని పార్లమెంటు ముందుంచుతారు.

» 151(2) అధికరణ – రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చులు, ఖాతాల ఆడిట్ నివేదికలను గవర్నర్లకు సమర్పిస్తారు.

* గవర్నర్లు నివేదికలను శాసనసభ ముందుంచుతారు.

» 150 అధికరణ – CAG కు సంబంధించిన బాధ్యతలు, విధుల విషయంలో పార్లమెంటు చట్టాలను రూపొందిస్తుంది.

» భారత రాజ్యాంగం సృష్టించిన అధికారులలో CAG ప్రధానమైన అధికారిగా (ఉన్నతమైన) డా. బి.ఆర్. అంబేద్కర్ గా వర్ణించబడ్డారు.

» CAG భారత పార్లమెంటు యొక్క అధికారిగా పనిచేస్తారు.

» భారత ప్రజల విత్తములకు ప్రధాన కాపలాదారుగా CAG వర్ణించబడతారు.

» CAG కేవలం ప్రభుత్వాల ఖర్చులు, ఖాతాలలోని లోపాలను ఎత్తిచూపుతుంది. కానీ చర్యలు తీసుకునే అధికారం లేదు.

» 'ప్రభుత్వాల ఖర్చులను నియంత్రించే అధికారం CAG కు లేనందున ఈ పదవి వాస్తవానికి Auditor General గా మాత్రమే వ్యవహరిస్తున్నది'

— పాల్ ఆపిల్.బి

» CAG పొదుపుకు సంబంధించిన సలహాలను మాత్రమే సూచించగలదు. ప్రభుత్వ ఖర్చులలోని అవకతవకల్ని ఎత్తిచూపుతుంది.

~~» CAG నివేదికను కొందరు శవపరీక్షనామా నివేదిక [పోస్టుమార్టం రిపోర్టు] తో పోల్చారు.~~

» భారత మొదటి CAG — జనరల్ ఎమ్. నరహరిరావు

» భారత ప్రస్తుత CAG — వినోద్ రాయ్

CITY XEROX
1-10 237/A/1, Ashoknagar,
HYDERABAD 500 020.
Cell: 9704138226

కేంద్ర

## 4. ఆర్థిక సంఘం [280 వ అధికరణ]:

> ఈ మొత్తం సభ్యుల సంఖ్య: 4+1

> రాష్ట్రపతి కమీషన్ సభ్యులు, చైర్మన్‌ను నియమిస్తారు.

> ఈ కమీషన్‌లోని చైర్మన్‌గాని, సభ్యుల్లోగాని ఒకరు తప్పనిసరిగా H.C స్థాయిలో న్యాయమూర్తిగా పనిచేసినవారై ఉండాలి.

> కమీషన్ పదవీకాలం: 5 సం॥లు

> పదవీకాలం ముగియకముందే రాష్ట్రపతి రద్దు చేయవచ్చు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

145

ముఖ్యవిధులు:-

— కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయవనరుల పంపిణీకి సంబంధించిన మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తుంది.

— 275 అధికరణ: కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు అందించే సహాయక నిధులకు సంబంధించిన మార్గదర్శక సూత్రాల్ని రూపొందిస్తుంది.

— రాష్ట్రాల్లోని SC, STల సంక్షేమం కోసం కేంద్రం మంజూరు చేసే సహాయక నిధుల విషయంలో మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తుంది.

— కేంద్రం స్థానిక ప్రభుత్వ పాలనా సంస్థలకు మంజూరుచేసే సహాయక నిధులను గురించి సలహాలనిస్తుంది.

— రాష్ట్రపతి కోరిక మేరకు కేంద్రం ఆర్థిక వనరుల సమీకరణకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తుంది.

* F.C తన నివేదిక రాష్ట్రపతికి సమర్పిస్తుంది.

— F.C ఒక సలహాసంఘంగా పనిచేస్తుంది.

— దీనిని Semi-Judiciary సంస్థగా చెప్పవచ్చు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

* F.C కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆదాయ పంపిణీకి సంబంధించి, చేసిన సూచనలను ఏ న్యాయస్థానంలోనూ సవాల్ చేయరాదు.

— "భారత్‌లో ఆర్థిక, విత్త విధాన సమాఖ్యను సమన్వయ పరిచే చక్రం వంటిది" గా F.C ను వర్ణిస్తారు. "F.C will be considered as balancing wheel of Fiscal federalism in India"

> మొదటి F.C [1951-56] చైర్మన్: K.C. నియోగి

> ప్రస్తుత F.C [2010-15] చైర్మన్: విజయ్ కేల్కర్

> నేటివరకు భారత్‌లో 13 కమీషన్లు ఏర్పడినవి.

## 5. రాష్ట్ర ఆర్థిక సంఘం :

- 73,74 రాజ్యాంగ సవరణల తర్వాత మనదేశంలోని అన్ని రాష్ట్రాలు F.Cలను ఏర్పాటుచేశాయి.
- 243[I & Y] అధికరణాలు – రాష్ట్ర F.C. ఏర్పాటును తెలియజేస్తున్నాయి.
- గవర్నర్ రాష్ట్ర F.C ను నియమిస్తారు.
- సభ్యుల సంఖ్య: 4+1
- APలో 1994లో మొదటి F.C ఏర్పడింది.
- మొదటి F.C ఛైర్మన్: ప్రొ. లక్ష్మణస్వామి
- ప్రస్తుత F.C ఛైర్మన్: ప్రొ. ఎస్. సత్యనారాయణరావు)

మొఖ్య విధులు:-

— రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులను మంజూరుచేసే మార్గదర్శక సూత్రాలనురూపొందిస్తుంది.
— కేంద్రం స్థానిక సంస్థలకు నిధులను మంజూరుచేసే విషయంలో కేంద్ర F.Cకు తమ సిఫారసుల నివేదికను అందిస్తుంది.
— గవర్నర్ కోరిక మేరకు ఆర్థిక వనరుల సమీకరణకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తుంది.

## 6. పబ్లిక్ సర్వీస్ కమీషన్లు : కేంద్ర, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్లు

[14 వ భాగం: 308-323 అధికరణాలు]

- ఉద్యోగ స్వామ్యానికి సంబంధించిన, PSC లను బ్రిటన్ నుండి గ్రహించినాము.
- పోటీ పరీక్షల ద్వారా 'ఉద్యోగుల ఎంపిక' పద్ధతిని ప్రవేశపెట్టిన మొదటిదేశం: చైనా
- 1772లో వారన్‌హేస్టింగ్స్ భారత్‌లో 'కలెక్టర్ వ్యవస్థ'ను ప్రవేశపెట్టాడు.
- సివిల్ సర్వీసెస్ విధానాన్ని ప్రవేశపెట్టినది : కారన్‌వాలీస్
- 1921లోని లీ కమీషన్ 1926లో సమర్పించిన నివేదికను అనుసరించి PSC లను రూపకల్పన చేశారు.

---

- భారత ప్రభుత్వ చట్టం, 1935 ద్వారా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన PSC లను ఏర్పాటుచేశారు.
- భారత్‌లో సివిల్ సర్వీసెస్ పితామహుడు: సర్దార్ వల్లభాయ్ పటేల్
- 1950లో UPSC ను ఏర్పాటుచేశారు.
- UPSC మొదటి ఛైర్మన్ : H.K. కృపలానీ
- UPSC ప్రస్తుత ఛైర్మన్ : D.P. అగర్వాల్
- 309 అధికరణ – ప్రభుత్వోద్యోగుల ఎంపిక, పనివిధానం, సర్వీసు నియమనిబంధనలు తెలియజేస్తున్నది.
- 310 అధికరణ – ఉద్యోగులకు సంబంధించిన 'సంతృప్తి విధానం'ను తెల్పుతున్నది.
  అనగా ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వ సంతృప్తి ఉన్నంతవరకే ఉద్యోగంలో కొనసాగుతారు.

* 'సంతృప్తి విధానం'ను బ్రిటన్ నుండి గ్రహించినాము.

≫ 311 అధికరణ — ప్రభుత్వోద్యోగుల సర్వీసులకు సంబంధించిన నియమ నిబంధనలలో గల క్రమశిక్షణా చర్యలు అనగా Suspension, సర్వీసునుండి తొలగించడం వంటి అంశాలను తెలియజేస్తున్నది.

* పదవీ & ప్రభుత్వోద్యోగుల ఉద్యోగ భద్రతకు సంబంధించిన రక్షణ అంశాలను కూడా ఈ అధికరణ తెలియజేస్తున్నది. 146

≫ 312 అధికరణ — రాజ్యసభ ప్రత్యేక తీర్మానాన్ననుసరించి భారత పార్లమెంటు దేశంలో నూతన అఖిల భారత సర్వీసుల్ని ఏర్పాటుచేస్తుంది.

* ప్రస్తుతం IAS, IPS, IFS వంటివి మాత్రమే అఖిల భారత సర్వీసులు. మిగిలినవన్నీ కేంద్ర & రాష్ట్ర సర్వీసులు. మిగిలిన సర్వీసులు — 24

≫ 315 అధికరణ — మనదేశంలో 3 రకాల PSC లను ఏర్పాటుచేయవచ్చు.

1. UPSC –
2. SPSC – రాష్ట్ర
3. JPSC – ఉమ్మడి పబ్లిక్ సర్వీస్ కమీషన్

≫ 316 అధికరణ — UPSC ఛైర్మన్ & సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు.

≫ JPSC ఛైర్మన్ & సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు (316 అధికరణ)

≫ సభ్యుల సంఖ్య 4 నుండి 9 వరకు ఉండవచ్చు.

≫ సభ్యుల సంఖ్యలో 50% మంది ప్రభుత్వోద్యోగులుగా పనిచేసిన అనుభవం కలవారై ఉండాలి.

≫ 317 అధికరణ — అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలపై ఛైర్మన్ & సభ్యులను రాష్ట్రపతి తొలగిస్తారు.

≫ UPSC & JPSC సభ్యులను కూడా రాష్ట్రపతి తొలగిస్తారు.

≫ సభ్యులపై వచ్చిన ఆరోపణలను విచారణ నిమిత్తం రాష్ట్రపతి S.C పరిశీలనకు పంపుతారు. CJI-చే ఏర్పాటుచేసే మెంబర్లు కమిటీ సభ్యులు చేసిన సిఫారసులననుసరించి రాష్ట్రపతి నిర్ణయం తీసుకుంటారు.

≫ 319 అధికరణ — UPSC ఛైర్మన్ & సభ్యులు 6/65 సం॥లు కొనసాగుతారు.
JPSC సభ్యులు 6/62 సం॥లు కొనసాగుతారు.

≫ 320 అధికరణ — UPSC సభ్యుల విధులను గురించి పార్లమెంటు చట్టబద్ధంగా నిర్ణయాలు చేస్తుంది.

≫ 321 అధికరణ — ఈ కమీషన్లలో సభ్యులుగా చేసినవారు అనంతర కాలంలో ఎలాంటి ఉద్యోగాలు చేయరాదు.

≫ 322 అధికరణ — వీరి జీతభత్యాలను రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

* ICS ను IAS లుగా పేరుమార్చిన సంవత్సరం — 1947

≫ 323 అధికరణ - UPSC తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది. వారు దానిని సందర్భానుసారం పార్లమెంటు ముందుంచుతారు.

* UPSC ముఖ్య విధి: ఉద్యోగుల ఎంపిక ప్రక్రియను నిర్వహించడం.

* వయస్సుకు సంబంధించి, సర్వీసు నియమ నిబంధనలకు సంబంధించి, క్రమశిక్షణ, సర్వీసుల మార్పిడులు, శిక్షణ, పదోన్నతులు మొదలైన విషయాలపై ప్రభుత్వానికి సలహాలనిచ్చే విధిని కూడా నిర్వహిస్తుంది.

⇒ మాతృభాషలో [రాజ్యాంగంచే గుర్తించబడ్డ] సివిల్ సర్వీసెస్ పరీక్షలను రాసే అవకాశం కల్పించాలని సిఫారసు చేసిన కమిటీ: కొఠారి కమీషన్

⇒ సివిల్ సర్వీసెస్‌లో జనరల్ ఎస్సే పేపర్‌ను ప్రవేశపెట్టుటకు & ఇంటర్వ్యూ మార్కులను 250 నుండి 300కు పెంచాలని సిఫారసు చేసినది: సతీష్-చంద్ర కమిటీ

⇒ ప్రస్తుతం అమల్లో ఉన్న వయసుకు సంబంధించిన నియమ నిబంధనలలో మార్పులు సూచించినది: పి.సి. హోతా కమిటీ

⇒ వీరప్ప మొయిలీ నేతృత్వంలోని 2వ పరిపాలనా సంస్కరణల కమీషన్ సివిల్ సర్వీసులపై సమర్పించిన నివేదికలో చేసిన ముఖ్యమైన సిఫారసు:
— విలువలతో కూడిన నాణ్యమైన సర్వీసులను అందించడం

## SPSC:

⇒ ప్రస్తుత APPSC సభ్యుల సంఖ్య: 9+1

⇒ 315(1) అధికరణ - రాష్ట్రాల్లో PSC లను ఏర్పాటు చేస్తారు.

⇒ 316(1) అధికరణ - SPSC ఛైర్మన్ & సభ్యుల్ని గవర్నర్ నియమిస్తారు.

⇒ 317(1) అధికరణ - SPSC ఛైర్మన్ & సభ్యులను రాష్ట్రపతి UPSC ఛైర్మన్ & సభ్యులను తొలగించే పద్ధతిలోనే తొలగిస్తారు.

⇒ SPSC పదవీ విరమణానంతరం ఎలాంటి ప్రభుత్వోద్యోగాలు చేయరాదు. కానీ UPSC లో ఛైర్మన్‌గా & సభ్యులుగా పనిచేయవచ్చు.

⇒ పదవీ విరమణ వయస్సు 6 లేదా 62 సం॥లు.

⇒ భారత పార్లమెంటు రూపొందించే మార్గదర్శక సూత్రాలననుసరించి రాష్ట్ర శాసనసభ రాష్ట్రస్థాయిలో PSC యొక్క విధులలో మార్పులు చేయవచ్చు.

⇒ SPSC వార్షిక నివేదికను గవర్నర్‌కివ్వగా వారు దాన్ని శాసనసభ ముందుంచుతారు.

⇒ ఈ APPSC 1956లో ఏర్పడినప్పటికీ 1957 నుండి పనిచేయడం ప్రారంభించినది.

⇒ APPSC ప్రస్తుత ఛైర్మన్: Y. వెంకట్రామిరెడ్డి

⇒ SPSC ఛైర్మన్, సభ్యులను గవర్నర్ తాత్కాలికంగా సస్పెండ్ చేయవచ్చు.

# 7. ఎన్నికల సంఘం:

- భారత్‌లో 71.4 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు.
- చైనా – కేంద్రీకృత ప్రజాస్వామ్యం.
- ప్రజాప్రతినిధులను ఎన్నుకొనుటకు ఎన్నికల సంఘం నిర్ణీత కాలపరిధిలో ఎన్నికలు నిర్వహిస్తుంది.
- ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తితో పనిచేస్తుంది.
- 324 అధికరణ – భారత్‌లో ఎన్నికల సంఘం ఏర్పాటు
- ఎన్నికల సంఘం తన పని విధానానికి సంబంధించి ఎవరికీ ఎటువంటి నివేదికా సమర్పించదు.
- ప్రారంభంలో CEC ఏకసభ్య కమీషన్‌గా పనిచేసేది.
- 1989లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం దీనిని త్రిసభ్య కమీషన్‌గా మార్చింది.
- 1990లో V.P. సింగ్ ప్రభుత్వం తిరిగి ఏకసభ్య కమీషన్‌గా మార్చినది.
- 1993లో పి.వి. ప్రభుత్వం తిరిగి త్రిసభ్య కమీషన్‌గా మారుస్తూ ఉత్తర్వులు జారీచేసింది.
- త్రిసభ్య కమీషన్‌గా మార్చుటను నాటి CEC టి.ఎన్. శేషన్ S.Cలో సవాల్ చేస్తూ వ్యక్తిగత హోదాలో పిటీషన్ వేశారు.
- S.C తన మధ్యంతర ఉత్తర్వుల్లో ఎన్నికల సంఘం, కమీషన్‌గా వ్యవహరించేటప్పుడు ముగ్గురు సభ్యుల్లో ప్రధానాధికారి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నది.
- 1995లో S.C తన తుది తీర్పులో త్రిసభ్య కమీషన్ ఏర్పాటును సమర్థించినది.
- కమీషన్‌లో అభిప్రాయ భేదాలొచ్చినప్పుడు మెజార్టీ నిర్ణయమే చెల్లుతుందని తీర్పిచ్చింది.
- రాజ్యాంగంలోని ప్రధాన & ఇతర అధికారులు అనే అంశాన్ని పేర్కొనే విషయాన్ని S.C ఈ సందర్భంగా గుర్తించినది.
- CEC పదవీకాలం 6 లేదా 65 సం.లు. పదవీకాలం ముగియకముందే రాష్ట్రపతి వారిని తొలగించవచ్చు.
- అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలపై వారిని పదవినుండి తొలగించినప్పుడు CEC విషయంలో పార్లమెంటు 2/3 వంతు మెజార్టీతో ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించాలి. ఇతర అధికారులను తొలగించినప్పుడు CEC 'కొల్లీజియం'గా వ్యవహరిస్తారు.
- CEC (ప్రధానాధికారి) సూచనల మేరకు ఇద్దరు ఇతర అధికారులు మరియు రాష్ట్రాల్లోని అధికారులను తొలగిస్తారు.
- రాష్ట్రపతి కేంద్ర మంత్రి మండలి సలహాననుసరించి నిర్ణయాలు తీసుకుంటారు.

Ex: ఇటీవల ఎన్. గోపాలస్వామి మరొక అధికారి నవీన్‌చావ్లాను తొలగించాలని రాష్ట్రపతికి సిఫారసు చేయగా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ కేంద్ర మంత్రి మండలి సలహాను అనుసరించి గోపాలస్వామి సిఫారసును తిరస్కరించారు.

≫ ఎన్నికల అధికార్లను నియమించునప్పుడు ప్రధానంగా లా కమీషనల చేసిన వారు లేక సీనియర్ IAS లను నియమిస్తున్నారు.

≫ భారత మొదటి CEC – సుకుమార్ సేన్

≫ ఎక్కువకాలం CEC గా చేసినవారు – K.V.K. సుందరం

≫ అతితక్కువకాలం " " – డా॥ నాగేంద్రసింగ్

≫ తాత్కాలిక CEC గా చేసిన ఏకైక మహిళ – వి.యస్. రమాదేవి

≫ ప్రస్తుత ఎన్నికల అధికారులు: నవీన్ చావ్లా [ప్రధానాధికారి]
S.Y. ఖురేషీ [అధికారి]
V.S. సంపత్ [అధికారి]

≫ భారతలో ఎన్నికల సంస్కరణలను ప్రవేశపెట్టినవారు: టి.యస్. శేషన్

≫ ఓటరు ఐడెంటిటీ ప్రవేశపెట్టిన CEC : టి.యస్. శేషన్

≫ 'రామన్ మెగసెసె అవార్డు'ను పొందిన CEC లు: టి.యస్. శేషన్
జె.యమ్. లింగ్డో

≫ ఇటీవల భారత్‌లో పార్లమెంటు & శాసనసభ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి De-limitation కమిటీలో సభ్యులుగా చేసినవారు: B.B. టాండన్

≫ సాధారణ ఎన్నికల్లో నెగెటివ్ ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టటానికి అనుమతించాలని S.C.లో అఫిడవిట్‌ను దాఖలు చేసిన అధికారి: టి.ఎస్. కృష్ణమూర్తి

## ఎన్నికల యంత్రాంగం :–

* జాతీయ స్థాయిలో ప్రధాన & ఇద్దరు అధికారులతోపాటు 10 మంది హై-కార్యదర్శులు ఉంటారు.
* రాష్ట్రస్థాయిలో రాజ్యాంగబద్ధ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఎన్నికల అధికారుల్ని నియమించుకుంటుంది.
* జిల్లాస్థాయిలో కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా పనిచేస్తారు.
* నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వోద్యోగులు ఎన్నికల అధికారిగా పనిచేస్తారు.
* పోలింగ్ స్టేషన్ స్థాయిలో Presiding Officer ఎన్నికలను అధికారిగా వ్యవహరిస్తారు. [ప్రభుత్వోద్యోగులు ఈ అధికారిగా కొనసాగుతారు]
* ఢిల్లీలో 'నిర్వాచన్ సదన్' కేంద్ర ఎన్నికల కార్యాలయం.

I. కేంద్రస్థాయి ⇒ చైర్మన్ + ఇద్దరు సభ్యులు, 10 మంది పైగా కార్యదర్శులు



II. రాష్ట్రస్థాయి

III. కలెక్టర్ స్థాయి

IV. జోనల్ స్థాయి

V. నియోజకవర్గాలు

VI. పోలింగ్ స్టేషన్

ముఖ్య విధులు:

≫ రాజ్యాంగ ఎన్నికలన్నింటినీ నిర్వహిస్తుంది.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, పార్లమెంటు, శాసనసభ [శాసనపరిషత్ + శాసనసభ]

≫ సాధారణ, మధ్యంతర ముందస్తు, ఉప ఎన్నికలన్నింటినీ నిర్వహిస్తుంది.

≫ ఓటరు లిస్టులను రూపొందిస్తుంది.

≫ ఓటరు గుర్తింపు కార్డులను మంజూరు చేస్తుంది.

≫ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తుంది.

≫ ఎన్నికల కోడ్ (ప్రవర్తనా నియమావళి) ని రూపొందిస్తుంది.

≫ రాజకీయ పార్టీలకు గుర్తింపునిస్తుంది.

≫ వారిచే అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ, Scrutiny (పరిశీలన), అనర్హులను తిరస్కరించుటు తుది జాబితాను విడుదల చేయడం. అనగా అభ్యర్థుల ఉపసంహరణ తర్వాత తుది జాబితాను ప్రకటిస్తుంది.

≫ పోటీచేయు అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తుంది.

≫ ~~కమీషన్ అనుమతితోనే~~ సభలు, సమావేశాలు నిర్వహించాలి.

≫ ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని పార్లమెంటు రూపొందించగా ఎన్నికల సంఘం ఆచరిస్తుంది.

≫ ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థి రిటర్నింగ్ అధికారి ముందు అఫిడవిట్‌ను దాఖలుచేసి ప్రమాణం చేయాలి.

≫ పోటీచేయు అభ్యర్థులు ఎన్నికల వ్యయానికి సంబంధించిన ఖర్చులు, ఖాతాల ఆడిట్ నివేదికను ఎన్నికలు వెలుగడిన 15 రోజుల్లోగా కమీషన్‌కు సమర్పించాలి.

≫ వ్యయాన్ని గురించి కమీషన్‌కు నివేదిక సమర్పించని అభ్యర్థులను అనర్హులుగా ప్రకటిస్తారు.

≫ ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తుల ఓటుహక్కు, పోటీచేయు హక్కును ఎన్నికల సంఘం రద్దు చేయవచ్చు.

≫ 329 అధికరణ - ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఆ ఎన్నికలు ముగిసే వరకు కమీషన్ న్యాయబద్ధమైన సంస్థగా పనిచేస్తుంది.

≫ ఎన్నికల సందర్భంగా 'కోడ్' ను ధిక్కరించిన అధికార్లపై చర్య తీసుకోవచ్చు.

≫ ఎన్నికల పరిశీలకుల్ని నియమించి వారి నివేదిక అనుసరించి నిర్ణయాలు తీసుకుంటుంది.

≫ 1988లో సవరించబడ్డ ప్రజాప్రాతినిధ్య చట్టాన్ననుసరించి ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డవార్ని ఎన్నికల బరినుండి బహిష్కరించవచ్చు.

≫ ఎన్నికల్లో అవకతవకలు జరిగినప్పుడు వాటిని నిలిపివేయడం లేక రీపోలింగ్ నిర్వహించడం లేదా ఎన్నికలు రద్దుచేసి మళ్ళీ ఎన్నికలు నిర్వహించడం వంటి అధికారాలు కలిగి ఉంటుంది.

≫ ప్రచార తేదీలను, నిషేధాజ్ఞలను, మద్యం షాపులు వంటి వాటపై అంతిమనిర్ణయం CECకు కలదు.

≫ ఎన్నికల్లో ఓట్లను ఎక్కువ గెలిచిన అభ్యర్థులకు గెలుపు పత్రాలను జారీచేస్తుంది.

≫ 103 అధికరణ - CEC సూచనను అనుసరించి రాష్ట్రపతి పార్లమెంటు సభ్యులను అనర్హులుగా ప్రకటిస్తారు.

≫ రాష్ట్రపతి పాలనను పొడిగించాలంటే ఆ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించుటకు సాధ్యం కాదని CEC కమీషన్ ధ్రువీకరించాలి.

## రాష్ట్ర ఎన్నికల సంఘం:

≫ 1992లో రాజ్యాంగంలో చేర్చబడ్డ 73,74 రాజ్యాంగ సవరణలను అనుసరించి రాష్ట్రాలలో ప్రత్యేక ఎన్నికల సంఘాలను ఏర్పాటు చేశారు.

≫ 243[K] & 243[Z-A] అధికరణాలు - రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.

≫ రాష్ట్ర కమీషనర్ను గవర్నర్ నియమిస్తారు.

≫ రాష్ట్ర కమీషనర్ పదవీకాలం 6 లేదా 62 సం॥లు.

~~≫ రాష్ట్ర కమీషనర్ తన రాజీనామాను~~ గవర్నర్కు సమర్పిస్తారు.

≫ రాష్ట్ర కమీషనర్ను రాష్ట్ర H.C న్యాయమూర్తులను తొలగించే పద్ధతిలోనే రాష్ట్రపతి తొలగిస్తారు.

≫ పంచాయితీరాజ్ సంస్థలకు సంబంధించిన, పట్టణ & నగరపాలక సంస్థలకు సంబంధించిన అనగా స్థానిక సంస్థల ఎన్నికలను ఈ కమీషన్ నిర్వహిస్తుంది.

≫ 1994లో APలో మొదటిసారిగా కమీషన్ను ఏర్పాటు చేశారు.

≫ మొదటి ప్రధానాధికారి: కాశీ పాండ్యన్

≫ ప్రస్తుత రాష్ట్ర ఎన్నికల కమీషనర్: రమాకాంత్ రెడ్డి.

* కేంద్ర ఎన్నికల కమీషన్కు సంబంధించి మన రాష్ట్ర అధికారిగా వ్యవహరిస్తున్నారు

— వి. వి. సుబ్బారావు

## భారతదేశంలో ఎన్నికల సంస్కరణలు:

» భారత్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న ఎన్నికల పద్ధతిని "సాపేక్ష మెజార్టీ పద్ధతి", "సాధారణ మెజార్టీ పద్ధతి" అని అంటారు. 148

» ప్రస్తుత పద్ధతిని "First past Post ఎన్నికల పద్ధతి" గా పేర్కొంటారు.

» 325 అధికరణ — కుల, మత, వర్గ, వర్ణ, స్త్రీ పురుష, జాతి, జన్మస్థానాలను, తేడాలను ఆధారంగా ఏ వ్యక్తికీ ఓటుహక్కు నిరాకరించరాదు.

» 326 అధికరణ:- సార్వత్రిక వయోజన ఓటుహక్కును కల్పించారు.

» 1988లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 61వ సవరణ ద్వారా ఓటింగ్ వయోపరిమితిని 21 సం.ల నుండి 18 సం.లకు తగ్గించారు.

» 1950 & 1951 ప్రజాప్రాతినిధ్య చట్టాలననుసరించి భారత్‌లో సాధారణ ఎన్నికలు జరుగుతున్నాయి.

» 327 అధికరణ — పార్లమెంటుతోపాటు శాసనసభ ఎన్నికల చట్టాలను కూడా పార్లమెంటే రూపొందిస్తుంది.

» 328 అధికరణ — పార్లమెంటు శాసనసభకు సంబంధించిన ఎన్నికల చట్టాలను రూపొందించని సందర్భంలో ఆ రాష్ట్ర శాసనసభ రూపొందించొచ్చు.

» 329 అధికరణ — ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత న్యాయస్థానాలు కూడా జోక్యం చేసుకోరాదు.

» 2002లో S.C ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత రాజ్యాంగ ధిక్కరణకు పాల్పడిన అంశాలుంటే తప్ప సాధారణ ప్రక్రియలో జోక్యం చేసుకోరాదని తీర్పిచ్చినది.

» 1997 నుండి ఒక అభ్యర్థి రెండు కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేయకుండా నిబంధనలు విధించారు.

» జస్టిస్. బి.పి. జీవన్‌రెడ్డి నేతృత్వంలోని లా కమీషన్ సూచనల మేరకు స్వతంత్ర అభ్యర్థులు మరణించినపుడు ఎన్నికలు వాయిదా వేయకుండా యథావిధిగా నిర్వహిస్తున్నారు.

» గుర్తింపు పొందిన రాజకీయపార్టీ అభ్యర్థి మరణించినప్పుడు వారం రోజుల సమయాన్ని కేటాయించి ప్రత్యామ్నాయ అభ్యర్థుల పేర్లను సూచించుటకు అవకాశం కల్పించి ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

» 1996 నుండి ఎన్నికల సంఘం ఎన్నికల పరిశీలకులను నియమిస్తున్నది.

» 1990లో V.P. సింగ్ ప్రభుత్వం దినేష్ గోస్వామి నేతృత్వంలో ఎన్నికల సంస్కరణల కోసం ఒక కమిటీని నియమించినది.

» గోస్వామి కమిటీ ఎన్నికలయందు EVMలను వినియోగించాలని సూచించినది.

» దామాషా ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించినది.

» ప్రధాని నేతృత్వంలోని కమిటీ సూచనలమేరకు ఎన్నికల ప్రధాన & ఇతర అధికార్లను నియమించాలని సూచించినది.

» ఎన్నికల్లో పోటీ-చేయు అభ్యర్థుల డిపాజిట్లను పెట్టడం ద్వారా ఆషామాషీ అభ్యర్థుల్ని తగ్గించవచ్చని సూచించినది — జీవన రెడ్డి ~~కమిటీ~~ కమిషన్

» రాజకీయ నాయకులకు నేరస్థులకు మధ్యగల సంబంధాలు నేరమయ రాజకీయాలపై అధ్యయనం చేసిన కమిటీ — N.N. వోహ్రా కమిటీ

» నేరమయ రాజకీయాలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నియమించిన కమిటీ
— వోవోనే కమిటీ

» 1962 వరకు మనదేశంలో ద్విసభ్య నియోజక వర్గాలుండగా 1962 నుండి ఏకసభ్య నియోజకవర్గాలనేర్పాటు చేశారు.

» 2003 నుండి సైన్యంలో పనిచేసేవారికి Proxy Voting, అనగా వారి తరఫున ఇతరులు ఓటు వేయుటకు అవకాశమిచ్చారు.

» 1997 నుండి 2 సం॥లు అంతకంటే పైబడిన శిక్ష విధించబడ్డ వ్యక్తులు ఎన్నికల్లో పోటీ-చేయుటకు అనర్హులుగా నిర్ణయించారు.

» 1999 లో ఇంద్రజిత్ గుప్తా కమిటీ ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలని సూచించినది.

» రాజకీయ పార్టీలకు Corporate సంస్థలు, ప్రైవేటు కంపెనీలు 10 వేలకు పైబడి చందా ఇచ్చినచో అది చెక్కురూపంలో అందించాలని గుప్తాకమిటీ సూచించినది.

» పారిశ్రామిక వర్గాలు & కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే పద్ధతులను నిషేధించాలని సూచించిన కమిటీ — కె.సంతానం కమిటీ

» ఎన్నికలు ప్రకటించగానే కేంద్ర, రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను రద్దు-చేయాలని మరియు వయోజన ఓటు పరిమితిని తగ్గించాలని 1974 లో సూచించినది
— తార్కుండే కమిటీ

» పార్లమెంటు, విధానసభల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలని సూచించినది
— రాజ్యాంగ పునః సమీక్షా కమిషన్

» ఓటరు గుర్తింపు కార్డు లేకారణంగా ఒక వ్యక్తికి ఓటును నిరాకరించరాదని ఇటీవల తీర్పు ఇచ్చిన కోర్టు — అలహాబాద్ హైకోర్టు

» రాజకీయ పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యం నెలకొనడం కోసం సంస్థాగత ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశాలు జారీచేసిన ఎన్నికల అధికారి — T.S. కృష్ణమూర్తి 150

» ఒక పార్టీ సంస్థాగత ఎన్నికల్లో 30% సీట్లను మహిళలకు కేటాయించాలని సూచించినది ~~కమిటీ~~ — జీవనరెడ్డి కమీషన్

# రాజకీయ పార్టీలు

» తామంతా అంగీకరించిన కొన్ని నియమాల ఆధారంగా జాతీయ ప్రయోజనాలను సాధించుటకు సమిష్టిగా కృషిచేసే వ్యక్తుల సముదాయమే 'రాజకీయ పార్టీ'.

— ఎడ్మండ్ బర్క్

» తామంతా అంగీకరించిన కొన్ని సూత్రాల ఆధారంగా రాజ్యాంగ పద్ధతులలో అధికారం చేపట్టుటకు కృషిచేసే వ్యక్తుల సముదాయమే రాజకీయ పార్టీ.

— R.M. మెకైవర్

» భారతదేశంలో బహుళ రాజకీయ పార్టీ వ్యవస్థ అమల్లో ఉన్నది.

» మనదేశంలోని రాజకీయ పార్టీలు రాజ్యాంగబద్ధమైనవి కావు. ఎన్నికల సంఘంచే చట్టబద్ధంగా గుర్తింపు పొందినవి.

» మనదేశ రాజకీయ పార్టీలను 2 రకాలుగా వర్గీకరించవచ్చును.

I. జాతీయ పార్టీలు:

— ప్రస్తుతం భారత్‌లో గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు '6'.

— జాతీయ పార్టీగా గుర్తింపు పొందుటకు కావలసిన అర్హతలను ఎన్నికల సంఘం నిర్ణయిస్తుంది.

| సంఖ్య | పార్టీ పేరు | స్థాపించిన సం. | అధ్యక్షులు/కార్యదర్శి | గుర్తు |
|---|---|---|---|---|
| 1. | భారత జాతీయ కాంగ్రెస్ | 1885 | సోనియాగాంధీ | హస్తం |
| 2. | భారత కమ్యూనిస్టు పార్టీ (CPI) | 1925 | A.B. బర్ధన్ | కంకి కొడవలి |
| 3. | CPI (మార్క్సిస్టు) | 1964 | ప్రకాశ్ కారత్ | సుత్తి కొడవలి నక్షత్రం |
| 4. | భారతీయ జనతా పార్టీ | 1980 | నితిన్ గడ్కరీ | కమలం |
| 5. | బహుజన్ సమాజ్ పార్టీ | 1985 | మాయావతి | ఏనుగు |
| 6. | నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ | 1998 | శరద్ పవార్ | [illegible] గడియారం |

జాతీయ పార్టీగా గుర్తింపు పొందుటకు కావల్సిన అర్హతలు:

- లోకసభ ఎన్నికల్లో పోలై చెల్లిన ఓట్లలో 1/6 వంతు ఓట్లను పొందిన పార్టీ. [లేదా]
- కనీసం 4 రాష్ట్రాలలో ప్రాంతీయపార్టీగా గుర్తింపు పొందిన పార్టీ. [లేదా]
- లోకసభ మొత్తం స్థానాల్లో కనీసం 2% సీట్లు అనగా 11 స్థానాలను 3 రాష్ట్రాలలో గెలుపొంది ఉండాలి. [లేదా]
- కనీసం 3 రాష్ట్రాలలో 20% లోకసభ స్థానాలకు పోటీచేసి 25% ఓట్లు పొందాలి.

* ఇటీవల జాతీయపార్టీ హోదాను కోల్పోయిన పార్టీ : జనతాపార్టీ
* ఒక పార్టీ పై నిబంధనలలో ఏ ఒక్కదానిని ఉల్లంఘించినపుడు వెంటనే పార్టీగుర్తింపు రద్దుచేయరు అనగా మరొక ఎన్నికల వరకు అవకాశం కల్పిస్తారు.

## II. ప్రాంతీయ పార్టీలు

- భారత్‌లో ప్రస్తుతం గుర్తింపు పొందిన ప్రాంతీయపార్టీలు 56 కలవు.
- మొదటగా ఏర్పడిన పార్టీ : DMK (తమిళనాడు)
- ప్రాంతీయ పార్టీ గుర్తింపుకు కావల్సిన అర్హతలు:
  * శాసనసభ ఎన్నికల్లో పోలై చెల్లిన ఓట్లలో 1/6 వంతు ఓట్లను పొందాలి. [లేదా]
  * ప్రతి 25 లోకసభ స్థానాలకు ఒక స్థానాన్ని గెలుపొందాలి. [లేదా]
  * కనీసం 3% శాసనసభ స్థానాలను గెలుపొందాలి. [లేదా]
  * 2% ఓట్లను & 2 సీట్లను గెలుపొందాలి. [లేదా]
  * 20% లోకసభ స్థానాలకు పోటీచేసి 25% ఓట్లను పొందాలి

| సంఖ్య | పార్టీ పేరు | రాష్ట్రము | అధిపతి |
|---|---|---|---|
| 1. | DMK | తమిళనాడు | కరుణానిధి |
| 2. | అన్నా డీఎంకే | " | జయలలిత |
| 3. | MDMK ↓ మరుమలర్చి | " | వై. గోపాలస్వామి |
| 4. | PMK | " | డా॥ రామదాస్ |
| 5. | కేరళ కాంగ్రెస్ | కేరళ | జోసెఫ్ |
| 6. | శివసేన | మహారాష్ట్ర | ఉద్ధవ్‌థాక్రే |
| 7. | జనతాదళ్ secular | కర్ణాటక | దేవెగౌడ |
| 8. | మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన | మహారాష్ట్ర | రాజ్‌థాక్రే |
| 9. | శిరోమణి అకాలీదళ్ | పంజాబ్ | ప్రకాశ్‌సింగ్ బాదల్ |
| 10. | ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ | హర్యానా | ఓంప్రకాశ్ చౌతాలా |

| | | | |
|---|---|---|---|
| 10. | నేషనల్ కాన్ఫరెన్స్ | J&K | ఫరూక్ అబ్దుల్లా |
| 11. | సమాజ్‌వాద్ పార్టీ | UP | ములాయం సింగ్ యాదవ్ |
| 12. | జార్ఖండ్ ముక్తి మోర్చా | జార్ఖండ్ | శిబుసోరేన్ |
| 13. | జనతాదళ్ యునైటెడ్ | బీహార్ | శరద్ యాదవ్ |
| 14. | రాష్ట్రీయ జనతాదళ్ | బీహార్ | లాలూప్రసాద యాదవ్ |
| 15. | బిజూ జనతాదళ్ | ఒడిశా | నవీన్ పట్నాయక్ |
| 16. | తృణమూల్ కాంగ్రెస్ | ప. బెంగాల్ | మమతా బెనర్జీ |
| 17. | అస్సాం గణ పరిషత్ | అస్సాం | బృందావన్ గోస్వామి |

156

## అంతర్ రాష్ట్ర కౌన్సిల్

[263 అధికరణ]

» దీనికి ప్రధాని అధ్యక్షులు.
» కౌన్సిల్ సం|| 2 సార్లు సమావేశమవుతుంది.
» కేంద్ర క్యాబినెట్‌లోని 6గురు మంత్రులు దీనిలో సభ్యులుగా ఉంటారు.
» అన్ని రాష్ట్రాల CMలు & కేంద్రపాలిత ప్రాంతాల పాలకులు కూడా దీనిలో సభ్యులు.
» ఇది ఒక సలహామండలి మాత్రమే.
» 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వకాలంలో మొదటిసారిగా ఈ కౌన్సిల్‌ను ఏర్పాటుచేశారు.
» కౌన్సిల్ నేటివరకు 10 సమావేశాలను నిర్వహించింది.
» NDA హయాంలో జార్జి ఫెర్నాండెజ్ నేతృత్వంలో 356 అధికరణాలను, రాజ్యాంగంలోను తీసుకురావల్సిన మార్పుల్ని గూర్చి ఒక సబ్ కమిటీ ఏర్పడి పనిచేసింది.
» మన్మోహన సింగ్ ప్రభుత్వకాలంలో శివరాజ్‌పాటిల్ నేతృత్వంలో ఏర్పడ్డ సబ్-కమిటీ కేంద్ర, రాష్ట్రాలకు సహకారాలక్షైను నెలకొల్పడంపై కొన్ని సూచనలు చేసింది.

ముఖ్యవిధులు:

* కేంద్ర, రాష్ట్రాల మధ్య సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించడం;
* [illegible] రాష్ట్రాల మధ్య సమస్యలను సామరస్యంగా పరిష్కరించడం;
* SC, STల అభ్యున్నతికై కేంద్ర, రాష్ట్రాలలో సమన్వయం నెలకొల్పడం.

## పరిపాలనా ట్రిబ్యునళ్ళు:

» 1976లో ఇందిరాగాంధీ హయాంలో 42వ సవరణ ద్వారా వీటిని రాజ్యాంగంలో చేర్చారు.

» 14(ఎ) భాగాన్ని; 323(ఎ), 323(బి) అధికరణాలను రాజ్యాంగంలో చేర్చడం ద్వారా వీటి ఏర్పాటుకు అవకాశం కల్పించారు.

» 1985లో రాజీవ్‌గాంధీ హయాంలో వీటిని ఏర్పాటు చేశారు.

» ఈ ట్రిబ్యునళ్ళను ఫ్రాన్స్‌లో అమల్లోవున్న పరిపాలనా న్యాయస్థానాల వంటివని చెప్పొచ్చు.

» కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సర్వీసుల నియమ, నిబంధనలు, Promotions, క్రమశిక్షణా చర్యలు, సస్పెన్షన్ మొదలైన అంశాలపై సమస్యల్ని ఈ ట్రిబ్యునల్స్ విచారిస్తాయి.

» మనదేశంలో మొత్తం 17 కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు.
వీటి ప్రధాన కేంద్రం : ఢిల్లీ

» దేశంలో ఏర్పాటు చేసిన కేంద్రాలు ఆయా రాష్ట్రాల్లోని H.C ల ప్రాంగణాల్లోనే ఏర్పడ్డాయి.

» UP & రాజస్థాన్‌ల కేంద్రాలను వాటి రాజధానుల్లో ఏర్పాటు చేశారు.

» ఒక ఛైర్మన్, 16 మంది వైస్ ఛైర్మన్లు & 46 మంది సభ్యులు ఉంటారు.

» రాష్ట్రపతి ఛైర్మన్ & వైస్-ఛైర్మన్లను నియమిస్తారు.

» ప్రధాని ఎ అధ్యక్షతన ఉండే కమిటీ సూచనమేరకు వీరి నియామకం జరుగుతుంది.

» ఛైర్మన్, వైస్-ఛైర్మన్ల పదవీకాలం 5 లేదా 65 సం॥లు.
సభ్యుల పదవీకాలం 5 లేదా 62 సం॥లు.

» అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలపై రాష్ట్రపతి వీరిని తొలగిస్తారు.

» UPSC సభ్యుల్ని తొలగించిన పద్ధతి (S.C కమిటీ సలహాపై) లోనే రాష్ట్రపతి తొలగిస్తారు.

» ప్రభుత్వోద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో & కార్పొరేషన్లలో మరియు కంపెనీలలో పనిచేయు ఉద్యోగులకు సంబంధించిన అంశాలను ట్రిబ్యునల్ విచారిస్తుంది.

### విచారణా పరిధిలోకి రానివారు:

— S.C లో పనిచేసే సిబ్బంది.

— H.C " "

— పార్లమెంట్ కార్యాలయ సిబ్బంది.

— శాసనసభలో " "

* AP తో సహా 8 రాష్ట్రాల్లో రాష్ట్ర పరిపాలనా ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటుచేశారు.

* రాష్ట్ర పరిపాలనా ట్రిబ్యునల్స్‌లో పనిచేయు అధికారులు H.C న్యాయమూర్తికి కావల్సిన అర్హతలు కలిగి ఉండాలి. వీరిని రాష్ట్రపతి నియమిస్తారు. 152

* 323(b) అధికరణ – ప్రత్యేక సందర్భాల్లో ప్రత్యేక ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటుచేయవచ్చు.

Ex: Land Tribunal, విదేశీ ఎగుమతులు దిగుమతులకు సంబంధించిన పన్నుల ట్రిబ్యునల్స్.

* 1947లో L. చంద్రకుమార్ Vs భారత ప్రభుత్వం వ్యాజ్యంలో S.C, రాష్ట్రాల్లోని Tribunals ఇచ్చిన తీర్పులపై S.C లో మాత్రమే అప్పీలు చేయకుండా H.C లో కూడా అప్పీలు చేసుకునే అవకాశం కల్పించినది.

# రాజ్యాంగేతర, చట్టబద్ధేతర సంస్థలు

## I. ప్రణాళికా సంఘం:

» సామాజిక, ఆర్థిక ప్రణాళిక అనే అంశాలు ఉమ్మడి జాబితాలోనివి.

» 1946లో K.C. నియోగి నేతృత్వంలోని ప్రణాళికా అడ్వయిజరీ బోర్డు సలహా మేరకు దీన్ని ఏర్పాటు చేశారు.

» 1950లో కేంద్ర క్యాబినెట్ తీర్మానం ద్వారా వేరు దీన్ని ఏర్పాటు చేశారు.

» ఇది ఒక సలహామండలి మాత్రమే.

» ప్రధాని దీని అధ్యక్షులు.

CITY XEROX
1-10 237/A/1, Ashoknagar,
HYDERABAD 500 020.
Cell : 9704138226

» కేంద్ర కేబినెట్ ఉపాధ్యక్షుడిని నియమిస్తుంది.

» ఉపాధ్యక్షుడు దీనికి డీఫ్యాక్టో ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

» ఉపాధ్యక్షులకు కేంద్ర కేబినెట్ హోదాను కల్పించినందున కేబినెట్ సమావేశాల్లో పాల్గొనవచ్చు

» 4-7 వరకు పూర్తికాలపు సభ్యుల్ని కేంద్ర కేబినెట్ నియమించవచ్చు.

» సభ్యులకు రాష్ట్ర మంత్రి హోదాను కల్పిస్తారు.

» 1977 నుండి ప్రణాళిక & కేంద్ర ఆర్థికమంత్రులు దీనిలో Ex-officio సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

» సభ్యుల పదవీకాలం 5 yrs. కానీ కేంద్ర కేబినెట్ తొలగించవచ్చు.

» దీన్ని "ఆర్థిక కేబినెట్", "సూపర్ కేబినెట్", "సమాంతర కేబినెట్"*

» మొదటి అధ్యక్షులు – నెహ్రూ

» స్థాపించినప్పుడు ఉపాధ్యక్షులు – గుల్జారీలాల్ నందా

» ~~నిజమైన/Regular~~ ఉపాధ్యక్షుడిగా పనిచేసినది – V.T. కృష్ణమాచారి

» ప్రస్తుత ఉపాధ్యక్షులు – మాంటెక్ సింగ్ అహ్లూవాలియా [2 వసారి నిర్వహిస్తున్నారు]

» ~~1956~~ 1952లో ప్రణాళికా మూల్యాంకనం అనే విభాగం ఏర్పడింది.

» ప్రణాళికా సంఘానికి అనుబంధంగా మొత్తం 12 కమిషన్లు పనిచేస్తాయి.

» వీటిద్వారానే కమిషన సమాచారం సేకరిస్తుంది.

» ఈ కమిషన్ ప్ర. కార్యాలయం – యోజనభవన్
అధికార పత్రిక – యోజన

ముఖ్య విధులు:

>> దేశంలో సామాజిక, ఆర్థికాభివృద్ధికి అవసరమైన ప్రణాళికా ముసాయిదాను ఆమోదించడం. 153

>> ప్రణాళికా అమలుకు అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణపై సలహాలు సూచనలు చేయడం.

>> రాష్ట్రాలను సంప్రదించి వాటి ప్రాధాన్యతల ఆధారంగా లక్ష్యాల్లో మార్పులు చేయడం.

>> ప్రణాళికల సమర్థ అమలుకు అవసరమైన సూచనలు చేయడం.

>> ప్రణాళికల అమలులో ఏర్పడ్డ సమస్యల పరిష్కారాల్ని సూచించడం.

* P.C తన నివేదికను కేబినెట్‌కు సమర్పిస్తుంది.

* P.C రాష్ట్రాలకు ఎలాంటి ప్రాతినిధ్యం కల్పించదు.

* K. సంతానం లాంటివారు భారత్ సమాఖ్య విధానాన్ని కోరుకున్నప్పటికీ ఆచరణలో P.C వంటి సంస్థలవలన ఏక కేంద్ర విధానాన్ని ఆచరణాత్మకంగా అనుసరిస్తున్నదని వాదించారు.

## II. జాతీయాభివృద్ధి మండలి [NDC]:

>> 1952లో కేంద్ర కేబినెట్ తీర్మానం ద్వారా ఏర్పడింది.

>> భారత్‌లో పార్లమెంటు తర్వాత సామాజిక, ఆర్థికాభివృద్ధి విషయంలో అత్యున్నత విధాన నిర్ణయాత్మక మండలిగా వ్యవహరిస్తున్నది.

>> కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు & P.C కు మధ్యన సమన్వయం సమకూర్చే ఒక లింక్ సంస్థలా NDC పనిచేస్తుంది.

>> NDC, PC కు సలహాదారుగా వ్యవహరిస్తుంది.

>> NDC సం॥లో 2 సార్లు సమావేశమౌతుంది.

>> NDC & P.C కు [రెండింటికి] కార్యదర్శిగా ఒక్కరే వ్యవహరిస్తారు.

>> ప్రస్తుత కార్యదర్శి — రాజీవ్ రతన్ షా

నిర్మాణం:

— ఛైర్మన్: ప్రధాని

— కేంద్ర కేబినెట్ మంత్రులు

— అన్ని రాష్ట్రాల CM లు & కేంద్రపాలిత ప్రాంతాల పాలకులు సభ్యులు.

— P.C సభ్యులు కూడా NDC లో సభ్యులే.

CITY XEROX
1-10 237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## ముఖ్య విధులు:

» P.C చే రూపొందించి (ప్రణా) సమర్పించబడే ప్రణాళికా ముసాయిదాను కేంద్ర కేబినెట్ NDC ముందుంచుతుంది. NDC దాన్ని చర్చించి ఆమోదిస్తుంది.

» ప్రణాళికా ముసాయిదాలో మార్పులను సూచిస్తుంది.

» ప్రణాళికల అమలులో రాష్ట్రప్రభుత్వాల సహకారానికి కృషిచేస్తుంది.

» " ఎదురయ్యే సమస్యల పరిష్కారాలను సూచిస్తుంది.

» ఇది ఒక సలహా మండలి మాత్రమే.

## సర్కారియా కమీషన్ సూచనలు:

* NDC పేరును జాతీయ ఆర్థికాభివృద్ధి మండలిగా మార్చాలి.
* దీనికి రాజ్యాంగ గుర్తింపు కల్పించాలి.

## III. జాతీయ సమైక్యతా మండలి [NIC]:

» 1961లో నెహ్రూ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

» ప్రధాని దీనికి ఛైర్మన్.

» కేంద్ర కేబినెట్ మంత్రులు, అన్ని రాష్ట్రాల CMలు, UTల పాలకులు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాల ప్రతినిధులు; సినిమా, క్రీడలు వంటి రంగాల్లో ప్రఖ్యాతిగాంచిన వ్యక్తులు దీనిలో సభ్యులు.

» ఈ సభ్యుల్ని కేంద్రప్రభుత్వం నియమిస్తుంది.

» సం.కు 2 సార్లు సమావేశం కావచ్చు.

» జాతీయ సమైక్యతా, సమగ్రతకు అవసరమైన తీర్మానాలు చేస్తూ ఐక్యతపై ప్రజలలో ఒక అవగాహన కల్పించుటకు ప్రయత్నిస్తుంది. ప్రస్తుత సభ్యులు: 148

## IV. జాతీయ భద్రతా మండలి [NSC]:

» 1998 కార్గిల్ యుద్ధ సందర్భంగా వాజ్‌పేయి కాలంలో ఏర్పడింది.

» అధ్యక్షుడు ప్రధానమంత్రి, 8 మంది సభ్యులు.

» ప్రస్తుత సలహాదారుడు — శివశంకర మీనన్

» కేంద్ర కేబినెట్‌కి ఇది సలహాదారుగా వ్యవహరిస్తుంది.

» జాతీయ అంతర్గత, బహిర్గత భద్రతలకు విషయమై కేంద్ర కేబినెట్‌కు సలహాలివ్వడం దీని ప్రధాన కర్తవ్యం.

# మూడవ అధ్యాయం

## సమాజ వికాస ప్రయోగం:

### సామాజిక అభివృద్ధి పథకం:-

» 1952లో CDP ని ప్రవేశపెట్టారు.

» అమెరికాలో అమల్లోవున్న Block వ్యవస్థను మనం అభివృద్ధికి నమూనాగా ఎంపిక చేసుకున్నాం.

» వి.టి. కృష్ణమాచారి సూచన మేరకు ఈ పథకాన్ని రూపొందించారు.

» అమెరికాకు చెందిన 'ఫోర్డ్ ఫౌండేషన్' ఈ పథకం అమలుకు ఆర్థిక సహాయమందించింది.

» ఈ పథకాన్ని ప్రారంభంలో దేశంలోని 50 జిల్లాల్లోగల 55 బ్లాకులయందు ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.

» CDP ద్వారా వ్యవసాయం, నీటిపారుదల, రోడ్ల రవాణా, ప్రాథమిక విద్య, ఆరోగ్యం, చిన్నతరహా కుటీర పరిశ్రమల వంటి అంశాలలో అభివృద్ధిపై కేంద్రీకరణ చేశారు.

» 1953లో NESS [National Extensive Service Scheme] CDP ని దేశవ్యాప్త అమలుకు ఈ పథకం ఉద్దేశించబడినది.

» ఈ పథక అభివృద్ధి విషయంలో అధికారుల వ్యవస్థయందు ఒక క్రమానుగత శ్రేణి విధానాన్ని ప్రవేశపెట్టారు.

» ఈ పథకం ఆచరణలో ఆశించిన లక్ష్యాలను సాధించనప్పటికీ అభివృద్ధిపై ప్రజలు దృష్టి సారించుటకు తోడ్పడిందని చెప్పవచ్చు.

### శ్రీనికేతన్ ప్రయోగం:-

» 1921లో రవీంద్రుడు ఈ ప్రయోగం ప్రారంభించారు.

* 'ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి' అనే అంశానికి వీరు ప్రాధాన్యమిచ్చారు. వ్యవసాయం, చేనేత పరిశ్రమ, విద్య మొదలైన అంశాలపై శిక్షణ ఇచ్చారు.

### మార్తాండం ప్రయోగం:-

» ఈ కన్యాకుమారి జిల్లా (తమిళనాడు) 'మార్తాండం' అను ప్రాంతంలో బ్రిటిష్ అధికారులు స్పెన్సర్ & హాచ్‌ల నేతృత్వంలో 70 గ్రామాలను ఎంపిక చేసుకొని ఈ ప్రయోగం చేశారు.

» YMCA సహకారంతో [Young Men's Christian Asso] గ్రామీణ ప్రాంతాల్లో జీవనంలో కీలక పాత్ర పోషించే వరకాలాంశాలపై శిక్షణ ఇస్తూ తద్వారా ప్రజల్లో అభివృద్ధిపై స్పృహను కలిగించే ప్రయత్నం చేశారు.

### ఇటావా ప్రయోగం:-

» UPలోని లావాథక్ జిల్లా కలెక్టర్ ఆల్బర్ట్ మేయర్ 70 గ్రామాలను ఎంపిక చేసుకొని ప్రయోగం చేశారు.

» గ్రామీణ ప్రాంతాల్లోని చదువుకున్న యువతను సమీకరించి చిన్నతరహా కుటీర పరిశ్రమలు, వ్యవసాయం, కోళ్ల పెంపకం వంటి అంశాలపై శిక్షణ ఇప్పించి

ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయించారు.

**నీలోకెరె ప్రయోగం :-**

» హర్యానాలోని కర్నాల్ జిల్లాయందుగల నీలోకెరి ప్రాంతంలో దేశ విభజన కాలంలో అనేకమంది కాందిశీకులు తలదాచుకున్నారు.

» S.K. డే నేతృత్వంలోని స్వయం సమృద్ధి సాధించుటకు వ్యవసాయ పనిముట్ల తయారీ, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, చేతివృత్తులు మొదలైన అంశాలపై శిక్షణనిచ్చారు.

**బరోడా ప్రయోగం :-**

» బరోడా సంస్థాన దివానుగా చేసిన V.T. కృష్ణమాచారి ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు.

» గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపరచుట, విద్యను బోధించుట, ఆరోగ్య వసతులను పెంపొందించడం, వ్యవసాయం, కుటీర పరిశ్రమలపై అవగాహన కల్పించడం.

**సేవాగ్రామ్ :-**

» వార్ధా [మహారాష్ట్ర] లో మహాత్మాగాంధీ దీన్ని ప్రారంభించారు.

» ప్రాథమిక విద్య [Basic Education], మతసామరస్యం, సత్యాగ్రహం, సర్వోదయ, మొదలైన అంశాలపై శిక్షణతో పాటు స్వయం సేవ, చేనేత పరిశ్రమలపై కూడా అవగాహన కల్పించారు.

» జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య వినోబా భావే ఇక్కడనే శిక్షణ పొందారు.

**బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ :-**

» 1957లో ఈ కమిటీ ఏర్పడింది.

» NDC సూచనల తీర్మానాన్ననుసరించి PC దీన్ని ఏర్పాటు చేసింది.

» 1957 చివర్లో ఈ కమిటీ నివేదికను సమర్పించినది.

» 1958లో ఈ కమిటీ హైదరాబాద్‌లో పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పాటుపై ఒక నిర్ణయాత్మక ప్రకటన చేసింది.

» 1958లో NDC కమిటీ నివేదికను ఆమోదించినది.

**సూచనలు:**

— ప్రభుత్వ అభివృద్ధి పథకాలు సమర్థంగా అమలవ్వాలంటే అభివృద్ధిలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలి.

— ప్రజలకు భాగస్వామ్యం కల్పించుటకు పంచాయితీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి.

— దేశంలో మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ నెలకొల్పాలి.

* జిల్లా పరిషత్
* తాలూకా/పంచాయితీ సమితి
* గ్రామ పంచాయితీ

— స్థానిక సంస్థలకు ప్రతి 5 సం||లకు ఒకసారి నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి.

— ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై కాకుండా స్వతంత్ర ప్రాతిపదికపై జరగాలి.

— దిగువ స్థాయిలో మినహాయించి మొత్తమ్మీద, ఉన్నతస్థాయిలో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి.

- స్థానిక సంస్థలు సమర్థంగా పనిచేయుటకు తగిన అధికారాలు కల్పించాలి.
- స్థానిక సంస్థలకు తగిన ఆర్థిక వనరులను సమకూర్చాలి. 155
- భవిష్యత్‌లో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానిక సంస్థలద్వారానే నిర్వహించాలి.
- స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టర్ కీలకపాత్ర పోషించాలి.

** 1959 లో అక్టోబర్ 2 న రాజస్థాన్‌లోని నాగోర్ జిల్లాలో నెహ్రూ స్థానిక స్వపరిపాలనా సంస్థలను ప్రారంభించారు. నెహ్రూ మాటల్లో....

"నేడు ప్రారంభించబడుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతినిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తూ భవిష్యత్ నాయకత్వానికి ఓ పాఠశాలలుగా తోడ్పడతాయి".

>> 1959 నవంబర్ 1 న AP లోని రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో స్థానిక సంస్థలకు ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి శ్రీకారం చుట్టారు.

>> AP లో పంచాయితీరాజ్ సంస్థల్ని ప్రారంభించిన 2వ జిల్లా : శ్రీకాకుళం

## భారతదేశంలో స్థానిక స్వపరిపాలనా సంస్థల అభివృద్ధి :

>> ప్రాచీనకాలంనుండి మనదేశంలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు కలవు.

>> 'పంచాస్' అను 5గురు సభ్యులతో కూడిన మండలి గ్రామీణ ప్రాంతాల ఆలనా పాలనలో కీలకపాత్ర పోషించాయి. ఇదే, కాలగతిలో 'పంచాయితీ' గా ఏర్పడింది.

>> గ్రీకు నగర రాజ్యాల్లో ఏర్పడ్డ 'జెరంటోక్రసి [వృద్ధుల స్వామ్యం]' తో మన పంచాయితీలను పోల్చవచ్చు.

>> చార్లెస్ మెట్‌కాఫ్ మనదేశంలోని స్థానిక సంస్థలను 'Little Republics' గా వర్ణించారు.

>> ఆర్యుల కాలంలో నెలకొల్పబడ్డ 'సభ' & 'సమితి' స్థానిక స్వపరిపాలనలో కీలకపాత్ర పోషించాయి.

>> కౌటిల్యుని అర్థశాస్త్రంలో గ్రామీణప్రాంతాల పరిపాలనలో 'గ్రామణి' అనే అధికారి ముఖ్యపాత్ర పోషించేవారని చెప్పబడింది.

>> 10 గ్రామాల పాలనను పరిశీలించే అధికారి 'దశగ్రామణి'.

>> 'ధర్మస్థీయ' (Civil courts), 'కంటకశోధన (Criminal courts)' లు స్థానిక న్యాయస్థానాలు.

>> దక్షిణ భారతదేశంలో స్థానిక స్వపరిపాలనా సంస్థల నిర్వహణకు ప్రసిద్ధి చెందినవారు — చోళులు

>> చోళుల కాలంలో కుండలను బ్యాలెట్ బాక్సులుగా తాటాకులపై గుర్తులను వేస్తూ బ్యాలెట్ పత్రాలుగా వినియోగించినట్లు చారిత్రకాధారాలు తెలుపు.

>> స్థానిక సంస్థల ప్రతినిధుల్ని ఎన్నుకునే పద్ధతి చోళుల కాలంలో అమల్లో ఉన్నది.

>> మెగస్తనీస్ 'ఇండికా' గ్రంథంలో పాటలీపుత్ర నగర పరిపాలన 'నాగరిక్' అనే అధికారి నేతృత్వంలోని 30 మంది సభ్యుల మండలిగా నిర్వహించినట్లు ఉన్నది.

మధ్యయుగంలో:

>> మధ్యయుగంలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు నిర్లక్ష్యం చేయబడ్డాయి.

>> 'కొత్వాల్' అనే అధికారి శాంతిభద్రతల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తూ శిస్తువసూలుకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చారు.

>> షేర్‌షా కాలంలో ప్రాంతీయ పరిపాలనపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ స్థానిక స్వపరిపాలనపై ఎలాంటి శ్రద్ధ వహించలేదు.

బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో:

>> 1687లో మద్రాసులో మొదటి మున్సిపల్ సంస్థను నిర్మించారు.

>> 1726లో బొంబాయి, మద్రాసు, కలకత్తాల యందు పూర్తిస్థాయి పురపాలక సంస్థలనేర్పాటు చేశారు.

>> 1870లో లార్డ్ మేయో ప్రవేశపెట్టిన తీర్మానం స్థానిక సంస్థల అభివృద్ధికి అధికారికంగా ప్రభుత్వం చేసిన ప్రయత్నంగా చెప్పవచ్చు.

>> చార్టర్ చట్టం 1813 ద్వారా స్థానిక సంస్థల్లో పన్నులు విధించే అవకాశం కల్పించబడ్డప్పటికీ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించలేదు.

రిప్పన్ తీర్మానం:

>> 1882లో లార్డ్ రిప్పన్ స్థానిక సంస్థల అభివృద్ధిపై తీర్మానం ప్రవేశపెట్టారు.

>> రిప్పన్ తీర్మానం స్థానిక స్వపరిపాలనా సంస్థల పాలిట "మాగ్నా కార్టా" వంటిదిగా చెప్తుంటారు.

>> రిప్పన్ మనదేశంలో "స్థానిక స్వపరిపాలనా సంస్థల పితామహుడు"

>> రిప్పన్ మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థకు నమూనాను ప్రవేశపెట్టారు.

>> భారత్‌లో నేటికీ కొద్దిపాటి మార్పులతో అదే నమూనా అమల్లో ఉన్నది.

1. జిల్లాబోర్డు
2. తాలూకా బోర్డు
3. గ్రామ పంచాయితీ

రాయల్ కమీషన్ తీర్మానం:

>> 1907లో చార్లెస్ హాబ్‌హౌజ్ నేతృత్వంలోని రాయల్ కమీషన్ స్థానిక స్వపరిపాలనా సంస్థల ప్రతినిధులు ప్రజలచే ఎన్నుకోవడం ద్వారా మాత్రమే అధికారం చేపట్టాలి.

>> 1909లో ప్రవేశపెట్టిన మింటో-మార్లే సంస్కరణల ద్వారా, తదనంతరం స్థానిక సంస్థల ప్రతినిధులనెన్నుకునే పద్ధతిని ప్రవేశపెట్టారు.

>> 1919లో మాంటేగు-చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల ద్వారా ప్రవేశపెట్టిన ద్వంద్వ ప్రభుత్వ విధానంలో స్థానిక సంస్థల్ని Transferred జాబితాలో పొందుపరిచి వాటిపై భారతీయ మంత్రులకు అధికారాలు కల్పించారు.

» 1935, భారత ప్రభుత్వ చట్టం ద్వారా స్థానిక సంస్థల్ని రాష్ట్ర జాబితాలో చేర్చి రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించారు.



స్వాతంత్ర్యానంతరం;

» స్థానిక సంస్థలను భారత రాజ్యాంగం ప్రకారం, రాష్ట్ర జాబితాలో చేర్చారు.

» 40వ అధికరణ - వీటి ఏర్పాటుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

» బల్వంతరాయ్ మెహతా కమిటీ సూచనల మేరకు 1959 లో మొదట రాజస్థాన్ లోను, తర్వాత AP లోను వీటిని ఏర్పాటు చేశారు.

## స్థానిక సంస్థల అభివృద్ధి :

మొదటి దశ : 1959 – 1964 [ప్రారంభ దశ]
రెండవ దశ : 1964 – 1969 [స్తబ్ధ దశ]
మూడవ దశ : 1969 – 1978 [పతన దశ]
నాల్గవ దశ : 1978 → [పునరుజ్జీవన దశ]

## అశోక్ మెహతా కమిటీ :

» 1978 లో జనతా ప్రభుత్వం అశోక్ మెహతా నాయకత్వంలో స్థానిక సంస్థల పనితీరుపై ఒక ప్రత్యేక కమిటీని నియమించినది.

» అశోక్ మెహతా కమిటీ తన నివేదికలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు విఫలమైన భగవంతుడేమీ కాదని వాటికి సరైన ప్రాధాన్యతను, అధికారాలను మరియు నిధులను కేటాయించినట్లయితే అవి విజయవంతంగా పనిచేస్తాయని పేర్కొన్నారు.

» రాజకీయంగా ప్రజాస్వామ్య భావాలు బలపడటానికి, ఆర్థికంగా అభివృద్ధిపై దృష్టి సారించుటకు, సామాజికంగా నూతన నాయకత్వం ఆవిర్భవించుటకు, పరిపాలనా పరంగా ప్రజలకు

ప్రభుత్వానికి మధ్య వారధిగా స్థానిక స్వపరిపాలనా సంస్థలు అవతరించాయని పేర్కొన్నారు.

ముఖ్య సూచనలు:

— పంచాయితీరాజ్ వ్యవస్థల రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టాలి.

* జిల్లా పరిషత్
* మండల పరిషత్

— 15,000 నుండి 20,000 జనాభా కలిగిన గ్రామాలను ఒక మండలంగా ఏర్పాటు చేయాలి.

— అభివృద్ధి విషయంలో గ్రామ పంచాయితీని యూనిట్‌గా పరిగణించుట.

— స్థానిక సంస్థలకు పార్టీ ప్రాతిపదికపై ఎన్నికలు జరపాలి.

— స్థానిక సంస్థల ప్రతినిధులను ప్రత్యక్ష ఎన్నిక పద్ధతిన ఎన్నుకోవాలి.

— స్థానిక సంస్థల పదవీకాలం 4 సం॥లుగా ఉండాలి.

— ఈ సంస్థలకు కాలవ్యవధి ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి.

— స్థానిక సంస్థలకు తగిన అధికారాలను బదిలీ చేయాలి.

— అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఈ సంస్థల ద్వారానే నిర్వహించబడాలి.

— ఈ సంస్థలు సమర్థంగా పనిచేయుటకు అవసరమైన నిధులను కేటాయించాలి.

* అశోక్ మెహతా సూచనల అనంతరం భారత్‌లోని అనేక రాష్ట్రాలు స్థానిక సంస్థలను పటిష్టపరచుటకు నిర్మాణాత్మకమయిన చర్యలు చేపట్టినవి. అందువలన 1978 తరువాతి దశను "పునరుజ్జీవన దశ" గా పేర్కొంటారు.

* 1959 లో స్థానిక స్వపరిపాలనా సంస్థలను ఏర్పాటు చేసినప్పటికీ ఎన్నికలు మాత్రం 1964 లో నిర్వహించారు.

## దంతెవాలా కమిటీ :



» 1978 లో ఈ కమిటీ తన నివేదికను కేంద్రానికి సమర్పించినది.
» ఈ కమిటీ గ్రామ పంచాయితీ సర్పంచ్‌లను ప్రత్యక్ష పద్ధతిన ఎన్నుకోవాలని సూచించింది.
» బ్లాక వ్యవస్థ (మాధ్యమిక వ్యవస్థ) కు ప్రాధాన్యమివ్వాలి.
» ప్రణాళికా వికేంద్రీకరణలో భాగంగా బ్లాక్‌ను ఒక యూనిట్‌గా తీసుకుని ప్రణాళికా రచన చేయాలి.

## Ch. హనుమంతరావు కమిటీ :

» 1984 లో ఈ కమిటీ కేంద్రానికి కొన్ని ముఖ్య సూచనలు చేసింది.
- జిల్లా ప్రణాళికా బోర్డులను ఏర్పాటు చేయాలి.
- జిల్లా పరిషత్తులో కలెక్టర్ కీలక పాత్ర పోషించాలి. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ కీలకంగా పనిచేయాలి. జిల్లాలో రాష్ట్రప్రభుత్వ ఆధార ప్రతినిధి అభివృద్ధిలో బాధ్యుడుగా వ్యవహరించాలి.

## G.V.K. రావు కమిటీ సూచనలు :

- P.C చే 1985లో నియమించబడింది.
- బ్లాక్ వ్యవస్థను రద్దు చేయాలి,
- జిల్లా పరిషత్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి.
- జిల్లా పరిషత్‌కు కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరించాలి.
- అభివృద్ధి కార్యక్రమాలన్నీ కలెక్టర్ ద్వారా నిర్వహించబడాలి.
- ఒకవేళ కలెక్టర్‌కు పనిభారం ఎక్కువైనట్లయితే CEO, DDO లను నియమించాలి.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020
Cell : 9704138226

## L.M. సింఘ్వీ కమిటీ :

➾ ప్రజాస్వామ్యం & ఆర్థికాభివృద్ధిలో 'పంచాయితీరాజ్ సంస్థల పాత్ర' అనే అంశంపై అధ్యయనానికి రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 1986 లో ఈ కమిటీని నియమించినది.
➾ 1987 లో సింఘ్వీ కమిటీ నివేదికను సమర్పించినది.
- పంచాయితీ రాజ్ సంస్థలు (స్థానిక స్వపరిపాలనా సంస్థలు)కు రాజ్యాంగ బద్ధం చేయాలి.
- స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించాలి.
- గ్రామీణ పరిపాలనలో గ్రామసభలకు అధిక ప్రాధాన్యతను కల్పించాలి.
- స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తలెత్తే వివాదాలను పరిష్కరించుటకు ట్రిబ్యునల్స్ నేర్పాటు చేయాలి.
- గ్రామీణ న్యాయాలయాలను ఏర్పాటు చేయాలి.
- రాజ్యాంగ బద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలను బదిలీ చేయాలి.
- స్థానిక సంస్థలు సమర్థంగా పనిచేయుటకవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చాలి.

## తుంగన్ కమిటీ :

- 1987లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి P.K తుంగన్ నేతృత్వంలో ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.
- సింఘ్వీ కమిటీ సూచనల ఆధారంగా తుంగన్ కమిటీ సూచనలను పరిగణించి, రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 64,65 రాజ్యాంగ సవరణ బిల్లుల్ని రూపొందించినది.
  - 64 వ సవరణ బిల్లు పంచాయితీ రాజ్ సంస్థలకు
  - 65 వ " పట్టణ & నగరపాలక సంస్థలకు సంబంధించినది.
- 1989లో 64 వ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టగా లోకసభ ఆమోదించి రాజ్యసభ తిరస్కరించడంతో బిల్లు వీగిపోయినది.
- 65వ సవరణ బిల్లు లోకసభ పరిశీలనలో ఉండగానే సభ రద్దుతో బిల్లు కూడా రద్దయింది.
- 1990లో వి.పి. సింగ్ ప్రభుత్వం ఈ బిల్లుల్ని సవరించి పార్లమెంటులో ప్రవేశపెట్టాలని భావించినప్పటికీ ప్రభుత్వం అర్ధాంతరంగా పడిపోవడంతో ఆమోదించలేదు.
- 1992లో పి.వి. ప్రభుత్వం 64 వ సవరణ బిల్లును పునరుద్ధరించి అనేక మార్పులతో 73 వ రాజ్యాంగ సవరణా బిల్లుగా పార్లమెంటులో ఆమోదం పొందినది.
- 73 వ సవరణ ద్వారా రాజ్యాంగంలో 11 వ షెడ్యూల్ చేర్చబడింది.
- పంచాయితీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.
- 65 వ సవరణా బిల్లును సవరించి 'నగర పాలికా బిల్లు' పేరుతో 74 వ సవరణగా 1992లో పార్లమెంటు ఆమోదించి 12 వ షెడ్యూల్‌ను రాజ్యాంగంలో చేర్చారు.
- పై రెండు సవరణలు 73,74లను భారత్‌లోని 17 రాష్ట్రాలు ఆమోదించాయి.
- 73,74 సవరణలు 1993 నుండి అమల్లోకి వచ్చినవి.

# 73వ రాజ్యాంగ సవరణ



243: నిర్వచనాలు — 243-H: ఆదాయాలు

243-A: గ్రామసభ — I: రాష్ట్ర F.C

B: వ్యవస్థాపనం — J: ఆడిటింగ్

C: నిర్మాణం — K: రాష్ట్ర E.C

D: రిజర్వేషన్లు — L: కేంద్రపా. ప్రాంతాలు

E: పదవీకాలం — M: మినహాయింపులు

F: అర్హతలు, అనర్హతలు — N: పాత శాసనాల వర్తింపు

G: అధికారాలు — O: ట్రిబ్యునళ్ళు

## » 243 అధికరణ : నిర్వచనాలు

- గ్రామము, గ్రామపంచాయితీ, గ్రామసభ, మండల పరిషత్ (మాధ్యమిక సంస్థ), జనాభా మొదలైన అంశాలపై గవర్నర్ నోటిఫికేషన్ ద్వారా నిర్వచనాలు తెలియజేస్తారు.
- నిర్వచనాలపై శాసనసభ చట్టాలను రూపొందిస్తుంది. చట్టాలను సవరిస్తుంది.

## » 243-A : గ్రామసభ

- గ్రామంలోని ఓటర్లందరూ దీనిలో సభ్యులు.
- గ్రామ పంచాయితీకి ఈ సభ ప్రాతిపదికగా పనిచేస్తుంది.
- గ్రామపంచాయితీ దీనికి సమిష్టి బాధ్యత వహిస్తుంది.
- గ్రామాభివృద్ధికి అవసరమైన విధానాలను రూపొందిస్తుంది. స్విట్జర్లాండ్‌లోని ల్యాండ్ గెమెయిండ్స్‌తో దీన్ని పోల్చవచ్చు.
- ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి దీనిని ప్రాతిపదికగా భావిస్తారు.

## » 243-B : వ్యవస్థాపనం

- పంచాయితీరాజ్ వ్యవస్థను 3 స్థాయిల్లో నెలకొల్పాలని తెలియజేస్తున్నది.
  - (a) జిల్లా పరిషత్
  - (b) తాలూకా/ పంచాయితీ సమితి/ బ్లాక్ పంచాయితీ/ మండల పరిషత్
  - (c) గ్రామ పంచాయితీ

* 20 లక్షలకంటే జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రాలలో మాధ్యమిక సంస్థల ఏర్పాటునుండి మినహాయింపు కలదు.

» 243-C : నిర్మాణం

— స్థానిక సంస్థల ప్రతినిధులను ఎన్నుకునే విధానాన్ని తెలియజేస్తుంది.

— 3 స్థాయిలలోని ప్రతినిధులను ప్రజలు ప్రత్యక్ష పద్ధతిపై ఎన్నుకుంటారు.

— గ్రామ సర్పంచ్‌ను ప్రత్యక్ష పద్ధతిపై ఎన్నుకుంటారు.

— జిల్లా పరిషత్ & మాధ్యమిక [మండలం] స్థాయి అధ్యక్షులు/ చైర్మన్లను పరోక్ష పద్ధతిపై ఎన్నుకోవాలి.

» 243-D: రిజర్వేషన్లు

— స్థానిక సంస్థల్లో కొన్ని వర్గాలకు కల్పించబడ్డ రిజర్వేషన్లను తెలియజేస్తున్నది.

(a) SC జనాభా ప్రాతిపదికపై ఆ వర్గానికి అంతే శాతంలో కొన్ని స్థానాల్ని కేటాయించాలి. వారికి కేటాయించిన స్థానాల్లో 1/3 వంతు మహిళలకు కేటాయించాలి.

(b) ST జనాభా ప్రాతిపదికపై ఆ వర్గాలకు అంతే శాతంలో సీట్లను రిజర్వు చేయాలి. వాటిలో 1/3 వంతు మహిళలకు కేటాయించాలి.

(c) స్థానిక సంస్థల్లోని మొత్తం స్థానాలలో 1/3 వంతు స్థానాలను మహిళలకు రిజర్వు చేయాలి.

* రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర వర్గాలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాలు చేయవచ్చు.

» 243-E: పదవీకాలం

— స్థానిక సంస్థల పదవీకాలం 5 సం॥లుగా నిర్ణయించారు.

— 5 సం॥ల పదవీకాలం ముగియకముందే రాష్ట్ర ప్రభుత్వం వాటిని రద్దు చేయవచ్చు.

— ఖాళీలేర్పడినప్పుడు జరిగే ఉపఎన్నికల ద్వారా ఎన్నికోబడే ప్రతినిధులు మిగిలిన పదవీకాలానికి మాత్రమే అధికారంలో కొనసాగుతారు.

— సంస్థ మొత్తానికి ఎన్నికలు కాలయాపన ద్వారా జరిగితే పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగవచ్చు.

* ఆ సంస్థ పదవీకాలం ముగియటానికి 6 నెలల కంటే తక్కువగా ఉంటే ఉప ఎన్నికలు నిర్వహించాల్సినవసరం లేదు.

» 243-F: అర్హతలు, అనర్హతలు

— పార్లమెంటుకూ & శాసనసభలకు పోటీ చేయు అభ్యర్థులు వర్తించే అర్హతలు, అనర్హతలన్నీ స్థానిక సంస్థల పోటీదారులకూ వర్తిస్తాయి.

* స్థానిక

* స్థానిక సంస్థల్లో పోటీ చేయుటకు కనీసం 21 సం॥ల వయస్సు ఉండాలి.

* ఆ సంస్థ పరిధిలో ఓటరుగా నమోదై ఉండాలి. 159

* 1995 నుండి ఇద్దరికంటే ఎక్కువ సంతానం కలిగినవారు పోటీకి అనర్హులు.

» 243-G: అధికారాలు, విధులు

— 11వ షెడ్యూల్‌లోని 29 అంశాలపై స్థానిక సంస్థలకు అధికారాలు బదిలీ చేయాలి.

— మొత్తం 29 అంశాల్లోని 12 అంశాలు తప్పనిసరిగా నెరవేర్చాలి. మిగిలిన 17 అంశాలు ఐచ్ఛిక విధులుగా చెప్పవచ్చు.

* వ్యవసాయం, భూమి, నీటిపారుదల, భూసార సంరక్షణ, రోడ్లు, బ్రిడ్జిలు, సాధారణ & మహిళా సంక్షేమం, త్రాగునీరు, వీధి దీపాలు మొదలైన ముఖ్యాంశాలు.

» 243-H: ఆదాయాలు

— స్థానిక ప్రభుత్వాలు ఈ క్రింది పద్ధతుల ద్వారా ఆదాయాలను సమకూరుస్తాయి.

(a) కేంద్ర ప్రభుత్వ నిధులు;

(b) రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చే నిధులు;

(c) అద్దెలు, అమ్మకాల ద్వారా లభించే నిధులు;

(d) విరాళాలు;

(e) పన్నులు — ఇంటిపన్ను, నీటిపన్ను, Advertisements, సంతలు, Markets....

* 265 అధికరణ ద్వారా రాష్ట్ర శాసనసభ రూపొందించే చట్టాల మార్గదర్శకంలో పన్నులు వసూలు చేయవలెను.

» 243-I: రాష్ట్ర F.C

— స్థానిక సంస్థలు సమర్థంగా పనిచేయుటకుగాను ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంలో తగిన సూచనలు, సలహాలను అందించుటకు రాష్ట్రస్థాయిలో F.C ల ఏర్పాటు చేయాలి.

— [రాష్ట్ర గవర్నర్] F.C రాష్ట్రప్రభుత్వం స్థానిక సంస్థలకు మంజూరు చేయాల్సిన నిధులను గురించి మార్గదర్శకాలను రూపొందిస్తుంది.

— కేంద్రం నుండి నిధుల మంజూరుకోసం కేంద్ర F.C కు సిఫార్సులు చేస్తుంది.

» 243-J: Auditing

— స్థానిక సంస్థలు వివిధ అంశాలపై చేసిన ఖర్చులను & ఖాతాలను Auditing చేయుటను తెలియజేస్తున్నది.

— ప్రస్తుతం మన రాష్ట్రంలో Local Fund Audit ద్వారా, శాఖాపరమైన Audit ద్వారా మరియు General Audit ద్వారా తనిఖీ చేస్తున్నారు.

» 243-K: రాష్ట్ర ఎన్నికల సంఘం

— స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర స్థాయిలో ఎన్నికల సంఘాల ఏర్పాటును సూచిస్తున్నది.

— రాష్ట్ర E.C ను గవర్నర్ నియమిస్తారు.

— కమీషనర్‌ను H.C న్యాయమూర్తిని తొలగించే పద్ధతి [రాష్ట్రపతి తొలగిస్తారు] లోనే తొలగిస్తారు.

» 243-L: కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తింప జేయుట

— కేంద్ర ప్రభుత్వమే కేంద్ర పాలిత ప్రాంతాలలో ఈ చట్టాన్ని వర్తింప జేస్తుంది.

— ఢిల్లీ, పాండిచ్చేరిల యందు వాటి శాసనసభలు ఈ సంస్థలకు సంబంధించి చట్టాలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు లోబడే వ్యవహరించాలి.

» 243-M: మినహాయింపులు

— STల అభివృద్ధి మండళ్ళు [Tribal Development Councils] ఏర్పాటుకు అవకాశమున్న ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఏర్పాటుకు మినహాయింపు కలదు.

* నాగాలాండ్, మేఘాలయ, మిజోరాంల యందు వీటిని అమలు చేయలేదు.

* అస్సాంలోని కొన్ని ప్రాంతాల్లోను, మణిపూర్‌లోని కొన్ని ప్రాంతాల్లోను, ప.బెంగాల్‌లోని గూర్ఖాలాండ్‌లోను వీటి ఏర్పాటుకు మినహాయింపు కలదు.

» 243-N: పాత శాసనాల వర్తింపు

— ~~ఈ చట్టం~~ అమల్లోకొచ్చిన ఒక సం॥ వరకు ఆ రాష్ట్రానికి చెందిన పాత శాసనాలు అమల్లో ఉండవచ్చును.

— ప్రభుత్వం వాటిని రద్దు కూడా చేసుకోవచ్చు.

* 73వ సవరణ చట్టాల స్వరూపానికి విరుద్ధం కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత శాసనాలు చేసుకోవచ్చు.

» 243-O: ట్రిబ్యునళ్ళ ఏర్పాటు

- స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుటకు ఎన్నికల ట్రిబ్యునళ్ళను ఏర్పాటు చేయాలి.
- APలోని దిగువ న్యాయస్థానాలైన మున్సిఫ్, మెజిస్ట్రేటు కోర్టులు ఈ ఎన్నికల వివాదాలను విచారిస్తున్నవి.
- కోర్టులు న్యాయస్థానాలుగా కాకుండా ట్రిబ్యునల్స్‌గా విచారిస్తున్నాయి.
- రిజర్వేషన్లు, ఎన్నికల షెడ్యూల్ మొదలైన వాటిపై ఈ ట్రిబ్యునల్స్ విచారించలేవు.

73వ రాజ్యాంగ సవరణ అమలు:

» 243-I అధికరణ: దేశంలోని అన్ని రాష్ట్రాలయందు F.Cలను ఏర్పాటు చేశారు.

» 243-K అధికరణ: అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సంఘాలను ఏర్పాటు చేశారు.

» 11వ షెడ్యూల్‌లోని 29 అంశాలపై స్థానిక సంస్థలకు అధికారాల్ని బదిలీ చేసిన రాష్ట్రాలు:
- ప. బెంగాల్
- కేరళ
- కర్నాటక

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD 500 020.
C-P : 9?-4138226

» APలో 11 శాఖలకు సంబంధించిన 20 అంశాలపై స్థానిక సంస్థలకు అధికారాల్ని బదిలీ చేశారు.

» 73వ సవరణ తర్వాత 3 స్థాయిల్లోని సంస్థలకు "గ్రామ స్వరాజ్" పేరుతో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించిన రాష్ట్రం: మధ్యప్రదేశ్

» స్థానిక సంస్థల ప్రతినిధుల్ని, ప్రజాప్రతినిధుల్ని సమర్థంగా పనిచేయనప్పుడు మధ్యలోనే వారిని తొలగించే 'రీకాల్ [పునరాయనం]' పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించినవారు: మహాత్మాగాంధీజీ

» MP ప్రభుత్వం ప్రయోగాత్మకంగా స్థానిక సంస్థల ప్రతినిధులను వెనుకకు పిలిచే పద్ధతి ప్రవేశపెట్టినది.

» 'రీకాల్' ద్వారా తొలగించబడ్డ మొదటి వ్యక్తి: చాబ్రా నగరపాలక అధ్యక్షుడు

» స్థానిక సంస్థల్లో 50% స్థానాలను మహిళలకు కేటాయించిన 1st state: బీహార్

» స్థానిక సంస్థల ప్రతినిధులకు శిక్షణనివ్వటంకోసం "గ్రామ్‌శాట్" అనే ఉపగ్రహ-ఛానెల్ ద్వారా శిక్షణనిస్తున్న రాష్ట్రం: కర్ణాటక

* స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయుటను తప్పనిసరి చేస్తూ చట్టం చేసిన రాష్ట్రం : గుజరాత్.

» 'గ్రామసభ' ద్వారానే ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికను చేస్తున్న రాష్ట్రం: కేరళ.

» "Village Development Council" పేరుతో గ్రామీణ సంస్థల్ని ఏర్పాటుచేసిన రాష్ట్రము: హర్యానా.

» 1978 నుండి నియమబద్ధంగా నేటివరకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తున్న రాష్ట్రం: పశ్చిమ బెంగాల్.

» SCలు లేని కారణంగా స్థానిక సంస్థల్లో SCల రిజర్వేషన్లను రద్దు చేసిన రాష్ట్రం : అరుణాచల ప్రదేశ్.

» STలు, షెడ్యూల్డ్ జాతుల నివాసప్రాంతాల్లోనూ స్థానిక సంస్థల ఏర్పాటుకు చట్ట సవరణ చేసిన సంవత్సరం : 1996.

» కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేకంగా పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖను 2004 లో ఏర్పాటు చేశారు.

» దేశంలో నేటివరకు AP తో సహా కేవలం 10 రాష్ట్రాల్లో మాత్రమే జిల్లా ప్రణాళికా బోర్డుల్ని ఏర్పాటు చేశారు.

» జిల్లా స్థాయిలో సామాజిక స్థాయి కమిటీల ఏర్పాటును సూచించిన కమిటీ — జలగం వెంగళరావు కమిటీ.

» భారతలో జాతీయ స్థాయిలో గ్రామీణాభివృద్ధిపై పరిశోధన చేసే సంస్థ : NIRD [Hyderabad].

» APలో పంచాయితీరాజ్ సంస్థల ప్రతినిధులకు శిక్షణనిస్తూ పరిశోధనలను ప్రోత్సహించే సంస్థ : ఎలిమినేటి మాధవరెడ్డి పంచాయితీరాజ్ సామాజిక అభివృద్ధి పరిశోధనా సంస్థ.

» స్థానిక సంస్థల ప్రతినిధులకు శిక్షణనిచ్చుటకు కేంద్రప్రభుత్వం ఇటీవల ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ — IGNOU, [Indira Gandhi National Open University]

## ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితీరాజ్ సంస్థలు :

16

» 1959 లో AP లో మొదటిసారిగా వీటినేర్పాటుచేశారు.

» 1964 లో స్థానిక సంస్థలకు మొదటిసారిగా ఎన్నికలు నిర్వహించారు.

» 1981 లో జరిగిన సర్పంచ్ ఎన్నికలు ప్రత్యక్ష పద్ధతిపై నిర్వహించబడ్డాయి.

» అశోక్ మెహతా కమిటీ సూచనల మేరకు మండల వ్యవస్థనేర్పాటుచేసిన మొదటి రాష్ట్రం కర్ణాటక కాగా రెండవది – ఆంధ్రప్రదేశ్

» 1985లో NTR ప్రభుత్వం పంచాయితీ సమితి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను ప్రవేశపెట్టినది.

» 324 పంచాయితీలను రద్దుచేసి 1104 మండలపరిషత్‌లను ఏర్పాటుచేశారు.

» 1987 లో మండల పరిషత్‌లకు ప్రత్యక్ష పద్ధతిన, పార్టీ ప్రాతిపదికపై ఎన్నికలు నిర్వహించారు.

» AP లో NTR ప్రభుత్వం గ్రామాధికారుల వ్యవస్థను 1984 లో రద్దుచేసినది.

» 'జన్మభూమి' కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు 1997 లో ప్రవేశపెట్టారు.

» 2000 సం॥లో AP లో గ్రామ సచివాలయాలను ఏర్పాటుచేశారు.

» ప్రస్తుతం అమల్లో వున్న పంచాయితీరాజ్ చట్టాన్ని 1994లో ప్రవేశపెట్టారు.

» పంచాయితీరాజ్ సంస్థల్లో BC లకు రిజర్వేషన్లు 1994 లో కల్పించారు.

» ప్రస్తుతం మన రాష్ట్రంలో BC లకు స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు కలవు.

### గ్రామపంచాయితీ :

» భారతదేశంలోని మొత్తం గ్రామపంచాయితీలు : 2,34,676.

» ప్రస్తుతం అమల్లో వున్న రాష్ట్ర పంచాయితీరాజ్ చట్టాన్ని BPR విఠల్ కమిటీ సూచనలపై ఏర్పాటు చేశారు.

» పంచాయితీరాజ్ సంస్థలలో 'ప్రాతిపదిక' మరియు 'ప్రాథమిక సంస్థ'గా గ్రామపంచాయితీని పేర్కొనవచ్చు.

» ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామపంచాయితీలు : 21,973.

» రాష్ట్ర శాసనసభ, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించే మార్గదర్శక సూత్రాలననుసరించి జిల్లా కలెక్టర్ గ్రామపంచాయితీలనేర్పాటుచేస్తారు.

» పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పాటుపై రాష్ట్ర శాసనసభ రూపొందించే చట్టాలు ఉన్నతమైనవి.

» గ్రామపంచాయితీలు 2 రకాలు.

(a) మేజర్ గ్రామపంచాయితీలు → 60,000/- కంటే ఎక్కువ ఆదాయం గలవి.

(b) మైనర్ గ్రామపంచాయితీలు → " తక్కువ " .

» గ్రామపంచాయితీలలోని వార్డు సభ్యుల సంఖ్యను ఈ విధంగా నిర్ణయిస్తారు.

300 లోపు జనాభా ఉంటే → 5 గురు
300 నుండి 500 → 7 గురు
500 నుండి 1500 → 9 మంది
1500 నుండి 3000 → 11 మంది
3000 నుండి 5000 → 13 మంది
5000 నుండి 10,000 → 15 మంది
10,000 నుండి 15,000 → 17 మంది
15,000 నుండి 20,000 → 19 మంది
20,000 ఆపైన → 21 మంది

గ్రామసభ :-

» గ్రా. పంచాయితీకి ప్రాతిపదికగా పనిచేస్తుంది.

» గ్రామంలోని ఓటర్లందరూ దీనిలోని సభ్యులు.

» సం॥లో 2 సార్లు సమావేశమవుతుంది. వీటిలో
- ఏప్రిల్ 14
- అక్టోబర్ 3

» సమావేశాలకు అధ్యక్షులు గ్రామసర్పంచ్.

» సర్పంచ్ హాజరుకానిచో ఉపసర్పంచ్ అధ్యక్షత వహిస్తారు.

» గ్రామసభ 'కోరం' 1/10 వంతు.

» 1/10 వంతు మంది సభ్యుల కోరికపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించవచ్చు.

» సర్పంచ్, ఉపసర్పంచ్ ఒకవేళ ప్రత్యేక సమావేశాలు నిర్వహించని సందర్భంలో జిల్లా పంచాయితీరాజ్ శాఖాధికారి ప్రత్యేక సమావేశాలు నిర్వహించవచ్చు.

» గ్రామబడ్జెట్ ఆమోదంలో గ్రామసభ కీలకం.

» గ్రామ పంచాయితీ గ్రామసభకు బాధ్యత వహిస్తుంది.

» గ్రామాభివృద్ధికి అవసరమైన విధానాలను రూపొందించుటలో కీలకపాత్ర వహిస్తుంది.

గ్రామపంచాయితీ :-

» గ్రామ జనాభానుసరించి ఆ గ్రామంలో వార్డుల సంఖ్యను నిర్ణయిస్తారు. 162

» వార్డు సభ్యులకు రిజర్వేషన్లు వర్తిస్తాయి.

» రెవెన్యూ డివిజన్ స్థాయిలో [RDO] వార్డు సభ్యుల రిజర్వేషన్లు నిర్ణయమవుతాయి.

» SC, ST జనాభానుసరించి & BC లకు 34% స్థానాలు కేటాయిస్తారు.

» 1/3 వంతు స్థానాలు మహిళలకు రిజర్వు చేస్తారు.

» వార్డు సభ్యులు ఉపసర్పంచిని ఎన్నుకుంటారు.

» ఉపసర్పంచి స్థానాలకు రిజర్వేషన్లు వర్తించవు.

» వార్డు సభ్యులుగా పోటీచేయువారు 60/- డిపాజిట్ చెల్లించాలి.

» సర్పంచిగా పోటీచేయువారు

» గ్రామపంచాయితీ సమావేశం 30 రోజులకొకసారి తప్పనిసరి.

» " సమావేశాల కోరం 1/3 వంతు.

» కోరం సభ్యుల కోరిక మేరకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించవచ్చు.

» వరుసగా 90 రోజులపాటు సమావేశాలు నిర్వహించని వారిపై కలెక్టర్ చర్య తీసుకోవచ్చును.

» పంచాయితీ సమావేశాలకు సర్పంచ్ అధ్యక్షులు.

» సర్పంచ్ లేని ఎడల ఉపసర్పంచ్ అధ్యక్షులు.

» వార్డు సభ్యులు Stage-II అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.

» వార్డు సభ్యులు తమ రాజీనామాను MDO కు అందిస్తారు.

» ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చు.

» ఉపసర్పంచ్ పదవీకాలంలో ఒక్కసారి మాత్రమే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలి.

». ఉపసర్పంచ్ పదవి ఏ కారణంచేత ఖాళీ అయినా 30 రోజుల్లోగా ఎన్నికై నూతన ఉపసర్పంచ్‌నెన్నుకోవాలి.

» అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించునప్పుడు కనీసం 2/3 వంతు సభ్యుల సంతకాలతో కూడిన నోటీసును RDO కు అందించాలి.

» నోటీసును స్వీకరించిన RDO నెలరోజుల్లోగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తారు.

» మొత్తం సభ్యుల సంఖ్యలో మెజార్టీ సభ్యుల సంఖ్యను 'కోరం'గా భావిస్తారు.

» సాధారణ మెజార్టీతో ఉపసర్పంచ్‌ను తొలగించొచ్చు.

» 'కోరం' లేకపోవడం వలన అవిశ్వాస తీర్మానంపై చర్చించే సమావేశాలు వరుసగా 3 సార్లు వాయిదా పడినచో ఆ తీర్మానం వీగిపోయినట్లుగానే భావించాలి.

» వార్డు సభ్యులకు ఎలాంటి వేతనాలూ ఉండవు.

» సమావేశాలు నిర్వహించేటప్పుడు 75/- సిట్టింగ్ ఫీజుగా చెల్లించబడతాయి.

» గ్రామపంచాయితీ గ్రామపాలనలో కార్యనిర్వాహక శాఖ.

సర్పంచ్:-

» సాధారణ ఓటర్లచే ప్రత్యక్షపద్ధతిన ఎన్నుకోబడతారు.

» " రిజర్వేషన్లు సర్పంచ్ స్థానాలకు వర్తిస్తాయి.

» జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు నిర్ణయమవుతాయి.

» గ్రామసభ, గ్రామపంచాయితీలకు అధ్యక్షత వహించే సర్పంచ్ మండల పరిషత్ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితులుగా హాజరవుతారు.

» సర్పంచ్‌గా పోటీచేయు సాధారణ అభ్యర్థులు 200/- లను, SC ST అభ్యర్థులు 60/- లను డిపాజిట్‌గా చెల్లించాలి.

» డిపాజిట్ పొందుటకు 1/6 వంతు ఓట్లు పొందాలి.

» మేజర్ పంచాయితీ సర్పంచ్‌లకు 1500/-, మైనర్ పంచాయితీ సర్పంచ్‌లకు 1000/- గౌరవ వేతనంగా లభిస్తుంది.

» గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు Stage-II అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.

» రాజీనామా పత్రాన్ని జిల్లా పంచాయితీరాజ్ శాఖాధికారికి అందివ్వాలి.

» సర్పంచ్‌లను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించలేరు.

» సర్పంచ్ పదవి ఏ కారణంచేత ఖాళీ అయినా 4 నెలల్లోగా తిరిగి ఎన్నిక నిర్వహించాలి.

» ఒకవేళ పదవీకాలం 6 నెలల కంటే తక్కువగా ఉన్నట్లయితే ఉపఎన్నికలు అవసరంలేదు.

» సర్పంచ్‌లు ఖర్చుల ఆడిట్ నివేదను సమర్పించనప్పుడు Check power ను దుర్వినియోగం చేసిన సందర్భాల్లో, సమావేశాలు నిర్వహించని సందర్భాల్లో వారిని కలెక్టర్ సస్పెండ్ చేయవచ్చు.

» పంచాయితీరాజ్ శాఖ విచారణలో అవకతవకలు నిరూపణ అయితే వారిని తొలగించవచ్చు తొలగించే ఉత్తర్వులు కలెక్టర్ జారీచేస్తారు.

» గ్రామాధికారి సహకారంతో గ్రామపంచాయితీ ఎజెండాను సర్పంచ్ రూపొందిస్తారు.

» పంచాయితీ తీర్మానాలను అమలుచేయడంలో సర్పంచ్ కీలకపాత్రధారి.

* 1984 లో గ్రామాధికారుల వ్యవస్థను రద్దుచేసిన తర్వాత ప్రభుత్వంచే నియమించబడే VDO లు గ్రామస్థాయి పంచాయితీలో CEO లుగా వ్యవహరిస్తున్నారు.

* పంచాయితీ తీర్మానాలను పంచాయితీరాజ్ శాఖకు గ్రామాధికారి (VDO) పంపిస్తారు.

* తీర్మానాల అమలులో వీ CEO గా వ్యవహరిస్తారు.

* సర్పంచ్, ఉప సర్పంచ్ స్థానాలు ఖాళీగా ఉన్నప్పుడు జిల్లా పంచాయితీరాజ్ శాఖాధికారి ఆదేశాల మేరకు గ్రామ పాలనా బాధ్యతలను VDO నిర్వహిస్తారు.

* పంచాయితీరాజ్ వ్యవస్థలోని 3 స్థాయిలలోగల సంస్థల్లో పన్నులు వేసే అధికారం కేవలం పంచాయితీకే ఉన్నది.

# మండల పరిషత్ :

MPTC – Mandal Parishat Territorial Constituency
[మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం]

» పంచాయితీరాజ్ వ్యవస్థలో మాధ్యమిక వ్యవస్థ 'మండల పరిషత్'.
» ఒక మండలాన్ని MPTC లుగా విభజిస్తారు.
» 3000 – 4000 జనాభా నివసించే గ్రామీణ ప్రాంతాలను ఒక MPTC గా ఏర్పాటుచేస్తారు.
» మండల పరిషత్‌లో కనిష్ఠ MPTC సభ్యులసంఖ్య – 7
గరిష్ఠ " " సంఖ్య – 23
» MPTC సభ్యులు పార్టీ ప్రాతిపదికపై ఎన్నికవుతారు.
» సార్వత్రిక వయోజన ఓటుహక్కు ప్రాతిపదికపై ఎన్నికవుతారు.
» MPTC సభ్యులుగా పోటీచేయుటకు ఆ మండల పరిధిలో ఓటర్లై ఉండాలి.
» సాధారణ అభ్యర్థులు 1000/- లను, SC ST అభ్యర్థులు 500/- లను డిపాజిటుగా చెల్లించాలి.
» ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో గెలుపొందినవారు ప్రమాణస్వీకారం చేస్తారు.
» MPP అధ్యక్షులు, MDO సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తారు.
» MPTC స్థానాలకు రిజర్వేషన్లు వర్తిస్తాయి.
» MPP & MPTC స్థానాల రిజర్వేషన్లను జిల్లా స్థాయిలో జి. జనాభా ప్రాతిపదికపై నిర్ణయిస్తారు.
» మండల పరిషత్ ఛైర్‌పర్సన్, వైస్-ఛైర్‌పర్సన్‌లను MPTC సభ్యులు ఎన్నుకుంటారు.
» వీరిని ఎన్నుకునేటప్పుడు ex-officio సభ్యులకు ఓటుహక్కు ఉండదు.
» వైస్-ఛైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్లు వర్తించవు.
» పరిషత్ సమావేశాలకు ఛైర్‌పర్సన్ అధ్యక్షుడు. వారు లేని ఎడల వైస్-ఛైర్‌పర్సన్ అధ్యక్షుడు.
» ప్రతీ 30 రోజులకొకసారి తప్పనిసరిగా సమావేశమవ్వాలి.
» సమావేశాల నిర్వహణకు ఈ 'కోరం' సభ్యులు – 1/3 వంతు అవసరం.
» కోరం సభ్యుల కొరకు ప్రత్యేకంగా సమావేశం కావచ్చును.
» ఛైర్ & వైస్-ఛైర్ పర్సన్‌లు ప్రత్యేక సమావేశాల ఏర్పాటుకు నిరాకరించినచో జిల్లా పంచాయితీరాజ్ శాఖాధికారి ఆదేశానుసారం ప్రత్యేక సమావేశం కావాలి.
» ఈ సమావేశాల్లో చేసే తీర్మానాలకు చట్టబద్ధత ఉంటుంది.
» మండల పరిషత్‌కు ఒక మైనార్టీ సభ్యుడిని co-option చేసుకునే అధికారముంది.
» మండల పరిషత్ సమావేశాలకు మండలంలోని సర్పంచులు, కలెక్టర్ శాశ్వత ఆహ్వానితులుగా హాజరుకావచ్చు.

» MLA, లోకసభ సభ్యులు Ex-officio సభ్యులుగా హాజరు కావచ్చు.

» ఓటరుగా నమోదైన రాజ్యసభ సభ్యులు & MLC లు కూడా Ex-officio సభ్యులుగా హాజరు కావచ్చు.

» ఛైర్ & వైస్-ఛైర్ పర్సన్‌ల ఎన్నికలో కేవలం MPTC లు మాత్రమే పాల్గొంటారు. మిగతావారికి ఈ అవకాశం లేదు.

» ఏదైనా ప్రత్యేక అంశంపై చర్చ జరిగేటప్పుడు ఆ రంగంలో నిష్ణాతులైన ప్రముఖులను సమావేశాలకు హాజరుకావాలని MPP కోరవచ్చును.

» ఛైర్ & వైస్-ఛైర్‌పర్సన్‌ల ఎన్నిక బహిరంగ ఓటువిధానం ద్వారా అనగా చేతులెత్తడం ద్వారా జరుగుతుంది.

» ఎన్నికలో బలాబలాలు సమానమైనచో లాటరీ పద్ధతి ద్వారా విజేతను నిర్ణయిస్తారు.

» MPP నెలసరి గౌరవ వేతనం : 1500/-

» MPTC ల గౌరవ వేతనం: 1000/-

» సమావేశాల సందర్భంగా & ఇతర విధుల్ని నిర్వర్తించేటప్పుడు TA, DA లు అదనం.

» MPP జిల్లా పరిషత్ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితులు.

» మండల విద్యా కమిటీకి MPP అధ్యక్షత వహిస్తారు.

» పరిషత్ సమావేశాల్లో నియమ నిబంధనలను ధిక్కరించిన సభ్యులపై MPP చర్య తీసుకోవచ్చును. [4 నెలలు సస్పెండ్ చేయవచ్చు].

» ఛైర్ & వైస్-ఛైర్ పర్సన్‌లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చును.

» వారి పదవీకాలంలో ఒకసారి మాత్రమే ఈ తీర్మానం ప్రవేశపెట్టాలి

» పరిషత్‌లో విప్ వర్తిస్తుంది.

» పార్టీ గుర్తుపై ఎన్నికైతున్నందున ఒక పార్టీ తరఫున గెలుపొందినవారు ఆ పార్టీ జారీచేయు విప్‌కు విరుద్ధంగా వ్యవహరించినపుడు జిల్లా పంచాయితీరాజ్ శాఖాధికారి వారిని అనర్హులుగా ప్రకటించవచ్చు.

» అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే కనీసం 2/3 వంతు సభ్యుల సంతకాలతో RDO కు నోటీసును అందజేయాలి.

» నెలరోజుల్లోగా RDO ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేస్తారు.

» మొత్తం సభ్యుల సంఖ్యలో సగం కంటే ఎక్కువ మంది సమావేశానికి హాజరుకావాలి.

» సాధారణ మెజారిటీతో ఛైర్ & వైస్-ఛైర్ పర్సన్‌లను తొలగించవచ్చును.

» వరుసగా 2 సమావేశాలు 'కోరం' లేకుండా వాయిదా వేసినట్లయితే ఆ తీర్మానం వీగిపోయినట్లే.

» మండల పరిషత్‌కు పన్నులు విధించు అధికారం లేదు. 164

» జిల్లా పరిషత్, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులను వినియోగిస్తుంది.

» అభివృద్ధిలో ఒక యూనిట్‌గా గ్రామాల మధ్య సమన్వయానికి కృషి చేస్తుంది.

## జిల్లా పరిషత్ :

» భారత్‌లో మొత్తం 537 జిల్లా పరిషత్‌లు కలవు.

» AP లో జిల్లాపరిషత్‌ల సంఖ్య - 22.

» ZP లేని జిల్లా - హైదరాబాద్.

» PR వ్యవస్థలో ఉన్నతస్థాయి సంస్థ - ZP.

» ZP జిల్లాలోని ప్రాదేశిక నియోజకవర్గాలనుండి ఎన్నుకోబడే ZPTC సభ్యులచే నిర్మించబడుతుంది.

» ప్రతి మండల పరిషత్‌ను ఒక జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గం (ZPTC) గా పరిగణించబడుతుంది.

» ZPTC ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై నిర్వహించబడతాయి.

» ZP స్థానాల్లో కొన్నింటిని SC, ST, BC & మహిళలకు కేటాయించబడతాయి.

» ZPTC స్థానాల రిజర్వేషన్లు జిల్లాను 1 యూనిట్‌గా తీసుకొని నిర్ణయిస్తారు.

» జిల్లాలోని SC, ST జనాభా ప్రాతిపదికన వారికి రిజర్వేషన్లు కల్పిస్తారు.

» మొత్తం స్థానాల్లో 1/3 వంతు మహిళలకు; 34% BC లకు కేటాయిస్తారు.

» ZPTC గా పోటీచేయు సాధారణ అభ్యర్థులు 2000/- లను; SC, ST అభ్యర్థులు 1000/- లను డిపాజిట్‌గా చెల్లించాలి.

» ZP ఛైర్మన్ & వైస్ ఛైర్మన్‌లను ZPTC సభ్యులు ఎన్నుకుంటారు.

» Ex-officio సభ్యులకు ఈ ఎన్నికల్లో పాల్గొను అవకాశం లేదు.

» ~~ఛైర్మ~~ ZP ఛైర్‌పర్సన్ పదవికి రిజర్వేషన్లు వర్తిస్తాయి.

» రాష్ట్రాన్ని 1 యూనిట్‌గా తీసుకొని ఛైర్‌పర్సన్ పదవులకు రిజర్వేషన్లు నిర్ణయిస్తారు.

» వైస్ ఛైర్మన్ పదవులకు రిజర్వేషన్లు వర్తించవు.

» ఛైర్‌పర్సన్ నెలసరి గౌరవ వేతనం : 5000/-.

» ZPTC సభ్యులు నెలసరి గౌరవ వేతనం: 2250/-.

» ZP కు ఛైర్‌పర్సన్ అధ్యక్షులు.

» వారుభేసిచో వైస్-ఛైర్ పర్సన్ అధ్యక్షులు.

» ఛైర్ & వైస్-ఛైర్ పర్సన్‌ల ఎన్నికలు బహిరంగ ఓటువిధానమున అనగా, చేతులెత్తడం ద్వారా జరుగుతాయి.

» పోటీ చేసిన అభ్యర్థులకు సమానంగా ఓట్లు వచ్చినపుడు లాటరీ పద్ధతిన ఛైర్ & వైస్-ఛైర్ పర్సన్‌ను ఎన్నుకుంటారు.

» ZP ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన జరుగుతున్నందున విప్ జారీచేసే అవకాశం ఉన్నది.

» జిల్లాలోని మండల ప్రజాపరిషత్ (MPP), జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, Co-operative Bank అధ్యక్షుడు, గ్రంథాలయ సంస్థల ఛైర్మన్, కలెక్టర్, శాశ్వతమైన ఆహ్వానిత సభ్యులు.

* మైనార్టీలకు చెందిన ఇద్దరు సభ్యులను Co-option చేసుకోవచ్చును.

* జిల్లాలోని MLAలు, లోక్‌సభ సభ్యులు, ఓటర్లుగా ఉన్న రాజ్యసభ & విధానపరిషత్ సభ్యులు Ex-Officio సభ్యులుగా సభలో పాల్గొనవచ్చు. కానీ వీరికి ఓటువాక్కుండదు.

» ఛైర్ & వైస్-ఛైర్ పర్సన్‌లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చును.

» ఛైర్ & వైస్-ఛైర్ పర్సన్‌ల పదవీకాలంలో ఒక్కసారి మాత్రమే ఈ తీర్మానం పెట్టాలి.

» 2/3 వంతు సభ్యుల సంతకాలతో నోటీసును కలెక్టర్ & CEO కు అందించాలి. ఆ నోటీసును రాష్ట్ర PR శాఖ కమీషనర్‌కు కూడా ఒక కాపీని పంపించాలి.

» సగానికంటే ఎక్కువమంది హాజరై సాధారణ మెజార్టీతో తొలగించవచ్చును.

» కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను విడుదల చేయునపుడు జిల్లాను యూనిట్‌గా ఎంపిక చేసి వారికి నిధులను బదిలీ చేస్తారు.

» ZP జిల్లాలోని PR సంస్థలన్నింటికీ సమన్వయం చేయాలి.

## స్థాయీ సంఘాలు:—

» ప్రతీ ZP లో 7 స్థాయీసంఘాలు పనిచేస్తాయి.

» స్థాయీ సంఘాల్లో సభ్యుల సంఖ్య ఆయా జిల్లాల్లోని ZPTC సభ్యుల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది.

» ముఖ్యంగా ఆర్థికాలు, సాధారణ అభివృద్ధి, సంక్షేమం, విద్య, మహిళ బలహీనవర్గాల సంక్షేమం, అభివృద్ధి పనులకు సంబంధించిన సంక్షేమసంఘాలు పనిచేస్తాయి.

» స్థాయీ సంఘాలు 2 నెలలకొకసారి తప్పనిసరిగా సమావేశమవ్వాలి.

» స్థాయీసంఘాల సమావేశాలు కోరం 1/3 వంతు.

» స్థాయీసంఘాలు కేవలం సలహాసంఘాలు మాత్రమే.

» ZP సమావేశాలు నెలకొకసారి తప్పనిసరి.

» పార్లమెంటు, శాసనసభ సమావేశాలను దృష్టిలో ఉంచుకొని ZP సమావేశాలు నిర్వహించాలి. 165

» జిల్లా పరిపాలనలో అత్యంత కీలక పాత్రధారి '<u>కలెక్టర్</u>', సాధారణ పరిపాలనా విభాగానికి చెందుతారు.

» రాష్ట్రప్రభుత్వానికి జిల్లాలో కలెక్టర్ కళ్ళు-చెవులు-చేతులుగా పనిచేస్తారు.

» రాష్ట్రప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరించే కలెక్టర్ జిల్లా మెజిస్ట్రీరియల్ బాధ్యతలను కూడా నిర్వహిస్తారు.

## District Planning Board [243-ZD: అధికరణ] :-

» National P.C కి రాజ్యాంగ ప్రతిపత్తి, చట్టబద్ధత లేకపోయినా; జిల్లా ప్రణాళికా బోర్డు రాజ్యాంగబద్ధమైనది.

» ZPB మొత్తం సభ్యుల సంఖ్య - 30.

» ZP చైర్మన్ ZPB ఛైర్మన్‌గా వ్యవస్థాం వ్యవహరిస్తారు.

» ZPB కార్యదర్శి - జిల్లా కలెక్టర్

» 4 గురు సభ్యుల్ని రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది.

» 24 మంది సభ్యులు జిల్లాలోని గ్రామీణ, పట్టణ, నగర జనాభా నిష్పత్తిననుసరించి పట్టణ & నగరపాలక సంస్థలకు చెందిన సభ్యులు, PR సంస్థల ప్రతినిధులు(సర్పంచ్)చే నైష్పత్తిక ప్రాతినిధ్యపద్ధతిన ఎన్నుకోబడతారు.

» ప్రణాళికా బోర్డు తమ నివేదికను రాష్ట్రప్రభుత్వానికి సమర్పిస్తుంది.

**విధులు :-**

— జిల్లా సమగ్ర అభివృద్ధికి కావల్సిన ప్రణాళికలు రూపొందించుట;

— పట్టణ & గ్రామీణ ప్రాంతాల మధ్య అభివృద్ధి విషయంలోగల అసమానతల్ని రూపుమాపడం;

— గ్రామీణ ప్రాంతాలనుండి వలసలను నిరోధించడం;

— పట్టణాల్లోని సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాల్లోనూ కల్పించడం;

— చిన్నతరహా కుటీర పరిశ్రమల అభివృద్ధి;

— వ్యవసాయం, సాగునీరు, తాగునీరు అంశాలపై దృష్టి కేంద్రీకరించుట;

## DRC - District Review Committee సమావేశాలు:

» ZP ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతీరుపై సమీక్షించుటకు ఏర్పాటుచేసే సమావేశమే 'DRC సమావేశం'.

» ZP సాధారణ సమావేశాలకు హాజరయ్యేవారంతా ఈ సమావేశాలకు హాజరౌతారు.

» రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఈ సమావేశాలకు అధ్యక్షులు.

» ప్రభుత్వ పథకాల అమలుతీరు, సాధారణ సమస్యలు, జిల్లా అవసరాలను దృష్ట్యా DRC చేసే తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు.

* రెండంచెల పంచాయితీరాజ్ విధానాన్ని అనుసరిస్తున్న రాష్ట్రాలు:

- జమ్మూ & కాశ్మీర్
- హిమాచల్ ప్రదేశ్
- అస్సాం
- ఒరిస్సా

* నాలుగు అంచెల విధానాన్ని అనుసరిస్తున్న ఏకైక రాష్ట్రం: పశ్చిమ బెంగాల్

* "క్షేత్ర పంచాయత్" అను మాధ్యమిక వ్యవస్థ కలిగిన రాష్ట్రం: ఉత్తరప్రదేశ్

* "జనపరిషత్" " " " : మధ్యప్రదేశ్

* "ఆంచలిక పరిషత్" " " " : పశ్చిమ బెంగాల్

* గుజరాత్, రాజస్థాన్ వంటివి తాలూకా/బ్లాక్ పంచాయితీలకు అధిక ప్రాధాన్యమిచ్చాయి.

* మహారాష్ట్ర, తమిళనాడులు జిల్లాలకు అధిక ప్రాధాన్యమిచ్చాయి.

# పట్టణ మరియు నగరపాలక సంస్థలు

## [74 వ రాజ్యాంగ సవరణ]

166

» పట్టణ & నగరపాలక సంస్థలను మున్సిపల్ సంస్థలుగా వ్యవహరిస్తారు.
» 'మున్సిపల్' అనే పదం "మున్సిపం/మున్సిపియం" అను రోమన్ పదం నుండి ఉద్భవించినది.
» 'మున్సిపం' అనగా "సంఘటితత్వం".
» భారత్‌లో ప్రాచీనకాలంనుండి పట్టణ & నగరపాలక సంస్థలు పనిచేసినట్లు చారిత్రకాధారాలు కలవు.
» సింధు నాగరికతను పట్టణ & నగర నాగరికతగా చెప్పవచ్చు.
» పాటలీపుత్ర నగరాన్ని పాలించిన స్థానిక సంస్థ అధికారి 'నాగరిక' గాను, అతనికి సహకరించిన 30 మంది సభ్యుల మండలి మున్సిపల్ కౌన్సిల్‌గా పనిచేసినట్లు "ఇండికా" లోని ప్రస్తావన.
» మధ్యయుగాల్లో పట్టణ & నగరాల శాంతిభద్రతల పరిరక్షణలో 'కొత్వాల్' కీలకపాత్ర పోషించారు.
» బ్రిటిష్ వారు 1687 లో మద్రాస్‌ను మొదటి మున్సిపల్ సంస్థగా నెలకొల్పారు.
» 1726 లో ముంబాయి, కలకత్తా, మద్రాసుల యందు ప్రెసిడెన్సీ స్థాయిలో పురపాలక మండళ్ళను ఏర్పరిచారు.
» లార్డ్ మేయో & రిప్పన్‌లు ప్రవేశపెట్టిన తీర్మానాల్లోనూ పట్టణ & నగరపాలక సంస్థలను గురించి పేర్కొన్నారు.
» స్వాతంత్ర్యానంతరం ఈ సంస్థల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించబడలేదు.
» 1985లో రాజీవ్‌గాంధీ హయాంలో మొదటిసారిగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖను ఏర్పాటుచేశారు.
» L.M. సింఘ్వీ కమిటీ సూచన మేరకు పట్టణ & నగర పాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించే 65.వ రాజ్యాంగ సవరణా బిల్లును రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టింది.
» 65వ సవరణా బిల్లును లోక్‌సభ చర్చిస్తుండగానే సభ రద్దవడంతో బిల్లుకూడా రద్దయింది.
» 1992లో పి.వి. హయాంలో 74 వ రాజ్యాంగ సవరణా బిల్లును ఆమోదించుటద్వారా పట్టణ & నగరపాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి లభించింది.

» 74వ సవరణ ద్వారా రాజ్యాంగంలో 9(A)-భాగం చేర్చారు.

» 243(P) అధికరణ నుండి 243(Z-G) వరకు 18 అంశాలను పట్టణ & నగర పాలక సంస్థలకోసం ప్రత్యేకంగా రాజ్యాంగంలో చేర్చారు.

» 74వ సవరణ ద్వారా 12వ షెడ్యూల్‌ను చేర్చి '18' అంశాలపై స్థానిక సంస్థలకు అధికారాలను బదిలీ చేశారు.

» మనదేశంలోని పట్టణ & నగరపాలక సంస్థల రకాలు:

1. మెట్రోపాలిటన్ నగరాలు :-

- 10 లక్షలు మించి జనాభాగల ప్రాంతాల పరిపాలనకు వీటి ఏర్పాటు జరిగింది.
- ప్రస్తుతం భారత్‌లో 35 మెట్రోపాలిటన్ నగరాలు కలవు.

2. నగర కార్పొరేషన్లు :-

- 3 లక్షలు మించి జనాభాగల నగరాల పరిపాలనకు వీటి ఏర్పాటు జరిగింది.
- ప్రస్తుతం దేశంలో 114 నగర కార్పొరేషన్లు కలవు.

3. పురపాలక సంఘాలు/ మున్సిపల్ కౌన్సిల్స్ :-

- 20,000 మించి జనాభాగల పట్టణాల పరిపాలనకు వీటినేర్పరిచారు
- ప్రస్తుతం భారతదేశంలో 2500 పురపాలక సంఘాలు కలవు.

4. నగర పంచాయితీ :-

- గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాలుగా అభివృద్ధి చెందే కాలంలో వీటిని ఏర్పాటు చేస్తారు.
  - కనీసం 5,000 మించి జనాభా ఉండాలి.
  - చ.కి.మీ.కు 400 కంటే ఎక్కువ జనాభా ఉండాలి.
  - శ్రామికులలో 75% మించి వ్యవసాయేతర వృత్తులపై ఆధారపడాలి.

* రాష్ట్రప్రభుత్వాలు చట్టబద్ధంగా నగరపంచాయితీలను ఏర్పాటు చేయవచ్చు.

ఇతర సంస్థలు:-

(i) కంటోన్మెంటు బోర్డ్ — సైనిక నివాస ప్రాంతాల్లో స్థానిక సంస్థల విధులను నెరవేర్చుటకు వీటిని ఏర్పాటు చేస్తారు.
  - 1924లోని కంటోన్మెంట్ బోర్డు చట్టంద్వారా ఏర్పడ్డాయి.
  - ప్రస్తుతం దేశంలో 63 కంటోన్మెంట్ బోర్డులు కలవు.
  - వీటి పదవీకాలం 3 సం॥లు.
  - రాజకీయ పార్టీలు జోక్యం చేయరాదు.

- ఈ ప్రాంతాలు కేంద్ర రక్షణశాఖ నియంత్రణలో కొనసాగుతాయి.

(ii) <u>పోర్టుట్రస్టులు</u> – నౌకానిర్మాణ కేంద్రాలు, నావికాదళ నివాస ప్రాంతాల్లో వీటినేర్పాటు చేస్తారు. (6)

- ప్రస్తుతం దేశం 11 పోర్టుట్రస్టులు కలవు.
- పోర్టుట్రస్టులకూ కేంద్ర రక్షణశాఖ నియంత్రణ ఉంటుంది.

(iii) <u>టౌన్‌షిప్</u> – భారీ పరిశ్రమలను నిర్మించే ప్రాంతాల్లో వీటినేర్పాటు చేస్తారు.

- రాష్ట్రప్రభుత్వంచే రూపొందించబడే చట్టాల ద్వారా వీటి నిర్మాణం ఉంటుంది.

Ex: BHEL ప్రాంతంలోని TOWNSHIP.

(iv) <u>నోటిఫైడ్ ఏరియా</u> – ప్రత్యేక వర్గాలు, ప్రత్యేక ప్రయోజనాలు, ప్రత్యేక ప్రాంతాల దృష్ట్యా వీటిని ఏర్పాటు చేస్తారు.

## 74 వ రాజ్యాంగ సవరణ

| | | |
|---|---|---|
| 243-P : నిర్వచనాలు | 243-V : అర్హతలు, అనర్హతలు | 243-ZB : కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తింపు |
| Q : వ్యవస్థాపనం | W : అధికారాలు | ZC : మినహాయింపులు |
| R : నిర్మాణం | X : ఆదాయాలు | ZD : Zilla Planning Board |
| S : వార్డుల విభజన | Y : State F.C | ZE : Metropolitan planning Board |
| T : రిజర్వేషన్లు | Z : ఆడిటింగ్ | ZF : పాతశాసనాల వర్తింపు |
| U : పదవీకాలం | 243-ZA : ఎన్నికల సంఘం | ZG : ట్రిబ్యునళ్ళు |

> <u>243-P : నిర్వచనాలు</u>

- స్థానిక సంస్థల్లోని మున్సిపల్ సంస్థల నిర్వచనాలను గవర్నర్ నోటిఫికేషన్ ద్వారా తెలియజేస్తారు.
- పురపాలక సంఘం, నగర కార్పొరేషన్, వార్డులు, డివిజన్లు, జనాభా మొదలైన అంశాలను నోటిఫికేషన్‌లో పేర్కొంటారు.
- రాష్ట్రప్రభుత్వం (శాసనసభ) గవర్నర్ నోటిఫికేషన్ననుసరించి చట్టాలు రూపొందిస్తుంది మరియు మార్పులు చేస్తుంది.

> <u>243-Q : వ్యవస్థాపనం</u>

- పట్టణ, నగరపాలక సంస్థలను 4 రకాలుగా వర్గీకరించారు.
  - <u>మెట్రోపాలిటన్ నగరాలు;</u> 10 లక్షలు మించి జనాభాగల నగరాలను మెట్రోపాలిటన్ నగరపాలక సంస్థలుగా ఏర్పాటు చేస్తారు.
  - <u>నగరపాలక సంస్థలు;</u> 3 లక్షలు మించి జనాభాగల నగరాలను నగర కార్పొరేషన్లుగా ఏర్పాటు చేస్తారు.
  - <u>మున్సిపల్ కౌన్సిల్స్;</u> 25,000 మించి జనాభాగల పట్టణాలను మున్సిపల్ కౌన్సిల్స్ గా ఏర్పాటు చేసారు.

• నగర పంచాయితీ: గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతంగా వేగవంతంగా అభివృద్ధి చెందే ప్రాంతాలను నగర పంచాయితీలుగా ఏర్పాటు చేస్తారు.

» 243-R: నిర్మాణము

— పై 4 రకాలైన సంస్థల్లోని సభ్యులను ప్రజలు ప్రత్యక్ష ప్రాతిపదికన ఎన్నుకుంటారు.

— మెట్రోపాలిటన్ మేయర్, నగర కార్పొరేషన్ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ అనగా ఆయా సంస్థల అధిపతులను పరోక్షంగా ఆ సంస్థల సభ్యులు ఎన్నుకుంటారు.

— నగర పంచాయితీ అధ్యక్షుడిని ప్రత్యక్ష పద్ధతిన ఎన్నుకుంటారు.

* నగర పంచాయితీ అధ్యక్షుల ఎంపిక ప్రత్యక్షమా? లేక పరోక్షమా? అనే అంశం రాష్ట్రప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

» 243-S: వార్డుల ఏర్పాటు

— నగరపాలక & పట్టణ పాలక సంస్థలను కొన్ని వార్డులు/డివిజన్లుగా ఏర్పాటుచేస్తారు.

• మెట్రోపాలిటన్ నగరాలు: ఈ సంస్థల్లో 100 నుండి 200 వరకు డివిజన్లు ఉంటాయి. ఈ డివిజన్ల నుండి ఎన్నుకోబడే సభ్యులను 'కార్పొరేటర్లు' అంటారు.

* భారతలో అత్యధికంగా డివిజన్లు గల కార్పొరేషన్: బృహన్ ముంబై నగర కార్పొరేషన్ [228]
రాష్ట్రప్రభుత్వం నగర పరిమాణాన్ని అనుసరించి మార్పులు చేయవచ్చు.

• నగర కార్పొరేషన్: ఈ రకమైన కార్పొరేషన్లయందు 50 నుండి 100 డివిజన్లుంటాయి. ఈ డివిజన్ల సభ్యులు కూడా 'కార్పొరేటర్లే'.

• మున్సిపాలిటీలు: పట్టణ పురపాలక సంఘాలయందు 23 నుండి 50 వరకు వార్డులుంటాయి. ఈ వార్డుల సభ్యులను 'కౌన్సిలర్లు' అంటారు.

• నగర పంచాయితీ: నగర పంచాయితీ వార్డు సభ్యుల సంఖ్య వాటిలోని జనాభాననుసరించి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిస్తాయి.

* పెరుగుతున్న జనాభా మరియు అభివృద్ధి, అవసరాల దృష్ట్యా మన దేశంలో '6' మహానగరాలను ఏర్పాటు చేశారు. వీటిపై పూర్తి అధికారం, నియంత్రణలు రాష్ట్రప్రభుత్వాలకున్నప్పటికీ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ యొక్క పర్యవేక్షణ ఉంటాయి.

» 243-T: రిజర్వేషన్లు

— పట్టణ & నగరపాలక సంస్థలయందు కొన్ని స్థానాలను జనాభా ప్రాతిపదికపై SC, ST లకు కేటాయిస్తారు.

— SC, ST లకు కేటాయించిన స్థానాల్లో 1/3 వంతు స్థానాలను మహిళలకు కేటాయించాలి.

— మొత్తం స్థానాల్లో 1/3 వంతు స్థానాలను మహిళలకు కేటాయించాలి.

— ఇతర వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రప్రభుత్వాలకు కలదు.

— AP లో BC లకు 34% స్థానాలను రిజర్వ్ చేయటం జరిగింది.

* పట్టణ ప్రపాలక సంస్థలయందు మరియు నగర కార్పొరేషన్లయందు ఇద్దరు చొప్పున మహానగరాల్లో ముగ్గురు చొప్పున మైనార్టీ సభ్యుల్ని Co-option చేసుకునే అవకాశం కలదు. 168

> 243-U : పదవీకాలం

- పట్టణ & నగర పాలక సంస్థల పదవీకాలం 5 సం॥లు.
- పదవీకాలం ముగియకముందే ఈ సంస్థలను రాష్ట్రప్రభుత్వం రద్దు చేయవచ్చు.
- ఏవైనా స్థానాలకు ఖాళీలేర్పడినప్పుడు ఉపఎన్నికల ద్వారా ఎన్నుకోబడే సభ్యుల పదవీకాలం మిగతాకాలం వరకే ఉంటుంది.
- సంస్థ యొక్క మొత్తం ఎన్నికలు కాలయాపన ద్వారా జరిగినచో పూర్తి పదవీకాలం కొనసాగవచ్చును.
- సంస్థ యొక్క పదవీకాలం 6 నెలల కంటే తక్కువగా ఉన్నట్లయితే ఉపఎన్నికలవసరం లేదు.

> 243-V : అర్హతలు, అనర్హతలు

- MP లుగా & MLA లుగా పోటీ చేయుటకు వర్తించే అన్ని అర్హతలు, అనర్హతలూ దీనికి వర్తిస్తాయి.
- ఈ సంస్థలకు పోటీ చేయు అభ్యర్థుల కనీస వయస్సు 21 సం॥లు ఉండాలి.
- పోటీచేయు సంస్థ పరిధిలోని ఓటరై ఉండాలి.
- 1995 నుండి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులు.

> 243-W : అధికారాలు

- 12వ షెడ్యూల్‌లోని '18' అంశాలపై పట్టణ & నగర పాలక సంస్థలకు అధికారాలను బదిలీ చేశారు.
- మొత్తం అంశాలలో '11' అంశాలు 'విధ్యుక్త అంశాలు' [తప్పనిసరి] కాగా '7' అంశాలు 'విస్తృత' అంశాలు [ఐచ్ఛిక అంశాలు].
- పట్టణాభివృద్ధిలో కీలకపాత్ర పోషించే మంచినీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుద్దీపాలు, పార్కులు, ఆడిటోరియంలు, బ్రిడ్జిలు, పర్యావరణ సంక్షేమం అంశాలు చేర్చబడ్డాయి.

* ఈ అధికారాల బదిలీ విషయం రాష్ట్రప్రభుత్వాల విచక్షణపైనే ఆధారపడి ఉంటుంది.

> 243-X : ఆదాయాలు

- పట్టణ & నగరపాలక సంస్థలు క్రింది మార్గాల్లో ఆదాయాలను సమకూర్చుకుంటున్నవి.
  - కేంద్రప్రభుత్వం సమకూర్చే వనరులు;
  - రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చే నిధులు;
  - అద్దెలు, అమ్మకాల ద్వారా వచ్చేరాబడులు;
  - విరాళాలు;
  - పన్నులు;
    - ⇔ త్రాగునీరు పన్ను
    - ⇔ ఇంటి పన్ను
    - ⇔ ఆస్తి పన్ను
    - ⇔ Advertisements
    - ⇔ మార్కెట్లు, సంతలు

» 243-Y : రాష్ట్ర ఆర్థిక సంఘం

— 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా 243(I) అధికరణలో చేర్చిన అంశాలు అన్నీ 243(Y) అధికరణంగా వర్తిస్తాయి.

* రాష్ట్రంలోని పట్టణ & నగరపాలక సంస్థలు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే.

* కేంద్ర ప్రభుత్వం సమకూర్చాల్సిన నిధులను గురించి మరియు అదనపు ఆర్థిక వనరుల సమీకరణపై అనేక సలహాలు, సూచనలను ఈ సంఘం సూచిస్తుంది.

» 243-Z : ఆడిటింగ్

— స్థానిక సంస్థల ఖర్చులను, ఖాతాలను ప్రస్తుతం 3 రకాలుగా ఆడిట్ చేస్తున్నారు.

- Local Fund Audit
- శాఖాపరమైన Audit
- సాధారణ Audit

* స్థానిక సంస్థల Audit ను CAG పరిధిలోకి తీసుకొచ్చినప్పటికీ ఆచరణలో సాధ్యం కాకపోవడంతో ఈ విధమైన Audit చేస్తున్నారు.

» 243-ZA : రాష్ట్ర ఎన్నికల సంఘం

— రాష్ట్ర స్థాయిలో గవర్నర్ చే నియమించబడే రాష్ట్ర ఎన్నికల సంఘం పట్టణ & నగరపాలక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తుంది.

— రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌ను గవర్నర్ నియమించినప్పటికీ HC న్యాయమూర్తిని తొలగించే పద్ధతిలో రాష్ట్రపతి తొలగిస్తారు.

» 243-ZB : కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తింపు

— కేంద్రపాలిత ప్రాంతాల్లో పట్టణ & నగరపాలక సంస్థలపై కేంద్రప్రభుత్వానికి అధికారాలు కలవు.

— ఢిల్లీ & పాండిచ్చేరిలు ప్రత్యేక చట్టాలను రూపొందించుకోవచ్చును. కానీ ఆ చట్టాలు కేంద్రప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు లోబడే ఉండాలి.

* కేంద్రపాలిత ప్రాంతాల్లోని స్థానిక సంస్థలపై కేంద్ర హోంశాఖ నియంత్రణను కలిగి ఉంటుంది.

» 243-ZC: మినహాయింపులు

— మనదేశంలో Tribal Development Councils ను ఏర్పాటు చేసిన ప్రాంతాలయందు స్థానిక సంస్థల ఏర్పాటు విషయానికి మినహాయింపు కలదు. 69

* 243(M)లో పేర్కొన్న మినహాయింపులన్నీ ఇక్కడ కూడా వర్తిస్తాయి.

» 243-ZD: ZPB జిల్లాలోని గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తుంది.

» 243-ZE: Metropolitan Planning Board

— మెట్రోపాలిటన్ నగరాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కేవలం నిర్మాణపరమైన, నిర్వహణాపరమైన అభివృద్ధి విషయంలోనే కాకుండా సాధారణ అభివృద్ధిపైనకూడా దృష్టిని కేంద్రీకరించాల్సి ఉన్నది.

— మెట్రోపాలిటన్ నగరాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించుటకు ఈ బోర్డును ఏర్పాటు చేస్తారు.

— మొత్తం సభ్యుల సంఖ్య: 24

— చైర్మన్‌గా నగర మేయర్ వ్యవహరిస్తారు.

— Member Secretary గా మున్సిపల్ కమీషనర్ వ్యవహరిస్తారు.

— నలుగురు సభ్యుల్ని రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది.

— 18 మంది సభ్యులను నగరపరిధిలోని కార్పొరేటర్లు & ఇతర సంస్థల ప్రతినిధులు [విలీనం చేయబడ్డ పట్టణ & గ్రామాల ప్రతినిధులు] ఎన్నుకుంటారు.

— ఈ Board తన నివేదికను రాష్ట్రప్రభుత్వానికి సమర్పిస్తుంది. ఒక కాపీని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకూ పంపిస్తుంది.

» 243-ZF: పాతశాసనాల వర్తింపు

— ఈ చట్టం అమల్లోకి వచ్చిన సంవత్సరం వరకూ ఆ రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన పాతశాసనాలను వర్తింపజేయవచ్చు.

— 74వ సవరణ మౌలిక స్వరూపానికి భంగం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో మార్పులు చేయవచ్చును.

» 243-ZG: Tribunals

— పట్టణ & నగరపాలక సంస్థల ఎన్నికల వివాదాలను పరిష్కరించుటకు Tribunals ను ఏర్పాటు చేస్తారు.

— రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానుసారం ప్రత్యేక ట్రిబ్యునళ్ల ఏర్పాటు చేయవచ్చు లేదా దిగువ న్యాయస్థానాలకు ఆ బాధ్యత అప్పగించవచ్చును.

— A.Pలో జిల్లా సెషన్స్ కోర్టులు పట్టణ & నగరపాలక సంస్థల సా. ఎన్నికల వివాదాలను విచారించే ట్రిబ్యునళ్లుగా వ్యవహరిస్తాయి.

* వార్డులు, డివిజన్ల ఏర్పాటు; రిజర్వేషన్ల కేటాయింపులు మొదలగు వాటిపై విచారించే అధికారం ఈ ట్రిబ్యునళ్లకు ఉండదు.

## APలో పట్టణ & నగరపాలక సంస్థలు:

» 1950 లో హైదరాబాద్ నగరపాలక సంస్థను ఏర్పాటు చేసి, 1951 నుండి పని చేయుట ప్రారంభమైంది.

» 1955లో హైదరాబాద్, సికింద్రాబాద్‌లను విలీనం చేసి నగర కార్పొరేషన్‌గా చేశారు.

» 1971లో హైదరాబాద్, సికింద్రాబాద్‌లను వేరుచేసి; 1986 లో తిరిగి విలీనం చేశారు.

* 1965లో AP Muncipal చట్టాన్ని రూపొందించారు.

» 1985లో TDP హయాంలో దీనిలో సవరణలు చేశారు.

» 74 వ సవరణ తర్వాత 1994లో తిరిగి మున్సిపల్ చట్టంలో సవరణలు చేశారు.

» 2005లో AP Muncipal Act ను సవరిస్తూ పట్టణ & నగరపాలక సంస్థల అధిపతులు చైర్మన్ & మేయర్లను పరోక్ష పద్ధతిన ఎన్నుకునే విధానం ప్రవేశపెట్టారు.

» ప్రస్తుతం మన రాష్ట్రంలో నగర కార్పొరేషన్ల సంఖ్య — 15

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | అనంతపూర్ | వరంగల్ | ఏలూరు |
| విజయవాడ | కడప | కరీంనగర్ | రాజమండ్రి |
| విశాఖపట్నం | కర్నూలు | నెల్లూరు | కాకినాడ |
| తిరుపతి | నిజామాబాద్ | గుంటూరు | |

» ప్రస్తుతం రాష్ట్రంలోగల మున్సిపాలిటీల సంఖ్య — 119

» రాష్ట్రంలో మరో 38 మున్సిపాలిటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు కలవు.

» పురపాలక & నగరపాలక సంస్థలకు ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన నిర్వహిస్తున్నారు.

» కౌన్సిలర్‌గా పోటీచేయు సాధారణ అభ్యర్థులు 500/- లను, SC ST అభ్యర్థులు 250/- డిపాజిట్‌గా చెల్లించాలి.

» కార్పొరేషన్‌లో కార్పొరేటర్లుగా పోటీ చేయు అభ్యర్థులు సాధారణ అభ్యర్థులు 2000/-, SC ST అభ్యర్థులు 1000/- డిపాజిట్ చెల్లించాలి.

» నగర మేయర్ నెలసరి వేతనం: 14,000/-

Dy. మేయర్ వేతనం: 8,000/-

» కార్పొరేటర్లు ప్రతినెలలో జరిపే సమావేశానికి హాజరైనప్పుడు Sitting ఫీజుగా 3,000/- పొందుతారు.

» నగర కార్పొరేషన్ సమావేశానికి గల కోరం 1/2 వంతు.

» పట్టణ మున్సిపల్ ఛైర్‌పర్సన్ నెలసరి వేతనం: 8,000/-

వైస్-ఛైర్మన్ వేతనం: 3,200/-

» ప్రతి నెలలో జరిపే సమావేశాలకు హాజరయ్యే కౌన్సిలర్లు Sitting Fees గా 1850/- పొందుతారు.

» మున్సిపాలిటీ సమావేశానికి అవసరమైన కోరం 1/3 వంతు.

» APలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు & మున్సిపాలిటీల ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన జరుగుతున్నాయి.

» మున్సిపల్ ఎన్నికల్లో 'విప్' జారీ చేయవచ్చు.

» ఛైర్ & వైస్-ఛైర్ పర్సన్, మేయర్ & Dy. మేయర్లపై అవిశ్వాసతీర్మానం పెట్టవచ్చును.

» పదవిలోకి వచ్చిన 4 సం,ల తర్వాత మాత్రమే అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

» హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రప్రభుత్వ జీవోననుసరించి Ex-officio సభ్యులుగా ఓటింగ్‌లో పాల్గొనవచ్చును.

» సాధారణంగా 2/3 వంతు సభ్యుల సంతకాలతో నోటీసునిచ్చి మెజార్టీ సభ్యుల సమావేశానికి హాజరై సాధారణ మెజార్టీతో ఛైర్‌పర్సన్ & మేయర్లను తొలగించవచ్చు.

» మున్సిపల్ ఛైర్మన్ & మేయర్ పదవులకు రిజర్వేషన్లు వర్తిస్తాయి.

» రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని రిజర్వేషన్లు నిర్ణయిస్తారు.

» Dy. మేయర్, వైస్-ఛైర్‌పర్సన్‌లకు రిజర్వేషన్లు వర్తించవు.

మున్సిపాలిటీల రకాలు:

(A) Selection Grade Municipalities —
— 80 లక్షలు మించి ఆదాయంగల మున్సిపాలిటీలు.

(B) Special Grade Municipalities
— 50 నుండి 80 లక్షల మధ్య ఆదాయం పొందే మున్సిపాలిటీలు.

(C) First Grade Municipalities
— 30 నుండి 50 లక్షల మధ్య ఆదాయం పొందే మున్సిపాలిటీలు.

(D) Second Grade Municipalities
— 15 నుండి 30 లక్షల మధ్య ఆదాయం పొందే మున్సిపాలిటీలు.

(E) Third Grade Municipalities
— 15 లక్షల కంటే తక్కువ ఆదాయం పొందే మున్సిపాలిటీలు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# నాల్గవ అధ్యాయం

## భారతదేశం – సంక్షేమ యంత్రాంగం

170

» ప్రాచీన రాజ్యాలను రక్షక రాజ్యాలుగా పేర్కొంటారు.

» శాంతి భద్రతల పరిరక్షణ, దేశరక్షణ వంటి పోలీస్ విధులను మాత్రమే నెరవేర్చుటవలన వాటిని 'పోలీస్ రాజ్యాలు' అనేవారు.

» ఆధునిక రాజ్యాలను శ్రేయోరాజ్యాలు & సంక్షేమ రాజ్యాలుగా వర్ణిస్తారు.

» ఆధునిక కాలంలో ప్రజలకు అనేక సేవలందిస్తున్న నేటి రాజ్యాలను సేవారాజ్యాలుగా వర్ణించినవారు – రోస్కోపౌండ్.

» శ్రేయోరాజ్య భావన యూరప్ ఖండంలో ఉద్భవించినది.

» జెర్మీ బెంథామ్ ప్రవేశపెట్టిన ఉపయోగితావాద సిద్ధాంతం శ్రేయోరాజ్య భావనను పటిష్టం చేసినది.

» శ్రేయోరాజ్య భావన ప్రధాన లక్ష్యం, "అత్యధిక ప్రజల అత్యధిక సంతోషం".

» ప్రాచీన భారత సూక్తి అయిన "సర్వేజనా: సుఖినో భవంతు" అనే అంశం రాజ్యాంగ నిర్మాతలను ప్రభావితం చేసినది.

» భారత రాజ్యాంగంలో సంక్షేమ భావన పొందుపరచుటకు గల ప్రధాన కారణాలు రెండు.

* వివక్షతను నిర్మూలించడం.
* పీడనకు గురైన వర్గాలకు ప్రత్యేకావకాశాలు కల్పించడం.

» రాజ్యాంగంలోని అనేక భాగాలలో సంక్షేమానికి సంబంధించిన అనేక విషయాలు పొందుపరిచారు.

1. రాజ్యాంగ ప్రవేశిక:

– భారత రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాలను తెలియజేస్తుంది.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Ph : 9704138226

– సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో న్యాయాన్నందించడం.

– అంతస్తుల్లోను, అవకాశాల్లోనూ అందరికీ సమానత్వం.

– సామాజిక జీవనానికి సామరస్యాన్ని సమకూర్చే ఐక్యత, సమగ్రతతో పాటు భారత ప్రజలమధ్య సోదరభావం పెంపొందించడం.

పై అంశాలు భవిష్యత్ జీవనానికి మార్గదర్శకాలు.

* "భారత రాజ్యాంగం యొక్క సంక్షేమ రహస్యసూత్రం రాజ్యాంగ ప్రవేశికలోనే ఇమిడి ఉన్నది" — J. B. కృపలానీ.

2. షెడ్యూళ్లు:

* — రాజ్యాంగంలోని 5,6 షెడ్యూళ్లు/షెడ్యూల్డ్ జాతులు, ST & ఆదివాసీ ప్రాంతాలలో జీవించే ప్రజల అభ్యున్నతికై ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టాలి.

3. ప్రాథమిక హక్కులు:

— 15(3) అధికరణ: స్త్రీలకోసం, పసిపిల్లలకోసం కల్పించే ప్రత్యేక అవకాశాలను వివక్షతగా భావించరాదు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

— 15(4) అధికరణ: SC, STలకు విద్యాసంస్థల్లో కల్పించే రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కలదు.

— 15(5) అధికరణ: Private & ఉన్నత విద్యాసంస్థల్లో OBC లకు కల్పించిన రిజర్వేషన్లు.

* 93 వ రాజ్యాంగ సవరణ ద్వారా 2006 లో ఈ అధికరణను చేర్చారు.

— 16(4) అధికరణ: వెనుకబడిన వర్గాలకు ఉద్యోగాల్లో కల్పించే రిజర్వేషన్లు సమాన అవకాశాలకు భిన్నంకాదు.

— 16(4A) అధికరణ: వెనుకబడిన వర్గాలకు ఉద్యోగాల్లో కల్పించే ప్రమోషన్లలో కల్పించే రిజర్వేషన్లు.

* 82 వ రాజ్యాంగ సవరణ ద్వారా 2000సం॥లో ప్రత్యేకమైన Qualifying మార్కులు నిర్ణయించడం, కొన్ని సందర్భాల్లో మినహాయింపునివ్వొచ్చు.

* 85 వ సవరణ — ప్రమోషన్లలో ద్వారా కల్పించే రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత

* 2002 లో S.C ప్రమోషన్లలో కల్పించే రిజర్వేషన్లను సమర్థించినది.

— 17 వ అధికరణ: అస్పృశ్యతను నిషేధించగా, దాన్ని అమలుచేయడంలో భాగంగా 1955, అస్పృశ్యతా నివారణా చట్టం; 1976 - పౌర హక్కుల చట్టాన్ని ప్రవేశపెట్టారు.

* — 23,24 అధికరణల ద్వారా పేదవాళ్ళ, దోపిడీని నిర్మూలించుటకు వెట్టి-చాకిరీ, కట్టు బానిసత్వాలను రద్దు చేశారు. 1H

— 1986లో బాలకార్మిక నిషేధ-చట్టం చేశారు.

— 25(3) అధికరణ ద్వారా దేవాలయాల్లోనూ, పబ్లిక్ స్థలాల్లోనూ సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రవేశానికి ప్రభుత్వం చట్టాలు రూపొందించవచ్చు.

— 29, 30 అధికరణాల ప్రకారం; భారతదేశంలో భిన్న భాషలు, సంస్కృతులు చెందిన ప్రజలు అనగా మైనార్టీలు కూడా తమ భాషను, లిపిని మరియు సంస్కృతులను అభివృద్ధి చేసుకునే అవకాశం కలదు.

4. ఆదేశిక సూత్రాలు :

» 38 అధికరణ ద్వారా దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయన్యాయాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

* ఆర్థికంగా & సామాజికంగా వ్యక్తులు, వర్గాలమధ్య మధ్యదేశంలో పెరుగుతున్న అసమానతలను తగ్గించుటకు చర్యలు చేపట్టడం.

» 39 అధికరణ- సంపద కొద్దిమంది చేతుల్లోన కేంద్రీకృతం కాకుండా సంపదను మరియు సహజ వనరులను ప్రజలందరి ప్రయోజనం కోసం వినియోగించడం.

CITY XEROX
1-10-207/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

» స్త్రీ,పురుష తేడాల్లేకుండా సమాన పనికి, సమానవేతనం కల్పించడం.

» 39(A) అధికరణ- ప్రజలకు ఉచిత న్యాయ సేవా సహాయాన్ని అందించడం.

» 41వ అధికరణ- తగినంత జీవనోపాధిని లేదా జీవనభృతిని కల్పించడం.

» 42వ అధికరణ- మాతాశిశు సంక్షేమం కోసం పాటుపడటం.

» 43వ అధికరణ- కనీస వేతన చట్టాలను రూపొందించడం.

» ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ ఒకే విధంగా వర్తించేట్లు Common Civil Code ను ఏర్పాటు చేయడం.

» 46వ అధికరణ- సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వాలు ప్రత్యేకావకాశాలను కల్పించాలి.

* మద్రాసు ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్ చట్టాన్ని — చంపకం దొరైరాజన్ కేసులో S.C కొట్టివేసింది.

* మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 15(4), 16(4) అధికరణలను రాజ్యాంగంలో చేరుస్తూ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించారు.

* 1963 లో M.R. బాలాజీ Vs కర్నాటక ప్రభుత్వం వ్యాజ్యంలో రిజర్వేషన్లు 50% మించకుండా ఏర్పాటు చేయాలని సూచించారు.

* దేవదాసన Vs భారత ప్రభుత్వం వ్యాజ్యంలో S.C 1964 లో రిజర్వేషన్లు 50% మించరాదని తీర్పిచ్చింది.

* 1993 లో ఇందిరా సహానీ Vs భారత ప్రభుత్వం వ్యాజ్యంలో సుప్రీంకోర్టు BC లకు కల్పించే రిజర్వేషన్లను సమర్థిస్తూ రిజర్వేషన్లు 50% మించరాదని తీర్పిచ్చింది.

* 76 వ సవరణ ద్వారా తమిళనాడులోని రిజర్వేషన్ల శాతాన్ని 69 వరకూ పెంచుతూ 9 వ షెడ్యూల్లో చేర్చారు.

* అశోక కుమార్ Vs భారత ప్రభుత్వం వ్యాజ్యంలో S.C 9 వ షెడ్యూల్‌ను కూడా న్యాయసమీక్షకు గురిచేస్తానని 1973 తర్వాత దీనిలో చేర్చబడ్డ అంశాలన్నింటినీ న్యాయసమీక్షకు గురిచేస్తానని తీర్పివ్వడం గమనార్హం.

5. ప్రత్యేక వర్గాలకు ప్రత్యేక అవకాశాలు:

» రాజ్యాంగంలోని 16 వ భాగంలో 330 – 342 వరకు గల అధికరణాలలో ప్రత్యేక వర్గాలకు కల్పించబడ్డ ప్రత్యేక అవకాశాలను తెలియజేశారు.

» 330 అధికరణ — లోకసభలో SC, ST లకు రిజర్వు చేయాల్సిన సీట్లను గురించి తెలియజేస్తున్నది.

» 332 అధికరణ — శాసనసభలలో SC, ST లకు కల్పించే రిజర్వేషన్ల గురించి.

» 334 అధికరణ — ఆయా వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లు 60 సం||ల తర్వాత రద్దవుతాయి.

» 9 వ రాజ్యాంగ సవరణ మొదలుకొని ప్రతి 10 సం||లకు ఒకసారి రిజర్వేషన్లు పొడిగిస్తున్నారు.

* ఇటీవల పార్లమెంటు ఆమోదించిన 95వ రాజ్యాంగ సవరణా బిల్లును అనుసరించి రిజర్వేషన్లు 2010 నుండి 2020 కి పొడిగించారు. 172

≫ <u>335 అధికరణ</u>- ప్రభుత్వం కల్పించే అవకాశాల్లో ఏ వర్గానికైనా సరైన ప్రాతినిధ్యం లభించలేదని ప్రభుత్వం భావించినప్పుడు ఆ వర్గాలకు ప్రత్యేక అవకాశాలను కల్పించొచ్చు.

≫ ప్రత్యేకావకాశాలు కల్పించే సందర్భంలో సాధారణ పరిపాలనా సామర్థ్యానికి భంగం కలగకుండా చర్యలు చేపట్టాలి.

≫ <u>338 అధికరణ</u>- భారత రాష్ట్రపతి SC ల స్థితిగతులపై అధ్యయనం చేసి వారి సంక్షేమానికై చర్యలు సూచించాల్సిందిగా కోరుతూ రాష్ట్రపతి ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయవచ్చు.

≫ <u>338 (A) అధికరణ</u>- రాష్ట్రపతి STల స్థితిగతులపై అధ్యయనం చేసి వారి సంక్షేమానికి సూచనలు చేయాలని కోరుతూ ప్రత్యేక కమీషన్‌ను ఏర్పాటు చేయవచ్చు.

≫ <u>339 అధికరణ</u>- SC, STల సంక్షేమంకోసం చేపట్టాల్సిన చర్యలను గురించి కేంద్రం రాష్ట్రాలకు ఆదేశిస్తుంది. రాష్ట్రాలు వాటిని తప్పనిసరిగా పాటించాలి.

≫ <u>340 అధికరణ</u>- భారత్‌లోని ఇతర వెనుకబడిన తరగతుల (OBC) సంక్షేమానికై తగిన చర్యలు సూచించాల్సిందిగా కోరుతూ రాష్ట్రపతి ప్రత్యేక కమీషన్‌ను నియమించవచ్చు.

≫ <u>341 అధికరణ</u>- రాష్ట్రపతి ఆయా రాష్ట్రాల గవర్నర్లను సంప్రదించిన తర్వాత SC ల నిర్ధారణాన్ని నోటిఫికేషన్‌ద్వారా తెలియజేస్తారు.

* రాష్ట్రపతి నోటిఫికేషన్ ననుసరించి పార్లమెంటు చట్టాలు చేస్తుంది. ఈ చట్టాలపై న్యాయస్థానాల్లో సవాల్ చేయరాదు.

≫ <u>342 అధికరణ</u>- రాష్ట్రపతి ఆయారాష్ట్రాల గవర్నర్లను సంప్రదించి STల నిర్ధారణాన్ని నోటిఫికేషన్ ద్వారా తెలియజేస్తారు.

* దీనిననుసరించి పార్లమెంటు చట్టాలు చేస్తుంది. ఈ చట్టాలను ఏ న్యాయస్థానంలోనూ సవాల్ చేయరాదు.

## 6. ఇతర అంశాలు:

* 366(25) అధికరణ — SC లకు సంబంధించిన నిర్వచనాలను, వాటికి కల్పించిన నియమ నిబంధనలు, రక్షణలు వాటి అమలు సంబంధించిన అంశాలపై వివరణ ఇస్తున్నది.
* 350(A) అధికరణ — మాతృభాషలో విద్యాబోధనకై కేంద్రం రాష్ట్రాలను ఆదేశిస్తుంది.
* 350(B) అధికరణ — మైనార్టీ భాషల అమలు, సంక్షేమానికై కేంద్రం ఆదేశాలు జారీచేయవచ్చు.
* 275(1) అధికరణ — SC, ST ల సంక్షేమానికై కేంద్ర ప్రభుత్వం తన సంఘటిత నిధినుండి నిధులను విడుదల చేస్తుంది.
* 243(D) - అధికరణ — PR సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించబడ్డాయి.
* 243(T) అధికరణ — పట్టణ & నగరపాలక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు.

» స్థానిక స్వపరిపాలనా సంస్థల్లో మైనార్టీలకు ప్రాతినిధ్యం కల్పించుటకు ఆయా వర్గాలనుండి సభ్యులను co-option చేసుకునే అవకాశం కల్పించారు.

## SC కమీషన్:

- 1931 లో J.J. హట్టన్ నివేదికానుసారం దేశంలో మొదటిసారిగా SC లకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలనే యోచన చేశారు. 173
- రామ్సే మెక్‌డొనాల్డ్ యొక్క ప్రకటన (కమ్యునల్ అవార్డ్), 1933 లో ప్రకటించిన శ్వేత పత్రాన్ననుసరించి 1935-భారత ప్రభుత్వ చట్టం ద్వారా బలహీనవర్గాలకు ప్రత్యేకావకాశాలను కల్పించారు.
- రాజ్యాంగంలోని 46వ అధికరణను అనుసరించి విద్యాపరంగా, సామాజికంగా వెనుకబడ్డ వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వాలు చట్టాలు రూపొందించాయి.
- 1978 లో జనతా ప్రభుత్వకాలంలో భోలానాథ్ పాశ్వాన్ శాస్త్రి నేతృత్వంలో SC, STలకు కలిపి ఒక జాతీయ కమీషన్ ఏర్పడింది.
- 1990లో వి.పి.సింగ్ హయాంలో 65వ రాజ్యాంగ సవరణ ద్వారా "National Commission for SCs & STs" అని పేరొంటూ ఈ కమీషన్‌కు రాజ్యాంగబద్ధత కల్పించారు.
- కమీషన్ మొదటి ఛైర్‌పర్సన్ : రామ్‌ధన్.
- 338 అధికరణ — జాతీయ SC కమీషన్‌ను ఏర్పాటు చేస్తారు.
- 2003 లో 89వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రత్యేక ST కమీషన్‌ను ఏర్పాటువలన ప్రస్తుతం ఈ కమీషన్ "జాతీయ SC కమీషన్" గానే కొనసాగుతున్నది.
- కమీషన్‌లో ఒక ఛైర్ & వైస్-ఛైర్‌పర్సన్, ముగ్గురు ఇతర సభ్యులు.
- రాష్ట్రపతి SC కమీషన్‌ను నియమిస్తారు.
- కమీషన్ సభ్యుల పదవీకాలం 3 సం॥లు.
- రాష్ట్రపతి వీరి పదవీకాలాన్ని తగ్గించాచ్చు (మధ్యలోనే రద్దు) లేదా పెంచవచ్చు.
- వీరు రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి అందించాలి.
- కమీషన్ ఛైర్‌పర్సన్‌కు కేంద్ర కేబినెట్ హోదాను, సభ్యు వైస్-ఛైర్‌పర్సన్‌కు రాష్ట్ర మంత్రి హోదాను, ఇతర సభ్యులకు కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి హోదాను కల్పిస్తారు.

» SC కమీషన్ ఛైర్‌పర్సన్ హోదారీత్యా NHRC లో Ex-Officio సభ్యులుగా వ్యవహరిస్తారు.

» ఈ కమీషన తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.

» రాష్ట్రపతి ఆ నివేదికను, దానిలోని అంశాల అమలుకోసం ప్రభుత్వం చేపట్టిన చర్యల నివేదికను పార్లమెంటు ముందుంచుతారు.

» జాతీయ SC కమీషన్ సమర్పించిన నివేదికలో రాష్ట్రాలకు సంబంధించిన అంశాలేమైనా ఉంటే రాష్ట్రపతి వాటిని ఆ రాష్ట్ర గవర్నర్లకు పంపిస్తారు.

» కమీషన సివిల్ కోర్ట్ అధికారాల్ని కలిగివుంటుంది.

» ఏ అధికారినైననూ తనముందు హాజరై వాంగ్మూలమివ్వాలని కోరవచ్చును లేదా అఫిడవిట్ సమర్పించాలని కోరవచ్చును.

» ఎలాంటి రికార్డులపైనా పరిశీలించవచ్చును.

» ఆయా వర్గాలకు కల్పించబడ్డ రాజ్యాంగబద్ధమైన అవకాశాలు, చట్టబద్ధమైన అవకాశాలు ప్రభుత్వాలు తీసుకున్న చర్యలపై ఈ కమీషన్ విచారిస్తుంది.

» 1976 - పౌరహక్కుల చట్టం అమలు తీరు, 1989-SC,ST అత్యాచారాల నిరోధ చట్టం అమలు తీరుపైనా ఈ కమీషన్ విచారణ చేస్తుంది.

» ప్రభుత్వాలు ఈ వర్గాల సంక్షేమాన్నుద్దేశించి తీసుకునే చర్యల అమలు తీరును మాత్రమే కాక నూతనంగా ఆ వర్గాలకోసం అమలు చేయబోయే పథకాల గురించి ఈ కమీషన్‌ను సంప్రదించడం తప్పనిసరి.

» ప్రస్తుత జాతీయ SC కమీషన్ ఛైర్‌పర్సన్ : బూటాసింగ్.
[వీరు 2వ సారి తనుపదవిలో కొనసాగుతున్నారు]

» మనదేశంలో "అంటరానితనం (Untouchability)" పదాన్ని మొదటగా వినియోగించినది — J. హైన్‌ఫీల్డ్

» 2001 జనాభా లెక్కల ప్రకారం, భారత జనాభాలో 16.84% మంది ఈ వర్గాలకు చెందిన ప్రజలు కలరు.

» అత్యధిక SC లను కలిగిన రాష్ట్రం — UP.

» ఎక్కువ శాతం SC జనాభాగల రాష్ట్రం - పంజాబ్ (28.64%)

## జాతీయ ST కమీషన్ :

- 89 వ రాజ్యాంగ సవరణ – 2003 & NDA హయాంలో జాతీయ ST కమీషన్‌ను 338(A) అధికరణ ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.
- జాతీయ ST కమీషన్‌ను రాష్ట్రపతి నియమిస్తారు.
- ST కమీషన్‌లోని సభ్యుల సంఖ్య '5'.
- ఒక చైర్మన్, వైస్ చైర్మన్ & ముగ్గురు ఇతర సభ్యులు.
- ఈ కమీషన్‌లో ఒక మహిళ తప్పనిసరిగా సభ్యురాలై ఉండాలి.
- కమీషన్ పదవీకాలం : 3 సం॥లు కాగా పదవీకాలం ముగియకముందే రాష్ట్రపతి దీనిని రద్దు చేయవచ్చు లేదా పదవీకాలాన్ని పొడిగించవచ్చును.
- కమీషన్ చైర్మన్‌కు కేంద్ర క్యాబినెట్ హోదాను, వైస్ చైర్మన్‌కు రాష్ట్రమంత్రి హోదాను, ఇతర సభ్యులకు కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి హోదాను కల్పిస్తారు.
- ఈ కమీషన్ చైర్మన్ హోదాలోనే NHRC లో Ex-officio సభ్యులుగా వ్యవహరిస్తారు.
- కమీషన్ మొదటి చైర్మన్ : దిలీప్‌సింగ్ భూరియా.
- " ప్రస్తుత చైర్మన్ : ఊర్మిళాసింగ్.
- " సివిల్‌కోర్ట్ అధికారాలను కలిగివుంటుంది. ఏ అధికారినైనా తనముందు హాజరై వాంగ్మూలం లేదా అఫిడవిట్‌ను సమర్పించాలని కోరవచ్చును.
- ఈ వర్గాలకోసం ఉద్దేశించబడ్డ కార్యక్రమాల అమలు రికార్డుల్ని పరిశీలించవచ్చు.
- ఈ కమీషన్ నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.
- రాష్ట్రపతి ఈ నివేదికతోపాటు, ప్రభుత్వం తీసుకున్న అమలు చర్యల నివేదికను కలిపి పార్లమెంటు ముందుంచుతారు.
- ఈ నివేదికలో ఏవైనా రాష్ట్రాలకు సంబంధించిన అంశాలుంటే రాష్ట్రపతి వాటిని ఆ రాష్ట్ర గవర్నర్లకు పంపుతారు.
- రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా ఈ వర్గాల సంక్షేమానికై ప్రభుత్వాలు చేపట్టిన పథకాల అమలును పరిశీలించి లోపాలతో పాటు తీసుకోవలసిన చర్యల గురించి ఈ కమీషన్ సిఫారసులు చేస్తుంది.
- 1955లో నెహ్రూ STల సంక్షేమానికై 5 సూత్రాల పథకం ప్రవేశపెట్టారు.

- ≫ 1959లో U.B. ధేబర్ నేతృత్వంలో ఈ వర్గాల సంక్షేమానికై తగిన సూచనలు చేయుటకు ఒక కమీషన్‌నేర్పాటుచేశారు.
- ≫ 1969లో షిలావో కమిటీ ఈ వర్గాల సంక్షేమానికై తన సూచనలు చేసింది.
- ≫ 1999లో కేంద్ర మంత్రి మండలిలో ప్రత్యేకంగా STల సంక్షేమానికై ఒక మంత్రిత్వశాఖను ఏర్పాటుచేశారు.
- ≫ 2007లో ప్రత్యేక ఆదివాసీ హక్కుల చట్టాన్ని రూపొందించారు.
- ≫ దేశంలో అధిక రకాలైన STలు నివసించే రాష్ట్రం : ఒరిస్సా
- ≫ అత్యధిక శాతం STలు నివసించే రాష్ట్రం: అరుణాచల్ ప్రదేశ్
- ≫ అత్యధిక జనాభా STలుగా గల రాష్ట్రం : జార్ఖండ్.

## రాష్ట్ర SC, STల కమీషన్ :

- ≫ దేశంలోని 17 రాష్ట్రాలలో ఈ కమీషన్లను ఏర్పాటుచేశారు.
- ≫ APతో సహా 11 రాష్ట్రాల్లోని కమీషన్లు చట్టబద్ధత కలిగి ఉన్నాయి.
- ≫ రాష్ట్ర స్థాయిలో SC, STలకు కలిపి కమీషన్‌నేర్పాటుచేశారు.
- ≫ మొత్తం సభ్యుల సంఖ్య: 4+1.
- ≫ రాష్ట్ర ప్రభుత్వం, ఛైర్మన్ & సభ్యులను నియమిస్తుంది.
- ≫ కమీషన్ పదవీకాలం : 3 సం.లు
- ≫ పదవీకాలం ముగియకముందే రాష్ట్రప్రభుత్వం రద్దు చేయవచ్చు లేదా పదవీకాలాన్ని పొడిగించవచ్చు.
- ≫ ఈ కమీషన్ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది.
- ≫ కమీషన్ ఛైర్మన్‌గా పనిచేసిన మెరుగు నాగార్జున ఇటీవల రాజీనామా చేశారు.

## SC, ST అట్రాసిటీ (అకృత్యాల) నిరోధక చట్టము:

» 1989లో SC, STలపై అకృత్యాలను నిరోధించుటకు ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారు.

» దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఆయా వర్గాలపై జరుగుతున్న దాడులను నిరోధిస్తుంది. 175

» అకృత్యాలు:
- బహిరంగంగా దూషించడం/అవమానించడం;
- భౌతిక దాడులకు పాల్పడటం;
- వివస్త్రలను చేయడం;
- అత్యాచారాలకు పాల్పడటం;
- వారి నివాస ప్రాంతాలనుండి బలవంతంగా ఖాళీ చేయించడం;
- వారి నివాస ప్రాంతాల్లో జంతుకళేబరాలను పడేయటం;
- తినకూడని, తాగకూడని పదార్థాలను బలవంతంగా తాగించడం;
- వారి ఓటుహక్కుకు భంగం కలిగించడం;
- వారి ఆస్తులను ఆక్రమించుకోవడం;
- వారు వినియోగించే మంచినీటి బావుల్ని, చెరువుల్ని కలుషితం చేయడం;
- హత్యలకు పాల్పడటం.

» పై అకృత్యాలకు పాల్పడ్డ సందర్భాల్లో 2 నెలల సాధారణ జైలుశిక్షను మొదలుకొని ఉరిశిక్ష, యావజ్జీవ కారాగార శిక్షలను విధించవచ్చు.

» ఏ అధికారి అయినా ఆయా వర్గాలకు కల్పించిన అవకాశాల అమలును ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నప్పుడు వారిని 6 నెలలపాటు సస్పెండ్ చేయవచ్చు.

» అధికారి 2వ సారి ఉల్లంఘనకు పాల్పడినప్పుడు ఉద్యోగం నుండి తొలగిస్తారు.

» SC, ST కుటుంబాల్లోని సంపాదించే వ్యక్తులు హత్యగావించబడ్డప్పుడు 2 లక్షల నష్టపరిహారంతో పాటు కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం & వారి పిల్లల చదువు బాధ్యతల్ని ప్రభుత్వం స్వీకరిస్తుంది.

» ఆయా వర్గాలు తమనుతాము సంరక్షించుకునే క్రమంలో, అవసరమైతే వారికి ఆయుధాలను సమకూర్చాలని ఈ చట్టం తెలియజేస్తున్నది.

» ఈ కేసులు అధికంగా నమోదయ్యే ప్రాంతాల్లో విచారణకోసం ప్రత్యేక ట్రిబ్యునళ్ళను ఏర్పాటు చేయాలని చట్టం సూచిస్తోంది.

» అనేక రాష్ట్ర ప్రభుత్వాలు (APతో సహా) జిల్లా సెషన్స్ కోర్టులకు విచారణాధికారాలను కల్పించాయి.

» కనీసం 7 సం,లు న్యాయవాదవృత్తి అనుభవంగల వ్యక్తులను ప్రత్యేక Public Prosecutors గా నియమించి బాధితుల తరపున వాదించు-టకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

» ఈ కేసులను నమోదు చేయునప్పుడు కనీసం DSP స్థాయి కలిగిన అధికారి విచారణ తర్వాతనే కేసులను నమోదు చేయాల్సి ఉంటుంది.

» 1995లో ఈ చట్టంలో చేయబడ్డ సవరణను అనుసరించి ఈ చట్టాన్ని దుర్వినియోగపరిచే వ్యక్తులకు కూడా అంతే స్థాయిలో శిక్ష విధించాలని మార్పులు చేశారు.

» ఈ చట్టం అమలుతీరును పర్యవేక్షించుటకు కేంద్ర, రాష్ట్ర & జిల్లా స్థాయిల్లో ప్రత్యేక మండళ్లను ఏర్పాటు చేశారు.

- కేంద్రంలో ప్రధాని నేతృత్వంలో 18 మంది సభ్యుల మండలి;
- రాష్ట్ర స్థాయిలో CM/CS నేతృత్వంలో 25 మంది సభ్యుల మండలి;
- జిల్లా స్థాయిలో కలెక్టర నేతృత్వంలో 16 మంది సభ్యుల మండలి;

* పై 3 మండళ్లలో MLAలు, MPలు; Govt. Officers & అనధికారులు, మంత్రులు, సామాజిక కార్యకర్తలను సభ్యులుగా నియమిస్తారు.

» జిల్లా కమిటీ నివేదికను రాష్ట్ర కమిటీకి, రాష్ట్రాలు తమ నివేదికను కేంద్ర కమిటీకి పంపాలి. మార్చి 31 లోగా ఈ అంశాలపై ఒక నివేదికను ప్రభుత్వం పార్లమెంటు ముందుంచాలి.

* ఈ చట్టంచే శిక్షించబడ్డవారు ఎన్నికల్లో పోటీచేయుటకు అనర్హులు.

# జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ :

- 1993లో ఇందిరా సహానీ Vs భారత ప్రభుత్వం వ్యాజ్యం (మండల్ కేసు) లో S.C ఇచ్చిన తీర్పుననుసరించి, ఆ తీర్పు సందర్భంగా చేసిన సూచన ప్రకారం, జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఏర్పడింది. 176
- 1993లో పార్లమెంటు ఆమోదించిన చట్టాన్ననుసరించి NBC ను ఏర్పరచినందున దీనిని చట్టబద్ధ కమిషన్‌గా చెప్పవచ్చు.
- NBC ను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది.
- కమిషన్‌లో ఛైర్మన్, వైస్-ఛైర్మన్‌లతో పాటు ముగ్గురు ఇతర సభ్యులుంటారు.
- NBC ఛైర్మన్, వైస్-ఛైర్మన్ & సభ్యులకు SC, ST కమిషన్‌లలోని వారికి కల్పించే హోదా & స్థాయిలను కల్పిస్తారు.
- NBC సభ్యులు రాజీనామా పత్రాన్ని కేంద్రప్రభుత్వానికి సమర్పించాలి.
- NBC సభ్యుల పదవీకాలం : 3 సం.లు ముగియకముందే కేంద్రప్రభుత్వం వారిని తొలగించడం లేదా పదవీకాలం పొడిగించవచ్చును.
- NBC ఏర్పడినప్పుడు మొదటి ఛైర్మన్ : R.N. ప్రసాద్
- ప్రస్తుత ఛైర్మన్ : రత్నవేలు పాండ్యన్
- 340 అధికరణ – రాష్ట్రపతి OBC ల స్థితిగతులను అధ్యయనం చేసి వారి సంక్షేమానికై చేపట్టాల్సిన చర్యలను సూచిస్తూ నివేదికను సమర్పించాలని కోరుతూ కమిషన్‌ను ఏర్పాటు చేయొచ్చు.
- రాజ్యాంగ పరంగా, చట్టపరంగా ప్రభుత్వాలు కల్పించిన అవకాశాల అమలుతీరును ఈ కమిషన్ పర్యవేక్షిస్తుంది.
- BCల సంక్షేమానికై చేపట్టాల్సిన చర్యలను సూచిస్తూ కమిషన్ సమర్పించిన నివేదికను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ముందుంచుతుంది.
- 1953 లో నెహ్రూ ప్రభుత్వం 1st BC కమిషన్‌ను కాకాసాహెబ్ కేల్కర్ నేతృత్వంలో ఏర్పాటు చేసింది.
- 1931 జనాభాలెక్కల ఆధారంగా కేల్కర్ కమిషన్ BC ల జనాభా 51.68% ఉన్నట్లుగా పేర్కొన్నది.

➢ BC లకు ప్రభుత్వ అవకాశాలలో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని సూచించింది.

➢ BC లకు రిజర్వేషన్లు కల్పించిన మొదటి రాష్ట్రం : మైసోర్
రెండవది : కర్ణాటక

➢ 1978లో జాతీయస్థాయిలో BC లకు రిజర్వేషన్లు కల్పించే అంశంపై సిఫారసులు చేయుటకుగాను జనతా ప్రభుత్వం మండల్ కమీషన్‌ను నియమించినది.

➢ మండల్ కమీషన్ OBC లకు 27% రిజర్వేషన్లు ఇవ్వాలని సూచించినది.

➢ 1963లో M.R. బాలాజీ కేసులోను, 1964 లో దేవదాసన్ కేసులోను S.C ఇచ్చిన తీర్పు : రిజర్వేషన్లు 50% మించరాదు అని చెప్పడాన్ని దృష్టిలో ఉంచుకొని OBC లకు 27% రిజర్వేషన్లు ఇవ్వాలని మండల్ కమీషన్ సూచన.

➢ 1979లో జనతా ప్రభుత్వం పడిపోవడంతో కమీషన్ సిఫార్సులు అమలవలేదు.

➢ 1990లో వి.పి. సింగ్ ప్రభుత్వం మండల్ కమీషన్ సూచనల అమలుకు శ్రీకారం చుట్టింది.

➢ మండల్ కమీషన్ సిఫారసుల అమలును ఇందిరా సహానీ కేసులో సవాల్ చేయుట జరిగింది.

➢ మండల్ కేసులో S.C ఇచ్చిన తీర్పులో కొన్ని ముఖ్యమైన అంశాలు కలవు.
- OBC లకు కల్పించిన రిజర్వేషన్లను సమర్థించినది.
- OBC లలోని సంపన్న శ్రేణి [క్రీమీలేయర్]ను మినహాయించాలి.
- రిజర్వేషన్లు 50% మించరాదని పునరుద్ఘాటించినది.
- జాతీయ స్థాయిలో BC కమీషన్‌ను ఏర్పాటు చేయాలి.

➢ 93వ సవరణ ద్వారా దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లోను, ప్రైవేటు విద్యాసంస్థల్లోను OBC లకు రిజర్వేషన్లు కల్పించారు.

➢ 2008లో S.C 93 వ సవరణను సమర్థిస్తూ తీర్పునిచ్చింది.

➢ 2007లో National Sample Survey వారు సేకరించిన జనాభా లెక్కలను బట్టి దేశంలో BC ల శాతం 41.36% మాత్రమే.

## రాష్ట్ర BC కమిషన్:

- State Govt. నియమిస్తుంది.
- ఛైర్మన్‌తో పాటు 4గురు ఇతర సభ్యులుంటారు.
- పదవీకాలం 3 సం,లు. కానీ పొడిగించవచ్చు. 177
- కమీషన్ ప్రస్తుత ఛైర్మన్ : జస్టిస్ దాల్వ సుబ్రమణ్యం
- 1963లో APలో 139 కులాలను BC లుగా గుర్తిస్తూ విద్య, ఉద్యోగాలలో 25% రిజర్వేషన్లను AP.H.C కొట్టివేసింది.
- మనోహర ప్రసాద్ నేతృత్వంలోని కమిటీ సూచనమేరకు 1968లో BCలకు 27% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని H.C కొట్టేసింది.
- H.C నిర్ణయాన్ని S.Cలో సవాల్ చేయగా S.C హైకోర్టు తీర్పును రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించినది.
- 1982లో మురళీధరరావు కమీషన్ సూచనమేరకు NTR ప్రభుత్వం 1985లో BCలకు 44% రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన చట్టాన్ని H.C కొట్టివేసింది.
- 1994 నుండి రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో BC లకు రిజర్వేషన్లు కల్పించారు.
- 2008లో AP శాసనసభ చట్టసభల్లోనూ BC లకు రిజర్వేషన్లు కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించినది.

* NBC ఛైర్ పర్సన్ మాత్రం NHRC లో Ex-officio సభ్యులుగా ఉండే అవకాశం లేదు.

## జాతీయ మహిళా కమిషన్ :

≫ 1990లో ఢిల్లీలో HRD శాఖ ఏర్పాటుచేసిన "National Perspective Plan on Women" అనే అంశంపై జరిగిన Seminar లో సభ్యులు జాతీయస్థాయిలో మహిళా కమిషన్ ఏర్పాటును సూచించారు.

≫ 1992లో పార్లమెంటు ఆమోదించిన చట్టాన్ననుసరించి జాతీయ మహిళా కమిషన్ ఏర్పడింది.

≫ మహిళా కమిషన్‌లో చైర్‌పర్సన్, 5గురు సభ్యులు మరియు Member Secretary (1) ఉంటారు.

≫ కేంద్ర ప్రభుత్వం ఈ కమిషన్ సభ్యులను నియమిస్తుంది.

≫ సభ్యుల పదవీకాలం : 3 సం॥లు.

≫ సభ్యుల పదవీకాలాన్ని ప్రభుత్వం పొడిగించవచ్చును లేదా మధ్యలోనే రద్దు చేయవచ్చును.

≫ మొదటి అధ్యక్షురాలు : శ్రీమతి జయంతీ పట్నాయక్

≫ ప్రస్తుత అధ్యక్షురాలు : డా॥ గిరిజావ్యాస్

≫ " Member Secretary : సమీరేంద్ర చటర్జీ

≫ ఈ కమిషన్ తన పని విధానానికి సంబంధించిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

≫ చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వాలు కల్పించిన అవకాశాల అమలు తీరును ఈ కమిషన్ పర్యవేక్షిస్తుంది.

≫ చట్టసభలలో స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ బిల్లు ఆమోదానికి కృషి చేస్తుంది.

≫ పనిచేసే చోట మహిళలపై జరుగుతున్న దాడులను పరిశీలిస్తుంది.

» 2006 లో ప్రవేశపెట్టిన గృహ హింస నిరోధ చట్టం అమలును పరిశీలిస్తుంది. 128

» 73, 74 సవరణల ద్వారా స్థానిక సంస్థల్లో మహిళలకు కల్పించిన రిజర్వేషన్ల అమలు తీరును పరిశీలిస్తుంది.

» పైన పేర్కొన్న అంశాలపై అధ్యయనం చేసే ఈ కమీషన్ తగిన చర్యలను సూచిస్తూ నివేదికను రూపొందిస్తుంది.

» మహిళా కమీషన్ చైర్‌పర్సన్ హోదారీత్యా NHRC లో Ex-officio సభ్యులు.

** » 2001 సం॥ను మహిళా సాధికారితా సంవత్సరంగా పాటించారు.

» 2001–10 వరకు "మహిళా సాధికారితా దశాబ్దం" గా పాటిస్తున్నారు.

## రాష్ట్ర మహిళా కమీషన్:

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

» రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.

» చైర్‌పర్సన్ + 4గురు ఇతర సభ్యులు.

» పదవీకాలం: 3 సం॥లు

» మొదటి చైర్‌పర్సన్: మేరీ రవీంద్రనాథ్

» ఇటీవల 2006 లో కమీషన్‌లోని అంతర్గత కలహాల వల్ల YSR ప్రభుత్వం దీనిని రద్దు చేసింది.

* మహిళా కమీషన్‌లో SCల నుండి ఒకరు, STల నుండి ఒకరిని తప్పనిసరిగా నియమించాలి.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# జాతీయ మైనార్టీ కమిషన్ :

» 1978లో జనతా ప్రభుత్వ కాలంలో మొదటిసారిగా ఈ కమిషనేర్పడింది.

* ఏర్పాటు సమయంలో అధ్యక్షులు: M.R. మినూమసాని

» 1979లో దీనిని చట్టబద్ధం చేసినారు.
అప్పుడు ఛైర్మన్: అహ్మద్ అన్సారీ

» ప్రస్తుతం ఈ కమిషనుకు రాజ్యాంగ బద్ధతను కల్పించుటకు ఉద్దేశించబడిన 103 వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటు ముందు కలదు

» మైనార్టీ కమిషన్‌ను కేంద్రప్రభుత్వం నియమిస్తుంది.

» కమిషన్ పదవీకాలం: 3 సం॥లు.

» సభ్యులు తమ రాజీనామాను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలి.

» కమిషన్ తన నివేదికను కేంద్రానికి సమర్పిస్తుంది.

» కమిషన్ ఛైర్మన్ NHRCలో Ex-Officio సభ్యులు.

» " " & వైస్-ఛైర్మన్ & ఇతర సభ్యులు ఇతర జాతీయ కమిషన్ల సభ్యులకు కల్పించే హోదాను, వసతుల్ని కల్పిస్తారు

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

» ప్రస్తుత ఛైర్మన్: మహ్మద్ షఫీ ఖురేషీ
వైస్-ఛైర్మన్: లూర్దెస్ పింటో

» ఈ కమిషన్‌కు అత్యధికకాలం [8 సం॥] ఛైర్మన్‌గా వ్యవహరించినవారు
— M.H. బేగ్

» భారత రాజ్యాంగం మైనార్టీలను గురించి నిర్వచనం ఇవ్వలేదు.

» చట్టబద్ధంగా మైనార్టీలుగా గుర్తించబడ్డ వారు 2 రకాలు
(a) మతపరమైన మైనార్టీలు - దేశాన్ని యూనిట్‌గా తీసుకుంటారు.
(b) భాషాపరమైన మైనార్టీలు — రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని వీరిని గుర్తిస్తారు.
50% కంటే తక్కువ మంది మాట్లాడే భాష మాట్లాడే వారిని గుర్తిస్తారు.

* ఛైర్మన్ + వైస్-ఛైర్మన్ + 4గురు సభ్యులు.

> రాజ్యాంగ బద్ధంగాను, చట్టబద్ధంగాను మైనార్టీలకు కల్పించిన అమలు తీరును కల్పిస్తుంది. పర్యవేక్షిస్తుంది. 179

> 1954లో కేంద్ర వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని ఆమోదించారు.

> ఫజల్ అలీ సూచన మేరకు 1957లో మైనార్టీ భాషల కార్యాలయాన్ని ప్రారంభించారు.

> మైనార్టీల హక్కులకు భంగం కలిగిన సందర్భంలో హక్కుల రక్షణకై ఈ కమీషన్ కృషిచేస్తుంది.

> 2006లో రాజేంద్ర సచార్ కమిటీ మైనార్టీల స్థితిగతులపై అధ్యయనం చేసి కేంద్రానికి నివేదించారు.

> డా॥ మన్మోహన్ సింగ్ మైనార్టీల సంక్షేమానికై "15 సూత్రాల పథకం" ప్రవేశపెట్టారు.

> 2007లో కేంద్ర మంత్రి మండలిలో ప్రత్యేక మైనార్టీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు.

> మొదటి మైనార్టీ శాఖామంత్రి : అబ్దుర్ రహ్మాన్ అంతులే

> భారత్‌లో అత్యధికంగా [31% మంది] మైనార్టీలను కలిగివున్న రాష్ట్రం : అస్సాం

రాష్ట్ర మైనార్టీ కమీషన్ :

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020
Cell : 9704135226

> 1987లో APలో మైనార్టీ కమీషన్ ఏర్పడింది.

> ఈ కమీషన్‌లో ఛైర్మన్‌తోపాటు 4గురు ఇతర సభ్యులుంటారు.

> రాష్ట్ర ప్రభుత్వం వీరిని నియమిస్తుంది. పదవీకాలం : 3 సం॥లు

> ప్రస్తుత ఛైర్మన్ : మహ్మద్ యూసఫ్ ఖురేషీ

> 1975లో APలో ఉర్దూ అకాడమీ స్థాపించారు.

> 2005లో A.P.H.C రాష్ట్రంలో ముస్లింలకు కల్పించబడ్డ రిజర్వేషన్లు కొట్టివేసింది.

> మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయం HYDలో కలదు.

# జాతీయ మానవహక్కుల సంఘం

» 1948 డిసెంబర్ 10న UNO మానవ హక్కుల ప్రకటన చేసింది.

» అన్ని దేశాల రాజ్యాంగాలతో పాటు భారత రాజ్యాంగంలోనూ ప్రాథమిక హక్కులను & పౌరహక్కులను, మానవ హక్కులను పొందుపరిచారు.

» భారత పార్లమెంటు రూపొందించిన అనేక చట్టాల్లోనూ మానవ హక్కులు కలవు.

Ex: వెట్టి చాకిరి నిర్మూలనా చట్టం
కనీస వేతనాల చట్టం
మనుషుల అక్రమ రవాణా నిరోధ చట్టం
బాలకార్మిక నిషేధ చట్టం

» 1966 ఫ్రాన్స్ మానవ హక్కుల సదస్సు హక్కుల అమలుకై తీసుకోవాల్సిన చర్యలను సూచించినది.

» 1989 – జెనీవా సదస్సు హక్కుల రక్షణకై చేపట్టాల్సిన చర్యలు సూచించినది.

» 1992 – జెనీవా మానవ హక్కుల సదస్సు ప్రపంచంలోని దేశాలన్నీ మానవ హక్కుల పరిరక్షణకై ప్రత్యేక యంత్రాంగ ఏర్పాటును సూచించినది.

» జెనీవా సదస్సు పిలుపుననుసరించి 1993లో భారత పార్లమెంటు NHRC ఏర్పాటుకు చట్టాన్ని రూపొందించినది.

» 1993లో మొదటిసారిగా NHRC ఏర్పడింది.

» NHRC లో ఛైర్మన్ + 4 ఇతర సభ్యులు ఉంటారు.

» భారత రాష్ట్రపతి వీరిని నియమిస్తారు.

» NHRC కూర్పు:

ఛైర్మన్ ⇒ Retired CJI
1వ సభ్యుడు ⇒ Retired S.C లో సాధారణ న్యాయమూర్తి
2వ సభ్యుడు ⇒ Retired CJ from a H.C
ఇద్దరు సభ్యులు ⇒ మానవ హక్కుల రంగంలో అనుభవజ్ఞులు.

* ప్రధాని నేతృత్వంలోని కమిటీ సలహామేరకు రాష్ట్రపతి NHRC ని నియమిస్తారు. 180

కమిటీ: ప్రధానమంత్రి → ఛైర్మన్
కేంద్ర హోంమంత్రి → సభ్యుడు
లోకసభ స్పీకర్ → ״
లోకసభ ప్రతిపక్ష నేత → ״
రాజ్యసభ Dy. ఛైర్మన్ → ״
రాజ్యసభ ప్రతిపక్ష నేత → ״

» NHRC సభ్యుల పదవీకాలం: 5 లేదా 70 సం॥లు.
» అసమర్థత దుష్ప్రవర్తన కారణాలపై రాష్ట్రపతి వీరిని తొలగించవచ్చు.
» NHRC సభ్యులను UPSC సభ్యులను తొలగించే పద్ధతిలోనే రాష్ట్రపతి తొలగిస్తారు.
» NHRC భారత్‌లో మానవహక్కుల కాపలాదారుగా పనిచేస్తుంది.
» NHRC మొదటి ఛైర్మన్: జస్టిస్. రంగనాథమిశ్రా
» NHRC ప్రస్తుత ఛైర్మన్: గోవిందప్రసాద్ మాథుర్
» NHRC లో SC, ST, మహిళా & మైనార్టీ కమీషన్ల అధిపతులు Ex-officio సభ్యులుగా వ్యవహరిస్తారు.

మఖ్య విధులు - అధికారాలు:

» ఇది ఒక Semi-Judiciary వ్యవస్థగా పనిచేస్తుంది.
» హక్కుల అమలుకు సంబంధించి ఏ వ్యక్తినుండైనా, ఏ అధికారినుండైనా వాంగ్మూలాలను సేకరించవచ్చును. కమీషన్ ముందు హాజరుకావాలని ఆదేశించవచ్చును.
» చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన హక్కుల అమలుకు సంబంధించిన అంశాలపై విచారణ చేయవచ్చు.

» జైళ్లలో ఖైదీల హక్కులు, అరెస్టు గావించబడి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించబడ్డ వ్యక్తుల హక్కుల గురించి విచారణ చేస్తుంది.

» కేవలం ఫిర్యాదులపైనే ఆధారపడకుండా తనకుతానుగా 'సుమోటో' కేసులనూ విచారిస్తుంది.

» ఒక సం.నకు సంబంధించిన కేసులను మాత్రమే విచారిస్తుంది.

» కోర్టుల్లో విచారణలో ఉన్న కేసులను విచారించాలంటే NHRC, న్యాయస్థానాల అనుమతి పొందాల్సి ఉంటుంది.

Ex: 1. గోద్రా అల్లర్ల కేసును విచారించడం.

2. పరంజీత్ కౌర్ Vs పంజాబ్ ప్రభుత్వం వివాదంలో పంజాబ్‌లో పోలీసుల వలన హక్కులు కోల్పోయినవారు పౌరుల ఫిర్యాదు మరియు అదే అంశంపై NHRC విచారించినది.

3. NHRC చర్యలకు సిఫారసు చేస్తుందేగాని తాను ప్రత్యక్షంగా చర్యలు తీసుకోలేదు.

Ex: బీహార్ లాకప్‌డెత్‌ల కేసు విషయంపై ఆ రాష్ట్ర DGP కి 3 లక్షల జరిమానా విధించింది కానీ అమలు ఆ ప్రభుత్వ బాధ్యత.

» మానవ హక్కులపై అవగాహన, స్పృహను కల్గించుటకు సెమినార్లు, సభలు నిర్వహిస్తుంది.

» మానవ హక్కుల పరిరక్షణకై కృషి చేసే NGO (Non Govt. Orgns) లను మరియు పరిశోధనలను ప్రోత్సహిస్తుంది.

» NHRC తన నివేదికను రాష్ట్రపతికి సమర్పించగా వారు దానిని పార్లమెంటు ముందు ఉంచుతారు.

# రాష్ట్ర మానవ హక్కుల సంఘం [SHRC] :

≫ మానవ హక్కుల పరిరక్షణ చట్టం -1993 ను అనుసరించి రాష్ట్రాల్లోనూ మానవ హక్కుల సంఘాలను ఏర్పాటు చేశారు. 181

≫ ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా మరియు సమిష్టిగాను సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్న తీరుపై విచారించి ఆ హక్కుల సంరక్షణకోసం చర్యలు సూచించడమే HRC ల ప్రధాన కర్తవ్యం.

≫ రాష్ట్రాల్లో మానవహక్కుల కాపలాదారుగా SHRC లు వ్యవహరిస్తున్నాయి.

≫ SHRC ను రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు.

కమిటీ నిర్మాణం :-

* ఛైర్మన్ → Retired H.C - C.J

* ఒక సభ్యుడు → H.C లో రిటైర్డ్ సాధారణ న్యాయమూర్తి

* ఒక సభ్యుడు → జిల్లా సెషన్స్ కోర్టులో పనిచేసిన న్యాయమూర్తి

* ఇద్దరు సభ్యులు → మానవ హక్కుల రంగంలో విశేష అనుభవంగలవారు.

≫ ముఖ్యమంత్రి నేతృత్వంలోని కమిటీ సూచనలు, సలహాల ఆధారంగా గవర్నర్ SHRC ను నియమిస్తారు.

కమిటీ:-

* CM → Chairman/Convener

* Home minister → Member

* విధానసభ స్పీకర్ → Member

* విధానసభ ప్రతిపక్ష నేత → Member

* ఒకవేళ రాష్ట్రంలో విధానపరిషత్ ఉన్నట్లయితే పరిషత్ ఛైర్మన్, ప్రతిపక్ష నాయకులను ఈ కమిటీలో చేర్చవచ్చు.

≫ సభ్యుల పదవీకాలం: 5 లేదా 70 సం॥లు

≫ కమిషన్ సభ్యులను రాష్ట్రపతి మాత్రమే తొలగిస్తారు.

» అసమర్థత , దుష్ప్రవర్తన కారణాలపై రాష్ట్రపతి తొలగిస్తారు.

» ప్రస్తుత చైర్మన్ : B. Subhashan Reddy

» NHRC సభ్యుల్ని తొలగించిన పద్ధతిలోనే వీరినీ తొలగిస్తారు.

» చైర్మన్ & సభ్యుల తొలగింపునకు S.C సలహాలను రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాలి.

» ఇతర కారణాలపై తొలగించినప్పుడు రాష్ట్రపతి విచక్షణాధికారాలను వినియోగిస్తారు

» SHRCకు కూడా sumotto అధికారాలు కలవు.

» ఒక సం॥ నకు సంబంధించిన కేసులనే విచారిస్తుంది.

» SHRC కూడా చర్యలకు సిఫారసు మాత్రమే చేయగలదు.

» SHRC కూడా Semi-Judiciary వ్యవస్థగా పనిచేస్తుంది.

# అయిదవ అధ్యాయము

182

## ఏకసభ, ద్విసభా విధానము:

- మానవుడు స్థాపించిన సంస్థల్లో అతిముఖ్యమైనది 'రాజ్యం'.
- రాజ్యం యొక్క లక్ష్యాలు, ఆశయాలను నెరవేర్చునది 'ప్రభుత్వం.'
- "రాజ్యం అనగా ఆచరణలో ప్రభుత్వమే" — H.J. లాస్కీ
- ప్రభుత్వాన్ని ఆంగ్లంలో 'Government' అంటారు.
- 'Government' పదం లాటిన్ భాషలోని 'గువర్నాకులం' అనే పదం నుండి ఉత్పత్తి అయింది.
- 'గువర్నాకులం' అనగా "ఒక గొప్ప యంత్రాంగం/పడవ నడిపే యంత్రాంగం"
- ప్రభుత్వం యొక్క అధికారాలను శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల మధ్య వేరు చేయాలని పేర్కొనే సిద్ధాంతం
  — అధికార పృథక్కరణ సిద్ధాంతం
- ఫ్రాన్సుకు చెందిన మాంటెస్క్యూ తన ప్రసిద్ధ గ్రంథం అయిన "The Spirit of Laws" లో ఈ సిద్ధాంతం ప్రతిపాదించాడు.
- ప్రభుత్వ శాఖలలో అత్యంత ప్రాధాన్యతగల శాఖ 'శాసనశాఖ'.
- ప్రపంచంలో మొదటగా శాసనశాఖకు నిర్మాణాత్మకమైన కృషి బ్రిటన్‌లో జరిగింది.
- బ్రిటిష్ పార్లమెంటు 'పార్లమెంటుల మాత'.
- శాసనశాఖ యొక్క నిర్మాణం ఒక సభతో ఏర్పాటైతే దానిని ఏకసభా విధానంగాను, రెండు సభలైతే ద్విసభా విధానం అంటారు.

» ప్రపంచంలో అతిపెద్ద శాసనశాఖ కలిగిన దేశం: చైనా
[National Peoples Congress]

» ప్రపంచంలో సార్వభౌమాధికారాన్ని కలిగిన శాసనవ్యవస్థ
— బ్రిటిష్ పార్లమెంటు

» ఎగువసభ సభ్యులు వంశపారంపర్యంగా పదవిని చేపట్టే పద్ధతి అమల్లోవున్న దేశం: బ్రిటన్ [House of Lords]

» ఎగువసభ సభ్యులు కూడా ప్రత్యక్షంగా ప్రజలచేత ఎన్నుకోబడుతున్నది — అమెరికన సెనేట్

» అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించబడ్డ ఎగువసభ
— అమెరికన్ సెనేట్
[50 రాష్ట్రాలు × 2 = 100 మంది]

» ఉభయ సభలకూ సమాన అధికారాలను కల్పించిన దేశం
— అమెరికా

» ప్రపంచ శాసన శాఖలు - ముఖ్యమైన వాటి పేర్లు :

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# ప్రపంచ శాసనశాఖలు - ముఖ్యమైనవి

| దేశం | శాసనశాఖ | |
| --- | --- | --- |
| 1. అమెరికా | కాంగ్రెస్ | → సెనేట్<br>→ ప్రతినిధుల సభ |
| 2. బ్రిటన్ | పార్లమెంట్ | → House of Lords<br>→ House of Commons |
| 3. స్విట్జర్లాండ్ | ఫెడరల్ అసెంబ్లీ | → Council of States<br>→ National Council |
| 4. రష్యా | పార్లమెంటు | → Council of States<br>→ డ్యూమా (**) |
| 5. జర్మనీ | పార్లమెంట్ | → బుండెస్టాగ్<br>→ బుండెస్రాట్ |
| 6. ఆస్ట్రేలియా | ఫెడరల్ పార్లమెంట్ | → సెనేట్<br>→ House of Commons |
| 7. కెనడా | " | |
| 8. చైనా | National Peoples' Congress | |
| 9. నేపాల్ | National Panchayat | |
| 10. భూటాన్ | షోగ్డూ | |
| 11. మయన్మార్ | ప్యిటు హలుటా | |
| 12. డెన్మార్క్ | ఫోకటింగ్ | |
| 13. స్వీడన్ | రిక్స్‌డాగ్ | |
| 14. ఇజ్రాయిల్ | నెస్సెట్ | |
| 15. ఆఫ్ఘనిస్తాన్ | షోరా | |

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

16. ఇరాక్ ⟶ National Assembly

17. ఇరాన్ ⟶ మజ్లిస్

18. పోలండ్ ⟶ సెజ్మ్

19. ఫిన్లాండ్ ⟶ ఎడుస్కుంటా

20. ఐస్‌లాండ్ ⟶ అల్థింగ్

21. ఐర్లాండ్ ⟶ ఐరిష్ టాచ్

22. పాకిస్తాన్ ⟶ National Assembly

ఏకసభ, ద్విసభా విధానం :

ద్విసభా విధానానికి అనుకూల వాదనలు :-

≫ రామ్సే మ్యూర్, సర్. హెన్రీ మెయిన్, బ్లంట్ షీలే వంటివారు ద్విసభా విధానాన్ని సమర్థించారు.

≫ "ఒక తలకంటే 2 తలలు మేలు, ఒక ఆలోచనకంటే 2 ఆలోచనలు మేలు అదేవిధంగా ఒక సభకంటే 2 సభలు ఉత్తమం" – బ్లంట్ షీలే

(a) దిగువసభ యొక్క తొందరపాటు శాసనాలను ఎగువసభ నిరోధిస్తుంది.

(b) శాసనాలపై సమగ్ర చర్చకు అవకాశం

(c) సమాఖ్య వ్యవస్థలో ఎగువసభ రాష్ట్రాల ప్రాతినిధ్యం వహించి, వాటి ప్రయోజనాలను సంరక్షిస్తుంది.

(d) ప్రజాభిప్రాయానికి నిరంతరతను కల్పిస్తుంది.

(e) దిగువసభ యొక్క పనిభారాన్ని తగ్గించుటకు కృషిచేస్తుంది.

(f) విజ్ఞాన వేత్తలకు, మేధావులకు శాస్త్రవేత్తలకు ప్రాతినిధ్యముంటుంది.

(g) అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యముంటుంది.

(h) దిగువసభ యొక్క నియంతృత్వ పోకడలను నిరోధించగలదు.

(i)

## వ్యతిరేకవాదనలు :-

» ప్రజాభిప్రాయాన్ని వ్యక్తీకరించుటకు ఒకసభ సరిపోతుంది.

» రెండుసభల నిర్వహణా వ్యయం అధికమవుతుంది. | 84

» శాసనాల ఆమోదంలో కాలయాపన జరుగుతుంది.

» సమాఖ్య ప్రభుత్వాల్లో రాష్ట్రాల హక్కుల్ని కాపాడుటకు S.C ఉన్నందున ప్రత్యేక సభ అనవసరం.

» ఎగువసభలో నియామక పద్ధతిన సభ్యత్వం పొందడం ప్రజాస్వామ్య వ్యతిరేకము.

» దిగువసభ ఆధిపత్యాన్ని ఎగువసభ నిరోధించలేదు.

» ఉభయసభల మధ్యన శాసనాల విషయంలో అభిప్రాయభేదాలొచ్చినపుడు పాలనా సంక్షోభానికి, రాజ్యాంగ సవరణల విషయంలో భిన్నాభిప్రాయాలొస్తే రాజ్యాంగ సంక్షోభానికి దారితీసే అవకాశమున్నది.

» అబిసేయాస్, H.J. లాస్కీ లు ద్విసభా విధానాన్ని వ్యతిరేకించినారు.

» "ఎగువసభ, దిగువసభతో అంగీకరించినచో అది అనవసరం. ఒకవేళ వ్యతిరేకిస్తే అది ప్రజాస్వామ్య వ్యతిరేకం & తుంటరితనమవుతుంది"

— అబిసేయాస్.

» "భారత్‌లో రాజ్యసభ పార్లమెంటు రూపొందించే శాసనాల రూపకల్పనలో కాలయాపన చేయుటకు మాత్రమే తోడ్పడుతున్నది"

— రాజీవ్ రంజన్ రాయ్.

» డా. బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనల ప్రకారం, రాజ్యసభ అంతగా ప్రాముఖ్యతలేని సభ.

» నెహ్రూ ఉభయసభలనుద్దేశిస్తూ, భారత రాజ్యాంగం రెండు సభల ఏర్పాటును సమర్థించినది అని అన్నారు. తర్వాత, "ఆర్థిక విషయాలలో మినహాయించి రాజ్యసభకూడా లోకసభతో సమానమైన ప్రాధాన్యత కలిగి ఉన్నది" అని అభిప్రాయపడ్డారు.

» రాష్ట్రాలలో ఎగువసభ ఏర్పాటును రాజ్యాంగ పరిషత్‌లో వ్యతిరేకించినది

— H.V. కామత్

శాసనవ్యవస్థ ముఖ్య విధులు:

» ఆధునిక శాసనాలకు మూలం & ప్రధాన ఆధారం శాసనసభలు.

» పరిపాలనకు అవసరమైన శాసనాలను రూపొందించడం, పాత శాసనాల్లోని లోపాలు తొలగించి నూతన అంశాలను చేర్చడం.

» బడ్జెట్‌తోసహా ఆర్థిక విధానాలను ఆమోదించడం.

» చట్టబద్ధంగా తప్ప మరేవిధంగాను పన్నులు విధించలేరు.

» రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ విధుల్ని నెరవేర్చడం.

» ఉన్నత పదవుల్లోని వారిని ఎన్నుకోవడం ద్వారా ఎన్నిక విధుల్ని నెరవేర్చడం.

» ఉన్నత పదవుల్లోవున్నవారిపైగల ఆరోపణల్ని విచారించుట ద్వారా Semi-Judicial అధికారాలను నిర్వహించడం.

» విదేశాలతో కుదుర్చుకున్న ఒప్పందాలను దేశంలో అమలుపరచునప్పుడు చట్టాలను రూపొందించడం.

» ఉన్నతపదవుల్లో ఉన్నవారి జీతభత్యాలను నిర్ణయించడం.

» ప్రజాప్రాతినిధ్య చట్టాల్లో సవరణలు చేయడం.

» పార్లమెంటుకు, శాసనసభల నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేయడం.

» చట్టబద్ధంగా దేశంలో అనేక కమిషన్ల ఏర్పాటు.

» ప్రజలను పరిపాలించే ప్రభుత్వాలపై అదుపును కలిగి ఉండటం.

» అత్యున్నత ది ప్రజాభిప్రాయ చర్చా వేదికగా పనిచేస్తుంది.

## శాసన వ్యవస్థ క్షీణతకు కారణాలు:

185

» ప్రభుత్వ శాఖలలో శాసనశాఖ ప్రాధాన్యతను కలిగిన శాఖగా పరిగణించబడ్డప్పటికీ ఇటీవల కాలంలోని పరిణామాల కారణంగా శాసనవ్యవస్థ క్రమంగా తన ప్రాధాన్యతను కోల్పోతున్నది.

* శాసనాలలో సాంకేతికత పెరగడం:-

» శాసనాలలో ఇటీవల పెరిగిన సాంకేతికత & సంక్లిష్టత కారణంగా శాసనవ్యవస్థ శాసనాల రూపకల్పనలో నిపుణులపై తరచుగా ఆధారపడాల్సి వస్తున్నది.

» ఆర్థిక అంశాలు బడ్జెట్, ద్రవ్యవిధానం వంటి వాటిపై విధానాలు రూపొందించునప్పుడు ఆర్థిక నిపుణుల సలహాలను, సహాయాన్ని తప్పనిసరిగా పొందాల్సి వస్తున్నది.

* శాసనాల సంఖ్య పెరుగుటం:

» పరిపాలన విస్తరించడంతో శాసనాల సంఖ్య కూడా విస్తరించినది.

» మొదటి దశాబ్దం (1952-61) లో ఆమోదించిన శాసనాల సంఖ్య కంటే 1991-2001 మధ్యకాలంలో ఆమోదించిన శాసనాలసంఖ్య 5 రెట్లు అయింది.

* సమావేశాల సమయం తగ్గడం:

» 1952-61 లో సగటున పార్లె సమావేశాలు 124 . వరకూ ఉండగా, 1991-2001 కాలంలో కేవలం 81-84 మధ్యన జరుగుతున్నాయి.

• పార్లమెంటు సమావేశాలు సం॥లో సగటున కనీసం 100 రోజులు నిర్వహించాలని రాజ్యాంగ పునఃసమీక్ష కమీషన్ సూచించినది.

గిలెటిన్ - శాసనాల సంఖ్య పెరగడం, సమావేశాల సమయం తగ్గడంతో బిల్లులపై ఎలాంటి చర్చ లేకుండాన ఆమోదించడం వలన శాసనవ్యవస్థ క్రమంగా తన ప్రాధాన్యత కోల్పోతున్నది.

* పార్లమెంటరీ కమిటీలు:

➢ ఆధునిక కాలంలో వీటి ప్రాధాన్యత ఎంతగానో విస్తరించినది.

➢ ఇవి శాసనవ్యవస్థకు కళ్లు, చెవులు, చేతులుగాను; కొన్నిసార్లు మెదడుగాను పనిచేయుటవలన వాటి ప్రాధాన్యతా విస్తరణతో సహజంగానే శాసనవ్యవస్థ ప్రాధాన్యత తగ్గుతూ ఉన్నది.

* దత్త శాసనం: వీటిని కార్యనిర్వాహక శాఖ యొక్క శాసనాలుగా చెప్పవచ్చు.

➢ శాసనశాఖ రూపొందించిన శాసనాలను కార్యనిర్వాహకశాఖ అమలు పరిచేటప్పుడు అవి ఆచరణయోగ్యంగా ఉండటం కోసం కొన్ని మార్పులు, ఉప-చట్టాలు & నియమనిబంధనలను చేరుస్తుంది. వీటినే దత్తశాసనాలుగా చెప్పవచ్చును.

➢ కార్యనిర్వాహక శాఖ దత్తశాసనం ద్వారా చేసే మార్పులు, చేర్పులు శాసనశాఖ యొక్క ప్రధాన శాసనాల వాస్తవిక అర్థాన్నే మార్చివేసే విధంగా తయారయ్యాయి.

CITY XEROX
Ashoknagar
HYDERABAD-500 020
Cell: 9704138226

* కార్యనిర్వాహక శాఖ ప్రాధాన్యత పెరగడం:

➢ కార్యనిర్వాహకశాఖ శాసనశాఖ సమావేశాలను ఏర్పాటు చేస్తుంది, వాయిదా వేస్తుంది మరియు శాసనశాఖను రద్దు చేయగలదు.

➢ కార్యనిర్వాహకశాఖ జారీచేయు ఆర్డినెన్సులు సాధారణ శాసనాలుగానే చెలామణి అవుతాయి.

➢ అత్యవసర పరిస్థితుల కారణంగానూ దీని ప్రాధాన్యత విస్తరించినది.

* న్యాయ సమీక్ష:

➢ శాసనశాఖ రూపొందించిన శాసనాలను న్యాయశాఖ తన న్యాయసమీక్ష అధికారం ద్వారా వాటిని కొట్టివేయగలుగుతుంది. రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించి చెల్లవంటుంది.

➢ న్యాయసమీక్ష వలన రాజ్యాంగ విరుద్ధమైన శాసనాలను న్యాయశాఖ నిలిపివేయడం శాసనశాఖ యొక్క స్వతంత్ర ప్రవర్తనా ప్రతిపత్తికి ఆటంకమనే భావన కలదు.

* పతనమౌతున్న విలువలు:

> ప్రమాణాల నిర్వహణలో ఏర్పడే గందరగోళాలు, సభలను తరచూ వాయిదా వేయడం, సభా సమయాన్ని వృథా చేయడం వంటి అంశాలు శాసనశాఖ యొక్క గౌరవాన్ని తగ్గిస్తున్నవి. 86

> ప్రశ్నలకు ముడుపులు కేసులో 11 మంది MP లను అనర్హులుగా ప్రకటించడం, 'నోటుకు ఓటు' వివాదం వంటి అంశాలు భారత పార్లమెంటు గౌరవానికి భంగకరం.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

* సరైన శిక్షణ లేకపోవడం:

> నూతనంగా ఎన్నికైన సభ్యులకు సరైన శిక్షణ లేకపోవడం వలన సభా కాలాన్ని సద్వినియోగం చేయలేకపోవడం, సభా కార్యకలాపాలలో క్రియాశీలకంగా వ్యవహరించలేకపోవడం జరుగుచున్నది.

* రాజకీయ పార్టీ వ్యవస్థ:

> పార్టీ వ్యవస్థ & రాజకీయ పార్టీలు జారీచేసే విప్‌లు శాసన సభ్యుల స్వతంత్రంగాను; స్వేచ్ఛగాను తమ అభిప్రాయాలను వ్యక్తీకరించే అవకాశం లేకుండా పోతున్నది.

* ప్రభావ వర్గాల పాత్ర:

> పరిపాలనా వ్యవస్థలో ప్రభావ వర్గాల ప్రాధాన్యత క్రమంగా పెరగడంతో శాసనవ్యవస్థ తమకు అనుకూలమైన విధానాలను రూపొందించుకొనుటకోసం ఈ వర్గాలు ప్రభుత్వాలపై తీవ్ర ఒత్తిడిని తేవడం వలన అవి స్వేచ్ఛగా వ్యవహరించలేవు.

* విదేశాంగ నిర్ణయాలలో శాసనవ్యవస్థను పరిగణించకపోవడం:

> ప్రధాని/కేంద్ర ప్రభుత్వం తీసుకునే విదేశాంగ విధాన నిర్ణయాలను పార్లమెంటు ఆమోదానికి పెట్టవలసిన అవసరం లేదు. అనగా శాసనశాఖను పరిగణించకుండానే విదేశాంగ నిర్ణయాలు తీసుకోవచ్చు.

# జవాబుదారీతనం :

» ఆధునిక కాలంలో పాలనావ్యవస్థలో ఏర్పడిన అత్యంత ముఖ్యమైన అంశం 'జవాబుదారీతనం'.

» ప్రభుత్వమనేది నిర్ణీత కాలానికి ఎన్నుకోబడ్డ ప్రజల ప్రతినిధి.

» ప్రభుత్వ పాలనలో రాజ్యాంగం ఆ ప్రభుత్వానికి పరిమితమైన అధికారాలను అప్పగిస్తుంది.

» "అధికారమనేది ఒక నిధిలాంటిది" — సబైన్.

» ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేయకుండా రాజ్యాంగ పరిధికి లోబడి చట్టపరిధికి లోబడి పనిచేస్తూ ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలి.

» "కొంత అధికారం కొంత దుర్వినియోగానికి పాల్పడితే పూర్తి అధికారం సంపూర్ణ దుర్వినియోగమయ్యే ప్రమాదమున్నది" — లార్డ్ యాక్టన్

» "అధికారం పెరిగిన కొద్దీ దానిపై నియంత్రణ కూడా పెరగాలి"
— D.L. వైట్

» "ఒక ప్రభుత్వ అధికారిని తన పాలనాచర్యలకు బాధ్యులను చేస్తూ శాసన పరంగాను, రాజ్యాంగ పరంగాను, పాలనా పరంగాను, న్యాయపరంగాను ఏర్పాటు చేసిన నియమ నిబంధనల సమాహారమే జవాబుదారీతనం"
— D.L. వైట్

» "జవాబుదారీతనం & బాధ్యతలను పర్యాయపదాలుగా వినియోగించినప్పటికీ ఇవి రెండూ వేర్వేరు అర్థాలను కల్గివున్నాయి" — షిప్‌నర్.

(a) జవాబుదారీతనం:-

» ఇది ఒక లాంఛనేన ప్రక్రియ అనగా ఒక ప్రభుత్వాధికారి తన పనికి సంబంధించిన సమాచారాన్ని తన పై అధికారికి తెలపడంతో తన కర్తవ్యం నిర్వర్తించినట్లు భావించే సాధారణ ప్రక్రియ.

(b) బాధ్యత:-

» ఇది ఒక సంపూర్ణమైన భావాన్ని అర్థాన్ని తెలియజేసే ప్రక్రియ.

» ఒక అధికారి తనకు అప్పగించిన విధిని సంపూర్ణంగా నెరవేర్చుటకు ప్రయత్నం చేస్తూ తన విధికి తాను బాధ్యత వహిస్తూ అనగా వైఫల్యాలు, విజయాలలో బాధ్యత సమాన బాధ్యతతో నిర్వర్తించే ప్రక్రియ 'బాధ్యత'.

» జవాబుదారీతనం 2 రకాలు.

(a) అంతర్గతమైనది – "ఒకశాఖలో అంతర్గతంగా తమ పై అధికారులకు తమ పనిని గురించి అందజేసే నివేదికలు, రహస్య నివేదికలు, వార్షిక నివేదికలు, క్రమశిక్షణా చర్యలు; అదేవిధంగా పై అధికారుల ఆదేశాలను తన క్రింది అధికారులకు తెలియజేస్తూ నిర్వహించే బాధ్యత."

(b) బహిర్గతమైనది – ప్రభుత్వంలోని ఒకశాఖ మరో శాఖకు, ప్రజలకు, పత్రిక మీడియాకు బాధ్యత వహిస్తూ తమ పనివిధానాన్ని గురించి తెలుపుతూ అందులోని అంశాలకు బాధ్యత వహించడాన్ని బహిర్గత జవాబుదారీతనం అంటారు.

» జవాబుదారీతనం యొక్క ఆవశ్యకత:

(1) పరిపాలనలో పారదర్శకత;
(2) పాలనాలక్ష్యాలకు కట్టుబడి ఉండడం;
(3) రాజ్యాంగ లక్ష్యాలకు కట్టుబడి ఉండటం;
(4) అధికార దుర్వినియోగానికి పాల్పడకపోవడం;
(5) వ్యక్తిగతంగాను, సమిష్టిగాను బాధ్యత వహించడం;
(6) ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, అవినీతికి పాల్పడకపోవడం;
(7) పరిపాలనలో వివిధ శాఖల మధ్య సమన్వయానికి ఉపయోగపడుట;
(8) తమ పని విధానాన్ని ఆత్మ పరిశీలన ద్వారా సరిదిద్దుకోవడం;
(9) సాధించిన ప్రగతికి కొలబద్దగా దీనిని వినియోగిస్తారు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

## జవాబుదారీతనం – నియంత్రణ :

> పాలనావ్యవస్థలో జవాబుదారీతనాన్ని, బాధ్యతా విధానాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో 'నిరోధ సమతౌల్య సిద్ధాంతము' ను ప్రవేశపెట్టారు.

> ప్రభుత్వంలోని ప్రధానశాఖలైన శాసనశాఖ, కార్యనిర్వాహకశాఖ మరియు న్యాయశాఖలు తమ అధికార పరిధిని అతిక్రమించినప్పుడు మరోశాఖ దానిని నిరోధిస్తున్నది. తద్వారా సమతౌల్యం మరియు సమన్వయం పాటించబడుతున్నది.

> రాజ్యాంగ పరిధికి లోబడి ప్రభుత్వము వివిధ శాఖలు తమ అధికారాన్ని నిర్వర్తించవలసి ఉంటుంది.

> దేశ అత్యున్నత మౌలిక శాసనం 'రాజ్యాంగం'.

> రాజ్యాంగపరంగా కల్పించిన అధికారాలను అతిక్రమించకుండా, అధికార దుర్వినియోగం చేయకుండా, తమ అధికార పరిధికి లోబడి బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేయడం ఆధునిక కాలంలో అత్యంత ఆవశ్యకమైన అంశం.

శాసనశాఖ నియంత్రణ:-

(a) కార్యనిర్వాహక శాఖపై:

– పార్లమెంటులో ప్రభుత్వాన్ని ప్రశ్నించుట ద్వారా ప్రభుత్వ పరిపాలనా విషయాలపై సభాకార్యక్రమాల ద్వారా ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తుంది.

– మంత్రిమండలి పార్లమెంటుకు సమిష్టి బాధ్యత వహించాలి.

– కోత తీర్మానాలు, అవిశ్వాస తీర్మానాలు, అభిశంసన తీర్మానాల ద్వారా ప్రభుత్వంపై అదుపును కలిగివుంటుంది.

* పార్లమెంటరీ కమిటీలు;

– ఈ కమిటీలు ప్రభుత్వ కార్యనిర్వాహక విధానాలను ఎప్పటికప్పుడు నియంత్రిస్తాయి.

* ఆర్థిక అంశాలు;
- ప్రభుత్వ ఖాతాలు, అంచనాల సంఘాలు; ప్రభుత్వరంగ సంస్థల కమిటీ; బడ్జెట్ కేటాయింపులు వంటి అంశాల ద్వారా ప్రభుత్వాన్ని పార్లమెంటు నియంత్రిస్తుంది. 188

* ఆడిటింగ్ ద్వారా;
- పార్లమెంటు యొక్క అధికారిగా వ్యవహరించే CAG ప్రభుత్వ ఖర్చులను ఖాతాలను తనిఖీ చేయడమేగాక తన నివేదికను రాష్ట్రపతికి సమర్పించగా వారు దానిని పార్లమెంటు ముందుంచుతారు.
- పార్లమెంటు ప్రభుత్వంలో ఏవైనా లోపాలున్నట్లయితే వాటిపై చర్యలకు సిఫారసు చేసే అధికారం కలిగివుంటుంది.

(b) న్యాయశాఖపై;
- న్యాయమూర్తులపై వచ్చే ఆరోపణలను పార్లమెంటు విచారించి వారి తొలగింపు తీర్మానాన్ని ఆమోదిస్తుంది.
- న్యాయమూర్తులపై వచ్చే ఆరోపణలను విచారించుటకు అవసరమైన చట్టాలను రూపొందిస్తుంది.

Ex: Judges Enquiry Act – 1968.
- న్యాయవ్యవస్థ పనితీరును పర్యవేక్షించి నియంత్రించే సంస్థలనూ ఏర్పాటు చేయవచ్చును.

Ex: National Judicial Council
- న్యాయమూర్తుల పదవీ నిర్వహణకు సంబంధించిన నియమ, నిబంధనలను మరియు జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది.
- ఏ రాజ్యాంగాన్ని ఆధారం చేసుకొని న్యాయవ్యవస్థ తీర్పులనిస్తుందో ఆ రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకే ఉంటుంది.

## కార్య నిర్వాహక శాఖ నియంత్రణ:-

(a) శాసనశాఖపై:

— శాసనశాఖ పదవీకాలం పూర్తవకముందే దాన్ని కా.ని.శాఖ రద్దు చేయొచ్చు.

— " సమావేశంలో లేనప్పుడు జారీ చేసే ఆర్డినెన్సులు శాసనాలుగానే చెలామణీ అవుతాయి.

— దత్త శాసనం ద్వారా శాసనశాఖ యొక్క శాసనాలలో మార్పులూ-చేర్పులూ, ఉప-చట్టాలూ, నియమ నిబంధనల్ని చేరుస్తుంది.

— శాసనశాఖ తన విధిని నిర్వహించడంలో అవసరమైన బిల్లులను రూపొందించునది కార్య నిర్వాహక శాఖ మాత్రమే.

— విదేశాంగ విధి విధాన నిర్ణయాలు వంటి అంశాల్లో శాసనశాఖను పరిగణించకుండానే నిర్ణయాలు తీసుకోవచ్చు.

(b) న్యాయశాఖపై:

— న్యాయమూర్తుల్ని కార్యనిర్వాహక శాఖ నియమించడం, బదిలీ చేయడం. మరియు పదవినుండి తొలగించడం చేస్తుంది.

— న్యాయశాఖ తీర్పులను అమలు చేయాల్సిన బాధ్యత కార్యనిర్వాహక శాఖదే.

## న్యాయశాఖ నియంత్రణ:-

(a) కార్యనిర్వాహక శాఖపై:

— ప్రభుత్వ అధికారుల చర్యలను విచారిస్తుంది. వ్యక్తిగతంగా వారి చర్యలకు వారిని బాధ్యులను చేస్తూ అక్రమాలకు పాల్పడిన అధికారులపై విచారిస్తుంది.

— సాధారణ ప్రజల పిటిషన్లను స్వీకరించి ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించుటకు అవసరమైన ఆదేశాలను జారీ చేస్తుంది.

— ప్రాథమిక హక్కుల సంరక్షణకు & అమలుకు అవసరమైన ఆదేశాలను [రిట్‌లు] జారీ చేస్తుంది.

- ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను జారీ చేయుటద్వారా సమిష్టి ప్రయోజనాల సంరక్షణకు చర్యలు చేపడుతుంది.
- ప్రభుత్వం యొక్క పాలనా చర్యలు రాజ్యాంగ విరుద్ధమయితే వాటిని న్యాయసమీక్షాధికారం ద్వారా నిరోధిస్తుంది.

(b) <u>శాసనశాఖపై:</u>

- పార్లమెంటు రూపొందించే సాధారణ శాసనాలు రాజ్యాంగ విరుద్ధమైతే చెల్లవని ప్రకటిస్తుంది.
- ప్రాథమిక హక్కులకు విరుద్ధమైన శాసనాలను కొట్టివేస్తుంది.
- రాజ్యాంగ సవరణలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి భంగకరమైనచో అవి చెల్లవని ప్రకటిస్తుంది.
- న్యాయసమీక్షకు, న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికి, రాజ్యాంగాధిక్యతకు భంగం కల్గిస్తూ తీసుకునే శాసనశాఖ నిర్ణయాల్ని నిరోధిస్తుంది.
- సమాఖ్య వ్యవస్థకు భంగం కలిగించే అంశాలను నిరోధిస్తుంది.

**CITY XEROX**
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# సెంట్రల్ విజిలెన్స్ కమీషన్

➢ 1960 దశకంలో ప్రభుత్వంలోని ఉన్నతాధికారులపై అవినీతి ఆరోపణలు పెరగడంతో 1962లో కేంద్రప్రభుత్వం K.సంతానం కమిటీని నియమించింది.

➢ ఈ కమిటీ సూచన మేరకు 1964లో CVC ఏర్పడింది.

➢ ప్రారంభంలో ఈ సంస్థ కార్యనిర్వాహక ఆర్డినెన్స్ ద్వారా ఏర్పడింది.

➢ 2003లో పార్లమెంటు ప్రత్యేక చట్టాన్ని ఆమోదించడం ద్వారా దీనికి చట్టబద్ధతను కల్పించారు.

➢ CVC కి ఒక ప్రధాన కమీషనర్, ఇద్దరు ఇతర కమీషనర్లు ఉంటారు.

➢ రాష్ట్రపతి వీరిని నియమిస్తారు.

➢ ప్రధాని, కేంద్ర హోం మంత్రి & లోకసభ ప్రతిపక్ష నేత లు సభ్యులుగా ఉండే కమిటీ సూచనమేరకు రాష్ట్రపతి CVC ని నియమిస్తారు.

➢ CVC సభ్యుల పదవీకాలం: 5 లేదా 65 సం॥లు
వీరు తిరిగి నియమించబడుటకు అవకాశం లేదు.

➢ అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలపై రాష్ట్రపతి వీరిని పదవి నుండి తొలగించవచ్చును.

➢ Public Service Commission సభ్యుల్ని తొలగించే పద్ధతిలోనే రాష్ట్రపతి వీరిని తొలగిస్తారు.

* వ్యక్తిగత కారణాలపై (దివాళా.... ) తొలగించేటప్పుడు ఎలాంటి విచారణ లేకుండానే రాష్ట్రపతి తొలగిస్తారు.

» 1946లో ప్రవేశపెట్టి 1948లో సవరించబడిన Delhi Special Police Establishment Act ను అనుసరించి ఈ కమీషన్ పనిచేస్తుంది. 190

» అవినీతి నిరోధక చట్టం – 1988 ఆధారంగా CVC పనిచేస్తుంది.

» CVC, CBI యొక్క సహకారాన్ని తీసుకుంటుంది.

» CVC తన నివేదికను రాష్ట్రపతికి సమర్పించగా వారు దానిని వాటిపై ప్రభుత్వం ఏమిందుకు తీసుకోబడ్డ చర్యల నివేదికతో కలిపి పార్లమెంటు ముందుంచుతారు.

» అఖిల భారత సర్వీసులు, కేంద్రప్రభుత్వం ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థల్లోను; ప్రభుత్వ కార్పొరేషన్లలోను పనిచేసే ఉద్యోగులపై వచ్చే ఆరోపణల్ని అధికార దుర్వినియోగం, అవినీతి అక్రమాలకు పాల్పడిన అంశాల్ని విచారిస్తుంది.

» పార్లమెంటు, S.C, H.C, శాసనసభల్లో పనిచేసే ఉద్యోగులపై విచారణ చేసే అంశం CVC పరిధిలోకి రాదు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# లోకాయుక్త, లోకపాల్

- 1809 లో స్వీడన్‌లో 'అంబుడ్స్‌మన వ్యవస్థ' ను ఏర్పాటుచేశారు.
- * "ప్రభుత్వంలోని ఉన్నతపదవుల్లో ఉన్నవారిపైగల అవినీతి ఆరోపణలు, అధికార దుర్వినియోగం, అక్రమాలపై విచారించే స్వతంత్ర న్యాయాధికార వ్యవస్థ అంబుడ్స్‌మన వ్యవస్థ".
- నేడు 40కి పైగా దేశాలు ఈ వ్యవస్థనేర్పాటు చేశాయి.
- 1966లో ఏర్పడ్డ మొదటి పరిపాలనా సంస్కరణల సంఘం కేంద్రంలోను, రాష్ట్రాల్లోనూ ఉన్నత పదవుల్లో ఉన్నవారిల్లో పెరుగుతున్న అవినీతిని అరికట్టుటకు లోకపాల్ (కేంద్రం), లోకాయుక్త (రాష్ట్రాల్లో) లను ఏర్పాటు చేయాలని సూచించింది.
- 1968లో ఇందిరాగాంధీ ప్రభుత్వం మొదటిసారిగా లోకపాల్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు.
- లోకసభ ఆమోదించి రాజ్యసభ పరిశీలనలో ఉండగా లోకసభ రద్దవడంతో బిల్లు కూడా రద్దయింది.
- నేటివరకూ 8 సార్లు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టినా ఆమోదం పొందలేదు.
- వి.పి. ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకున్నది.
- మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం 9వ ప్రయత్నంగా ఈ బిల్లును ఆమోదింపచుటకు ప్రయత్నించినా సాధ్యంగాలేదు.

## లోకపాల్ వ్యవస్థ :-

- ఛైర్మన్ → Retired CJI / Retired సాధారణ జడ్జ్ (S.C) |9|

ఇద్దరు సభ్యులు → Retired సాధారణ జడ్జ్ (S.C) మరియు
Retired CJ of H.C

» భారత రాష్ట్రపతి లోకపాల్ వ్యవస్థను నియమిస్తారు.

» రాజ్యసభ Dy. ఛైర్మన్ నేతృత్వంలోని కమిటీ సూచనల మేరకు రాష్ట్రపతి నియమిస్తారు.

కమిటీ ఇతర సభ్యులు:

* ప్రధాన మంత్రి
* కేంద్ర హోం మంత్రి
* లోకసభ స్పీకర్
* లోకసభ ప్రతిపక్ష నేత
* రాజ్యసభ ప్రతిపక్ష నేత
* ప్రధాని సభ్యుడిగా ఉండని సభానాయకుడు

» దీని పదవీకాలం: 3 సం॥లు

» ఈ వ్యవస్థ తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.

» అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలపై CVC సభ్యులను తొలగించిన పద్ధతిలోనే రాష్ట్రపతి వీరిని తొలగిస్తారు.

» వీరి రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికివ్వాలి.

» ప్రధానితో సహా కేంద్ర మంత్రులు, MPలు, ఇతర ఉన్నత అధికార్లపై వచ్చే అవినీతి ఆరోపణలను విచారిస్తుంది.

» 10 సం॥లకు సంబంధించిన కేసులనే విచారిస్తుంది.

» Semi-Judiciary వ్యవస్థగా పనిచేస్తుంది.

» చర్యలు సిఫారసు చేస్తుంది కానీ చర్యలు చేపట్టలేదు.

లోకాయుక్త:-

» రాష్ట్రంలో ఉన్నత పదవుల్లో ఉన్న వారిపై వచ్చే అవినీతి ఆరోపణలను విచారించే స్వతంత్ర ప్రతిపత్తిగల న్యాయవ్యవస్థ 'లోకాయుక్త'.

» 1970 లో ఒరిస్సా ప్రభుత్వం మొదటిసారిగా లోకాయుక్త చట్టాన్ని ఆమోదించినది.

» మహారాష్ట్ర వాస్తవంలో 1973 లో మొదటిసారిగా లోకాయుక్తనేర్పాటు చేసింది.

» ప్రస్తుతం దేశంలో 17 రాష్ట్రాల్లో ఈ వ్యవస్థలున్నాయి.

» AP లో 1983లో 'ధర్మ మహాపాత్ర' పేరుతో దీన్నేర్పాటు చేయగా 1984లో రద్దు చేయబడింది. 1985 లో NTR ప్రభుత్వం మొదటిసారిగా లోకాయుక్త వ్యవస్థను ఏర్పాటు చేసింది.

» AP మొదటి లోకాయుక్త : జస్టిస్. ఆవుల సాంబశివరావు

» " ప్రస్తుత " : జస్టిస్. ఆనందరెడ్డి

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# National Judicial Council

> Law కమిషన్ 195 వ నివేదిక ననుసరించి NJC ఏర్పాటుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టారు.

> 2006లో 98 వ రాజ్యాంగ సవరణ బిల్లుగా ప్రవేశపెట్టిన ఈ బిల్లులో 2008లో కొన్ని సవరణలు చేశారు.

> భారత న్యాయవ్యవస్థలో చోటు చేసుకుంటున్న అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం, అలసత్వం మొదలైనవాటిని నిరోధించి సత్వర న్యాయాన్ని అందించుటకు న్యాయవ్యవస్థలో జవాబుదారీతనాన్ని, ప్రతివిధానంలో పారదర్శకతను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ Councilను ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

> Judges Enquiry Act-1968 స్థానంలో NJC ను ఏర్పాటు చేయనున్నారు.

> NJC కు CJI ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.
కాగా S.C లోని ఇద్దరు సీనియర్ జడ్జిలు దీనిలో సభ్యులు.
H.C ల CJ లు ఇద్దరు సభ్యులుగా ఉంటారు.

* మొత్తం సభ్యులు : 1+2+2

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.

> Retired Judges కు దీనిలో అవకాశం ఉండదు.

> వీటి నిర్ణయాలలో CJI కీలకపాత్ర పోషిస్తారు.

> S.C Judges పై వచ్చే ఆరోపణల విచారణలో H.C-CJ లను NJC నుండి తొలగించి CJI తోపాటు మిగతా నలుగురిని కూడా S.C నుండే ఎంపిక చేస్తారు.

> CJI విచారణపరిధిలోకి రారు.

» న్యాయమూర్తుల నియామకం, పదోన్నతులు, బదిలీలు, ఇతర సర్వీసు నియమ నిబంధనలు మొదలైన అంశాలను కూడా NJC పరిశీలిస్తుంది.

» Judges అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే టప్పుడు ఈ క్రింది తేలిక పాటి చర్యలను చేపట్టే అధికారం NJC కు కలదు.

- సెలవుపై వెళ్లాలని కోరడం;
- కోర్టుకు హాజరుకాకుండా చూడటం;
- ఎలాంటి విచారణా బాధ్యతలు అప్పగించకుండటం;
- స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలని కోరడం;
- Promotions ఆపివేయడం;

* న్యాయమూర్తుల్ని పదవి నుండి తొలగించే అధికారం మాత్రం రాష్ట్రపతికి మాత్రమే ఉంటుంది.

» Judges పై వచ్చే ఆరోపణల్ని పార్లమెంటు విచారించి తీర్మానం చేసిన తర్వాతనే వారిని పదవినుండి తొలగిస్తారు.

» Judges పై వచ్చే ఆరోపణలను న్యాయమూర్తులే విచారించడం, చర్యలనీ వారే సూచించడం వంటి అంశాల వలన NJC ఏ మేరకు స్వచ్ఛందంగా వ్యవహరిస్తుందనేది ప్రశ్నార్థకం?

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# సమాచార హక్కు చట్టం

» పరిపాలనలో జవాబుదారీతనాన్ని, పారదర్శకతనూ, బాధ్యతాయుత విధానాన్ని నెలకొల్పాలనే ఉద్దేశంతో 2005లో భారత పార్లమెంటు సమాచార హక్కు చట్టాన్ని ఆమోదించినది.

» 2002 లో ఆమోదించబడ్డ సమాచార స్వేచ్ఛా చట్టం స్థానంలో ఈ చట్టం ప్రవేశపెట్టారు.

» 1923 నుండి అమల్లోవున్న అధికార రహస్యాల చట్టం స్థానంలో పై చట్టాలను ప్రవేశపెట్టారు.

» 1996 లో జస్టిస్. P.B. సావంత్ నేతృత్వంలోని PCI, 1997లో NIRD study team లు సమర్పించిన నివేదికల ఆధారంగా సమాచార స్వేచ్ఛా చట్టాన్ని రూపొందించారు.

» సమాచార స్వేచ్ఛా చట్టంలో అనేక లోపాలున్నాయనే విమర్శల కారణంగా దాని స్థానంలో స.హ. చట్టాన్ని ప్రవేశపెట్టారు.

» ప్రభుత్వ సాధారణ పరిపాలనకు సంబంధించిన అన్ని విషయాలపై ప్రజానీకానికి సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని ఈ చట్టం తెలియజేస్తున్నది.

» సమాచారాన్ని ప్రజలు కోరడానికంటే ముందే ప్రజలకు తెలపాలి. సాధ్యంకాని సందర్భంలో కోరిన వెంటనే తెలపాలి.

» సమాచారాన్ని కోరే వ్యక్తులు కారణం తెలపాల్సిన అవసరం లేదు. తమ చిరునామా వివరాలు మాత్రమే తెలపాలి. దేనికోసం ఈ సమాచారాన్ని కోరుతున్నారనే విషయం తెలపాల్సినవసరం లేదు.

## చట్ట పరిధిలోకి రాని అంశాలు:

- భారతదేశ సార్వభౌమత్వాన్ని భంగం కల్గించే అంశాలు;
- దేశరక్షణకు సంబంధించిన అంశాలు;
- విదేశాలతో కుదుర్చుకున్న రక్షణ ఒప్పందాలు;
- గూఢచార సంస్థలందించే సమాచారం;
- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతికిచ్చే సలహాలు;
- రాష్ట్రప్రభుత్వం గవర్నర్‌కిచ్చే సలహాలు;
- శాంతి భద్రతలు, రక్షణకు సంబంధించి మంత్రి వర్గాలు తీసుకునే నిర్ణయాలు;

## సమాచారాన్నందించే పద్ధతులు:

- రికార్డులు, జిరాక్సు కాపీలు, CDలు, ఫోటోలు, Certified కాపీలు, వ్యక్తిగత పరిశీలన, Documents, వీడియో టేపులు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020
Cell : 9704138226

## యంత్రాంగం:

10కి తగ్గకుండా

- జాతీయ స్థాయిలో ప్రధాన కమీషనర్‌తో పాటు ఇద్దరు ఇతర కమీషనర్లను కలిగి ఉండవచ్చు.
- స.హ.చట్టం ప్రధాన & ఇతర కమీషనర్లను ప్రధాని, వారిచే నియమించబడే కేంద్ర క్యాబినెట్ మంత్రి, లోకసభ ప్రతిపక్ష నేతలతో కూడిన కమిటీ సలహా మేరకు రాష్ట్రపతి నియమిస్తారు.
- వీరి పదవీకాలం : 5 లేదా 65 సం.లు

  పదవీకాలం ముగియక ముందే అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలపై రాష్ట్రపతి వీరిని తొలగించవచ్చు.
- CVC సభ్యుల్ని తొలగించిన పద్ధతిలోనే కూడా రాష్ట్రపతి వీరిని తొలగించవచ్చు.

≫ వీరు తమ రాజీనామాను రాష్ట్రపతికి ఇవ్వాలి.

≫ రాష్ట్ర స్థాయిలో గవర్నర్ నియమిస్తారు.

≫ ప్రధాన కమీషనర్‌తో పాటు, 10 మంది వరకూ కమీషనర్లను నియమించవచ్చు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

≫ వీరి పదవీకాలం: 5 లేదా 65 సం॥లు.

≫ S.C కమిటీ సలహాపై గవర్నర వీరిని తొలగించవచ్చును.

≫ జిల్లా స్థాయిలో సహాయక సమాచార అధికారుల్ని రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది.

≫ క్షేత్రస్థాయిలో ప్రతీశాఖ సమాచారాన్నందించే అధికారిని నియమిస్తుంది.

≫ గ్రామస్థాయిలో ఎలాంటి రుసుం ఉండదు.

≫ మండల స్థాయిలో 5/- లను, జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ 10/- లను రుసుంగా చెల్లించాలి.

≫ కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోగా అందించాలి. నిరాకరించినచో కారణాలు తెలపాలి.

≫ ఒక వ్యక్తి ప్రాణం & స్వేచ్ఛకు సంబంధించిన అత్యవసర అంశమైతే 48 గంటల్లో సమాచారమివ్వాలి.

≫ సమాచారం తెలపని సందర్భంలో జిల్లా అధికారికి, అక్కడా తెలపని ఎడల రాష్ట్రస్థాయిలో అప్పీలు చేయవచ్చు.

≫ నిర్ణీత గడువు 90 రోజులు ముగిసిన తర్వాత కూడా సమాచారమివ్వని ఎడల బాధ్యులైన అధికారులకు

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020
Cell : 9704138226

రోజుకు 250/- చొప్పున 25,000/- వరకూ జరిమానా విధించవచ్చును.

» స.హ. చట్టం జమ్ము కాశ్మీర్‌కు వర్తించదు.

## వినియోగదారుల హక్కుల చట్టం

» 1986 లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

» డబ్బులు చెల్లించి సేవలను అర్జించే వ్యక్తులంతా వినియోగదారులే.

» ఉత్పత్తి & పంపిణీదారులు జవాబుదారీతనంతో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ న్యాయమైన సేవల విషయమైన ఈ చట్టం చేశారు.

» ఈ చట్టం ఉల్లంఘించినప్పుడు సాధారణ జరిమానాతో పాటు జైలుశిక్షను విధించే అధికారం ఫోరంకు ఉంటుంది.

I. 20,00,000/- విలువ గల కేసులను జిల్లా ఫోరం,

II. 20 లక్షల నుండి కోటి రూపాయల విలువ గల కేసులను రాష్ట్ర

III. కోటి రూపాయల కంటే ఎక్కువ విలువగల కేసులను జాతీయ ఫోరంలు విచారణ చేస్తాయి.